DAMAGE BOOK

UNIVERSAL
LIBRARY
OU_204371
UNIVERSAL
LIBRARY

OUP——2273—19—11-79—10,0[illegible] Copies

OSMANIA UNIVERSIT LIBRRAY

Call No. T 81 Accession No. T 512

Author P 85 A

Title [illegible]

This book should be returned on or before the date last marked below.

[illegible] 1980

16 FEB 1982

19 OCT 1982

ఆనందాశ్రమగ్రంథరత్నమాల.

శ్రీ

పరమేశ్వర-గుణాకలితానవద్య-విద్వద్విద్యా-తాత్పర్యసార

సహృదయ-హృదయ-డిత్య

బిరుదాంకిత-నానా-మాత్య-ప్రణీత

శ్రీమదాంధ్రమహాభాగవతము

పంచమ, షష్ఠ, సప్తమ, అష్టమ, నవమస్కంధములు

మొదటి ముద్రణము – తెనాలి రామలింగకవిచే

వాగ్రీతయందుఁబడిన

పాఠాంతరములతో

రెండవ ముద్రణము – రామానుజయ్యంగారిచే

బహుళీకరింపఁబడినది

ప్రచురణ

ఆనందముద్రణాలయమునందు

ముద్రణము

మూలం వెంకటకృష్ణమ సెట్టి అండ్ కంపెనీ

బ్రకటింపఁబడుచున్నది

ఈ గ్రంథస్వామ్యము

ఎ. కిణ్ణన్ శెట్టి అండ్ కంపెనీవారిచే

బ్రకటితము

288, చిన్నాబజారు రోడ్డు

1925.

(Copyright Registered)

B

విషయసూచిక

పంచమస్కంధము-ప్రథమాశ్వాసము.

విషయము.		పుట.
భగవంతుఁడగునారాయణుండు ఋషభావతార మెత్తుట ..	...	387
ఋషభుండు పుత్రులకు నీతి యుపదేశించుట .		391
భరతోపాఖ్యానము		397
భరతుండు హరిణజన్మంబు విడిచి బ్రాహ్మణుండయి జనియించుట	..	401
వృషభరాజకృత్యులు కాళికి బలియిచ్చుటకై భరతునిఁ గొనిపోవుట	...	403
గగతుండు రహూగణునిమాటలకుఁ బ్రత్యుత్తరంబు లిచ్చుట . .	...	405

పంచమస్కంధము - ద్వితీయాశ్వాసము.

శుకయోగి పరీక్షిత్తున కుపదేశరూపమునఁ జెలుపుభూగోళస్వరూపాదికము .		416
ణవిషయము ..	..	429
కయోగి పరీక్షిత్తున కుపదేశరూపమునఁ దెలిపెడినరకలోకవర్ణనము ..		439

షష్ఠస్కంధము

అజామిళోపాఖ్యానము	...	450
విష్ణుదూతయమదూతలసంవాదము	. .	451
దక్షుండు స్తుతియించినహంసగుహ్యం బను స్తవరాజము	. .	466
నారదుండు శబళాశ్వులకు నివృత్తిమార్గంబు నుపదేశించుట ...	...	472
దక్షుండు నారదుని శపియించి ప్రజాసర్గం బొనరించుట .	...	473
దానవులు దేవతలతో యుద్ధము చేసి యోడించుట .	...	478
శ్రీమన్నారాయణకవచప్రారంభము ..	...	481
చిత్రకేతూపాఖ్యానము .	...	505
చిత్రకేతుండు తపం బాచరించి భగవత్ప్రసాదంబు నొందుట .	..	510
చిత్రకేతుం డీశ్వరధిక్కారంబువలన గౌరిచే శాపంబు నొందుట		513
సవితృవంశప్రవచనాదికత		516

సప్తమస్కంధము.

శ్రీహరిద్వారపాలకు లైనజయవిజయులకు సనకాగులవలన శాపంబు గలుగుట .		525
బాలవేషము దాల్చినయముండు దెలిపెడుసుయజ్ఞోపాఖ్యానము		528
బ్రహ్మదేవుండు హిరణ్యకశిపునకు వరంబు లిచ్చుట		532
ప్రహ్లాదచరిత్రప్రారంభము ✓ 1/5 to 7680		537
హిరణ్యకశిపుఁడు ప్రహ్లాదుని వివిధోపాయంబుల హింసించుట .		544
శ్రీహరి నరసింహరూపంబున స్తంభంబునం దావిర్భవించుట .		557
శ్రీనృసింహమూర్తి హిరణ్యకశిపునితోఁ బోరి వధించుట .		559

విషయము.			పుట.
బ్రహ్మాదిదేవతలు శ్రీనృసింహదేవుని వేఱువేఱుగా స్తుతించుట		...	561
ప్రహ్లాదుండు నరసింహమూర్తిని స్తుతించుట			565
త్రిపురాసురసంహారము		..	572
నారదుండు ధర్మరాజునకు వర్ణాశ్రమధర్మంబు దెలుపుట			574
ప్రహ్లాదాజగరమునులసంవాదము		.	579
నారదునిపూర్వజన్మవృత్తాంతము			587

అష్టమస్కంధము.

గజేంద్రమోక్షణకథ			590
క్షీరసాగరమథనకథ		..	604
కూర్మావతారకథ		..	610
పాలకడలిఁ ద్రచ్చుచెడ హాలాహలము జనించుట			612
ఈశ్వరుండు దేవబృందప్రార్థితుండై హాలాహలమును బానముచేయుట		.	614
పాలకడలి తరుచుచెడ నైరావతాదులు జనించుట		.	616
శ్రీవిష్ణుమూర్తి మోహినీస్వరూపంబు నొందుట			620
దేవాసురయుద్ధము			622
శ్రీహరి తనమోహినీరూపంబుచేత నీశ్వరుని మోహింపఁజేయుట			630
వామనచరిత్రము 440 ఆ 694			636
వామనమూర్త్యావిర్భావఘట్టము		..	645
బలిచక్రవర్తికడకు వామనమూర్తి యేతెంచుట		.. .	646
వామనమూర్తి విశ్వరూపము నొంది విజృంభించుట			655
మత్స్యావతారకథ			663

నవమస్కంధము.

అంబరీషోపాఖ్యానము		.	679
ఇక్ష్వాకువంశానుక్రమము		.. ...	685
సగరచక్రవర్తికథ			691
శ్రీపరమేశ్వరజటాజూటనిర్గతగంగానదీప్రవాహమహిమానువర్ణనము			694
శ్రీరామచరిత్రము			700
భవిష్యద్రాజేతిహాసము		.	710
చంద్రవంశ్యులగురాజులయితిహాసము			712
శ్రీపరశురామునిచరిత్రము			718
యయాతిచరిత్రము		.	725
దేవయాని యయాతిని వరించుట			726
శుక్రాచార్యులు యయాతికి శాపం బొసంగుట		. .	728
యయాతి దేవయానికి బస్తోపాఖ్యాన మనువ్యాజంబున స్వవృత్తాంతంబుఁ దెలుపుట			730
భరతునిచరిత్రము		...	735
రంతిదేవునిచరిత్రము		... .	737
యదువంశచరిత్రము		...	745
వసుదేవునివంశక్రమానువర్ణనము		... . .	748



ఉ. మూఁపున వామకుండలము ♦ మోవి నొకించుక మోపునంచమున్
జూపెడునోరచూపు సొగసుంబొమ నొక్కట నిక్కు గన్నడం
గ్రేపులు సొక్కఁ గల్పకము క్రిందఁ ద్రిభంగిగ నిల్చి యంగుళీ
వ్యాపితవంశపూర్తి యయి ♦ వర్తిలుమోహనమూర్తిఁ గొల్చెదన్.


శ్రీ ర స్తు.

శ్రీరామచన్ద్రాయ పరబ్రహ్మణే నమః.

శ్రీమదాంధ్రమహాభాగవతము

పంచమస్కంధము.

ప్రథమాశ్వాసము.



[1]కర కరుణాసాగర
ప్రాకటలక్ష్మీకళత్ర భవ్యచరిత్రా
లోకాతీతగుణాశ్రయ
గోకులవిస్తార నందగోపకుమారా. 1

వ. మహనీయగుణగరిష్ఠులగుసమ్మతిశ్రేష్ఠులకు నిఖలపురాణవ్యాఖ్యానవైఖరీసమేతుం డైనసూతుం డిట్లనియె. 2

క. భూనాథుఁ డుత్తరాత్మజుఁ, డైనపరీక్షిన్నరేంద్రుఁ డభిమన్యుసుతుం
డానంద మంది ఘనసు, జ్ఞానుం డగుశుకునిఁ గాంచి సరసతఁ బలికెన్. 3

వ. మునీంద్రా పరమభాగవతుండు నాత్మారాముండు నైనప్రియవ్రతుండు గృహంబుననుండి యెట్లు రమించెఁ గర్మబంధంబు లయినపరాభవంబులు గలగృహంబు లయందు ముక్తసంబంధులైనపురుషులకు సంతోషంబు కానేర దుత్తమశ్లోకుండైనపుండరీకాక్షునిపాదచ్ఛాయంజేసి నిర్వృతచిత్తులయినమహాత్ములు కుటుంబంబునందు నిస్స్పృహత సేయుదురు గాన ప్రియవ్రతునికి సంసారంబునందుఁ దగులంబు గలుగు నెట్లు దారాగారసుతాదులందుఁ దగులంబు గలవానికి నెట్లు సిద్ధి గలుగు శ్రీహరియం దస్ఖలితమతి యెట్లు గలుగు నీసంశయంబుఁ దేటపఱుపుమని పరీక్షిన్నరేంద్రుఁ డడిగిన శుకయోగీంద్రుం డిట్లనియె. 4

క. హరిచరణాంబుజమకరం, దరసావేశితమనస్కదర్శితానుం డగుస

---

1 'శ్రీసితానఘనోత్పల, శ్రీసతిసహజన్మ త్రిదశసేవిత యూశా, వాసప్రకోశజయభా, సాసురపతిహరణ రామచంద్రనృపాలా' 2 'సకలపురాణార్థజ్ఞానవిఖ్యాతుం డగుసూతుండు శౌనకాదిమహామునుల కిట్లనియె' వ్రా.ప్ర.

త్పురుషుఁడొకవేళ విష్ణుము,బొరసినఁ దనపూర్వమార్గమును విడువఁడిలన్.

క. ధరణీవల్లభ వినుమా, నరవరుఁడు ప్రియవ్రతుండు నారదమునిస
చ్చరణోపసేనఁ జెందుచు, నరుదుగ నధ్యాత్మసత్క్రియాగంబందున్. 6

సీ. దీక్షితుం డై ధరిత్రీపాలనముఁ దండ్రి, పనిచిన సుజ్ఞానభంగ మనుచు
సంగీకరింపమి నంతయుఁ దెలిసి ప, ద్మాసనుఁ డతనికి సతులరాజ్య
మందుల మిక్కిలియాసక్తిఁ బుట్టింతు, ననుచును దనచిత్తమందుఁ దలఁచి
తారకాపరివృతతారాధిపునిమాడ్కి, శ్రుతులతోఁ గూడి యచ్యుతవిభూతి

తే. హంసనాహానుఁ డగుచునింద్రాదులెల్ల, గదిసి సేవింప బ్రహ్మలోకముననుండి
సన్మునీంద్రులు దన్నుఁ బ్రశంస సేయ, నల్లనల్లన యుడువీథి నరుగుదెంచె. 7

వ. మఱియు నాయాయిమార్గంబులయందు సిద్ధసాధ్యగంధర్వచారణగరుడకింపురుషు లిరుదెసల స్తోత్రంబులు సేయు చుండ గంధమాదనద్రోణులం బ్రకాశంబు నొందించుచుఁ జనుదెంచినపద్మాసనునకు నారదుండు స్వాయంభువప్రియవ్రతులతోఁ గూడి ముకుళితకరకమలుండై యెదురు చనుదెంచి సంస్తుతిస్తబకంబులం బూజించిరి విరించి సంతసించి ప్రియవ్రతునిం జూచి నవ్వుచు నిట్లనియె. 8

క. హరి నాముఖమున నీకును, [1]గర మెఱిఁగింపంగఁ బనిచెఁ గావున నిదెసు
స్థిరమతి విను మంతియ శ్రీహరివాక్యము గా నెఱింగి యవనీనాథా. 9

తే. కోరి వేడ్క నీవు నారదుండును నేను, నందఱమును నిశ్వరాజ్ఞఁ బూని
యుడుగ కెవ్వడుఁ జేయనున్నవారము గాన, యతనియాజ్ఞఁ దప్ప నలవిగాదు.

వ. మఱియు శ్రీహరియాజ్ఞను జీవుండు తపోవిద్యలను యోగధ్యానదానార్థధర్మంబు లను దనచేత నొరులచేతం దప్పింప సమర్థుండు గాఁ డుత్పత్తిస్థితినాశంబులకు శోకమోహభయసుఖదుఃఖంబులకు నిశ్వరాధీనుండ కాని జీవుండు స్వతంత్రుండు గాఁడు శ్రీహరి వాఙ్మూపంబు లయిన శ్రుతులందు గుణత్రయం బనురజ్జువున బంధింపంబడినయస్మదాదులము ముకుందాటిచేఁ బశువు మనుష్యులకు వశం బయినచందంబున నిశ్వరాజ్ఞం బ్రవర్తించు చుండుము సరుండు సుఖదుఃఖానుభవంబులకు నిశ్వరాధీనుండు నేత్రంబులు గలవానిచేతఁ దివియంబడిన యంధుండునుంబోలె నిశ్వరుం డిచ్చినసుఖదుఃఖంబు లనుభవించు చున్నవారము స్వప్నంబునం గన్నపదార్థంబు మేల్కాంచి మిథ్యగాఁ దలఁచినకరణి మోక్షార్థి యైనసుజ్ఞానవంతుండు ప్రాప్తసుఖదుఃఖంబు లనుభవించుచు దేహారబ్ధకర్మంబు లం బాయనొల్లఁడు వనవాసి యైనను జితేంద్రియుండు గాకుండెనేనిఁ (గామాదిసహితుం డగుటంజేసి) సంసారబంధంబులు సిద్ధించు గృహస్థాశ్రమంబందు జితేంద్రియుండై యాత్మజ్ఞానంబు గలపురుషునకు మోక్షంబు సిద్ధించు శత్రువుల గెలువ నిచ్ఛయించినపురుషుండు దుర్గం బాశ్రయించి శత్రువుల జయించిన

---

1 'నెఱిఁగింపఁ దలంచి నాకు నెఱిఁగించెను సు' వ్రా. ప్ర.

మాడ్కిని మోక్షార్థి యగుపురుషుండు గృహాశ్రయుం డగుచు శ్రీనారాయణ చరణారవిందంబు లనుదుర్గం బాశ్రయించి యరిషడ్వర్గంబుల జయించు నీవును ముక్తసంగుండవై యీశ్వరకల్పితంబు లగుభోగంబుల ననుభవించి ముక్తిం జెందు మనినఁ బ్రియవ్రతుండు త్రిభువనగురుం డయినచతురాననువాక్యంబు లవనతమస్తకుం డై బహుమానపూర్వకంబున నంగీకరించె నంత. 11

ఆ. సరసిజాసనుండు స్వాయంభువునిచేత, నధిక మైనపూజ లంది నారఁ
దుండు నా ప్రియవ్రతుండును జూడంగఁ, జనియెఁ దనదుపూర్వసదనమునకు.

ఆ. సత్యసంధుఁ డైనస్వాయంభువుం డను, మనువు బ్రహ్మచేత మన్ననఁ బడ
నంది యంత నారదానుమతంబునఁ, దనదుసుతుని రాజ్యమునను నిలిపె. 13

వ. ఇట్లు స్వాయంభువమనువు భూచక్రపరిపాలనంబునకుం బ్రియవ్రతునిఁ బట్టంబు గట్టి విషమంబు లగువిషయంబులవలన విముక్తుం డై వనంబునకుం జనియె నంత.

మ. ధరణీవల్లభుఁ డా ప్రియవ్రతుఁడు మోక్షం బందుచున్ లీల నీ
శ్వరవాక్యంబునఁ గర్మతంత్రపరుఁ డై సంగంబులం బాపు శ్రీ
హరిపాదాంబుజచింతనం దగిలి నిత్యానందముం బొంది దు
ర్భరరాగాదులఁ బాఱఁ దోలి ప్రజలం గాలించె సత్యస్ఫురిన్. 15

వ. ఇట్లు ప్రియవ్రతుండు రాజ్యంబు సేయుచు విశ్వకర్మప్రజాపతిపుత్రిక యగు బర్హిష్మతి (యనుదానిం బెన్నిఁగాఁ బడసి యాసతి)వలన శీలవృత్తగుణరూపవీ ర్యౌదార్యంబులం దనకు సమానులై నయగ్నీధ్రేధ్మజిహ్వయజ్ఞబాహుమహా వీరహిరణ్యరేతోఘృతపృష్ఠసవనమేధాతిథివీతిహోత్రకవు లనునామంబులు గల పుత్రదశకంబును నూర్జస్వతి యనునొక్కకన్యకను గాంచె నందుఁ గవిమహా వీరసవనులు మువ్వురు బాలకు లయ్యు నూర్ధ్వరేతస్కులై [1] బ్రహ్మవిద్యానిష్ణా తులై యుపశమనశీలు రగుచుం బారమహంస్యయోగం బాశ్రయించి సర్వ జీవనికాయవాసుండు భవభీతజననశరణ్యుండు సర్వాంతర్యామియు భగవంతుండు నగువాసుదేవునిచరణారవిందావిరతస్మరణానుగతపరమభక్తియోగానుభావంబు న విశోధితాంతర్గకరణ లగుచు నీశ్వరుతాదాత్మ్యంబు నొంది రంత. 16

సీ. వసుధేశ యాప్రియవ్రతుఁ డొండుకాంతయం, దధికుల మన్వంతరాధిపతుల
మతియును త్తముఁడుతామసుఁడు రైవతుఁ డను, సుతులను బుట్టించె సుమహి
మున్న జన్మించినముప్పురుపుత్రులు, నవ్యయపదవికి నరుగుటయును [తులను
నంతఁ బ్రియవ్రతుఁ డఖిలశాత్రవకోటిఁ, దనబాహుబలముచేతను జయించి

తే. యతఁడు బర్హిష్మతీకాంతయందుఁ బ్రీతి, నలిగి యావనలీలావిలాసహాస
హేలనాదులఁ జిత్తంబు గీలుపఱచి, గతవివేకుఁడుఁబోలె భోగములఁ బొందె.

---

1. ‘ బ్రహ్మవిద్యావాసనం జెంది పరమహంసయోగం బాశ్రయించి జీవాంతర్యామియగునీశ్వ రుంబొంది రంత ’ వ్రా. ప్ర.

వ. ఇట్లు ప్రియవ్రతుండు డెబ్బదియొక్క కోటి సంవత్సరంబులు రాజ్యంబు సేసి యొక్కనాడు మేరునగ ప్రదక్షిణంబు సేయుసూర్యునకు నపరభాగంబునం బ్రవర్తించు సంధ్యాకారంబు నివర్తింపం బూని 1భగవదుపాసనాజనితాతిపురుష ప్రభావుం డై సవితృరథసమకాలవేగంబు గలిగి తేజోమయుం బై నరధిం బు నారోహణంబు సేసి (రాత్రుల నెల్ల దివంబు లొనర్చు నని) సప్తరాత్రంబులు ద్వితీయతపనుండునుం బోలె నరదంబు వఱపుటయుఁ గని చతురాసనుండు వారించె నారధనేమిమార్గం బులు సప్తసముద్రంబులును నామధ్యభూసంధులు సప్తద్వీపంబులు నయ్యె నందు.

సీ. వరుస జంబూప్లక్షవరకుశక్రౌంచముల్, శాక శాల్మలులు పుష్కరము ననఁగ
నలరునాద్వీపంబులందు జంబూద్వీప, మొనరంగ లక్షయోజనము లయ్యె
నట యుత్తరోత్తరాయతసంఖ్యఁ దాద్విగు,ణితమయి యొండొంటికతిశయిల్లు
ఱేఁడురసురాజ్యక్షీరదధ్యుద,కంబులు గలుగుసాగరము లేడు

తే. ద్వీపపరిమాణములు గల్గి విస్తరిల్లు, సంధిసంధిని బరిఖలచందమునను
గ్రమముదప్పక యొండొంటిఁగలయకుండు, సకలజీవుల కెల్ల నాశ్చర్యముగను.

వ. అట్టిద్వీపంబులందుఁ బరిపాలనంబుసకుం బ్రియవ్రతుం డాత్మభవులు (నాత్మస మానశీలురు) నైనయాగ్నీధ్రేధ్మజిహ్వ యజ్ఞబాహు హిరణ్యరేతో ఘృతపృష్ఠ మేధాతిథి వీతిహోత్రుల (నొక్కొకని నొక్కొక్కద్వీపంబునకుం) బట్టంబు గట్టి యూర్జస్వతి యనుకన్యకను భార్గవున కిచ్చిన నాభార్గవునకు నూర్జస్వతియందు దేవయాని (యనుకన్యారత్నంబు జనించె) నట్టిబలఁ రాక్రమనంపన్నుండైన ప్రియ వ్రతుండు విరక్తుం డై యొక్కనాడు నిజగురు వగునారదుని (చరణానుసేవా నుపతితరాజ్యాది ప్రపంచసంసర్గంబు)ఁ దలంచి (దుర్గళించి) యిట్లనియె. 20

సీ. అక్కట నేనింద్రియములచేఁ గట్టంగఁ, బడి యుండి యందులఁ గాయ లేక
యజ్ఞానవిరచితం బగువిషయము లను,నంధకూపంబున నడఁగియుండి
తరుణుల కే వినోదమృగంబ నై యుండి, యవి యెల్ల నే నోల్ల ననుచు రోసి
హరికృపచే నప్పు డబ్బినయాత్మవి,ద్యను గల్గి తనవెంట నరుగుదెంచు

తే. కొడుకులకు నెల్ల రాజ్యముగుదుగుపఱిచి, తనదుపత్నుల దిగనాడిధనమువిడిచి
హరివిహారంబు చిత్తంబునందు నిలిపి, పరఁగ నల్లన నారదపదవి కరిగె. 21

వ. ఇట్లు దనరధమార్గంబులు సప్తద్వీపసాగరంబులు గాఁ జేసి సూర్యునకుఁ బ్రతి సూర్యుండై సరిద్గిరివనాదిచిహ్నములచేత (భూతనిర్వృతికొఱకుఁ బ్రతిద్వీపంబు నకు నవధులు గల్పించి) ద్వీపవర్షనిర్ణయంబులం బుట్టించి పాతాళభూస్వర్గాది సుఖంబులు నరకసమానంబులు గాఁ దలంచి విరక్తిం బొంది 2నిరంతరభగవ ద్ధ్యానవిమలీకృతాశయుం డగుచు హరిభక్తిప్రియుం డైన ప్రియవ్రతునిచరిత్రం బు లీశ్వరునకుఁదక్క నన్యుల కెఱుంగఁదరంబు గా దతనిమహిమంబులు నేఁడునుం

1 భగవదుపాసనాప్రభావజనితవేగంబున. 2 'హరిధ్యానపరుండై నప్రియవ్రతునిచరిత్రంబు' ప్రా.ప్ర.

గొనియాడుచు రని శుకుండు మఱియు ని ట్లనియె. 22

క. హరిసేవ నాప్రియవ్రతి, డరయంగ నైవల్యపదవి నందుట యరుదే
ధరఁ జండాలుం డైనను, హరినామస్మరణఁ జెందు నవ్యయపదమున్. 23

వ. అని పలికి శుకుండు మఱియు ని ట్లనియె. 24

మ. జనకుం డిట్లు విరక్తుఁ డై [1]సను దడాఁక్షుం జేసి యాగ్నీధ్రుఁ డే
పున ధర్మప్రతిపాలనుం డగుచు జంబూద్వీపమున్ నేలుచుం
దనసత్పుత్రులమాడ్కి నెల్లప్రజలం దాత్పర్యచిత్తంబునన్
ఘనతం బ్రోచె ననేకకాల మిలఁ బ్రఖ్యాతంబు గా భూవరా. 25

వ. ఇట్లాగ్నీధ్రుండు రాజ్యంబు సేయుచు నొక్కనాఁడు పుత్రకాముం డై మంద
రాద్రిసమీపంబున సఖులోపచారంబుల నేకాగ్రచిత్తుం డై యర్చించుచుం గమల
సంభవుండు సంతసిల్లి తనసమ్ముఖంబున సంగీతంబు సేయుపూర్వచి త్తి యనునప్స
రోంగనం బంపుటయు నాయప్సరోంగన సనుదెంచి [2]రమణీయవివిధనిబిడవిటపి
విటపసమాశ్లిష్టసమీపసువర్ణ లతికారూఢ స్థలవిహంగమమిషినో చ్చార్యమాణ
షడ్జాదిస్వరంబులచే బోధ్యమానసలీలకుక్కుటకారండవకకిలకాంతాదివిచి త్ర
కూజితసంకులంబు లయిననిర్ఝరోదకకమలాకరంబులు గలకేదా శ్రమనానా
వనరంబునందు [3]విహరించుచు విలాసవిధ్వనిమగతివిశేషంబుల జలసంబు నొందు
స్వర్ణచరణాభరణస్వనం బన్నరదేవకుమారుం డాలించి యోగసమాధిం జేసి
ముకుళితనేత్రుం డై యుండి యల్లన కనువిచ్చి చూచి తనసమీపంబున మధు
కరాంగనయుంబోలె బుష్పాఘ్రాణంబు సేయుచు దేవసుందరులమనోహరయనం
బుల కాస్పదంబుఁ బుట్టించు చున్నగతివిహారవిషయాపలోకనసుస్వరావయవం
బుల మన్మథశరపరంపరల నొందించుచు [4]ముఖకమలవిగళితామృతసమానహాస
భాషణామోదమదాంధంబు లయినమధుకరమిథునంబుల వంచించి శీఘ్రగమ
నంబునం జలించుకుచకచమేఖలలు గలదేవిం గనుంగొని చిత్తచలనంబు కొంది
మన్మథపరవశుం డై జడునిచందంబున ని ట్లనియె. 26

క. సతి నీ వెవ్వతె వీపర్వతమున కేమేనిఁ గోరి నెచ్చెలి వనదే
వతలో శారదలో రతి,పతి పంచినమాయలో తపస్సారమలో. 27

ఉ. అంగజుఁ డెక్కు డించినశరాసనముం ధరియించి యంతి నా
యంగజువెంట మానవమృగావళిఁ జూచుచు నున్నచాపలో
రం గగునీదుచర్యలతెఱంగు నెఱుంగఁగ నాకుఁ బల్కుమా
యంగన నిన్నుఁ గన్గొనినయంత నసంగుఁడు సందడించెడున్. 28

---

1 నతనాజ్ఞ యొసి. 2 'రమణీయవివిధనిబిడవిటపిసమీపసువర్ణలతికారూఢస్థలవిహంగమమిథునసంచారంబును సలిలకుక్కుట...కలహంసాదిసంకులంబునుం గలనిర్ఝరో' వ్రా. ప్ర. '3 మోదించుచుండ నన్నరదేవకుమా' వ్రా.ప్ర. 4 'ముఖకమల మరిరామోదమదాంధ' వా). ప్ర.

క. పొలు పగు చున్న విలాసం,బులు గలయంగజుని బొణకములఁ బోలెడిచం
చలసత్కటాక్షవీక్షణ,ముల నెవ్వనియింతి చిత్తకమున్ గలఁచెదవే. 29

చ. చెదరఁగ వేదముల్ సదువుశిష్యులపైఁ దగఁ బుప్పనృట్టి స
మ్మదమున సంతలోఁ గురియుమాడ్కి..ని మస్మధనామగానముల్
సదివెడుశిష్యులో యనఁగ షట్పదపంక్తులు సేరి మ్రోయఁగాఁ
బదపడి మీఁద రాలుఁ గచభారమునందుల జాఱుకుర్విరుల్. 30

క. [1]అందియలు డిండిమంబుల, చండమునం బొడిపంకజంబులయందు
న్నందంద మ్రోయుచును నా,డెందంబుఁ దగిలి సుదతిఁడించెడిఁ దరుణీ. 31

క. పాయక కదంబపుష్ప,చ్ఛాయం గలవస్త్రకాంతి సల్లెపుఁ గంటే
యాయెడ నితంబరోచులు, గాయుచు నెడతెగక తిమిమి కప్పెడుఁ దన్వీ. 32

క. నిరతము నీతనుమధ్యము, గరమరుదుగ నరసి చూడఁ గానఁబడ దీ
కరికుంభంబులఁ బోలెడి,గుబుకుచముల నెట్లు నిలుపు కొంటి లతాంగీ. 33

కి. పొంకము లగుకుచములపైఁ, గుంకుమపంకంబు సొంపుగొని వాసనలం
గొంకక వెదచల్లెడునీ,బింకం బగుచన్నుదోయి మెచ్చితి సాంపో. 34

శా. ఏలోకంబునకుండి వచ్చితివి నీ వివ్వోటికిన్ మున్ను నీ
నేలోకంబునఁ జెప్పఁ జూడ నెఱుఁగ న్నీసుందరాకారము
న్నీలాలిత్యము లీవినోదములు నీ కిట్లొప్పునే కామినీ
భూలోకంబున కెట్లు వచ్చితివి నాపుణ్యాగమోద్యాన మగన్. 35

క. హాసావలోకసంబుల, భాసిల్లెడునీముఖంబు పలుమఱు నిపుడే
యాసలు పుట్టింపఁగ నీ, నాసగొనెద నిన్నుఁ జూచి యంబుజనేత్రా. 36

ఆ. [2]కందులేనియిందుకళ మించి నెమ్మోము,కాంతియుక్త మగుచుఁ గానిపించెఁ
గాన విష్ణుకలయుఁ గాఁబోలు ననినాము,నంబుసందుఁ దోఁచె సలిననేత్ర. 37

మ. పటుతాటంకరిధాంగయుగ్మముకరం బల్మాఱు భీతిల్లుచున్
నటనం బండెపుగిండుమీనములతో నాసన్ననీలాలకో
త్కటధృంగావళితో ద్విజావళి లసత్కాంతిన్ విడంబించుమా
ఱుటకాసారముఁబోలె నెమ్మొగము చారంజిల్లు సౌభాగ్యమ్మునన్. 38

చ. కరువలిఁ బాయువస్త్రమును గట్ట నెఱుంగవు చూడ్కి దిక్కులం
బరపుదుఁ జంచరీకములభాతిఁ దెలంగెదఁ గంధరంబునం
బొరలెడుముక్తికేశభరముం దులుమంగఁ దలంప విప్పఁడి
ట్లరిదు గరత్నకందుకవిహారము సల్పెడు సంభ్రమంబునన్. 39

---

1 అందియలు టిట్టిభంబులు; అందియలవెలయురత్నము, లందంబు గ లలితపదములఁ సుభగ
ము సై, యందంద మ్రోయ చును నా,డెందంబునఁ దగిలి సందడించుచు నున్నన్. 2 'కందు లేక
యుండి కడుమంచికెమ్మోవి.

వ. మఱియు నిట్లనుఁ దపోధను లగువారలతపంబులను నీరూపంబున నహమ్మహ్మ వించి నడాన వీచక్కఁదనం బేమితపంబున సంపాదించితివి నాతోడం గూడి తపంబు సేయుము సంసారంబు వృద్ధిఁ బొందం జేయుము పద్మాసనుండు [1]నాకుం బ్రత్యక్షుం బై నిన్ను నిచ్చినవాఁడు గావున నిన్ను విడువనం [2]జాలను నీసఖీజనంబులు [3]నావాక్యంబులకు ననుకూలింతురు గాక నీవు చనుచోటికి [4]నన్నుం దోడ్కొని చను మని స్త్రీలకు ననుకూలంబుగాఁ బలుక నేర్చినయగ్నీధ్రుండు పెక్కుభంగులం బలికి(న)నాపూర్వచిత్తి(యు నతనియనునయవాక్యంబులకు సమ్మతించి వీరశ్రేష్ఠుం డగునాభిరాజవర్యుని బుద్ధిరూపశీలాదార్యవిద్యానయశ్రీలచేఁ బరాధీనచిత్త యగుచు జంబూద్వీపాధిపతి యగునాభిరాజశ్రేష్ఠుని) తోడం గూడి శతసహస్రసంవత్సరంబులు భూస్వర్గభోగంబు లనుభవించి యాపూర్వచిత్తివలన నాభికింపురుష హరివర్షేలావృత రమ్యక హిరణ్మయకురు భద్రాశ్వ కేతుమాలసంజ్ఞలు గలకుమారులఁ (బ్రతిసంవత్సరంబు నొక్కొక్కనిఁగఁ) దొమ్మండ్రఁ గాంచె నంత నాపూర్వచిత్తి (యగ్నీయర్భకుల గృహంబుఁ విడిచి) యగ్నీధ్రుఁ డాసి బ్రహ్మలోకంబునకుం జనియె నాగ్నీధ్రపుత్రులు సమాత్మసామర్థ్యంబునఁజేసి [5]స్వభావంబునను శక్తిబలయుక్తు లగుచుఁ దండ్రిచేత ననుజ్ఞాపితులై తమతమనామంబులఁ బ్రసిద్ధంబు లయినజంబూద్వీపనవఖండంబులం బాలించు చుండి రంత నాగ్నీధ్రుండు నాపూర్వచిత్తివలనం గామోపభోగంబులఁ దృప్తిఁగొందక పూర్వచిత్తిం డలంచుచు [6]వేరొక్కంబు లగుకర్మంబులఁజేసి (తత్పలోకంబగు) బ్రహ్మలోకంబునకుంజనియె నిట్లుడం డ్రి పరలోకంబునకుఁజనిన నాభిప్రముఖు (లగునాగ్నీధ్రకుమారు)లు దొమండ్రను మేరుదేవియుఁ బ్రతిరూపయు నుగ్రసంప్రయు లతయు రమ్యయు శ్యామయు నారియు భద్రయు దేవియు ననునామంబులు గల [7]మేరుపుత్రిక లగుతొమ్మండ్రుకన్యకలను వివాహం బై రంత. 40

భగవంతుం డగునారాయణుండు ఋషభావతారం బెత్తుట.

ఆ. నరవరేణ్యుఁ డైననాభి సంతానార్థ, మంగనయును దాను [8]నధికనియతిఁ
యజ్ఞపురుషుఁ డయిన[8]హరూపవాసుదేవుని, శ్రద్ధతోడఁ బూజ [8]సరవిఁ జేసి. 41

వ. మతియుం (బ్రవర్గ్యసంజ్ఞికంబు లగుకర్మంబులు శ్రద్ధావిశుద్ధద్రవ్య) దేశకాలమంత్ర ర్త్విగ్దక్షిణావిధానయోగంబులం బరమేశ్వరుని మెప్పించిన నెవ్వరికిం బ్రసన్నుండు గానిపుండరీకాక్షుండు భక్తవత్సలుం డై సురుచిరావయవంబులతోఁ యజనశీలం బయినయాతనిహృదయంబునందుఁ బాయనిరూపంబు గలిగి [8]మనోనయనానందకరావయవంబులు గలతనస్వరూపం బాతనికిఁ జూపం దలంచి. 42

---

1 'మాకుం. 2 జాలము. 3 మావాక్య. 4 మమ్ముం. 5 సారూప్యంబునంజేసి వయోబలయుక్తు' వ్రా. ప్ర. 6 'వేదో క్తంబున జన్నంబు సేసి. 7 మేరుదేవిలిడ్డల వివాహ. 8 మనోనందకరం బైన తనస్వరూపంబు' వ్రా. ప్ర.

సీ. అంత నావిష్కృతకాంతచతుర్భుజం, బులును బీతాంబరంబును వెలుంగ
శ్రీవత్సకౌస్తుభశ్రీరమాచిహ్నంబు, లురమందు రమ్యమై యిరవుపడఁగ
శంఖచక్రగదాంబుజాతఖడ్గాది,వ్యాయుధంబులు సేతులందు మెఱయ
నతులితనవరత్నహాటకాంకితనూత్న,ఘుసృకిరీటద్యుతుల్ గడలుకొనఁగ

తే. గర్ణకుండలకటిసూత్రకనకరత్న,హార కేయూరవరనూపురాదిభూష
ణముల భూషితుఁడైన శ్రీనాయకుంగు,దఁపతులకప్పుడెదురఁ బ్రత్యక్షమయ్యె.

తే. ఇట్లు ప్రత్యక్షమయినకరమేశ్వరునిని, బెన్నిధానంబుఁ గనుఁగొన్నపేదమాడ్కి
హర్ష మొందినబుత్విక్కులవనతాస్యులగుచు సభినుతిసేసి రట్లనుచు నపుడు.

క. పరిపూర్ణుఁడ వై యుండియు, మఱవకి మాపూజ లెల్ల మన్నింతువు నీ
చరణారవిందసేవయు, ధరఁ బెద్దలు విచినటులు కడఁ జేసెద మా. 45

క. ఏ మిపుడు సేయుసంస్తుతి, నీమహిమ నెఱింగి కాదు నిరతముఁ బెద్దల్
దా మెది యుపదేశించిరొ, యామతముఁ బ్రస్తుతింతు మయ్య మహాత్మా.46

వ. మఱియు నీవు సంసారాసక్తమతి [1]గలిగినవారికి వశ్యుండవు గా వీశ్వరుండవును ప్రకృతిపురుషవ్యతిరిక్తుండవును బరమపురుషుండవును నఖిలనిన్నుఁ బొందని ప్రపంచాంతర్గతంబు లయిననామరూపంబులు గలయస్మదాదులచేత నిరూపింప నశక్యం బగు సర్వజీవులం జెందినదురితసంఘంబుల నిరసించుస్వభావంబు గల నీయు త్తమగుణంబులయందు నేకదేశంబు గాని సర్వగుణనిరూపణంబు సేయ నెవ్వరికి శక్యంబు గా నేరదు నీభక్తులు మిక్కిలి భక్తిఁజేసి సంస్తుతించుగర్గదా ఋరంబులను సలిలశుద్ధపల్లవతులసీజలదూర్వాంకురంబులును సంపాదించిపూ జను నంతసిల్లెడినీకు బహువిధద్రవ్యసంపాదనంబు గలిగి విభవయుక్తంబు లయిన యశ్వమేధాదులును దృప్తికరంబులు గానేరవు స్వభావంబున సర్వకాలంబు లందును సాత్మత్కరించి యతిశయంబై వర్తించుచు సశేషపురుషార్థస్వరూప మవు పరమానందరూపమవు నైనవాఁడ వగుటంజేసి యజ్ఞాదులయందు నీకుఁ దృప్తిలేక యున్న నస్మదాదులకోరికల నాపాదించుకొఱకు యజ్ఞాదుల నొనరిం తు మని మఱియు ని ట్లనిరి. 47

క. బాలిశుల మగుచు మిక్కిలి,మే లెఱుఁగనిమమ్ము నీవుగమించినదయచేఁ
బాలించి యిత్తు వెప్పుడుఁ, జాలఁగ నిహపరములందు సకలసుఖములున్. 48

ఆ. ఇపుడు మేము నీకు నిష్టంబు లగుపూజ, లాచరింప కున్న నైన నధిక
మయిననీకృపాకటాక్షవీక్షణములఁ, జక్కఁజూచి తగఁ బ్రసన్నుఁ డగుచు.49

క. వర మీయఁ దలఁచి మమ్మిం, గరుణించితి గాక నిన్నుఁ గనుఁగొనుటకు నై
యరసి నుతింపఁగ మాకుం, దర మగునే వరద నీరజదళ్యామాంగా. 50

---

1 గలిగి వశుండు గాని శివుండు నీశ్వరుండవు నైనసీస్వరూపంబు నిన్ను ముట్టి నీప్రపం... రూపంబుల నిరూపింప శక్యుండు గాఁడు,

వ. మఱియు నిస్సంగులై పీతజ్ఞానంబునంజేసి దోషరహితులై భగవత్స్వభావులు నాత్మారాములు నగుమునులకు స్తుతియింపఁదగినగుణంబులు గలవాఁడ వగుచుం డియుఁ బ్రసన్నుండవు [1]స్ఖలనక్షుతిపతనజృంభణాదిదురవస్థలందును జ్వరమరణాదిదుర్దశలందును (వివశుల మగుమాకుఁ) గల్మషనాశకరంబు లయినభవద్దివ్యనామంబులు మానచన[2]గోచరంబు లగుం గాక మఱియు సిరాజ్ఞి ప్రుత్రికాముం డైన నీతోడ సమానుం డయినకుమారునిం గోరి కామంబుల స్పర్శావర్గంబులు నీ నోపినవనినిం బూజించి ధనకామము డైనవాఁడు ధనవంతునిం జేసి తుమూత్రం బడిగినచందంబున మోక్షాశాభంగుండ వైననీవలన సంతానంబు గోరుచున్నవాఁడు జయింప రానినీమాయచేత నెవ్వండు మోహంబు నొంది విషయాక్తుండు గాక యుండు నరకామములు మదాంధులము నగుమేము నిన్ను నాహ్వానంబుసేసినయనరాధంబు (సర్వాత్మకుండ వగుటంజేసి సామ్యంబుచే) మన్నింపం నగుమన్న మమ్ము నియఁజూడుము మని ప్రణమిల్లిన సర్వేశ్వరుండు వర్ణాధిపతి యుగునాభిచేతను బుత్రిక్కులచేతను నగణ్యుఁడైనం డై దయాకలితుం డగుచు నిట్లనియె. 51

క. మునులార నేఁ జెప్పినాక్యము,లను బ్రస్తుతి సేసి సర్వలక్షణముల నా
కైకా యనుపుత్రుని నిమ్మని, వినఁ బలికితి రిపుడు మిగుల వేడుకతోడన్. 52

క. [3]నాకాదిలోకములలో, నాకుఁ సరివచ్చునట్టి నిండను నెలు నా
లోకింప నొకు గావున, నాకుఁ సరి నేనకా మగ్రసము నెఱుఁగుఁడీ. 53

వ. అదియునుం గాక భూసురోత్తములు నాముఖం బగుటంజేసి విప్రనాక్యంబు దప్పింపరాదు మీరు నాయాజ్ఞకుమారు నజితిరిగాపున నాభిపత్ని యగుమేరుదేవియందు నేన పుత్రుండ నై జనియించెద నని పలికి పరమేశ్వరుం డగ్నీధ్రియపత్ని యగుమేరుదేవి సూచు చుండ నాయజ్ఞంబున సంతర్ధానంబు నొంది యానాభిమాదిదయంజేసి (దిగంబరులును దపస్వులును జ్ఞానులును నూర్ధ్వరేతస్కులును నగునైష్ఠికులకు) మోగధర్మంబుల నెఱిఁగింపం దలంచి పుండరీకాక్షుండు నాభిపత్ని యగుమేరుదేవిగర్భాగారంబునం బ్రవేశించె నంత. 54

ఆ. మేరుదేవియందు మేరుధీరుండగు,హరి సమస్తలక్షణాన్వితుండు
శమదమాదిగుణవిశారదుం డుదయించె, సకలజనుల కపుడు సంతసముగ.55

ఆ. అతనికాంతియు క్ష మయినదేహంబును, మహితబలపరాక్రమంబు వీర్య
మును దలంచి చూచిజనకుండు పేరిడె, సుతుని ఋషభుఁ డనుచుసాంపుతోడ.

క. ధరణీసురులును మంత్రులు, బరివారము హితులుఁ బ్రజలు శాంధవులును సు
స్థిరమతి నాబాలకునిం, గర మనురాగమున రాజుగాఁ జూచి రిలన్. 57

---

1 స్వప్నాదిదురవస్థం. 2 బులకు గోచరంబులు గాకున్నను నీతోడ. 3 మునుల మగుమేము. 4 లోకాలోకములంచును...నందనులను నెట్లాకాంక్షింపరు.5 తు హోమగుండంబునంగు నంతర్ధానంబు.

క. పురుహూతుఁ డతనిమహిమలు, సరగున విని చి త్తమునకు ♪ సహ్యము గామిం
బరికించి ఋషభుఁ జేలెడి,ధరణి ననావృష్టి మిగుల♪దట్టము సేసెన్. 58

ఆ. అది యెఱిఁగి ఋషభుఁ ♪ డంతట యోగమా,యాబలంబుకతన ♪ నఖిలరాజ్య
మందుఁ గురియఁజేసె ♪ నత్యంతసంపూర్ణ,వృష్టి దినదినంబు ♪ వృద్ధిఁ బొంద. 59

వ. ఇట్లు ఋషభుండు పురందరుండు సేయు[1] దౌష్ట్యంబునకు నవ్వి (యజనాభం బను) తనమండలంబు సుభిక్షంబుగాఁజేసి నాభియుం దనకోరినచందంబునం బుత్రుండు జనియించి వర్ధిల్లుటకు సంతసిల్లి తనచేత నంగీకరింపఁబడునరలోకధర్మంబు గల పుండరీకాక్షునిమాయావిలసితంబునఁజేసి బాలక నాతండ్రి యని మోహంబున నుపలాలించుచుఁ బ్రజానురాగంబున సర్వసమ్మతుం డయినపుత్రుని (సమయసే తురక్షణంబునకుఁ) బూజ్యం బయినరాజ్యంబునం దభిషిక్తుం జేసి భూసురులకుఁ బ్రధానవర్గంబునకు నప్పగించి మేరుదేవింగూడి నరనారాయణస్థానం బయినబద రికాశ్రమంబునకుంజని యచ్చట మహాయోగసమాధిచే [2]నరనారాయణాఖ్యుం డుఁ బురుషోత్తముండు నగునాదిదేవు నారాధించి క్షీణదేహుం డై యాత్మాభి హారిశ్రాదాత్మ్యంబు నొందె నంత. 60

చ. సరసత నేనృపాలకునిఁ♪జన్మముసందును భూసురోత్తముల్
సరసిజనాభునిం దగఁ బ్ర♪సన్నతఁ బెట్టిన నంతి మెచ్చి యీ
శ్వరుఁడు దనంత గర్భమున ♪ వచ్చి తనూభవుఁ డై జనించె నా
నరపతి నాభికిఁ బరి యఁ♪నం గనునే నరనాథ యన్యులన్. 61

వ. అంత. 62

సీ. భూవరుఁ డగుఋష♪భుఁడు దనరాజ్యంబుఁ, గర్మభూమిఁగ నాత్మఁ ♪ గాంచి జనుల
కందఱకును బ్రియం ♪ బగునట్లు కర్మతం,త్రంబెల్ల డెలుపంగఁ ♪ దలఁచి కర్మ
ములు సేయుటకు గురు♪వులయొద్ద వేదంబు, సదివి వారలయనుఁ♪జ్ఞను వహించి
శతమన్యుఁ డిచ్చినఁ♪సతి జయంతీకన్యఁ, బరిణయం బై యట్టి♪పడఁతివలన

తే. భరతుఁ డాదిగ సుతుల నూ♪ఱ్వురను గాంచె, నట్టిభరతుని పేరను♪నవనితలము
పురవరాశ్రమగిరి[3]తరు♪పూర్ణ మగుచు, నమరి భారతవర్ష నా♪మమున మించె.

వ. ఆమహాభారతవర్షంబునందుఁ దమతమపేరం బరఁగుభూములకుం గుశావర్త ని లావర్త బ్రహ్మావర్త నార్యావర్త మలయకేతు భద్రసేన నింద్రస్పృగ్విదర్భ కీక టు లనుతొమ్మండ్రు కుమారులను [4]దక్కుం గలతొంబండ్రు పుత్రులకుఁ బ్రధా నులం జేసె నంతం గవి హరి నంతరిక్ష ప్రబుద్ధ పిప్పలాయ నావిర్హోత్ర ద్రమిళ చమస కరభాజను లనువారు దొమ్మండ్రును [5]భాగవతధర్మ ప్రకాశకులై రి (భగ వన్మహిమోపబృంహితంబు లగు) వారలచరిత్రంబులు ముంద రెఱిఁగించెదఁ

---

1 దుర్బుద్ధికి. 2 నిశ్వరోపా స్తి సేయుచు క్షీణ. 3 కుంజపుంజ మగుచు. 4 రాజులుగాఁ జేసె. 5 భగవద్ధర్మంబు గలవా రై రి.

దక్కి-నయెనుబదియిద్దఱుకుమారులు(పిత్రాదేశకరులు నతివినీతులు)మహాశ్రోత్రియులు యజ్ఞశీలురుఁ గర్మనిష్ఠులు నయినబ్రాహ్మణోత్తములైరి ఋషభుండు స్వతంత్రుండై సంసారధర్మంబులం బొరయక కేవలానందానుభవుం డయినయీశ్వరుండై యుండియుఁ బ్రాకృతుండునుంబోలె (గాలానుగతంబు లగు) ధర్మంబుల నాచరించుచు(ధర్మప్రవర్తకులకు సముండును నుపశాంతుండును మైత్రుండును గారుణికుండును నై ధర్మార్థయశఃప్రజానందామృతావరోధంబుచే గృహస్థాశ్రమంబులం బ్రజల నియమించుచుఁ)గొంతకాలంబు నీతిమార్గంబు దప్పక ప్రజాపాలనంబు సేయుచు (వేదరహస్యంబు లగుసకలధర్మంబులు స్వవిదితంబు లయినను) బ్రాహ్మణోపదేశపూర్వకంబుగా ద్రవ్యదేశకాలవయశ్శ్రద్ధర్త్విగ్విధోద్దేశోపచితంబులు గనొక్కొక్కక్రతువును శతవారంబు యథావిధిఁ జేసి సుఖం బుండెనంత.

క. జనవర ఋషభునిరాజ్యం,బున నైహికఫలముఁ గోరుపురుషుని నొకనిం
గనుఁగొన నెఱుంగ మెన్నఁడు, నిసుతేఱుం డతనిమహిమ లేమని చెప్పన్.65

ఋషభుండు పుత్రులకు నీతి యుపదేశించుట.

సీ. ఆఋషభుండు రాజ్యంబు సెయుచు నుండి, యంతట నొక్కనాఁడాత్మయందుఁ
దలపోసి భూలోకఫల మమేధ్యంపక, మోహంబు దిగనాడి పుత్రులకును
దనరాజ్యమెల్ల నర్పణచేసి వెనువెంటఁ, గొడుకులు మంత్రులుఁ గొలిచి రాఁగ
నల్లన యరిగి బ్రహ్మావర్తదేశంబు, నందుల సపుడు మహాత్ములయిన.

తే. యట్టిమునిజనసమ్ముఖంబుఁ జేరి, తనదుపుత్రుల నందఱు దాయఁ బిలిచి
పరమపుణ్యుండుఋషభుండు ప్రణయమొప్ప,హర్ష మందుచునప్పుడిట్లనుచుఁ బ

ఆ. తనయులార వినుఁడు ధరలోనఁ బుట్టిన,పురుషులకును శునకకములకు లేని[లికె.
కష్టములను దెచ్చుఁగాన కామంబుల,వలన బుద్ధి సేయ వలకు మీరు. 67

చ. నరులకు నేతపంబున నసంతసుఖంబులు గల్గు చుండు శ్రీ
కరమతి నాతపంబుఁ దగఁ గైకొని చేసిన బ్రహ్మసౌఖ్యముం
దిరముగఁ గల్గు వృద్ధులను దీనులఁ బ్రోవుఁడు దుష్టవర్తనక్
జరుగుచు నుండుకామికులసంగతిఁ బోకుఁడు మీఁద మే లగున్. 68

వ. మఱియు (సంగనాసక్తు లగుకామికులసంగంబు నిరయరూపం బయినసంసారంబగు మహత్సంగంబు మోక్షద్వారం బగు నట్టిమహాత్ములెవ్వ రనిన) శత్రుమిత్రవివేకంబు లేక సమచిత్తులును శాంతులును (గ్రోధరహితులును) సకలభూతదయాపరులును సాధువులును సగువారలు మహాత్ములనందగుమ హట్టిమహాత్ములు నాయందలిస్నేహంబె (ప్రయోజనంబుగాఁ) గలిగియుండుటంజేసి(విషయవార్తాప్రవృత్తు లగుకుజనులందుఁ) దమదేహగృహమిత్రదారాత్మజాదులందుఁ బ్రీతి లేక యుండుదురు విషయాసక్తుఁ డయినవాఁడు వ్యర్థకర్మంబులం జేయు నట్టిదు

---

1 దేశంబునఁ గ్రతుశతంబు సేసి సుఖం బుండె. 2 మం దిరవునఁ బొందు.

ష్కృతకర్మంబులం జేయువాఁ డెప్పుడును గాపకిర్మ్మఁ డగుచుం (గ్లేశకరం బగు దేహంబు నొందు) చుండుఁ గావునఁ బాపమూలంబు లయినకామంబులు గోరకుఁ డీజ్ఞానం బెంతకాలంబు లేకయుండు నంతకాలంబు నాత్మతత్త్వం బెఱుంగ(ంబడ దాతత్త్వం బెఱుంగ) కుండుటంజేసి దేహాకి దుర్గఖం బధికం బై యుండు లింగదేహం బెంతదడ వుండు నంతదడవును మనంబు కర్మవశంబై జ్ఞానవంతంబు గాకి యవిద్యం బాయ కుండు శరీరంబు గర్మమూలం బగుటనలనఁ గర్మంబులు సేయఁ జనదు (వాసుదేవుం డగు)నాయందుఁ బ్రీతి యెంతెదడవు లేక యుండు నంతెదడవును దేహధర్మంబులు బాధించు విద్వాంసుం డైనను దేహేంద్రి యాదులయందుఁ బ్రీతిసేసిన(మిథునీభావసుఖప్రధానం బగు)గృహాస్థా శ్రమంబు నంగీకరించి (స్వరూపస్మృతిశూన్యుం డై మూఢుం డగుచు) నందు సంసారతా పంబులఁ బొందుఁ బురుషుండు స్త్రీతోడం గూడి యేకీభానంబు నొం (దుట) ది(నకు హృదయగ్రంథియై యుండు) నందు(జనునకు గృహాక్షేత్రసుతా ప్తవి త్తం బులందు నేను నాయది యనియెడిమోహంబు గలుగు నట్టిస్త్రీపురుషమిథునీ భావంబుచే) సంతానంబు గలుగు నాసంతానకారణంబున గృహాక్షేత్రవిత్తా దులు సంపాదింపంబడు నంత మోహం బధికం బగుటంజేసి మోక్షమూర్గంబు ది వ్వగు నిట్లు సంసారంబునం దుండియు మనంబున నెప్పుడు ముక్తిచింతం జేయు నప్పుడు సంసారంబునుం బాయు మోక్షోపాయంబులు పరమగురుండ నైననాయందుల భక్తి నేయుటయు విగతతృష్ణయు ద్వంద్వతితిక్షయు [2]సర్వలో కంబులందులజంతువ్యసనావగతియు [3]నీశ్వరవిషయజ్ఞానాపేక్షయుఁ (దపంబును) విగతేచ్ఛయు (మత్కృతికర్మంబులు) మత్కథలు వినుటయు నన్నె డైవంబు గా నెఱుంగుటయు నన్మగ్నుణకీర్తనంబులను [4]నిర్వైరత్వనామ్యోపశమంబులును దే హగేహంబులందు నాత్మబుద్ధివిహీనయు సధ్యాత్మయోగంబును నేకాంతసేవ యుఁ [5]బ్రాణేంద్రియాత్మల గెలుచుటయుఁ గర్తవ్యావరిత్యాగంబును సచ్ఛ్రద్ధయు బ్రహ్మచర్యంబును గర్తవ్యకృత్యంబులందుల నప్రమత్తుం డగుటయు వాఙ్నియ మనంబును సర్వంబు నన్నకా దలంచుటయు జ్ఞానంబును విజ్ఞానవిజృంభితం బైన యోగంబును (ధృత్యుద్యమంబును)సాత్వికంబును నాదిగాఁ గలతెఱంగులచేత లింగదేహంబు జయించి దేహి గుశలుం డగుచు నుండ వలయు. 69

ఆ. అరయఁ గర్మరూప కృమగునవిద్యాజన్మ, మైనహృదయబంధకృనాదిలతల
నప్రమత్తియోగకృమను[6]మహాచ్ఛురికచేఁ, ద్రెంప వలయు నంతఁ కృ ద్రెంపుతోడి.

ఆ. ఒనర నిట్లు యోగకృయుక్తుండు గురుఁ డైన, భూపుఁ డైన శిష్యకృపుత్రవరుల

---

1 కర్మంబులుం బాయకుండు. 2 సర్వజంతువ్యసననివీక్షణంబును. 3 నీశ్వరదర్శనాపేక్షయు. 4 నిరహంకారంబును గర్మత్యాగేచ్ఛయు సధ్యాత్మ. 5 నాత్మజయంబును శ్రద్ధయు. 6 మహాసురి యుచే. 7 నరపతైన శిష్యవరుల నెల్ల.

యోగయుతులఁ జేయ నొప్పుగా వలయును, గర్మసరులఁ జేయఁ గాదు కాదు.

సీ. జను లెల్ల సర్థనాంఛలఁజేసి యత్యంత,మాంధు లై యిహకంబును మఁబులంమను గోరుదు రల్పసౌఖ్యములకు, సనోజ్ఞవైరంబు లది దుఃఖ నెంతములఁబొందుదురుగానఁమునుఁగని గురుఁ డైన,వాఁడు మాయామోహవశుఁడు జడుఁడును నైనట్టిజంతుపుసంపను, దయ గల్గి మిక్కిలిధర్మబుద్ధిఁ

ఆ. గన్న లున్నవాఁడు గానని వానికిఁ, దెలివుఁ జూపినట్లు దెలియఁ బలికి యతులమగుచు దివ్యమైయమోక్షమార్గంబుఁ జూపవలయు రమణతోడ.

వ. మఱియుఁ బిత్రృగుపజనీబంధుపతిదైవతంబులలోఁ నెవ్వ రైనను (సంసారరూప) మృత్యుర్వరహితం బైనమోక్షమార్గంబుఁ జూప కుండిరేని వా రెవ్వరును హితులు గానేరరు వాఁడుశరీరంబు (దుర్విభావ్యంబు నామమసంబు) సత్త్వయుక్తం బును ధర్మసమేతంబును బాపరహితంబును నగుటంజేసి పెద్దలు నన్ను బుషభుం డంచు గావున (శుద్ధసత్త్వమయం బైన) నాశరీరంబునం బుట్టినకుమారు లందఱును (సోదరుండును మహాత్ముండును గ్రజుండును) నైనభరతుఁ నన్నెక్కాఁ జూచి (యక్లిష్టబుద్ధిచే భక్తిపుం డిదియ నాకు శుశ్రూషణంబు) ప్రజాపాలనంబు సేయుట మీకును బరమధర్మం బని మఱియు నిట్లనియె. 73

సీ. భూతిజాలములుండు భూజముల్ పర్వతుల్, భూరుహములకంటె భోగికులము భోగిసంతతికన్న 1బోధనిష్ఠులు బోధ, మాన్యులకన్నను మనుజవరులు వీరికన్నను సిద్ధవిబుధగంధర్వులు, నారికన్నను సురల్ వారికన్న నింద్రాదిదేవత లిందఱికన్నను, నెన్నఁదసన్మునుల్ నిలఁప నెక్కు-

తే. డంతకన్నను భర్గుఁ డాతఁడు భక్తియధస్థకి నగు. నమలభవ్యుఁ డెక్కి- తతనికంటె విష్ణుఁ డిధికుఁ డాతఁడు విప్రుల నాఁదఁదగు, నవి విప్రుండు దైవంబు సూనఫలకు.

క. భూసురులకు సరిదైవం, బీసచరాచరమునందు నెఱుఁగను నాకున్ భూసురులు గుచుచున్నట్టి,యూసంతోషంబు 2దోఁప నగున్నలయందున్. 75

సీ. మంగళం బైనబ్రహ్మస్వరూపంబును. వేదరూపంబు నగనాదిరూప మగుచున్నవాఁడు దేహము బ్రాహ్మణోత్తములు. ధరియింతు రెప్పుడుఁ బ్రాహ్మబుద్ధి శమదమానుగ్రహసత్యతపస్థితు,లు గల్గువిప్రుండు సద్గురుండు గాన మిక్కిలిభక్తి నగల్గి యకించను, నైనభూసురులదేహములనెలస

తే. నందు చుంపను నాఁడు దేహంబు గాఁగ, నెఱిఁగి వరులగువిప్రుల నెల్ల భక్తి బూజసేయుటయేనన్నుఁగబూజసేయు, టనుచువినిపించి మఱియు నిట్లనుచుఁబలికె.

క. ఈ తెఱఁగు దెలిసి భూసుర,జాతిం బూజించునట్టిజనుఁడును మాయా 4తీతుం డై నిక్కంబుగ, భూతలమున మోక్షమార్గమును 5బొడగాంచున్. 77

---

1 బుద్ధిమంతులు బుద్ధిమంతులకన్నను. 2 లేదు యజ్ఞములందుఁ. 3 యేకాంతు లావిప్రవరుల నెల్ల. 4 పేతులు నై. 5 బొడగందుర్.

వ. ఇట్లు సదాచారు లగుకుమారులకు లోకప్రదర్శనార్థం బాచారంబు లుపదేశించి మహాత్ముండును బరమసుహృత్తును నగుభగవంతుండు ఋషభాపదేశంబునం గర్మ త్యాగంబు సేసి (యుపశమశీలు రగు)మునులకు భక్తిజ్ఞానవైరాగ్యలక్షణంబు లు గలపారమహంస్యధర్మం బుపదేశింపఁ గలనాఁ డగుచుఁ బుత్రశతంబునం దగ్రజుండును (బరమభాగవతుండును భగవజ్జనపరాయణుండును) నగుభరతుని (ధరణీపాలనంబునకుఁ) బట్టంబు గట్టి (తాను గృహమందె) దేహమా త్రావలంబ నంబు సేసి దిగంబరుం డై యున్మత్తాకారుం డగుచుం (బ్రకీర్ణకేశుండై) యగ్ను ల నాత్మారోపణంబు సేసి బ్రహ్మావర్తదేశంబును బాసి జడాంధబధిరమూకపిశా చోన్మాదులుంబోలె నవధూతవేషంబు నొందిజనులకు మాఱు వలుకక మౌనవ్ర తంబునం బుర గ్రామాకర జనపదారామ శిబిర వ్రజ ఘోష సార్థ గిరి వనాశ్రి మాదులయందు వెంటఁ జనుదెంచు దుర్జనతర్జన తాడ నావమాన మేహన నిష్ఠీవ నపాపాణ శకృ ద్రజఃప్రక్షేపణ పూతివాత దుస్సక్తులం బరిభూతుం డయ్యును గణనం బెట్టక పనమదేభంబు మక్షికాదికృతోపద్రవంబునుంబోలెఁ గైకొనకి దేహాభిమానంబునం జ్ఞప్తిచలనంబు గొందక యేకాకి యై చరియించుచుండి నటి సుకుమారంబు లగుకరిచరణోరస్థలంబులు విపులంబు లగుబాహ్వంసకంధరవది నాద్యవయవవిన్యాసంబులుం గలిగి ప్రకృతిసుందరం బగుచు స్వతిస్నిగ్ధదరహాసరు చిరముఖారవిందంబై నవనళినదళంబులం బోలి శిశిరకణనికిలం జెలువొందియు న్యాయతంబు లగుసయన(ంబులచే నొప్పి యస్యూనాధికంబు లగు) కపోలకర్ణకిం రినాసాగండ(ంబులచేఁ దేజరిల్లుచు) నిగూఢస్మితనవదనవిభ్రమంబులం బ్రకా శించుతనగివ్యమంగళవిగ్రహంబుచేఁ బరకాంతలచిత్తంబుల [1]కత్యంతమోహంబు గలుగఁ జేయుచు. 78

ఆ. ధూళిచేత మిగులధూసరితంబు నై, జడలు గట్టి కపుఁ బిశంగవర్ణ
ము నగుకేశపాశమును నెలిఁగించుచు, నితరు లెనరుఁ దన్ను [2]నెఱుఁగకుండ.

క. అవధూతవేషమున ని, ట్లవనిఁ మలినంబు లైనయవయవములతోఁ
దవిలి చరించుచు నుండును, భువి భూతాక్రాంతిఁ డయినపురుషునిమాడ్కిన్.

ఆ. జనుల కిట్లు యోగసంచార మెల్ల వి,మర్శి మనుచు నాత్మ[3]బుద్ధిఁ జూచి
యజగరంబుమాడ్కి నవనిపై నుండె బీ,భత్సకర్మమునకుఁ బాలుపడుచు. 81

వ. ఇట్లు బీభత్సూపంబున నసుంధరం బడి యుండి యన్నంబు భుజించుచు నిరు ద్రా వుచు మూత్రపురీషంబులు విడుచుచు నవి శరీరంబున నంటం బొరలుచుండు మఱియుఁ దత్పూతిసౌగంధ్యయుక్తం బగునాయువు దశగుణిత దశయోజనపర్యం తంబు పరిమళింపఁ జేయుచుండి గోమృగకాకచర్యలం జరియించుచు భగవదం శం బైనఋషభుండు మహానందంబు ననుభవించుచుఁ దనయందు సర్వభూతాం

1 మన్మథశరపరంబులు. 2 ధూళిధూసరములతోఁ గుటిలంబు లై. 3 రోసి.

తర్వామి యగునాసుదేవునిం బ్రత్యక్షంబుగాఁ గనుంగొనుచు సిద్ధిం బొందిన వైహాయసమనోజవపరకాయప్రవేశాంతర్ధానదూరగ్రహణశ్రవణాది యోగసిద్ధులు దమంత వచ్చినం గైకొనక యుండె నని పలికిన శుకయోగీంద్రునకుం బరీక్షిన్నరేంద్రుం డి ట్లనియె. 82

క. మునివర యోగజ్ఞానం,బునఁ జెఱుపం బడ్డకర్మపాశములు గలపెద్దల్
గని యుండెడియైశ్వర్యం,బును బుషభుం డెఱిఁగి యేల ప్రాపంచక యుండెన్. 84

న. అనిన శుకుం డి ట్లనియె. 84

మ. ధరణీవల్లభ నీదునాక్యములు తద్ధర్మం బింతయుం దప్పఁ డె
ట్లరయఁగ నవ్యమృగంబు పట్టువడి తా ప్రాణావేశి నాలుబ్ధకున్
ధర వంచించినమాడ్కి విగ్రియములన్ ప్రదండించి చిత్తంబు వి
ర్బరికాపూదిల కాన యిచ్చుఁ గడు సంరంభంబుతోఁ గ్రమ్మఱన్. 85

క. చిరకాలతపము నైనను. హరియించఁగ నోపుఁ జిత్తమని పెద్దలు నా
మ్మరు జారులకున్ జారిణి,కరణిని నడరించు మనసు కామాంధులకున్. 86

క. కామప్రధాదికముల్, భరమీశ్వర కర్మబంధములు మఱియును జే
తోమూలము లగుటను దా, రీమహిలోఁ మనసు నమ్మ రెప్పుడుఁ బెద్దల్. 86

వి. అది గాన యెన్నఁడు నైశ్వర్యములను జేఁపట్టఁ జూడఁడు లోకస్థిత్యు లైన వారలచే నభివందనంబులు వొంది, వెలయుంగ సవధూతవేషధారణంబుల నెఱిఁగికొనరాఁడగు నభిజనత్వ,రూపంబు గలిగి యూరురూపమందుఁ బరమయోగధ్యానస్థులకు నెల్ల దేహత్యాగసమయంబు నంతిలోనఁ

తే. జూపుచుండియు దేహంబుఁ బాపనిచ్ఛ,యించెనచ్ఛట దివ్యయోగీంద్రవర్యుఁ డతులదివ్యప్రకాశకుఁడమరగురుఁడు,పరమపురుషుండు బుషభుండుప్రార్థివేంద్ర.

న. అంతఁ (విముక్తలింగుండును భగవంతుండును నగుబుషభుండు మనుబుసం దేహాభిమానంబు విసర్జించి కులాలచక్రంబు గులాలునిచేత భ్రమియింపంబడి విస్రష్టం బయ్యును భ్రమియించుగతిం బ్రాచీనసంస్కారవిశేషం బగునభిమానాభాసంబున దేహచలనాదికంబుల నొప్పియుండియు యోగమాయావాసనచే యుక్తుండయ్యె మఱియు నాబుషభుం డొక్కదినంబునం గోకణవంకకుటకాచలోపవనంబున నిజాస్య కృతశిలాకబళుం డగుచు నున్మత్తునిచందంబున వికీర్ణకేశుండు దిగంబరుండు నై సంచరింప వాయువేగవిధూతరేణుసంఘర్షణసంజాతం బగునుగ్రదావానలంబు తద్వనంబు దహింప నందు దగ్ధుం డయ్యె నంత సతనికృత్యంబులు తద్దేశవాసులగుజనంబులు సెప్ప నర్హన్నామకుం డగుతద్రాష్ట్రాధిపతి విని నిజధర్మంబులం బరిత్యజించి స్వదేశస్థులతోడం గూడి దా నాయాచారంబుల సంగీకరించి యథ

1 రూఢి నంత.

ర్మబహుళం బగుకలియుగంబున భవితవ్యతచే విమోహింపుం డై మనుజుల నస
మంజసం బగుపాషండమతాభివేశులం జేసె మఱియును గలియుగంబునం ద
ర్వాగ్జన్మతముల మనుజాధములు దేనహూయమోహితులై శాస్త్రోక్తశౌచాచారం
బులు విడిచి (నిజేచ్ఛంజేసి) దేవతానింద లు సేయుచు నస్నానాచమనాశౌచకే
శోల్లుంచనాదికాపవిత్ర వ్రతంబులం జేయుచు [1]సధర్మబహుళం బగుకలియుగంబు
నం జెఱుపంబడ్డబుద్ధిధర్మంబులు గలిగి వేదబ్రాహ్మణయజ్ఞ పురుషుల దూషించుచు
లోకంబులం [2]దమతిమమతంబులంకుందామె సంతసిల్లుచు (నవేదమూలం బగుస్వే
చ్ఛంజేసి ప్రవర్తించి యంధపరంపరచే విశ్వాసంబుసేసి తమంతన) యంధతమ
సంబునం బడుచునుండుదు రీభుషభునియవతారంబు [3]రజోన్యాప్త లగుపురుషుల
కు మోక్షమార్గంబు నుపదేశించుటకు నయ్యె నదియునుంగాక [4]నప్తసముద్రపరి
వృతంబు లగునిభూద్వీపవర్ష ంబులందలిజనంబులు దివ్యావతార ప్రతిపాదకంబు
శుంబు నగునెవ్వనికృత్యంబులు గీర్తింతురు మఱియు నెవ్వనియంశంబున పుట్టి
కీర్తిమంతుం డగుప్రియవ్రతుండు గలిగె నెంత జగదాద్యం డగుపురాణపురు
షుం డవతారంబు నొంది కర్మపాశంబు గానిమోక్షధర్మంబు దెలిపె వెండి
యు నెవ్వండు యోగమాయోపేతుల నసద్ధ్యాతంబు లగుటంజేసి నిరసించె నట్టి
ఋషభునితోడం దత్సిద్ధికృత ప్రయత్నులగునితరయోగీశ్వరులు మనోరథంబున
నైన నెట్లు సరియగుదు రిట్లు సకలవేదలోకదేవబ్రాహ్మణులకు గోప్తలకుం బరమ
గురుండు భగవంతుండు నగుఋషభునిచరిత్రం బెవ్వరు వినిసను దుశ్చరితంబులు
దొలంగు మంగళంబులు సిద్ధించు మిక్కిలి శ్రద్ధతో నెవ్వండువిన్నను వినిపించినను
హరిభక్తి దృఢంబగు నట్టిహరిభక్తితాత్పర్యముసం(బెద్దలు భాగవతులగుటంజేసి
సంప్రాప్తసర్వపురుషార్థులగుచు వివిధనృజనహేతుకం బగు) సంసారతాపంబును
బాసి [5]యవిరతంబుఁ దద్భక్తి యోగామృతస్నానంబు నేసి పరమపురుషార్థం బ
యినమోక్షంబును జెందుదు రని సప్తద్వీపంబులవారు నేడునుం గొనియాడు
చుండుదురు. 89

ఆ. యాదవులకు మీకు [6]సత్యంతికులగుచు, వైనకృష్ణుఁ [6]డెచటఁ [6]గైనఁ గలఁడు
కొలుచునారికెల్ల [6]గులభుం డై మోసంబు, నిచ్చుఁ జింతసేయ [6]నేల నీకు. 90

---

1 సధర్మలక్షణంబులం గలిగి కలియుగ. 2 దంధపరంపరను దమతమ. 3 బ్రాహ్మణక్షత్త్రియు లకు మోక్ష. 4 సతనియంశంబున సప్తద్వీపములందుఁ బ్రియవ్రతునియంశంబునకు సరిచెప్ప నలవి గా దేవంశంబున శ్రీహరి యవతరించి -మహాయోగధర్మప్రకాశంబు సేసె నాఋషభునిచరితంబు మ నోరథంబునైనఁ బొందలే రతండు యోగమాయను నిరసించి మాయాకల్పితసకలసిద్ధుల నసత్యంబు గాఁ దలఁచె నిట్లు సర్వలోకపూజ్యు లైనజీవబ్రాహ్మణులకు. 5 హరికథామృతపానంబున నిర్వృతు లై పరమపురుషార్థంబైనమోక్షంబు నపేక్షింప రని సప్తద్వీప —ఇట 'మోక్షంబు నపేక్షింప' ర నుటకు 'తయైవ నిర్వృత్యా పరయా హ్యుపవర్గ మాత్యంతికం పరమపురుషార్థ మపి నోఏవాద్రియన్తే' అని మూలము. 6 డెక్క్ డైనఁ.

సీ. నిత్యానుభూతి మా[1]నిజరూపలాభని,నృత్త మై తగుమహో[1]త్పత్తి గలిగి
యతులితవిపులమూ[1]యారచితం బైన,లాభంబునకుం దగు[1]లంబు లేని
మతి గల్గి లోకుల [1]సతివేడ్కఁ గరుణించి, యభయదానం బిచ్చి [1]యందఱు కిల
[2]నవ్యయం బై దివ్య [1]మై మహానంద మై, యత్యంతసేవ్య మై [1]యతుల మైన
తే. తనదులోకంబు సూపంగఁ [1]దగినయట్టి
మోక్షమార్గంబు నెఱిఁగించి [1]ముక్తదేహుఁ
డగుచుఁ దాదాత్మ్య మొందఁ బ్ర[1]త్యక్షవిష్ణు
వై నబుషభుండు జనులకు [1]నద్భుతము గ. 91

భరతోపాఖ్యానము

మ. భరతుం డంత ధరాతలంబుఁ గడఁకం [1]బాలించుచుఁ ధారుణీ
శ రచంస్రం డగువిశ్వరూపునకు ముఁ [1]సంజాత మై యుండి ని
ర్భరకాంతిఁ విలసిల్లుపంచజనిపే[1]రం గల్గుకాంతామణిం
గర మర్థిఁ [1]ధరఁ బెండ్లి యాడె శుభల[1]గ్నంబందు భూవల్లభా. 92

న. ఇట్లు (వినాహితుఁ డై) యూహించజనివలన నహంకారంబుఁ బంచతన్మాత్ర
లు జనించిన నెఱుఁగుఁ; సుమతి రాష్ట్రభుక్కున్దర్శనాచరణ ధూమ్రకేతువు లను
నేవురు పుత్త్రులం బుట్టించె నట మున్నజనాభం బనుపేరం బరఁగునర్వం
భరతుండు పాలించుకతంబున భారతవర్షంబు నాఁ బరఁగె నంత. 93

క. భరతుఁడు పూర్వజు లేలిన, కరణిని గర్మముల నెల్లఁ [1]గైకొని ప్రజలన్
హరికృప నొందుచు నేలెను, ధరణీసురనరులు వొగడ [1]ధరణీనాథా. 94

సీ. భగవంతుఁ డగుజగ[1]త్పతిఁ [3]నల్పంబులు, నధికంబు లైనపె[1]క్కధ్వరముల
సర్వపూర్ణి మలచేఁ [1]దగను జాతుర్హాస్య, [4]ముల నగ్నిహో త్రము[1]వలనఁ గడఁకఁ
బశుసోమములచేతఁ [1]బలమూఁది బూజించి, వేదో క్త మైనయా[1]విమలకర్మ
ములఁగల్గుధర్మంబుఁ[1]బురుషో త్తమార్పణం,బుగఁ జేయుచును మఖం[1]బులనుమంత్ర
తే. ములను బలికెడునాహైన[1]ములను శ్రీశు
నవయవంబులు గాఁగ భూ[1]ధవుఁడు ప్రేమ
ననుదినంబును బాయక [1]ఘనతఁ దలఁచి
యఖలరాజ్యానుసంధానుఁ [1]డగుచు నుండె. 95

క. ఈరీతిఁ గర్మసిద్ధుల, నారయ సత్యంతశుద్ధ [1]మగుచిత్తముతో
నారాచపట్టి భరతుఁడు, ధారుణిఁ బాలించె నధిక[1]ధర్మాని తుఁ డై. 95

న. మఱియు నాభరతుండు శ్రీనత్సకౌస్తుభవనమాలాలంకృతుండును సుదర్శనా
ద్యాయుధోపలక్షితుండును నిజభక్తజనహృదయారవిందనివాసుండును బరమ

---

1 నిజరూపుచేత నివృత్త. 2 నవ్యయంబును మహానందికరంబును, దివ్యంబు నత్యంతసేవ్యమైన. 3 ని గణనాధికము లైనపెక్కుమఖములచేత. 4 లగ్నిహోత్రములచే నతిథిజనము. 5 మనంబంగు.

పురుషుండును నైనవాసుదేవునియందు సధికభక్తి సనుదినంబును జేయుచు నేబదిలక్షలవేలేండ్లు రాజ్యంబుసేసి [1]పెత్తపితామహాద్యాయాతం బగునాధనం బును యథార్హంబు గ బుత్రులకుం బంచి యిచ్చి బహువిధసంపదలు గలగృ హంబును బాసి పులహాశ్రమంబున కరిగె నంతి. 97

సీ. ఏయాశ్రమంబున కేనిరాధీశ్వుండు, డెచ్చటివారల కేనడరించి
ప్రత్యక్షమున వచ్చి కేపాయ కెప్పుడు నుండు, సట్టిరమ్యం బైనయాశ్రమమున
నిలిచి సాలగ్రామశిలలు గల[2]గండకీ,నది యొందు నెంతియుం గదిసి యుండు
పచ్చోట నేకాకి కేయగుచును భరతుండు, బహువిధసవపుష్పఫల్లవముల

తే. నతులతులసీదళంబుల కేనంబుపులను, గందమూలాదిఫలములం కేగంజములను
ఘనత నర్పించి నిచ్చలుం కేదనివి లేక, సేవసేయుచు నుండె నా కేశ్రీశుం జేరి.98

వ. దానంజేసి విగతవిషయాభిలాషుండై శమదమాదిగుణంబులు గలిగి యచ్చెం జేసి యెడతెగక పరమపురుషునిం దిచర్యాభక్తిభరంబున శిథిలీకృతహృదయ గ్రంథి గలిగి సంతోషాతిశయబుద్ధి బులకితాంగుండు నానందబాష్పనిరుద్ధా లోకనయనుండు నగుచు నిజస్వామి ధ్యానపరి(పరశ్శతవిదానుధ్యాన(పరిచిత) భక్తియోగంబునం బరమాత్మ నంగీకరియించి యం బనునమ్మతికాసారంబున వి మగ్నుండగుచుం దా నప్పుడు పూజించుపూజ నెఱుంగకయు ముట్లు భగవదర్పితంబు ధరియించి నే ణాజినవాస స్త్రీపిశునవర్ణసంకులకర్మకట్టిలకశనర్ణజూకలా పంబులు గలిగి మృగాండాంతిగసంగతియు నయి మేశ్వరుని హిరణ్మయపురుషు నిగా నలంచుచు నిట్లనియె. 99

సీ. కర్మఫలంబులం కేగడంక నిచ్చుచు మనో, వ్యాపారమున నిట్టికేయజ్ఞులలోక
ములఁజేసి యీలోకములకు నంతర్యామి, యగుచుం బ్రవేశించి కేయంతరిమాద
నానందరూప మైకేనట్టిబ్రహ్మముంగోరు, చున్నజీవుం డనయం కేదున్నయోగ
శక్తిచేఁదగ నవికేశంబుం బొలనసేయు. చుండి యంతటను మాకేర్ణుండమధ్య

అ. వర్తి యగుచు నిట్లుకే[4]వఱలుచు జగముల,యందు నుండి ప్రకృతికేబొంది కంత
నతులదివ్యమూ ర్తికేయైనయానందమూ. ర్తిమును శరణ మొందె కేభరతవిభుఁడు.

వ. అంత నాభరతుం డొక్కనాఁ డమహీంద్రగృతాభిషేకుం డయి ముహూర్త్రత్రయం బంతర్జలంబులందుఁ బ్రణవోచ్చారణంబు సేయు చుండుసమయంబున నిర్భరగర్భిణి యగునొక్కహరిణి జలార్థిని యై యొంటి జలాశయసమీపంబునకు వచ్చి జలపానంబు సేయునెడ నాసమీపంబున మృగపతి గర్జించి లోకభయం కరంబుగ నాదంబుసేయ నాహరిణి స్వభావంబున భీత యగుటంజేసి బెగ్గడిలి

---

1 సామ్రాజ్యంబు పుత్రులకుం. 2 చక్రతీ, ర్థంబుఁ జేయును బవిత్రంబుగాఁగ' వ్రా. ప్ర.
3 గడుసమర్పణ. 4 వాగ్రూపమున నరు, లందు నుండి. 5 డాచక్రతీర్థంబునం.

(హరివిలోకనవ్యాకులచిత్తయై)దగ్గినమరి గగనంబునకు [1]నెగిరి యుగతతృష
యగుచు నది నుల్లంఘించునెడ భీతికిభయంబునంజేసి యాగర్భంబు దోనిదా
రంబున గళితంబై జలంబులం బడియె నాహరిణి(యుల్లంఘనాదిభయంబునంజేసి)
తత్తీరంబున (నుండుగరిసరిం బడి) శరీరంబుం బాసె నంత నాహరిణిపోతంబు జ
లంబులం దేలుచున్న భరతుండు గను విచ్చి చూచి కిసలయార్ద్రచిత్తుండై (మృత
జనని యగునా)హరిణపోతంబును దనుం బ్రేమంబునకుం గొంపోయి మిక్కిలి
ప్రీతి సేసి యుపలాలనంబుసేయుచుండెం బోషణపాలనప్రీణనలాలనానుధ్యానంబు
ల భరతునకు నాత్మనియమంబు లైనయమ్లాంగయోగంబులును [2]బరమపురుషు
పూజాపరిచర్యాదులు నొక్కొక్కటిగం బ్రమక్రమంబునం గొన్నిదినంబులకు
సమస్తంబును నుత్సన్నం బయ్యె నంత. 101

క. ఘనతపము చలన మొందుట,యును భరతుం డెఱుఁగ కాత్మ(యోగంబునం జ
య్యన భాసి హరిణపోతము, నమదిలోఁ బ్రీతిఁజేసి (తిప్పక చనకే.102

ఉ. అక్కట తల్లిఁ బాసి హరి(ణార్భకి మాన్పులు సేమఁజేసి నే
గిక్కను పోక యున్న నిట (డచ్చిచి నాఁడెం) నీమ్యగార్భకిం
బెక్కుఁడుప్రేమ సేసి చరి(యించుచు నున్నది నాదుసన్నిధిన్
మక్కువచేసి నీవిఁ గడు(మున్నులఁ దగఁ బ్రోతు నెంతయున్. 103

క. శరణని వచ్చినజంతువు, గరుణం గను విచ్చి చూచి (కాంచిఁ బుణ్యం
బరయఁగ నధికఁ గని ము. న్నెఱఁగించిరి సన్మునీంద్ర (లెల్లం బ్రీమనే. 104

వ. అని యిట్లు హరిణనిమిత్తంబుం గినయాప్రేమంబున [3]నత్యాసక్తుండనై యూహసేయు
నాటఁ దన్నివసమిత్కుశకుసుమఫలములాశ్రమాంతరాళంబులఁ గాహరిణడెవపుజాజనాపుల
యెడం దనయొద్దఁ యుచితకోనుచు వృకసాలావృకాగ్రక్రూరమృగంబులవలని
భయంబుం బసెంబుల వెనువెంటం దిరుగుచు (నధికప్రణయభరితాత్ముఁడ
యుం డగుచు నతనిస్నేహంబునం జేసి కొంతసేపు స్కంధంబుల వహించుచు మఱి
కొంతతడ పురంబున నుత్సంగంబున నుంచికొని లాలించుచు నంతసంబు
నొందు మఱియు నాభరతుండు నిత్యనైమి త్తికాదిక్రియాకలాపంబు నిర్వర్తించు
నెడ నంత నంత లేచి హరిణకూణకంబుఁ జూచుచుఁ గించిత్స్వస్థహృదయుం డై
దాని నాశీఃపరంపరల నభినందించుచుఁ జుంబనాదులం బ్రీతిసేయుచు) నతిమో
హంబునం బెంచు చుండునెడ. 105

చ. [4]గురుపులువాతి బిట్టులకి (కొమ్మలఁ జిమ్ముచు నంతి నంత డి
గ్గఱచును గాలు (వ్వచు నఖంబుల గీఱుచు గాసి సేయుచు
న్నొఱగుచు ధారిణీశ్వరుని(యూరుపులక్ శయనించి యంతిలో

---

1 నెగసిపడిన గర్భంబు స్రవించి జలం. 2 జలనంబు నొంద నంత' వ్రా. ప్ర. 3 కుం గొని చని స్నానసమి. 4 ఇది యచ్చుప్రతుల లేదు.

నఱుకడి మెక్కు-చుం బొదలి గ్రమ్మాడుచు నాహరిణంబు లీలతోన్. 106

తే. గరిమ నీగతి మెల్ల నగ్రకెరలు వొడిచి, చెలఁగి యూడంగ భరతుండుగ్రచి త్తమందు సంతసిల్లుచునుండె నాగ్రశ్రమముఁబాసి, హరిణశిఁభక మంతిలోగ్రనుఱికి చనియె.

వ. భరతుం డింతం దస్మృగశాబకంబు గానంబడమికి (వ్యాకులితచిత్తుం డగుచు నష్టధనుండునుంబోలె నతిదీనుం డై కరుణతోడం గూడి తద్విరహావిహ్వలమతి యై దానిన తలంచుచు నతిశోకంబుతో) మనంబు దుఃఖించి యి ట్లనియె.107

తే. హరిణపోతంబ నీకు వగ్రనాతమందుఁ
గూరమృగబాధ లేకుండఁ గ్రగోరు చుండఁ
దలఁగి పోయి తె యనుచుఁ జగ్రత్తంబునందు
రాజవృషభుండు భరతుఁ డాగ్రరాట మంది. 108

తే. తల్లిచచ్చినహరిణపోగ్రతంబు వచ్చి, పుణహీనుండ నగునన్నుఁ గ్రగొంది పాసె
నేమి సేయుదు నే నింక గ్రనెట్లు గందు, జేరి యే రీతిఁ గాంచి రక్షించుకొందు.

క. కట్టా యీయాశ్రమమునఁ, బుట్టినసత్తృణవల్లి మేసి గ్రపాదలిసహరిణం
బిట్టట్టుఁ దిరుగు చుండఁగఁ, బట్టి మృగేంద్రుండు గొట్టి గ్రతిధ్వంసకుఁడో. 110

వ. ఇట్లు భరతుండు హరిణకుణకక్షేమంబు గోరుచు నెప్పుడు వచ్చి నన్ను సంతోషపఱుచు నానాప్రకారంబు లైనతనగతులచేత నన్ను నెప్పు డానందంబు నొందించు ధ్యానసమాధి నున్నప్పుడు నన్నుఁ గొమ్మల గోతకుం డనుటవినోదంబు లెప్పుడు గనుఁగొందు దేవపూజాద్రవ్యంబులు గ్రక్కి- మూర్కొనిపం గొపించి చూచిపం గుమూర్ఛించునుంబోలె దూరంబునుం జని నిలిచి మరల నేఁ బిలిచిన వెనుక నిలిచి యుండు నిట్టిమలఁకవస్వభావంబులు గలుగుట యెట్లు లీభూదేవి యెంతతపంబు చేసెనదియో మాహరిణపాదస్పర్శంబులం బవిత్ర మైనభూమి స్వర్గాపవర్గకాము లైనమునులకు యజ్ఞార్హ యగు నట్టిహరిణపోతంబు నెట్లు గనుఁగొందు నదియునుం గాక భగవంతుం డగుచంద్రుండు [1]మృగపతిభయంబున మృతిజననియ స్వాశ్రమపరిభ్రష్టంబు నై మృగశాబకంబును గొనిపోయి పెంచుచున్నవాఁడో మున్ను పుత్రవియోగతాపంబునం జంద్రకిరణంబులం బాపుదు నిపుడు హరిణపోతంబు దనశరీరస్పర్శంజేసి కళానిధికిరణంబులకన్న సధికం బగుచుఁ బుత్రవియోగతాపంబు నివర్తింపం జేసె ననుచుం బెక్కు-భంగుల హరిణనిమిత్తంబులైనమనోరథంబులచేతం బూర్వకర్మవశంబున యోగభ్రష్టుం డగుభరతుండు [2]భగవదారాధనంబువలన విభ్రంశితుం డగుచు నితరజాతిం బుట్టినహరిణపోతంబుమీఁదిమోహం బగ్గలం బగుచుండ నుండె నని పలికి శుకయోగీంద్రుండు మఱియు ని ట్లనియె. 111

సీ. జననాథ మున్ను మోగ్రక్షవిరోధ మని పాయఁ,గారానిపుత్రాదిగ్రకంబు నెల్లఁ

---

1 'తనయాశ్రమంబునకుం గొనిపోయి. 2 హరిసేవం బాసి యితరజాతిం.

బాసి తపస్వి యై భరతుండు హరిణశా,బకపోషణంబునఁ బాలనము
సటలాలనప్రేమనానుషంగంబుల, మూషికబిల మతిక్రోషమునను
సర్పంబు సొచ్చినచందంబునను యోగ.విఘ్నంబు మిక్కిలి వి స్తరిల్లఁ
ఆ. గాన యెంతనాఁటి కైనను గాలంబు, గడవ రామి నట్లు గాక పోదు
పరమమునుల కైన బాయుఁబు కర్మంబు, లూరు లనంగ నెంతి నరవరేణ్య.
వ. ఇట్లు భరతుండు మృగవియోగతాపంబు గొందు చుండునెడ నామృగశా
కంబు సనుదెంచిన సంతసిల్లు చుండె నంత నొక్కనాఁడు.
మ. భరతుండు డిల్లను చుంత్యకాలము వెసం బ్రాఁపుఁగా నప్పు డా
హరిణంబు గుహథక్తిం బుత్రగతి సంతాప్తస క్తి వీక్షింప నా
హరిణంబుం బసియూత్మిలో నిలిపి జేహపాం బంతటం బాసి తా
హరిణీగర్భముఁ జనించి హరిణం బై యొప్పెఁ బూర్వస
వ. ఇట్లు భరతుండు హరిణీగర్భంబునం బుట్టియు భగవదా
ధనమృగత్వకారణంబుఁ దెలిసి కపుఁ దాపంబు నొందుచు ని
ఉ. రాజులు ప్రస్తుతింప సురరాజసమానుఁడ నై తినూజులక్
రాజులఁ జేసి తాఁ దనులు రాజబుమిం స్రగ్ధ డిటంచుఁ బల్కఁగా
జేజము నొంది మూహరిణదేహమునందలి ప్రీతిఁ జేసి నా
యోజ సెడంగ నేఁ జెడితి నయోగిజనంబులలోన బేల నై.
వ. ఇట్లు శ్రీసారి శ్రవణమనసంకీర్తనారాధనానుసరణాభియోగం
శూన్యసకలమోమం బగుకాలంబు గలనాకి హరిణదేహస్మరణం
యోగవిఘ్నంబు ప్రాప్తం బయ్యె మోక్షదాయకుఁ డైతి ననిని నిమూఢ
డగుచుఁ) డల్లిం బాసి క్రమ్మఱి (నుపశమశీల)మునిగణసేవితం బయి
క్షేత్రం బైన మాల (తరుణిబిడితమ) గ్రామపర్వతసమీపపుల స్వ్యపులహం సై మా
బులకుం (గాలాంజనపర్వతంబునలఁ) జనుదెంచి యుంకు మృగత్వనాశ
గోరుచు (సంగంబు విడిచి యోకాకి యగుచు) శుష్క పర్ణతృణమీదాహారవృత్తి
(మృగత్వనిమిత్తం బగునానదీ)తీర్థంబునందు (నవసానంబు గోరుచుఁ ది త్తిరగోకి
క్లిన్నం బగుచు నుండు)శరీరంబు విడిచె ని శుకయోగీంద్రుండు పరీక్షిన్నరేం
ద్రునకు వినిపించి మఱియు ని ట్లనియె. 117

—❖ భరతుండు హరిణశ్మంబు విడిచి బ్రాహ్మణుం డై జనించుట. ❖—

సీ. హరిణదేహముఁ బాసి యంత నాంగీరసా,న్వయుఁడు పవిత్రుఁడు వంశకరుఁడు
శమదమఘనతపస్స్వాధ్యాయనిరతుండు, గుణగరిష్ఠుఁడు నీతికోవిదుండు
నైనబ్రాహ్మణునకు నాత్మజుం డై పుట్టి, సంగంబువలనను జకితుఁ డగుచుఁ

1 'బుత్రునిగతి నాలించి వీక్షించుచుఁ. 2. సెడుండితిఁ భరను' వ్రా. ప్ర. 3 'యో
రాధనాను స్మరణయోగంబులజేసి యెల్ల కాలంబునుం గలనాకి.

గర్మబంధంబుల ఖండింపఁ జాలుని,శ్వరుని సచ్యుతు నజు శ్రవణమనన [నిక
తే. ములను హరిచరణధ్యానములను విష్ణు,భయమునను జేసి మనమందుఁ బాయ
నిలిపినంస్తుతిసేయుచు నిలిచియుండె, భరితయశుఁడై సభరతుండు పార్థివేంద్ర.
వ. ఇ ట్లంగిరసుండు ప్రథమభార్యయందుఁ బుత్రసవకంబును గనిష్ఠభార్యయందు
స్త్రీపురుషుల నిద్దఱను గలుగఁజేసిన నందుఁ బురుషుండు పరమభాగవతుండును
రాజర్షిప్రవరుండును నుత్సృష్టమృగశరీరుండునుం జరమశరీరంబునం బ్రాప్తవి
ప్రశరీరుండును నగుభరతుం డయ్యె నతం డజన్మంబున నన్యజనసంగంబు జన్మ
పరలకుఁ గారణం బని యత్యంతభయంబు నొంది కర్మబంధవిధ్వంసనశ్రవణ
ములఁ శ్రీహరియనుగ్రహంబునం బూర్వజన్మపరంపరల సంస్మరించుచుఁ
గంబు నున్మత్తిజడాంధబధిరరూపంబుల లోకులకుం జూపుచుండె నంత.

సుండు నాత్మజుని నాత్మసాల్యంబునం బెంచుచుం
ముఖ్యకర్మములచేతఁ సంస్కృతుం జేసి పా
బుసఁ బిచ్చలుం గడఁక శౌచాచారముల్ సెప్పినఁ
భాగవతుం డసమ్మతిని సత్కర్మంబులం గైకొనెన్. 120

గ్నికుమారుండు గర్మంబులయందు నిచ్చ లేక యుండియును బిత్రృ
ర్బంధంబునం(బిత్రృసన్నిధియందె యసమీచీనంబుగా వ్యాహృతిప్రణవ
తం బగుసట్లు) గాయత్రీమంత్రోపదేశంబు నొంది [4]చైత్రాదిచతుర్మాసం
పవేతంబుగ వేదంబుల సధ్యయనంబు సేయు చుండె జనకుం డాత్మజుని
రంబుచే శిక్షింప వలయు ననులోకాచారంబు ననువర్తించి (యాత్మ్రే
యుం డగునాత్మజునందు నభినివేశితచిత్తుం డగుచు శౌచాచమనాధ్యయన
ప్రతినియమగుర్వనలశుశ్రూషణాదికంబు లనఘయుక్తంబు లయినం బుత్రుని
చే నొసరింపించుచు నప్రాప్తమనోరథుం డయ్యె నంత). 121

క. ఈరీతిని గొడుకున కా,చారంబులు గఱపి చింత సిద్ధ్యహముఁ గనం
సారి యగు చుండి విప్రుఁడు, బోరిన దేహంబుఁ బాసి పోయెమిఁదన్. 122

ఆ. తల్లి తండ్రితోడఁ దా నగ్నిఁ జొచ్చిన, సతినిమహిమ లెఱుఁగ కంతిలోన
సవతితల్లికొడుకు లవినీతు లగుచును, శాస్త్రవిద్య లతనిఁ జదువ నీక. 123

వ. ఇట్లు బ్రాహ్మణకుమారుని సవతితల్లికొడుకులు వేదవిద్యలవలనం బాపి గృహక
ర్మంబుల నతని నియమించిన. 124

క. ధరణీసురోత్తముఁడు దా, నరుదుగఁ దమవారు సెప్పినవి యెల్లను నే
మఱ కందుఁ బ్రీతి సేయక, నిరతము గృహకర్మములఁ నెఱపుచునుండెన్. 125

వ. ఇట్లు గృహకర్మప్రవర్తనుం డగుచు (నుండ మూఁక లగుద్విపాత్పశువులచే

---

1 డోటను విప్రుఁ డాతనిని వాత్స. 2 గాఁ జవులాదికర్మములచేతం బ్రీతిఁ బుట్టించి. 3 డావి
ప్రసుతుండు గైకొనియె సత్కర్మంబులఁ భూవరా' 4 యనుపాతరైవె యధ్యయ. వ్రా. ప్ర.

నున్న త్త జడ బధిర యని యుపహాయమానుం డగునపుడు తదనురూపంబు లగు సంభాషణంబుల నొనర్చుచుఁ బరేచ్ఛాయదృచ్ఛలంజేసి విష్ణువేతనయాచ్ఛా దులనలన నియుక్తకర్మంబులం బ్రవర్తించుచు.) 126

తే. అతులమృష్టాన్న మైన శుష్కాన్న మైన
నెద్ది వెట్టిన జిహ్వాకు హితువు గానె
తలఁచి భక్షించుఁ గా కొంపుఁ దలఁచి మిగులఁ
బ్రీతి సేయఁడు రుచులందుఁ బెంపుతోడ. 127

వ. మఱియు నావిప్రుం డాత్మ నిత్యానందసుఖలాభంబు గలిగి యిహసుఖదుఃఖంబుల యందు దేహాభిమానంబు సేయక శీతోష్ణవాతవర్షాతపంబులకు నోడి పై చీర గప్పక వృషభంబునుంబోలెఁ (బీనుండును గరినాంగుండును నగుచు) స్థండిలశాయి యై [1]రజఃపటలంబునుం గప్పంబడిసదివ్యమాణిక్యంబునుంబోలె సనభివ్యక్తబ్ర హ్మవర్చసుఁ డై మలినాంబరపరీతకటితటుండు నతిమసీలిప్తయజ్ఞోపవీతుండునగు టంజేసి యజ్ఞజనంబు లతండు బ్రాహ్మణాభాసుండు మండుండు నని పలుక సంచ రించు చుండుం గర్మమూలంబునం బరులవలన నాహారంబు గొనుసపుడు) దమ నారును నియమించినవ్యవసాయకర్మంబునందు [2]క్షేత్రవిహితసమవిషమన్యూ నాధికంబుల నెఱుంగక ప్రవర్తిల్లుచు నూఁక తవుడు తెలికపిండి పొట్టు మాఁడు ద్రబ్బెడ యాదిగాఁ గల ద్రవ్యంబులయందు నరుచి సేయక యమృతసమానం బుగా భక్షించుచుం జేనికానలి యుండునెడ నొక్కనాఁడు. 128

—❖ వృషలరాజభృత్యులు కాళిబలికి భగతునిఁ గొంపోవుట. ❖—

క. పురిలోన వృషలపతి దా, నరుదుగ సంతానకాముఁ డై వేడుకతోఁ
బురుషుఁ డగుపశువుఁ గాళికి, దఱుముక గొనిపోవఁ బశువు దలఁగిన భృత్యుల్. 129

ఆ. అరసి కాన లేక యారాత్రి వీరాస,నమునఁ జేనికాపు విమలబుద్ధి
నున్న విప్రయోగి నొయ్యన పొడగాంచి, పశువు మంచి దనుచుఁ బట్టి రతని. 130

క. ఆరీతిని భూసురవరు, నారయ నాకాళికాగృహమునకు భృత్యుల్
బోరనఁ గొనిచని సల్పిరి. చారుతరాభ్యంజనాదిసంస్కారంబుల్. 131

వ. ఇట్లభ్యంజనాదికృత్యంబులు దీర్చి నూతనవసనంబు గట్ట నిచ్చి గంధపుష్పాభ రణాక్షతాలంకృతునిం జేసి మృష్టాన్నంబులు భుజియింపం బెట్టి ధూపదీప(మాల్య లాజకిసలయాంకురఫలోపహారాదులు సమర్పించి పంచమహావాద్యఘోషంబుల తోడ నాపురుషపశువుం గాళికాదేవిసమ్ముఖంబున నాసీనుం గావించి రావృషల పతి పురుషపశువుర క్తంబున భద్రకాళి సంతోషపెట్టం దలంచి కాళికామం

---

1 రజోనికరంబునఁ గప్పంబడినవాణియుంబోలె బ్రహ్మవిద్య గలిగి సర్వజనఁబు లితండు నష్ట బ్రహ్మణ్యుండు మందుం డని పలుక. 2. వైషమ్యపక్షపాతంబు లెఱుంగక,

త్రాభిమంత్రితంబు (నతికరాళంబు) నైనఖడ్గం బంది (నిజాభీష్టసిద్ధికి) హింసింపం
దలంచిన. 132

సీ. సర్వభూతములకు [1]సఖుఁడును బ్రహ్మభూ, తాత్ముఁడు నిర్వైరుఁ డయినబ్రహ్మ
సుతుని తేజం బంతఁ జూడ దుస్సహ మైన, భయ మంది వడఁకుచు భద్రకాళి
క్రోధంబు ముమ్మడిగొనఁగ హుంకారంబు, సలుపుచు నట్టహాసంబు సేసి
పాపాత్మలును దౌష్ట్యపరులును రాజస, తామసకర్మసంస్థానులగుచు

తే. విప్రవరు నట్లు హింసించువృషలపతిని, భృత్యవర్గంబుఁ దోదలల్ పృథ్వీగూల్చి
యపుడు వృషలాధిపునిశిరమంది లీలఁ, బాడి యాడుచు నందంద కీడసలిపె. 133

క. ధరలోన నెన్న రేబియు, ధరణీసురవరుల కెగ్గుఁ దలఁచిరయేనిన్
నెరయంగఁ దార చెప్పుము, హరి ధరణీసురన రేణ్యులం దుంచుటచేన్. 134

ని. మఱియును. 135

ఉ. అచ్చట విప్రపుత్రుఁడు భరించుక బాలకు లుంచుకోక చంచలమై
వచ్చిన నాయువు గర్భనివాసమునందును గష్టియుండుటం దా
నెచ్చటి భూమి ముచి హృషీకేశుఁడనం గల్మషౌఘముల్ నెంతియుఁ
మచ్చికతోడ విల్చి యనుగ్రహమానసము నొందుకై యుండె నెంతియున్. 136

ని. మఱియు నావిప్రనందనుఁడు చండికాగృహంబు వెలుపడి క్రమ్మఱఁ జని కానలి
యుండు నెడ. 137

సీ. అంతటఁ గొన్నిహోరలసమయము నందు సింధుభూపాలసమేతుఁడగుచు
ఘీరతి నిక్షుమతీతీరమునఁ గ్రమ్మ, కపిలమహాముని గాంచి తత్త్వ
విజ్ఞాన మెఱిఁగెడు పగిదిఁ బ్రశ్నలతోడుతఁ బరి, కాగోహణము చేసి యుచితగుణుఁడ
నాలోన నాశిబి [2]కావహు లాచేనఁ, గా పుణ్యవిప్రుని గాంచి వచ్చి

తే. శిబిక మోపింత మీతనిచేత నమచుఁ, బట్టి మూఁపున బల్లకిఁ బెట్టి మోవు
మనుచు మోపించువంత భద్రరామునంఘ, శిబిక మూఁపున విడియంపఁగ నింతలేక.

క. తనమనసుకొలఁది నప్పుడు, మునుకొని యట్లు ప్రయత్నముఁ జేయవఁగ నా
జనపతి యేమొన్నఁ డై, చనుట యెఱిఁగి శిబిక మోయఁజనులకు వనియెన్.

ఆ. మీరు లిప్పుడిచటఁ జేరి మిక్కిలి ప్రయత్నబుతోడఁ దగినిఁ జేయఁ జుండి
విషమ మగుచు గమనవేగంబు నను బాధ, బెట్టుచున్న దనిఁ జెప్త లలరి.

వ. దేనా యావిషమగమనంబు మావలన నైనది గా [3]దీతిరీయవాహకుండు సుఖ
గమనంబు గా [4]నడవ నేరండు వీనితోడ మేము నడవ నేర మనిన రహూగణుం
డనునారా జు(పాసితివృద్ధజనుం డైనను బలాత్కారంబునన బుట్టినకోపంబున)
గోపించి విమర్శ దప్పి నీయు గప్పినవిప్పనుంబోలె నెఱుంగ రాని బ్రహ్మతేజంబు

---

1 'సముఁడునెచ్చెలియును, నాబ్రహ్మబుషిసుతుం డైనవిప్ర. 2 కాహోహకులు చేసికాపున్న.
3 దీవింతవాఁడు. 4 నడవం డనిన నారాజు' వ్రా. ప్ర.

గలబ్రాహ్మణునికిం గంటంకంబుగా నిష్ఠురవాక్యంబుల నిట్లనియె. 141

చ. అలసితి వెంతయుఁ ముసలి నీ వాకట డస్సితి [1]వెన్ను మిక్కిలిం
బలుచనయున్న నీశిబిక భారము దూరము మోసి తేగలిగి
నిలిచెద వంచు భూవరుఁడు నిష్ఠురముల్ దగఁ బల్క నాయెడం
బలుకక మోసె నాశిబిక బ్రాహ్మణవర్యుఁడు పార్థివేశ్వరా. 142

వ. అప్పుడు వివిధప్రపంచదర్శకుం గడపటిశరీరం బయిన కళేబరంబుగందు సహం
కారమమకారంబులం బొంద నీక మిథ్యాజ్ఞానరహితుండై బ్రహ్మ[2]భూతుండై
మహానవగ్రతంబున నాశిబిక మోచు చున్నవిషమగమనంబుఁ జూచి యతికుపితుం
డగుచు నాభూవరునకు వెండియు నిట్లనియె. 143

సీ. ఓరిదుర్మద విను నీ కొరిజీవన్మృత, నామోక్షుఁ డవ్వించి నీ వడచె నీవు
సవక్రసూర్గంబు నీ శిక్షయు విడిపించి, నడపింతు నిన్ను సన్మార్గమందు
ననిరాజగర్వాంధు నీ డగుచు గుణత్రయం,బు నృద్ధిఁ బొందిన ప్రభావము డ
బ్బిడిప్రలాపముల్ నివల్కుచుఁ జిరంబు జూచి, శమదమాదులచేఁ బ్రశస్తుఁ డగుచు

తే. నగపతి బ్రహ్మస్వరూపమై నకలభూత,ములకు సత్యంతహితుఁడై నభూసురుండు
యోగిన ర్షిన డెలిసె నీక్షింపు మన్నరాజు. నంత వీక్షించి యల్లనిఁ బల్కనుచుఁ బలికె.

భరతుండు సౌవీరాధిపతికి బ్రత్యుత్తరంబు నిచ్చుట.

వ. ఎవ్వేంద్రా నీవు సెప్పునది సత్యంబు భారం బీశరీరంబునకే కాని నాకుం గలుగ
నేర దైనను స్థౌల్యకార్శ్యంబులు వ్యాధులు నాధులు శ్రుత్యృష్టులు నిచ్ఛావిరోధ
భయంబులు జరామరణంబులు రోషనిద్రాజాగరణంబులు నహంకారమమకార
మదశోషణాదులును దేహంబుతోడన జనియించుం గాని నాకుం గలుగ నేరవు
జీవన్మృతుండ నేను కా(దాద్యంతంబులు గలుగుటంజేసి)యందఱయందును గలిగి
యుండు స్వామిభృత్యసంబంధంబులు విధికృతంబు లగుచు వ్యవహారంబులం
జేసి శరీరంబులకుం గలుగుం గాని జీవునికి లేకయుండు నదియును గాక రాజాభి
మానంబున నీవు నన్నాజ్ఞాపించెదవేని బ్రమత్తుండ వై ననీకుం బూర్వస్వభావం
బెట్లుండె నట్లు గా[3]క యే నేమి సేయుదు నెఱింగింపు మున్మత్త(మూకాంధ)జడ
లఁబోలె సహజస్వభావంబునం బొందినవానియందు నీశిక్ష యేమిలాభంబుఁ
బొందింప నేర్చు నదియునుం గాక స్తబ్ధుండు మత్తుండు నై ననాకు నీశిక్ష వ్యర్థం
బగు నని పలికి యుపశమశీలుం డైనమునివరుండు పూర్వకర్మశేషంబునం గల్గు
భారవాహకత్వంబుం దలంగం ద్రోయుటకు భారంబు వహించి శిబిక మోచు
చుం జనునెడ నారాజవల్లభుండు దత్త్వజ్ఞానాపేక్షితుం డై చనియెడివాఁ డగు
టం దనహృదయగ్రంథివిమోచకంబులును బహుయోగగ్రంథసమ్మతంబులును
నగుబ్రాహ్మణవాక్యంబులు విని యాశిబిక దిగ్గన డిగ్గ నుటకి యావిప్రునకి

1 ఁమేను, 2 స్వరూపము గలిగి, 3 నెఱింగించెద నున్మత్త' వ్రా. ప్ర.

సాష్టాంగదండప్రణామంబు లాచరించి సర్వగర్వవర్జితుం డై ముకుళితహస్తుం డగుచు ని ట్లనియె. 145

సీ. ధరణీసురులలోనఁ గ్రదలఁప నెవ్వఁడవు నీ, వవధూతవేషి వై గ్రయవనియందు
నేమిటికై చరిగ్రయింపంగ వచ్చి తి,చట నొక్కఁడవు నొంటి గ్రసనుట నేఁడు
సనుఁ గృతార్థునిఁ జేయఁగ్రననుకూలుఁడగుచున్న,యట్టియాకపిలమగ్రహాముసీంద్రుఁ
డవొ నీమహత్త్వంబు గ్రదవిలి విచారింప, నెఱుఁగక చేసితిఁ గ్రగరుణఁ జూడు

తే. తప్ప వై రింపు నే యమగ్రదండమునకు, హారునిశూలంబునకును వగ్రజ్రాయుధమున
కనలచంద్రార్కధనదశగ్రస్త్రాస్త్రములకు, వెఱవ విప్రుని కేమది గ్ర వెఱచినట్లు.

వ. మఱియు నిస్సంగుండ వయి జడుండునుంబోలె నిగూఢవిజ్ఞానంబు గలిగి చరియించుచు నున్ననాఁడవు నీచనంబులు యోగశాస్త్రసమానంబు లై నాజ్ఞానసంబులకు నభేద్యంబు లయి యున్న వే (నవిష్ణుకళావతీర్ణుండు సాఙ్ఖ్యకారియు నగు)కపిలమహామునివలన బ్రహ్మవిద్య డెలియం గోరి చను చున్ననాఁడ నీవు లోకనిరీక్షణార్థం బవ్యక్తలింగుండ వై చరియించు చున్నకపిలమహాముసీంద్రుం డవు గాఁ బోలుదువు మందుఁ డై నగృహస్థుండు యోగీశ్వరచరిత్రంబు లెట్లు లెఱుంగ నేర్చుఁ గర్మవశంబున ద్విష్టంబై శ్రాంతి వహించుచు (నడచుచు)నున్న యీయాశ్రమంబు నాకు(నుంబోలె)[1]నీకు నగు నని తోఁచుచున్న దది యెట్లనిన ఘటంబు లేక జలంబు దేరానిఱెఱుంగుగు లేనివి గలుగనేరవు గావున బ్రహ్మణ మూలం బయిసలోకవ్యవహారంబు సత్పథంబున సమ్మతం బై యుండుటఁజేసి నీ వాడునాక్యంబులు నాకు సమ్మతంబు గానేర వని సింధుదేశాధీశ్వరుండు విని పించిన నావిప్రుండు లోకవ్యవహారంబునకు నిత్యత్వం [2]బౌపాధికం బగుం గాని నిత్యంబు గా నేర డని దృష్టాంతనిదర్శనంబు గా ని ట్లనియె. 147

సీ. పావకశిఖలచే గ్రభాండంబు దాఁ దప్ప, మగుఁ దప్తఘటముచే గ్రనందు నున్న
జలము తపించు నాగ్రజలముచేఁ దండులం,బులు తప్త మొంది యగ్రప్పుడు విశిష్ట
మైనయన్నం బగు గ్రనాచందమునను దా, దేహేంద్రియంబులఁ గ్రదెలివితోడ
నాశ్రయించుక యున్నగ్రయట్టిజీవునకు దే,హంబునఁ బ్రాణేంద్రిగ్రయాదికమున

ఆ. జరుగు చుండు నిట్లు గ్ర సంసారఘటశిక్ష,రక్షకుండు నయినగ్రరాజు దుష్ట
కర్మములకుఁ బాసి గ్రకంజాక్షపదసేవఁ, జేసె నేని భవముఁ గ్రజెంద కుండు.148

ఆ. అనుచు ధారుణీసుగ్రరాత్మజుఁ డీరీతిఁ, బలుకుటయును రాజు గ్ర పరిణమించి
వినయవాక్యములను గ్ర వినుతించి క్రమ్మఱఁ, బుణ్యుఁ డై నసింధుగ్రభూవరుండు.

వ. మహాత్మా నేను రాజ ననియెడియభిమానమదాంధుండ నై మహాత్ములం దిరస్కరించిననన్నుఁ గరుణింపుము నీ వార్తబంధుండవు నీకృపాదృష్టిం జేసి మహాత్ముల నవమానంబు సేసినదురితంబువలన విముక్తుండ నయ్యెద విశ్వసుహృత్తవై న

1 'నీయది యని తోఁచు. 2 బాధోపేతం బగుం' వ్రా. ప్ర.

నీకుం గోపంబు గలుగనేర దసమర్థు లయినమాబోంటివారలు మహాజనావమానంబున శీఘ్రంబ నశింతురు గావున నీపు కృపాదృష్టి వయి సన్ను మన్నింపు మనిన నావిప్రుం డిట్లనియె. 150

క. కడువేడ్క నీ వవిద్వాం,సుడవై యుండియును మిగులఁ బ్రజోద్యము విద్వాం
సుడుఁబోలెను బలికెద వి,ప్పుడు మే లన వచ్చుఁ గొంత ప్రపురుషులలోనన్.

ఆ. పరఁగఁ బెద్దలీ ప్రపంచ మంతయుఁ దథ్య, మనరు నీవు తథ్య ప్రమనుచుఁ బలికి
తట్లు గాన నిన్ను ప్రసధికుండ వని పల్క, రాదు నాకుఁ జూడ ప్రరాజచంద్ర.152

సీ. యజ్ఞాదికములందుఁ ప్రనామ్నాయములయందుఁ, దఱుచుగాఁ దత్త్వవాప్రదంబులేదు
స్వప్నంబునందుల ప్ర సౌఖ్య మూకారంబు, నందుల నిత్య మై ప్రయంత లేని
యట్టిచందమున వేప్రదాంతవాక్యంబులు, తత్త్వంబు నెఱిఁగించి ప్రతలఁగుఁ గాని
నిత్యంబు లై యుండఁ ప్రనేరవు పుంసుని,చిత్తంబు గుణములఁ ప్రజెంది యెంత

తే. కాల ముండును మఱి యంత ప్రకాలమందు, నరయ విజ్ఞానకర్మేంద్రి ప్రయములచేత
మరిగి ధర్మంబులను సధర్మంబులన్లు, నగిలి పుట్టించుచుండు సత్ప్రత్యంతమహిమ.

వ. మఱియు ధర్మాధర్మ నాసనాయుక్తంబు విషయానురక్తంబు నైసచిత్తంబు గుణ ప్రసంహారంబులచేత వికారంబు నొంది దేవతిర్యఙ్మనుష్యరూపంబు లయినదేహంబులం బుట్టించుచుఁ గాలప్రాప్తంబు లై సనుఖసుఃఖతదుభయస్థలంబుల సనుభవించుచు నసవరతంబు జీవునికి బ్రత్యక్షం బగుచు స్థూలసూక్ష్మరూపంబుల నుండు స్వాంతంబు గుణరహితం బైన ముక్తకారణం బగు ఘృతనవస్థలు గలదీపంబు సధూమశిఖలం బుట్టించు ఘృతవస్థలు నాశంబు నొందిన స్వరూపంబుఁ బొందు నీచెఱుంగున మనంబు గుణకర్మానుబంధం బైన సిజన్మాదులం బుట్టించు గుణకర్మంబులం బాసి నేనిం బరతత్త్వంబు నొందు జ్ఞానేంద్రియంబు లేనును విషయంబులమీఁదఁ బోదు బుద్ధి లేనును సభిమానంబును ననునేకాదశవృత్తులం గూడినమనంబు జీవునికి ననసంఖ్యంబు లయినజన్మంబులఁ బొందించు మనోవృత్తుల నతిక్రమించిన జీవుండు పరంజ్యోతి యైననారాయణస్వరూపంబుగా నెఱుంగుము స్థావరజంగమంబు లయినప్రపంచంబునకుం బవనుండు ప్రాణం బై యున్నచందంబున నీశ్వరుండు సర్వభూతాంతర్యామి యగుచు జీవాత్మస్వరూపంబున నుండు జీవాత్ముండు జ్ఞానోదయంబునం జేసి మాయ నెంతకాలంబు గెలువకుండు నంతకాలంబు ముక్తసంగుండు గా డరిషడ్వర్గంబును జయించి పరతత్త్వంబు నెఱింగిన నీశ్వరుం డిచ్చుఁ జిత్తం బెంతకాలంబు విషయాసక్తం బగు నంతదడివు సంసారచక్రంబునందు సంచరించుం గావున మహావీరుండై ననుం దనకు శత్రు వైనమనంబు నప్రమత్తుం డయి యిచ్ఛావిహారంబున జరగ నీక పరమగురుం డైన శ్రీహరిచరణోపాసనాస్త్రంబునం జిత్తంబు గెలిచినం బరతత్త్వంబు నొందు నని విప్రుండు వలికిన నతనిమహిమకు వెఱఁగంది బ్రాహ్మణు

నకు నమస్కా-రంబు సేయుచు భూవరుం డి ట్లనియె. 154

ఉ. కారణవిగ్రహంబు నుపకారకాయము నీయవధూతవేషముఁ
భూరిధరామరత్వమును గ్రబూర్వసమాగమ మాత్మిభావముం
జారువిహారము స్నేతులగ్రశాంతిగుణంబును గూఢనర్తనం
బారయఁ గల్గునీకు నసగ్రయంబును మ్రొక్కెదఁ బెక్కుభంగులన్. 155

మ. జ్వరితార్తుం డగురోగి కౌషధ మతీగ్రష్టం బై నచందంబునన్
1ధరలో నాతపతప్తదేహి కమృశీగ్రాం బై నతోయంబునున్
గరిమం గోరినరీతి నెంతయు నహంగ్రకారాహితవ్యష్టుఁడై నై
పరఁగున్ నాకును నీవచోమృతము ద గ్రప్పిన్ మందు వే ఱున్నదే. 156

ఆ. విప్రవర్య నేను గ్రవేడ్కతో నానశే,యంబు లెల్ల నిన్ను గ్రనడిగి తెలియఁ
దలఁచి యున్ననాఁడఁ గ్రదప్పకయెఱిఁగింపు, ముచితవృత్తిఁ దత్త్వగ్రయోగ మెల్ల. 158

న. (అని యడిగినఁ బూరాజుసకు విప్రుం డి ట్లనియె.)

తే. కాన వచ్చినఫలములు గ్రకర్మమూల, మగుటఁ జేసియు సంసారగ్రమంగుఁ జిత్త
మెపుడువర్ధించుచుండఁగాగ్రనెఱుఁగ లేవు,తి త్త్వయోగంబుమిగులనిగ్రత్యంబటఁచు.

ఏ. 2మఱియు నీవసుంధర నున్నచరిణంబులకు నెక్కుఁ జంఘ లామోద మానుపు లాపాడవుస నూరువు లందులకు నుపరిప్రదేశంబు మధ్యం బటమోద నుర మందులకు నెక్కున కంఠం బటమోద స్కంధం బందుల దారు నాదారువుస శిబిక శిబికయందు రాజ సనియెడియభిమానంబు గలిగి నీవున్నవాఁడి విట్టిశోచ్యు లయి కష్టదశం బొందిన జనులడయ లేక నిగ్రహించి నీవు ప్రజాపాలనంబుసేయు చున్ననాఁడ ననుగర్వంబును మానవంతిమహాత్మ్యులసభలలోనఁ బూజ్యుండవు గాకి యున్ననాఁడ వీస్థావరజంగమంబులకు నివాసస్థానంబు వసుంధర యైనచందంబున సత్కి గ్రియలచేత నెఱుఁగం 3దగినజగత్కారణం బైనతి త్త్వంబు నెఱిఁగించెదఁ బరిమాణసముదయం బీధరిత్రి యైనచందంబున 4వివిద్యామనంబులచేతం గల్పితంబయినకృశోస్థూలబృహదణుసదసజ్జీవాజీవద్రవ్యస్వభావాశయకాలనామ బుద్ధిరూపం బైనమాయచే జగత్తు రెండవది యై కల్పింపంబడియె 5బాహ్యాభ్యం తరంబులం గలిగి స్వప్రకాశంబై భగవచ్ఛబ్దనాచ్యంబును విశుద్ధంబును బరమా ర్థంబును జ్ఞానరూపంబును నైనబ్రహ్మం బొకటియ సత్యంబు జగ త్తసత్యం

---

1 న్నరయ న్నాతపత్తప్తదేహి గడుశైత్యం బైనతోయంబునకు. 2 అని యభ్యర్థించిన విప్రుం డి ట్లనియె మఱియు. వ్రాతప్రతుల 158-వ వచనము లేదు. 158-వ పద్యము రహూగణుఁ డెప్పినది గాను నవ్వలివచనము విప్రునిదిగాను గ నిపించుచున్నది.3 వచ్చినవ్యవహారమాలంబు గలిగినేని నెఱిం గింపుము. 4 నవిద్యామయం బైనమనంబుచేత. 5 బాహ్యాభ్యంతరపరిపూర్ణంబును శుద్ధజ్ఞానస్వరూపం బును బరమార్థంబు నేకంబును సత్యంబును బ్రత్యగ్రూపంబును భగవచ్ఛబ్దసంజ్ఞికంబు నైనశబ్దంబు వాసుదేవుం డని పెద్దలు వలుకుదు రని శూరసేనసింధుదేశాధీశుం డైనరాజున కెఱిఁగించి మఱియు.

బగు నని పలికి మఱియును. 160

సీ. ధరలోన బ్రహ్మంబుఁ దపమున దానంబు,లను గృహాధర్మంబులను జలాగ్ని
సోమసూర్యులచేత శ్రుతులచే నైనను, బరమభాగవతులపాదసేవఁ
బొందినమాడ్కిని బొందంగ రా దని, పలుకుదు రార్యులుఁ బరమమునులు
ఘనతపోబాహ్యసౌఖ్యములకు విముఖులు, నయిష్టిపుఁజ్యులు హరిగుణాను

తే. మోదితాత్ములు సగుబుధపాదసేవ, ననుదినంబును జేసిన నంతమీఁద
మోక్షమార్గంబునకును బద్మాక్షునందుఁ, బట్టు1వడియుండు నెప్పుడుఁబరఁగ బుద్ధి.

వ. నరేంద్రా యేను బూర్వంబున భరతుం డనురాజను సర్వసంగపరిత్యాగంబు సేసి భగవదారాధనంబు సేయుచు మృగంబుతోడిస్నేహంబుకతన మృగంబ నై పుట్టియు నందును హరిభక్తి దప్పకుండినకతంబున నిప్పుడు మనుష్యుండు నై మనుష్యసంసర్గంబును బాసి యేకాకి నై చరియించుచున్నవాఁడ నరుండు వృక్ష సంసేవంజేసి సంసారమోహంబును బాసి హరిధ్యానకథలచే లబ్ధజ్ఞానుం డై పుండరీకాక్షునిం బూజించుచుం బరలోకంబునం బొందు నని ఎలిక విప్రుండు మఱియు ని ట్లనియె. 162

సీ. ధరణీశ మాయచేతను దాఁటఁగా రాని పదమునఁ బెట్టంగఁబడ్డజప్పుఁ
డెలమిమై గుణకర్మములఁ జేయుచునుఁ లాభ, మాశించి తిరుగు బేహారిమాడ్కి-
ఫల మపేక్షించుచుఁ బాయక జీవుండు, సంసారగగనసంచారి యగుచు
సనవరతము నుండునామహావనమందుఁ, గామలోభాదితస్కరులు గూడి

తే. ధరణి విజితేంద్రియుఁడుగానినరునిఁ బట్టి, ధర్మమనియెడియామహాధనము నెల్ల
నరసి కొనిపోవుచుండుదురనుదినంబుఁ, గాన సంసారమందు నాకాంక్ష పలదు.

క. అరయఁగ సంసారాటవిఁ, దరలక మాపుత్రమిత్రదారాదు లనం
2బరఁగుచు నుండెడువృకములు,పదువడి నరబస్తములను భక్షించు పడిన్ .164

తరలము. మలసి సంస్మృతిఘోరకాననసమందిరంబుల నెల్లచోఁ
జెలఁగి గుల్మలతాతృణాదులచేత గహ్వర మైనని
శ్చలనికుంజములందు దుర్జనసంజ్ఞలం గలమట్టికం
బులనిరోధము దన్ను సోకినఁ బొందు దుర్దశ నెప్పుడున్. 165

ఆ. మఱియు నీగృహస్థమార్గంబునం దెల్ల,విషయములను బొంది విశ్వ మెల్లఁ
గడఁకతోడ నిట్లు గంధర్వనగరంబుఁ, గాఁ దలంచి మిగుల మోద మందు.

ఆ. మరగి కాననమునఁ గొఱవిదయ్యముఁగాంచి,యగ్నిఁ గోరివెంట సరుగుమాడ్కిఁ
గాంచనంబు గోరి కలవారియిండ్లపం,చలను దిరుగు నరుఁడు చలన మంది.

ఆ. బహుకుటుంబి యగుచు బహుధనాపేక్షచే, నెండమావులఁ గనియేఁగుమృగము

---

1 బుద్ధి నెప్పుడు భక్తి గలిగి. 2 బరఁగెడు-గోమాయువృకములు-మాయికవృకములు-పరువడి మానవునిఁ బట్టి భక్షించు.

కరణిఁ బ్రేమఁజేసి గురువులు నాఁయుచు, నొక్కచోట నిలువకుండు నెపుడు.

ఆ. మఱియు నొక్కచోట మత్తుఁడై పవనర,జోహరాతుఁడగుచుఁ జూపు దప్పి
ది క్కెఱుంగ కొండుగదిశ కేఁగుపురుషుని,కరణిఁ దిరుగు సరుఁడు సరవరేణ్య.

ప. మఱియు నొక్కచోట నులూకధిల్లీస్వనంబులతోడ సమానంబు లయిసశస్త్ర రాజితిరస్కారంబులకు దుఃఖపడుచు నొక్కచోట క్షుధార్దితుండై యపుణ్యఫల వృద్ధింబుల నాశించుమూఢుఁడు పాపకర్ములు ద్రవ్యహీనులు నగునారి నాశ్ర యించుచు నొక్కయెడం బిపాసాతురుండై జలహీనం బయినసదికిఁ జనిసరీతి నిహారపరిదూరుఁడై సపాషండుని సేవించుచు మఱియు నొక్కప్రదేశంబునం దగ్నిచేతం దప్తుం డయినవాఁడు చానాగ్నిం జేరి వ్యథ నొందురీతి సన్నార్థి యగుచు దాయాదులం జేరి దుఃఖించుచు మఱియు నొక్కచోటఁ బరాధంజేసి మున్ను గాసక రాజ్యాభిలాషం బ్రాణసఖులై నపితృపుత్రభ్రాతృజ్యేష్ఠులనైనను వధియించుచు మఱియు శూరులచేతం గొట్టువడి సర్వధనంబును బోనాడి చింతా పరవశుండై దుఃఖించుచు నున్నంతి గంధర్వనగరప్రాయం బైనసంసారిసుఖం బు ననుభవించి మోదించుచు మఱియు నగారోహణంబు సేయునరుండు గంటక పాషాణాగులవలనం బాదపీడితుఁడగుచు నుఃఖించుచందంబున గృహాశ్రమో చితమహానుష్ఠానంబునకు నుపక్రమించి వ్యసనకంటకశర్కరాపీడితుండై దుఃఖించుచు నొక్కచోటఁ జరరాగ్నిపీడితుండై కుటుంబంబుమీఁది నాగ్రహించుచు వనంబున నజగరదష్టుండై నిగ్గుండై సచందనంబుసరాత్రి గృహాటవి యందు ప్రదాపరవశుండై యెఱుంగక వర్తించుచు మఱియును నసంబుద్ధ దృణచ్ఛన్నకూపపతితుఁడగుచు సర్వదష్టుఁడైనపెఱుంగుసంసారియై దుర్జనుల చేత వ్యథితహృదయుండగుచు నంధుండై యజ్ఞానాంధకూపంబునం బడుచు నొక్కయెడ జుంటితేనియకునై మక్షికాగాఢ నత్యంతదుఃఖితుండై యసమాండ్రిని సంసారికాముఁడై పరదారద్రవ్యాభిలాషి యగుచు భూపాలకులచేత నైనను గృహపతిచేత నైనను దాడితుండయి నరకంబునం బడుచు యౌవనంబున సంపాదించినద్రవ్యంబులు పరులచేతం బోనాడినవిధంబున శీతవాతాద్యనేక ప్రయాసల్బ్ధం బైనధనంబు వోనాడి సంసారి యతిచింతాక్రాంతుండై యుండు మఱియును వసంబున లుబ్ధకులు సంసృష్టం బయినయల్పామిషంబునకు ననోన్య నైషమ్యంబునం గలహించినవిధంబున సంసృష్టవ్యవహారియై యల్పద్రవ్యంబుల కుం బోరాడు చుండు నని భూపాలునకు విప్రుండు సంసారాటవితెఱుం గెఱిం గించి వెండియు ని ట్లనియె. 170

ఆ. అల్పధనుఁడు విశ్రమాస్థానములఁ ద్రుళ్ళి,బొందఁ గోరులధనముఁ బొందఁగోరి
యరిగి వారివలన నవమానములఁ బొంది, యధిక మైనదుఃఖ మనుభవించు.

ఆ. అంతఁ గొంద అల్ల నానోన్యవిత్తాది,వినిమయమునఁ గడుఁ బ్రవృద్ధ మైన

వైరములను బొంది పోరాట మొందుదు, రాత్మచింత లేక యనుదినంబు.

సీ. సంసారమార్గసంచారుఁడై యధికప్ర, యాసంబునను గూర్చు నర్థములను
విహరించుచును గొంత యిహలోకఫలములఁ, గోరుచు మోక్షంబుఁ గోర కంతఁ
జెడి పోవు చుందు రెప్పుడు గాని యందుకుఁ, గడపటియోగంబుఁ గాంచలేరు
మానవంతులు నసమానశౌర్యులు నగు, నాసు మిక్కిలి యిసవైరబుద్ధి

తే. నాహవంబున మడియుదు రంతె కాని, మోక్షమార్గంబు గాంతు రమూఢవృత్తి
ననుచు సంసారగహనవిహారమెల్ల, దెలిసి క్రమ్మఱ నిటయె ధాత్రీసురుండు.

న. మఱియుం గాలచక్రనియంత్రితుండై చక్రాయుధునిం గొల్వక కాకగృధ్రబక
సమానులైనపాషండులతోడిసఖ్యంబునం జేసి నారలచేత నంచితుండై బ్రాహ్మణ
కులంబునం జేసి శ్రౌతస్మార్తకర్మానుష్ఠానపరుండై విషయసుఖంబులందుఁదగులము
నడి కాలంబుతుద నెఱుంగక వృక్షంబులుంబోలె నైహికార్థంబులయందుఁ దృ
ష్ణ గలిగి మైథునసనిమిత్తంబు సుతదారాదులయందు స్నేహంబునేయుచుఁ బధ
కుండు మాతంగంబులయందు భయంబునఁ గీర్ఛునిమ్నకూపంబునం బడిన తెఱం
గున సంసారమృత్యుగజభయంబునఁ గిరికందరప్రాయం బయిన యజ్ఞానతిమిరం
బం బడుచు గావున మాయచేత సంసారమార్గం బైనరాజభావంబు విడిచి సర్వ
భూతమైత్రి గలిగి జితేంద్రియుండవై జ్ఞానాసిచే మార్గంబుకడపల గను మని
పలికిన భూపాలుండిట్లనియె. 174

క. అక్కట మానుషజన్మము, పెక్కునఁ దొల్లయుండు నెపుడుఁ బ్రాప్తమయిం బెం
పెక్కినయోగిసమాగమ, మొక్క జముగఁ గలిగెనేని కృతులార్థ్యంబుల్. 175

క. ధరణీసురనర నీశ్వర, చరణాంబుజయుగళరేణుసంస్పర్శము నా
దురితంబు లడఁచె నింతట, హరిభక్తియు నంతకంత కధికం బయ్యెన్. 176

న. మఱియు విప్రవరులయందు యోగీశ్వరు లవధూతవేషంబునం జరియించు చుం
దురు గావున విప్రులు పిన్నపెద లనక యందఱకు నమస్కారం బని స్తుతియుం
చిన నాయోగీశ్వరుండును సింధుపతికిఁ గరుణాన్వితుం డగుచుఁ దత్త్వజ్ఞానం బు
పదేశించి యారాజుచేత వందితచరణుండై పూర్ణార్ణవంబునుంబోలె సంపూర్ణ
కరుణారసపూరపూరితస్వాంతుండై వసుంధరం జరియించు చుండె సింధుభూపతి

---

1 ఁపరత్వంబున భగవదారాధనంబుసేయుక విషయ. 2 బడుచుండి తత్కూపగతలతాగ్రహణంబున నాసద్విముక్తుం డైనచందంబున సంసారమయమృత్యుగజభయంబున గిరికందరప్రాయం బైనయజ్ఞానతమంబునంబడి కర్మవల్లు లవలంబించి పునర్భవంబు నొందు సంసారప్రవర్తకుండు గావున మాయచేత-ఇట ఁకర్మవల్లీ మవలంబ్యతత ఆపదఃకథం చిన్నరకాద్విముక్తఃపునరభ్యేవం సంసారాధ్వని వర్తమానఃʼ అనుమూలమునకుఁ దెనుఁగు గానిపించుచున్నది. ఆచ్చుప్రతులందు శోధకులు దీనిని గబళించిరి కాఁబోలు. 3 జన్మం, బెక్కునఁ దొల్లయుండుఁ జాలహితమతితోఁ బెం' వ్రా. ప్ర.

యును సుజనసమాగమంబున లబ్ధత త్త్వజ్ఞానుం డగు దేహాత్మభ్రమం బాసె
నని పలికిన శుకయోగీంద్రునకుం బరీక్షిన్నరేంద్రుం డిట్లనియె. 177

చ. అరయఁగ మక్షికంబు విసరీతాత్మజుఁ గూడఁగ లేనిరీతి యీ
భరతునిసచ్చరిత్రములు ప్రస్తుతి సేయఁగ నీవసుంధరన్
నరపతు లెల్ల నోపరు మహినంబున నైనను నెంచ నింక నా
భరతునిపుణ్యవర్తనముఁ బ్రస్తుతి సేయఁగ నాకు శక్యమే. 178

వ. నరేంద్రా భరతుండు సుతదారరాజ్యాదులను బూర్వకాలంబునంద విడిచి భగ
వత్పరుం డగుచు యజ్ఞరూపంబును ధర్మస్వరూపంబును సాంఖ్యయోగంబును
బ్రకృతిపురుషస్వరూపంబును నైననారాయణునకు నమస్కారం బనుచు మృగ
రూపంబును బాసె నట్టిభరతునిచరిత్రం బెవ్వరు సెప్పిన నెవ్వరు విని నట్టి
వారలఁ బుండరీకాక్షుండు రక్షించు నాయురభివృద్ధి యగు ధనధాన్యసమృద్ధియు
నగు చుండ స్వర్గోపభోగంబులం బొందుదు రని. 179

మ. [1]నరదేవాసురయక్షరాక్షసమునీంద్రస్తుత్య దివ్యాంబరా
భరణాలంకృత భక్తనత్సల కృపాపారీణ వైకుంఠమం
దిర బృందాననభాసురప్రియ ధరిత్రీనాథ గోవింద శ్రీ
కర పుణ్యాకర నాసుదేన త్రిజగత్కల్యాణ గోపాలకా. 180

క. పరమపదవాస దుష్కృత.హర కరుణాకర మహాత్మ హితదితిసుత భా
సురగోపికామనోహర, సరసిజదళనేత్ర భక్తజననుతగాత్రా. 181

మాలిని. సరసహృదయవాసా చారులక్ష్మీవిలాసా
భరితశుభచరిత్రా భాస్కరాబ్జారినేత్రా
నిరుపమఘనగాత్రా నిర్మలజ్ఞానపాత్రా
గురుతరభవదూరా గోపికాచిత్తచోరా. 182

గద్యము. ఇది సకలసుకవివిజనానందకర భూప్పనామాత్యపుత్ర గంగనార్యప్రణీతం
బైన శ్రీమహాభాగవతపురాణంబునందుఁ బ్రియవ్రతునిసుజ్ఞానదీక్షయు బ్రహ్మ
దర్శనంబును నాగ్నీధ్రాదులజన్మంబును నుత్తమతామసరైవతులజన్మంబును
బ్రియవ్రతుండు వనంబునకుం జనుటయు నాగ్నీధ్రుం డప్సరసం బరిగ్రహిం
చుటయు నర్షాధిపతులజన్మంబును నాగ్నీధ్రుండు వనంబునకుం జనుటయు నాభి
ప్రముఖులరాజ్యంబును నాభియజ్ఞంబును ఋషభునిజన్మంబును ఋషభునిరాజ్య
భిషేకంబును భరతునిజన్మంబును ఋషభుండు దపంబునకుఁ జనుచు సుతులకు

---

1 ఈగద్యాశ్వాసాంతగద్యపద్యములు పెక్కుప్రతులను గానిపింపవు. 179 వ గద్యమున 'బొం
దుదు రని' యున్నపిదప 'సకలపురాణార్థవిజ్ఞాతుం డగుసూతుం డిట్లనియె' నని యున్నది. కాన
యీస్కంధ మేకాశ్వాసముగానే కొన్నిటఁ జూపట్టుచున్నది.

నతులజ్ఞానం బుపదేశించుటయు భరతునిపట్టాభిషేకంబును భరతుండు వనంబునకుఁ జనుటయు భరతుండు హరిణపోతంబునందలి ప్రీతిఁజేసి హరిణగర్భంబున జనియించుటయు మరల విప్రసుతుండై జనియించుటయు విప్రుండు చండికాగృహంబున బ్రదికి వచ్చుటయు సింధుపతివిప్రసంవాదంబును ననుకథలు గల పంచమస్కంధంబునందుఁ బ్రథమాశ్వాసము. 183

ఓం తత్సద్బ్రహ్మార్పణ మస్తు.

శ్రీరస్తు.

శ్రీరామచన్ద్రాయ పరబ్రహ్మణే నమః.

శ్రీ మదాంధ్రమహాభాగవతము

పంచమస్కంధము,

ద్వితీయాశ్వాసము.



కాంతాహ్లాదయప్రియ
లోకాలోకప్రచార లోకేశ్వర సు
శ్లోక భవభయనివారక
గోకులమందార నందగోపకుమారా. 1

వ. సకలపురాణార్థజ్ఞానవిఖ్యాతుం డగుసూతుం డిట్లనియె. 2

క. మునులారా బాదరాయణి, యనఘాత్మకుఁ డైనయట్టి ధీరాత్మజునకు స
ద్వినయోక్తి భరతచరితము, వినిపించుచు మతియు నిట్లు వినిపించెఁ దగన్.

ఆ. పార్థివేంద్ర యిట్లు భరతాత్మజుం డైన,సుమతి ధర్మనర్తనమునఁ దిరుగ
నది యెటింగి దుష్ట లైనపాషండులు, నమమతంబు మిగులఁదలఁచి పొగడి.

క. ధరణీవల్లభ విన్మను. నిరతంబును బుద్ధదేవునిం గొలిచినయా
తెఱఁగునఁ గొలిచెద మని భా,సురమతి బోధించి రపుడు సుమతిం బ్రీతిన్.5

వ. ఇట్లు పాషండబోధితుం డైనసుమతికి ధ్రువసేనయందు దేవతాజి త్తనుపుత్రుండు జనించె వానికి దేవద్యుమ్నుం డనుసత్పుత్రుం డాసురియం దుదయించె నమ్మహా త్మునకు ధేనుమతియందుఁ బరమేష్ఠి జనియించె నాసత్యసంధునికి సువర్చలయందుఁ బ్రతీహుండు జనియించె నప్పరమపురుషుండు సకలజనులకు బ్రహ్మోపదేశంబు సేసి తాను శుద్ధాత్ముం డై హరినామస్మరణంబు సేయుచు [1]యజ్ఞకరణనిపుణు లగు ప్రతిహర్తృప్రస్తోద్గాతృ లనుసత్పుత్రత్రయంబుం గాంచె నా ప్రతిహర్తకు స్తుతియందు [2]వ్యోమభూమనామకపుత్రద్వయం బుత్పన్నం బయ్యె నందు

---

1 సువర్చలాదేవకుల్యావికుత్సలయందు యజ్ఞకర్తలయిన. 2బ్రతిభూముం డనుతనయుండయ్యె నాధైర్యవంతునకు ఋషికుల్యయం దుద్గీతి పుత్రుం డయ్యె నాధర్మాత్మునకు దేవకుల్యయందుఁ బ్రస్థాపుండనువాఁడు జనన మందె నాప్రస్థాపునకు వికుత్సయందు నతిపుణ్యుం డైనవిభుండుఁ గలిగె నావిభునకు జరంతియందు వాయశీర్షణుం డనువాఁడు పుట్టె నాపుణ్యాత్మునకు నాకూతియందు నక్తుం డనువాఁ డవరకుమారుం డయ్యె నాకీర్తిమంతునకు ధృతి యనువాఁడు మహాధీరుం డై పుట్టె నాధృతికి గయుం డనురాజర్షభుండు పుట్టె నంత.

భూమునకు ఋషికుల్యయందు నుద్గీథుం డనుసుతుండు జనించె నతనికి దేవకుల్యయందుఁ బ్రస్తోత గలిగె నాప్రస్తోతకు వరరుత్సయందు విభుం డనుతనయుం డుద్భవించె నతనికి భారతియందుఁ బృథుషేణుం డుదయించె నతనికి నాకూతియందు నక్తుండు గలిగె నానక్తునకు రాజర్షిశ్రేష్ఠుం డగుగయుం డనుమహాకీర్తి సంపన్నుం డుదయించె. 6

ఆ. అట్టిగయునివలన శ్రీనఖిలజీవులఁ బ్రోవఁ గలఁచి నారాయణాత్మక ప్రధాన మయిన
యట్టిమేను దాల్చి శ్రీయాత్మ సాక్షాత్కారుఁడు, డిగుచు నుండె హరి ని జాంశమునను.

వ. (ఇట్టిమహనీయసుగుణాకరుఁ డగుగయునిగాథానువర్ణనంబు పురావిదు లగు
మహాత్ములచే నీతెఱంగున నుతింపంబడు చున్నది సావధానమనస్కుండ వై యాల
కింపు మని యిట్లనియె.) 8

సీ. ధర్మమార్గంబున శ్రీధారుణీజనులను, బ్రేమతోఁ బోషణశ్రేష్ఠులఁ జేసి
లాలనశాసనశ్రీలక్షణాదులఁ బ్రీతి, బోషించుచును యజ్ఞశ్రీములను యజ్ఞ
పురుషు నీశ్వరుఁ డత్రశ్రీమున నిల్పి సేవించి. సాంతమం దున్నయీశ్వరునిఁ గాంచి
యఖిలజనతాత్రికి శ్రీనానంద మొసఁగుచు, చిరభిమాంతమెయి శ్రీనేల యే లె

ఆ. సత్యమందు మిగులశ్రీసత్వనచుఁడాను, ధర్మమందు యజ్ఞశ్రీకర్మమందు
గయుఁడు వసుధలోనఁ శ్రీగంజాత్ముఁడే కాని, మానవుండు గాఁడు శ్రీమానవేంద్ర.

వ. అట్టి(మహాపురుషగుణనిధిపూర్ణుం డగుగయునికి (గాఁకస్యకలగు)శ్రద్ధామై
త్రీదయాదులు దమయంతిన వచ్చి కోరికి లాసంగ నతని ప్రజలకు వసుంధర
కామధేను వై పెదుక వేదంబులు సకలకామంబుల నిచ్చు చుండ సంగిరంబు
భంగంబు నొందిసరాజు లప్పుఁగంబు లొప్పసంబు సేయ విప్రులు ధర్మం బొనరు
పాలు పంచి యిడ నిరంతరసోమపానంబును శ్రద్ధాభక్తియోగంబులుఁ గలిగ
యొనర్చుయజ్ఞంబుల నింద్రాదిదేవతలు గ్రమ్ము లై యజ్ఞఫలంబుల నొసంగ
బ్రహ్మాదిత్రిణగుల్మలతాపర్యంతంబు సకలలోకంబులవారినిం గృప్తిం బొందిం
చుచు శ్రీహరిం దృప్తిఁ బొందఁ జేయుచు గయుండు పెక్కుకాలంబు రాజ్యంబు
సేసె నట్టిగయునికి జయంతియందుఁ బ్రత్యర్థస్వాత్యవరోధను లనుమువ్వురు
గొడుకులు పుట్టిరి వానిత్రిధనునికి నూర్ణయందు సామ్రాట్టును వానికి నుత్కళి
యందు మరీచియు నామేటికి బిందుమతియందు బిందుమంతుండును నాబిందు
మంతునకు సరఘయందు మధువును మధువునకు సుమనస యనుదానియందు
వీరవ్రతుండును నావీరవ్రతునకు భోజయందు మన్యుప్రమన్యువు లనునిరువు
రును నందు మన్యువునకు సత్యయందు భువనుండును నతనికి శోభయందుఁ
దృష్టయు నాధర్మాత్మునకు విరోచనయందు విరజుం డనువాఁడును జనియించె
నంత విష్వాచియందు.

క. ఆవిరజున కుదయించిరి, భూవినుత జితారిలోకభూపుత్రశతంబుల్
అవల నొకకన్యకయును, నావేళ సమస్తజనులు హర్షం బందన్. 11

క. ఘనుఁడు ప్రియవ్రతువంశం,బునకుం దుదియై విరిజుఁడు భూపతి వంశం
బును దా నలంకరించెను. విను మింద్రావరజుఁ డయిన విష్ణునిమాఁడ్కిన్. 12

క. అని పలికిన శుకయోగిం, గనుఁగొని యభిమన్యసుతుఁడు గడు మోదముతో
వనజాక్షునిమహిమలు, విని సంతస మంది యనియె వేడుక మఱియున్. 13

వ. మునీంద్రా సూర్యరశ్మి యెందాఁకం బ్రవర్తిల్లు నక్షత్రయుక్తం బైనచంద్రకిరణంబు లెంతమేరఁ దిరుగు నంతదూరంబు ప్రియవ్రతునిరథనేమిఘట్టనలచేత సప్తద్వీపంబులును సప్తసముద్రంబులు నయ్యె నని పలికితివి నాద్వీపసముద్రంబుల పరిమాణంబులు నవిస్తరంబుగా నెఱింగింపుము గుణమయంబును స్థూలరూపంబును నయిన శ్రీహరిశరీరం బగునీలోకంబునందు నిలిపించి స్థూలంబగుణంబును సూక్ష్మంబును నాత్మజ్యోతియు బ్రహ్మంబును నైనవాసుదేవునియందు నిల్పుంగావున ద్వీపవర్షాదివిస్తారంబు వినిపింపు మనిన శుకయోగీంద్రుండిట్లనియె. 14

క. ధరణీవల్లభ విను శ్రీ,హరిమాయాగుణవిభూతి లగుజలనిధులం
బరఁగినదీవులు వర్షము, లరయంగా నొలఁదివెట్ట సలవియె జగతిన్. 15

అ. తెలిసినంత నేను దెలిపెద సంక్షేప,మునను జిత్తగించి వినుము దెలియ
నసుచుఁ జెప్పఁదొడఁగె నభిమన్యసుతునకు, [1]నింపుగాను శుకముగ్ధనేంద్రుఁడిట్లు.

—శుకయోగి యుపదేశరూపమునఁ జెల్పుభూగోళంబునిర్ణయము.—

వ. నరేంద్రా జంబూద్వీపంబు భూపద్మంబునకు మధ్యప్రదేశంబున లక్షయోజనంబులవెడల్పు నంతియ నిడుపునుం గలిగి కమలపత్రంబునంబోలె వర్తులాకారంబయి (నవసహస్రయోజనపరిమితాయామంబు గల)నవవర్షంబులు నష్టమర్యాదాగిరులునుం గలిగి విభక్తం బయి యుండు నందు మధ్యవర్షం బిలావృతవర్షంబగు నందు మధ్యమప్రదేశంబున సువర్ణమయం బయి. 17

క. భూపద్మమునకు మేరువు, దీపించుచుఁ గర్ణికాకృతిని బెం పగుచుం
బ్రాపై [2]కులగిరిరాజు గఁ, జూపట్టును సురగణాళి చోద్యం బందన్. 18

సీ. మఱియును నామేరుగిరి లక్షయోజనో,న్నత మగు చుండి [3]యాగడిమిదళము
విదిత మై పదియాఱువేలయోజనములు, సంతియ పాతు నై యతిశయిల్లు
నామించి విస్తార మరయ ముప్పదిరెండు, వేలయోజనముల వెలసి యుండు
నాగిరి కుత్తరంబందు నీలశ్వేత, శృంగపర్వతములు నింగి ముట్టి

అ. యుండు రెండువేలయోజనంబులదాఁక, బఱపు గలిగి పూర్వపశ్చిమాయ
తంబు దక్షిణోత్తరంబును విస్తార, మగుచు మిగులరమ్య మై నరేంద్ర. 19

---

1 రమణతోడ బాదరాయణుండు. 2 యత్యున్నత మై. 3 యానడిమియిమ్ము.

వ. ఇట్లు పూర్వపశ్చిమంబులు లవణసాగరాంతంబు లై యున్నసీమాపర్వతంబుల యందు 1నీలశ్వేతశృంగవత్పర్వతంబులు నిడివిని యథాక్రమంబుగ దశమాంశ న్యూన ప్రమాణయోజనంబులు గలవిగా నుండు వీనిమధ్యప్రదేశంబున రమ్యక హిరణ్మయకురువర్షంబు లనునామంబులు గలవర్షంబు లుండు వానివిస్తారం బులు నవసహస్రయోజనంబులు గలిగి లవణసముద్రాంతంబు లై క్రమంబున నీలాదిపర్వతదీర్ఘపరిమాణంబుల నుండు నిలావృతవర్షంబునకు దక్షిణంబున నిషధహేమకూటహిమవత్పర్వతంబు లనుసీమాపర్వతంబులును బూర్వపశ్చిమం బులు నిడుపును దక్షిణోత్తరంబులు విశాలంబును నగుచు నానీలాదిపర్వతంబుల తీరున నుండు నాగిరులమధ్యప్రదేశంబున హరివర్ష కింపురుషవర్ష భారతవర్షంబు లనునామంబులు గలవర్షంబు లుండు నాయిలావృతవర్షంబునకుఁ బశ్చిమంబున మాల్యవత్పర్వతంబును బూర్వభాగంబున గంధమాదనంబును సీమాపర్వతం బులు పూర్వపశ్చిమంబులు నిడుపును దక్షిణోత్తరంబులు విశాలంబులు నగుచు నీలపర్వతనిషధపర్వతంబులం గదిసి ద్విసహస్రయోజనంబులవిస్తారం బై యుండు మాల్యవత్పర్వతంబు పశ్చిమసముద్రాంతం బై కేతుమాలనర్షంబును గంధమా దనపర్వతంబునకుఁ బూర్వభాగంబున సముద్రాంతం బగుచు భద్రాశ్వవర్షంబును మేరువునకుం దూర్పున మందరపర్వతంబును దక్షిణంబున మేరుమందరపర్వతం బులును బడమటిపార్శ్వంబుల నుత్తరమున గుముదపర్వతంబులు ననునామం బులు గలిగి యయుతయోజనోన్నతంబు లయి మేరుసమం బనుమధ్యోన్నతమే ధిస్తంభంబునకుం జతుర్ముఖంబుల హ్రస్వస్తంభములుంబోలె నుండు నాచతు స్స్తంభంబులయందును బర్వతశిఖరంబుల వెలుఁ గొందు కేతుపుంజంబోలెఁ జూతజంబూకదంబన్యగ్రోధంబు లనునృక్షరాజంబులు గ్రమంబున నొండొఁ టికిఁ నేకాదశశతయోజనాయతంబును శతయోజనవిస్తారంబును గలిగి యుండు మఱి యు నాపర్వతశిఖరంబులం గ్రమంబునం బయోమధ్విక్షురసమృష్టజలంబులు గలిగి శతయోజనవిస్తారంబు లయిసరోవరంబులు దేజరిల్లు నందు సుస్నాతు లగువారలకు యోగైశ్వర్యంబులు స్వభావంబునం గలుగు మఱియు నందన చైత్రరథ వైభ్రాజిక సర్వతోభద్రంబు లనునామంబులు గలదేవోద్యానంబు లాపర్వతశిఖరంబుల వెలుఁగొందు చుండు నందు దేవతాగణంబులు దేవాంగ నలం గూడి గంధర్వులగీతనృత్యంబులు గనుంగొనుచు విహరింతు రంత. 20

ఉ. మందరపర్వతంబుతుది మామిడిపం డ్లమృతోపమాన మై
మందరశైలశృంగసుసమానము లై గిరిమీఁద వ్రాల మా
కందఫలామృతంబు గలఁగంబడి జాతి మహాప్రవాహ మై

---

1 నీలపర్వతంబు పాడవులోఁతు తొంబదివేలయోజనంబులు శ్వేతపర్వతం బెనుబదివేలు శృంగ పర్వతంబు డెబ్బదివేలు వీనిమధ్య.

యం [1]దరుగోదనామమున నద్భుతమై విలసిల్లు నెంతయున్. 21

చ. కడుమధురంబునన్ సురభిగంధముచే నరుణప్రకాశతన్
వడిగొని మందరాచలము వ్రంతలచెంతల జాతి యంతలో
దొడిసి పొడి నాయిలావృతముఁ దోఁచుచు వింతగఁ బూర్వనాహి యై
యడరుతిరంగసంతతుల నందతి నెచ్చటఁ జేయు ధన్యులన్. 22

ఆ. ఆనదీజలంబు లాడిన [2]యచ్చటి,యంబికానుచరులయంగగంధ
మంది పవనుఁ డింతి మనుజేశ పదియోజ,నములు సుట్టుఁ బరిమళములు నింపు.

ఆ. మేఘమందరములమీఁద జంబూఫలం,బులు మహాగజోపమములు గ నాలి
యవిసి యంతఁ ద్రక్కసామృతం బల్లన, యమ్మహానగంబునందుఁ బొడమి.24

క. అనుపమ మగుజంబూనది, యనుపేరను వెలసి లీల నటుగుచు నంతిక్
ఘనతి నిలావృతవర్షము,బనుపడఁ దనుపుచును ధరణిఁ బ్రవహించుఁ దగన్.

ఉ. ఆనదినీటఁ దోగి పడ నైన యమృత్తినిలార్కసంగతిం
బూని కిరీట విపాకమునఁ బొందుచు శుద్ధసువర్ణజాతి జాం
బూనదనామ మొందిన సురీముఖ్యుల కెల్లను భూషణార్హ మై
పరఁగుచు వన్నె మించి కడు మంచిది యై విలసిల్లు నెంతయున్. 26

వ. మఱియు సుపార్శ్వనగాగ్రంబు[4]నందుఁ బంచవ్యామపరీణాహబంధురంబు లగు నైదు మధుధారా ప్రవాహంబులు పంచముఖంబుల వెడలి సుపార్శ్వనగశృంగం బులం బడి యిలావృతవర్షంబు పశ్చిమభాగంబుఁ దడుపుచుం బ్రవహించు నా లేనియ నానుభవించువారలముఖమారుతసుగంధంబు శతయోజనపర్యంతంబు పరిమళించు. 27

సీ. కుముదపర్వతశిఖాగ్రమున నుత్పన్న మై, కనుపట్టువటతరుస్కంధమునను
నుదయించునట్టిపయోదధిఘృతమధు,గుడవిశిష్టాన్నంబు లొడికె మైన
యంబరశయ్యాసనాభరణాదిన, స్తుప్తులఁ గోరికలు దీర్చుచును గుముద
పర్వతాగ్రంబునఁ బడి యిలావృతవర్ష ,మున జనులకు నెల్లభోగ్యములను

ఆ. వదల కొసఁగు వారి నిళిపలితంబులు, దలఁగు దుష్టగంధములును బాయు
మరణభయము ముదిమిపాటు లెన్నఁడును శీ,తోష్ణబాధ సెందకుండు నధిప.

ఆ. దేవదానవులును దివ్యముసీంద్రగం,ధర్వ లాది గాఁగఁ దగిలి యా శై
యించి యుండు రాగిరీంద్రమూలమునందు, హర్ష మంది ఘనవిహారలీల.29

వ. నారేంద్ర [5]కురంగ కురర కుసుంభ వైకంకత త్రికూట శిశిర పతంగ రుచక నిషధ

---

1 'దు రసోదనామమున. 2 వారలు, సుఖులు చటులపుణ్యశుభము వృద్ధిఁ, బొంది దివ్యగంధ మందిందశతయోజనము పరిమళించు రమణతోడ.' ప్ర. ప్ర. 3 నందినమేదిని యర్కదీప్తమై. 4 లలఁ గదంబకోటరంబుల వెడలిన మధుప్రవాహంబు లేనును సుపార్శ్వ. ఇట 'మహాకదంబ స్సు పార్శ్వనిరూఢ స్తస్యకోటశే వినిస్సృతాఃపంచమధుధారాఃఁ' అని మూలము. 5 ఇట 'కురంగ కురర

శితివాస కపిల శంఖాదు లయిసపర్వతంబులు మేరుపర్వతకర్ణికకుఁ గేసరంబు లై పరివేష్టించి యుండు నామహామేరునగంబునకుఁ బూర్వభాగంబున జఠరదేవ కూటంబులును బశ్చిమంబునం బవనపారియాత్రంబులు నను పర్వతంబులు నాలు గు నొండొంటికి దక్షిణోత్తరంబుల నష్టాదశసహస్ర యోజనంబులనిడుపును బూర్వపశ్చిమంబులు ద్విసహస్ర యోజనంబులవెడల్పు నగుచును దక్షిణంబునఁ గైలాసకరవీరంబులు నుత్తరంబునఁ ద్రిశృంగమకరంబు లనుపర్వతంబులు నా లుగును బూర్వపశ్చిమంబుల నష్టాదశసహస్ర యోజనంబులనిడుపును దక్షిణో త్తరంబుల ద్విసహస్ర యోజనంబులవెడల్పు నగుచును నగ్నిపురుషునకుం బ్రదక్షిణ బగు చున్నపరిస్తరణంబులచందంబున మేరువునకుం బ్రదక్షిణంబుగా నష్టనగంబులు విలిచి యుండు మేరుశిఖరంబున దశసహస్ర యోజనంబులనిడుపు నంతియ విస్తారంబు నగుచు సువర్ణమయం బై సబ్రహ్మపురంబు దేజరిల్లుచుండు నాపట్టణంబునకు నష్టదిక్కులయందును లోకపాలురపురంబు లుండు. 30

క. పరమేష్ఠిపట్టణంబున, హరి మున్ను త్రివిక్రమణము నలంకృ తస్వే
శ్వరచరణాగ్రనఖాహతిఁ, బరుగడి మూర్ధ్వాండ మంతఁ బగిలె నరేంద్రా. 31

వ. ఇట్లు చరణనఖస్పర్శంజేసి భేదింపంబడ్డయూర్ధ్వకటాహావివరంబువలన నంత ప్రవేశంబు సేయు చున్నశాహ్యజలధార శ్రీహరిపాదస్పర్శం జేయుచుఁ జను దెంచి సకలలోకజనంబులదురితంబులు నాపుచు భగవత్పాది యను పేరం బరఁగి దీర్ఘకాలంబు స్వర్గంబున [1]విహరించుచు విష్ణుపదంబున నుత్థానసాధపుత్రుం డును బరమభాగవతుండును నైనధ్రువుండు నివసించుతేజోమయ మైనశ్రీహరిపాదో దకప్రభావంబుఁ బ్రతిదినంబును భక్తి నిలిపి యోగంబున విమలితాత్మస్వాంతుం డై యానందబాష్పనిబిడ నిరోధంబుచేతఁ గ్రమ్ము నయత్నాదరంబున నేడును శిరంబున ధరియించు చున్నవాఁ డతనికి నధోభాగంబున నుండుమండలాధి పతు లై నసప్తఋషులును హరిపాదోదక ప్రభావంబు నెఱింగి తాము పొందుతప స్సిద్ధి యాకాశగంగాజలంబుల స్నానపు లగులనే యని సర్వభూతాంతర్యామి యగునీశ్వరునియంఘ్రి భక్తి నలిపి యితరపదార్థాపేక్ష సేయక మోక్షార్థి ముక్తి మార్గంబు బహుమానంబు సేయు నెఱుంగున (బహుమానయుక్తంబు గాఁ) దమ జటాజూటంబులయందు నేడును ధరియించు చుందురు. 32

సీ. అంత నసంఖ్యంబు లై నదివ్యవిమాన,సంకులంబుల సువిశాల మైన
దేవమార్గంబున నుదిగి వచ్చి చంద్రమండలముఁ దోఁచుచు మేరుసగశిఖాగ్ర

కుసుంభ వైకంకత త్రికూట శిశిర పతంగ రుచక నిషధ శితివాస కపిల శంఖ వైదూర్య .. నారదా దయోమేఘో కర్ణికాయాఃఇవ కేసరాః' అని మూలము. దీనితెనుఁగచ్చుప్రతులంగఁ గానిపింపదు.

1. విహరింప నాకాశంబు విష్ణుపదం బనఁ బరఁగ నట్టివిష్ణుపదంబున.

మునను నా బ్రహ్మదేవునిపట్టణమునకు, వచ్చి యందులఁ జతుర్ద్వారములను
వరుసతో దీర్ఘప్రవాహంబు లగుచును, బ్రవహించి యమలప్రభావములను
ఆ. నగుగు లవణసాగరాంతంబులు గ నాల్గు,మోములందు నాల్గునామములను
డన్నుఁ గన్నవారిఁ బదనవారిఁ దోఁగిన,వారి కెల్ల నమృతప్రవారి యగుచు. 33

వ. ఇట్లు సీత యనుపేర వినుతినొందిన యమ్మహానదీప్రవాహంబు బ్రహ్మసదనపూర్వ
ద్వారంబున వెడలి కేసరావలయంబుఁ బడుపుచు గంధమాదనాద్రికిం జని భద్రా
శ్వవర్షంబుం బావనంబు సేయుచుఁ బూర్వలవణసాగరంబునం బ్రవేశించుఁ
జక్షువనుపేరం దేజరిల్లెడుదీర్ఘప్రవాహంబు పశ్చిమద్వారంబునవెడలి మాల్యవ
త్పర్వతంబు నుల్లంఘించి కేతుమాలవర్షంబుం బవిత్రంబు సేయుచుఁ బశ్చిమలవ
ణార్ణవంబునం గలయు భద్ర యనుపేర వెలుఁ గొందినయతుల ప్రవాహం
బుత్తరద్వారంబున వెడలి కుముద నీల శ్వేతాఖ్యపర్వతశిఖరంబులం గ్రమం
బునఁ బ్రవహించుచు శృంగవరంబునకుం జని మాసపోత్తరంబు లగును త్తర
కురుభూములఁ బవిత్రంబు సేయుచు నుత్తరలవణసాగరంబుఁ జేరు నలకనంద
యనం (బ్రఖ్యాతి గాంచిఁ) యమ్మహానదీప్రవాహంబు బ్రహ్మసదనదక్షిణ
ద్వారంబున వెడలి యత్యంతదుర్గమంబు లై నశైలధరంబులఁ గడచి హేమకూట
హిమకూటనగంబుల నుల్లంఘించి యతివేగంబునఁ గర్మక్షేత్రం బగుభారత
వర్షంబుఁ బావనంబు సేయుచు దక్షిణలవణాంబుధిం గలయు నంతి. 34

సీ. జగతిలోఁ మేరు నాగధిరాజ కుల్యాది పర్వతములకుఁ, బ్రతిక లై నట్టిపుణ్యతీర్థ
ములు వేలసంఖ్యలు గలవు జంబూద్వీపమందు భారతవర్ష మరయఁ గర్మ
భూమి యక్కడ నవవర్షములదినంబునుండి. భువికి వచ్చినవారు పుణ్యశేష
ములు భుజించుచు నుండ్రుభూస్వర్గ మనఁ దగు, నావర్ష ముల నుండునట్టినార
ఆ. లయుతసంఖ్యవత్సరాయువు లయుతమా,తంగబలులు దేవతాసమాను
లతులవజ్రదేహు లధికప్రమోదితు, లప్రమత్తు లార్యు లలఘు లధిప. 35

వ. మఱియు సురతసుఖానందంబున నోఁకుంబు నైనం గైకొనక సకృత్ప్రసూతు
లగుచు నవవరతంబును త్రేతాయుగకాలంబు గలిగి ప్రవర్తిల్లు రీయష్టవర్ష
ములయందు దేవతాగణంబులు సమభృత్యవర్గంబు లత్యుపచారంబులు సేయు
చుండ నెల్లఋతువులయందుఁ గినలయకునుమఫలభరితంబు లై నలతాదులశోభి
తంబు లగువనంబులు గలనర్ష నిధిగిరిద్రోణులయందును జలకుక్కుటకారండవ
సారసవినోదంబులు గలిగి మత్తాళిఝంకృతిమనోహరంబు లై నానావిధంబు
లయినకొలంకులయందును దేనాంగనలకామోద్రేకజంబు లయినవిలాసహాస
లీలావలోకనంబులం దివియంబడినమనోదృష్టులు గలిగి విచిత్రవినోదంబులం

---

1 'ఇట్లమ్మహానదీప్రవాహంబువలన బ్రహ్మసదనంబు పూర్వద్వారంబున వెడలుసీతానది కేసరావలయంబు' వ్రా. ప్ర.

దగిలి యిచ్చావిహారంబులు సలుపు చుండుదురు. 36

క. ఈనవవర్షంబులయం, దానారాయణుఁడు వచ్చి శ్రీయనవరతము లో
కానుగ్రహమునకై సు,జ్ఞానం బీ దలఁచి లీలఁ గ్రీ జరియించుఁ దగన్. 37

సీ. వసుధ నిలావృతగ్రవర్షాధిపతి యైన,పురహూరుం డావర్షగ్రమున వసంబు
నందు నుండుటకు నాగ్రయంబికాశాపవ,శంబున నావనగ్రస్థలములందు
నెవ్వారు వచ్చిన గ్రనింతు లై యుందు రా,వనమందుఁ బార్వతి గ్రీ యనుదినంబు
సంగనాజనసహగ్రస్రార్బుదంబులతోడ, సమలోచనుఁ గొల్చు గ్రీ సతులభక్తి

ఆ. నట్టిశివునిఁ గొరి గ్రీ యిలావృతవర్ష,ముఁ జరించుజనులు గ్రీ మోదమునను
గదిసి తత్ప్రికాశగ్రకము లై నమంత్రతం,త్రములఁ బూజ సేసి గ్రీ తలఁతు రెపుడు.

క. భద్రాశ్వవర్షమందుల, భద్రశ్రవుఁ డనెడిపేరఁ గ్రీ బరఁగుచుఁ దనరీ
యాద్రిసమస్థైర్యుఁ డగుచు స,ముద్రాంతం బైనజగతిఁ గ్రీ బొలుపు గ నేలున్.

క. ఆనరవరునకుఁ బ్రియతముఁ, డైనహయగ్రీవమూర్తి గ్రీ వసవరతంబున్
ధ్యానస్తోత్రజపాను,స్థానాదులఁ బూజ సేసి గ్రీ సజ్జను లంతన్. 40

ఆ. తత్ప్రికాశకృత్ప్రిగ్రధానమంత్రార్థసం,సిద్ధిఁజేసి ముక్తిఁ జెంది రప్పు
డట్టినవ్వమందు గ్రీ నాహయగ్రీవునిఁ, దలఁచి కొలిచి మిగులగ్రధన్యు లగుచు. 41

సీ. హరివర్షపతి యైనగ్రహరి నవిశంకు, సం దున్నజనులు మగ్రహాత్ము లయిన
దైత్యదానవకులోగ్రత్తములు ప్రహ్లాదాది, వృద్ధులఁ గూడి సంగ్రప్రీతితోడ
సున్నతులై భక్తిఁ గ్రీ జూచుచు నుందురు, రమ్యదుకూలాంబగ్రరములు దాల్చి
తత్ప్రికాశకమంత్రతంత్రజపస్తోత్ర పరనసుధ్యానగ్రతగ్రప్రధాన

తే. మైనసత్పూజలను జేసి గ్రీ యచలబుద్ధి, శ్రీనృసింహునిఁ జేరి పూగ్రజించి యతని
కరుణకొందుచు నతులప్రగ్రకాశు లగుచు, భూక్షిముక్తులఁ గైకొండ్రుగ్రభూపవర్య.

వ. మతీయుఁ గేతుమాలవర్షంబునందు భగవంతుండు శ్రీదేవికి సంతోషంబు గొనసు
గుటకుఁ గామదేవరూపంబున [1]నుండు నమ్మహాపురుషునియస్త్ర తేజఃప్రకాశం
బునఁ బ్రజాపతిదుహితలగురాత్ర్యధిదేవతలగర్భంబులు సంవత్సరాంతంబున
నిర్జీవంబు లై స్రవించు నాకామదేవుండును దనగతివిలాసలీలావిలోకనసుందర
భ్రూవిమండలసుభగవదనారవిందకాంతులంజేసి శ్రీరమాదేవిని రమింపం జేయు
[2]భగవన్మాయారూపిణి యగు శ్రీదేవియుఁ బ్రజాపతిపుత్రికలును బుత్రులు నైన
రాత్రులం బగళ్లం గూడి కామదేవుని స్తోత్రపరనపూజాధ్యానాదులం బూజిం
చు చుండు మతీయును. 43

---

1 'నుండుటయు నమ్మహాపురుషునిసుదర్శనప్రకాశతంజేసి ప్రజాపతిదుహితలును బుత్రులు నగు నహోరాత్రాద్యధిపతులగర్భంబులు. 2 భగవంతునిమాయారూపం బగు శ్రీదేవియుఁ బ్రజాపతిపుత్రికలం గూడి'. వ్రా. ప్ర.

క. విమలమతిఁ జిత్తగింపుము, రమణీయం బైనవిమలరమ్యక మనువ
ర్షమునకు నధిదేవత దా, నమరం గా మత్స్యరూపుఁ డగుహరి దలఁపన్. 44

ఆ. అట్టివర్షమునకు నధిపతి యగుచున్న,మనువు పుత్రపౌత్రమంత్రివరులఁ
గూడి మత్స్యమైనహరికుంభినీధరుఁ జిత్తి, మతులభక్తియుక్తి హత్తఁగొలుచు.45

ఆ. తత్ప్రకాశకృత్ప్రధానమంత్రస్తోత్రములను ధర్మకర్మములను హోమ
ములను జనులు సేసిపుణ్యులై భుక్తిము.క్తులను బొందుచుందు రెలమితోడ.

క. వినుము హిరణ్మయనర్షం,బున శ్రీకూర్మావతారమును దాల్చినయా
వనజోదరుఁ డధిదేవత, యనఘుఁడు ఎతృపతి మహత్తఁ డర్యముఁడు సృపా.

క. ఆవర్షమందు నర్యముఁ, డావర్షజనంబు గూడి హరిఁ జిత్తములో
భావించి సంస్తవంబులు, 1గావించుచు భుక్తిముక్తిఁ గాంతురు గడఁకన్.48

క. ఉత్తరకురుభూములఁ దను, హత్తుకొని వరాహదేవుఁ డధిపతి యైనఁ
దత్ప్రగభూపతి యతనిం, జిత్తములో నిలిపి పూజ సేయుచు నుండున్. 49

క. ఆవర్షమందులను బ్రజ, లావిపులనరాహమూర్తి సనవరతంబున్
సేవించి కొలిచి సంస్తుతిఁ, గావించుచుఁ గాంతు రంతఁ గైవల్యంబున్. 50

క. అరయఁగ సీతాలక్ష్మణ,పరివృతుఁ డై వచ్చి రామభద్రుఁడు గడిమిం
బరఁగు నధిదేవతగఁ గిం,పురుషమహావర్షమునకు భూపవరేణ్యా. 51

ఆ. అట్టిరామభద్రు నంజనీసుతుఁడు గిం,పురుషగణముఁ గూడి పూజ సేసి
తత్ప్రకాశకప్రధానమంత్రస్తోత్ర,పరనములను దగ నుపాస్తి సేయు. 52

సీ. భారతవర్షాధిపతి యైనబదరికా,శ్రమమున నున్ననారాయణుండు
భూనాథ యీమహాత్ముని నారదాదులు, భారతనర్షంబుప్రజలఁ బ్రేమఁ
బాయక చేరి యుపాస్తి సేయుచు సాంఖ్య,యోగంబు నుపదేశముచితవృత్తి
నంది యందఱును గృతార్థు లై యట్టినా,రాయణదేవు నారాధసంబు

ఆ. సేసి యాత్మఁ జాలఁ జింతించి తత్ప్రకా,శకము లయినమంత్రసంస్తవములఁ
బూజ సేసి ముక్తిఁ బొందుచు నుండుదు, రచల మైనభక్తి ననుదినంబు. 53

క. భారతవర్షమునందుల, సారాంశము లైనపుణ్యశైలంబులు గం
భీరప్రవాహములు గల, వారయ నెఱిఁగింతు వాని నవనీనాథా. 54

వ. మలయపర్వతంబును మంగళప్రస్థంబును మైనాకంబును త్రికూటంబును ఋష
భపర్వతంబును గూటరంబును గోల్లంబును సహ్యపర్వతంబును వేదగిరియును
ఋశ్యమూకపర్వతంబును శ్రీశైలంబును వేంకటాద్రియును మహేంద్రంబును
వారిధరంబును వింధ్యపర్వతంబును శుక్తిమత్పర్వతంబును ఋక్షగిరియును బారి

---

1 ఇట 48-వ పద్యమున 'గావించుచు' మొదలుకొని 50-వ పద్యమున 'సంస్తుతి' అను వఱకుఁ గలపాఠ మచ్చుప్రతులందుఁ గానిపింపదు. ఇందులకు 'ఉత్తరేషు కురుషు భగవాన్ యజ్ఞపురుషః కృతవరాహరూపః...' అని మూల మున్నది.

యాత్రంబును ద్రోణపర్వతంబును జిత్రకూటంబును గోవర్ధనాద్రియును రైవత కంబును గుకుంధంబును నీలగిరియును గాకముఖంబును నింద్రకీలంబును రామ గిరియును నాదిగాఁ గలపుణ్యపర్వతంబు లనేకంబులు గల వాపర్వతపుత్రిక లైనచంద్రపటయుఁ దామ్రపర్ణియు నవటోదయుఁ గృతమాలయు వైహాయసి యుఁ గావేరియు వేణియుఁ బయస్వినియుఁ బయోష్ణియు శర్కరావర్తయుఁ దుం గభద్రయుఁ గృష్ణవేణియు భీమరథియు గోదావరియు నిర్వింధ్యయుఁ బయోష్ణి యుఁ దాపియు రేవానదియు శిలానదియు సురసయుఁ జర్మణ్వతియు వేదస్మృతి యు బుషికుల్యయుఁ ద్రిసమయుఁ గౌశికియు మందాకినియు యమునయు సర స్వతియుఁ దృషద్వతియు గోమతియు సరయువును భోగవతియు సుషమయు శత ద్రువును జంద్రభాగయు మరుద్వృధయు వితస్తయు నసిక్నియు విశ్వయు నను నీమహానదులును సింధుశోణంబు లనునదంబులు నిట్టిమహాప్రవాహంబు లీభార తవర్షంబునఁ గల వందు సున్నాతు లైనమానవులు ముక్తిం జెందుదురు మఱి యు నీభారతనర్షంబున జన్మించినపురుషులు[1] శుక్లలోహితకృష్ణవర్ణరూపంబులగు త్రివిధకర్మంబులంజేసి క్రమంబుగ దేవమనుష్యనరకగతు లను(త్రివిధగతులం) బొందుదురు వినుము [2]రాగద్వేషాదిశూన్యుండు నవాఙ్మనసగోచరుండు ననాధా రుండు నగు శ్రీవాసుదేవమూర్తియందుఁ జిత్తంబు నిలిపి భక్తియోగంబున నా రాధించెదుమహాత్ములవిద్యాగ్రంథి దహనంబు గావించుటంజేసి పరమభాగవతో త్తములు పొందెడునుత్తమగతిం జెందుదురు గావున భారతవర్షంబు మిగుల నుత్తమం బని మహాపురుషు లిట్లు స్తుతించుచుండుదురు. 55

ఉ. భారతవర్షజంతుపులకభాగ్యము లే మని చెప్ప వచ్చు ని
భారతవర్షమందు హరి కిపల్లఱుఁ బుట్టుచు జీవకోటికిఁ
ధీరతతోడఁ దత్త్వ ముపదేశము సేయుచుఁ జెల్మి సేయుచు
న్నారయ బాంధనాకృతిఁ గృతాంతులఁ జేయుచు నుండు నెంతయున్. 56

కి. తనజన్మ[3]కర్మములనుం, గొనియాడెడివారి కెల్లఁ గోరిన [4]వెల్లం
దనియఁగ నొసఁగుచు మోక్షం, బనయముఁ గృపసేయుఁ గృష్ణుఁ గవనీనాథా.

వ. ఇట్లు భారతవర్షంబునందులజనంబులకు నెద్దియు నసాధ్యంబు లేదు నారాయణ స్మరణంబు సకలదురితంబుల నడంచుఁదన్నామస్మరణరహితంబు లైనయజ్ఞతపో దానానులు దురితంబుల నడంపలేవు బ్రహ్మకల్పాంతంబు బ్రతికెడియితిరస్థానం

---

1 సాత్త్వికరాజసతామసకర్మంబులంజేసి. 2 బ్రహ్మవిద్యానిరతు లైనపురుషులు సాయుజ్యంబు నొందుదురు సర్వభూతాంతర్యామియు బ్రహ్మస్వరూపము నైనవాసుదేవునియందుల నిరతిశయభక్తి యోగంబున నవిద్యను గలిచి విష్ణులోకంబుఁ జెందుదురు. కావున నాభారతవర్షం బుత్తమం బగు. 3 కర్మఫలమును. 4 వరముల్. 5 గాని హరివిరహితంబు లయినయజ్ఞ.

బునం [1]బునర్జన్మభయంబున భీతిల్లుచు నుండుటకన్న భారతవర్షంబునందు తృణమాత్రంబు మనంబున సర్వసంగపరిత్యాగంబు సేసినపురుషశ్రేష్ఠునకు శ్రీమన్నారాయణపదప్రాప్తి యతిసులభంబుగ సంభవించుం గావున నట్టియుత్తమంబగునీభారతవర్షంబె కోరు చుండుదురు మఱియు నెక్కడ వైకుంఠునికథావాసన లేకుండు నేదేశంబున సత్పురుషు లైనపరమభాగవతులు లేకుండుదు రేభూమిని యజ్ఞేశ్వరునిమహోత్సవంబులు లేక యుండు నది సురేంద్రలోకం బైన నుండం దగదు జ్ఞానానుష్ఠానద్రవ్యకలాపంబులచేత మనుష్యజాతిం బొందితపంబున ముక్తిం బొందకుండె నేని మృగంబులమాడ్కి నతండు దనకుం దానె బంధనంబు నొందు భారతవర్షంబునందుఁ బ్రజలచేత [2]శ్రద్ధాయుక్తంబుగా ననుష్ఠింపంబడినయజ్ఞంబులయందు వేల్వంబడుహవిస్సులను బెక్కునామంబులం బుండరీకాక్షుం డంది తనమీఁదిభక్తి యధికంబుగాఁ జేయు నట్టిభారతవర్షంబునందలి ప్రజలమీఁదం గరుణించి సర్వేశ్వరుం డిహపరసౌఖ్యంబుల నొసంగుచుండు జంబూద్వీపంబున సగరాత్మజు లశ్వమేధాశ్వంబు నన్వేషింపం బూని భూఖననంబు సేయుటఁజేసి స్వర్ణప్రష్ఠచంద్రశుక్లావర్తన రమణక మందేహాంధ పాంచజన్య సింహళ లంకాద్వీపంబు లన నెనిమిదియుపద్వీపంబులు గలిగె. 58

సీ. లక్షయోజనముల [3]లవణాబ్ధిపరివృతి, మగుచు జంబూద్వీప [4]మతిశయిల్లు
విను రెండులక్షలవిస్తృతిము గను బ్ల,క్షద్వీప [5]ముండు నా[6]క్షీరసాగ
రముఁ జుట్టి యందులరమ్య మై యొప్పెడు, వృక్షంబు ప్లక్షంబు [7]విదితముగను
దనరు నాద్వీపంబు [8]దరునామమహిమచే, మిగులఁ బ్లక్షం బన [9]మించి రహిని
ఆ. నందు సంచరించు [10]నట్టినారిల కగ్ని, దేవుఁ [11]డమరు నాది[12]దేవతయుఁ గ
నందులోన నా ప్రి[13]యప్రపౌత్రుండు. నిధ్మజిహ్వుఁ డగుమ[14]హీవరుండు. 59

వ. నరేంద్రా యాయిధ్మజిహ్వుం డాప్లక్షద్వీపంబు [15]నేడువర్షంబులుగ విభజించి యందు నావర్షనామధారులుగా నుండుతనపుత్రులగు శివ యశస్య సుభద్రశాంత క్షేమాభయామృతు లనియెడు నేడుగుర నేడువర్షంబుల కధిపతులం గావించి తపంబునకుం జనియె నావర్షంబులయందు మణికూట వజ్రకూట నిందసేన జ్యోతి

---

1 బొరలుజననులు పునర్జన్మభయంబున భీతిల్లు చుందురు. భారతవర్షంబునందు తృణమాత్రంబేని మనంబునఁ గర్మరహితుం డైనవానికి మనోధైర్యంబున నామస్మరణ సేసిన ముక్తి లభించు నని భారతవర్షంబె కోరుచుందురు.

2 శ్రద్ధాయుక్తంబు లైనయజ్ఞంబులందు వేల్వంబడుహవిస్సులను బెక్కురూపంబులను బుండరీకాక్షునకు సమర్పణంబు సేయుపురుషు నిహపరంబు లొసంగుచుఁ దనమీఁదిభక్తి. 3 మిక్కుసాగరముఁ జుట్టి, యందుల రమ్యమై యమరు నేకాదశ,శతయోజనములయున్నతి వహించి, యాతరునామాంక మగుచు నవ్వలిది ప్ల, క్షద్వీప మనఁగఁ బ్రశస్త మయ్యె. 4 డతుల మైనదైవ మయ్యె. 5 నందుఁ దనపుత్రుల నామంబులు గల శివ యశస్య.

ష్మ ద్ధూమ్రవర్ణ హిరణ్యగ్రీవ మేఘమాల లనునామంబులు గలస ప్తకులపర్వ తంబులును సరుణయు సృమణయు నాంగిరసయు సావి త్రియు సుప్రభాతయు ఋ తంభరయు సత్యంభరయు నన స ప్తమహానదులును నానదులయందు సుస్నాతు లగుచు గతపాపు లై సహంసపతంగోర్ధ్వాయనసత్యాంగు లనునామంబులు గల చాతుర్వర్ణ్యంబును గలి యుండు నందుఁ బురుషులు సహ స్రవత్సరజీవులును దే వతాసములును నిష్పట్టమా త్రంబునం 1గ్లమస్వేదాగిరహితం బగుపథోత్పాద నంబు గలవారి లగుచు వేదత్రయాత్మకుండును 2స్వర్గద్వారభూతుండును భగవ త్స్వరూపియు నగుసూర్యుని వేదత్రయమ్మున సేవింపుదురు ప్లక్షద్వీపం బాది గా మీఁదటిద్వీపపంచకంబునందలిపురుషులకు నాయురింద్రియపటుత్వంబులును దే జోబలంబులు దోడనె జనియించు చుండు. 58

క. ప్లక్షద్వీపము 3ద్విగుణిత,లక్షేక్షుర సాబ్ధి సుట్టి గ రా విలసిల్లు
న్నిక్షురసోదద్విగుణం, బక్షయము గ శాల్మలీమహాద్వీప మిలన్. 59

వ. అందు 4శాల్మలీవృక్షంబు ప్లక్షాయామం బై తేజరిల్లు నావృక్షరాజంబునకు నధోభాగంబునం బతత్త్రిరాజుగా నుండుగరుత్మంతుండు నిలుకడగా వసించు నా శాల్మలీవృక్షంబుపేర నాద్వీపంబు శాల్మలీద్వీపం బన విలసిల్లు నాద్వీపపతి యైన (ప్రియవ్రతాత్మజుం డగు)యజ్ఞబాహువు దనపుత్రు లగుసురోచన సౌమనస్య రమణక దేవబర్హ పారిబ ర్హాప్యాయ నాభిజ్ఞాతు లనియెడువారిపేరి నేడువర్ష ంబుల నేర్పఱిచి యావర్ష ంబులయం దేడ్వురఁ గుమారుల నభిషిక్తులం జేసె నావ ర్ష ంబులయందు స్వరస శతశృంగ చామదేవ కుముద ముకుంద పుష్పవర్ష శత శ్రుతు లనుపర్వతస ప్తకంబును సనుమతియు సినీవాలియు సరస్వతియుఁ గుహు వును రజనియు నందయు రాకయు సనుస ప్తమహానదులును గల వందు శ్రుత ధర విద్యాధర వసుంధ రేధ్మధరసంజ్ఞ లగునావర్ష పురుషులు భగవత్స్వరూపుండు వేదమయుండు నాత్మస్వరూపుండు నగుసోముని వేదమం త్రంబులచే నారాధింపు దు రాద్వీపంబు లక్షచతుష్టయపరిమితయోజనవి స్తృతం బయిననురాసముద్ర ంబుచే నావృతం బై తేజరిల్లు నందు. 60

సీ. భూనాథ యాసురాంభోధికిఁ జుట్టుగా, నుండుకుశద్వీప గ మున్విమీఁదఁ
దోర మై తా ద్విచతుర్లక్షయోజనం,బులను విస్తార మై గ పొలుపు మిగుల
నందుఁ గుశస్తంభ గ మనిశంబు దేవతా.కల్పితం బై నట్టిగ కాంతిచేత

---

1 గరోగ్భత్తు లగుచు. 2 స్వర్గద్వారంబు సైనసూర్యభగవానుల వేదత్రయమ్మున. 3 దా ద్విర్ల క్షే. 4 అట్టిశాల్మలీవృక్షం బేకాదశశతయోజనోన్నతంబున నుండు నాశాల్మలీవృక్షంబుపేర. 5 వేద మయుం డైనసోముని వేదాధ్వరంబులఁ గొలుచు శ్రుతధర...ధర్మ లనునామంబులు గలచాతుర్వర్ణ్య లుగలిగి యుండు రాద్వీపంబుఁ దిరిగి ద్విచతుర్లక్షయోజనవిస్తారం బై సురాసముద్రం బుండు.

దిక్కులు వెలిగించు కుద్వీపంబునకుఁ దను, పేరిను సత్కీర్తి కుపేంపు సేయు

తే. నట్టిదీవికి నధిపతి కుయగుప్రియవ్రత,[1]తనయుండు హిరణ్యరేతసుఁ డనం ద
నరెడిభూపతి తనసుతకునామములను, సర్వములు సేసె సత్యంతికుహర్షమునను.

వ. ఇట్లు [2]హిరణ్యరేతసుండు ఏసుదాన దృఢరుచి నాభిగుప్తసత్యవ్రత విప్ర వామ
దేవు లనునామంబులు గలపుత్రులనామంబుల సప్తవర్షంబులం గావించి యా
కుమారుల నందు నిలిపి తాను దపంబునకుం జనియె నానవ్వంబునందు బభ్రు
చతుశ్శృంగ కపిల చిత్రకూట దేవానీ కోర్ధ్వరోమ ద్రవిణంబు లనునామంబు
లు గల సప్తగిరులును రసకుల్యయు మధుకుల్యయు శ్రుతవిందయు మిత్ర విం
యు దేవగర్భ్యయు ఘృతచ్యుతయు మంత్రమాలయు ననుసప్తమహానదులును
గల వానిజలంబులఁ గృతమజ్జను లగుచు భగవంతుం డగుయజ్ఞపురుషునిఁ
[3]గుశలకోవిదాభియుక్తు లనుకులంబులు గలవర్షపురుషు లారాధించు చుందురు.

సీ. ఆకుశద్వీపంబు కునరికిట్టుకొని యుండు, నెనిమిదిలక్షలకుఘృతాబ్ధి
యాఘృతానాగరిం కుబవ్వల పోడిశే,లక్షయోజనముల కులలిత మగుచు
నుండుఁ గ్రౌంచద్వీప కుముర్వీశ యందు మధ్యప్రదేశంబుకుసట్టిదీవి
పేరుగాఁ దనపేరిఁ కుబెట్టగాఁ జేసిన. క్రౌంచాద్రి గల దాకుగంబు మున్ను

ఆ. షణ్ముఖుండు దివ్యకుశరమున ఘననితం,బంబు దూయ నేయఁ కుబాలవెల్లి
గరిమఁ దడుపుచుండుకువరుణుండు రక్షింప, నందు మిగులభయముకొండకుండె.

వ. సరేంద్రా యిట్లా క్రౌంచద్వీపపతి యగుఘృతపృష్ఠుం డను దనకుమారుల నా పేర్లంగల
యామోద మధురహ మేఘపృష్ఠ సుధామ భుమిజ్య లోహితార్ణ వనస్పతు లను
వర్షంబుల కభిషిక్తులం జేసి పరమకల్యాణగుణయుక్తుం డయిన శ్రీహరిచరణార
విందంబుల సేవించుచుం దపంబునకుం జనియె నానవ్వంబులయందు శుక్ల నవ్ధమా
న భోజ నోపబర్హా ణానంద నంది, సరభ్వంతో ర్ధంబు లనుసప్తసీమాపర్వతం
బులును నభయయు నమృతౌఘయు నార్యకయుఁ దీర్థపదియుఁ ద్రిదివహాపయుఁ
బవిత్రవతియు శుక్లయు ననుసప్తనదులును గల వందులఁ బవితోదకంబు లను
భవించుచు గురు బుషభ ద్రవిణక దేవక సంజ్ఞలు గలిగి వరుణదేవుని నుదకాం
జలులం బూజించు చున్నచాతుర్వర్ణ్యులు గలిగి యుందురు. 64

సీ. జగతీశ వినుము క్రౌంకుచద్వీపమును జుట్టి, యుండు పోడిశలక్షకుయోజనముల
విస్తార మై పాలకువెల్లి యందునను శా,కద్వీప మంతల ప్రకాశ మొందు
దండిమై ముప్పదికురెండులక్షలయోజ,నములవిస్తార మై కుయమరి యుండు
నందులశాకవృక్షమోద మాద్వీప,మును సుగంధంబునఁ కుబెనఁగఁ జేసి

---

1 'తాత్మజుండును బుణ్యుండు ♦ నగహిరణ్య,గోముఁ డనువాఁడు పుత్రుల♦నామములను.
2 హిరణ్యశ్మోముంకు కుశద్వీపమునందు. 3 సేవించుకుశలకోవిదాభియుక్తకుశికసంజ్ఞలు గలచాతుర్వర్ణ్యులు గలిగియుందురు. వ్రా. ప్ర.

తే. [1]యంతఁ దనసేర నీవి ప్రఖ్యాత మగుటఁ, జేసి యందుల మిగులఁ బ్రసిద్ధి కెక్కె
నందుమేధాతిథియుఁగ ర్తృయగుచునుండెఁ, దవిలి వేడుకఁ దనదుసంతతులఁజూచి. 65

వ. మఱియు నా ప్రియవ్రతపుత్త్రుం డగుననేధాతిథి దనపుత్త్రులపేరం గలపుణ్యోజవ మనోజవ వేపమాన ధూమ్రానీక చిత్రరథ బహురూప విశ్వచారంబు లనుసం జ్ఞలు గలసప్తవర్షంబులయందు నారలకుఁ బట్టంబు గట్టి శ్రీహరిపాదసేవ సేయుచుఁ దపోవనంబునకుం జనియె నాశాకద్వీపంబునందు సినీవా నోరుశృంగ బలభద్ర శితకేసరసహస్రస్తోతో దేవపాల మహానసనామంబులు గలసీమాగిరులును నన ఘాయుద్భోభయస్పృష్ట్యపరాజిత పంచపదీ సహస్రసృతి నిజధృతు లనుసప్త నదులును గల వానదీజలంబులుపయోగించి [2]యచ్చటినారలు ప్రాణాయామంబు సేసి విధ్వస్తరజస్తమోగుణులయి పరమసమాధిని నాయురూపం డైనభగవంతుని సేవింతురు ద్యుతివ్రత సత్యవ్రత దానవ్రత సునృతి నామంబులు గల చాతుర్వర్ణ్యం బందుఁ గలిగి యుండు. 66

సీ. అట్టిశాకద్వీప మరికట్టి తత్పరి[3]మాణంబున దధిసముద్రంబు వెలుఁగు
నందుకుఁ బరివృతం బై బయ పుష్కరద్వీప, మిలఁ జలియష్టలక్షలవిశాల
మమ్మహాద్వీపమం దయుతకాంచనపత్త్ర,ములు గల్గి కమలగర్భునకు నా స
నం బగుపఁ కేరుహిం బుండు నాద్వీప,మధ్యంబునను నొక్కనూనసోత్త

ఆ. రం బనంగఁ బర్వతిం బుండుఁ దనకుఁ బూ,ర్వాపరముల నుండుసట్టివర్ష
ములకు రెంటి కట్లు నిలిచినమర్యాద, నగ మనంగఁ జాలఁబొగడ నెగడు. 67

వ. ఇట్లు దనకు లోనొలివెలుపలివర్షంబులు రెంటికి మర్యాదాచలంబునుంబోలె నున్నమానసోత్తరపర్వతం బయుతయోజనవిస్తారంబును నంతియయున్నత్యంబు నుం గలిగియుండు నానగంబునకు నలుదిక్కులయందు నాలుగుపోకపాలురపు రంబు లుండు నామానసోత్తరపర్వతంబుతుద సూర్యరథచక్రంబు సంవత్సరాత్మకం బయి యహోరాత్రంబులయందు మేరుప్రదక్షిణంబు సేయు నందు నాపుష్కరద్వీపాధిపతి యగువీతిహోత్త్రుండు రమణకధాతకీనామంబులు గలపుత్త్రుల నిరుపుర నర్ధద్వయంబునం దభిషిక్తులం జేసి తాను బూర్వజు లేగిన తెఱంగున భగవత్కర్మశీలుం డగుచుఁ దపంబునకుం జనియె నంత. 68

క. మనుజేశ్వర యీవర్ష,మున నప్పుడు సంచరించుపురుషులు పద్మా
సనునిఁ దగఁ గర్మకారా,ధన సేయుదు రచలబుద్ధితాత్పర్యమునన్. 69

క. ధరణీవల్లభ వినుపు,[4]ష్కర మనుద్వీపమున లేరు చాతుర్వర్ణ్యుల్

---

1 'మరయు సాంపాందియుండుఁ బ్రఖ్యాత. 2 వాయురూపుఁ డైనభగవంతుని సేవించుచుం బ్రాణాయామంబునంజేసి విధ్వస్తరజస్తమోగుణంబులం గలిగి బుతవ్రత ..చాతుర్వర్ణ్యులు గలిగియుంగురు. 3 మమ్మహోదధియంగు. 4 ష్కరదీవిం దలఁప లేరు ♦ చాతు.' వ్రా. ప్ర.

పరఁగఁగ [1]భేదము లేకే, సరసత సము లగుదు రందు గ్రసకలజనములున్. 70

న. మఱియుఁ [2]బుష్కరద్వీపంబు చతుష్షష్టిలక్షయోజనవిస్తారంబై నశుద్ధోదకసముద్రముద్రితం బగు చుండు నవ్వల లోకాలోకపర్వతం బుండు శుద్ధోదకసముద్రలోకాలోకపర్వతంబులనడుమ రెండుకోట్లయోజనవిస్తారం బయిననిర్జనభూమి దర్పణోదరసమానం బై (దేవతావాసయోగ్యంబుగా) నుండు (నాభూమిం జేరిన పదార్థంబు మరలఁ బొంద నశక్యంబుగా నుండు) నటమీఁద లోకాలోకపర్వతం బెనిమిదికోట్లయోజనంబులు సువర్ణభూమియు [3]సూర్యాదిధ్రువాంతంబు లగు జ్యోతిర్గణంబులమధ్యంబున నుండుటంజేసి లోకాలోకపర్వతం బనం దగి యుండుఁ బంచాశత్కోటి (యోజనవిస్తృతం బగు) భూమండల (మాన)ంబునకుఁ [4]దురీయాంశప్రమాణంబు గలయీలోకాలోకపర్వతంబుమీఁద నఖిలజగద్గురు వగు బ్రహ్మచేతఁ జతుర్దిశలయందే బుషభపుష్కరచూడవామనాపరాజితసంజ్ఞలు గలదిగ్గజంబులు వాలుగును లోకరక్షణార్థంబు నిర్మితం బై యుండు మఱియును.

సీ. తనదువిభూతు లై గ్రతనరినయూదేన, బృందతేజశ్శౌర్యగ్రబృంహణార్థ
మై భగవంతుండు గ్ర నాదిదేవుండును, నైనజగద్గురుం గ్రడచ్యుతుండు
నరి లేనిధర్మవిగ్రజ్ఞానవైరాగ్యాదు, లయినవిభూతుల గ్రనలరి యున్న
యట్టివిష్వక్సేనుఁ గ్రడాది గాఁ గలుగుపార్షదులలోఁ గూడి ప్రగ్రశస్త మైన

తే. నిజనరాయుధదోర్దండగ్రనిత్యసత్త్వ, డగుచు నాపర్వతంబుపై గ్ర నఖిలలోక
రక్షణార్థంబుకల్పపర్యంత మైన, యోగమాయావిరచితుండై గ్రయొప్పుచుండు. 72

న. ఇట్లు వివిధమంత్రగోపనార్థం బాసగాగ్రంబున నున్నభగవంతుండు దక్కలోకాలోకపర్వతంబునకు నవ్వల నొరులకు సంచరింప నశక్యం బయి యుండు బ్రహ్మాండంబునకు సూర్యుండు మధ్యగతుం డై యుండు నాసూర్యునకు నుభయపక్షంబులయందు నిరునదేనుకోట్లయోజనపరిమాణంబున నండకటాహం బుండు నట్టిసూర్యునిచేత నాకాశదిక్కాలార్థాపవర్గంబులును నరకంబులును నిర్ణయింపం బడు దేన తిర్యఙ్మనుష్య నాగపక్షి తృణగుల్మలతాదిసర్వజీవులకును సూర్యుండాత్మయగుచు నుండు. 73

క. కరమనురాగంబున నీ, ధరణీమండలముసంవిగ్రధానం బెల్ల
[5]న్నెఱిఁగించితి నింతియ కా, [6]దెఱిఁగించెద సర్గమాన గ్ర మెల్ల నరేంద్రా. 74

---

1 'నెక్కువతక్కువ, లెఱుఁగగు సము లనుచు నుందు గ్రలెల్ల జనంబుల్. 2 మఱియు నందలి జనంబులు సంకల్పసిద్ధులు నయుతాయుష్కులు నిత్యసత్యులనుచు దేవతలతోడ సంభాషణంబులు సలుపుచుందు రట్టిపుష్కరద్వీపంబు. 3 గలిగియుండు సూర్యాదిగ్రహతేజోంధతమోమధ్యంబున నుండుటంజేసి లోకాలోక. 4 చతుర్థభాగం బై యుండు నాపర్వతంబునీఁద నఖిలజగద్గురు వగుబ్రహ్మచేత నిర్మితం బై బుషభపుష్కర...లోకరక్షణార్థం బుండు మఱియును. 5 నరవర యెఱుఁగం జెప్పితి, మఱి వినిచెద వినుము దివ్యగ్రమానం బెల్లన్. 6 నెఱుఁగుము సర్గ ప్రమాణ మెల్ల.' వ్రా.ప్ర.

భగణవిషయము.

ఆ. కమలజాండమధ్యగతుఁ డైనసూర్యుండు, భరిత మైనయాతపంబుచేత
మూఁడులోకములను గ్రముంచి తపింపంగఁ, జేసి కాంతి నొందఁగజేయుచుండు.75

వ. అట్టిభాస్కరుం డుత్తరాయణ దక్షిణాయన విషువు లనునామంబులు గల మాంద్యతీవ్రసమానగతుల నానాగోహానానగోహణస్థానంబులయందు దీర్ఘహ్రస్వ సమానంబులు గాఁ జేయు చుండు. 76

ఆ. మేషతులలయందుగ్రమిహిరుం డహోరాత్రమందుఁ దిరుగు సమవిగ్రహారములను
బరఁగఁగవృషభాదిగ్రహంచ[1]మానముల నొ,క్కొక్కగడియ రాత్రిగ్రదక్కిగడచు.
ఆ. మించి వృశ్చికాదిగ్రహంచ[2]మానముల నొ,క్కొక్కగడియ రాత్రి గ్రనిక్కి నడచు
దినములందు నెల్ల గ్రదిగజాఱునొక్కొక్క,గడియ నెలకుఁ దత్ప్రకారమునను.78

వ. మఱియు నివ్విధంబున దివసంబు లుత్తరాయణదక్షిణాయనంబుల వృద్ధిక్షయం బులనొంద నొక్కయహోరాత్రంబున [3]నేకపంచాశదుత్తరనవకోటియోజనం బులపరిమాణంబు గలమానసోత్తరపర్వతంబున సూర్యరథంబు దిరుగు చుండు నామానసోత్తరపర్వతంబునందుఁ దూర్పున దేవధాని యనునింద్రపురంబును దక్షిణంబున సంయమని యనుయమనగరంబును బశ్చిమంబున నిమ్లోచని యను వరుణపట్టణంబును నుత్తరంబున విభావరి యనుసోమునిపుటభేదనంబును దేజరి ల్లుచుండు నాపట్టణంబులయందు నుదయమధ్యాహ్నాస్తమయనిశీథంబు లనియెడు కాలభేదంబులను భూతప్రవృత్తినివృత్తినిమిత్తం బచ్చట జనులకుం బుట్టించు చుండు సూర్యుం డెపు డింద్రనగరంబుననుండి గమనించు నది యాదిగాఁ బది యేనుగడియలను రెండుకోట్లముప్పదియేడులక్షలడెబ్బదియైదువేలయోజనంబులు నడచు నివ్విధంబున నింద్రయమవరుణపురంబులమీఁదఁ జంద్రాదిగ్రహనక్ష త్రంబులం గూడి సంచరించుచుఁ బండ్రెండంచులు నాఱు[4]గమ్ములును మూఁడు [5]దొలుచుం గలిగి సంవత్సరాత్మకం బయి యేకచక్రం బయినసూర్యునిరథంబు ముహూర్తమాత్రంబున ముప్పదినాలుగులక్షలు నెనమన్నూఱుయోజనంబులు సంచరించు. 79

సీ. ఇనురథంబున కున్నగ్రయిరు సాక్కటియు మేరు, శిఖరంబునందును గ్రజేరియుండు
నొనరఁ జక్రము మానగ్రసోత్తరపర్వతం,బందులఁ దిరిగెడుగ్రనారథంబు
[6]నిరుసున నున్నరెం గ్రడిరుసులు దగులంగఁ, బనసపాశంబుల గ్రబద్ధ మగుచు
ధ్రువమండలంబుసంగ్రదుల నంటి యుండఁగా, సంచరించుచు నుండుగ్రసంతతంబు
తే. నట్టియరదంబు ముప్పదిగ్రయూఱులక్ష, లందు నంటినకాఁడియు గ్రనన్నియోజ
నములవిస్తారమైతురంగ్రములకంధ.రములఁ[7]దగులుచువెలుఁగొందుగ్రరమణతోడ.

---

1 మానులకు. 2 మానులకు. 3 దొంబదికోట్లయెనుబదియొక్కలక్షలయోజనంబుల. 4 నెమ్ములను. 5 నాభులుం. 6 నిరుసునందున నున్నపిరుసులు. 7 దగిలుండు మిగులంగ రమణ' వా. ప్ర.

వ. ఆరభ్ధంబునకు గాయత్రీచ్ఛందం బాదిగా సప్తచ్ఛందంబులు నశ్వంబులై సంచరించు భ్కానసునకు నగ్రభాగంబున సకుణుండు నియుక్తుం డై రథంబు గడపుచుండు వెండియు నంగుష్ఠపర్వమాత్రశరీరంబులు గలయఱువదివేలవాలఖిల్యాఖ్యులగుబుషినరులు సూర్యునిముందట సౌరిసూక్తంబుల స్తుతియింప మఱియు ననేకమునులును గంధర్వకిన్నరకింపురుషనాగాప్సరఃపతంగాదులును నెలనెల వరుసకర్మంబున సేవింపం గొమ్మిదికోట్లునేఁబదియొకలక్ష యోజనంబులపరిమాణంబు గల భూమండలంబునం (దొకక్షణంబున సూర్యుండు రెండువేలయేఁబదియోజనంబులు సంచరించుచు) నొకయహోరాత్రంబునందె యీభూమండలం బంతయు సంచరించు సనిన శుకయోగీంద్రునకుం బరీక్షిన్నరేంద్రుం డిట్లనియె. 81

క. మునినర మేరుధ్రువులకు, నొనరం బ్రదక్షిణము దిరుగు రీచుండెడు[1]నజుఁ డా
యినుఁ డభిముఖుఁ డై రాసుల, కనుకూలత నేగు నంటి రీ వది యెట్లప్పన్.

క. అని పలికినభూవరునిం, గనుఁగొని శుకయోగి మిగులఁ గరుణాన్వితుఁ డై
మనమున శ్రీహరిఁ దలఁచుచు, వినుమని క్రమ్మఱఁగ నిట్లు వివరించెఁ దగన్.

వ. నరేంద్రా [2]యతివేగంబునఁ దిరుగుచుండుకులాలచక్రంబునందుఁ జక్రభ్రమణంబునకు వే ఱై నగతి నొంది బంధనాగతిరిగెడుపిపీలికాదులచందమున నశ్వినీత్రయరాసులతోడం గూడినకాలచక్రంబు ధ్రువునమేరువులం బ్రదక్షిణంబు దిరుగునపుడుఁ గాలచక్రంబువెంట సంచరించుసూర్యాదిగ్రహంబులకు నక్షత్రాంతరంబులయందును రాశ్యంతరంబులయందును నునికి [3]గలుగుటంజేసి సూర్యాదిగ్రహంబులకుఁ జక్రగతిస్వగతులనలన నిస్వయంబు గలుగుచుండు మఱియు నాసూర్యం డాదినారాయణమూర్తి యగుచు లోకంబులయోగక్షేమంబులకు వేదత్రయాత్మకం బై కర్మసిద్ధినిమిత్తం బై [4]దేవర్షిగణంబులచేత వేదాంతార్థంబుల ననవరతంబు వితర్క్యమాణం బగుచున్న తనస్వరూపంబును ద్వాదశవిధంబులుగ విభజించి వసంతాదిఋతువుల [5]నాయాకాలవిశేషంబులయందుఁ గలుగఁజేయుచుండు (నట్టిపరమపురుషునిమహిమ నీలోకంబున మహాత్ములగుపురుషులు దమతమనర్హాశ్రమాచారములచొప్పున వేదోక్తప్రకారంబుగా భక్త్యతిశయంబున నారాధించుచు క్షేమంబు నొందుచుందురట్టియాదినారాయణమూర్తి జ్యోతిశ్చక్రాంతర్వర్తియై స్వకీయతేజఃపుంజదీపితాఖిలజ్యోతిర్గణంబులు గలనాఁ డై ద్వా

---

1 నాసూర్యునకును రాసుల కెదుర, య్యినుచందమునఁ దేటపడఁగ ♦ నెఱింగింపు తగన్.
2 కులాలచక్రంబుతోడఁ దిరుగుపిపీలికాదులకు భ్రమణవేగంబున స్థానాంతరంబునం దునికి దోఁపనిచందంబున నక్షత్రరాసులతోడం గూడిన. 3 గోచరం గాని రాసికి నెదురు నడచుట లేదట్టిసూర్యుం డాదినారాయణ. 4 న తనస్వరూపంబు దేవర్షిగణంబులచేత ధ్యానంబు సేయంబడ్డ దగుచుండుఁ దనస్వరూపంబును ద్వాదశవిధంబులఁ బుట్టించు వసం. 5 నాకాశగతుం డై ద్వాదశమాసంబుల ద్వాదశరాసుల ననుభవించు చుండు.

దశరాసులయందు నొకసంవత్సరంబున సంచరించు చుండు నట్టియాదిపురుషుని గమనవిశేషకాలంబును లోకు లయనబుత్తుమాసపక్షతిథ్యాదులచే వ్యవహరించుచుందురు మతియు నప్పరమపురుషుం డారాసులయందు షష్ఠాంశసంచారంబు నొందినసమయంబును బుత్తు వని వ్యవహరింపుదు రారాసులయందు సప్తాంశసంచారమ్మున రాశిషట్కభోగం బొందినతతి యయనం బని చెప్పుదురు సమగ్రంబుగా రాసులయందు సంచారమొందినయెడల నట్టికాలంబును సంవత్సరం బని నిర్ణయింపుదు రిట్టిసమగ్రరాశిసంచారంబునందు శీఘ్రగతి మందగతి సమగతిశా లనియెడు త్రివిధగతివిశేషంబులనులను వేఱుపడెడునానత్సరంబును సంవత్సరంబు పరివత్సరం బిడావత్సరం బనునత్సరం బిద్వత్సరం బని పంచవిధంబులఁ జెప్పుదురు) చంద్రుండు నిశ్చలంగున నామూర్యమండలంబుమీఁది లక్షయోజనంబులనుండి సంవత్సరపక్షరాశినక్షత్ర[1]భుక్తులు గ్రహించుచు సగ్రచారియై శీఘ్రగతిం జరించుసంతి న్నృద్ధిక్షయరూపంబుసం బిత్ర్యగణంబులకుఁ బూర్వపక్షాపరపక్షంబులచేతి సహోరాత్రంబులఁ గలుగఁజయుచు సకలజీవప్రాణం బై యొక్కనక్షత్రభోగంబు ప్రాణాన్నహూర్తంబు లనుభవించుచు జోడిశకళలు గలిగి మనోమయాన్నమయామృతమయదేహుం డై దేవపిత్రమనుష్యభూతాశుషోషసరీసృపవీరుత్పత్తిస్థితిలకుఁ బ్రాణాప్యాయనశీలుం డగుటంజేసి సర్వసముం డనం బడు.

క. చందురునకు మిగ్గై యొగ్గనదంబున లక్షయోజనంబులఁ దారల్
గ్రందుకొని మేఘమై లం, బంది ప్రదక్షిణము దిరుగు [2]నభిజద్భముతోనన్. 85

సీ. అటమీఁదఁ దారల కక్షిన్నటి కిఁబరి యై. రెండులక్షల శుక్రుఁ డుండి భాస్కరునిమండలంబుఁదనుసామ్యమృదుశీఘ్రసంచారములనుభాస్కరునిమాడ్కి-జరియించుచుండును జనులకు ననుకూలుఁ, డై నిష్టసంసగుచు నంతసంతోజతురత నిష్టవిపక్షభక్తి గ్రహశాంతి, నొనరించునారల కొనఁగు శుభము

తే. లుండు నెమీఁది బుధుఁడు దారకెండులక్షలనుజరించుచువిమండలంబుఁ బొసి
కానఁబడిసను జనులకుఁ దొమడఁ బ, రాదిభయములఁ బుట్టించు నతిబలమహిమ.

సీ. ధరణీతినూఁదుఁ డంగతటిమీఁద రెండుల,క్షలనుండి మూఁడుసక్షిముల నొక్క-రాశి దాఁటుచునుండుఁ గ్రమమున ద్వాదశ, రాసులు భుజయించు రాజసమున
వక్రించి యైన నవక్రతి నైనను. దఱుచుగాఁ బీడలు సరుల కొనఁగు
నంగారకునకును నటమీఁది రెండుల,క్షలయోజనంబులఁ ఘనతి మించి

తే. యొక్కరాశినుండియొక్కొక్కవత్సరం, బనుభవించుచుండు నమరగురుఁడు
వక్రమందునైన వసుధామరులకును, శుభము నొనఁగు నెపుడు నభినవముగి.

---

2 బుతువులు పుచ్చికొనును గ్ర .. బిత్రదేవగణంబులకు భుక్తి నిచ్చుచు సకలజీవప్రాణం బై.....పశుపక్షిసస్యవనలతానల్లాదులకు. 2 నభిజిత్సహితమ్. 3 ష్కంభగ్రహోపశాం, తొనరించుచును జను లుశనుఁ డనఁగ.

ఆ. సురగురునకు మిాఁ దై భా,స్కరసుతుఁ [1]డిరులక్షలను జగములకుఁ బీడల్
జరపుచుఁ ద్రింశన్మాసము, లరుదుగ నొక్కొక్కరాశియందు వసించున్. 88

క. ప్రాకటముగ రవిసుతునకు, నేకాదశలక్షలను మహీసురులకు నీ
లోకులకు మేలు గోరుచుఁ, జోకగ మునిస ప్తకంబు సొంపు వహించున్. 89

క. మునిస ప్తకమున [2]కెగువం, దనరుచు నామిాఁదఁ ద్రియుతదశలక్షలఁ బెం
పున శింశుమారచక్ర ం. బపఁగా నిన్నిటికి నుపరి హరియగు చుండు సృపా. 90

సీ. [3]ఆశింశుమారాఖ్యక్రమగుచక్రమున భాగి,వతుఁ డైన ధ్రువుఁ డింద్రవరుణకశ్య
పప్రజాపతియమప్రముఖులతోఁ గూడి, బహుమానముగ విష్ణుపదముఁ జేరి
కణఁకనిచ్చలుఁ బ్రదక్షిణముగాఁదిరుగుచుఁ, జెలఁగియుండును గల్పజీవియగుచు
ననఘుఁ డుత్తానపాదాత్మజుఁ డార్యుఁడు, నయినయాధ్రువునిమహత్త్వ మెల్లఁ
తే. దెలిసి వర్ణింప బ్రహ్మకు నలవి గాదు, నే నెఱింగినయంతయు నీకు మున్న
తెలియఁబలికితిఁ గ్రమ్మఱుదలఁచికొనుము, జితరిపువ్రాత శ్రీహరీక్షిన్న రేంద్ర.

వ. మఱియు నాధ్రువుండు కాలంబుచేత నిమిషమాత్రం బెడ లేక సంచరించుచు జ్యోతిర్గ్రహనక్షత్రంబులకు నీశ్వరునిచేత (ధానాక్రమణంబునఁ బశువులకై నేర్పఱిచినమేధిస్తంభంబు తెఱంగున) మేటి గాఁ గల్పింపంబడి ప్రకాశించుచుండు గగనంబునందు మేఘంబులును శ్యేనాదిపక్షులును వాయువశంబునం గర్మసారథులై చరించుతెఱంగున జ్యోతిర్గణంబులును బ్రకృతిపురుషయోగకృతాశులై కర్మనిమిత్తగతి గలిగి వసుంధరం బడకుందురు. 92

క. పొందుగ జ్యోతిర్గణముల, సందఱు నాశింశుమారక్రమందుల నుండం
గొందఱు దఱుచుగఁ జెప్పుచు, నుందురు నెఱుఁగంగ విను మహాన్నత చరితా.

క. తలక్రిం దై వఱువ రయై, సలలిత మగుశింశుమారచక్రమునందున్
నెలకొని పుచ్ఛాగ్రంబున, నిలిచి ధ్రువుం డుండు నెపుడు నిర్మలచరితా. 94

వ. మఱియు నాశింశుమారచక్రపుచ్ఛంబునఁ బ్రజాపతియు నగ్నీంద్రధర్ములును బుచ్ఛమూలంబున ధాతృవిధాతలును గటిప్రదేశంబున ఋషిసప్తకంబును దక్షిణావర్తకుండలీభూతభూతశరీరంబునకు నుదగయననక్షత్రంబులును దక్షిణపార్శ్వంబున దక్షిణాయననక్షత్రంబులును బృష్ఠంబున దేవమార్గంబును నాకాశగంగయు నుత్తరభాగంబునఁ బునర్వసుపుష్యంబులును దక్షిణభాగంబున నార్ద్రాశ్లేషలును దక్షిణవామపాదంబుల నభిజిదుత్తరాషాఢలును దక్షిణవామనాసారంధ్రంబుల శ్రవణపూర్వాషాఢలును దక్షిణవామలోచనంబుల ధనిష్ఠామూలలును దక్షిణవామకర్ణంబుల మఘూద్యష్టనక్షత్రంబులును వామపార్శ్వంబునదక్షిణాయనంబును దక్షిణపార్శ్వంబునఁ గృత్తికాదినక్షత్రత్రయంబును నుత్తరాయణంబు

---

1 డిరులక్ష నుండి జగతికిఁ బీడల్. 2 కెక్కువఁ, దనరుచు శ్రీవిష్ణుపదము దశలక్షల. 3 ఆ శింశుమారాఖ్యక్రమంనుండి శ్రీభాగ.

ను వామదక్షిణస్కంధంబుల శతభిష జ్యేష్ఠలును ను త్తరహానువున నగస్త్యుండును నపరహానువున యముండును (ముఖంబున నంగారకుండును గుహ్యంబున శనైశ్చరుండును మేఢ్రంబున బృహస్పతియును వక్షంబున నాదిత్యుండును నాభిని శుక్రుండును మసంబునఁ జంద్రుండును స్తనంబుల నాశ్వినులును ప్రాణాపానంబుల బుధుండును) గళంబున రాహువును సర్వాంగంబులఁ గేతుగ్రహంబును రోమంబులఁ దారలును నుండు [1]నది సర్వదేవతామయం బై నపుండరీకాక్షుని దివ్యదేహంబు ధ్రువునిం గా నెఱుంగుము. 95

సీ. ఇట్టిదివ్యశరీర మెవ్వఁడు ప్రతిదినం,బందు సంధ్యాకాల [2]మతులభక్తి
మనమందు నిలిపి యేకమఱక మిక్కిలి ప్రయ,త్నంబున నియతుఁ డై తత్త్వబుద్ధి
మానవ్రతంబునఁ బూని వీక్షించుచు, నీసంస్తనంబు దా నెంతో ప్రేమ [గు
జపియించికడుఁ బ్రశస్తమునుమునీంద్రసే,వ్యమునుజ్యోతిస్స్వరూపమునవెలుఁ

ఆ. విపులశింశుమారవిగ్రహంబునకు నం,దనము నండసంబు లనుచు నిలిచి
సన్నుతించె నేని సకలార్థసిద్ధుల, బొందు నిందు ముక్తి జెందు నధిప. 96

క. ఇనమండలంబునకుఁ గ్రిందను దశసాహస్రయోజనంబుల స్వర్భా
నునిమండలంబు గ్రహమై, ఘనముగ నపసవ్యమార్గగతి నుండు నృపా. 97

క. అసురాధముఁ డగురాహువు, బిసరుహసంభవునివరముఁ బెంపున నెంతో
పస యగుసమరత్వంబున, నసమానం బైనగ్రహవిహారము బొందెన్. 98

సీ. జననాథ రాహువుజన్మకర్మంబులు, వినిపింతు ముందుగా వివరించి
యయుతయోజనవిస్తృతార్కమండలము ద్వి,షట్పంచాశత్ప్రవిశాలచంద్రమండ
లముఁ బర్వకాలంబులను ద్రయోదశసహ, స్రవిశాల మై [3]మీఁదఁ బ్రాహుగప్ప
నది సూచి యుపరాగమనుచును బలుకుదు, రెల్లవారును స్వధర్మ్మచ్యు లగుచు

ఆ. నంతలోన నిసశశాంకమండలములఁ, గరుణఁ బ్రోవఁ దలఁచి హరి సుదర్శ
నంబుఁ బుచ్చ ననుభయంబున నై దాఱు, గడియలకును రాహు [5]నడఁకితొలఁగు.

క. నరవర యీరాహువునకు, సరసతి నాక్రిందఁ సిద్ధచారణవిద్యా
ధరు లయుతయోజనంబులఁ, దిరముగ వసియించి లీలఁ [6]దిరుగుదు రచటన్.

క. పరికింప సిద్ధవిద్యా,ధరులకుఁ బదివేలు క్రిందఁ [7]దరలక యక్షుల్
మఱియును భూతప్రేతులుఁ, జరియింతురు రాక్షసులు పిశాచులు గొలువన్.

ఆ. వారి క్రిందఁ దగిలి వాయువశంబున, మలయు చుండు మేఘ [8]మండలంబు
మేఘమండలంబు [9]మీఁదఁ దగుచుండు భూ,మండలంబు క్రింద [10]నుండు నధిప.

వ. అట్టిభూమండలంబు క్రింద [11]యోజనాయుతాంతరంబున నండకటాహాయామంబు

---

1 నది...భ్రువంబుగా నెఱుంగుము. 2 ముతులభక్తి. 3 జ్యోతిస్స్వరూపంబును నై పర♦బ్ర హ్మమైన, విపుల...విగ్రహంబునకును,నధికవందనంబు ♦లాచరించి, సన్నుతించెనేని. 4 రాహు జరిగి కప్ప, నది...మనుచుఁ బల్కుదు రెల్ల,వారును స్వధర్మ్మ♦వ్యు లగుచు. 5 విడిచి తలఁగు. 6 దిరుగుచునుందుర్. 7 లక్షయోజనంబులవిస్తారంబు గలిగి క్రిందంబున.

గలిగి క్రమంబున నొండొంటికిం గ్రందగుచు నతల వితల సుతల రసాతల తలాతల మహాతల పాతాళలోకంబు లుండు నట్టిబిలస్వర్గంబులయందు నుపరి స్వర్గంబున కధికం బైనకామోపభోగంబుల నైశ్వర్యానందంబులను సుసమృద్ధ వనోద్యానక్రీడావిహారస్థానంబుల (ననుభవించుచు) దైత్యదానవకాద్రవే యాదిదేవయోనులు నిత్యప్రముదితానురక్తులగుచుఁ గశత్రాపత్యసుహృ[1]ద్బంధు దాసీదాసపరిజనులతోఁ జేరుకొని మణిగణఖచితంబు లగునతిరమణీయగృహం బులయందు నీశ్వరుని వలసం జేటు లేనికాంచనంబులు గలిగి వివిధమాయావిశేష వినిర్మితనూతనకేళీసదనవిహరణమండపవిచిత్రోద్యానాదులయందుఁ గేళీవినోదం బులు సలుపుచుఁ జరియింతు రంత. 103

సీ. అట్టిపాతాళంబులందును మయకల్పితము లగుపుటభేదగృహములయందు
బహురత్ననిర్మితప్రాకారభవనగో, పురసభాచైత్యచత్వరవిశేష
ములయందు [2]నాసురాగ్రదులమిథునములచే, శుకపికశారికానికరసంకు
లముల శోభిల్లుకృత్రిమభూములనుగల, గృహములచే నలంకృతము లగుచుఁ

ఆ. గుసుమచయసుగంధిగృకిసలయ స్తబకసం, తతులచేత [3]స్థలవిగ్రతతులచేత
సతులపుచిరననలగ్రతాంగనాలింగిత, విటపములను గలుగుగ్రవిభవములను. 104

వ. మఱియు మానసేంద్రియంబుల కానందకరంబు లైననానావిధజలవిహంగమ మిథునంబులు గలిగి నిర్మలజలపూరితంబు లై మత్స్యకులసంచారక్షుభితంబు లైన కుముదకువలయకహ్లారలోహితశతపత్రాదికంబులఁ (దేజరిల్లెడుసరోవరంబులు గలయుద్యానవనంబులయందుఁ) గృతనికేతను లై [4]స్వర్గభూముల నతిశయించినవివిధవిహారంబులు గలిగి యహోరాత్రాదికాలవిభాగభయంబులు లేక మహాహిప్రవరులయిసశేషాదులశిరోమణిశోచులచే [5]సంధ్రకాగోపద్రవంబు లేక యెల్లప్పుడు దివసాయమానంబుగా నుండు నాలోకంబునందు నఖిలజనులు దివ్యౌషధిరసరసాయనంబుల ననవరతంబు నన్నపానంబులుగా సేవించుటంజేసి యచ్చటివారలకు నాధివ్యాధులను వలితపలితంబులును జరారోగంబులును శరీరవైవర్ణ్యంబులును స్వేదదౌర్గంధ్యంబులును గలుగక పరమకల్యాణమూర్తు లగుచు హరిచక్రభయంబుదక్క నన్యం బగుమృత్యుభయంబు నొందకయుండు రదియునుం గాక. 105

---

1 దనుచరులం గలిగి గృహపతు లై. .గలిగి మాయావినోదు లగుచుఁ జరియిం. 2 నాగాసురులమిథునములచే. 3 నవనతంబు లైన,పాదపముల నొప్పఁబహుశాఖావళులచేఁ, బుణ్యనదులచేతఁ బొలుపు మిగిలి. 4 యనేకవిహారంబులు గలిగి నిర్మలజలపూరితంబు లగుచు మధుకరనికరవివిధస్వనంబుల రమణీయంబు లయినస్వర్గభూముల నతిశయించి యహోరాత్రాది. 5 సర్వతోధికంబైనతమంబు చెఱుపంబడుచుండు నందులపురుషులకు దివ్యౌషధంబులు రసాయనంబులుగా నాధివ్యాధులు... కల్యాణమూర్తు లగుచుందురు పాతాళపురవాసులకు హరిచక్రభయంబు దక్క నేవెంట నన్యభయంబు లేకుండు.

తే. అట్టిపాతాళలోకంబుగనందు విష్ణు, చక్ర మెప్పు డేనియుఁ బ్రవేశంబు నొందు
నప్పుడెల్లను దైత్యకుగలాంగనలకు, గర్భసంపద లందంద గికరఁగు చుండు. 106

చ. అతలమునందు నమ్మయునిగయా త్కజుఁ డైనబలాసురుండు స
మ్మతిఁ జరియించు షణ్ణవతిగమాయలఁ గూడి వినోద మందుచుం
గుతలములందు నేడు నొకగకొందఱు నచ్చటిమాయఁ జెంది సం
తతముఁ జరించు చుండుదురు గిడిప్పకే మోహనిబద్ధచిత్తు లై. 107

వ. అట్టిబలునియావలింతలను సైరిణులు కామినులు పుంశ్చలు లనుస్త్రీగణంబులు జనియించి రాకామినీజనంబులు పాతాళంబుఁ బ్రవేశించిన[1] పురుషునికి హాటక రసం బనియెడుసిద్ధరసగుటిక నిచ్చి రససిద్ధునిం గావించి యతనియంచు స్వవిలా సావలోకనానురాగ స్మితసల్లాపోపగూహనాదుల నిచ్చావిహారంబులు సలుపు చుండ [2]నాపురుషుండు మదాంధుం డై తానె సిద్ధుండ ననియును నాగాయుతి బలుండ ననియును దలంచి నానావిధరతిక్రీడలఁ బరమానందంబు నొందు చుండు. 108

సీ. హాటకేశ్వరుఁ డైనగయంబికాధీశుండు, వితలంబునందుల గి వేడ్క- నిలిచి
తనదుపార్శ్వదభూతగతతులతో [3]బ్రహ్మస,గ్గోపబృంహణమున గి నొక్క-చోటఁ
బార్వతీసంభోగగపరుఁ డగు చుండఁగా, వారలవీర్యంబుగవలనఁ బుట్టి
[4]నట్టిది హాటకి గి యనియెడినది యని,లాగ్నులు భక్షించి గి యందు నుమియ

తే. నదియు హాటక మనుపేర గి నతిశయిల్లి, వన్నె మీఱుచు శుద్ధసుగవర్ణ మయ్యె
నాసువర్ణంబు నాలోకగమందు నున్న, జనుల కెల్లను వినుతభూగషణము లయ్యె.

సీ. ఆక్రింద సుతలంబు గి నందు మహాపుణ్యుఁ, డగువిరోచనపుత్రుఁ గి డైనయట్టి
బలిచక్రవర్తి యాగపాకశాసనునకు, ముద మొసంగఁగఁ గోరి గి యదితిగర్భ
మున వామనాకృతిఁ గి బుట్టి యంతటఁ ద్రివి. క్రమరూపమునను లోగికత్రయంబు
నాక్రమించినదానగవారాతిచేత ముం, డటన యీఁబడినయింగద్రత్వ మిట్లు

ఆ. గలుగువాఁడు పుణ్యగకర్మసంధానుండు, [5]హరిపదాంబుజార్చగనాభిలాషుఁ
డగుచు శ్రీరమేశు గినారాధనము సేయు, చుండు నెపుడు నతిమగహోత్సవమున.

వ. నరేంద్రా సకలభూతాంతర్యామియుఁ దీర్థభూతుండును నయినవాసుదేవునియం దుఁ జిత్తంబు గలిగి యిచ్చినభూదానంబునకు సాశ్రోత్కరించిన మోక్షంబు ఫ లం బగుం గాని పాతాళస్వర్గరాజ్యంబులు ఫలంబులు గా నేర వయిన నెవ్వరికిని మోక్షంబు సాశ్రోత్కృతంబు గా కుండుటం జేసి లోక ప్రదర్శనార్థంబు పా

---

1 పురుషులందు స్వవిలాసావలోకన. 2 నాపురుషులు తామే యీశ్వరులనియు సిద్ధులనియు నాగాయుతబలులనియుఁ దలంచి గర్వించి మదాంధులై యుందురు. 3 భూతసగ్గోపబృంహణముకై. 4 హాటకి యనియెడునది యనిలాగ్నులు, భక్షించి యెంతయుగబాఅనుమియ. 5 హరిపదార్చనాభి లాషుఁ డగుచు, శీరమేశుఁ బూజగనేయుచు నుండును, నొనర నెపుడు.

తాశస్వర్గరాజ్యంబుల నిచ్చెఁ తుతపతన ప్రస్థలనాదులందును వివశుం డైనయెడల హరినామస్మరణంబు సేయుపురుషుండు గర్భబంధంబువలన విముక్తుం డగుచు సుజ్ఞానంబునం బొందు నట్టివానుదేవుం డాత్మజ్ఞాన ప్రమోషణంబు సేయు మాయామయంబు లైనభోగైశ్వరంబుల నెల్ల నెట్లొసంగు నన వలవదు భగవంతుండు యాచనసేసి సకలసంపదలఁ జేకొని శరీరమాత్రావశిష్టునిం జేసి వారుణ పాశంబులం గట్టి విడిచినప్పుడు బలీంద్రుం డిట్లనియె. 111

సీ. పరమేశ్వరునకు నెప్పటిపదార్థములందుఁ, దృష్ణ లేకుండుట కెలిసినాఁడ
నింద్రాదు లెల్ల నుపేంద్రునిఁ బ్రార్థించి, యడిగిరి గాని శ్రీహరికిఁ గోరి
కలు లేవు మిక్కిలిగంభీర మగుమహా, కాలస్వభావంబు కగలుగు చుండు
నరయంగ మన్వంతరాధిపత్యమును లో,కత్రయంబును నెంత గాన తలఁప
ఆ. మత్పితామహుండు మానవంతుండు ప్ర,హ్లాదవిభునిఁ జూచి హర్ష మంది
యెద్ది యైనఁ గోరు మిచ్చెద ననుటకు, నంతలోన నీశ్వరాజ్ఞఁ దెలిసి. 112

వ. ఇట్లు 1కృతాగ్రం డై పితృక్రమంబునరాజ్యంబు నొల్లక పరమేశ్వరదాస్యంబ కోరె నట యీ ప్రసాద చరిత్ర 2కథనావసరమ్మున నీతండ్రికిని నీకును విశేషంబుగా నేపురుషుండు భగవదనుగ్రహంబుఁ బొందనోపు ననిపుండరీకాక్షుం డానతిచ్చిన వాక్యంబులు 3వక్ష్యమాణగ్రంథంబున విస్తరించెదనాబలిచక్రవర్తిగృహద్వారంబున సఖులలోకగురుం డయిన శ్రీనున్నారాయణుండు గదాపాణియును నిజజనానుకంపితుండును శంఖచక్రాద్యాయుధధరుండును నగుచు నేఁడు నున్నవాఁడట్టిబలిద్వారంబున నున్నగరుడధ్వజుండు లోకంబుల గెలువ నిచ్చయించిన దశగ్రీవుం (డుల్లంఘితశాసనుం డై ప్రవేశంబు గావింపఁ) దనపాదాంగుష్ఠంబున యోజనాయుతాయుతబలం బొలయం జిమ్మె వినుము. 113

క. ఆసుతలమునకుఁ గ్రిందై, భాసిల్లుఁ దలాతలంబు కప్రభువందు మయుం
డసురపురనిర్మాతగ, వాసిగఁ బొగడొందె నేలు కనుధాధీశా. 114

చ. పురహరుచే రమేశ్వరుఁడు భూతహితార్థముగాఁ బురత్రయం
బరుదుగ నీఱు సేసె శరకాగతు నామయుఁ గాచి యెంతయుం
గరుణఁ దలాతలంబునకుఁ గర్తగ నిల్పిన నున్నవాఁడు శ్రీ
ధరునిసుదర్శనంబునకుఁ దప్పి విముక్తభయుండు గాఁ దగన్. 115

క. తెలఁపఁగ నాక్రింద మహా,తలమునఁ గద్రూవధూటికతనయులు సర్పం
బులు గలవు పెక్కుశిరములు, నలరంగాఁ గ్రోధవశగకాణావళి యనఁగన్. 116

వ. మఱియును గుహక తక్షక కాళియ సుషేణాది ప్రధానులయినవార లతులశరీ

---

1 సర్వతోభయం బై సకలసంపదలు గలరాజ్యంబు. 2 ంబు ననుసరించి తమతండ్రి నాతని కన్నభగవదనుగ్రహంబు సెప్పుడు పొందనోపు నని. 3 ఉత్తరోత్తరంబుగా వినిపింతు. 4 వందులకు న్నాసురపురత్రయంబును, వాసిగ నిర్మించె మయుఁడు ♦ వసుధాధీశా.

రంబులు గలిగి యాదిపురుషునివాహనం బైనపతగరాజభయంబున [1]ననవరతం బు నుద్వేజితు లగుచు స్వకళత్రాపత్యసుహృద్బాంధవసమేతు లయి యుండుదు రా క్రింద రసాతలంబున దైత్యులు దానవులు నగునివాతకవచకాలకేయు లను హిరణ్యపురనివాసు లగుదేవతాశత్రువులు మహాసాహసులును దేజోధికులును నగుచు సకలలోకాధీశ్వరుం డైనశ్రీహరితేజంబునం బ్రతిహతు లై వల్మీకంబు నందు నడంగి యున్నసర్పంబులచందంబున నిద్రదూత యగుసరమచేఁ జెప్పఁ బడెడుమంత్రాత్మకవాక్యంబులకు భయంబు నొందు చుండుదురు. 117

క. ఇందుకులోద్భవ వినుమా, క్రిందటిపాతాళమునను గీర్తింపుచు నా
నందము నొందుచు నుండును, సందడిఁ బడి నాగకులము చతురతతోడన్. 118

వ. ఇట్లు వాసుకిప్రముఖు లైనశంఖ కుళిక మహాశంఖ శ్వేత ధనంజయ ధృతరాష్ట్ర శంఖచూడ కంబ శాశ్వతర దేవదత్తాదు లయినమహానాగపుంగవులు తీర్ఘామర్ష ణంబున నైదు నేడు పది నూఱు వేయి శిరంబులు గలిగి ఫణామణికాంతులం జేసి పాతాళతిమిరంబును బాపు చుండుదురు. 119

సీ. పాతాళలోకంబుఁ బాతుస శేషుండు, వెలయంగి ముప్పదిఁ వేలయోజ
నంబులవెడలుపుఁగను గోకఁ జుట్టగాఁ, జుట్టుక యుండు విష్ణుని మహోగ్ర
మైనతాను శరీర మైనయనంతాఖ్య,సంకర్షణుం డుండు సంతతంబు
నట్టియనంతనామాభిధానునిమస్తకమున సిద్ధార్థంబుఁకరణి ధరణి
ఆ. [2]యంత నావిభుండు సకలలోకంబుల, సంహరింపఁ గోరి చండకోప
వశత సృజనఁజేయు నెరుస నేకాదశ,రుద్రమూర్తు లనెడురౌద్రమతుల. 120

ఆ. అట్టిరుద్రమూర్తు లలరుత్రినేత్రులు, సకలశూలహస్తు లగుచు నుండు
రందు నున్నఫణికులాధిపుల్ శేషుని,పాదపంకజముల భక్తిఁ జేరి. 121

ఆ. నమ్రు లగుచు ననుదినంబును మౌళిరత్నములచేతఁ గడుముడింబు గొంది
కోరికలు దలిర్పి నిరాజనంబుల, నిచ్చుచుందు రెపుడు మచ్చికలను. 122

వ. మఱియు నాసంకర్షణమూర్తిం జేరి నాగకన్యకలు కోరికలు గలవారి లగుచు నొప్పెడిశరీరవిలాసంబులంజేసి యగరుచందనకుంకుమపంకంబు లనులేపనంబులు సేయుచు సంకర్షణమూర్తిదర్శనస్పర్శనాదుల నుద్బోధితమకరధ్వజావేశితచిత్తం బులు గలిగి చిఱునవ్వు లొలయ నధికాభిలాషంజేసి [3]స్మితావలోకనంబుల సవ్రీ డిత లై యవలోకించు చుండి ననంతగుణంబులు గలయనంతదేవుం డుపసంహా రింపంబడినక్రోధంబు గలిగి లోకంబులకు క్షేమంబు గోరుచు సురాసురసిద్ధ గంధర్వవిద్యాధరమునిగణంబు లనవరతంబు ధ్యానంబు సేయ సంతతసంతో

---

1 జకితు లై స్వకళత్రాపత్యసుహృత్కుటుంబసమేతు లై 2 దేవియుండుబిహ్మగ్రదేవునిఁ జెందిన, నందుఁ బ్రళయ మైనగ్రనాగవిభుని,వలన నుదయ మైనగ్రవార లేకాదశ, రుద్రమూర్తు. 3 మమీముదిత విభూర్ణి తారుణకరుణావలోకననయనవదనారవిందంబులను సంప్రీతిఁ జేయుచుండ ననంతగుణంబులు.

పాతాళశయంబున మ్రోఁగన్ను వెట్టుచు సలలితగీతవాద్యంబుల నానందంబు నొందుచుఁ దనపరిజనంబుల నతిస్నేహంబున నవలోకించుచు నవతులసీగంధ పుష్పరసామోదితమధురవాతమధురగీతంబులు గలవై జయంతీవనమాలికల ధరియించుచు నీలాంబరధరుండును హలధరుండును నగుచు నితండు (మహేం ద్రుండో) హరుండో యనుచు జనంబులు వలుకు చుండఁ గాంచనాంబరధరుండై ముముక్షువులు ధ్యానంబులు సేయ [2]సధ్యాత్మవిద్యాయుక్తం బయినయానంద హృదయగ్రంథిని భేదించునట్టిశేషుని స్వాయంభువుం డగునారదుండు తుంబురు ప్రభృతు లగుబుుషిశ్రేష్ఠులతోఁ జేరుకొని కమలాసనునిసభాస్థానంబునందు నిట్లు స్తుతియించు చుండు. 123

సీ. ఓలిమై నెవ్వనిలీలావినోదముల్, జన్మసంరక్షణక్షియములకును
హేతువు లగు చుండు నెవ్వనిచూపుల, జనియించె నత్త్వరజస్తమంబు
లెవ్వనిరూపంబు లేక మై బహువిధం,బులను జగత్తులఁ బోల్చు చుండు
నెవ్వనినామంబు లెఱుఁగక తెలచిఁన,యంతన దురితంబు లడఁగు చుండు

తే. నట్టిసంకర్షణాఖ్యుండు నవ్యయుండు, నైనశేషుని వినుతి సేయంగఁ దరమె
తలఁప నెప్పుడు వాఙ్మనంబులకు నింక, మూఁడులోకంబులందునుభూతతతికి.

ఆ. మఱియుఁ బెక్కుగతులమాబోఁటివారలఁ,బోవదలఁచి శేషమూర్తి సాత్వి
కస్వభావ మొందఁ గడఁకతోనట్టిశే,షునకు మ్రొక్కు చుందు ననుదినంబు.

వ. మఱియు నాశేషుని నెవ్వం డెని నాకస్మికంబుగ నయినను నామ్రుం డగుచునయి నను స్మరించినమాత్రన యఖిలపాపంబులం బాసి సకలశ్రేయస్సులం బొందునట్టి శేషునినే ముముక్షువు [3]లా శ్రయించి ధ్యానం బొనర్చి భవబంధనిర్ముక్తు లగుదు రతనిఘణంబులయందు భూగోళం బణుమాత్రం బగుచు నుండు నతనిమహా మహిమలు గణుతింప సహస్రజిహ్వాలు గలపురుషుండైన నోపం డని [4]పలుకుచుం దు రాయనంతుండు పాతాళంబున నుండి సకలలోకహితార్థంబు భూమిని ధరి యించు నని లోకతిర్యఙ్మనుష్యగతులను లోకస్థితియును శుకయోగీంద్రుండు వినిపించి యింక నేమి విన వలతు వెఱింగింపు మనినం బరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రున కి ట్లనియె. 126

క. మునివర లోకచరిత్రం, బనుపమము మహావిచిత్ర మగునట్లుగ నా
కును వినిపించితి వంతయుఁ, బనుపడి నాచిత్తమందుఁ బాయక నిలిచెన్. 127

వ. అనిన శుకయోగీంద్రుం డి ట్లనియె. 128

ఆ. జంతుజాలములకు శ్రద్ధలు త్రిగుణాత్మకములు గాన వారికర్మగతుల

---

1 శయవిలోకంబునఁ గ్రోఁగన్ను వెట్టుచు.2 విద్యామయం బయిన హృదయగ్రంథిని భేదించు నట్టిశేషభగవంతుని బ్రహ్మదేవుండు తుంబురు నారదాదులం గూడి బ్రహ్మలోకంబునందుండి యిట్లని స్తుతియించుచుండు. 3 లాశ్రయింతు రతనిఘణ. 4 యజుండు వలుకు నాయనంతుండు.

తారతమ్యములును గ్రహగతులు నిన్నియు [1]వివి, ధంబులగుచు సంతతంబు నుండు.

వ. నరేంద్రా ప్రతిషిద్ధలక్షణం బగునధర్మం (బాచరించుసరుని శ్రద్ధ విపరీతంబుగాఁ బ్రవర్తిల్లు నట్టివానికిఁ గలిగెడికర్మఫలంబును విపరీతంబుగానె యుండుం గావున ననాద్యవిద్యాకామప్రవర్తనలవలనఁ బెక్కుతెఱఁగులఁ గలిగెడుకర్మగతుల సంగ్రహంబుగ) నెఱింగించెద వినిన (శుకునితోఁ బరీక్షి)న్నరేంద్రుండిట్లనియె.

ఆ. మునివరేణ్య సరకగ్రములు ముజ్జగంబుల.యందొ యంతరాళగ్రమందొ వెలినొ
యదియుఁగాక [2]దేశగ్రమం దుండుభూమిశ,సములయందొ తెలుపు గ్రసంతసమున.

వ. అనిన శుకయోగీంద్రుండిట్లనియె. 132

శుకయోగి పరీక్షిత్తునకుఁ దెలిపెడినరకలోకవర్ణనము.

క. ఎడతెగక ముజ్జగంబుల, కడపల నయ్యామ్యదిశను గ్రగదలక నిలుచుం
గడుఘోరములుగ నరకము, లడరంగా నంతరాళగ్రమందుల నధిపా. 133

వ. మఱియును దక్షిణంబున నగ్నిష్వాత్తాదిపితరులు దమతమగోత్రజులకు (మేలు గలుగుటకొఱకు సత్యంబు లగు)నాశీర్వాదంబుల నొసంగు చుండుదు రచ్చటి పితృపతి యగుయమనుండు దనలోకంబునకుం జనుదెంచుజంతువులకర్మంబులకుం దగినఫలంబుల నిచ్చిశిక్షించుచునుండు నందుఁ దామిస్రంబును నంధతామిస్రంబును రౌరవంబును మహారౌరవంబును గుంభీపాకంబును గాలసూత్రంబును నసిపత్రవనంబును సూకరముఖంబును నంధకూపంబును గ్రిమిభోజనంబును సందంశంబును దప్తోర్మియు వజ్రకంటకశాల్మలియు వైతరణియుఁ బూయోదంబును ప్రాణరోధంబును విశసనంబును లాలాభక్షంబును సారమేయాదనంబును నవీచిరయంబును క్షారకర్దమంబును రక్షోగణభోజనంబును శూలప్రోతంబును దందశూకంబును నవటనిరోధనంబును బర్యావర్తనంబును సూచీముఖంబును ననన ష్టవిధనరకంబులతోడం గూడి యష్టావింశతినరకంబులు గల వని కొందఱు నొడువుదు రందు.

క. పరపుత్రికళత్రంబుల, బరికింపక యపహసించుగ్రపాపాత్ముఁడు దు
ష్కరపాశబద్ధుఁ డై యమ,పురుషులచే నధికబాధఁ గ్రబొందుచు నుండున్. 135

వ. మఱియు నివ్విధంబున బాధితుం డగుచుఁ దామిస్రనరకంబునం బడి యసహ
నాద్రిపాతనదండతాడనతర్జనాదిబాధలం జెంది కడుభయంబున మూర్ఛలం
బొందు చుండు. 136

క. పరకాంత నెవ్వఁడేనియుఁ, [4]బురుషుం డుండంగ మొఱఁగి గ్రపొందిన యమకిం
కరు లతనిఁ బట్టి నడిఁ ద, త్తఱమునఁ బడవైతు రంధగ్రతామిస్రమునన్. 137

వ. నరేంద్రా యెవ్వఁడేనిం గుటుంబపోషణార్థంబు పరులకు ద్రోహంబు సేయు నాన

---

1 ద్రివిధంబు. 2 మఱియు నందులభూవిశేషములఁ దెలియఁ బలుకు. 3 నిలి చె,ప్పుడుఁ బాయ కుండునరకము. 4 బురుషుఁడు దగ మోహమునను బొందిన...వడిగాఁ, దఱుముచుఁ బడవైతు.

రుండు రౌరవనరకంబునం బడు నెవ్వం (డిహలోకంబునందు స్వేచ్ఛావిహారం బున సంచరించుచుఁ బరోపద్రవపరాఙ్ముఖంబు లయి యుండు) పశుపక్ష్మిమృగా దుల బాధించు నాయూమృగంబులు రురురూపంబులఁ దాల్చి [1]యట్టిపాపజనుల నానావిధయాతనల బాధించుటంజేసి రౌరవమహారౌరవనరకంబు లనంబడు నెవ్వం డేని [2]దేహపోషణార్థంబు మూషికాదుల బిలనిరోధంబు సేసి వధించు నానిష్కరుణుం డైనపురుషునిం గుంభీపాకనరకంబులయందుఁ గలత ప్తతైలం బులం బెక్కుబాధల నలయింతురు. 138

సీ. తల్లిదండ్రులకును ధరణీసురులకును, నహితంబు సేసినయట్టివాఁడు
కాలసూత్రం బనుకడుఁదీవ్రనరకంబు, నందును నందంద యయుతయోజ
[3]నాయతపాత్రాదులందుల సూర్యుఁడా,మీఁదఁ గ్రిందను వహ్ని మిగుల మండ
నత్యంతక్షుత్పిపాసాదులచేతను, బాధితుఁ డగు చుండుఁ బాయ కెపుడుఁ

ఆ. బరువు వెట్టుచున్నఁ బడి యున్న నిలిచినఁ, గదల కున్నఁ జాల నొదిగియున్న
బాధఁబొందుచుండుఁ [4]బశురోమములలెక్క, వరుస నపగిమేయవత్సరములు. 139

వ. మఱియు వేదమార్గంబు విడిచి పాషండమార్గంబు లాదరించుపురుషుని నసిపత్ర వనంబునందు యమకింకరు[5]లు తఱుట్ల నఱుచుచుఁ బరిహసించుచుఁ దోలునెడ నాయసిపత్త్రంబు లిగురాలంకుల శరీరంబు ద్రెంచుచుండ నడుగడుగునకు బిట్టు మొఱవెట్టు చుండ బాధించు చుండుదురు. 140

క. దండింపఁ దగనివారల, దండించిన విప్రనరులఁ దినువులు ముట్ట
దండించిన దుర్మతుల, నిండింతురు కాలసూత్రనరకములందున్. 141

ఆ. మఱియు నట్టిదుష్టమానవుఁ గింకరుల్, విఱిచి చెఱుకుఁగోల వితిచినట్లు
బాధపెట్టుచుండఁ బడి మూర్ఛ జెందుచు, మొఱలువెట్టుచుండ భూపవర్య. 142

వ. నరేంద్రా యెవ్వండేని నీశ్వరకల్పితనృత్తి గలజంతువుల హింసించు [6]నట్టివాని నంధకూపం బనునరకంబుఁ బడవై చిన నందు నతండు దొల్లి తాను జేసినభూత ద్రోహంబున నచ్చట వివిధక్రూరపక్ష్మిమృగపశుసర్పమశకమత్కుణమక్షికాదుల చేత హింసం బొందుచు మహాంధకారంబునందు నిద్రానుభవసుఖలేశంబును లేక కుశరీరంబునందులజీవుండునుంబోలె మృతప్రాయుం డై యుండునంత. 143

క. తనకలిమి నెవ్వఁడేనిం, దనబాంధవవరులఁ గూడి తగఁ గుడువక తా
నును వాయసంబు భక్షిం,చినమాడ్కిం దిన్నవాని శీఘ్రమె యచటన్. 144

క. క్రిమిభోజన మనియెడినర,కమునం బడి క్రిములె కూడుగాఁ గుడుచుచుఁ దాఁ
గ్రిమి యగుచు లక్షపరిమా,ణముఁగల క్రిమికుండమందు నాటుక యుండున్.

---

1 యట్టివాని బాధించుట. 2 పశు మృగాదులఁ బ్రాణనిరోధంబు సేసి 2 నాయసిపత్త్రాదు. 4 బశువురోమము లెన్ని, వరుస నన్ని వేలవత్సరములు. 5 లదరంట నడుచుచు. 6 నెడ వానికిం దన బుద్ధి బలంబునఁ బ్రతిహింస చితించు.

వ. మఱియు నిభూలోకంబున నెవ్వఁ డేని [1]నవిపన్నుం డై చౌర్యవృత్తిచే బ్రాహ్మణాదులహిరణ్యరత్నాదిద్రవ్యంబు లపహరించినను బ్రాహ్మణుఁ డితరజాతినారల హిరణ్యద్రవ్యంబపహరించినను నట్టిపురుషుని నగ్నివర్ణంబు లగు[2]యఃపిండంబుల సగ్నిష్టంబు లగుశూలంబుల నతనిశరీరంబుఁ దివియుచుండుదురు మఱియును మదనాతురు లగుచు స్త్రీపురుషు లగమ్యాగమనంబు సేసిరేని నట్టివారిని యమలోకంబున [3]నతితీక్ష్ణకశాతాడితులం జేసి యగ్నిమయంబు లయినయయుక్కుప్రతిమల నాలింగనము సేయింతురు. 146

ఆ. [4]సర్వజంతుజాలసంగమ మొందెడు,వానిఁ బట్టి కట్టి వజ్రదంష్ట్ర
కములు గలుగునట్టిఘనతరశాల్మలీ,[5]తరువులందుఁ జేర్చి దండంతు రెపుడు. 147

ఆ. పార్థివేంద్ర సరుఁడు పాషండదర్శనుఁ, డగుచు ధర్మమార్గ మడఁచె నేని
వాఁడు నరకమందువై తరణీసది, నుడుగ కెపుడుఁ బొరలిపడుచు నుండు. 148

వ. మఱియు నట్టివై తరణీనదియందు జలగ్రాహంబులు దిగిచి భక్షింపం బ్రాణంబులు నిర్గమింపఁ దనపాపంబు లుచ్చరించుచు వినూత్నపూయశోణితకేశనఖాస్థిమేదో మాంసవసాదులం దప్పుం డగుచు నుండు విప్రుండు శూద్రకామినులం బొంది శౌచాచారంబులం బాసి గతిలజ్జుం డై పశువుంబోలెఁ జరియించె నేని నతండు నరకంబునం బొంది యందుఁ బూయవినూత్నలాలాశ్లేష్మపూర్ణార్ణవమందు (ద్రొబ్బం)బడి యతిబీభత్సిత(ంబు లగునా)ద్రవ్యంబుల భుజియించు చుండు.

క. శునకములఁ బెంచి యెవ్వం, డనయంబును వేఁట సలిపి యాత్మార్థముగా
వనమృగములఁ జంపును నా,మనుజాధము నస్త్రములను మర్దింతు రొగిన్. 150

ఆ. జృంభణమున నరుఁడు దంభార్థ మై పశు,వులను జంపి జన్నములను జేయు
నానిఁ బట్టి యమునివారలు గోయుచు, నుందు రెపుడు మిగుల సంది డిలుచు.

వ. కామమోహితుం డై యెవ్వం డేనిఁ దనభార్యచేతఁ గోశపానంబు సేయించు నాపాపాత్ముని రేతోస్రవంబునం గ్రోచి యారేతంబునె పానంబు సేయింపుదురు రాజపుత్రులైనను జోరులైనను ధనికులగ్రామంబుల్పైఁ బడి యందుఁ గృహదాహంబు సేయువారలను విపాదులవలన నన్యులఁ జంపెడువారలను వజ్రదంష్ట్రలు గలవింశత్యుత్తరసప్తశతశునకంబు లెడతెగకె తిగిచి భక్షించుచుండు.

సీ. లంచంబుఁ గొని సాక్షి వంచించి యసృతంబు, వలికెడుపాపాత్ముఁ బట్టి కట్టి
యంతఁ మానక వీచి యనునరకమునందు, శతయోజనోన్నతశైలశిఖర
మునఁ దలక్రిందుగా నునిచి యధోముఖం,బుగఁ బడ్డాబ్బినబొబ్బలిపుచుఁ
గల్లోలములు లేనికమలాకరముఁబోలెఁ, జగర మై యున్నపాషాణమందుఁ

---

1 స్నేహబలోద్బుద్ధ ధరాసురుల హిరణ్యాది. 2 నినుపతిండసంబుల శరీరంబుఁ బొలియుచుండురు. 3నతితిగ్మంబులై తప్తంబు లయినయయుక్కుప్రతిమల. 4 పర్వకాలమందుఁ బడఁతులఁ గిన, వానిఁ బట్టి కట్టి వజ్రకంట,కములు. 5 దారువులను జేర్చి తత్తు రెపుడు.

తే. బడినయంతన దేహంబుఁ బగిలి పెక్కు, తునుకలై పాసి యది గూడిఁ గొనుచునుండ
దండియాకులతను బొందుఁ చుండుఁగాని, చావు లేకుండు నాదుష్టఁజంతువునకు.153

ఆ. సోమయాజిభార్యఁ గామించి పొందిన, వానిఁ గపటమద్యఁపానసోమ
పాన మనుదినంబుఁ బొనంబు సేయువి, ట్ప్రియులను బట్టిఁ సంభ్రమమున.

ఆ. తొమ్మిఁ గ్రొక్కి మోముఁతొమ్మివట్టఁగ మోఁది, యసలముఖమునందుఁనగ్నవర్ణ
ముగను గాఁచి వక్త్రఁమున నిండఁగా నుక్కు, నిసు వోతు రేచి ఁ నిష్ఠురముగ.

వ. మఱియు నీచవర్ణుండు నిష్ఠ సలుపుచుఁ దపోదానవిద్యాచారంబులఁ బెద్దల కవ
మానంబు సేయునాఁడు తొరకర్దమం బనునరకంబునందు నధోముఖుం డగుచు
బాధలం బొందు స్త్రీపురుషు లెవ్వరేని శరీరరక్షణార్థంబు పశువుల మానవుల
బలి యిచ్చిరేని వారల నిరయంబునందు యమకింకరులు సురియలం దునిమి
తద్రక్తంబు పానంబు సేయుచుం బాఁతాఁడు చుందురు గాఁ మారణ్యంబులయం
దు జంతువుల శూలప్రోతంబులం గావించి (హింసించుచు హర్షించు చున్న)
వారలను శూలసూత్రం బనునరకంబునందు శూలప్రోతులం జేసిన తఱుచ్చిపా
సాపరవశు లగుచుండఁ గంకగృధ్రాదులు (దీక్షితుండా గ్రంబులం) దిగిచి భక్షిం
చుచుండు మఱియు ఘూర్తస్వభావంబున జంతుపీడనంబుఁ గావించెఁబాపా
త్మల దందశూకం బనుసరకంబునందు వైవ నైదునేఁబముఖంబులసర్పంబులు
గఱచు చుండు. 156

ఆ. [1]ఎసయ దొడ్డిలోన ఁ నిండ్లలో నైనను, బశుపతంగహారిణఁపం క్తి నెల్లఁ
బట్టి హింస సేయుఁపాపాత్ము విషవహ్ని, ధూమశిఖల ద్రొబ్బుఁదురు నృపాల.157

కె. తెసయింటికి వచ్చినమను, జుని సతిథిం గ్రోధదృష్టిఁ ఁ జూచినవానిం
గనుఁగవల వజ్రదంష్ట్రలఁ, దనరిసియాకంకగృధ్రతతి భక్షించున్. 158

మ. ధనవంతుం డగుమానవుండు గడఁకక ఁ ధర్మోపకారంబులక్
ఘనతం జేయక యుండె నేని యమలోఁకంబందు సూచీముఖం
బనునాదుర్గతిఁ బట్టి తోర్చి యిది గా ఁపై యున్నభూతం బట
న్నును బాశంబులఁ బట్టి కట్టి వడితో ఁ నొప్పింతు రత్యుగ్రు లై. 159

ఆ. నరవరేణ్య యిట్టిఁనరకముల్ యమలోక, మందుఁ గలవు మఱి సహస్రసంఖ్య
లందు శమనదూత ఁ లనిశంబు బాధింతు, రవని ధర్మదూరు ఁ లయిసనరుల.160

ఆ. ధర్మవంతు లెల్లఁ దప్పక స్వర్గంబు, నందు భోగసమితిఁ ఁ బొందు చుందు
రెలమిఁ బుణ్యపాపఁములశేషములవల్లఁ, బుట్టుచుందు రవనిఁ ఁ బుణ్యచరిత.161

వ. నరేంద్రా మోక్షమార్గంబు మున్నె వినిపించితి నిప్పుడు నీ కెఱిగించిన వెల్లను
బ్రహ్మాండకోశంబునం జతుర్దశకోశంబులు గల వని పురాణంబులు వలుకుచుండు
నట్టిబ్రహ్మాండంబు శ్రీమన్నారాయణునిస్థూలశరీరం బగుటంజేసి బ్రహ్మాండంబెవ్వ

---

1 దొడ్లలోన నైనఁ దొడినిండ్లలో నైన.

రు వర్ణింతు రెవ్వరు విందురు వారలకు సకల శ్రేయస్సులుం గలుగు నీశ్వరస్థూల శరీరంబుఁ దెలిసినవారికి శ్రద్ధాభక్తులంజేసి స్థూలదేహంబు నెఱుంగవచ్చు భూ ద్వీపవర్ష సరిదద్రినభస్సముద్రపాతాళదిఙ్నరకతారాగణలోకసంస్థితంబయినసకల జీవనికాయ్యంబై యద్భుతంబైన శ్రీహరిస్థూలశరీర ప్రకారంబు వినిపించితి [1]నని.

చ. జలజభవాదిదేవముని సేవ్యమున్నత తీర్థపదాంబుజాతని
ర్మలనఖరత్ననూపురవిరాజిత కౌస్తుభభూషణాంగ యు
జ్జ్వలతులసీకిశోరగమదశ్రీవాసనానాసితదివ్యదేహ [3]శ్రీ
నిలయశరీర కృష్ణ ధరణీధర భానుశశాంకలోచనా. 163

క. శ్రీతరుణీహృదయస్థిత, పాతకహర సర్వలోకపావన భువనా
తీతగుణా శ్రయ యతివి, ఖ్యాతసురార్చితపదాబ్జ కంసవిదారీ. 164

మత్తకోకిలము. నండిశౌరిసమూహ భక్తినిధాన దానవిహార [4]మా
ర్తాండమండలమధ్యసంస్థితిశోభిత త్స్వరూప గదాసికో
దండశంఖసుదర్శనాంక సుగంధాకరార్కసునేత్ర [5]భూ
మండలోద్ధరణా ర్థ్యసోమణి మత్తదైత్యనివారణా, 165

గద్యము. ఇది శ్రీసకలసుకవిజనానందకర బొప్పనామాత్యపుత్ర గంగనార్యప్రణీతం బైన శ్రీమద్భాగవతమహాపురాణంబునందు ధరణాత్మజుండైనసుమతికి రాజ్యాభి షేకంబును బాషండనిర్ణయంబును సుమతిపుత్రజన్మవిస్తారంబును గయునిచరిత్రం బును గయునిసంస్తుతియు భూద్వీపవర్ష సరిదద్రినభస్సముద్రపాతాళదిఙ్నరక తారాగణసంస్థితియు ననుకథలుగలపంచమస్కంధంబునందు ద్వితీయాశ్వాసము.

ఓం తత్సద్బ్రహ్మార్పణ మస్తు.

---

1 సర్వంబును విష్ణుమయం బని తెలియుము శ్రీహరిపాదారవిందంబులు నిరంతరంబును ధ్యా నంబు సేయువారలు విష్ణుపదంబునం జెందంగలవారలుగావున నీవు పరమభాగవతుండవును నారాయ ణపారాయణుండవును గావున నీకు వినిపించితి నీపరమపావనం బైనకథాప్రపంచంబు వినునతండు విగతపాపుం డై వైకుంఠంబున వసియించు నని శుకయోగీంద్రుండు పరీక్షిన్నరేంద్రునకుం జెప్పె నని సూతుండు శౌనకాదిమహామునులకుం జెప్పె నిట్లు' వ్రా. ప్ర. 2 మరంచనుఁడు. 3 'శ్రీనిలయ నిశాచరేంద్రఘననీరదమారుత రాఘవేశ్వరా' అనియు, 4 'మార్తాండవంశసుధాబ్ధిపూరసుధామయూ ఖ సదాసి' అనియు, 5 'భూమండలోద్ధరణార్థ్యసోమణి' అనియు నీహరిశ్వాసమునంత్యపద్యములును ఆదిపద్యముంబోలె రామాంకితముగాఁ జూపట్టెడి. ముఱియు నీస్కంధపురెండాశ్వాసములగద్యము లును నేకగద్యముగాఁ గానిపించుచున్నవి.

శ్రీ ర స్తు.

శ్రీరామచన్ద్రాయ పరబ్రహ్మణే నమః.

శ్రీ మ దా ం ధ్ర మ హా భా గ వ త ము

ష ష్ఠ స్క ం ధ ము.



[1]వతాన్వితకౌస్తుభస్ఫురితలక్ష్మీచారునట్టస్థల
శ్రీవిభ్రాజితు నీలవర్ణు శుభరాజీవాక్షు గంజాతభూ
చేవేంద్రాదిసమస్తదేవమకుటోద్దీప్తోరురత్నప్రభా
స్వావిద్ధాంఘ్రినగోజు నచ్యుతుఁ గృపాగానాసుం బ్రశంసించెదన్. 1

ఉ. నిండుమతిం దలంతుఁ గమనీయభుజంగమరాజమండలీ
మండనుఁ జంద్రఖండపరిమండితమస్తకుఁ దారవల్లికా
పాండురవర్ణుఁ జండతరశృండను సోమగిరీంద్రచారుకో
దండు మహేశు గంధగజవక్త్రాననభంజను భక్తరంజనున్. 2

ఉ. హంసతురంగము బరమహంసము సంచితదేవతాసుగీ
తంసము నాగమాంతవిదితప్రవిధ్యవపుణ్యరమావతంసముం
గంసజిభూసుసంశమును గగ్గురసూత్రసమావృతాంసముఁ
హింస నడంచు[2] బ్రహ్మము సదాహీనశుభంబులకై భజించెదన్, 3

ఉ. మోదకహస్తునిఁ సమదషణ్ముఖచాహను నేకదంతు లం
బోదరు నంబికాతనయు గీర్జితపుణ్యగణేశు దేవతా
స్తోదగరిష్టు దంతిముఖు గాంచితభక్తఫలప్రదాయకుఁ
మోదముతోడ హస్తములు గమోడ్చి భజించెద నిష్టసిద్ధికిన్. 4

ఉ. కల్లతనంబు గాక పొడగట్టినపూర్వపురీతి నేఁడు నా
యుల్లమునంసు నుండుము సదాసున్నతతేజముతోడ భక్తి రం
జిల్లినచూపు గూడ విధిఁ గెందిన స్తోడ బుధాళినీడ మా
తల్లి దయామతల్లి ప్రణతద్రుమకల్పకవల్లి భారతీ. 5

---

1 కొన్నిప్రతుల నీపద్యమునకు మాఱుగా ఈ. భూతనయాహృదయస్థిత, పాతకహర సర్వ లోకపావన భువనా, తీతగుణాశ్రయయతివి, ఖ్యాత సురార్చితపదాబ్జకరుణానిలయా' అని యున్నది.

2 'నబ్జభవు నెల్లశుభం' వ్రా. ప్ర.

క. విలసత్కంకణరవరవ, కలితం బగునభయవరదకరముల బెరయుం
జెలరేగి భక్తులకు శల, కలుముల నయసేయుజలధికన్యకఁ గలఁతున్. 6

క. కాళికి బహుసన్నతలో, కాళికిఁ గమనీయవలయకరకీలితకం
కాళికిఁ దాపసమానస, కేళికి వందనము సేసి కీర్తింతు మదిన్. 7

వ. అని యిష్టదేవతా ప్రార్థనంబు సేసి. 8

చ. పరమసమాధిధుర్యఁ బటుపావనకర్మవిధేయు దేవతా
వరసరవంద్య సద్వినుతవాక్య జనార్దనకీర్తనక్రియా
భరణసమర్థు వేదచయపారగు భవ్యుఁ త్రికాలవేది భా
సురమతిఁ గొల్చు టొప్పు బుధకోటిభితుఁ బుణ్యుఁ బరాశరాత్మజున్. 9

క. వ్యాసుని భగవత్పదసం, వాసుని నాగమపురాణవరవిష్ణుకథా
వాసుని విర్మలకవితా, భ్యాసునిపదపద్మయుగము భావింతు మదిన్. 10

సీ. నరకవిత్వోద్రేకి నాల్మీకిఁ గొనియాడి, భాగవతార్థవైభవముఁ బలుకు
శుకవసంజులాలాపు శుకయోగిఁ బ్రార్థించి, కాణమయయూహలప్రతిభ కొడివి
భాససోమిల్లికభారవిమాఘుల, ఘనసుధామధురనాకవ్యములఁ దలఁచి
కాళిదాసుఁ గవీంద్రకల్పవృక్షముఁ గొల్చి, నన్నపాచార్యు వర్ణనలఁ బొగడి
తే. వెలఁదుఁ దిక్కనసోమయూగ్రుల భజించి. యెఱ్ఱనామాత్యుభాస్కరునిచ్చఁగొల్చి
సుకవినోమునిఁ నాచనసోము నెఱుఁగి, కవిమనోనాథు శ్రీనాథు ఘనత మెచ్చి. 11

ఉ. ఎమ్మెలు సెప్ప నేల జగ మెన్నఁగఁ బన్నగరాజశాయికిన్
సొమ్మగు నాక్యసంపదలు సూఱలు సేసినవాఁడభక్తి లో
నమ్మినవాని భాగవతనైష్ఠికుఁ డైన తగునాని బేర్మితో
బమ్మెరపోతరాజుఁ గవిపట్టపురాజుఁ దలంచి మ్రొక్కెదన్. 12

వ. అని సకలసుకవినికరంబులకు ముకుళితకరకమలుండ నై. 13

ఉ. ఎయ్యది కర్మబంధముల నెల్ల హరించు విభూతికారణం
బెయ్యది సన్మనీంద్రులకు నెల్లఁ గవిత్వసమాశ్రయంబు ము
న్నెయ్యది సర్వమంత్రముల నేలిన దెయ్యది మోక్షలక్ష్మిరూ
పెయ్యది దానిఁ బల్కెద సుహృద్యము భాగవతాఖ్యమంత్రమున్. 14

వ. అని శ్రీమహాభాగవతపురాణంబునందు షష్ఠస్కంధం బాంధ్రభాష రచియిం
పం బూని యీకృతికిం బతిగా నద్దేవుండు గలం డని వితర్కించి నాకుం గవిత్వ
మహత్త్వంబు సంప్రాప్తం బగుకాలంబు దలంచి నారాయణుండె దైవం బని
యెఱింగి మనోరథంబు సఫలం బయ్యె నని యీకృతిఁ గృష్ణార్పణంబు చేసితి
నది యెట్లనిన నేను విద్యాభ్యాసంబునం దగిలి కొండుక నై యుండ నొక్క
నాఁడు దివంబున. 15

చ. కలితవిశేషవస్త్రములు గట్టి హిమాంబుసుగంధచందనం

బలఁది వినూత్నభూషణము గ్రొ లారఁగఁ దాల్చి వినోదలీల ని
పులమృదుశయ్య నిద్ర దగఁ గ్రొ బొందినచో గనుపట్టఁ బల్మఱుం
దలమునఁ గ్రమ్మ క్రొమ్మెఱుఁగుగ్రతండము రూపున నిల్చుపోలికన్. 16

సీ. ఉరవడిఁ బ్రాగ్వీథి గ్రనుదయించుమార్తాండ,కోటిబింబచ్ఛాయ గ్రగూడినట్లు
హరిహరబ్రహ్మలగ్రయాత్మలలో నుబ్బి, కరుణ యొక్కట మూర్తి గ్ర బెరసినట్లు
ఖరకరకరతీవ్రగ్రగతిని గరంగుచు, హేమాద్రి[1]చెంతఁ బె గ్ర ల్లెగసినట్లు
ఫణిరాజఫణరాజిగ్రమణిగణవిన్యూర్తి, సుషిరంపువెలిఁ దలగ్రచూపినట్లు

తే. లుట్టిపడ్డట్లు కట్టెట్టు గ్ర నూఁదినట్లు, తేజ మెసఁగంగ నామ్రోల గ్ర దివ్యవాణి
పూని సాఁతొక్కరించి సంగ్రపూర్ణదృష్టి, జూచి యిట్లనిపలికె మంగ్రజులముగాను.

ఉ. ఆటలుఁ బాటలుం జదువు గ్ర లద్భుతముల్ విన నొప్పునాద్యముల్
సాటి దలంప రానిబలుగ్రసాములు మున్నగువిద్య లెల్ల నీ
కాటలుఁ బాట లయ్యె విను గ్ర మన్నిటికిఁ మెఱుఁ గిడ్డభంగి నా
చాటుసఁ జాటుకారపదగ్రసాధుకవిత్వముఁ జెప్పి మింపుగన్. 18

వ. అని యాన తిచ్చుజగన్మాతృకృపానలోకనసుశ్లోకుండ నై యే నొక్కశ్లోకంబు
నాఱుణంబ నుడివితి నది యెట్టి దనిన. 19

శ్లో. హంసాయ సత్త్వనిలయాయ [2]సదాశ్రయాయ
నారాయణాయ నిఖిలాయ నిరాశ్రయాయ
సత్సంగ్రహాయ సగుణాయ సదీశ్వరాయ
సంపూర్ణపుణ్యచరితాయ హరయే నమ స్తే. 20

వ. ఈశ్లోకం బద్దేవి యుగీకరించె నంత మేలుకాంచి యూసంబభరితుండ నై నాఁట
నుండి చంద్రానుగత యగుచంద్రికయుంబోలె నారాయణాంకితం బయినకవి
త్వత త్త్వజ్ఞానంబు గోచరం బయ్యె దానికి ఫలంబుగా గోపికావల్లభుని నుల్లం
బున నిడుకొని. 21

ఆ. పలుకఁ గలిగె మొదల గ్ర భాగవతార్థంబు, భక్తగృష్ణుఁ డయ్యె గ్రభాగ్యమొదవె
నమృతరసముఁ గోర గ్ర సలరుచింతామణి, పాత్ర సంభవించు గ్రభంగి నిపుడు. 22

ఆ. (భాగవతము చేట గ్రపఱుప నెవ్వఁడు సాలు, శుకుఁడుదక్క నరుని గ్రసఖుఁడుదక్క
బుద్ధిఁ దోచినంత గ్ర బుధులచే విస్తరంత, భక్తి నిగిడినంత గ్ర పలుకువాఁడ.) 23

ఉ. పుట్టిననాఁటనుండియును గ్ర బుట్టఁగ నెట్టియ దట్టు నైన నఁ జే
పట్టి నుతింపఁ జిత్తము శుగ్రభం బగు మద్వరవాక్యసీమకుం
బట్టము గట్టినాఁడ హరిఁ గ్ర బాయక తత్కథనామృతంబు నే
నుట్టిపడంగఁ జెప్పుదు బుగ్రధోత్తము లానుఁడు శ్రోత్రపద్ధతిన్. 24

వ. అని. 25

---

1 చాఁ పె ల్లెగసి. 2 యసీశ్వరాయ.

సీ. శ్రీవల్లభగోత్రుండు శివభక్తియుక్తుఁ డ, ప్రస్తంబసూత్రుఁ డపారగుణుఁడు
నేద్యూచిశాసనుం డెట్టున ప్రెగ్గడ, పుత్రుండు వీరన పుణ్యమూర్తి
కాత్మజుండగునాదయామాత్యునకుఁ బోల, మాంబకు నందను లమితయశులు
కసువనాఁ బాత్యుండుఖనుఁడు వీరనమంత్రి, సింగధీమణియు సంచితగుణాఢ్యు
తే. లుద్భవించిరి తేజంబు లూర్జితముగ, సారిది మూర్తిత్రయం బన శుభకీర్తి
బరఁగి రందులఁగసువనప్రభువుసకును,ముమ్మడి మ్మనునాధ్వియిమ్ములను వెలసె.
ఉ. ఆడిదు భర్తమాట కెదు రాడదు వచ్చినవారి వీడిగా
నాడదు పెక్కుభాష లెడనాడదు నాకిలి వెల్లి కల్ల మా
టాడదు మిన్న కేని సుగుణావళి కందర గాక నాటి యే
చేడియ లేదు చూరికులశేఖరుకస్వయముమ్మడిమ్మకున్. 27
క. ఆకసువయమంత్రికిఁ బు,ణ్యాకల్పశుభాఁగి ముమ్మడిమ్మ మము న్న
న్యాకులచిత్తుల నిరువుర, శ్రీకరగుణగణులఁ బుణ్యశీలురఁ గాంచెన్. 28
క. అంగజసమలావణ్యశు, భాంగులు హరిదివ్యపదయుగాంబుజవిలస
ద్భృంగాయమానచిత్తులు, సింగయతెలగయలు మంత్రిశేఖరు లనఁగన్. 29
క. అం దగ్రజుండు శివపూ,జం దసరినవాఁడు విష్ణుచరితామృతని
ష్యందిపటువాగ్విలాసా,సందోచితమానసుండు నయకోవిదుఁడున్. 30
వ. కావుసం గృష్ణపాదారవింద సందర్శనాదర్శితలాయమానచిత్తుండ నయి. 31

—❁ షష్ట్యంతములు. ❁—

క. శ్రీపతికి మత్పతికి నుతి,గోపతికిఁ ద్రిలోకపతికి గురుజనబుధసం
తాపనివారణమతికిని. వ్రాపితసనకాదితతికి బహుతరధృతికిన్. 32
క. హరికి గురుకలుషకుంజరి,హరికి బలాభీలహరికి సంగస్థితగ
హ్వరికి నరహరికి రక్షిత,కరికిఁ గరాగ్రస్థగిరికిఁ ఘనతిరకరికిన్. 33
క. గుణిక సమాశ్రితచింతా,మణికి మహేంద్రాదిదివిజమండలచూడా
మణికిఁ బ్రకల్పితశయ్యా,ఫణికి నురోభాగకౌస్తుభప్రియమణికిన్. 34
క. కంసాసురసంహరున, కంసాంచితకర్ణకుండలాభిరమనకున్
హింసాపరవరమస్తక,మాంసక రాళితిగదాభిమతహస్తునకునన్. 35
క. వరయోగిమానసాంత,ఃకరణసుధాంభోధిభావకల్లోలలస
త్పరతత్త్వశేషశాయికిఁ, జిరదాయికి సకలభక్తచింతామణికిన్. 36
వ. సమర్పితంబుగా నాయొనర్పం బూనినషష్ఠస్కంధంబునకుఁ గథాప్రారంభక్రమం
బెట్టి దనిన హరిచరణస్మరణపరిణామవినోదులయినశౌనకాదులకు నిఖలపురాణేతి
హాసనిర్ణయవిఖ్యాతుం డైనసూతుం డిట్లనియె. 37
క. శ్రీరమణీరమణకథా,పారాయణచిత్తుఁ డగుచుఁ బలికెఁ బరీక్షి
ద్భూరమణుఁ డాదరంబున, సూరిజనానందసాంద్రు శుకయోగీంద్రున్. 38

సీ. షడ్గుణైశ్వర్యశాశ్వతమూ ర్తి వయినట్టిమునినాథ దయతోడ ముక్తిపదము
మున్నుగా నేమార్గమున వినిపించితి, వారయ సపవర్గభూరిమహిమం
గ్రమయోగసంభవబ్రహ్మంబుతోఁ గూడి, సనుఁ గొంది నగు సనివినుతికెక్క-
మఱియు సత్త్వరజస్తమఃప్రభావంబులఁ గడిఁది యై యున్నట్టిక్రియలచయము
తే. నప్పటప్పటి కడఁగనియట్టిప్రకృతి, గలుగుపురుషునిభోగార్థఘటనదేహ
కారణారంభరూపమూర్తంబు మొదలు, మాటిమాటికి సన్నియఁ దేటపడఁగ.
వ. మఱియు ననేకపాపలక్షణంబు లగునానావిధనరకంబులును వాని కాద్యంతంబు
లును స్వాయంభువసంబంధి యగుమన్వంతరంబును బ్రియవ్రతోత్తానపాదుల
వంశంబును ధ్రువచరిత్రంబును ద్వీపవర్షసముద్రాదినద్యుద్యానవనస్పతులును
భూమండలసంస్థానంబును నానిపరిమాణంబును జ్యోతిశ్చక్రచలనప్రకారం
బును విభుం డయినపరమేశ్వరుం డవ్విధంబున నిర్మించె నావిధం బంతయు
నెఱిఁగించినాఁడ విప్పుడు. 40
ఆ. కడిఁదివేదనలకుఁ గారణం బై యుండు, గుఱుతు లేనిసరకకూపరాశి
పాలు గాక నరుఁడు బ్రదికెడుమార్గంబు,పరమపుణ్య తెలియఁగలుకవయ్య. 41
వ. అనినం బరీక్షిన్నరేంద్రునకు శుకయోగీంద్రుం డి ట్లనియె. 42
క. కట్టా త్రికరణ 1మెఱుఁగక, పుట్టినదురితముల నపుడు పోలియింపనియా
కట్టిడి దేహం బుడిగిన, గొట్టాడును బిట్టు నరకకూపంబులలోన్. 43
ఉ. కావునఁ గాలకింకరవికారము గానకమున్న మృత్యుదు
2ర్భావనఁ జిత్తముఁ వెడఁగుపాటును డెందకమున్న మేనిలో
జీవము వెల్గు చుండఁ దనచెల్వము దప్పకమున్న పన్నుగాఁ
బావనచిత్తుఁ డై యఘముఁ బాయు తెఱుం గొనరింపఁగాఁ దగునఁటే. 44
క. కాలం బెడ గని పాపము, మూలముఁ జెఱుపంగ వలయు మును 3రోగములం
దేలినదోషము నెఱుఁగుచు, వాలాయము దాని నడఁచువైద్యునిభంగిన్. 45
సీ. అనవుడు నాతని కనియె భూకాంతుండు, కనుకలి వినుకలి గలిగినట్టి
పాపము దనకు నొప్పని దని కని చాలఁ, బరితప్తుఁ డయ్యుఁ గ్రమ్మఱనొనర్చు
మూఢాత్మునకు దోషమోచనం బెయ్యది, యారయ నెఱిఁగింపుమదియుఁగాక
కలుషమొక్కొకచోటఁగావించు నొకచోటఁ, గావింపకుండుఁ దత్కర్మమెఱిఁగి
ఆ. యిట్టిజనుఁడు పుణ్య మేరీతిఁ జేసిన, నది ఫలింప నేర దని తలంతు
సలిలమందు మేనిమలినంబు వో కుండె, గజము గ్రుంకువెట్టుగతియుఁబోలె.
వ. అనిన శుకుం డి ట్లనియె. 47
క. కర్మము గర్మముచేతను, నిర్మూలము గాదు తెలియ నేరక తానే

---

1 'ములచేఁ బుట్టిన. 2 ర్భావన చిత్తముఁ బెఱపుపాటుగఁ జేయుకమున్న. 3 దేహములం
దేలినరోగము నెఱుఁగుచు' వ్రా. ప్ర.

కర్మము సేసినఁ దత్ప్రతి,కర్మం బొనరింప వలయుఁ గలుషవిదూరా. 48

క. హితపు గలకుడుపు మతి రు,స్వితతులఁ బొడమంగ నీనిఁవిధమున నతిస
ద్ప్రీతుఁ డైనవాఁడు 1నిర్మల,మతిచే నఘరాశి నెల్ల ఁ మట్టము సేయున్. 49

చ. తపమున బ్రహ్మచర్యమున ఁ దానమునఁ శమసద్గమంబులఁ
జపమున సత్యశౌచముల ఁ సన్నియమాదియమంబులం గృపా
నిపుణులు ధర్మవర్తనులు ఁనిక్కము హృత్తనునాక్యజంపుపా
పపుగుది ద్రుంతు రగ్ని శతఁపర్వనసంబుల నేర్చుఁ నడిన్. 50

వ. అదియునుం గాక. 51

ఉ. కొండలు పుణ్యవర్తనులు ఁ గోపకుమారపదారవిందజా
నందమరందసాకలఁనారతషట్పదచిత్తు లౌచు గో
విందపరాయణుల్ విమలఁవేషులు దోష మడంతు రాత్మలం
జెందినభక్తిచేత రవి ఁ చేకొని మంచు నడంచు ఁకెవడిన్. 52

క. హరిభక్తిచేతఁ గొండలు, పరిమార్తురు మొదలు ముట్టఁ ఁ బాపంబుల ని
స్సురతరకరముల సూచ్యం, డురుదుగఁ బెనుమంచుఁ బించఁమడఁచినభంగిన్. 53

క. దంతిపురనాథ విను మొక,మంతన మెఱిఁగింతు శమదఁమంబులు నంహో
వంతు శుభవంతుఁ జేయవు, కంతునిగురుభక్తి ముక్తిఁ ఁ గలిగించుగతిన్. 54

సీ. హరికి సర్పముఁ బ్రాణఁమర్పితంబుగఁ జేయు,వానికై వల్య మెఱ్వ్వనికి లేదు
నజశంభుచనుభక్తనరుల సేవించిన, వానికై వల్య మెఱ్వ్వనికి లేదు
వైకుంఠనిర్మలఁవ్రతపరుం డైనట్టి, వానికై వల్య మెఱ్వ్వనికి లేదు
సరసిజోదరుకథాఁశ్రవణలోలుం డైన, వానికై వల్య మెఱ్వ్వనికి లేదు

తే. లేదు తపముల బ్రహ్మచఱ్యాదినియతి,శమదమాదుల సత్యశౌఁచముల దాన
ధర్మముఖముల సుస్థిరఁస్థాన మైన, వైష్ణవజ్ఞానజనితనిఁర్వాణపదము. 55

తే. అరయ నెన్నఁడుఁ జేటు లేఁనట్టిముక్తి,వర్మ మీలోకమందు నెఱ్వ్వరికిఁగలదు
సాధులును బుణ్యశీలురు ఁ సజ్జనులును, హరిపరాయణతత్పరు ఁ లయినఁ గాక.

క. అరుదుగ సరహరిభక్తిం, బొరయనియాపురుషసుకృతఁపుంజంబులు వే
మఱుఁ బుణ్యుఁ జేయ నేరవు, నరవర మధుఘటముఁ బెక్కు ఁనదులుంబోలెన్.

చ. సతతముఁ గృష్ణపాదజలఁజంబులయందు మనంబు నిల్పును
వ్రతులుఁ దదీయశుద్ధగుణఁరాగులుఁ గాలునియుగ్రపాశసం
హతుల ధరించుతత్పటఁకౌఘములం గలలోనఁ గాన రే
గతులను దుష్టకర్మములు ఁ గైకొని వారలఁ జెంద నేర్చునే. 58

వ. కావున నీయర్థంబునకుం బురాతనం బగునొక్కయితిహాసంబు గల దది విష్ణుదూ
తయమదూతసంవాదం బనంబడు దాని నెఱిఁగింతు నాకర్ణింపుము. 59

---

1 తాలిమి, కతమునఁ దత్త్వంబుఁ బొందుకుఁ ♦ గల్పింపఁ జుమీ.

అజామిళోపాఖ్యానము.

సీ. నరనాథ వినుము కన్యాకుబ్జపురమునఁ, గలఁడు బ్రాహ్మణుఁ డజామిళుఁ డనంగఁ
బాతకుం డతులనిర్భాగ్యుం డవజ్ఞుండు, నష్టసదాచారి కష్టరతుఁడు
జూదంబులందు దుర్వాదంబులందును, శౌర్యంబునందు మత్సరము గలిగి
తొ త్తాత్మపత్నిగా మత్తుఁ డై వరియించి, కొడుకులఁ బదుగురఁ బడసి చాల
ఆ. మోహజలధిలోన ముని౦గి ముచ్చట దీఱ, బాలలాలనాదిలీలఁ దగిలి
పెద్దకాల మతఁడు పెంపార సుఖియించి, [1]స్ఖలిత మెల్ల వదలి పతితుఁ డయ్యె.
సీ. నిర్మలంబునఁ జాల నెఱయుచిత్తం బన, ల్లనివెండ్రుకల్ డెల్ల నయ్యెఁ
దగుమోహపాశబంధంబు జాఱినమాడ్కిఁ, బొదలినయంగముల్ నడలి వ్రేలె
నింద్రియంబులకోర్కు లీఁకి నొల్ల నసుభంగి, నుడుగకతలచాలనడఁకఁ జొచ్చెఁ
దమకంబు ప్రాయంబుఁ దగిలిపోయిననాడ్కి, లోచనంబులచూడ్కి సీచమయ్యె
ఆ. వగరు వుట్టనంత బెగలెడంతంబులు, నుక్కిసయును దగ్గు బిక్కటిల్లె
శిరసు నొవ్వఁ దొడఁగెఁ జెడరె మనం బంతఁ, గడిఁది యైనముప్పుకాలమందు.
ఆ. ఎనయ నతని కెనుబదెనిమిదినర్బుదంబు, లంత నరుగుటయును భ్రాంతుఁడగుచుఁ
గోరి పిన్నకొడుకు నారాయణాఖ్యుండు, బాలుఁ డగుట మిగుల భక్తిఁజేసి.
క. తపసతియుఁ దానుఁ గూరిమి, మనమునఁ బెనఁగొనఁగ నక్కుఁమారుని ననిశం
బును ముద్దుసేయు చుండెను, జననర నాత్సల్య మాత్మ సందడిగొనఁగన్. 63
క. బాలుని [2]ముగ్ధవచోబుజు,ఫాలుని నిజజనకబంధుపరిణామకళా
శీలుని లోలతఁ గనుఁగొని, యీలరిబ్రాహ్మణుఁడు నందితాత్మం డగుచున్. 64
క. అత్యంతపానభోజన,కృత్యంబులఁ బొత్తు [3]గలిగి క్రీడలఁ దత్సాం
గత్యంబు వడల కాగత,మృత్యువుఁ గన నేరఁ డయ్యె మిక్కిలిజడుఁ డై. 65
తే. వెలియ కీర్తి నతఁడు వర్ధించుచుండ, భయదమగుమృత్యుకాలంబు ప్రాప్తమైన
భూరివాత్సల్యవృత్తి నప్పుత్రు[4]దలఁచి,యాత్మ బలపించెనారాయణాయటంచు.
వ. అప్పుడు. 67
క. కింకరుల ధర్మరాజవ,శంకరుల దురంతపంకసమధికజననా
శంకరుల సకలలోకభ,యంకరులం గనియె నింద్రియాకులుఁ డగుచున్. 68
క. ఘాతకుల దండదండిత,పాతకుల మహోగ్రకర్మభరనిష్కరుణా
జాతకులఁ బ్రేతనాయక, దూతకసంతతుల నతఁడు దూరమునందున్. 69
మ. కనియెన్ బ్రాహ్మణుఁ డంత్యకాలమున వీఁకన్ రోమనిష్ఠ్యూతులన్
ఘనపీనోష్ఠవికారవక్త్రవిలసద్ఘ్రోణిద్వేషణోపేతులన్
జననంత్రాసకరోద్యతాయతసుపాశశ్రేణికాహేతులన్

---

1 'బలిత మెల్ల వదలి పలితుఁ డయ్యె. 2 నర్ధవచోబుజు. 3 గలసి. 4 గూర్చి, యుడురి పలవించు నారాయణాహ్వయునిని' వ్రా. ప్ర.

హాననవ్యాప్తివిభీతులఁ మువుర నాథాత్మానేతలఁ దూతలన్. 70

వ. [1]ఇట్లతివికృతతుండగండాభోగవిభాగవిషమవివృత్తనేత్రులు నతిపుష్టనిష్ఠురతను యష్టిసంవేష్టితమహోర్ధ్వరోములు సభ్యస్తసమస్తజీవాపహరణకరణప్రశస్త హస్తవిన్యస్తపాశధారులు నగుయమభటుల మువ్వురం గనుంగొని యజామిళుండు వికలేంద్రియుండును వికంపితప్రాణుండును వికృతిలోచనుండును విహ్వలాత్మకుండును నై. 71

క. దూరమున నాడుబాలుఁడు, భోరనఁ దనచిత్తసీమఁ బొడమగట్టిన నో
నారాయణ నారాయణ, నారాయణ యనుచు నాత్మసంధను నొడివెన్. 72

చ. మరణపువేళ నట్టనుజమర్దనుసంస్మరణంబు సేయఁ జ
త్పరిసరవర్తు లాత్మపరిపాలకునామము నాలకించి ని
ష్ఠురగతి నేగుదెంచి పొడసూపి యదల్చిరి కాలుదాసులఁ
ఖరతరభాషులఁ వికటకల్పితవేషుల దీర్ఘరోషులన్. 73

క. దాసీభర్త సజామిళ,భూసురుఁ దత్తనువులంపఁ బోరస వెలికిం
దీసినయమభటులను బో, ద్రోసిరి శ్రీవనికిఁగూర్మిదూతలు కడిమిన్. 74

విష్ణుదూతయమదూతలసంవాదము.

వ. ఇట్లు విష్ణుదూతలవలన నిర్ధూతప్రయత్నులై యమదూతలిట్లనిరి. 75

క. ఎవ్వరివారలు మాతోఁ, జివ్వకుఁ గతి మేమి యిట్లు చిక్కినివానిం
గొవ్వున విడిపించితి రిఁక, నవ్వలకో జమునిశాసనసంబులు జగతిన్. 76

వ. అదియునుం గాక. 77

సీ. ఎవ్వరు మీరయ్య యీభవన్యరూపముల్, కన్నుల కద్భుతక్రమ మొసర్చె
[2]దివిజులో భువిజులో దేవతాప్రవరులో, సిద్ధులో నాథ్యులో చెప్పరయ్య
దళితపాండురపద్మదళదీర్ఘనేత్రులు, ఎరపీతకౌశేయవాసు లరయ
గండమండలనటత్కుండలద్వయులును, బటుకిరీటప్రభాభాసితులును

తే. భూరిపుష్కరమాలికాచారునఱు, లమితకోమలనవయూనాధికులును
బాహుకేయూరమణిగణభాజమాన,ఘనచతుర్భుజు లభసంకాశరుచులు. 78

క. ధనువులు నిషంగచయములుఁ, గనదంబుజశంఖచక్రఖడ్గగదాసా
ధనములు ధరియించినమీ,తనువులు లోకముల కద్భుతం బొనరించెన్. 79

క. శాంతంబు లయినమీతను,కాంతులు జగములను దిశలఁ గలిగినబహుళ
ధ్వాంతములఁ బాఱఁ దోలుచు, సంతస మొసరించె నిపుడు సర్వంకష మై.

వ. ఇట్లఖిలలోకానందకరకమ్రాకారులు సకలవిభాజమానతేజోదుర్నిరీక్ష్యమాణులును నిఖిలధర్మపాలురును నగుమీరు ధర్మపాలపరిచారుల మమ్ము నడ్డపెట్టం గతం బేమి యనిన (వారు ధర్మరాజానుచరులు గా రనుతలంపున) మందస్మిత

---

1 ఇట్లతివికృతాకారులఁ గాళికింకరులం గనుంగొని. 2 దివ్యోపదివ్యులో.

కందళితముఖారవిందు లయి గోవిందునికందువమందిరంబు(కావలి)వారలు వారి
వాహగంభీరనిర్ఘోషపరిపోషణంబు లైనవిశేషభాషణంబుల ని ట్లనిరి. 81

ఉ. మీరు పరేతనాయకునిమేలిమిదూత లటేనిఁ బల్కుఁ డా
తోరపుఁబుణ్యలక్షణము దుష్కృతభావము దండకృత్యముఁ
బీరముతోడ నీతని కభీష్టనివాసముఁ బూని దండ్యు లె
వ్వారలొ సర్వభూతిముగా [1]వా రొకకొందఱుపాపకర్ములో. 82

వ. అనిన యమభటులిట్లనిరి. 83

క. వేద ప్రణిహితమే యను,మోదంబుగ ధర్మ మయ్యె మున్ను తదన్యం
బేది యగు నది యధర్మం, బాదియు హరిరూపు వేద మని వినుకతిసన్. 84

సీ. ఎవ్వనిచేఁ దనయిర వొందు త్రిగుణస్వభావ మైనట్టియీ ప్రాణిచయము
లనుగుణనామక్రియారూపములచేత, నేర్పడుగతిఁ దాన యెఱుఁగఁబడును
సర్యముం డసలంబు నాకాశమును బ్రభం,జనుఁడు గోచయమును శశిధరుండు
సంధ్యలు దినములు శర్వరీచయములుఁ, గాలంబు వసుమతీజాలములును

తే. దేహధారికి సాక్షు లై తెలుపుచుండు, దండనస్థానవిధము సద్ధర్మగతియుఁ
దగులుమీరీక్రమానురోధనముసేసి,యఖలకర్మలు దండ్యాస్థలయ నెపుడు.

తే. కోరికర్మంబునెడపెడువారికెల్లఁ, గలితశుభములు నశుభముల్ గలుగుచుండు
నరయఁగా దేహి గుణసంగియైనయపుడె, పూనికర్మంబు సేయకమానరాదు.

క. ప్రకృతిమునఁ దా నొనర్చిన,సుకృతము దుష్కృతము నెంత చూడఁగ నంతే
[2]వికృతి గని యనుభవించును, నకృతమతిం దత్ఫలంబు నతినిపుణుం డై. 87

వ. మతియు వినుండు జన్మంబు శాంతఘోరమూఢగుణంబులచేత నైనను (సుఖ
దుఃఖగుణంబులచేతనైనను) ధార్మికాదిగుణంబులచేత నైనను సకలభూతంబులుఁ
దైవిధ్యంబు నేప్రకారంబునం బొందు నాప్రకారంబున జన్మాంతరంబునం
బొందుచుండు దేవుం డైనయముండు సర్వజీవాంతర్యామియై ధర్మాధర్మయుక్తం
బైనపూర్వరూపంబుల [3]విశేషరూపంబులచేతం జూచుచుండి వాని కనురూపం
బులఁ జింతించుచుండు నవిద్యోపాధి జీవుండు తమోగుణయుక్తుం డై ప్రాచీన
కర్మంబులచేత నేర్పడినవర్తమానదేహంబు నేనని తలంచుచుండి నష్టజన్మస్మృతి
గలవాఁ డై పూర్వాపరంబు లెఱుంగం జాలకుండు మతియుఁ గర్మేంద్రియంబుల
చేతఁ గర్మంబులం జేయుచుండి జ్ఞానేంద్రియంబులచేతఁ దమోవిషయంబు లైన
శబ్దస్పర్శరూపరసగంధంబుల నెఱుంగుచుండి పదియాఱవది యైనమనంబుతోఁ
గూడి పదియేడవవాఁ డగుచుండి పోడశోపాధ్యంతర్గతుం డై యొక్కరుం డైన
జీవుండు సర్వేంద్రియవిషయప్రతిసంధానంబుకొఱకు జ్ఞానేంద్రియకర్మేంద్రియ
మనోవిషయంబులఁ బొందుచుండి పోడశకళలు గలిగి లింగశరీరం బనం బరఁగి

---

1 వారక కొందఱు. 2 వికృతగతి ననుభ. 3 మనస్సుచేతం జూచుచుండి.

గుణత్రయకార్యం బనునిమిత్తంబున హర్షశోకభయంబుల నిచ్చు చున్నసంసారంబు ధరియించుచుండు విజితషడ్వర్గుం డైనదేహి కర్మంబు లొల్లనిబుద్ధి నెఱింగియు వినియుఁ గర్మంబులు సేయు చుండి తనసంచారకర్మంబునం జుట్టుకొన్న పసిరికాయపురువునుంబోలె నిర్గమోపాయం బెఱుంగక నాశంబు నొందు చుండు వర్తమానవ సంతాదికాలంబు భూతభావివసంతాదికాలయోగ్యం బైనపుష్ప ఫలాదులు తత్తాల్కలజ్ఞాపకంబు నెట్లు సేయు నట్లు భూతభావిజన్మంబులకు ధర్మాధర్మంబులు నిదర్శనంబులు సేయుచుండు నొక్కనిమిషంబు నొకక్షణంబును గర్మంబు సేయ కుండువాఁడు లేఁడు పూర్వసంస్కారంబులం గలగుణంబులచేతఁ బురుషుం డవశుండు గావున బలిమిఁ గర్మంబు సేయింపం బడు చుండు సవ్యక్తనిమిత్తంబు నొంది తదనురూపంబు లైనస్థూలసూక్ష్మశరీరంబులు మాతాపితృసదృశంబు లగు చుండు నిట్టివిపర్యయంబు పురుషునికిఁ బ్రకృతిసంగమంబునం గలుగు చుండు నాప్రకృతి పురాణపురుషుం డైనయప్పరమేశ్వరుని సేవించినం దలంగు చుండు. 88

సీ. కావున నితఁడు సత్కర్మవర్తనమున, భూదేవకులమునఁ బుట్టినాఁడు
దాంతుఁ డై శాంతుఁ డై ధర్మసంశీలుఁ డై, సకలవేదంబులఁ జదివినాఁడు
అనయంబు గురువుల సతిథులఁ బెద్దలఁ, జేరి శుశ్రూషలఁ జేసినాఁడు
సర్వభూతములకు సమబుద్ధి యై చాల,బహుమంత్రసిద్ధులఁ బడసినాఁడు

తే. సత్యభాషణనియమంబు సరపినాఁడు. నిత్యనైమిత్తికాదుల నెరపినాఁడు
దండిలోభాదిగుణములఁదరపినాఁడు, మంచిగుణములుదనయందుఁమరపినాఁడు.

క. సతతాచారసమంచిత,మతి యై సుజ్ఞానమునకు మరగెడుతఱి నా
యతగతి నాతని కంగజ, మత మై నవయౌవనాగమం బెడసొచ్చెన్. 90

సీ. కడుకంట యౌవనగర్వంబు వొడమగ నట్టి, మదిలోన నుద్రేకమదము గొనట్టి
గడు మేనఁ గామవికారంబు దలచూపె, ముఖమునఁ జిఱుసవ్వ మొలకలై పె
నతిపుష్టి నిష్ఠురం బయ్యె దేహం బెల్ల, గచభారమున నెఱుకకప్పు మెఱసెఁ
గటిభారమున నూరుకాండముల్ జిగి మీఱె,బాహుశాఖలు దీర్ఘదండనిభంబులై

ఆ. నురము విపుల మయ్యెఁనుల్లసద్వరకాంతి,పూర మంగకమునఁ బొందుపడియె
భూరితేజుఁ డయినభూసురాన్వయునకు, నభినవైకయౌవనాగమమున. 91

క. హృదయముసఁ బొడముయౌవన,మదము వెలిం దోఁచుభంగి మానితరుచిఁ ద
ద్వదనమున నూఁగుమీసలు, వొదలుచుఁ గప్పుడిచూడఁ బొంకం బయ్యెన్. 93

వ. మఱియును.

క. తమ్మివిరిమీఁది వ్రాలిన,తుమ్మెదపం క్తియునుబోలెఁ దోరిపులీలం
గ్రమ్మికొని విప్రతనయుని, నెమ్మొగమునఁ గానఁబడియె నెఱిమీసంబుల్.

వ. అంత ననంగబ్రహ్మతంత్రంబునకు వసంతుం డొనర్చునంకురార్పణారంభంబునుం

భోలెలలితకిసలయవిసర ప్రసారభాసురబహుపాదపాదిపురోపవనపవనజవనప్రభా
వపరికంపితవిటవిటీజనహృదయప్రఫుల్ల పల్లవభల్లంబును నమూనప్రసూననిర్భర
గర్భావిర్భూతసురభిపరాగపటలపటఘటితసభామండలంబును నమందనిష్యంద
మరందబిందుసందోహకందళితచిత్తమత్తమధుపసంకులఝుంకారముఖరితసకలదిశా
వలయంబును నిరంతరధారాశీకరసభరితపరిపక్వఫలానుభవప్రభవసమ్మోదవాద
శుకప్రముఖపతంగకోలాహలంబును నై మధుమాసంబు సర్వజనమనోహరం
బును నై నిఖిలవనపాదపంబుల నలంకరించె నయ్యవసరంబున నజామిళుండు
పితృనిర్దేశంబునం గుశసమిత్పుష్పఫలార్థంబు వనంబున కరిగి తిరిగి వచ్చుసమ
యంబున నొక్కలతాభవనంబున. 95

క. బద్ధానురాగ మై స్మర,యుద్ధంబున కలరుబుద్ధి నురుకామకళా
సిద్ధ యగువృషలితోఁ బ్రియ,వృద్ధిం దగఁ గూడి యున్నవిటు నోరుఁ గాంచెన్.

క. భటునిఁ రతిశాస్త్రకళా,ర్థటునిఁ వరయూవనానుభవమదవిభవో
ద్భటునిఁ సురతేచ్ఛాసం,ఘటునిఁ విగతాంబరోరుకటునిఁ వీటునిన్. 97

శా. హేలాఘూర్ణితనేత్రతో మదనతంత్రారంభసంరంభతో
[1]ఖేలాపాలనయోగ్యభూవిభవతోఁ గీర్ణాలకాజాలతో
హేలాలింగనభంగివేషవతితో నిచ్ఛావతీ[2]మూర్తితోఁ
గేళిం దేలుచు నున్నవానిఁ గనెఁ బుంస్కోభూతరోమాంచుఁ డై. 98

క. [3]కలికి వరుమదనకదనపుఁ.బలుకులకలకలము బెడఁగుపడుమేఖలము
వ్వలరవళిఁ దగిలి [4]గతిగొనఁ, గలకంఠి రతంబు సలుపుగమకముఁ గనియెన్

క. [5]కవకవ నై పదనూపుర,రవరవ లాగుబ్బికొన్నరతిపతిగతులం
జవచివ నై విటుచెయ్వుల, రవళిఁ రతిసల్పురతులరవరవ గనియెన్. 100

చ. కురు లలికంబుపై నెగయఁ గ్రొమ్మడి వీడఁగ గుబ్బదోయిపై
సరములు చొకళింపఁ గటిసంగతి మేఖల తాళగింప స
త్కరవరకంకణావళులు గర్జిలఁ గా నసియాడ మీఁదు గా
మరునివినోదముల్ సలిపె మానిని యౌవనగర్వరేఖతోన్. 101

క. మవ్వపుసుకుమారాంగిని, జవ్వని నుపగూహనాదిసముచితరతులఁ
నివ్వటిలుదానిఁ గని మది, నువ్విళ్లూరంగ మన్మథోద్దీపనుఁ డై. 102

తరలము. బహుళదృక్పరిపాకమోహనిబద్ధుఁ డౌచు మనంబులో
సహజకర్మము వేదశాస్త్రము సాత్త్వికంబుఁ దలంచి త
న్నిహితచిత్తము వట్టి పట్టఁగ నేరఁ డయ్యె సదా మనో
గహనమందు మరుండు పావకుఁడై వడిం జరియింపఁగాన్. 103

---

1 ఖేలాపాటవకోటరీవిభవతో. 2 మూర్ధ్నతో. 3 కలికివరమదన. 4 గతిగొన; రతిగొన.
4 కవకవనై...రవరవనై గుబ్బిగొన్న.

శా. అలీలావతిగండపాళికలపై ♀ హాస్యప్రసాదంబుపై
నాలోలాలకపంక్తిపై నళికపై ♀ నాకర్ణదృగ్భాతిపై
హేలాపాదికుచద్వయోరుకటిపై ♀ నిచ్చల్ పిసాళింపఁగా
జాలిం బొందుచు నాత్మఁ గుందుచు మనో♀జాతానలోపేతుఁ డై. 104

తే. మఱి కులాచారవర్తన ♀ 1మాలుచేసి, పరఁగుపితృక్రియలు దానిఁ♀పాలు చేసి
సాధులక్షణగుణవ్రతిఁ ♀ జాలుచేసి, లోలలోచనపనఁ జెంది ♀ లోలుఁడయ్యె.

క. శ్యామఁ గుసుమాస్త్రఖేలన, కామఁ గులస్త్రీలలామఁ ♀ గమనీయగుణ
స్తోమ నిజభామ నొల్లక, 2ధామమున నటించె గ్రించుఁ♀దన మెదఁ బొడమన్.

ఉ. బంధులఁ దిట్టి సజ్జనుల ♀ బాధలఁ బెట్టి యనాథకోటిఁ బెం
బంధెలు సుట్టి యీరములు ♀ వట్టి పథంబులు గొట్టి దిట్ట యై
నిందల కోర్చి సాధులకు ♀ నిందితుఁ డై గడియించువిత్త మా
సుందరి కిచ్చి మచ్చిగలు ♀ సొం పెదఁ గూర్చి వసించె దత్కృపన్. 107

సీ. సముచితస్మృతిచర్చఁ ♀ జర్చింప నొల్లక, సతికుచద్వయచర్చఁ ♀ జర్చసేయుఁ
దర్కకర్కశపార♀తర్కంబు గా దని, కలికితోఁ బ్రణయత♀ర్కంబు సేయు
స్మృతిపదవాక్యసం♀గతి గాక తత్సతి,పదవాక్యసంగతి ♀ పరఁగఁ జేయు
నాటకాలంకార♀నై పుణం బుడిగి త,న్నాటకాలంకార♀పాటిఁ దిరుగుఁ

తే. బరఁగఁ జిరకాల మీరీతిఁ ♀ బాపనియతి, రమణ దాసీకుటుంబభార♀ము వహించి
యదికుటుంబినిగాఁగఁ బా♀పాత్ముఁడగుచు.నశుచియునుసుష్టవర్తనుఁ♀డై మెలంగె.

క. అటు గాన పాపకర్మునిఁ, గుటిలుని సుజనాస్తధూస్తుఁ ♀ గ్రూరుని నే మా
నటమునఁ గొని యేఁగెద మం,తట దండముపలన నితఁడు ♀ ధన్యతి నొందున్.

వ. ఇట్లు నలుకుచున్న యమదూతల వారించి నయకోవిదు లైనభగవద్దూత లిట్లనిరి.

క. అవురా 3ధర్మవివేక, ప్రవగులపస గానఁబడియెఁ ♀ బాపము పుణ్యో
ద్భవుల యదండ్యులదండన, వివరం బొనరింపఁబడియె ♀ 4విధి యెఱుఁగమిచేన్.

చ. సములును సాధులుఁ విహిత♀శాసనులుఁ సుదయాళురుఁ శుభో
త్తములును నైనయట్టితలి♀దండ్రులు బిడ్డల కెగ్గు సేయుచోఁ
గ్రమ మఱి వార లెవ్వరికిఁ ♀ గైకొని కుయ్యిడఁ జాలువారు సం
భ్రమమతి మీమనంబులఁ ది♀రంబుగఁ జర్చ యొనర్చి చూడుఁడా. 112

ఆ. ఎఱుక గలుగునాతఁ ♀ డేది యొనర్చిన, నది యొనర్చు రితరు ♀ లైనవార
లతఁడు సత్య మిట్టి ♀ దనెనేని లోకంబు. దత్ప్రవర్తనమునఁ ♀ దగిలియుండు.113

ఆ. నెమ్మిఁ దొడలమీఁదఁ ♀ నిద్రించుచెలికాని, సమ్మదగినవాఁడు ♀ నయము విడిచి
ద్రోహబుద్ధిఁ జంపఁ ♀ దొడరునే యెం దైన, బ్రీతి లేక ధర్మ♀ద్రోతలార.114

---

1 'మాటుసేసి' అ. ప్ర. 2 ధామంబు నడంచుక్రించు. 3 ధర్మవిలోక్రప్రవరులనభఁ గానఁ. 4 వృథ యగుసేతన్.

ఆ. చిత్త మెల్ల నిచ్చి ర్ చెలితనంబున వచ్చి, నచ్చి కలయు మెచ్చి ర్ నమ్ము వానిఁ
గరుణ గలుగువాఁడు ర్ కడుసౌమ్యుఁ డగువాఁడు, చింతసేయ కెట్లు ర్ సెఱుప నేర్చు.

వ. అదియునుం గాక. 116

ఉ. ఈతఁడు కోటిసంఖ్యలకు ర్ నెక్కు డుపుట్టువులందుఁ జెంది చూ
యాతము లైనపాపినర్ హంబుల నన్నిటిఁ బాఱఁ దోలి ప్ర
[1]ఖ్యాతమతిన్ మహామరణర్ కాలమునన్ హరిపుణ్యనామసం
భూతసుధామయాద్భుతవిర్ భూతికరాశిరసం గ్రహంబునన్. 117

సీ. బ్రహ్మహత్యానేకర్ పాపాటవుల కగ్ని, కీలలు హరినామర్ కీర్తనములు
గురుతల్పకల్మషర్ కూర్మరసర్పములకుఁ, గేకులు హరినామర్ కీర్తనములు
తపనీయచౌర్యఘర్ తిమసంబునకు సూర్యకిరణముల్ హరినామర్ కీర్తనములు
మధుపానకిల్బిషర్ మదనాగసఖుతికఁ, గెసరుల్ హరినామర్ కీర్తనములు

తే. మహితయోగ్యనిత్యసర్ మాధివిధుల, నిలరు బ్రహ్మాదిసురులకు ర్ నందరాని
భూరినిర్వాణసామ్రాజ్యర్ భోగభాగ్య, ఫేలనంబులు హరినామర్ కీర్తనములు. 118

సీ. ముక్తికాంతైకాంతర్ మోహనకృత్యముల్, గేలిమై హరినామర్ కీర్తనములు
సత్యలోకానందర్ సౌభాగ్యయుక్తములు, గేలిమై హరినామర్ కీర్తనములు
మహితనిర్వాణసార్ మాజ్యాభిషిక్తములు, గేలిమై హరినామర్ కీర్తనములు
బహుకాలజనితతర్ పఃఫలసారములు, గేలిమై హరినామర్ కీర్తనములు

తే. పుణ్యమూలంబు లనపాయర్ పోషకంబు. లభిమతార్థంబు లజ్ఞానర్ హరణకరము
లాగామాంతోపలబ్ధంబుర్ లమృతసేన, లా ర్షశుభములు హరినామర్ కీర్తనములు.

క. కామంబు పుణ్యమార్గ, స్థేమంబు మునీంద్రసాంద్రర్ చేతస్సరసీ
ధామంబు విష్ణునిర్మల, నామంబుఁ దలంచువాఁడు ర్ నాథుఁడు కాఁడే. 120

క. డెందంబు పుత్రువలనం, జెందిన దని తలఁప వలదు ర్ శ్రీపతిపే రే
చందములఁ బలుకఁ గలిగిన, నందకధరుఁ డందుఁ గలఁడు ర్ నాథుం డగుచున్.

ఆ. బిడ్డపేరు వెట్టి పిలుచుట విశ్రామ, కేలినైన మిగులఁ ర్ గేలి నయినఁ
బద్యగద్యగీతర్ భానార్థములనైన, గమలనయనుఁ దలఁపఁ ర్ గలుషహరము. 122

ఉ. కూలినచోటఁ గొట్టుపడి ర్ కుందినచోట మహాజ్వరాదులం
బ్రేలినచోట సర్పముఖ ర్ పీడల నందినర్ చోట నార్తు లై
తూలినచోట విష్ణు భవర్ దూరునిఁ బేర్కొని లేని మోదన
క్కాలుని [2]యాతనావితతిఁ ర్ గానరు పూనరు దుఃఖభారముల్. 123

సీ. అతిపాపములకుఁ బ్రయత్నపూర్వకముగఁ, దనుపాపముల కమిర్తంబు గాఁగ
సన్మునివరులచే ర్ [3]సంపాద్య మై యుండు, నిర్మలం బగుపాపర్ నిష్కృతములు
గ్రమరూపమున నుపర్ శమనంబు లగుఁ గాని, [4]తత్పాపచయములు ర్ దలఁప లేవు

---

1 ఖ్యాతమునన్. 2 యాతనంబులను. 3 సంపాద్య; సంప్రోక్త. 4 తత్పాపంబున నవి తరుపలేవు.

సర్వకర్మంబుల నీ సంహార మొనరించి, చిత్తంబునకుఁ దత్త్వసిద్ధి నొనఁగు
ఆ. నొనర నీశుసేవ నీ యోగిమానససరో, వాసుసేవ హేమవాసుసేవ
వేదవేద్యసేవ నీ వేదాంతవిభుసేవ, పరమపురుషపాదపద్మసేవ. 124
క. హరి నెఱుఁగనియాఁబోలుఁడు, హరిభక్తులలోఁ డగూడి నీ హరి యనునాఁడున్
పరియై దోషము లడఁచును, గరువలితో నగ్ని ఋణముఁ గాల్చినభంగిన్. 125
ఉ. ఆరయ వీర్యవంత మగునౌషధ మెట్లు యదృచ్ఛఁ గొన్నఁ దచ్
చారుగుణంబు రోగములఁ జయ్యనఁ బాపెడుమాడ్కిఁ బుణ్యవి
స్ఫారుని సంబుజోదరుని నీ నామరుఁ డజ్ఞుఁ డవజ్ఞ బల్కినన్
నారక తత్ప్రభావము ధృవంబుగ నాత్మగుణంబుఁ జూపఁ దే. 126
క. ధృతి దప్పినతలపోని బు, ద్ధి కృతమునఁ గా కెట్లు దోచుఁ నీ శేషుఁడు మది
మితి లేనిజగముఁ దాల్చిన, యతఁ డొక్కనిమనములోన నీ నడఁగెడువాఁడే. 127
మ. నిరతం బై నిరవద్య మై నిఖలచిన్నిర్మాణమై నిత్య మై
నిరహంకారగుణాఢ్య మై నియమ మై నీ నిర్గుణ మైనట్టిశ్రీ
హరినామస్మరణామృతం బితఁడు ప్రత్యక్షంబు సేవించెఁ దా
మరణాంతంబున నిట్టినిజ్జనునిభక్తిం బేల న్యర్థం బగున్. 128
వ. అని యిట్లు శ్రీమన్భగవద్భూతలు భాగవతధర్మంబు నిర్ణయించి [2]బ్రాహ్మణుని సభి
ఘోరం బయినయామ్యపాశబంధనిర్ముక్తుం గావించి [3]యమభటులవలనియెడు
భ యం వాపి రంతి నాయమదూతి (లాభగవద్భూతిలసంభాషణ ప్రభావంబునఁ దమ
మనంబుల శాంతి నొంది భగవత్తత్త్వజిజ్ఞాసు లయి) చేయునది లేక (నిరాకృతు
లై) యమలోకంబునకుం జని పితృపతి సర్వంబును నెఱింగించి రం తి. 129
క. అతఁడును భాగవతోత్తముఁ డై, గతభయుఁ డై ప్రకృతి నొంది నీ కడునుత్తనసం
గతిఁ జూచి మొక్కి మదిలో, నతులితముద మొదవి నుతింపఁ దలఁచి నీ హరిదాసులకున్.
ఆ. నిలిచి కేలు మొగిచి నీ పలుకి నుద్యోగించి, చెలఁగుచున్నలోనిపాలఁపు దెలిసి
చక్రధరునికూర్మినీసహచరులరిగి ర, మ్యశ్య లగుచు దేవనీ దేవుకడకు. 131
క. వేదత్రయసంపాద్యము, మోదంబు గుణాశ్రయంబు నీ మొగి భగవద్ధ
ర్మాదేశం బగుతద్భట, వాదంబు నజామిళుండు నీ వదలక వినుచున్. 132
క. శ్రీమన్నారాయణపద, తామరసధ్యాననలిలనీ ధౌతమహాఘ
స్తోముం డై సభ్యకికి, ధామం బగుచుండెఁ దెలిసి నీ తత్క్షణమాత్రన్. 133
క. బరవసమున నరికట్టిన, దురితంబులఁ దలఁచి తలఁచి నీ [4]తుదిఁ దాపమునన్
హరి నీశు నాశ్రయించుచుఁ, బరితాపము నొంది పలికె నీ బ్రాహ్మణుఁ డంతన్.
సీ. వృషలియం దనురాగనీవృద్ధి బిడ్డలఁ గని, కులము గోదావరిఁ గూలఁ ద్రోచి

---

1 హరిభక్తుఁడు భక్తితోడ హరియన నెందుఁ. 2 యీయర్థంబున మీకు సంశయంబు గలదేని మీరాజు నడుగఁ బోం డని పలికి బ్రాహ్మ. 3 మృత్యువువలనియెడరు వాపి. 4 దురు పె ల్లాదవన్.

రచ్చల కెక్కి పె ఱరజ్జుసేతల నరి,వారిలోపలఁ దలఱవంపు చేసి
కట్టిడిముదుక నై కర్మబంధంబుల,పుట్ట నై నిందలఱ్రోన నగుచుఁ
బరుణులరోతలఁ ఱద్రవ్వి భోగించిన.కడిందినాజన్మంబు ఱగాలి పోయెఁ

ఆ. జదువు చట్టువడియె ఱ శౌర్యంబు మస్నయ్యె, బుద్ధి పురుపుమీసఁ ఱబుణ్యమడఁగె
నీతి మట్టువడియె ఱ నిర్మలజ్ఞానంబు. [1]ముట్ట నుడిగె బోధ ఱ మూరిఁ బోయె.

క. చిక్కనిచక్కనిచన్నుల,మక్కువయిల్లాలి విడిచి ఱ మాయలు గలయీ
నెక్కసపుమన్మథాపరుఁడొక్కపసం చిగిలి దుర్వ్యఱుఁడ నై చెడితిన్. 136

ఉ. అక్కట ఘోరమష్కృతమఱహానలకీలలు నన్ను ముట్టి పే
రు క్కడఁగింప కిట్లు ధృతి ఱ నుండఁగ నిచ్చె నహో దురాత్మునిఁ
గ్రక్కున దల్లిదండ్రుల నఱక ల్మషచిత్తులఁ బెద్దలఁ మతే
దిక్కును లేనివారిఁ బలుఱ[2]త్రిక్కులఁ బెట్టుచుఁ బాఱుఁ దోలితిన్. 137

క. అకృతజ్ఞుఁడ నై విడిచితిఁ, బ్రకృష్టిం గలబంధువులను ఱ బాల్యమునను దు
ర్వికృతిఁ బడ కుండఁ బెంచిన,సుకృతుల మజ్జనకవరుల ఱ శోభనకరులన్. 138

వ. అప్పుడు. 139

ఆ. పెక్కు పాతకముల ఱ భృశదారుణం బైన,దొడ్డనరకమందుఁ ఱబడ్డసన్ను
నాపదలకుఁ బాపి ఱ యరికట్టి రక్షించి, రిట్టిధర్మపురుషు ఱ లెందువారొ. 140

శా. చోద్యం బై కలవోలె నీక్షణమునం ఱ జూడంగఁ బ్రత్యక్ష మై
వేద్యం బయ్యెను నన్ను నీడ్చినమహాఱవీరుల్ భృశోద్గ్రు లా
యుద్యోగంబులవారు పాశధరు లీఱయుత్సాహముల్ మాని సం
పాద్యానేకవికారరూపకుటిలఱ్ప్రఖ్యాతు లెం దేగిరో. 141

ఉ. దారుణపాశబంధనవిఱధాసములక్ నరకార్ణవంబులోఁ
గూరినవాని నన్నుఁ జెడ ఱకుండ నొనర్చినపుణ్యమూర్తు లం
భోరుహనేత్రు లుజ్జ్వలనఱభోమణితేజులు లోచనోత్సవుల్
చారుదయాసమంచితవిఱచారులు నల్వురు నెందుఁ బోయిరో. 142

మ. నను రక్షించినపుణ్యవంతులు కనఱన్నాళీకపత్త్రాక్షు లం
జనసంకాశులు శంఖచక్రధరు లాఱజానూరుబాహుల్ స్మితా
ననులాలంబితకర్ణవేష్టననఱర్ణచ్ఛాయదివ్యాంబరుల్
ఘనకారుణ్యరసైకపూర్ణులు సమఱగ్రస్ఫూర్తి నెం దేగిరో. 143

వ. పాతకుండ నగునాకు నవ్విబుధోత్తమదర్శనంబు పురాకృతంబు లగుపుణ్య(విశే
ష)ంబులం గాని దొరక నేరదు తత్సందర్శనం బాత్మకు నతిసుప్రసన్నం బయి
యొప్పె నట్లు గా కుండె నేనిఁ గలుషవర్తనంబున వృషలీభర్త నై యుండి మృ

1 ముట్ట సురిఁగె. 2 దీకులఁ.

తిఁ బొందు చున్ననాదుజిహ్వకు శ్రీమన్నారాయణనామగ్రహణంబు సంభవిం
పఁ నేరదు మఱియును. 144

ఆ. పాతకుండ జడుఁడ బ్రహ్మఘాతకుఁడను, మానలోభమోహమత్సరుండ
నాకు నెట్లు దొరకు నారాయణనిదివ్య,నామవిమలకీర్తనంబు మదికి. 145

సీ. దారుణమోహాంధకారపూరితుఁడను, హరివిస్మయస్మరణార్హమతిని
పంచమహాపాతకోపేతుఁడ, హరివిస్మయస్మరణార్హమతిని
కౌటిల్యకితవవికారపారీణుండ, హరివిస్మయస్మరణార్హమతిని
యఖిలదుఃఖైకఘోరార్ణవమగ్నుండ, హరివిస్మయస్మరణార్హమతిని

తే. నిందలకు నెల్ల నెల వైననిగ్గుణుండ, మందభాగ్యుండ నే నేడ మధువిదారి
దివ్యగుణనామకీర్తనతెఱఁగ నేడఁ,బూర్వసుకృతంబుగాకెట్లు పొందఁగలుగు. 147

మ. యతిచిత్తేంద్రియమారుతుండు నగుచుఁ యత్నంబొనర్పన్ హరి
వ్రతసంపత్తికిఁ బుణ్యవృత్తికిఁ బదార్థవాసోన్ముఖంబు క్తికిఁ
యుతినిర్వాణపదానురక్తికిఁ సుఖారోగ్యక్రియాశక్తికిఁ
ధృతిలబ్ధోత్తమముక్తికిఁ సకలధాత్రీధుర్యసద్భక్తికిన్. 148

క. విడిచితి భవబంధంబుల, [1]నడఁచితి మాయావిమోహ మైశ్వర్యంబు
న్నొడిచితి నరివర్గంబులఁ, గడచితి నాజన్మదుఃఖకర్కార్ణవమున్. 149

క. యోమద్రూపంబున నను, [2]నేమణముఖగహ్వరమున నెగ్గింగి కిడుఁ
ద్వేషమున గోతి నేసిన, దోషమి యగునాత్మమాయఁ దొలఁగం గంటిన్. 150

వ. అని యిట్లు నైష్ణవజ్ఞానదీపం బాత్మస్నేహంబునం దోఁచిన నాబ్రాహ్మణుండు.

మ. భగవద్ధర్మపరాయణోత్తములసంభాషైకమంత్రంబులఁ
బగులఁ జ్ఞానము వుట్ట మోహభవసక్తిన్మిశ్రాత్మబంధంబులం
దెగ ఖండించి సబంధుమిత్రసుతపత్నీమోహవిశ్రాంతుఁడై
జగతీనాథు రమేశు కృష్ణునిదయైశ్వర్యంబులం గోరుచున్. 152

క. హరిభక్తులతో మాలలు, ధర నెన్నఁడుఁ జెడనిపుణ్యధనములమూటల్
వరముక్తికాంతతేటలు, నరిషడ్వర్గంబు చోరనిగ్రహరు దగుకోటల్. 153

సీ. అనుచు నాబ్రాహ్మణుం డతితత్త్వవేది యై, భవబంధముల నెల్లఁ బాఱఁద్రోచి
మొనసి గంగాద్వారమున కేఁగి యచ్చట, [3]బబ్బినదేవతాగృహవనమందు
నాసీనుఁడై యోగమార్గమాశ్రయించి చెలంగు, దేహేంద్రియాదులఁ దెరువువలనఁ
దనుఁ బాపుకొని పరతత్త్వంబుతోఁ గూర్చి, మానుగా యోగసమాధిచేత

ఆ. గుణగణంబుఁ బాసి [4]కొమరొప్పినభగవ,దనుభవాత్మయందు నాత్మఁ గలిపి

---

1 'జడిసితి మాయావిమోహసంతమసంబున్' వ్రా.ప్ర. 2 'నీషణ...మ్రింగుచు బల్వేషమున.
3 పంబినదేవాలయంబునందు. 4 కొనుచును భగవంతుఁ డైనయాత్మ' వ్రా. ప్ర.

రమణఁ దన్ను మొదలఁ రక్షించినట్టియా, పురుషవరులఁ గాంచిఁ పొసఁగఁ మ్రొక్కి.

వ. అట్లజామిళుండు యోగమార్గంబున దేహంబు విడిచి పుణ్యశరీరుం డై యగ్ర భాగంబునం బ్రాగుపలబ్బు లైనమహాపురుషకింకరులం గాంచి సమంచిత[1]రో మాంచితచలచ్ఛటాపింజరితస్వేదబిందుసందోహమిషనిష్యందమహానందవల్లికామ తల్లికాంకురసంకులపరిశోభితతనుండును హర్ష నికర్ష మాణమానసోద్యోగయోగ ప్రభావోత్సాహవిస్మయమందస్మితకందళితముఖారవిందకందళితుండును [2]నిఖల జగజ్జిగీషమానాఖండశుభ ప్రదశుభాకారసందర్శనసమాసాదితకుతూహలమాన సుండును నై ప్రణామంబు లాచరించుచు భాగీరథీతీరంబునఁ గళేబరంబు విడి చెం గావునఁ దత్క్షణంబ హరిపార్శ్వవర్తు లైనదాసవరులస్వరూపంబుఁ దాల్చి యా విష్ణుసేవకులతోడం గూడి (దివ్యమణిగణఖచితం బై) సువర్ణ(మయం బైనయస మాన)విమానం బెక్కి సకలమహాసంపదభోగభాగ్యానుభవాకులితం బైనవైకుంఠ నగరంబునకు శ్రీమన్నారాయణపదారవిందసేవాచరణపరిణామస్థితికిం జనియె నిట్లు విప్లావితసర్వధర్ముండై సదాసీమ గర్హ్యతకర్మంబులచేఁ బతితుండును హత వ్రతుండును నై నరకంబునం బాలుచుండి భగవన్నామ గ్రహణంబున సద్యో ముక్తుం డయ్యెఁ గావున. 155

క. కర్మంబు లెల్లఁ బాయును, మర్మము దెలుపంగ లేరు ఋషిపుంగవులే
పేర్మిఁ బరించుటకంటెను, దుర్మదమునఁ జిత్త మెన్నిఁ త్రోవలఁ జన్నన్. 156

ఉ. పాండవవంశపావన నృపాలక యీయితిహాస మెవ్వఁడే
దండొకభక్తి లేక విను నోర్పు మెయిం బరియించు నాతఁ డు
ద్దండత ముక్తకామినికిఁ దాసుక మై దనుజారిలోకమం
దుండు మహావిభూతి యమదూతలచూడ్కి కగోచరాకృతిన్. 157

తే. అరయఁ బుత్రోపచారిత నై నవిష్ణు, నామ మవసానకాలంబు నందు
శార్ఙ్గినిలయంబుఁ జేరె నృజామిళుండు, నిట్లు సద్భక్తిఁ బలికిన ఘనమి యెప్ప. 158

క. కోరినవారల కెల్లను, జేరువ కైవల్యపదము ఋశ్రీవరుని మదిం
గోరనివారల కెల్లను, దూరము మోక్షాప్తి యెన్నిఁ త్రోవల నైనన్. 159

వ. అనినం బరీక్షిన్మహేంద్రుండిట్లనియె మునీంద్రా యాజ్ఞాభ్రష్టుండై యమధర్మరా జు శ్రీవిష్ణునిర్దేశకులచే విహతు లైనభటులచేత వర్ణింపంబడిననారాయణదేవుని మహానుభావం బాకర్ణించి వారల కే మనియె మఱియు నెన్నఁ డేని యమదం డంబు విఫలం బై పోయినతెఱంగు గల దేని వినవలయు నీసందేహంబుఁ బాప (మహాత్మా) నీవు దక్కఁ దక్కినవారలు చాల రని తలంచుచున్నవాఁడఁ జిత్తం

---

1 'రోమాంచిచ్ఛటాజనిత స్వేదకణసందోహ. 2 దలితలోచనోత్సవకరాకారసందర్శనాత్థా రేయుండును నై ప్రణా' వ్రా. ప్ర.

బును బ్రసాదాయత్తంబుగా భవదీయవచనసుధాధారలం బ్రసాదింప వలయు
ననిన శుకుం డిట్లనియె. 160

క. శ్రీకృష్ణభటులచేత ని,రాకృతు లై యామ్యభటులు కి యమునకు నాత్మ
స్వీకృతవి ప్రకథాక్రమ, మీక్రియ ముఁ దెలిపి రదియుఁ నెఱిఁగింతుఁ దగన్.

తే. చేరి 1వై విధ్యమున మించుఁజీవతతికిఁ, గర్మఫలములఁ దెలిపెడుఁకారణంబు
లగుచుశిక్షించువార లీఁయవనినీఁద, దేవయెందఱు గలరయ్యఁ దెలియవలయు.

క. దక్షిణదిశాధినాయక, శిక్ష దగం జేయువారు కి క్షితిఁ బెక్కండ్రే
నిక్షయమును సక్షయమును. సాక్షాత్తుఁగనెందు రెండు కి సంపన్న మగున్.163

తే. దట్ట మైనట్టికర్మబంఁధముల నెల్ల, నాజ్ఞ వెట్టెడువారు ఏ కి క్రియనఁ జోట
సకట శాస్తృత్వముఁచారఁమయ్యెఁగాదె, శూరు లై నట్టిమండలేఁశులకుఁబోలె.

ఉ. కావున నీవ యొక్కఁడవ కి కర్తవు మూఁడుజగంబులందు సం
భావితభూతకోటిఁ బరికి పాకవశంబున శిక్ష సేయఁగా
నివరశాసనం బఖలనిర్ణయ మై తనరారుచుండ నేఁ
డీవలఁ గర్మఖండ మటకి కి యెవ్వఁడు శిక్షకుఁడు ధర్మపాలనా. 165

క. చండకిరతనయ యెఱులకు, దండధరత్వంబు గలదె కి తగ జగమున ను
ద్దండధరవృత్తి నొ త్తిలి, దండింతువు నిన్ను దండకి ధరుఁ డని పొగడన్. 166

సీ. ఇట్టినీదండంబ కి యీమూఁడుజగములఁ, దెగువమై నేఁడు వ కి ర్తిల్లు చుండ
మనుజలోకంబున కి మహితాత్మ్యతాకారి, సిద్ధుల మిగులఁ బ్ర కి సిద్ధు లైన
నారు నల్వురు వేగ కి వచ్చి నిశ్శంబు, భంగించి మ మ్మంత కి చెంగఁ దోలి
నీశాసనంబున కి నే మిమ్మిఁకొని వచ్చు, క్రూరచిత్తునిఁ బుచ్చి కి కొని యపల్చి

తే. పాశబంధంబు లీసునఁ కి బట్టి త్రెంచి, బలిమి మిగులంగ మమ్మును కి బొదుఁదోలి
యిచ్చఁ జనినారు వారు దా కి మెచటివార, లాదరమ్మున మాకు నేఁ కి ఱతిమ్ము.

వ. అని రని మతియు శుకుఁ డిట్లనియె నట్లు దూతలు పరితాపసమేతు లై పలికిన
దండధరుండు పుండరీకాక్షునిచరణకమలంబులు దనమానసంబున సన్నిహితంబు
లుగఁ జేసికొని వందనం బాచరించి పరమభక్తిపరుం డై వారల కిట్లనియె. 168

సీ. కలఁడు మదన్యుండు కి ఘనుఁడొక్కఁ డతఁడెందు, వెలికిఁ గానఁగరాక కి విశ్వమెల్ల
సతిలీల మై మహాకి ద్భుతసమగ్రసూక్ష్మ, నుండును గోక నూ కి లున్న భంగి
దా మెనఁ బశువులు కి దగిలి యుండెడుమాడ్కి, నామసంకీర్తన కి శ్లేమగతుల
విహరించు నెవ్వఁడు కి విలసితమత్పూజ, లెవ్వనిపదముల కి నివ్వటిల్లుఁ

ఆ. గనుట మనుట చనుట కి గల్లు నెవ్వనిలీల,లందు లోక మెవని కి యందుఁ బొందు
నెన్నఁబడుచుఁ బుడమి కి నెవ్వనినామముల్, గర్మబంధనముల కి పేర్మి నడఁచు.

తరలము. వినుఁడు నేను మహేంద్రుఁ డప్పతి కి వీతిహోత్రుఁడు రాక్షసుం

---

1 వై విధ్య మొనరించు. 2 సాక్షాత్తు ము లెవ్వ రందు. 3 డతినందు.

డనిలుఁ డర్కుఁడు చంద్రుఁడుం గమఠలోకనుండు మరుద్గణం
బును మహేశుఁడు రుద్రవర్గము ర భూరిసంయమిసిద్ధులుఁ
మొనసి కన్గొనఁ జాల రెవ్వనిఁ మూర్తి విశ్రుతకీర్తిమై. 170

క. సత్త్వేతరగుణపాశవ,శత్వంబునఁ బొంద వీరు ర జలజాక్షుసద్భై
కత్వంబు గాన నోపరు, సత్త్వప్రాధాన్య లితరఁజనములతరమే. 171

చ. అభవు నమేయు నవ్యయు నఁనంతు ననారతుఁ బూని మేనిలో
నుభయము నై వెలుంగుపురుఁషో త్తముఁ గానరు చిత్తకర్మవా
గ్విభవగరిష్ఠు లై వెదకి ర వీఱిడిప్రాణులు సర్వవస్తువుల్
శుభగతిఁ జూడ నేర్చి తనుఁ ర జూడఁగ నేరనికంటిపోలికన్. 172

చ. పరముని భక్తలోకపరిఁపాలనశీలుని దుష్టలోకసం
హరుని ఖతింగవుంగవవిఁహంగనికుంరిమిదూత లామనో
హరులు సురేంద్రవందితులు ర నా హరిరూపగుణస్వభావు లై
తిరుగుచు నుండు రెల్లెడల ర దిక్కులఁ దేజము రక్కటిల్లఁగన్. 173

ఉ. లెక్కకు [1]నెక్కు వై కసటు ర లేనిమహాద్భుతతేజ మెల్లెడిం
బిక్కటిలం జరింతు రతిభీమబలాఢ్యులు విష్ణుదూత లా
చక్కనిధర్మశాంతు లతిఁసాహసవంతులు దేవపూజితుల్
గిక్కిఱి సీజగంబునను ర నేశవసేవకరక్షణార్థ మై. 174

క. నావలసను మీవలసను, దేవాసురగణములవలనఁ ర ద్రిజగంబులలో
నేవగలఁ బొంది కుండఁగఁ, గావం గలనారు పుడమిఁ ర గలవైష్ణవులన్. 175

క. భగవత్ప్రణిహితధర్మం, బగపడి దెచ్చోరిమతిక ర ననిమిషగరుడో
రగసిద్ధసాధ్యనరసుర,ఖగతాపసయక్షదివిజఁఖచరుల కైనన్. 176

క. ఎన్నఁడుఁ దెలియఁగ నేరరు, పన్నగపతిశాయిత త్త్వఁభావము మేనం
గన్నులవెల్వను డాపలఁ, జ న్నమరిసవెల్వు ముదుకఁచదువులవేల్పున్. 177

సీ. వరమహాద్భుత మైనఁవైష్ణవజ్ఞానంబుఁ, దిరముగా నెవ్వరు ర వలియఁ గలరు
దేవాదిదేవుండుఁ త్రిపురసంహారుఁడొండెఁ, గమలసంభవుఁడొండెఁ ర గార్కేయ
కపిలనారదులొండెఁఁగంగాత్మజుండొండె, మనువొండెబలియొండెఁజనకుఁడొండెఁ
బ్రహ్లాదుఁడొండె నేఁర్పాటుగా శుకుఁడొండె, భాసురతరమతి ర వ్యాసుఁడొండెఁ

తే. గాక యన్యులతరమె యీఁలోకమందు, నీసుబోధంబు సద్బోధ ర మీపదార్థ
మింసదానందచిన్మయ ర మీయగమ్య, మీవిశుద్ధంబు గుహ్యంబు ర నీశుభంబు.

క. ఈపన్నిద్దఱు దక్కఁగ, నోపరు తక్కొఱలు దెలియ ర నుపనిషదుచిత
[2]శ్రీపతినామమహాద్భుత, దీపితభాగవతధర్మఁదివ్యక్రమమున్. 179

తే. ఏది జపియింప సమృతమై[3]రయెసఁగుచుండు, నేది సద్ధర్మపథమనిఁ[3]రయెఱుఁగఁబడిన

---

1 మిక్కి లై. 2 శ్రీపరిణామమహా. 3 యన్నఁబడును.

దదియె సద్భక్తియోగంబు గలవరించు,మూర్తిమంతంబు దా హరికథాకీర్తనంబు.
తే. కంటిగే మీరు సుతులార గమలనేత్రు, భవ్య మగునామకీర్తనఫలము నేఁడు
దవిలి మృత్యుపుపాశబంధములవలన, జాణతనమున నిగుడె నజామిళుండు.181
ఉ. ఏటికి జాలిఁ బొంద నరు గ్రీక్రియఁ గృష్ణునికీర్తనంబు పా
పాటవులక్ దహింపఁ గల గ్రౌటకు సందియ మేల యిప్పు డీ
తూఁటరి దోసకారి పెనుగ్రదోషి యజామిళుఁ డంత మొందుచుం
భాటిగ విష్ణునామసుతుఁ గ్ బల్కుచుఁ గేవలము క్తి కేగఁడే. 182
క. ఇంతయును దథ్య మని మది, నింతయుఁ దెలియంగ లేరు గ్రహీనాత్ములు దు
ర్దాంతతరఘటితమాయా, క్రాంతాత్యంతి ప్రకాశగ్రగౌరవజడు లై. 183
మంగళమహా శ్రీనృత్తము.
[1]ఈవిధమునక్ విబుధు గ్ లేకతమచి త్తాముల గ్ నేకితము లేక హరి నిశుక్
భావమున నిల్పి తగుగ్భాగవతయోగపరిగ్పాకమున నొందుదురు సారిం
దే వలదు దండనగ్తిం జనదు మాకు గుతిగ్తింప నఘముల్ దలఁగు మీఁదక్
శ్రీవరునిచక్రము విగ్శేషగతిఁ గాచు సురగ్సేవితులు ము క్తి గడుఁబొందుల్.
ఉ. ఎవ్వఁడు సిద్ధసాధ్యఖచగ్రరేశలసత్పరిగీతగాథలం
దెవ్వఁడు ముక్తిభాగతలగ్హేమమనోహరచంచ్ఛ్రీలలం
దెవ్వఁడు శంఖచక్రయుగ్హేతిగదారుచికోగ్రపాణి లా
మవ్వలపూసవంటు లసగ్నూనులు వో ధరలోనివైష్ణవుల్. 185
సీ. శ్రుత్యంతవిజ్ఞాంతగ్మత్యంక్రమణీయ,భగవత్ప్రసంగతుల్ గ్ భాగవతులు
సనకాదిమునియోగిగ్జనసదానంద్వైక,పరమభాగ్యోదయుల్ గ్ భాగవతులు
కృష్ణపదధ్యానగ్కేవలామృతపాన,పరిణామయుతులు శ్రీగ్భాగవతులు
బహుపాతకానీకగ్పరిభవప్రక్రియా,పరుషోగ్రమూర్తులు గ్ భాగవతులు
తే. భావతత్త్వార్థవేదులు గ్ భాగవతులు, బ్రహ్మనాదానువాదులు గ్ భాగవతులు
సిరులు నొలఁకంగ నెన్నఁడుగ్జేటులేని,పదవి నొప్పారువారు వో గ్ భాగవతులు.
క. అది గాన విష్ణుభక్తులఁ, గదియఁగఁ జన వలదు మీరు గ్ కరివరదులస
త్పదపద్మవినతివిముఖులఁ, దుది నంటఁగఁ గట్టి తెండు గ్ భూర్తులు వారల్.
సీ. ఎకసక్కెమునకైన గ్ నిందిరారమణునిఁ, బలుకంగ లేనిదుగ్రాశ్మితులను
గలలోన నైన శ్రీగ్కాంతునిసత్పాద,కమలముల్ సూడనిగ్కర్మదగ్ధుల

---

1 ఇది 'ఈవిధమునక్ విబుధుఁలేచి తమచి త్తాముల నేకితము లేక పరమేశు హరి నిశుక్, భావమున నిల్పి తగుభాగవతయోగపరిపాక్యమున నొందుదురుపాలుసడి వారిం. దే వలదు దండనగతిం జనదు మాకు గణుతింప నఘముల్ దొలఁగుఁదెల్లమయ్యెఁదక్, శ్రీవరునిచక్రము విశేషగతిఁ గాచు సురసేవితులను క్తి గడుఁదొందుదురు పెద్దల్' అని వ్రాతప్రతుల లయగ్రాహిగా నున్నది.

నవ్వుచు నైనఁ గృష్ణప్రశంసకుఁ జెవిఁ, [1]దార్పఁ నేరనిదుష్కథాప్రవణుల
యాత్రోత్సవంబుల నైన నీశునిగుడి, త్రోవఁ ద్రొక్కఁగ లేనిదుప్పదులను
ఆ. బరమభాగవతులపాదధూళిసమస్త, తీర్థసార మనుచుఁ దెలియ లేని
వారి వారివారి వారిఁ జేరినవారిఁ, దొలుతఁ గట్టి తెండు దూతలార. 188
ఆ. ఎల్లపాపములకు నిని లైనయింటిలో, బద్ధతృష్ణు లగుచు బుద్ధి దలఁగి
పరమహంసకులము గుఱి దప్పి వర్తించు, ధూర్తజనులఁ దెండు దూతలార.
ఆ. అరయఁ దనదుజిహ్వ హరిసేరు నుడువదు, చిత్త మతనిపాదచింతఁ జనదు
తలఁపఁ దమకు ముక్తి తంగేటిజున్నొకో, సకలవిష్ణుభక్తులకునుబోలె. 190
ఆ. పద్మనయనుమీఁదిభక్తియోగంబెల్ల, ముక్తియోగమనుచు మొదలెఱుంగు
వారి వారివారి వారిఁ జేరినవారి, త్రోవఁ దలఁప నలదు దూతలార. 191
వ. అని పలికె నని చెప్పి మఱియు శుకుం డిట్లనియె శ్రీకృష్ణనామకీర్తనంబు జగన్మంగళం బనియును [2](జగన్మోహనం బనియును) జగజ్జేగీయమానం బనియును నిఖలపాపైకనిష్కృతి యనియును నిఖలదుఃఖనివారణం బనియును నిఖలదారిద్ర్యనిర్మూలనం బనియును నిఖలమాయాగుణవిచ్ఛేదకం బనియును నుద్దామంబు లగు హరివీర్యంబుల నాకర్ణించువారలచిత్తంబు లతినిర్మలంబు లగుభంగిం దక్కిన వ్రతాచరణంబులం గా వనియును శ్రీకృష్ణపదపద్మంబులు హృత్పద్మంబుల నిలుపువార లన్యపాపకర్మంబు లగునవిద్యావ్యవసనంబులం బొరయనేర రనియును నిజస్వామి యైన(యమ)ధర్మరాజుచేతఁ గీర్తింపంబడిసభగవన్మహత్త్వంబు నాకర్ణించి విస్మితు లై కాలకింకరులు నాఁటనుండియు నైష్ణవజనంబులం దేఱి చూడ వెఱతురు నరేంద్రా పరమగుహ్యం బగునీయితిహాసంబును బూర్వకాలంబున సకలవిజ్ఞానగోచరుం డైనకుంభసంభవుండు సకలదుఃఖవిలయంబును (సకలపుణ్యనిలయంబును) నైనమలయంబునఁ బురాణపురుషుం డైనపురుషోత్తము నారాధనంబు సేయు చుండి నా కెఱింగించె నని చెప్పిన విని విస్మయానందహృదయుం డై పరీక్షిజ్జనపాలుం డిట్లనియె. 192
క. స్వాయంభువమనువేళల, నోయయ్య సురాసురాండజోరగనరసి
ర్గాయతసర్గము దెలిపితి, పాయక వినవలయుఁ దెలియఁ బలుకం గదవే. 193
క. ఉత్తరకొడు కిట్లడిగిన, నుత్తరమును నమ్మునీంద్రుఁ డుత్తమచేతో
వృత్తి ముద మంది పలికెను, దత్తఱపాటుడిగి వినుఁడు తాపసనర్యుల్. 194
సీ. పూని ప్రచేతసుఁపుత్రులు పదుగురు, ప్రాచీనబర్హిష్ఠప్రాఖ్యఁ గలుగు
వారు మహోంభోధిఁవలన నెల్లడి వచ్చి, తగ వృక్షవృత మైనధరణిఁ జూచి
మేదినీజములపైఁ గ్రమిక్కిలి కోపించి, మదిలోన దీపితమన్యు లగుచు

---

1 జోలవేయనిదుష్కథాభిరతుల. 2 'జగజ్జయం బనియు జగచ్ఛరణ్యం బనియు జగచ్ఛ్రేష్ఠం బనియు నిఖలపాపై. 3 సర్గాయతము గలిగి నంటివి.

వక్త్రంబులను మహోగ్రవాయుసంయుత మైన, యనలంబుఁ గల్పించి రయవనిజములఁ
తే. [2]బెల్లు వడఁ గాల్పఁ దొడఁగిన రక్షోవల్లడిల్లి, వారికోపంబు వారించు రావాడపోలెఁ
బలికెఁ జందురుఁ డోమహాభాగులార, దీనమగువృక్షములమీఁద దెగుటదగునె.
తే. మొదల వర్ధిష్ణు లగుమిమ్ము రసదయహృదయు
లగు ప్రజాపతు లనుచు సర్వాత్ముఁ డనియె
నట్టిమీరు ప్రజాసృష్టి కైకవార
లీవనస్పతీతతుల దహింపఁ దగునె. 196

సీ. ఆదికాలంబున రనా ప్రజాపతి[2]పతి, యైనలోకేశ్వరుం రడచ్యుతుండు
పద్మనేత్రుఁడు వనరోస్పతుల నోషధిముఖ్య, జాతంబు మిషము నూర్జంబుఁ గోరి
కల్పించె నందు ముఖ్యం జైనయన్నంబు, సచరంబు, లైనట్టియపుడు మెల్లఁ
బాదచారులకును రబాల్వట్టి యిరుగాళ్లు, చేతులు గలిగినరజీవతతికి
తే. [4]పాణు లొగిలేనియాచతురప్పాత్తులెల్ల, సన్నముగఁ బూనికావించెనరియుఁగాక
నామమహోభాగుఁ డచ్యుతుఁ రడాదరమున, మీకు ననఘాఖ్యవిఖ్యాతిరజి కపఱిచె.
క. నిజముగ దేవాధీశ్వరుఁ, డజుఁడు ప్రజాసర్గమునకు రనఘుల మిమ్మున్
సృజియించె నిట్టివారికిఁ, గుజదహనము సేయ నెట్లు రగోరిక వొడమెన్. 198
చ. సతత మహత్వన త్వగుణరసత్పురుష స్మరణీ బొందరయ్య మీ
పితరులునుం బితామహులుఁ రబెద్దలు నెన్నఁడుఁ బొందనట్టిదు
ష్కృతమతి మైనకోపమునఁ రగిల్చిషభావము మానరయ్య సం
ధృతకరుణావలోకమున రభీతితిరస్కరణంబుఁ జూచుచున్. 199
ఉ. తప్పక రయర్భకావళికిఁ రదల్లియుఁ దండ్రియు నేత్రపం క్తికిఁ
దెప్పలు నాతికిం [6]బతియు రతోడు ప్రజావలి కెల్ల నర్థి కిం
బొప్పు గృహస్థు చూఁపులకు రనుత్తము లెన్న సమస్తబాంధవుల్
ముప్పునఁ గావ లేనికడురమూర్ఖులు గారు నిజాలచుట్టముల్ 200

సీ. అఖిలభూతిముల దేరహింతిస్సమగునా త్మ, యీశుఁడచ్యుతుఁడనిరయిట్లుగనెలయు
నెఱిఁగి సర్వంబైనరయిందిరారమణు లోచూపులఁ దనివిగారజూడ వలయుఁ
జూచినచిద్రూపరశుద్ధాత్మ లగుమిమ్ము, నెనసినవేడ్కతోరనిచ్చ మెచ్చు
మెచ్చినసర్వాత్మరమీ రెఱింగినచోటఁ, గోపగుణంబులఁ రబాప నిలయుఁ
ఆ. బాపి దగ్ధశేషరపాదపజాలంబు, దియ్య మెసఁగ బ్రదుక రనియ్యవలయు
ననఘులార మీర రలస్మదీయ ప్రార్థ, నంబు పరఁగఁ జేకొరనంగ వలయు. 201
క. ఇదె వృక్షసముద్భవ యగు, మది రేక్షణ [7]నాప్సరసిఁ గురమారిక నిష్టిక్
వదలక పత్నిఁగఁ జేకొని, ముద మందుఁడు పాదపములరమోసము వాయన్.

---

1 'పాల్లు సెడ. 2 తండ్రియైన. 3 స్పతులనుసోషధీజాతంబు. 4 బాహువులు లేనియీచతుష్పదుల సెల్ల. 5 యెల్లవారలకు. 6 బతి ♦ విరించి ప్రజాళికి భీతుఁకోటికిం. 7 నాప్సరీకుమారిక' వ్రా.ప్ర.

వ. అని యి ట్లామంత్రణంబు సేసి మారిష యనుకన్యకను వారల కిచ్చి చంద్రుం
డు సనియె నప్పుడు. 203

క. వారలు పర్యాయంబున, నిరేజముఖిఁ వరించి నెఱి రమియింపఁ
ధీరుఁడు ప్రాచేతసుఁ డై, నారక దక్షుండు వుట్టె నవనజజసము డై. 204

క. ఎవ్వనిసంతానంబులు, నివ్వటిలెఁ వసుధ నెల్ల నెఱి నాదక్షుం
డివ్వలన జగము లన్నిటఁ, బ్రవ్వ జలము నిలిపినట్లు ప్రజఁ బుట్టించెన్. 205

ఉ. వారనివేడ్కతో దుహితృవత్సలదక్షుఁడు దక్షుఁ డాత్మలో
గోరి సృజించెఁ గొన్నిటి నరకుంఠితవీర్యముచేతఁ గొన్నిటిఁ
బోరన ఖేచరంబులను భూచరముఖ్యవనేచరంబులఁ
నీరచరవ్రజంబు రజనీచరజాలదివాచరంబులన్. 206

క. నరసురగరుగోరగకి, న్నరదానవయక్షపక్షినగవృక్షములం
దర మిడి సృష్టి యొనర్చెను, దిరముగ దక్షప్రజాపతి వితతకీర్తిన్. 207

క. బహువిధముల బహుముఖముల, బహురూపములైన ప్రజల బహులోకములఁ
బహుళముగఁ జేసి మదిలో, బహుమానము నొందఁడయ్యెఁ బ్రఖ్యాతముగన్.

తే. [1]ఆ ప్రజాసర్గబృంహితం బయినజగము
దక్షుఁ డీక్షించి మదిలోనఁ దాప మొంది
మతియు జననంబు నొందించుమతము రోసి
పరమపురుషుని నాశ్రయింపంగఁ దలఁచె. 209

వ. ఇట్లు దక్షప్రజాపతి ప్రజాసర్గంబు సాలక చింతించి మంతనంబున లక్ష్మీకాంతుని
సంతుష్టస్వాంతుం జేయువాఁ డై. 210

క. మోదంబై పరిదూషితి, ఖేదం బై శాబరీర్ధ్వకిలికించితదృ
గ్భేదంబై బహుసాఖ్యా, పాదం బై యొప్పవింధ్యపాదంబునకున్. 211

వ. ఇట్లు వింధ్యపాదంబున కరిగి యం దఘమర్షణం బనుతీర్థంబు సర్వదురితహరం
బయి యొప్పుదాని ననుసవనంబు సేవించి యతిఘోరం బైనతపంబు సేయుచు
హరిం బ్రసన్నుం జేసి హంసగుహ్యం బను స్తవరాజంబున ని ట్లని స్తుతియించె.

—◆ దక్షుఁడు స్తుతియించినహంసగుహ్యం బను స్తవరాజము. ◆—

తే. పరమునికి వందనము సేతుఁ బరిఢవించి
ము న్నవితథానుభూతికి మ్రొక్కికొందు
మెఱయ గుణములఁ [2]దేలునిమిత్తమాత్ర
బంధువై నట్టివానికిఁ బ్రణతి సేతు. 213

ఆ. తవిలి గుణులచేతఁ దత్త్వబుద్ధులచేత, నిగిడి కాన రానినెలవువాని
మొదలఁ దాన కలిగి ముక్తిమానావధి, రూపుఁజెందువానిఁ ప్రాపు గందు. 214

---

1 ఆంతి సర్గంబు బృంహిత ♦ మైనఁ జూచి, దక్షుఁ డెంతయు మదిలోన. 2 దెలుప నిమిత్త.

ఆ. ఎల్లతనువులందు నిర యొంది తనతోడఁ, బొంసుసేసినట్టిపొందుకాని
పొందుపొందలేఁడు పురుషుండు 1గుణము నా,గుణినిబోలునట్టిగుణి భజింతు.

ఉ. పూని మనంబునుం దనువు భూతములుఁ మఱి యింద్రియంబులుం
ప్రాణములుఁ వివేకగతిఁ బాయక యన్యముఁ దమ్ము నెమ్మెయిం
గానఁగనేర వాగుణనిగాయములం బరికించునట్టిస
ర్వానుగతుఁ సమస్తహితు నాదిమపూరుషు నాశ్రయించెదన్. 216

న. మఱియు 2ననేకవిధనామరూపనిరూప్యం బగుమనంబునకు దృష్టస్మృతులనాశం
బువలనఁ గలిగెడు నుపరామం బగుసమాధియందుఁ గేవలజ్ఞానస్వరూపంబునఁ
గోచునిర్మలప్రతీతిస్థానం బైనహంసస్వరూపికి నమస్కరింతుఁ దారువందు నతి
గూఢం బైనవీతిహోత్రుని బుద్ధిచేతం బ్రకాశంబు నొందించుభంగి బుద్ధి
మంతులు హృదంతరంబున సన్నివేశుం డయినపరమపురుషుని 3నాత్మశక్తి త్ర
యంబుచేతం దేజరిల్లఁ జేయుము రట్టిదేవుఁకు సకలమాయావిచ్ఛేదకం బయిన
నిర్వాణసుఖానుభవనంబునం గూడి యుచ్చరింపం గొలంది గావిశక్తి గలవిశ్వ
రూపుఁడు నాకుం బ్రసన్నుం డగుఁ గాక వాగ్బుద్ధీంద్రియప్రాణమానసంబులచేతఁ
జెప్పను నిట్టిదని నిరూపింపను నలవి గాక యెవ్వనిగుణాకారంబులు వర్ణిం
చెనవ్వఁడు నిర్గుణుండు సర్వంబు నెవ్వనినలన నుత్పన్నం బగు నెవ్వనివలన స్థితిం
బొందు నెవ్వనివలన లయం బగు నట్టిపరాపరంబులకుం బరమం బై యనన్యం
బై (ప్రా)క్ప్రసిద్ధం బై యదియ బ్రహ్మం బై యాదికారణం బై యున్నతత్వంబు
నాశ్రయింతు నెవ్వని ప్రభావంబు మాట లాడెడువారలకు నాడంబు సేయునార
లకు వినఁదస్థలంబు లగుచు నప్పటప్పటికి మోహంబు నొందించు చుండు నట్టి
యనంతగుణంబులు గలమహాత్మునకు నతిభక్తిం బ్రణామంబు సేయుదు న స్తి
నా స్తి యనువస్తుద్వయనిష్ఠలం గలిగి యొక్కటన యుండి విరుద్ధధర్మంబులుగఁ
గనంబడునుపాసనాశాస్త్రసాంఖ్యశాస్త్రంబులకు సమంబై వీక్షింపఁబడినపరమం
బు నాకు ననుకూలం బగుం గాక యెవ్వఁడు జగదనుగ్రహంబుకొఱకు జన్మ
కర్మంబులచేత నామరూపంబు లెఱుంగంబడ కుండియు నామరూపంబులు గలిగి
తేజరిల్లు నట్టియనంతుం డయినభగవంతుండు ప్రసన్నుం డగుం గాక యెవ్వండు
జనులకుఁ బురాకృతిజ్ఞానపదంబులచేత నంతర్గతుం డై మేదినిం గలుగుగంధాది
గుణంబుల నాశ్రయించినవాయువుభంగి మెలంగు చుండు నాపరమేశ్వరుండు
మదీయమనోరథంబు సఫలంబు సేయుం గాక యనుచు భక్తిపరవశుం డయి

---

1 'గుణకర్త, గుణముఁ బోలునట్టి. 2 నామరూపంబుల రూపవిధవంబునకు దృష్టిస్మృతిసం
ప్రమోషంబువఁన నేప్రకారంబునఁ బొందరాక తమంగులం గలసుజ్ఞానంబుచేత నేని యెఱుంగంబ
డుచుండు నట్టితేజోధామం బైనపరమహంసంబునకు నమస్కరింతు. 3 నాత్మశక్తు లైన నపద్ర
వ్యంబులచేత నశక్తిత్రయంబులచేతను దేజరిల్లు' వ్రా.ప్ర.

యుక్తివిశేషంబున స్తుతియించుచున్నదక్షునికి భక్తవత్సలుండైన శ్రీవత్సలాంఛనుండు ప్రాదుర్భావంబు నొందె నప్పుడు. 217

సీ. భర్మాచలేంద్రప్రపాతద్వయంబునఁ, గలిగిననీలంపుగను లనంగ
మొనసి తార్క్ష్యునియిరుగ్రమూఁపుపై నిడినట్టి,పదములకాంతులు గ పరిఢవింపఁ
జండదిజ్మండలగ్రహండాలకరముల, నైనడి నెనిమిదిగ్రకరము లమరఁ
జక్రకోదండాసిగ్రశంఖనందకపాశ,చర్మగదాదుల గ సరవిఁ బూని

ఆ. నల్లమేను మెఱయ గ సగుమొగం బలరంగఁ, జల్లచూపు విబుధగ్రసమితిఁ బ్రోవ
బసిఁడికాసెఁ బూని గ బహుభూషణకిరీట,కుండలములకాంతి గ మెండుకొనఁగ.

సీ. కుండలమణిదీప్తగండస్థలంబులు, పూర్ణేందురాగంబుఁ గ బొనుఁగుపఱుప
దివ్యకిరీటాంతగ్రదీప్తి లంబరరమా,సతికిఁ గౌసుంభవగ్రస్రంబు గాఁగ
వక్షస్థలంబుపై గ వనమాలమాలిక, శ్రీవత్సకౌస్తుభగ్రశ్రీల నొఱయ
సింగాద్రి బెనఁగొని గ నిలిచినవిద్యుల్లతలభాతిఁ గనకాంగగ్రదములు మెఱయ

ఆ. నఖిలలోకమోహగ్రనాకారయుక్తుఁ డై, నారదాదిమునులు గ సేరి భోగడఁ
గదిసి సురలు గొలువ గ గంధర్వకిన్నర,సిద్ధగానరవము గ సెవుల సలర. 219

క. సర్వేశుఁడు సర్వాత్ముఁడు, సర్వగతుం డచ్యుతుండు గ సర్వమయుం డై
సర్వంబుఁ జేరి కొలువఁగ, సర్వగుఁ డై దక్షునకుఁ బ్రగ్రసన్నుం డయ్యెన్. 220

వ. ఇట్లు ప్రసన్నుం డయినసర్వేశ్వరుని సర్వంకషంబును మహాశ్చర్యధుర్యంబును నయి తేజరిల్లుదివ్యరూపంబుఁ గాంచి భయంబును హర్షంబును విస్మయంబును జిత్తంబున ముప్పిరిగొని చొప్పు దప్పిపం డెప్పితి కప్పరపాటునం బుడమిపై నిడుసాగిలం బడి దండప్రణామంబు లాచరించి కరకమలంబులు మొగిడ్చి సెల యేఱులతోడ్తునఁ గొట్టువడి యిట్టట్టు బట్టుచాలక నిట్టవొడిచి మున్నీరు దన్ని నిలిచినపెన్నీరునుంబోలె సర్వాంగంబులుం దొంగలింప జిత్తంబు నాత్మాయత్తంబు సేసి పిక్కటిల్లినసంతోషంబుచేత భగవంతుం బలుకను నత్యంతమంగళసందోహోపాదకంబు లైనతన్మామంబు లుగ్గడింపను నతినిర్మలంబు లయినతదీయకర్మంబులు దడవను విబుధహర్షకరంబు లైనతత్పౌరుషంబులు వొగడను నాత్మీయమనోరథంబు వాక్కుర్వ్వనుం బోపక ప్రజాకాముం డై యూర కున్నప్రజాపతిం జూచి సర్వజీవదయాపరుండును సర్వసత్త్వహృదంతరస్థుండును సర్వజ్ఞుండునుం గావున నతనిభావంబు దెలిసి జగన్నాథుం డార్తపోషణంబు లైనభాషణంబుల ని ట్లనియె. 221

క. మెచ్చితిఁ బ్రాచేతస తప, మిచ్చట ఫలసిద్ధి యయ్యె గ ని ట్లతిభక్తిఁ
బొచ్చగుమద్భవవిభవము, నచ్చుపడం బొంద నెవ్వఁ డర్హుఁడు జగతిన్. 222

ఆ. తపము సాలు నింకఁ గ దగ భూతతతికి వి,భూతు లొనరుఁ గాక గ పొందుపడఁగ
నిదియ సుమ్ము మాకుగ్రనిచ్చలోఁ గలకోర్కి, పొసఁగ నీదువలనఁగ్రబొందుపడియె.

వ. వినుము బ్రహ్మయు భర్గుండును బ్రజాపతులును మనువులును నింద్రులును నిఖల భూతంబులకు భూతిహేతువు లయినమదభ్యుదయవిభవంబులు మఱియు నాకు (యమనియమాదినహితసంధ్యావందనాదిరూపం బగుతపంబు [1]హృదయంబు సాంగజపవద్ధ్యానరూపం బగువిద్య శరీరంబు ధ్యానాదివిషయపుంవ్యాపారం బు గా నుండుభావనాదిశబ్దనాచ్యం బగుక్రియ యాకృతి క్రతుజాతంబు లం గంబులు ధర్మం బాత్మ దేవతలు ప్రాణంబులు నిగమంబు మత్స్వరూపంబు (జగదుత్పత్తికి నాధియందు నే నొక్కండన తేజరిల్లు చుంటి) బహిరంతరంబుల (వే ఱొక్కటి) లేక (సుషుప్తివస్థయందు) సర్వంబు [2]లీనం బగుటంజేసి సం జ్ఞామాత్రుండును నవ్యక్తుండునుగా నుండుజీవునిభంగి నొక్కండన యుండుదు ననంతుండ నై యనంతగుణంబులు గలమాయాగుణంబువలన గుణవిగ్రహం బ గు బ్రహ్మాండంబును నయోనిజుండ స్వయంభునగు బ్రహ్మయును నుదయించిరి మదీయమీర్ష్యపబృహితుం డగు మహాదేవుం డగునా బ్రహ్మ యసమంజసునుం బోలె సకృత్కార్ష్ణ్యన్యమూనమనస్కుం డయి సృజింప నుద్యమించుతఱి దపంబా చరింపు మని నాచేత బోధితుం డై ఘోరం బైనతపం బాచరించి తోలుత సృష్టి కర్తృత్వంబు నహించినమిమ్ము సృజియించె నంతఁ బంచజన ప్రజాపతినూజ యగునసిక్ని యనుపేగిట వినుతి నొందియున్నయిక్కన్యకను నీ కిచ్చితి దీనిం బత్నిగా గైకొని మిథునవ్యవాయధర్మంబు గలవాఁడ వై మిథునవ్యవాయధర్మం బు గలయీనాతియందుఁ బ్రజాసర్గంబు నతివిపులంబుగఁ గావింపం గలవాఁడవు మఱియు నీకుఁ బిదప నిక్రమంబున నిఖల ప్రజలును మన్మాయామోహితులయి మిథునవ్యవాయధర్మంబునఁ బ్రజావృద్ధి నొందించి మదారాధనపరులై యుండఁ గలవా రని పలికి విశ్వభావనుం డైనహరి స్వప్నోపలబ్ధార్థంబునుంబోలె నంత ర్ధానంబు నొందె నప్పుడు దక్షుండు విష్ణుమాయోపబృంహితుం డై (పాంచజని యసిక్నియందు హర్యశ్వసంజ్ఞల (వినుతిఁ జెందిరి యున్నయయుతసంఖ్యపరి

---

1. ‘బ్రహ్మంబు శరీరంబు క్రియ యాకృతి. 2 ‘నేన నై యుండుదు నవ్యక్తంబు సంజ్ఞామాత్రం బు గలిగి యొయ్యుక సాలక నిద్రించువానిభంగి విశ్వంబువలన నేమియు బహిరంతరంబులు లేక యుం డుదు ననంతుండ నైయనంతగుణంబులు గలనాగుణంబువలన గుణవిగ్రహంబుపుట్టె నావిగ్రహంబువల న నాధ్యుండై స్వయంభు వైనయజుం డయ్యె మదీయమీర్ష్యపబృంహితుం డైమహాదేవుం డైక్యసర్గక ర్మంబులయం దుగ్యుక్తుం డై యఖిలంబును నన్నుఁ గాఁ దలంచె దారుణం బైనతపంబువలన నా కిట్ట మతంబుగాఁ జేసి నవబ్రహ్మలై నమమ్ము నేవిధిఁబ్రభువై సృజించెనట్టిపంచజనప్రజాపతికిదుహితయైన యసిక్ని యనంబడునిక్కన్యక నిచ్చితి దీనిం బత్నిగాఁ గైకొని మిథునవ్యవాయకర్మంబు గలిగి ప్రజాస ర్గంబు గావింపుము మిథునవ్యవాయధర్మిణియందు భూతసంఘంబులు గలిగింప నిశ్చయించిననీవలన నుత్ప న్నం బైనప్రజ లెల్లను మిథునీభూయంబు లై మదీయమాయచేతం బుట్టుచు మత్సేవాపరు లగుదురు గాక యని పలికి విశ్వభావనుం డైనహరి' ఇ.ప్ర.

గణితు లైనపుత్రులం దశసహస్రంబులఁ బుట్టించె నప్పు డాధర్మశీలు లైన దాక్షాయణులు పితృనిర్దేశంబునం బ్రజాసర్గంబుకొఱకుఁ దపంబు సేయువా రై పశ్చిమదిశకుం జని యచ్చట నారాయణసర స్సనంబరఁగుతీర్థరాజం బైసిం ధుసముద్రసంగమంబున నొప్పుచుండి సమ స్తదేవమునిసిద్ధగణసేవితం బై దర్శన స్పర్శనాలోకనమాత్రంబున నిర్ధూతకల్మషులను నిశ్చలధర్మపరులను నిర్మలచిత్తు లనుం జేయు చున్నయప్పుణ్యతీర్థంబున నవగాహనంబు సేసి నిర్మలాంతరంగు లై పరమహంసధర్మంబునందునుత్పన్నమతు లై ప్రజాసర్గంబుకొఱకుఁ దండ్రియను మతంబున నుగ్రతపంబు సేయుచుండ నారికడకు నారదుండు వచ్చి యిట్లనియె.

సీ. మీ రతిమూఢులు గ మీఁదటిగతి గాన, రెన్నంగఁ బసిబిడ్డ గ లన్నలార
పుడమి దా నిం తని గ కడఁ బరికింపరు, ప్రజలఁ బుట్టింప నే గ ప్రతిభ గలదు
అట్లైన నొక్కమగ హాత్ముఁడు పురుషుండు, బహురూపములు గల గ భామయొకఁ తె
[1]పుంశ్చలి గ ర్తంబుఁ గ బురణింప నుభయ ప్రవాహంబు గలనది గ వఅలఁ గదల

ఆ. నంచ యొకటి యిరువగ్గ దై దింటిమహిమలఁ, గలిగి యుండు తెరువు గ గాన రాక
నజ్రనిబిడ మగుచు గ వరుసఁ దనంతన, తిరుగుఁ [2]గాష్ఠబిలము గ జేటపడఁగ.

క. వినుఁ డందుల ననురూపము, నను వొందఁగ నెఱుఁగ కాత్మ గ నాత్మగురూ క్తిం
గొనసాగించెద మను మి, మ్మన నేమియు లేదు మూఢు గ లని తెలిసి తగన్.226

వ. అని నారదుండు బోధించిన హర్యశ్వులు సహజబుద్ధిచేత నారదవాక్యంబులఁ దమలో ని ట్లని వితర్కించిరి. 227

తే. సారిది క్షేత్రజ్ఞుఁ డన నతి గ సూక్ష్మబుద్ధి, నరయ నజ్ఞానబంధనం గ బగుచు లింగ
దేహ మన నెద్ది గల దది గ దెలియకున్నఁ, గలఁ దెమోక్షంబుదుష్కర్మ గ శములచేత.

తే. కలఁడుజగ దేకసన్నుత గ కారణుండు, స్వామిభగవంతుఁడథవుండు గ స్వాశ్రయుండు
పరముఁడాతనిఁ, జూడక గ బ్రహ్మకైనఁ, గలుగునేము క్తిపదముదుగ ష్కర్మగతుల.

ఆ. పురుషుఁ డెట్టు లేనిఁ గ బూని బిలస్వర్గ, గతుఁడుఁబోలె వ ర్త గ కంబు మాను
నట్టిబ్రహ్మ మెఱుఁగ నయ్యకు స్వరోభ్గ, కర్మగతుల నేమి గ గానఁబడును.230

శా. తన్నిష్ఠాగతి లేనివానికి నసగ్గ త్కర్మ ప్రచారంబుచే
ము న్నే మయ్యెడి నాత్మబుద్ధిగుణసగ్గ మోహంబునం దోచుచుఁ
వన్నెల్ వెట్టుక వింతభోగులతఱిఁ గ వర్తించుదార్గుణ్యసం
పన్నశ్రీయునుబోలె నెల్ల గతులం గ బ్ఖ్యాత మై యుండఁగన్. 231

సీ. అను వొంద సృష్టి నగ్గ వ్యయముగఁ జేయుచుఁ, బ్రచుర ప్రవాహసంగ పతిత మైన
నెఱయఁ గూలం బనుగ నిర్గమస్థానంబు,నందు వేగము గలగ క్రందుమాయఁ
[3]గదలి యహంకార గ తివశంబునఁ జాల, వివశుఁ డై బోధకు గ విపరి యైన
వానికి నీరీతి గ వలవంత కర్మప్ర, చారంబులను మీఁదఁ గ జక్క నైన

---

1. పుంశ్చలీభర్తయు...వఅలుగడల. 2. కాష్ఠబిలము. 3 గడఁగి.....విముఖుఁడైనవానికి.

ఆ. జన్మమరణముఖ్యజాడ్యంబుతోఁ బాసి, నిఖలసౌఖ్యపదవి జెనసి కమ్ర
మార్గ మైనయట్టిమహనీయధామంబుఁ, జిత్తమార నెట్లు జేరఁ గలఁడు.

తే. దానిసంసర్గగుణములు దప్పి నడచు,కుచ్చితపుభార్యఁ జేకొన్నకుమతివోలెఁ
దివిరి సుఖదుఃఖములఁ గూడి తిరిగి జీవ,రూప మెఱుఁగనివారికిఁ బ్రాపు గలఁడె.

మత్తకోకిలము. పంచవింశతితత్త్వరాశి కపారదర్శన మయ్యెఁ దాఁ
గొంచె మై పురుషుండు తత్త్వముఁ గోరి పట్టఁగ నేరకే
మంచుఁ గించుఁ దలంచు[1]నార మమార్గకర్మము సేయఁగా
మంచిలోకము వారి కేటికి మానుగా సమకూరెడిన్. 234

క. బంధానుమోక్షణక్రమ, సంధానై శ్వర్యధుర్యశాస్త్రసమగ్ర
గ్రంథంబు మాను చిద్రూ,పాంధునకును గర్మగతుల సగునే శుభముల్.

మత్తకోకిలము. చూడ నీజగ మంతయుఁ వెసఁ జుట్టి పట్టుక లీల నే
జోడు లేక రయంబునం [2]గుడిసుట్టునట్టిస్వతంత్రముం
గూడి యుండినకాలచక్రముఁ గోరి చూడనివారి కే
మాడఁ గల్గును గర్మసంగతిఁ జారుమోక్షపదం బిలన్. 236

ఆ. జన్మహేతు వైనజనకుని ద్వేషంబు, తనకుఁ జేయ రాని దనుచుఁ దెలిసి
గుణమయప్రవృత్తి ఘోరాధ్వనిశ్వాస,నిరతుఁ డగుచుఁ జేయనేరఁ డితఁడు.

వ. అని తమలో విచారించి యూకుమారు లప్పుడు. 238

సీ. విన్నవయ్య భూపాల మునివరేణ్యునిమాట, లనుమొందఁ దలపోసి వినయమలర
వెలగొని యతనికి నందనంబు లొనర్చి, తిరిగి యెన్నఁడు రానితెరువు వట్టి
చయ్యన నేగిరి [3]సహజస్వబ్రహ్మ, మయ మైనపంకజనయనుపాద
పద్మమరందంబు పానంబు సేయుచు, మత్తిల్లి నిలిచినమానసాళి

ఆ. పరిణమింప విష్ణుఁ బొడుచుఁ దత్క్షణ, సరణి మ్రోయుమహతి సంఘటించి
నారదుండు గుణవిశారదుం డెందేనిఁ, జనియెఁ దన్ను జగము సన్నుతింప.

క. అప్పుడు దత్పుండు దనయులు, దప్పి మహోపధము గనుటఁ దగ నారదుఁడే
చెప్పినఁ గప్పినశోకము, ముప్పిరిగొని చిత్తవృత్తి మారింపోవన్. 240

చ. అడలుచు నున్న వచ్చి కమలాసనుఁ డూఱడిలంగఁ బల్కి ముఖ్
పడిసినలీలఁ బుత్రుల నపారగుణాఢ్యులఁ గాంచు చున్న నా
[4]పడఁతుకయందుఁ బల్వురను బన్నుగఁ దాశబళాశ్వసంజ్ఞలన్
బెడఁ గగువారిఁ బుణ్యములఁ బేర్చినవారి సహస్రసంఖ్యలన్. 241

క. పుట్టించిన జనకునిమదిఁ, బుట్టినతెలఁ పెఱిఁగి వారు పూనికఁ బ్రజలం
బుట్టించువ్రతముఁ గైకొని, గట్టిగఁ దప మాచరింపఁ గాఁ జనిరి వెసన్. 242

---

1 'వాఁడు కదధ్వకర్మము' అ.ప్ర. 2 'సుడిసుట్టు. 3 'సహజస్వర్బ్రహ్మ, భాసితికాశేయ వాసు పాద. 4 'పడఁతుకవల్ల ఁ గ్రమ్మఱను బల్వురఁ దా శబళాశ్వసంజ్ఞులన్' వ్రా.ప్ర.

వ. ఇట్లు శబళాశ్వులు ప్రజాసర్గంబుకొఱకుఁ దండ్రిపంపునం దపంబు సేయువారై యేతీర్థంబు తీర్థరాజం బై సకలతీర్థఫలంబుల నాలోకనమాత్రంబున ననుగ్రహించుచు సకలపాపంబుల నిగ్రహించు నేతీర్థప్రభావంబున నగ్నిజన్ములు ఫల సిద్ధిం బొందుదు రట్టినారాయణసర స్సనుపుణ్యతీర్థంబునకుం జని తదుపస్పర్శమాత్రంబున నిర్ధూత[1]మలాశయు లై. 243

శా. బ్రహ్మేంద్రాదులు నంద నేరనిపరబ్రహ్మంబుఁ జింతించుచుఁ
బ్రహ్మానందముఁ బొంది జిహ్వికలపై బ్రహ్మణ్యమంత్రంబులఁ
బ్రహ్మలోకనవాంఛతో నిలుపుచుఁ బ్రహ్మం బితం డించు ముఁ
బ్రహ్మజ్ఞానగురుఁ హరిం [2]దపమునం బాటించి రబ్జాలకుల్. 244

సీ. ఏకపాదాంగుష్ఠ మిలమీఁది నవరించి, నిశ్చలకాయు లై నిక్కి నిలిచి
కరములు గీలించి సరవి మీఁదికి నెత్తి, గుఱుతుగాఁ బెనుబయల్ గుట్టి పట్టి
నిడివిగాఁ గూర మై నిగిడిసచూడ్కులఁ, గడుఁదీవ్రభానునిఁ బొడిచి పట్టి
వడిఁగొంతకాలంబు వాయుపు భక్షించి, యంతినుండియు నిరాహారు లగుచు

ఆ. సకలలోకములకు సంహారకరమును, బేర్చి దేవతలకు భీతికరముఁ
గాఁగ ఘోరతపముఁ గావింపఁ దొడఁగిరి. మహితచిత్తు లక్కుమారవరులు. 245

—నారదుఁడు శబళాశ్వులకు నివృత్తిమార్గంబు నుపదేశించుట.—

వ. ఇట్లతిభయంకరం బైనతపంబు సేయుచు నెడతెగక భగవన్మంత్రంబులు నోఁపుచుఁ బ్రజాసర్గకాము లై యున్నయచ్చిన్ని బాలురకడకు నారదుండు ననుదంచి పూర్వవిధంబునఁ బలుకుచు నిట్లనియె భ్రాతృవత్సలులై యున్నమీరలు వేదాంతసారం బొలుకుచున్ననావచనంబు లాదరించి తోఁబుట్టువులు సనినమార్గంబునఁ జనుం డెవ్వఁ డేని దనయగ్రజులు సన్నమార్గంబునం దానునుం దప్పక వర్తించె నేని నట్టినానిని విశేషధర్మం బెఱింగినవాఁ డంచు సతతంబును బుణ్యబంధుపు లై సదేవతలం గూడి సుఖం బుండుఁ డని పల్కి నారదుండు సనియె వారలును సర్వకర్మంబులయందు నిర్మోహితు లై పరమపదంబునకు నాస్పదంబు లయిన దేవర్షివాక్యంబుల నాశ్రయించి. 246

ఉ. అప్పుడు లజ్జతోడ శబళాశ్వులు పూర్వజు లేగినట్టియా
చొప్పున నెన్నఁడుం దిరిగి చూడనితోవ విశేషపద్ధతిం
దప్పక పోయిరయ్య గుణధాములు నేఁడును మళ్ల రేమి నే
జెప్పెదఁ గాక రాక కడగేరినరాత్రులఁ బోలి భూవరా. 247

క. దక్షుని కాకాలంబున, లక్షిత మై యుండెఁ బెక్కులాగుల నుత్పా
తక్షోభంబులు వానికి, రూక్షవ్యధ నొంది యాపురుషనాశంబున్. 248

---

1 కల్మషు లై. 2 దలఁపులం. 3 బొందుగా భానుని. 4. బంధుం డై దేవతలం గూడి సుఖం బుండు నని పల్కి.

క. నారదకృతి మని యెఱిఁగి మ,హారోషముతోడ నేఁగి హ యూతనిఁ గని దుఃఖాహూఢచిత్తుఁ డై మది, నూఱడిలం దెరువు లేక హ యుగ్రుం డగుచున్. 249

ఆ. మోము జేవుఱింప హ ముడివడ బొమ్మలు, చూపు వెంట మంట హ సుడి గొనంగఁ
బెదవు లదరఁ బండ్లుహ పెటపెటఁగొఱుకుచు, దక్షుఁ డుగ్రహించి హ తపసిఁ బలికె.

చ. నెఱయఁగ సాధురూపమున హ నీ వతిబాలుర కాత్మజాలికిం
గఱుకున భిక్షుమార్గ మగుహ కందువ సెప్పితి వేల ధూర్తవై
మఱుఁగక యుండ వచ్చునె కుహ మారుల 1నిదురితిం బు వొంద ని
న్నొఱలఁగఁ ద్రోతు నాదుసమహ దోగ్రమహాగ్రహాశపవహ్నులన్. 251

దక్షుండు నారదుని శపియించి ప్రజాసర్గం బొనరించుట.

వ. అది యెట్లం టేని దేవర్షిపితృభూణంబులు దీర్పక 2మీమాంసితకర్మంబులు గల బాలురకు బుద్ధిఁ జెఱిచి నారలకు నుభయలోకంబుల శ్రేయోహాని నొనర్చితి విట్టిపాపంబున భాగవతోత్తములలో లజ్జాహీనుండ వై యశోహానిఁ బొంది చరింతువు గాక సకలభూతంబులును గ్రహంబులును దారకంబులును నిన్నిందఁజేసి పట్టునఁ గలహంకారి వని తలంపుదురు గాక యతికుతూహలంబున నిచేతి స్నేహపాశనికృంతనం బై సమిత్రభేదంబై కాని తెరుపశమనంబు గా కుండెడు నింతనుండియుఁ బురుషుండు విషయతీక్ష్ణత్వంబు లనుభవింపక కాని తెలియకుండెడు జ్ఞానంబు తనంతనె కాని యొరులచే బోధింపంబడి తెలియరాకుండెడి నిరంతరంబును జరియించు నీకు నేలోకంబునను నునికిపట్టు లేకుండుం గాక యని నిర్దయుండై శాపం బిచ్చె నంతి నారదుండు తత్కోపవాక్యంబుల కలుగక యట్ల కాకని

1 కీ దురితంబు నేఁడు నిన్నురులఁగఁ ద్రోతు. ఇందులకు 'మీమాంసితకర్మణాం। విమూఢత్వేయసఃపాపలోకయో రుభయోః కృతః॥ ఏవం త్వం నిరనుక్రోశో బాలానామతిబీభ్దేశ। పార్షదమధ్యే చరసి యశోహానిరపత్రపః॥ననుభాగవతానిత్యం భూతానుగ్రహకాతరాః। ఋతేత్వాం సౌహృదఘ్నం వై వైరంకర మవైరిణామ్॥ నేత్థంపుంసో విరాగస్త్వత్వయాకేవలినా మృషా। మన్యసే యదగ్రపశమం స్నేహపాశనికృంతనం॥ నానుభూయ నజానాతి పుమాఁ విషయతీక్ష్ణతాం। నిర్విద్యేతస్వయంతస్మా న్నతథాభిన్నధీఃపరైః॥ అని మూలము. ఇందు 'ననుభాగవతా నిత్యంభూతానుగ్రహకాతరాః' అనుటకు ఁనను...భూతానుగ్రహతారకాః' అని పారము గ్రహించి కవి తెనిఁగించియుండుననితోఁ జెడిని. ఇది యట్లుండ నచ్చుప్రతులందు కర్మవిచారంబు సేయనిబాలురమనంబులకు నైహికేచ్ఛలయందు నైరాశ్యంబు గలుగం జేసి నివృత్తిమార్గం బుపదేశించి వారలకు నుభయలోకములయందుఁ జెడఁగల శ్రేయోహాని నొనర్చితి విట్టిపాతకంబున భాగవతోత్తములతో లజ్జాహీనుండ వై యశోహానిం బొంది చరింపుదుగాక నిరపరాధులై వైరంబు లేనివారిపట్ల ద్రోహకృత్యం బొనర్చిననీవుదప్పఁ దక్కినభాగవతోత్తములు సకలభూతానుగ్రహపరవశులుగావున నిరంతరంబును లోకసంచారులైననీకు' అని యున్నది. ఈపాఠమున 'భూతానుగ్రహతారకాః' అనుదాననిసరిగాఁ దెనిఁగించుటయొకటితప్ప మూలములోఁ దక్కిన 'మన్యసేయదుపశమమ్' ఇత్యాదిపారమునకుఁ దెనుఁగు గానిపింపదు. వ్రాతప్రతులం దిందులకుఁ దెనుఁగు గానిపించెడిని గాన యదియొ గ్రంథమునఁ జేర్పఁబడియె.

సమ్మతించి చనియె నిట్టిశాంతభావం బెవ్వనివలనం గలుగు నతండు సర్వాతీతుం డయినసర్వేశ్వరుం డనంబడు మఱియు దక్షుండు దనమనోరథంబు విఫలం బగుటంజేసి యతిదుఃఖితమనస్కుం డై పొగులు చున్నఁ బితామహుండు ననుదెంచి మతియుఁ బ్రజాసర్గోపాయం బెటుఁగించిన నా ప్రజాపతి ప్రియభామ యైనయసిక్ని యందుఁ బితృవత్సల లై నకూఁతుల నఱువదుం డ్రం బుట్టించి వారిలో ధర్మునకుం బదువురను గశ్యపునకుం బదుమువ్వురను జంద్రునకు నిరువదేడ్వురను భూతున కు నాంగిరసునకుఁ గృశాశ్వునకు నిద్దఱేసిచొప్పున నార్వురను దార్క్ష్యుం డను నామాంతరంబుఁ దాల్చినకశ్యపు) నకు (మరలఁ గడమ)నలువురను నీక్రమం బున నిచ్చె వారినామంబు లాకర్ణింపుము. 252

ఆ. ఎట్టిపుణ్యవతులొ యీఁచేడియలు సెప్ప, సవతు లేనియట్టిసవతు లయ్యుఁ
గడుపు వడసి రెట్టికడుపునఁ బుట్టిరో, కడిఁది త్రిజగమెల్లఁ గడుపు గాఁగ.253

వ. వార లెవ్వరనిన భానువు లంబయుఁగకుప్ప జామియు విశ్వయు సాధ్యయు మరుత్వతియు వసువు ముహూర్తయు సంకల్పయు ననంబడుగుఱు ధర్మునకుఁ బత్నులై కొడుకులం బడసిరి వార లెవ్వరంటెనిభానువునకు 1వేదబుషభుండువుట్టెనతనికినింద్రసేనుండుదయించె లంబకు విద్యోతుండు గలిగె నతనికి స్తనయిత్నువు లనువారు పుట్టిరి కకుబ్దేవికి సంకుటుండు పుట్టె సంకుటునకుం గీటకుండు పుట్టుఁ గీటకునకు దుర్గాభిమానిను లయిన దేవతలు జన్మించిరి జామిదేవికి 2దుర్గభూముల కధిష్ఠానదేవతలు జనియించిరి వారికి స్వర్గుండును సుండియు జన్మించిరి విశ్వ యనుదానికి విశ్వేదేవగణంబు జనియించె వార లపుత్రకు లనంబరఁగిరి సాధ్య యనుదానికి సాధ్యగణంబులు పుట్టె వానికి నర్థసిద్ధి యనువాఁడు పుట్టె మరుత్వతి యనుదానికి మరుత్వంతుండు జయంతుం డనువార లుదయించి రందు జయంతుండు వాసుదేవాంశజుం డై సయుపేంద్రుం డనం బడి వినుతి నొందె ముహూర్త యనుదానికి సకలభూతంబులకు నాయూకాలంబులం గలిగెడు నాయూఫలాఫలంబుల నిచ్చుముహూర్తికు లనియెడుదేవగణంబులు పుట్టిరి సంకల్ప యనుదానికి సంకల్పుం డుదయించె నాసంకల్పునకుఁ గాముండు జనియించె వసు వనుదానికి ద్రోణుండును ప్రాణుండును ధ్రువుండును నర్కుండును నగ్నియు దోషుండును వస్తువును విభావసువును సన నెనిమండ్రు వసువు లుదయంబు నొంది రందు ద్రోణునకు నభిమతి యనుభార్యయందు హర్ష శోక భయాదులు పుట్టిరి ప్రాణునకు భార్య యైన యూర్జస్వతియందు సహుండును నాయువును బురోజవుండును ననువారు గలిగిరి

---

1 వేదుండును బుషభుండును నింద్రసేనుండు ననుమువ్వురు పుట్టిరి. ఇందులకు 'భానోస్తు వేద బుషభ ఇంద్రసేన స్తతోనృప' అనుమూలమును 'భానోస్తు వేదో బుషభ, ఇంద్రసేన స్తతోనృప' అని గ్రహించి కవి తెనిఁగించె నని తోఁచుచున్నది. 2 దుర్గంబులు పుట్టె.

ధ్రువునకు భార్య యగుధరణియందు [1]వివిధంబు లగుపురంబులుపుట్టె నర్కునికి భార్య యగువాసనయందుఁ దర్వాదు లుదయించి రగ్నికి భార్య యైనవసుధార యందు ద్రవిణాదులు పుట్టిరి మఱియుఁ గృత్తికలకు స్కందుండు (గలిగె నా స్కందునకు) విశాఖాదు లుదయించిరి దోషునకు శర్వరి యనుభార్యయందు హరి కళ శింశుమారుం డుదయించె వస్తువునకు నాంగిరసయందు విశ్వకర్మ యనుశిల్పా చార్యుం డుదయం బందె నావిశ్వకర్మకు నాకృతి యనుసతియందుఁ జాక్షుషుం డనుమనువు జనియించె నామనువువలన విశ్వులు సాధ్య లనువారలు పుట్టిరి విభానసునకు నుష యనుభార్యయందు వ్యుష్టియు రోచియు నాతపుండును జనించి రందు నాతపునికిఁ బంచయామం డనుదివసాభిమానదేవత జనియించె శంక రాంశజుం డయినభూతునకు సురూప యనుభార్యయందుఁ గోట్లసంఖ్య లైనరుద్ర గణంబు లుదయించిరి మఱియు రైవతుండు నజుండు భవుండు భీముండు వా ముండు నుగ్రుండువృషాకపియు నజైకపాత్తు నహిర్బుధ్న్యుండు బహురూపుండు మహాంతుండు ననువారలును రుద్రపారిషదులును నతిభయంకరు లయినప్రేతు లును వినాయకులును బుట్టిరంగిరసుం డనుప్రజాపతికి స్వధ యనుభార్యయందుఁ బిత్రృగణంబులు పుట్టిరి సతి యనుభార్యకు నథర్వవేదాభిమానిదేవతలు పుట్టిరి కృశాశ్వునకు నర్చి యనుభార్యయందు ధూమ్రకేశుం డనుపుత్రుం డుదయించె వేదశిరునకు ధిషణ యనుభార్యయందు దేవలుండును వయునుండును మనువునుం బుట్టిరి తార్క్ష్యునకు వినత కద్రువ పతంగి యామిని యసనలువురు భార్య లందుఁ బతంగికిఁ బక్షులు పుట్టె యామినికి శలభంబులు పుట్టె వినతకు సాఙ్కోత్కరించిన యజ్ఞాధిపతికి వాహనం బయినగరుడుండును సూర్యునకు సారథి యైనయనూరుం డును జనియించిరి కద్రువకుఁ బెక్కు తెఱంగు లగుభుజంగమంబులు పుట్టెఁ జంద్ర నకుఁ గృత్తికాదినక్షత్రంబులుభార్య లైనను నారలయందుఁ జంద్రుండు గోహాణి యందు మాత్రము మోహితుం డగుటం జేసి దక్షశాపంబున క్షయగ్రస్తుం డై సంతానంబు వడయ నేరఁ డయ్యె నంత దక్షప్రసాదంబున క్షయపీడితంబు లగుపోడశకళల మరలం బొందె మఱియును. 254

సీ. కామిత్ప్రసుం డైనగ్రకశ్యపుకొఁగిట, ముచ్చట దీర్ప రేగ్రముద్రాండ్ర
రఖిలలోకములకు గ్రనవ్య లై జగ మెల్ల, బూజింప నుందు రేగ్రపువ్వుఁబోండ్లు
బలియు రై పుత్రులుగ్రపౌత్రులు త్రిజగంబు, లేలంగఁ జూతు రేగ్రయిందుముఖులు
ముంగొంగుపసిఁడి యై గ్రమూల్లుపుణ్యాంబుల, విఱ్ఱివీఁగుదు రెట్టిగ్రవింతరాండ్రు

తే. వారి కలగంపకడుపుల గ్ర [2]నేరుపఱుప, నరిది బిడ్డలఁ బడసినగ్రబిరుదుసతుల
నామములుననన్వయంబులుగ్రనేమనంబు, పూనఁ జెప్పందు వినవయ్యగ్రమానవేంద్ర.

---

1 'ఇందులకు ధరణీహ్యసూతవివిధాః పురాణ'అని మూలము. పురాణ = పురాణి' అనివ్యాఖ్యానము. దీనికి 'వివిధులగు పురుషు లనువారు. జనించిరి' అని ఆ.ప్ర. 2 'ఏరుపఱుచు' అని యీకవిప్రయోగము.

తరలము. [1]అదితియుఁ దితి గాష్ఠయుఁ దను గ్రవ్యయ్యరిష్టయుఁ దామ్రయు
న్నదనఁ గ్రోధవశాఖ్యయుఁ సురగ్రసాఖ్యయుఁ సురభిఁ మునిఁ
మొదలుగాఁ దిమియు న్నిశాఖ్య సుగ్రముఖ్య యాసర మాదిగా
ముదిత లెన్నఁగఁ గన్నసంతతి గ్ర ముజ్జగంబుల భూవరా. 256

సీ. చాలంగఁ దిమికిని గ్రజలచరంబులు పుట్టె, [2]శ్వాపదంబులు పుట్టె గ్ర సరిమయందు
సురభికి మహిషాదిగ్రసురభులు జనియించెఁ, దామ్రకు శ్యేనగృధ్రములు గలిగె
మునికి నప్సరసలగ్రమోఁకలు జనియించె, నిళ గనె భూరుహగ్రములను గ్రోధ
[3]వశ కుద్యవిల్లె దుగ్రర్వారసర్పంబులు, సరి యాతుధానులు గ్ర సురస కరయు

తే. నుప్పతిల్లిరి గంధర్వగ్రలొక్క మొగి న,రిష్టకు సుతుల్ దనువునకుఁగ్ర దిదశరిపులు
పదియునెనమండ్రు నైనట్టిగ్రవిదితబలులు, వారినామాన్వయంబులఁగ్రోరవినుము.

వ. ద్విమూర్ధుండును శంబరుండును నరిష్టుండును హయగ్రీవుండును విభావసుండును
నయోముఖుండును శంకుశిరుండును స్వర్భానుండును గపిలుండును నరుణియుఁ బు
లోముండును నృషపర్వుండును నేకచక్రుండును ననుతాపకుండును ధూమ్రకే
శుండును విరూపాక్షుండును దుర్జయుం డగువిప్రచిత్తియు ననువారలు నీరలలో
న స్వర్భానునకు సుప్రభ యనుకన్యక పుట్టె దాని నముచి వివాహంబయ్యె వృష
పర్వునకు శర్మిష్ఠ యనుకూఁతురు పుట్టె దాని నహుషపుత్రుం డైనయయాతి
పెండ్లి యయ్యె వైశ్వానరునకు నుపదానవి హయశిరస పులోమ కాలక యను
నలువురుపుత్రిక లుదయించి రందు నుపదానవి హిరణ్యాక్షునకుం బత్ని యయ్యె
హయశిరసను గ్రతువు వివాహం బయ్యె పులోమకాలక లనునిరువురను గశ్యప
ప్రజాపతి చతుర్ముఖనివాక్యంబునఁ గైకొనియె నాయిరువురకును సమరకోవిదు
లయినదానవులు పౌలోమకాలకేయు లనం బుట్టిరి మఱియు నాయిరువురకు నఱు
వదివేలరాక్షసులు జన్మించిరి వారు యజ్ఞకర్మంబులకు విఘాతుకు లై వర్తింప
వారి నింద్రునకుం బ్రియంబుగా నీపితామహుం డగునర్జనుండు వధించె మఱి
యు విప్రచిత్తి సింహిక యనుదానియందు రాహు ప్రముఖంబుగాఁ గలకేతుశ
తంబును బడసె వారలు గ్రహత్వంబుఁ గైకొనిరి మఱియుం బురాణపురుషుం
డైనశ్రీమన్నారాయణుండు దనయంశంబునఁ బరమభాగ్యవతి యయినయదితి
గర్భంబున నుదయించె నాయదితివంశంబునువిదితంబుగా వినిపించెద సావధానుం

---

1 ఈతరలమునకు మాఱుగా 'అదితియు దితియుఁ గాష్ఠయు నరిష్టయు సారసయు నిళయు
మునియుఁ గ్రోధవశయుఁ దామ్రయు సురభియు సరమయుననఁ బదుముప్వురు గల రందు'అని వచ
నమే వ్రాతప్రతులఁ గానిపించెడి. 2 'మఱి శ్వాపదులు సరమకును బ్రజలు' అ.ప్ర. 3 'వశకు సర్ప
ములు దుర్వారాసురులు సార,సకును గంధర్వులు సతి కరిష్ట, కలరుఁ గాష్టకుఁ బంచశఫాదు లుద్భ,
వించెఁ ద్రిదశారివర్గ మావిర్భవించె, దనువు కఱువదియొక్కరుదారబలులు' వ్రా.ప్ర. ఇందు 'అఱు
వదియొక్కఱు' అనుటకు 'సుతాదనో శేకషష్టిఃʼ అని మూలము.

డవయి వినుము వివస్వంతుండును నర్యముండును భూషుండును ద్వష్టయు సవిత యు భగుండును ధాతయు విధాతయు నరుణుండును మిత్రుండును శక్రుండును నురుక్రముండును ననుమనువులు జన్మించి రందు వివస్వంతునకు శ్రాద్ధదేవుం డనుమనువు సంజ్ఞాదేవియందు నుదయించె మఱియు యముండు యమియు ననునిగువుగు మిథునంబుగా నుదయంబు నొందిరి వెండియు నాసంజ్ఞాదేవి బడబాస్వరూపంబు నొంది యశ్వినీదేవతలం గనియె ఛాయాదేవియందు శనైశ్చరుండును సావర్ణి యనుమనువును దపతి యనుకన్యయుం బుట్టి రాతపతిని సంవరణుండు వరియించె నర్యమునకు మాతృక యనుపత్నియందుఁ జర్షణు లుదయించిరి వారి మూలంబున మనుష్యజాతి యీలోకంబున స్థిరంబుగా నుండునట్లు బ్రహ్మదేవుని చేఁ గల్పింపంబడెఁ బూషుండు భర్గునిఁ జూచి దంతంబులు వివృతంబులుగా నగిన నతండు క్రోధించి దంతంబు లూడ నడిచిన నాఁటనుండియు భగ్నదంతుం డయి యసపత్న్యం డయి పిష్టాదులు భక్షించుచుండెఁ ద్వష్టకు ద్వైత్యానుజ యైనరచన యనుకన్యకకు నధికబలాఢ్యుం డగువిశ్వరూపుండు పుట్టె నంత నాదేవతలు బృహస్పతి గోసించి తెలంగి పోయినం దమకు నావిశ్వరూపుని నాచార్యునింగా వరియించి రని చెప్పిన విని శుకయోగీంద్రునకుం బరీక్షిన్నరేంద్రుం డిట్లనియె.

సీ. అరయంగ యోగీంద్ర! యద్భుతం బయ్యెడు, సురలపై నేటికి? సురగురుండు
గోపించె నీతండు? గురుభావమున దేన, తల కేమియాపదఁ? దలఁగఁ జేసె
నెఱిఁగింపు మనవుడు? నిం ద్రుండు త్రిభువనై, శ్వర్యమదంబున? సత్పథంబు
గానక వసురుద్ర? గణములు నాదిత్య,[1] మరుదశ్వి దేవాది? మండలములు

తే. సిద్ధచారణగంధర్వ? జిహ్మగాది, సురులు మునులును రంభాది? సుందరాంగు
లాడఁ బాడంగ వినుతిసే? యంగఁ గొలువ, మ్రొక్క? భద్రాసనంబున? నుక్కు మీఱి.

సీ. నిండుపున్నమనాఁడు? గండరించినచంద్ర, మండల శ్రీతోడ? మాఱు మలయ
భద్రవిద్యోతాత? పత్రంబు గ్రాలంగ, మిన్నేటితరఁగల? మేలుకొలుపఁ
గలితదివ్యాంగనా? కరతలచాతుర్య, చామరశ్రేణులు? జాడపడఁగఁ
జింతామణిస్ఫుట? కాంతిరత్నా నేక, ఘటితసింహాసనా? గ్రంబునందు

తే. నూరుపీఠంబుపై శచి? యుండ నుండి, వరుస దిక్పాలకానీదే? వతలు గొలువ
సాటి సెప్పంగరానిరా? జసముతోడ, నింద్రుఁ డొప్పారె వైభవ? సాంద్రుఁడగుచు.

వ. అప్పుడు. 261

క. గురుతరధర్మక్రియ నయ, గురుఁడు మరున్మంత్రవిషయ? గురుఁడు వచశ్శీ
గురుఁడు సమస్తసురావలి, గురుఁడు గురుం డరుగుదెంచెఁ? గొల్వనకు నృపా.

చ. అమితతపఃప్రభావుఁ గరుణాత్ముని గీష్పతిఁ జూచి రాజ్యదు
ర్మదమదరేఖ నింద్రుఁడు వృథా తనగద్దియ లేవ కుండె నె

1. మరుదశ్వినీబుషిమండలములు.

య్యమున నెరుగొక్కానం జనక గ్రయాసన మీయక గౌరవోపచా
రములఁ బ్రసన్నుఁ జేయక త్రిగ్రరంబుగ దివ్యసభాంతరంబునన్. 263

క. అప్పుడు మహేంద్రుకన్నులఁ, గప్పినసురరాజ్యపదవిగ్రకారంబునకుం
జప్పుడు సేయక గృహమున, కప్పుణ్యుఁడు దిరిగి పోయె గ్రనతిఖిన్నుం డై. 264

చ. ఎఱుఁగమిఁ జేసినట్టిగురుగ్రహేళన మంత నెఱింగి యింద్రుఁ డ
చ్చెరువడి భీతి నొంది యతిగ్రచింతితుఁ డై తలపోసి పల్కె న
ప్పరమపవిత్ర లోకనుతగ్రభవ్యచరిత్ర విశేషపాదపం
కరుహముఁ బూజ సేయక యగ్రకర్మముఁ జేసితి నప్రబుద్ధి నై. 265

క. త్రిభుననవిభవమదంబున, సభలో మద్గురువునకుఁ బ్రగ్రసన్ననకు లస
త్ప్రభువునకు నెగ్గు సేసితి, శుభములు దొలఁగంగ నే నగ్రసురభావమునన్. 266

ఆ. [1]పారమేష్ఠ్య మయినగ్రపదవి నొందినభూపు, లెట్టినారి కైన గ్రలేవ వలదు
విబుధు లిట్లు సెప్పగ్రవిధ మెన్న వారలు, ధర్మవేత్త లనుచుఁ గ్రదలఁపఁబడరు. 267

ఆ. కుపథవర్తు లగుచుఁ గ్రగుత్సితదుర్వచో. నిపుణు లయినవారు గ్ర[2]నియతి విడిచి
తొలఁగ లేక తా గ్రధ్రోగతిఁ బడుదురు, తప్ప లేక రాతిగ్రతెప్పభంగి. 268

ఉ. కావున లోకవందితుని గ్ర కార్యవిచారునియింటి కేఁగి త
త్పావనపాదపద్మములగ్రపై మకుటంబు ఘటిల్ల మ్రొగ్రక్కి త
త్సేవ యొసర్చి చిత్తము [3]వగ్రశించి ప్రసన్ననిఁ జేతు నంచు న
ద్దేవవిభుండు వోయె నతిగ్రతీవ్రగతిఁ గురుధామసీమకున్. 269

సీ. ఈరీతిఁ దనయింటి గ్ర కేతెంచుదేవతా,పతిరాక యాబృహగ్రస్పతి యెఱిఁగి
యధ్యాత్మమాయచే గ్రనడఁగి యదృశ్యుఁ డై, పోయె నప్పుడు దేవగ్రపుంగవుండు
సకలంబుఁ బరికించి గ్ర జాడఁ గానక గురుఁ, జింతించి తలపోసి గ్ర చిన్నఁబోయెఁ
బోయినవిధ మెల్ల గ్ర దాయలు రాక్షస,వీరులు వేగులగ్రనారివలనఁ

తే. దెలిసి మిక్కిలితమలోనఁగ్రదెలివినొంది, యందఱునుగూడి భార్గవుగ్రనాశ్రయించి
తత్కృపాదృష్టిఁ దమశక్తి గ్ర దట్టమైన, దేవతలమీఁదిదాడికిఁ గ్ర దెగువవెట్టి. 270

దానవులు దేవతలతో యుద్ధము సేసి దేవతల నోడించుట.

క. ధూర్తులు సమస్తకిల్బిష,మూర్తులు వరధర్మకర్మగ్ర[4]ముంచితమార్గా
వ'ర్తులు దుర్నయనిర్మిత, కీర్తులు దానవులు సనిరి గ్ర గీర్వాణులపై. 271

స్రగ్ధర. దండిం గోదండకాండోగ్రదృఢతరభహయవేగ్రదండతండంబుతోడ్ఁ
దం డై త్రెళ్ళె మెండుగా నగ్రద్దనుజనికరముల్ గ్ర [5]దైవవర్గంబుమీఁదం

---

1 'పారమేష్ఠ్య మైన♦పదవి నొందినవారు, లెస్స వారి కెదురు♦లేవ రనుచు, విబుధజనులవలన ♦వినఁబడె సేనియు, నదియ పరమధర్మ♦మండ్రు మొదల' వ్రా. ప్ర. 2 'నిడివి దెలిసి' అ. ప్ర. 3 'వశించు' 'చేతును' అని కవిప్రయోగములు. 4 'మోచిత' కు 'ముంచిత' అని కవి ప్రయోగించినాఁడు. 5 'దైవతాకోటిమీఁదఁ' వ్రా. ప్ర.

జండబ్రహ్మాండభేదోగ్రచ్ఛ్రియజయరవముల్ గ సర్వదిక్కోభగా ను
ద్దండప్రఖ్యాతలీలం గదలపడిరి సురల్ గదర్పు లై వారితోడన్. 272

చ. మదమున దేవదానవులు గమచ్చరు లై కడుఁ బిచ్చలించి సం
పదలకుఁ గోరి పోరునెడ గభార్గవమంత్రకళావిశేషు లై
[1]యదరులు వాఱున స్త్రీముల గనార్చి మహాసురు లేర్చి యేసి పెం
గుదులుగఁ గ్రువ్వ దేవతలు గకోల్తల కోర్వక పాఱి రయ్యెడన్. 273

ఆ. దనుజవీరు లేయుగదారుణదివ్యాస్త్ర,దళితదేహు లగుచుఁ గదలులు వీడ
నోడి పాఱి రద్భుగతోవేతబలు లైన,త్రిదశవరులు బిట్టు గదిట్టినట్లు. 274

క. ఒకమొగము గాక దివిజులు, తికమక గొని వైరు లెల్ల గదీకొని తమ్ముం
[2]బకపక నగ నకనక లై, లుకలుకఁ బరు వెత్తి రోడి గలోఁగొనుభీతిన్. 275

చ. దనుజులగర్వరేఖయును గదానవవీరులయంపజోకయుఁ
మనుజవిశేషభోజనులగమచ్చరికంబు నిశాటకోటియో
చినబలశౌర్యముం దమకు గసిగ్గును హాని మహాభయంబు ని
ర్గ్రణతను జేయునుమ్మలికఁ గోల్తల కోర్వక పాఱి రార్తు లై. 276

క. అమరులు విసృష్టదారుణ,సమరులు శరభిన్నదేహగసంతాపగుణ
భ్రమరులు దైత్యకిరాతక,చమరులు కమలజునికడకుఁ గజనిరి భయార్తిన్. 277

ఉ. ధాతకు దేవతావిభవగధాతకుఁ బుణ్యజనానురాగసం
ధాతకు సర్వలోకహితగదాతకు వైదికధర్మమార్గని
ర్ణేతకు నుల్లసద్వినవగనేతకు సర్వజగజ్జయాంగజ
భ్రాతకుఁ బుణ్యయోగిజనగభావవిజేతకు మ్రొక్కి రయ్యెడన్. 278

క. అఖండలుండు మొదలుగ, లేఖానికముల బ్రహ్మ గ లేనగపున ని
ర్వ్యాఖండసత్కృపారస, శేఖరవాక్యముల వారిగసేదలు దేర్చెన్. 279

వ. ఇట్లు బ్రహ్మదేవుండు దేవేంద్రప్రముఖు లయినదేవతల కనుకంపాతిశయవిభ
వంబున సభయం బొసంగి యిట్లనియె. 280

ఉ. నెట్టన పాపకర్మమున గనేరమిఁ జేసితి రేమి సెప్ప మీ
పుట్టిననాఁటనుండియును గబుద్ధులు సెప్పి జగంబు లేలఁగాఁ
బట్టముఁ గట్టి పెంచినకృగపానిధి బ్రహ్మకళావిధిజ్ఞుఁ జే
పట్టక గుట్టు జాఱి సిరిగపట్టునఁ దొట్టినపొట్టకొవ్వునన్. 281

వ. బ్రహ్మస్వం బైన బ్రాహ్మణు నాచార్యుం గైకొనక గురుద్రోహంబు సేసితిరి తిర్గో
మం బివుడు మీకుఁ జేసేత శత్రుకృతం బై యనుభవింపం జేసె నతిబలవంతు
లయినమిమ్ము [3]నతితీక్ష్ణు లయినరాక్షసులు జయించుట దమయాచార్యుండైనశు

---

1 'యెదురులు...నేయ మహాసురు లేచియేసి...కోర్వక వీగి రయ్యెడన్' ఆ.ప్ర. 2 బికపిక లై నకనక లై' అ. ప్ర. 3 నతితీక్ష్ణబలు లయినరాక్షసులు.

క్రు నారాధించి తన్మంత్ర ప్రభావంబునఁ బునర్లబ్ధవీర్యు లై యిప్పుడు మదీయం బయిననిలయంబు నాక్రమింపం గలవారు నై మదోద్రేకంబున నెదురులేక వర్తిల్లుచున్నరక్షోనాయకులకుం ద్రిదివంబుఁ గొనుట తృణప్రాయం బభేద్యమంత్ర బలంబు గలభార్గవునకు వారు శిష్యు లగుటంజేసి విప్రగోవిందగవేశ్వరానుగ్రహంబు గలవారలకుఁ దక్కం దక్కినరాజుల కరిష్టం బగుం గావున మీ రిప్పుడు త్వష్ట యనుమనుపుత్రుం డగువిశ్వరూపుం డనుముని నిశ్చలతపోమహత్త్వసత్త్వస్వభావుం డతని నారాధించిన మీకు నభీష్టార్థంబుల నతండు సంఘటించు నెట్టి దుర్ధశల నైన నడంచు నని చెప్పిన దిక్పాలకాదులు డెందంబులు డిందుపడి కమల గర్భుని వీడ్కొని విశ్వరూపుకడకుం జని యి ట్లనిరి. 282

తే. అన్న మే లగు నీకు ని న్నడుగఁ గోరి
వచ్చినారము భవదీయ వనమునకును
దండ్రులకు నేఁడు సమయోచితంబు లైన
కోర్కు లొడఁగూడఁ జేసి చేకొమ్ము యశము. 283

క. సుతులకుఁ బితృశుశ్రూషణ, మతిపుణ్యము సేయు చుండు ధాత్మజులు గుణో
న్నతి బ్రహ్మచారు లెనియు మతిలో గురుసేనకన్న ధర్మమటయుం గలదే. 284

వ. అదియునుం గాక. 285

సీ. అరయ నాచార్యుండు పరతత్త్వరూపంబు, దండ్రి దలంపఁగ ధాతరూపు
రూపింప భ్రాత మరుత్పతిరూపంబు. దెలియంగఁ దల్లి భూదేవిరూపు
భగిని 1కరుణరూపు ధర్మభావంబు ధర్మస్వరూపంబు దా నర్థిరూపు మొదల
నభ్యాగతుఁడు మున్నధ్యగ్నిదేవునిరూపు. సర్వభూతములుఁ జెఱిపెప్రనిరూపు

ఆ. గాన తండ్రి వెగ పరకడు నార్తు లగుపెత్తఁ.జనుల మైనమమ్ముఁ బల్లఁ జూచి
పరభయంబు వాపి నిరుపమం బగుతపో,మహిమచేత మెఱసి మనుపవయ్య.

వ. ఇట్టిబ్రహ్మిష్ఠుండ వైనని న్నాచార్యునింగా వరియించి భవదీయతేజోవిశేషంబు చేత వైరివీరులం బరిమార్చెద మాత్మీయార్థం బయినయవిఘ్నపాదాభివందనంబు నిందితంబు గా దని వేదవాక్యంబు గలదు గావున నీకు నమస్కరించు చున్న దేవవరులం గైకొని పౌరోహిత్యంబు సేయు మనినం బ్రహసితవదనుం డై యమ్మునీశ్వరుం డి ట్లనియె. 287

తే. బ్రహ్మతేజంబు వోయెడి ప్రార్థనంబు, ధర్మగుణగర్హితం బని తా నెఱింగి
సారిదిననుబోటితపసియీసురలచేతఁ, బ్రకటమధురో క్తినేటికిఁ బలుకఁబడియె. 289

వ. విశేషించియు. 290

క. గురుధనముఁ గూర్వ నేటికి, గురుశిక్షం దగిలి మంత్ర కోవిదు లై స
ద్గురుధర్మనిరతు లేనియు, గురువులకును శిష్యవరులె కూర్చినధనముల్. 290

సీ. అరయ నకించను లై నట్టివారికిఁ, బంబినట్టిశిలోంఛవనంబె ధనము

దానిచే నిర్వర్తితప్రియసాధుసత్క్రియ గలవార లై ప్రీతి నుందు
రది గాన సద్ధర్మాచారమైనయా,చార్యత్వ మిపుడు మాశాసనమునఁ
గైకొంటి గురువులకామంబు ప్రాణార్థ,వంచనములు లేక వడి నొనర్తు
ఆ. ననుచు విశ్వరూపుఁ డనియెడిముని ప్రతి,జ్ఞోక్తిఁ బలికి వారి నూఱడించి
మహితి మైనతత్సమాధిచే గురుభావ, మమరఁ జేసె దేవసమితి కపుడు.
క. భార్గవవిద్యాగు ప్తస్వర్గశ్రీద్విగుణదనుజసమధికసంప
ద్వర్గముల విష్ణుమాయా,నర్గళగతిఁ దెచ్చి యింద్రునకు నిచ్చె నృపా. 292
క. ఏవిద్యచేత రక్షితుఁ, డై వజ్రి దురంబులోన నసురులఁ ద్రుంచెఁ
భావింప నట్టివిద్యను, శ్రీవరమాయామతంబుఁ జెప్పెను హరికిన్. 293
ఉ. నావుడుఁ బొండవాన్వయుఁడు నమ్మినభక్తి జగన్నివాసు రా
జీవదళాక్షుఁ గృష్ణుఁ దనచిత్తమునఁ భజియించి పల్కె నో
దేవగణార్చితాంఘ్రియుగ దివ్యమునీశ్వర విశ్వరూపుఁ డ
ప్పావన మైనవిద్య సురపాలున కేక్రియ నిచ్చెఁ జెప్పవే. 294
ఉ. ఎందును రక్షితుం డగుచు నింద్రుఁడు లీలయపోలె వైరిసే
నం దునుమాడి దేవతలు నమ్మి సుఖంబుగ నిష్టసంపదం
జెంది సమస్తలోకములఁ జేకొని యేలె మునీంద్ర దాని నే
విందు సుఖంబుఁ గందు నిఁక వీనులు సంతస మందఁ బల్కవే. 295

—❁ శ్రీమన్నారాయణకవచప్రారంభము. ❁—

క. వరనారాయణకవచము, పరిభీకరవజ్రకవచ మాశ్రితసంప
త్పరిణామకర మనవచము, పురుహూతుఁడు గన్గు మాని బోధించెఁ దగన్. 296
వ. అనినం బరీక్షిజ్జనపాలునకు మునిన ఘుఁ డి ట్లనియె. 297
సీ. వినవయ్య నరనాథ మునినాథుఁ డింద్రు, కను వొంది నారాయణాఖ్య మైన
కవచంబు విజయసంకల్పంబు నై,యమస్వరూపంబు మహాఘశమనంబు
మంత్రగోప్యము హరిమాయావిశేషంబు, సాంగతతోడ నానతిచ్చుటయు
దాని నే వినిపింతుఁ బూని తదేకాగ్రచిత్తంబుతోడుతఁ జిత్తగింపు
తే. మొనర ధౌతాంఘ్రిపాణియై యుత్తరంబు, ముఖముగాను త్తమాసనమునవసించి
కృతనిజాంగకరన్యాస మతిశయిల్ల, మహితనారాయణాఖ్యవర్మము నొనర్చె.
వ. ఇట్లు నారాయణకవచంబు ఘటియించి పాదంబులను జానువులను నూరువులను
నుదరంబునను హృదయంబునను నురంబునను ముఖంబునను శిరంబునను ని
ట్లష్టాంగంబులం బ్రణవపూర్వకం బైనయష్టాక్షరీమంత్రరాజంబు న్యాసంబు సేసి
(ద్వాదశాక్షరవిద్యలచేతం గరన్యాసంబు సేసి)మంత్రమూర్తియై[2] భగవచ్ఛబ్దవా

---

1 'భగవచ్ఛబ్దవాచ్యం బగుషట్కీర్తిసంయుతుండగుచు విద్యామూర్తియునై నట్లు మోక్షగతంగు భావించి, శ్రీనారాయణకవచాఖ్య' వ్రా.ప్ర.

చ్యంబైన(ప్రణవాదియకారాంతి మగుమహామం త్రంబుచేత నంగుళ్యంగుష్ఠపర్వ
సంధులయం దుపన్యసించి మఱియు హృదయంబున నోంకారంబు వికారంబు
మూర్ధంబున షకారంబు భ్రూమధ్యంబునందు ణకారంబు శిఖయందు వేకారంబు
నేత్రంబులయందు నకారంబు సర్వసంధులయందు మఱియు నస్త్రము నుద్దేశించి
మకారంబు నుపన్యసించెనేని మం త్రమూ ర్తి యగు మఱియును నస్త్రాయఫ
ట్టనుమం త్రంబున దిగ్బంధనంబు సేసి పరమేశ్వరునిం దనభావంబున నిల్పి
విద్యామూ ర్తియుఁ దపోమూ ర్తియు నగుషట్చ క్తి సంయుతం బయిననారాయణ
కవచాఖ్య మైనమం త్రరాజంబు ని ట్లని పరియించె. 299

చ. గరుడునిమూఁపుపైఁ బదయుగ్మంబు ఘటిల్లఁగ శంఖచ క్రవ
ర్మరుచిరశార్ఙ్గఖడ్గశరరాజితపాశగదాదిసాధనో
త్కరనికరంబు లా త్తకరకంజములన్ ధరియించి భూతిసం
భరితమహోష్ణబాహుఁడు కృపామతితో ననుఁ గాచుఁ గావుతన్. 300

ఆ. [1]ప్రకటమకరవరుణపాశంబులందుల, జలములందు నెందుఁ బొలియ కుండఁ
గాచుఁ గాక నన్ను ఘనుఁ డొక్కఁ డైనట్టి,మత్స్యమూ ర్తి విద్యమానకీర్తి. 302

క. వటుఁడు సమా శ్రితమాయా,నటుఁడు బలిప్రబలశోభనప్రతిభటనో
ద్భటుఁడు త్రివిక్రమదేవుఁడు, [2]చటులస్థలమందు నన్ను సంరక్షించున్. 303

చ. అడవుల సంకటస్థలుల నాజముఖంబుల సగ్నికీలలం
దెడరుల నెల్ల నాకు నుతి కెక్కఁగ ది క్కగుఁ గాక శ్రీనృసిం
హుఁడు [3]సురశత్రుయూథపవధోగ్రుఁడు విస్ఫురితాట్టహాసవ
క్త్రుఁడు ఘనదంష్ట్రిపావకవిధూతదిగంతరుఁ డప్రమేయుఁ డై. 304

చ. అరయఁగ నెల్లలోకములు నంకిలి నొంద మహార్ణవంబులో
[4]నొరగి నిమగ్న మైనధర నుద్ధతిఁ గొమ్మున నెత్తినట్టియా
కిరిపతి [5]యగ్నికల్పుఁ డురుఖేలుఁడు నూర్జితమేదినీమనో
హరుఁడు గృపావిధేయుఁడు సరిదాధ్వములన్ ననుఁ గాచుఁ గావుతన్. 304

క. రాముఁడు రాజకులైకవి,రాముఁడు భృగుసత్కులాభిరాముఁడు [6]సుగుణ
స్తోముఁడు నను రక్షించును, [7]శ్రీమహితోన్నతుఁడు నద్రిశిఖరములందున్.

సీ. తాటక మర్దించి తపసిజన్నముఁ గాచి, హరువిల్లు విఱిచి ధైర్యమున మెఱసి
ప్రబలు లైనట్టివిరాధకబంధోగ్ర,ఖరదూషణాదిరాక్షసులఁ దునిమి
వానరవిభు నేలి వాలిఁ గూలఁగ నేసి, జలరాశిగర్వంబుఁ జక్కఁజేసి
సేతువు బంధించి చేరి రావణకుంభ,కర్ణాదిసీరులఁ గడిమిఁ ద్రుంచి
తే. యలవిభీషణు లంకకు నధిపుఁ జేసి

---

1 'వరుస జలధికూప♦వరుణపాశములందు. 2 'చటులస్థలివలన.3 కనకాక్షరాక్షసవధో. 4 సురుత రమగ్న మైనధర.5 యజ్ఞకర్తఁ డురుఖేలనుఁ డూర్జిత. 6 శాంతి. 7 శ్రీమహితోన్నతుల నద్రి' వ్రా.ప్ర.

భూమిసుతఁ గూడి సాకేతపురమునందు
రాజ్యసుఖములు గైకొన్న రామవిభుఁడు
వరుస ననుఁ బోలిచు చుండుఁ బ్రవాసగతుల. 306

వ. మఱియు నఖిలప్రమాదంబు లైనయభిచారకర్మంబులవలన నారాయణుండును గర్వంబువలన నరుండును యోగభ్రంశంబువలన యోగనాథుం డయినదత్తాత్రేయుండును గర్మబంధంబులవలన గణేశుం డైనకపిలుండును గామదేవునివలన సనత్కుమారుండును మూర్ఖంబుల (దేవతాపేక్షనంబు సేయుట)వలన శీర్షహయగ్రీవమూర్తియును దేవతానమస్కారతిరస్కారదేవపూజాచ్ఛిద్రంబులవలన నారదుండును నశేషనిరయంబులవలనఁ గూర్మంబును నపథ్యంబువలన భగవంతుం డైనధన్వంతరియును ద్వంద్వంబువలన నిర్జితాత్ముం డైనఋషభుండును జనాపవాదంబువలన నగ్ని దేవుండును [1]జననమరణాదులం గలుగఁజేయుకర్మంబులవలన బలభద్రుండును గాలంబువలన యముండును సర్పగణంబులవలన శేషుండును నప్రబోధంబువలన ద్వైపాయనుండును బాషండసమూహంబులవలన బుద్ధదేవుండును [2]శనైశ్చరునివలనఁ గల్కియు నై ధర్మరక్షణపరుం డయినమహావతారుండు నన్ను రక్షించుం గాతఁ బ్రాహ్మమధ్యాహ్నపరాహ్ణసాయంకాలంబులను ప్రదోషార్ధరాత్రాపరరాత్రప్రత్యూషానుసంధ్యప్రభాతంబులను గదాద్యాయుధంబులు ధరియించి కేశవ నారాయణ గోవింద విష్ణు మధుసంహర త్రివిక్రమ వామన హృషీకేశ పద్మనాభ శ్రీవత్సధామ సర్వేశ్వర కేశ జనార్దన విశ్వేశ్వరకాలమూర్తులనునామరూపంబులుగల దేవుండు నన్నురక్షించుంగాక ప్రళయకాలానలాతితీక్ష్ణసంభ్రమభ్రమణనిర్వక్రవిక్రమవశీకృతదనుజచక్రం బైనసుదర్శనపుణ్యనామచక్రంబ మహావాయుప్రేరితుం డై హుతాశనుండు నీరసతృణాటవుల భస్మీభూతంబు సేయుభంగి భగవత్ప్రియాకంబ వై మద్వైరిసైన్యంబుల దగ్ధంబు గావింపుము జగత్సంహారకాలఘటితఘుటితచటులమహోత్పాతగర్జారవతర్జనదశదిశాభివర్జితఘనఘనాంతరనిష్ప్యూతనిష్ఠుర కోటిశతకోటిసంస్పర్శస్ఫురద్విస్ఫులింగనిర్గమానర్గళభుగభుగాయమానమూర్తివిస్ఫూర్తి నారాయణకరకమలవర్తిగదాయుధోత్తమ మదీయవైరితండోపతండంబుల భండనంబునం జండగతిం బిండిగాఁ జండికాకూశ్మాండవైనాయకరక్షోభూతగ్రహంబులు చూర్ణంబులు గాఁ గొండొకవినోదంబు సలుపుము [3]దరేంద్రంబ వైనపాంచజన్యంబ సర్వలోకజిష్ణుం డైనశ్రీకృష్ణుని నిఖిలపుణ్యైకసదనవదననిష్ప్యూతనిశ్వాసా[4]ధరవేణుపరిపూరితంబ వై యున్మత్తభూతప్రేతపిశాచవిగ్రహాదిక్రూర[5]దుర్గ్రహంబులు విద్రావణంబులుగా నస్మత్పరవీరమండలంబులగుండియలతోఁ దదీయమానినీదుర్భర

---

1 నంతకాకృతిం జేయుభూతంబులవలన బలభద్రుండును. 2 కలివలన. 3 దరేంద్రుండ. 4 ధర్వణపూరితం. 5 దుర్గ్రణంబులు.

గర్భంబులు గర్భస్థార్భకనిర్భేదంబులుగా నవియ బ్రహ్మాండభాండభీకరం బయిన భూరినాదంబున మోదింపు మతితీవ్రధారాదళితనిశాటకోటికఠోరకంఠకరాళర క్తధారాచ్ఛాతిమలీమసవిసరంబ వైనసందకమహాసిశేఖరంబ జగదీశస్ఫురితంబ వై మద్విద్వేషివిషమప్యూహంబుల మెండుగడికండలుగఁ జెండి చెండాడుము నిష్కశంకనిరాతంకనిశ్శంకసాంద్ర చంద్రమండలపరిమండితసర్వాంగరక్షణవిచ క్షణధర్మనిరతంబ వయిన1చర్మంబ దుర్మదమదైవ్వరిలోకభీకరాలోకంబులను సమాకులనిబిడనీరంధ్రనిష్ఠురతిమిపటలపటుఘటనం (బులం) గుటిలపటుపు ము నిఖిలపాపగ్రహంబులవలనను సకలనరమృగసర్పక్రోడభూతాదులవలనను నగుభయంబులు భగవన్నామరూపయూపాదివ్యాస్త్రంబులవలనం బొంద కుండుఁ గాక బృహద్రథంతరాదిసామంబులచేత స్తోత్రంబుసేయంబడు చున్నఖగేంద్రుం డు (రక్షణదక్షుం డై) నన్ను రక్షించుఁ (గాక) శ్రీహరినామరూపనాహనదివ్యా యుధపరిషద్ధోత్తమప్రముఖంబు లస్మదీయబుద్ధీంద్రియమనఃప్రాణంబుల సంర క్షించు భగవంతుం డయినశేషుండు సర్వోపద్రవంబుల నాశంబు సేయు జగ దైక్యభావం బయినధ్యానంబు గలవానికి వికల్పరహితుం 2డై భూషణాయుధ లింగాఖ్య లగుశక్తులం దనమాయచేత ధరియించి 3తేజరిల్లు చుండులక్ష్మీకాం తుండు వికల్పవిగ్రహంబులవలన నన్ను రక్షించుఁగాక లోకభయంకరాట్టహాస భాసురవదనగహ్వరుం డగుచు సమస్తతేజోహరణధురీణతేజఃపుంజసంజాతదివ్యసృ సింహావతారుం డగునప్పరమేశ్వరుండు సర్వదిగ్భాగంబులవలన సమస్తబహిరం తరంబులవలన నన్ను రక్షించు చుండుఁ(గాత) మని నారాయణాత్మకకవచప్ర భావం బితిహాసరూపంబున 4నింద్రుండు దెలిసికొని ధ్యానంబు సేసి తద్విద్యాధా రణమహిమవలన నరాతుల నిర్జించెం గావున నెన్వ రేని నిర్మలాత్ము లగునార లేతద్విద్యాధారణు లై యనుదినంబును బరియించిన నతిఘోరరణంబుల నత్యు త్కటసంకటంబులను సర్వగ్రహనిగ్రహకర్మమారణకర్మాదిదుష్కర్మజన్యక్లే శంబులను వడలి యవ్యాకులమనస్కు లై విజయంబు నొందుదురు మతియును సర్వదోగంబులకు నగమ్యశరీరు లై సుఖంబు నొందుదు రదియునుం గాక. 307

సీ. అతిభక్తిఁగౌశికుఁగడనుబ్రాహ్మణుఁడు దొల్లి, యీవిద్యధరియించిగెయెలమి మించి
మరుభూమియందు నిగర్మలచిత్తుఁ డై యోగధారణంబున బిట్టుగతనువు విడిచె
దానిపై నొకఁడు గంగధర్వవరేణ్యుండు, చిత్రరథాఖ్యుఁ డగజేయుఁ డొంటి
చదలఁ జనంగఁ దగచ్ఛాయ తదస్థిపైఁ, గదిసిన నాతఁడు గగళవళించి

ఆ. యువిదసిండుతోడ గసవిమానముతోడఁ, దనదువిద్యతోడ గధరణిఁ ద్రెళ్లి

---

1 'ధర్మంబ. 2 డయ్యు నప్పరమేశ్వరుండు భూషణాయుధచిహ్నిత మైనశక్తిం. 3 విశేష విగ్రహంబు గలలక్ష్మీకాంతుండు నన్ను రక్షించు. 4 మునీంద్రుండు వ్యాఖ్యానంబుసేసి యింద్రున కుపదేశించిన నతండు తద్విద్యా. 5 దుష్కర్మంబులకు నతిభయంకరు లై విజయంబు. గ్రా. ప్ర.

తివిచి లేవలేక శ్రీతికమక గుడువంగ, వాలఖిల్యమౌని శ్రీవానిఁ జూచి. 308

క. నారాయణకవచసమా,ధారణపుణ్యాస్థి దీని శ్రీదగ్గఱ నీకుం
గూరెడినె విష్ణుభక్తుల, వారక చేరంగ నెట్టిశ్రీవారికిఁ దరమే. 309

ఇంద్రవజ్రము. సంధించి నియంగకశ్రీసంధులెల్లన్, బంధించి తన్మంత్రశ్రీబలంబుపేర్మి
న్నందంబు మాన్పింపఁ దశ్రీదన్యమేదీ, సింధుప్రవాహోన్నతి[1]చేతఁ దీరున్. 310

వ. కావున నీ విప్పుడీపుణ్యశల్యంబులు భక్తియుక్తుండవై కొనిపోయి ప్రాజ్ముఖంబు
నఁ బ్రవహించెడుసరస్వతీజలంబుల[2]నిక్షేపణంబునేసి కృతస్నానుండవై యాచ
మనంబు సేసిన నిసర్వాంగబంధనంబు లుడుగు ననిన నతం డట్లచేసి తనవిమానం
బెక్కి నిజస్థానంబున కరిగెం గావున. 311

క. అనుదినము దీని నెవ్వరు, విని రేనిఁ బఠించి రేని శ్రీవిస్మయ మొనరన్
ఘనభూతజాల మెల్లను, మునుకొని వారలను గాంచి శ్రీమ్రొక్కుచు నుండున్.

ఆ. విశ్వరూపునలన శ్రీనైశ్వర్యకర మైన, యిట్టివిద్య దాల్చి శ్రీయింద్రుఁ డపుడు
మూఁడులోకములకు శ్రీమూఁడవలె నట్టిశ్రీ, ననుభవించి మించె శ్రీనధికమహిమ.

సీ. భూపాల యావిశ్వశ్రీరూపున కరు దైన,తిలలు మూఁడను మొందఁ శ్రీగలిగియుండు
సారిది సురాపానశ్రీసోమపానంబులు, తనన్నాద మనఁగను శ్రీసమరవరుల
తోఁ గూడి భుజియించి శ్రీతూకొని నారితో, యజ్ఞభాగంబు ప్రశ్రీత్యక్షు మొంది
వైకొనుచుండి చుశ్రీప్కర్మ్మఁ డై యాయజ్ఞభాగంబు రాక్షసశ్రీప్రవరులకును

ఆ. నెల్లమీఱఁదఁ గలుగుశ్రీతాత్పర్యవశమున, దివిజవరుల మొఱఁగి శ్రీతెచ్చి యిచ్చు
నది యెఱింగి యింద్రుఁ శ్రీడతిభీతిచిత్తుఁ డై, తనకుఁ గానియతనిశ్రీతలలు ద్రుంచె.

క. భానురుఁ డనక మహాత్మ్యశ్రీనిధుఁ డనక కతిఁడు పూర్వశ్రీకృతకర్మగతిఁ
వేసరఁ డనక మహేంద్రుఁడు, భూసురుతల లపుడు రోషముననఁ దెగ నడిచెన్.

వ. ఇట్లయింద్రుండు క్రోధంబు సహింపఁ జాలక విశ్వరూపుతలలు ఖడ్గంబునం దెగ
నడిచిన సోమపానంబు సేయుశిరంబు గసెంజలం బయ్యె సురాపానంబు సేయు
శిరంబు గలవింకం బయ్యె నన్నంబు భక్షించుశిరంబు తిత్తిరి యయ్యె నిట్లు
త్రివిధశక్తిస్వరూపంబు దాల్చి బ్రహ్మహత్య యేతెంచి యింద్రునిఁ జుట్టుకొని
తమ్ముఁ బరిగ్రహింపు మని నిర్బంధింప నపు డింద్రుం డతిభీతచిత్తుండై త్రిలోక
నాయకుం డైనఁ దానిం దప్పించుకొనం జాలక యంజలి యొగ్గి యమ్మహాదో
షంబుఁ గైకొని తద్దోషం బొక్కసంవత్సరం బనుభవించి యంతం బాపుకొను
వాఁ డై భూజలవృక్షస్త్రీలం బ్రార్థించి మద్దురితంబు చతుర్విధంబులం బుచ్చికొ
నుండనిని భూమి తనయందుఁ జేయంబడినఖాతంబు తనంతన పూఁడునట్టివరంబును
జలంబు సర్వంబు దనయందుఁ బ్రక్షాళితం బైనం బావనం బగునట్టివరంబును
వృక్షంబులు ఛేదింపంబడి పునఃప్రరోహంబు గలుగువరంబును స్త్రీ లెల్లపుడుం

1 జీర్ప దీరున్. 2 వైచి కృత. 3 నన్నంబు మొదలుగా.

దమకుఁ గామసుఖంబు గలుగునట్టివరంబును గోరిన నతం డట్ల కా నొసంగిన నత
నిదుష్కృతంబు ధరణి [1]యీరీతివిధంబునను నుదకంబు బుద్బుదఫేనరూపంబు
నను మహీరుహాంబులు నిర్వ్యాసభావంబునను నింతులు రజోవికారంబునను
నిట్లు చతుర్భాగంబులం బంచికొని రంత. 316

మ. హతపుత్రుం డగువిశ్వరూపజనకుం గ్రొ ద్వాత్వష్ట దుఃఖాయతో
ద్ధతరోషానలదహ్యమానుఁ డగుచుం గ్రొ దా నింద్రుపై మారణ
క్రతుహోమం బొనరింప నందుఁ బొడమెం గ్రొ గల్పాంతకాకారవి
శ్రుతకీలాసలనిష్ఠురేక్షణగుణగ్రక్షుభ్యత్త్రిలోకోగ్రుఁ డై. [చుఁ

సీ. యుగముద్రుం గెడునాఁడు గ్రజగములువొలియింపఁ, నంతకుమూర్తిపై గ్రనింతయగు
బఱపునుబొడవును గ్ర బ్రతిదినంబును నొక్క, శరపాత మంగంబుగ్రవిరివిగొనుచుఁ
గడుదగ్ధశైలసంగ్రకాశదేహమునందుఁ, గరము సంధ్యారాగగ్రకాంతి బెరయ
మునుగాఁకరాగిచేఁగనుమించుమించులఁ, గఱుకుమీసలుకచాగ్రములుమెఱయఁ
తే. జండమధ్యాహ్నమార్తాండగ్రమండలో గ్ర, చటులనిష్ఠురలోచనాంగ్రచలవిభూత
దశదిశాభాగుఁ డుజ్జ్వలగ్రతరకరాళ, భిదురసునిశితదంష్ట్రోరుగ్రవదనగుహుఁడు. 318

ఉ. నింగికి నేలకుం బొడవు గ్ర నిచ్చల మై శిఖలందుఁ బర్వను
త్తుంగతరాగ్నిజాలములఁ గ్ర దొ ట్రిలుచుఁ గ్రహపం క్తి జాఱ ని
స్సంగకరాళశాతఘనగ్రసదృణిమండలచండశూల ము
ష్పాంగుచుఁ గేల లీలఁ గొని గ్ర భూమి చలింపఁగ సోలి యాడుచున్. 319

సీ. వదలక విరివిగా గ్ర వదనంబుఁ దెఱచుచు, నాకాశ మంతయు గ్ర నప్పళించుఁ
గడనాల్క నిగిడించి గ్ర గ్రహతారకంబుల, నయ మెల్ల దిగజాఱ గ్ర నాకి విడుచు
నలవోకయనుబోలె గ్ర నట్టహాసము సేసి, మెఱసి లోకము లెల్ల గ్రమ్రింగఁ జూచుఁ
దనరుదిగ్దంతిదంగ్రతములు సెక్కలు వాఱ, నుగ్రదంష్ట్రలు ద్రిప్పగ్రనుక్కుమిగిలి
తే. త్వష్టబలితంపుదపమునఁగ్రబుట్టినోంది, యఖలలోకంబు లెల్లఁ దా గ్ర నాక్రమించి
వృత్రనామాఖ్యదేవతాగ్రశత్రుడగుచు, దారుణాకారుఁడఖలదుగ్రర్దముఁడు మెఱసె.

మత్తకోకిలము. అట్టివృత్రునిమీఁద దేవత గ్ర లల్కతోఁ బెనుమూఁక లై
చుట్టి ముట్టి మహాస్త్రవిద్యలు గ్ర సూపి యేపున నేయ నా
గొట్టువీరుఁడు వార లేసినగ్రక్రూరశస్త్రము లన్నియుం
జుట్టి పట్టుక మ్రింగి శూరత గ్ర జోక నార్చె మహోగ్రుఁ డై. 321

క. భక్షితదివ్యాస్త్రుం డగు,రక్షోనాయకుని సమరగ్రరాజప్రముఖుల్
వీక్షింప వెఱచి పఱచిరి, రక్షకుఁ జింతించికొనుచు గ్ర రయ మొప్పారన్. 322

వ. ఇట్లు సర్వసాధనంబుల(తోడ సాధుజనంబుల) వృత్రాసురుండు మ్రింగిన నచ్చెరు
వడి చేయునది లేక తత్తేజోవిశేషవిభవంబునకు భయంబు నొంది కందినడెం

1 'నెఱియ లూషరక్షేత్రంబులవిధంబున' అ. ప్ర.

దంబునం గుందుచుం బురందర ప్రముఖు లా ర్తరక్షకుం డగుపుండరీకాక్షునకుం
గుయ్యిడువార లై. 323

లయగ్రాహి. వీడు కడుదుర్దముఁడు శ్రీ వాఁడిమసకైదువులు
శ్రీ పోఁడి చెడఁగా మెసవి శ్రీ యీడు గన కున్నాఁ
డోడ బ్రదు కింకఁ బెనుఁగీడు వొడమెఁ మనకుఁ
శ్రీ దోడుపడ నొక్కరుఁడు శ్రీలేఁడు హరి దక్కఁ
వేఁడుద ము శ్రీధరునిఁ శ్రీ గూడుదము సద్భటులఁ
శ్రీ బాడుదము గీతముల శ్రీ జోడుపడ సంతఁ
వీఁడు చెడుత్రోవ దయశ్రీతోడ నెఱిఁగించు ఘనుఁ
శ్రీ డోడిక సురాలయము శ్రీ పాడువడ దింకన్. 324

క. అని తెలపోయుచుఁ దమలో, మునుకుచుఁ దికమకలు గొనుచు శ్రీ మురరిపుసభకుఁ
గునుకుచుఁ గునుకుచు నేఁగిరి, ఘనరాఁకునుఁ గన్నకన్నుఁగవ బెగ్గిలఁగన్. 325

వ. ఇట్లు భయార్తు లై యమర్త్యవాహితంబు సని చని ముందట నభంగభంగ
రంగదుత్తుంగడిండీరమండలసముద్దండాడంబరవిడంబితనారాయణనిరంతరకీర్తిలతా
కుసుమగుచ్ఛస్వచ్ఛంబును సనవరతగోవిందచరణారవిందసేవాసమాకులకలిత
ఫలితమహాపుణ్యఫలాయమానసముద్దీపితావర్తవర్తితదక్షిణావర్తరుచిరశంఖమం
డలమండితంబును నతినిష్ఠురకఠినపారీనపృథురోమరాజీవశకులతిమితిమింగిలకర్క
టకఖరకచ్ఛపమకరనక్రవక్రగ్రహగ్రాహ ఘుమఘుమాయమానదారుణ
గమనవిషమితవిషమతరంగఘట్టనఘట్టితసముద్ధూతశీకరనికరనీరంధ్రతారకితతా
రాపథంబును మహోచ్ఛ్రయశిలోచ్చయశిఖరాగ్రప్రవహితదుగ్ధనిర్ఝరసమ్మా
ర్జితపురాణపురుషవిశుద్ధశుద్ధాంతవిహరణధురీణనవసుధాధౌతధావళ్యధగద్ధగాయ
మానరమ్యహర్మ్యనిర్మాణకర్మంబును నతిపవిత్రగుణవిచిత్రనిజకళత్రప్రేమా
నందసందర్శితముకుందపరిస్రవదంతరంగకరుణారసపరిమిళితభావబంధురవిద్రు
మవల్లీమతల్లికాంకురశోభితంబును బ్రసిద్ధసిద్ధరసాంబువాహసంగమసముత్థితగంభీ
రఘూషపరిపూరితసకలరోదోంతరాళంబును సముద్రమేఖలాఖిలప్రదేశ విలసిత
నవీనదుకూలాయమానంబును హరిహరప్రముఖదేవతానిచయపరిలబ్ధామృత
మహైశ్వర్యదానధౌరేయమహానిధానంబును వైకుంఠపురపౌరవార మనోహర
కామ్యఫలఫలితమందార పారిజాత సంతాన కల్పవృక్ష హరిచందన ఘనవనాను
కూలకూలంబునునై యొప్పుచుఁగుబేరుభాండాగారంబునుంబోలెఁ బద్మమహాపద్మ
శంఖమకరకచ్ఛపముకుందకుందనీలవరసమగ్రం బై విష్ణుకరకమలంబునుంబోలె
సుదర్శనావర్తప్రగల్భం బై కైలాసమహీధరంబునుంబోలె నమృతకళాస్థాన
శేఖరపదార్పణం బై యింద్రవైభవంబునుంబోలెఁ గల్పవృక్షకామధేనుచిం
తామణిజనితవిశేషం బై సుగ్రీవసైన్యంబునుంబోలె నపరిమితనిబిడహరిసంచా

రం బై నారాయణోదరంబునుంబోలె నిఖిలభువనభారభరణసమర్థం బై శంకరు
జటాజూటంబునుంబోలె గంగాతరంగిణీసమాశ్రయంబై బ్రహ్మలోకంబునుంబో
లె బరమహంసకులసేవ్యం బై పాతాళలోకంబునుంబోలె ననంతభోగిభోగయో
గ్యం బై నందనవనంబునుంబోలె నైరావతిమూధవీరంభాదిసుజననకారణం బై
సౌదామినీనికరంబునుంబోలె నభ్రంకషం బై విష్ణునామకీర్తనంబునుంబోలె ని
ర్మలస్వభావం బై క్రతుశతగతుండునుంబోలె హరిపదభాజనం బై యెప్పుచున్న
దుగ్ధవారాశి డాసి శ్వేతద్వీపంబు దర్శించి యందు సకలదిక్పాలకాదిదేవతలు
దేవదేవు నాశ్రయించి యి ట్లని స్తుతియించి రంత. 326

సీ. పంచమహాభూతనిర్మితం బైన, ముజ్జగంబుల కెల్ల నొజ్జ యైన
బ్రహ్మయు నేమునుబరఁగ [1]నంజుఁ గూడి, యెవ్వనికై పూజ లిత్తు మెపుడు
నట్టిన ద్వేశ్వరుం డుగమవినుతుండు, సర్వాత్మకుఁడు [2]మాకు శరణ మగును
అతిపూర్ణకాము నహంకారదూరుని, నముని శాంతునిఁ గృపాస్పదుని గురుని
తే. మాని యన్యుని సేవింప బూనుటట్టి, కపటశీలుని నతిపాపకర్మబుద్ధి
శునకవాలంబు వట్టుక ఘనతరాబ్ధి, దరియఁజూచుటగాదె తాఁ దామసమున.

చ. ఉదకమయంబునక్ వసుధ నోడగఁ జేసి తనర్చుకొమ్మునక్
వదలక యంటఁ గట్టి మనువల్లభుఁ గాచినమత్స్యమూర్తి స
మ్మదమున మమ్ము బ్రోచు ననుమానము మానఁగ వృత్రుచేతియా
పద గొలఁగించి నేఁడు సురపాలురపాలితిభాగ్యదైవ మై. 328

మత్తకోకలము. రంతు సేయుచు వాతభూతికరాళభంగురభంగదు
ర్దాంతసంతతసాగరోదకతల్పు మొంది వసించుథా
తంతవానిని బొడ్డుదమ్మిన రేయాంచి కాచినన్పె రి
తంతనాఁ డినరానియెంటరి యూదరించు మముం గృపన్. 329

తే. దేవతల మైనమే మిట్టిదేవదేవు, సర్వలోకశరణ్యుని శరణు చొచ్చి
బలిత మైనట్టివీనియాపదలఁ బాసి, మాతి శుభములఁ జేకొనువార మిపుడు.

వ. ఇట్లు స్తుతియించు చున్నదేవతలకు భక్తవత్సలుం డైనవైకుంఠుండు ప్రసన్నుం
డయ్యె నప్పుడు. 331

సీ. తగుశంఖచక్రగదాధరుం డగువాని, శ్రీవత్సకౌస్తుభశ్రీలవానిఁ
గమనీయమాణిక్యఘనకిరీటమువాని, దివ్యవిభూషణదీప్తివానిఁ
మండితకోటీరకుండలంబులవాని, సిరి యురఃస్థలమునఁ జెలఁగువానిఁ
దనుఁ బోలుసేవకతతండంబు గలవాని, జిలుఁ గైనపచ్చనివలువవానిఁ
ఆ. దెల్లదమ్మిరులఁ దెగడుకన్నులవాని, నవసుధాద్రవంపునవ్వువానిఁ
గనియె వేల్పుపిండు కప్పరపాటుతోఁ, గన్నులందు నున్నకఱవు దీఱు. 332

---

1 తక్కినవారు. 2 మమ్ము జాలఁ బ్రోచు.

సీ. తనసేవకులలోనఁ గడఁబడురూపంబు, శ్రీవత్సకౌస్తుభశ్రీలఁ దెలుప
వికచాబ్జములతోడ వీడ్వడుకన్నుల,కడలు వైవాతెడుకరుణఁ దెలుప
నెల్లలోకములకు ని ల్లైనభాగ్యంబుఁ, గాఁపురం బుండెడుకమల దెలుప
మూఁడుమూర్తులకును మొద లైనతేజంబు, తాతిఁ బుట్టించినతమ్మి దెలుప
ఆ. బుద్ధిఁ బోల్పరానిపుణ్యంబుఁ దత్పాద,కమలజనితి యైనగంగ దెలుప
నప్రమేయుఁ డభవుఁడవ్యక్తుఁ డవ్యయుఁ, డాదిపురుషుఁ డఖలమోది యొప్పె.

వ. ఇట్లు జగన్మోహనాకారుం డయిననారాయణునికృపావలోకనాహ్లాదచకితస్వభావ చరితు లై సాష్టాంగదండ ప్రణామంబు లాచరించి ఫలభాగపరికీలితకరకమలు లై యి ట్లనిరి. 334

ఆ. దుర్గమంబు లయినస్వర్గాదిఫలములఁ, బుట్టఁ జేయఁ జాలునట్టిగుణము
గలిగి మెలఁగు చున్నఘనుఁడ వైనట్టిని, కరయ మ్రొక్కువారి మాదిపురుష.

సీ. దండంబు యోగీంద్రమండలనుతునకు, దండంబు శార్ఙ్గకోదండునకును
దండంబు మండితకుండలద్వయునకు, దండంబు నిష్కరభండనునకు
దండంబు మత్తవేదండరక్షకునకు, దండంబు రాక్షసఖండనునకు
దండంబు పూర్ణేందుమండలముఖునకు, దండంబు తేజఃప్రచండునకును

తే. దండ మద్భుతపుణ్యప్రధానునకును, దండ ముత్తమవైకుంఠధామునకును
దండ మాశ్రితరక్షణతత్పరునకు, దండ మురుభోగినాయకతల్పునకును. 336

ఉ. చిక్కిరి దేవతావరులు చిందఱవందఱ లైరి ఖేచరుల్
స్రుక్కిరి సాధ్యసంఘములు సోలిరి పన్నగ లాజిభూమిలో
మ్రక్కిరి దివ్యకోటి గడు మ్రగ్గిరి యక్షులు వృత్రుచేత ని
చ్చిక్కినవారి నైన దయ సేయుము నొవ్వక యుండ నోహరీ. 337

క. మొద లాఱినరక్కసులకు, మొద లై మా కాపదలకు మూలం బగుచుం
దుద మొదలు లేనిరక్కసు, తుదిఁ జూపఁ గదయ్య తుదకుఁ దుది యైనహరీ.

తే. అకట దిక్కుల కెల్ల దిక్కైన మాకు, నొక్కదిక్కును లేదు కాలూఁడ నైన
దిక్కు గావయ్య నేఁడు మాదిక్కుఁ జూచి, దిక్కు లే కున్నవారలదిక్కు నీవ.

క. నీదిక్కు గానివారికి, నేదిక్కును లేదు వెదక యిహపరములకుఁ
బోదింపఁ దలఁచువారికి, నీదిక్కే దిక్కు సుమ్ము నిరజనాభా. 340

తే. అరయ మా తేజములతోడ నాయుధములు
మ్రింగి భువనత్రయంబును మ్రింగు చున్న
భీకరాకారు వృత్రునిఁ బీచ మడఁచి
యెల్లభంగుల మాబన్న మిాఁగు మభవ. 341

ఆ. పరమపురుష దుఃఖభంజన పరమేశ, భక్తవరద కృష్ణ భవవిదూర
జలరుహాక్ష నిన్ను శరణంబు వేఁడెద, మభయ మిచ్చి కావవయ్య మమ్ము.

వ. [1]నమస్తే భగవన్నారాయణ వాసుదేవ యాదిపురుష మహానుభావ పరమమం గళ పరమకల్యాణ దేవ పరమకారుణికు లయినపరమహంస లగుపరివ్రాజకులచేత నాచరితంబు లగుపరమసమాధిభేదంబులఁ బరిభావితపరిస్ఫుటం బయినపరమహం సధర్మంబుచేత నుద్ఘాటితం బగుతమఃకవాటద్వారంబున నపావృతం బయిన యాత్మలోకంబున నుపలబ్ధమాత్రుండ వై నిజసుఖానుభవుండ వై యున్ననీ వాత్మసమవేతంబు లై యుపేక్షింపంబడనియీశరీరంబులకు నుత్పత్తిస్థితిలయకా రణుండ వై యుండుదువు గుణసర్గపతితుండ వై యపరిమితగుణగణంబును గల నీవు దేవదత్తునిమాడ్కిఁ బారతంత్ర్యంబున స్వకృతంబు లైనకుశలాకుశలఫలం బుల ననుభవింతువు ప్రచ్ఛన్నైశ్వర్యసంపన్నుండ వై ననీ వాత్మారామస్వభావుండవ యి యపరిమితగుణగణంబులు గలిగి యీశ్వరాహ్వయానవగాహ్యమాహాత్మ్యం బందు సద్వాచీనవికల్పవితర్కవిచారప్రమాణభావం బులగుతర్కశాస్త్రంబులఁ గర్కశంబు లయిన ప్రజ్ఞలు గలిగి దురవగ్రహవాదు లై నవిద్వాంసులవివాదావ సరంబులయందు నుపరతిం బగున స్తినా స్తీత్యాదివాక్యంబుల సమస్తమాయా మయుండ వై నిజమాయచేతఁ గానంబడక యుక్తిగోచరుండవై సమవిషమరూ పంబులఁ బ్రవర్తింతువు దేవా రజ్జుఖండంబునందు సర్పభ్రాంతి గలుగును ల్లోండు ద్రవ్యంబున ద్రవ్యాంతరభ్రాంతి గలుగు చుండు సర్వేశ్వర సర్వజగత్కారణ రూపంబ వై నీవు సర్వభూతప్రత్యగాత్మ వగుటంజేసి సర్వగుణావభాసోపలక్షి తుండవై కానంబడుచుందువు లోకేశ్వరా భవన్మహిమను మహామృతసము ద్రవిపృడసకృత్సమాత్రంబున సంతుష్టచిత్తులై నిరంతరసుఖంబున విస్మారితదృ ష్టశ్రుతవిషయసుఖలేశాభాసు లైనపరమభాగవతులు భవచ్చరణకమలసేవా

---

1 ఇందులకు 'నమస్తే భగవన్నారాయణ...ఫేపంబులఁ బరిస్ఫుటం బయినపరమహంస ధర్మంబుచేత నజ్ఞానతిమిరపటలవిపాటనంబున నావృతం బయినయాత్మలోకంబున...నమవే తంబు లై యుపేక్షింపంబడినశరీరంబులకు...గుణసర్గభావితుండ వై ..బాగలంబ్రళంబున నబ్బినకుశల ఫలంబులు ననుభవించి చింతింతువు ప్రచ్ఛన్నైశ్వర్యసంపన్నుండ వై ననీ వాత్మారాముండ వయి యుం దువు గుణసర్గభావితుండ వయి యపరిమితగుణగణంబులర్వాచీనవితర్కవిచారప్రమాణభావంబు లగు తర్కశాస్త్రంబులఁ గర్కశంబు లైనప్రజ్ఞ గలిగి దురాగ్రహవాదు లైనవిద్వాంసుల వివాదానుసర ణంబులయందు...గోచరుండవై సమస్తవిషయరూపంబులఁ బ్రవర్తింతువు. దేవా రజ్జువునందు సర్ప భ్రాంతిగలుగునట్లు ద్రవ్యాంతరంబులచేఁ బ్రహ్మంబయిననీయందుఁ బ్రపంచభ్రాంతిగలిగెడి ననియిట్ల తిమనోహరచతురవచనంబులు' అచ్చుప్రతి. ఈపాఠము 'ఓంనమస్తే అస్తుభగవన్నారాయణాయ...' అనుమూలమునకు ననుగుణముకామిచేతను వ్రాతప్రతులపాఠ మనుగుణ మగుటంబట్టియు, రెండవపా ఠమే గ్రంథమునఁ గూర్చంబడియె మఱియు మూలమునందు 'సవేవహి పున స్సర్వవస్తుషు వస్తుస్వ రూప స్సర్వేశ్వర స్సకలజగత్కారణ...' మొదలుకొని గ్రస్తానియేనఁ గృష్ణతేజాంస్యస్తాయుధా నిచ' అనువఱకుఁ గలగొప్పగ్రంథమునకు వ్రాతప్రతులందే తెనుఁగు గానిపించు చున్నది కాని యచ్చుప్రతులఁ గానిపింపదు.

ధర్మంబు విడువరు త్రిభువనాత్మభవన త్రివిక్రమ త్రిణయన త్రిలోకమనోహరానుభావ భవదీయవైభవవిభూతిభేదంబు లైనదనుజాదులకు ననుపక్రమసమయం బెఱింగి నిజమాయాబలంబున సురనరమృగజలచరాదిరూపంబులు ధరియించి తదీయావతారంబుల ననురూపం బైనవిధంబున శిక్షింతురు భక్తవత్సలా భవన్ముఖకమలనిర్గతమధురరచనామృతకళావిశేషంబుల నిజదాసుల మైన మాహృదయతాపం బడంగింపుము జగదుత్పత్తిస్థితిలయకారణప్రధానదివ్యమాయావినోదవర్తివై సర్వజీవనికాయంబులకు బాహ్యాభ్యంతరంబులయందు బ్రహ్మప్రత్యగాత్మస్వరూపప్రధానరూపంబుల దేశకాలదేహానస్థానవిశేషంబులం దదుపాదానానుభవంబులు గలిగి సర్వప్రత్యయసాక్షివై సాక్షాత్పరబ్రహ్మస్వరూపుండవై యుండెడినీకు నేమని విన్నవించువారము జగదాశ్రయంబై వివిధవృజిన సంసారపరిశ్రమోపశమనం బైనభవదీయదివ్యచరణశతపలాశచ్ఛాయ నాశ్రయించెద మని పెక్కువిధంబుల వినుతించి యిట్లనిరి. 343

క. తేజంబు నాయువును వి, భ్రాజితదివ్యాయుధములుఁ గ్రబరువడి వృత్రుం
డాజిముఖంబున మ్రింగెను, మాజయ మిం కెందుఁ జెప్పుఁగమా జగదీశా. 344

వ. అని యిట్లస్తుతిమనోహరంబు లైనవచనంబుల భక్తిపరవశులయి వినుతిసేయుచున్న దేవతలం జూచి యప్పరమేశ్వరుం డమృతప్రాయంబు లగుగంభీరభాషణంబుల ని ట్లనియె. 345

క. మదుపస్థానం బగుమీ, సదమలసుజ్ఞానమునకు గ్ర సంతోషమునం
బొదలెడు మదిఁ బ్రీతి నొందితి, వదలక నాభక్తి వాడిమి గ్ర వ్యర్థం బగునే. 346

వ. మతీయును బ్రీతుండ నైననాయందు భక్తులకుం బొందరానియర్థంబు లేదు విశేషించి నాయందు నేకాంతమతి యైనతత్త్వవిదుం డన్యంబులం గోరకుండు గుణంబులయందుఁ దత్త్వజ్ఞానగోచరుం డైనవాఁడు విషయనివృత్తచిత్తుం డై సంసారమార్గంబు నిచ్ఛింపండు కావున మీకు శుభం బయ్యెడు దధీచి యనుఋషిసత్తముండు గలం డతనిశరీరంబు[1]మద్విద్యాతిశయమహత్త్వంబునను దేజోవిశేషంబునను సారవంతం బై యున్నయ దతని నడిగి తచ్ఛరీరంబుఁ బుచ్చికొనుం డతండు పూర్వకాలంబున సశ్వి దేవతలకు నశ్వశిరోనామం[2]బను బ్రహ్మస్వరూపం బగునిష్కళంకం బయినవిద్య యుపదేశించిన వారలు జీవన్ముక్తిత్వంబు నొందిరి మతీయుఁ దద్విష్ణుపుత్రుం డయినవిశ్వరూపునకు మదాత్మకం బయినయ భేద్యకవచంబు నిచ్చెఁగావున నతం డతివదాన్యుం డశ్వి దేవతలచేత యాచింపం బడి దేహంబు వంచింపక మీ కిచ్చు నతనిశల్యంబులు విశ్వకర్మనిర్మితంబు లై శతధారలు గలయాయుధశ్రేష్ఠం బయి మత్తేజోపబృంహితం బయి వృత్రాసుర

---

1. మద్విద్యాతిశయంబునను సద్విద్యాతిశయంబునను దేజోమహత్త్వంబునను సారం బైయున్నయది. 2 బను నిష్కళంకం బైనబ్రహ్మవిద్య.

శిరోహరణకారణం బయి యుండు దానంజేసి మీరు పుపర్లబ్ధతేజోస్త్రాయుధసం
పదలు గలిగి వెలింగెదరు విశేషించియు మద్భక్తవరు లయినవార లేలోకం
బుల నెవ్వరికి నజయ్యులు కావున మీకు భద్రం బయ్యెడు మని యూదేశించి
భూతిభావనుం డైనభగవంతుండు నారల కదృశ్యుం డయ్యె నప్పుడు దేవతలు
దధీచిమునికడకుం జని యశ్వలం బురస్కరించుకొని యి ట్లనిరి. 347

ఆ. దేహి సుఖము గోరి దేహంబు ఘటియించు, దేహి విడువలేఁడు దేహమెపుడు
దేహి యస్మదీయదేహంబుకొఱకు నై, దేహ మీఁ గదయ్య దేవతలకు. 348

ఉ. ఎక్కడ నెల్లలోకముల నెవ్వరుఁ గోరనికోర్కి నేఁడు మా
తెక్కలిపాటు కై తివిరి దేహము వేఁడఁగ వచ్చినార మే
మెక్కడఁ దీవ్రకర్మగతి నెక్కడ దైవకృతంబు గాక యీ
[1]రొక్కపుదాన మీవరుస నోయక వేఁడుదురే జగంబులన్. 349

క. నీచగతి యెల్లభంగుల, యాచన యని తెలిసి తగని నడుగుదురేనిఁ
యాచకవర్గములోపల, [2]నీచకు లనఁబడరె యెంతనేర్పరు లైనన్. 350

క. అడుగఁగ రానివస్తువు, లడుగరు బతిమాలి యెట్టినర్థులు నిను నే
మడిగితిమి దేహ మెల్లను, గడు నడిగెదువారి కేడ కరుణ మహాత్మా. 351

ఉ. నావుడు నాదధీచియు మనంబున సంతస మంది నవ్వి సం
భావితవాక్యపద్ధతులఁ బల్కుచు నిట్లనెఁ బేర్మితోడ నో
దేవతలార ప్రాణులకుఁ దెక్కలిమృత్యుభయంబు పూను టే
భావములం దలంపరు కృపామతి నెన్నఁడు మీమనంబులన్. 352

ఆ. ఎలమిఁ బ్రదుక నిచ్చనియించినవారికి, దేహ మెల్లభంగిఁ దీపు గాదె
యచ్యుతుండు వచ్చి యర్థించె నేనియుఁ, దన్ను నిచ్చునట్టిదాత గలఁడె. 353

వ. అదియునుం గాక. 354

సీ. అర్థంబు వేఁడెడు నర్థులు గలరు గా, కంగంబు వేఁడెడియర్థి గలఁడె
తగుకోరికల నిచ్చుదానశీలుఁడు గాక, దనదేహ మీనేర్చుదాత గలఁడె
యీ నేర్చువాఁడు దన నిచ్చిన రోయక, చంపెడునట్టియాచకుఁడు గలఁడె
చంపియుఁ బోవక శల్యంబు లన్నియు, నేటి పంచుకపోవువారు గలరె

ఆ. రమణ లోక మెల్ల రక్షించువారికి, హింస సేయుబుద్ధి యెట్టు లొడమె
భ్రాంతి యైనయట్టి ప్రాణంబుపైఁ దీపు, తమకుఁబోలె నెదిరి దలఁప వలదె.

వ. అనిన దేవత లి ట్లనిరి. 356

తే. సర్వభూతదయాపరస్వాంతులకును, బుణ్యవర్తను లగుమిమ్ముబోటివారి
కమితసతీర్థికాముల కలఘుమతుల, కియ్యరానిపదార్థంబు లెవ్వి గలవు.

ఆ. అడుగరానిసొమ్ము నడుగ రా దని మానఁ, డడుగువానిమాట లడుగ నేల

---

1 చక్కనిదాన 'మీ' నొక్కఁడు చాలునె. 2 నీచకయాచకము గాదె నిర్ణయమతికిన్.

భ్రాంతి నడుగుచోటఁ బ్రాణంబు లేనియు, నిచ్చువాఁడు దానపఁడిచ్చుఁగాని.
వ. అని పరసంకటంబు దలంపక నిలింపులు (గార్యపరతన్ సవినయ) వాక్యపరంపరలఁ
బ్రార్థించిన నతఁడు దరహసితభాసితవదనుం డై యఖిలలోకధర్మం బెఱింగియు
నొక్కింతకాలంబు ప్రతినాక్యం బిచ్చితి దీని సహింపం దగుదురు మాయట్టివార
లకుం బ్రియం బగునేని నెప్పుడైన విడువం దగినశరీరంబు విడుచుట యేమిదుర్ల
భం బధ్రువం బైనయీశరీరంబుచేతం గీర్తిసుకృతంబుల నెవ్వం డార్జింప
కుండు నతండు పాషాణాదులకంటె నతికష్టుండు మాయట్టిపుణ్యశ్లోకులచేత
నాశింపంబడినయీశరీరం బస్థిమేయధర్మార్జితం బే దేహంబుచేతి నేనియు సకల
భూతంబులు శోకానుభవంబున శోకించు హర్షానుభవంబున హర్షించు నట్టి
మహాకష్టదైన్యాకరం బైనయీశరీరంబు కాకశునకసృగాలాదులపాలు గాకుండ
మే లయ్యె ననిశ్చితాత్ముండయి దధీచి దత్వాసులోకనంబుచేతి నిరసితబంధనుం
డై బుద్ధిం ద్రియమానసంబులతోఁగూడినయట్టి త్వజ్జునిం బర బ్రహ్మస్వరూపం బైన
భగవంతునందు నేకీభూతంబుసేసి యోగజ్ఞానంబున శరీరంబువిడిచె నప్పు డింద్రుం
డతనిశల్యంబుల విశ్వకర్మనిర్మితం బై నిశితశతధారాసమావృతం బై వెలుంగు
వజ్రాయుధంబుఁ గైకొని భగవత్తేజోపబృంహితుం డయి యైరావతారూఢుం
డై సకల దేవోత్తమగరుడగంధర్వఖచరకిన్నరకింపురుషసిద్ధవిద్యాధరపరిసేవితుం
డై సకలమునిజనంబులు వినుతింపఁ ద్రిలోకహర్షకారి యై (భగవదనుగ్రహసం
ప్రాప్తమహోత్సాహవికసితసదనారవిందుం డై) వృత్రానురుపై నడిచె నప్పుడు.
ఉ. వృత్రుఁడు మాంసనాస్థ్యపగవిత్రుఁడు లోకజిఘాంసకక్రియా
సూత్రుఁడు విగ్రహగ్రహణగస్థిరవాక్యవివేకమానచా
రిత్రుఁడు దేవతోరగదగీకృతవక్త్రుఁడు రోషదూషితా
మిత్రుఁడు శత్రురాకఁ గని గమిక్కిలి యైనయుగాంతకాకృతిన్. 360
క. మెండు గలదనుజనాయక, మండలములు గొల్వ నడచె గమహితోద్ధతి వే
దండములనడుమఁ జనునడ, గొండయునుంబోలె నిబిడగకోపోద్ధతుఁ డై. 361
క. కాలగళుఁ డుడరి కడునడిఁ, గాలునిపైఁ గవయుమాడ్కి గఖరతరరవసం
1చాలితపూర్వదిగంతరుఁ, డై లీల మహేంద్రుమీఁద గనతఁ డరిగె నృపా. 362
వ. ఇట్లు రుద్రగణంబులు మరుద్గణంబులు నాదిత్యగణంబులు నశ్వినీదేవతలుఁ బితృ
దేవతలు విశ్వేదేవులు నహ్ని యమ నైరృతి వరుణ వాయు కుబేరేశానాదులు
సిద్ధసాధ్యకిన్నరకింపురుషగరుడగంధర్వఖేచర ప్రముఖంబులగునిం ద్రసైన్యంబుల
తోడ నముచియు శంబరుండును ననర్వుండును ద్విమూర్ధుండును వృషభుండును
నంబరుండును హయగ్రీవుండును శంకుశిరుండును విప్రచిత్తియు నయోముఖుం
డును బులోముండును వృషపర్వుండును హేతియుఁ బ్రహేతియు నుత్కటుండు

---

1. చారిత సర్వదిగం... నడగె నృపాలా.

ను ధూమ్రకేశుండును విరూపాక్షుండును గపిలుండును విభావసుండును నిల్వ
లుండును బల్వలుండును దండశూకుండును వృషధ్వజుండును గాలనాభుండును
మహానాభుండును భూతసంతాపనుండును వ్యకుండును సుమాలియు మాలియు
మున్నగు దైతేయదానవయక్షరాక్షస నవ్యసంఖ్యంబు లగునృత్రాసుబలంబు
లంతంతం దలపడి సమరంబు సేసి రప్పుడు. 363

చ. అసురులకుఁ గురావలికి నసయ్యె మహారణ మప్పు డొండొరుల్
ముసల గదాసి కుంత శర ముద్గర తోమర భిందిపాల ప
ట్టిసపటుశూలచక్రముల నేవలు సూపి యదల్చి యార్చుచున్
మసలక కప్పి రస్త్రముల మాఁగొని మంటలు మింట నంటఁగన్. 364

క. ఒండొరులఁ గడవ నేసిన, కాండము లాకాశపథముఁ గప్పి మహోల్కా
[1]దండంబు లొలసి నిష్ఠుర, భండనముఖ మొప్పఁ జూడఁ బ్రళయోచిత మై.

చ. సురవరు లేయుబాణములు సూడ్కి కగోచర మై నభస్థలం
బటిముటిఁ గప్పి [2]రేసి దివసాంతముఁ జేసినలీల నాసురే
శ్వరబల[3]యూధవీరులును సాయకపంక్తులచేత నాని రూ
పఱు [4]శతధూళిఁ జేసి పఱు నై సతమం బొనరించి యార్చుచున్. 366

చ. సమరమదాంధు లై సురనిశాచరవీరులు సైనికాంఘ్రిసం
క్రమితమహీపరాగములు గ్రమ్మిన నుమ్మలికంపుఁజీకటుల్
దమకనుదోయి కడ్డముగఁ దారొక్కనినం జల మూఁది పోరి రా
క్రమితనిజాంతరంగపరిఘట్టితరోషమహాగ్ని పెంపునన్. 367

క. అతిగళితరక్తధారా,ప్లుతములతోఁ గాసఁబడిరి నైనికులు మహో
ద్ధతరోషనహ్నికీలలు, వితతం బై పిక్కటిల్లి నెడలెడిభంగిన్. 368

సీ. రవణించుశింజినీనటంకారరవములు, భటసింహనాదంబుఁ బరిభవింప
భీషణోత్తమహాయహేషావిషూషంబు, కరిబృంహితస్ఫూర్తిఁ గ్రందుకొలుప
సమరనిశ్శంకాంకశంఖనినాదంబు, నేమిస్వనంబుల నిహ్నవింపఁ
దుముల మై చెలఁగెడునదుందుభిధ్వానంబు, లట్టహాసంబుల నాక్రమింప
తే. ఘటితశస్త్రాస్త్రనిష్ఠురనిష్ఠ్యూత[6]ఖరకనోనోరువిస్ఫులింగంబు లడరి
దివ్యకోటీరమణిఘృణి నధిక్కరింప, సమర మొనరించి రసురులు నమరవరులు.

న. ఇట్లు ప్రళయసంరంభవిజృంభితసముత్తుంగరంగత్తరంగితభైరవారావనిష్ఠ్యూతని
ష్ఠురమహార్ణవంబునుంబోలె యుగాంతసంక్రాంతరుంధ్రూపవనపరికంపితదీర్ఘ
నిర్ఘాతనిబిడనిష్ఠురనీరదంబులుంబోలె నుభయసైన్యంబులుం గలసి సంకులసమ
రంబునలువునమయంబున యుగాంతకృతాంతసకలప్రాణిసంహారకారణలీలయుం

---

1. దండములువోనినిష్ఠుర. 2 లేసి. 3 యోధవీరులును. 4 శరధూళితోడఁ బఱు పైన. 5 నిస్సా
ణాంక. 6 నోగ, ఖరకరకఠోరు.

బోలెఁబడాతిరాహుత్తగజారోహకరథికమహారథికవీరులొండొరులు చండగతిం
గాండంబులు పఱపుచు గదలం జదుపుచుఁ గత్తులఁ గత్తళంబులఁ జినుఁగం బొడు
చుచు నడిదంబుల నడుచుచుఁ గుంతంబులం గ్రుచ్చుచుఁ గుఠారంబుల వ్రచ్చుచు
ముసలంబుల మోఁదుచు ముద్గరంబులం బాఁదుచుఁ జక్రంబులం ద్రుంచుచు
సబళంబుల నొంచుచు సురియల మెఱుముచు శూలంబులఁ దుఱుముచు వాజుల
కుతికియు వాలంబుల నతికియుఁ దొడలు తుండించియుఁ దొండంబులు ఖండిం
చియు మెడ లెడయించియు మెదళ్లి గెడయించియు నడుములు ద్రుంచియు నా
సికలు ద్రెంచియుఁ బదంబుల విఱిచియుఁ బార్శ్వంబులం జఱిచియు గజంబులఁ
బఱిపియు గాత్రంబుల నుఱిపియుఁ గుంభంబులఁ బగిలించియుఁ గొమ్ములఁ బెక
లించియు హస్తంబులఁ దుండించియు నంగంబులఁ జించియు రథంబుల నలియిం
చియు రథికులం బొలియించియు సారథులం జంపియు సైంధవంబుల దంపియు
శిరంబుల నొగిలించియు సీసకంబులగిలించియు ఛత్త్రంబులనుఱుమాడియుఁ జామ
రంబులం దుఱుమాడియు సైన్యంబులఁ జదిపియు సాహసుల మెదిపియు (నడు
ములు ద్రుంచియు మఱియును) బరస్పరగుణవిచ్ఛేదనంబును ననోన్యకోదండఖం
డనపటుత్వంబును నుభయసైంధవధ్వజసారథిరథకరథవికలనంబును నొండొరుల
పాదజానుజంఘూహస్తమస్తకనిర్దళితంబును రక్తమాంసమేదఃపంకసంకలితసమ
రాంగణంబును నై యతిఘోరభంగిం బెనంగి రప్పుడు. 370

చ. సమజయముక్ సమాపజయశ్రీసామ్యపరిశ్రమముక్ సమాంచి
క్రమము సమాస్త్రశస్త్రబలగర్వము నై కడుఘోరభంగి నా
సముచితరాజసైన్యగణనాథులతోడ నిశాచరేశ్వరో
త్తములు సురంబు సేసి రొగిఁ దారొక్కని వృత్రబలంబు ప్రాపునన్. 371

వ. అప్పుడు. 372

లయగ్రాహి.

మొత్తముగఁబాఱుపెనుగొనెత్తురుమహానదులఁదత్తఱముతోనుఱికిగుఱ్ఱకుత్తుకలుమోపిం
జిత్తముల నుబ్బి వెనగొనెత్తుకొనుభూతములగుత్తుకొనిశాకినులు గ్రొత్తలెడిమాంసం
బుత్తలముతోమెసఁగినృత్తములుసేయుమదగ్రమత్తఘనడాకినులుగృత్తగతిఁబ్రేవుల్
బొత్తరములందిగిచి గ్రమ్మెత్తమెదడులొనసిగుత్తిగొనుచుండభయవృత్తిఁ గల నొప్పెన్.

వ. ఇట్లు దేవదానవులు నర్మదాతీరంబునఁ గృతయుగంబునం దలపడి త్రేతాయు
గంబు సొచ్చునంతకాలంబుఁ బోరు దారుణంబుగాఁ జేయు చుండ నంత వృత్రా
సురుభుజబలంబుపెంపునఁ దెంపుసేసి కంపింపక నిలింపులపై రక్కసులగుంపులు
సొంపుపెంపు చూపి మహావృక్షపాషాణగిరిశిఖరంబులు వర్షించిన. 374

మ. గిరిపాషాణమహీజముల్ గురియఁగా గీర్వాణు లన్నింటి ని

ష్ణురనారాచపరంపరల్ వఱపుచుం గ్రొ జూర్ణంబుఁ [1]గావింప ని
ర్భరలీలం దమచేయుస త్త్వములు దోగ్రర్భంగంబు లై పోవఁగాఁ
దెరలక్ రాక్షసయోధవీరులు మదోగ్రద్రేకంబు సంధిన్న మై. 375

క. ప్రచురముగ రాక్షసావళి, ఖచరులపై నేయునిబిడగ్రకాండావళి దు
ర్వచనుఁ డెడనాడుమాటలు, సుచరిత్రునియందుఁబోలెఁ గ్రొ జొర వయ్యె నృపా. 377

వ. అప్పుడు.

వసమయూరము.

అంత సురలేయునిబిగ్రడాస్త్రములపాలై, పంతములుదక్కి-హతగ్రపౌరుషముతో ని
శ్చింతగతి రక్కసులుగ్రసి గ్గుడిగిభూమిక్, గంతుగొని పాఱి రపగ్రకారపరులార్వన్.
క. కొండలఁ బోలెడురక్కసు, లొండొరులం గడవఁ బాఱి గ్రరు [2]క్కటి పటుకో
దండముఖసాధనంబులు, భండనమున వైచి దివిజగ్రపతు లార్వంగన్. 379
వ. ఇట్లు సమరతలంబు నాసి తనప్రాపు దూసి తీసి పఱచు చుండుపండినాయకులం
జూచి యకుటిలమతిం బకపక నగి వృత్రాసురుం డి ట్లనియె. 380
ఉ. తుల్లకవృత్తి మీ కగునె గ్రశూరుల కిమ్మొయిఁ గీ ర్తిభోగముల్
గొల్ల గఁ జేయుచావు మదిఁ గ్రగోరినవారల [3]కేను గల్ల నీ
తల్లడ మంది యీసమరగ్రధర్మము మాని తలంగఁ బాడియే
మల్లుఁడు దుర్దమప్రధనగ్రమత్తుఁడు వృత్రుని ప్రా పెఱుంగరే. 381
క. చావు ధ్రువ మైన ప్రాణికిఁ, జావులు రెం డరసికొనుఁడు గ్రసమరముసందుఁ
భావింప యోగమందును, జావంగా లేనిచెడుగుగ్రచావుం జావే. 382
వ. అని వాసుదేవతేజోవిశేషవిశేషంబు లై దవానలకీలలంబోలె వెలుఁగుచు వెఱచి
వె న్నిచ్చి పఱచుననుఱుల వెనుకొని తెఱుముసురవీరులం జూచి హుంకరించి
స్వర్గానుభవంబున నిచ్చ లే కుండెనేని మదవలోకనస్పర్శనమా త్రంబు ముందర
నిలుతురు గాక యని యేచి కల్పాంతాసల్పఘనఘనాటోపంబునుంబోలెఁ గఠోర
కంఠహుంకారభర్జనంబులఁ గర్జిల్లుచుఁ బ్రళయకాలపవనపరిభాసితమహాశిఖిశి
ఖావళులఁ దృణీకరించుకుటిలావలోకనంబుల నాలోకించుచుం గాలపరిపక్వలీలా
లోలుం డయినశూలిపోలిక నాభీలమూ ర్తి యై సకలజీవభారభరణదుర్భరభగ్న
బ్రహ్మాండభాండమహాధ్వానంబుగా నాస్ఫోటించిన. 383
ఉ. కూడె జగంబు లన్నియును గ్రగ్రంకిరి సూర్యసుధాంశు లద్రు లూ
టూడె నభస్థలం బగిలె గ్రనంబుధు లింకె నుడుగ్రహాళిఫ
ట్టూడె వడిఁ దిశల్ వగిలె గ్రనుర్వర క్రుంగె నజాండభాండ మ
ల్లాడె విధాత బెగ్గడిలె గ్రనార్చుచు వృత్రుఁడు బొబ్బ వెట్టినన్. 384

1. గావించి నిర్భర...స త్త్వములతోభంగంబులై...దెరలెక్ 2 రుత్కటపటు. 3 కైనఁ గల్గుఁ జీ.

లయగ్రాహి.

కూలిరివియచ్చరులుగ్రసోలిరిడిశాధిపులుగ్రవ్రాలిరమరవ్రజముగ్రదూలిరురగేంద్రుల్
[1]వ్రేలిరి మరుత్తులెదగ్రజాలిగొని రాశ్వినులుగ్రకాలుడిగిరుద్రులవగ్రలీలఁ బడిరార్తిఁ
వ్రేలిరి దినేశ్వరులు గ్రకీలెడలినట్లు సురగ్రజాలములు పెన్నిదురగ్రపా లగుచు ధారా
భీలగతితోడఁ దమగ్రకేలిధనువుల్ విడిచి గ్రనేలఁ బడి మూర్ఛలనుగ్రదేలిరి మహాత్మా.

వ. ఇట్లు కఠోరకంఠనాదం బొనర్చిన నశనిపాతంబునం గూలు ప్రాణిచయంబుభంగి నంగంబు లెఱుంగక రణరంగంబునం బడి బిట్టు మూర్ఛిల్లిన దివిజరాజప్రైన్యం బుల నృత్రాసురుండు సంగరరంగదుర్దముండై మహీవలయంబు పదాహతుల గజ గజ వడంక నిశితశూలంబు గేల నంకించుచు మదించిసభద్రమాతంగంబు కమ లవనంబు చొచ్చి మట్టి మల్లాడువిధంబున నిమీలితాక్షుం డయి తనపదతలం బుల రూపంబులు మాయం జమురుచు వెక్కసంబుగఁ గ్రీడించువానిం గని వ జ్రి వజ్ర(శతోపమ)నిష్ఠురగదాదండం శాభీలభంగిఁ బ్రళయకాలమార్తాండ చండపరివేషఘోరంబుగాఁ ద్రిప్పి వైచిన. 386

మ. అది మింటం బెనుమంట లంటఁ బఱు చై గ్రయాభీలవేగంబునం
గదియఁ వచ్చిన లీల వామకరసంగ్రక్రాంతంబు గావించి బె
ట్టిదుఁ డై చేరి సురారి దానిఁ గొని కాఁకరినోర్యగుపాతంబులం
జదియఁ మోఁదె గజేంద్రమస్తకము నుగ్రత్సాహైకసాహాయ్యుఁ డై. 387

ఆ. అగ్గజంబు గులిశగ్రహతిఁ గూలుకులమహీ, ధ్రంబుఁ బోలె రక్తధార లురుల
మస్తకంబు నగిలి గ్రమద మలికి జిఱుజిఱుఁ, దిరిగి భీతితోడఁ గ్రదెరలి పఱచె. 388

ఉత్సాహము. గజము దెరలి దాని కొఱలి గ్రకంప మొంది పాఱఁగా
భజన నింద్రుఁ డంకుశమునఁ గ్రబట్టి బిట్టు నిల్పుచుం
నిజసుధా[2]రసైకపానగ్రనిర్ణయార్ద్రకరమునఁ
ఱుజుత మీఱ నిమిరె సదియు గ్రకీర్తి మెఱసి క్రమ్మఱన్. 389

వ. ఇవ్విధంబున నైరావతంబును సేద దేర్చుచు నెదుర నిలుచున్నభిదురపాణిం గని తోఁబుట్టువుఁ జంపినకొంపు దలంచి మోహశోకంబుల విపర్యాసంబుగా నవ్వు చు నాహవకామ్యార్థి యై వృత్రుం డిట్లనియె. 390

శా. నాకుం బెద్దన నీకు సన్నుహువు దీగ్రనాతరక్షుఁ శుభా
లోకుం జంపితి విట్లు పాపమతి వై గ్రలోభంబుతో నియ్యెడఁ
లోకుల్ నవ్వఁగ మద్భుజాపటిమకుఁ గ్రలో నైతి వీశూలమం
దాకంపింపఁగ నిన్ను గ్రుచ్చి ఋణముగ్రత్తుర్మండి నై వేర్చెదన్. 391

---

1 ‹వ్రేలిరి దివౌకసులు›కాలుడిగిరుద్రు లవ›లీలఁబడిరశ్వినులు›జాలిగొని రార్తిన్. 2 రసార్ద్రీ హస్తనిభృత మైనకరమునఁ. 3. రూఢిఁ జెలిసి క్రమ్మఱన్.

క. ఎట్టితులు వయినఁ గానీ, నెట్టన తన బ్రదుకుకొఱకు నీవలె గురువుం
జుట్టమును బూజ్య బ్రాహ్మణుఁ, బట్టి వధింపంగఁ గలఁడె నీ పశువుంబోలెన్. 392

చ. దయయును సత్యముఁ బిడిచి నీ ధర్మము మాని యశంబుఁ బాసి శ్రీ
జయములఁ బాఱఁ దోలి పురుషత్వము గానక లోకనిందితా
హ్వయుఁ డగువానిచావునకు నీ నార్యులు గుందుదురే నృగాలముల్
ప్రియమున నంటునే శవముఁ నీ 1బ్రేలక చేరునె కంకగృధ్రముల్. 393

క. నిక్కఁ మగుపాపములచేఁ, జిక్కితివి నిశాతశూలశిఖరాగ్రమునఁ
ద్రుక్కించి నీదుమాంసము, గుక్కలు నక్కలును బెజికికొని తినఁజేతున్. 394

ఉ. దీకొని నీకు నేఁ డిచట నీ ది క్కని వచ్చినవారు గల్లి రే
నేకమతిం బిశాచముల నీ కెల్లను దృప్తిగ మన్నిశాతశూ
లైకమహాగ్నికీలల నశేషవిధంబుల సోమయూజి నై
మేకలఁ జేసి వే ల్చెద నశేషమేయమగోగ్ధ్రి స్రుక్కులి యియ్యనిన్. 395

క. కాక ననుఁ గులిశధారల. దీకొని నిర్జింపఁ గలిగి నీ తేనియు భూతో
ద్రేకంబు నేసి శూరుల, ప్రాకటపదపద్మధూళి నీ 2భాగం బగుదున్. 396

వ. అని మఱియు వాసుదేవకృపాలబ్ధమర్మనీక్ష్యుం డై నవజ్రహస్తునిం గని యిట్లనియె.

సీ. సందియం బేటికి నీ జంభారి వేవేగ, భిదురంబు వ్రేయు మా నీ భీలభంగి
నతిలోభి నడిగినయర్థరాశియుఁబోలెఁ, గడపకు మిది వృథ నీ గాదు సుమ్ము
మురమర్దనునితేజమున నాదధీచి వి, ద్యాతిశయంబున నీ నధిక మయిన
యది గాన హరిచే నియంత్రితోన్నతుఁడ వై, గెలువుము శత్రుని నీ టడంచి

ఆ. యెందుఁ గలఁడు విష్ణుఁ డీ డందు జయ శ్రీలు, వొందుగాఁగ వచ్చి నీ పొందుచుండుఁ
గాన భక్తవరదుఁ డీ గమలాక్షు సర్వేశు, పదములందు మనముఁ బదిలపఱుతు.

వ. ఇపుడు వజ్రధారలం ద్రెంపంబడినవిషయభోగంబులు గలవాఁడ నయి శరీరంబు విడిచి భగవద్ధామంబు నొందెద నారాయణునిదాసుండ నై ననాకు స్వర్గమర్త్య పాతాళంబులం గలసంపద్భోగంబులు 3నిచ్చగింపంబడవు త్రైవర్గికాయాసరహితం బయినమహైశ్వర్యంబు ప్రసాదించుం గావున ననుపమేయం బయిన భగవత్ప్రసాదం బన్యుల కగోచరం బద్దేవునిపాదైకమూలంబుగా నుండుదాసులకు దాసానుదాసుండ నగు చున్నవాఁడ నని యప్పరమేశ్వరు నుద్దేశించి. 399

చ. అరయఁగ భక్తపాలనము నీ లైన 4భవద్గుణజాల మాత్మసం
స్మరణము సేయ వాక్కు నిను నీ సన్నుతి సేయ శరీర మెల్లఁ గిం
కరపరివృత్తి సేయ మదిఁ నీ గాంక్ష యొనర్చెదఁ గాని యొల్ల నే
నరిది ధ్రువోన్నతస్థలము నీ 5నబ్జజుపట్టణ మింద్రభోగమున్. 400

---

1. ప్రేలఁగ; వ్రేలఁగ 2. భరియింతుఁ దలన్. 3. నిచ్చగింపఁబడు 4. భవచ్చరితంబు లాత్మ. 5. నబ్జజుపట్టము నింద్ర.

ఉ. ఆఁకలి గొన్నక్రేపులు రయంబున నీఁకలు రానిపక్షులున్
దీకొని తల్లికిఁ మఱి విరోధగతుం డగుభర్త కంగజ
వ్యాకులచిత్త యైనజవరాలును దత్తఱి మందుభంగి నో
శీకర పంకజాక్ష నినుఁ జేరఁగ నామది గోరెడుం గదే. 401

క. [1]నాకును సఖ్యము పుణ్యశ్లోకులతోఁ గాని తత్త్వవిశేషజ్ఞులు సంసా
[2]రైకవిమోహులతోడం, గాకుండి నొనర్పు మయ్య రాకంజదళాక్షా. 402

వ. అని పలుకుచు. 403

మహాస్రగ్ధర. హరిపై సర్వాత్మపై సత్యగణితగుణుపై రసంతరంగంబు పర్వఁ
సరిమే నుప్పొంగఁ జూవుఁ రాజయమును సరిగా రసంతసం బందుచుఁ భీ
కరుఁ డై కాలాగ్నివోలెం రగలుచుఁ గవిసెఁ రగర్వదుర్వారుఁ డై దు
ర్భరలీలఁ భూమి గంపింపఁగ దిశ లద్రువఁ రభండనోద్దండవృత్తిన్. 404

క. దోరఁకొని ప్రళయోదకమున, హరిపైఁ గైటభుఁడు గవియురహంకారమునఁ
సురనాథుమీఁద వృత్రా, సురుఁడు మహోద్వృత్తి నడిచె రశూలాయుధుఁ డై.

శా. కల్పాంతాగ్నియుఁబోలె నుల్కఁ లెగయం రగాఁ ద్రిప్పుచుఁ దీన [3]నో
యల్పా చాపు మటంచు శూలము రయం రఁ బారంగఁ బై వైచినం
బోల్పం గోటిరవిప్రకాశత దివిం రఁ బోవంగ వీక్షించి యా
[4]వేల్పుల్ వొంగఁగ వజ్రధారఁ దునిమెఁ రవిన్మాణ మొప్పారఁగన్. 406

ఆ. శూల మప్పు డతఁడు రస్రుక్కఁక ఖండించి, పూని తోన కదిసి రభుజముఁ ద్రుంచె
నసుర గనలి యేక రహస్తుఁ డై పరిఘంబు, గొనిమహేంద్రుఁగిట్టిరహనువులడిచె.

ఏ. ఇట్లు ప్రళయకాలభీషణపరివేషవెట్టంబు గా కోపంబునం బరిఘంబుఁ ద్రిప్పి కు
ప్పించి గజకుంభస్థలంబు భగ్నంబునేసి యింద్రుహనుప్రదేశంబును నిష్ఠురాహతి
నొంచిన. 408

క. గజము మద ముడిగి తిరుగుచు, గుజగుజ్జనై గీఁకవెట్టఁ రగులిశము నేలఁ
భజన చెడి విడిచె నింద్రుఁడు, గజబిజితో బెగడె నసురరకడిమి జగంబుల్. 409

క. గరుడుఁడు పొదివినసర్పము, కరణిఁ వృత్రాసురేంద్రరకడిమికి లో నై
తిరుగుడు వడ్డహరిం గని, పురపుర నాహా యటంచుఁ రబొగిలిరి దివిజుల్. 410

వ. అప్పుడు. 411

ఆ. గజముపాటు సూచి రకడుదీనగతిఁ జూచి, పవి కరంబు జాఱి రపడుటఁ జూచి
యుద్ధధర్మ మెఱిఁగి రయున్న వృత్రునిఁ జూచి, సిగ్గుతోడ వజ్రి రశిరమువాంచె.

వ. ఇట్లు యుద్ధరంగంబున శత్రుసన్నిధిం గరంబు జాఱినవజ్రంబుఁ బుచ్చికొనక నివ్వెఱుపడి లజ్జించి యున్నపాకశాసనుం జూచి వృత్రుం డిట్లనియె. 413

క. దురమునఁ గైదువు వైచిన, శర ణన్నను వైరిజనులఁ రజంపము మది ని

---

1. మా కీసఖ్యము. 2. రైకసమూహులతోడను. 3. నో రల్పా. 4. వే ల్పప్పొంగుచు.

వ్వెఱఁ గంద నేల కులిశము, కర మరుదుగఁ బుచ్చికొనుము కాంచితి నింద్రా.

సీ. వజ్రంబుఁ గైకొని వైరి నిర్జింపు మి, ట్లడలంగ వేళ గా దమరినాథ.
యెనయ దేహాధీను లైన[1]మూర్తుల కెల్ల, సీసు లక్ష్మీశు సర్వేశుఁ బాసి
కడతేఱు జయములు గల్గునె యెం దైనఁ, దలపోసి చూడుమా తత్త్వబుద్ధి
[2]సిలోకపాలకు లెవ్వనివశగతి, వలఁ బడ్డపశులవ్రతనమునఁ

తే. జిక్కి చేష్టలు సేయుచుఁ గొంత గాంతు, రట్టిమృత్యుబలంబుల నాత్మజయము
తమది గాఁ గోరి యజ్ఞానతంత్రు లగుచుఁ, గమలలోచనులీలావికారములను.

తే. మెఱయ యంత్రమయం బైనమృగముభంగి,దారునిర్మిత మైనట్టితరణిపోల్కి
శక్రయెఱుఁగుమ యీభూతజాలమెల్ల,ధనశపం కేరుహాక్షుతంత్రములుగాఁగ.

వ. మఱియు భూతంబులచేతను నింద్రియంబులచేతను నవశుం డైనపురుషుండు ప్రకృతిచేత వేఱు సేయంబడినయాత్మ పరమేశ్వరానుగ్రహంబు వాసి సుఖియించుచుండు నవిద్వాంసుం డైనవాఁ డనవరతంబుఁ దన్ను స్వతంత్రుంగాఁ దలంచుచుండు భూతంబులవలన భూతంబులు వుట్టుచుండు నాభూతంబులు భూతంబులచేత భక్షింపంబడుచుండుఁ బురుషున కాయువు క్షీయును గీర్తియు నైశ్వర్యంబును మొద లయినవి యనుభవింప నెంతగాలంబు ప్రాప్తం బంతగాలంబు నివసించు నాపాప్తస్థంబు దీఱినఁ బురుషుండు చాలిం గొందిన నవి యుండకపోవుచుండుంగావున (గుణంబును నవగుణంబునుఁ) గీర్త్యపకీర్తులును జయాపజయంబులును సుఖదుఃఖంబులును [5]జావుబ్రదుకులును సమంబు లయి కలుగుచుండు నజ్ఞాని యైనవానికి సత్త్వరజస్తమోగుణంబులు గలిగి యుండు సట్టినానికి గుణమయంబు లైనయింద్రియాదులె యాత్మ యని తోఁచుచుండుం గావున నాఁ డాగుణంబులచేత బద్ధుం డగు నాగుణంబులకు సాక్షిమాత్రం బగుశరీరంబు వే ఱని యెవ్వఁ డెఱుంగనోపు వాఁ డాగుణంబులచేత బద్ధుండు గాఁడు గావున గుణంబులును గుణియును భోక్తయును భోగ్యంబును జయంబును నపజయంబును హార్తయును హాన్యంబును నుత్పత్తిస్థితిలయకర్త యై సరోత్కృష్టుం డైనయప్పరమేశ్వరుండె కాని యన్యంబు లే దిప్పు డొక్కహస్తంబు నాయుధం

---

1. 'భూమూర్తుల కెల్ల 2. నీలోకచయమెల్ల నెవ్వని 3. జింతసేతు, గమృతిమర్త్యబలంబును నాత్మ. 6. భూతేంద్రియాంతఃకరణంబులను ప్రకృతి పురుషుండు నైనభగవంతునియనుగ్రహంబు లేమి స్వర్గాదులయందు సమర్థంబులు గావు ప్రకృతిచేత వశుం డైనపురుషుండు సుఖదుఃఖంబుల నవరతం బనుభవించుచునుండి తన్ను స్వతంత్రునిగాఁదలఁ చుచుండుఁగాని స్వతంత్రుండుగాఁడు స్వతంత్రుండైన యీశ్వరుండు భూతంబులవలన భూతంబులఁ బుట్టించుచుండు నాభూతంబులు భూతంబుల భక్షించుచుండుఁ బురుషునకు' వ్రా. ప్ర. 5'మృత్యుజీవితంబులును ననుద్వంద్వంబులకు సముండు గావలయు సత్త్వరజస్తమంబులు ప్రకృతిగుణంబు లాగుణంబులకు సాక్షిమాత్రం బైనయాత్మ నెవ్వఁ డెఱుంగనోపు వాఁ డాగుణంబులచేత' అని కొన్నిప్రతులు.

బునుం బోయినను భవత్ప్రాణాపహరణ(ంబునకు) సమర్థుండ నగు చున్ననన్నుం
జూడు మని (వృత్రాసురుండు) మఱియు ని ట్లనియె. 417

తే. వాహనంబులుసారెలు ధ్వజము,లూర్జితాతపత్రము లసువులె ధ్వజయొడ్డనములు
గాఁగఁబోరెడునీదూత్యకర్మమందు. నెసఁగుజయముఁబరాజయమ్ము మెవ్వఁడెఱుఁగు.

చ. అనవుడు వృత్రుమాటలకు ధ్వనద్భుత మంది సురేంద్రుఁ డెంతయుం
దనమదిఁ గుత్సితం బుడిగి ధైర్యముగా నతనిం దలంచి కై
కొనియెఁ గరంబునక్ దిగువఁ ధ్వగూలినవజ్రము నప్పు డాత్మలోఁ
దనరె జగంబు లన్నియు ముధ్వదంబునఁ బొందిరి ఖేచరావళుల్. 419

క. రాహుగ్రహవక్త్రగుహా, గేహాంతము వాసి వచ్చి ధ్వకిరణావళి స
ద్బాహుళ్య మొప్ప వెలిఁగెడు, నాహరిదశ్వుండుఁబోలె ధ్వహరి యొప్పె నృపా. 420

వ. ఇట్లు కరకలితవజ్రాయుధరుఙ్మండలమండితదిఙ్మండలుం డయి జంభారి గంభీరనా
కర్యంబుల విస్మయమందస్మితముఖారవిందుం డయి వృత్రుసకిట్లనియె. 421

క. ఓదానవేంద్ర నీమతి, వేదాంతముఁబోలెఁ దత్త్వవిజ్ఞానకళా
మోదము నివతిభక్తుఁడ, వాదిమపురుషునకుఁ బతికి ధ్వనజ్ఞాకునకున్. 422

ఉ. లోకము లెల్ల నిండి తనధ్వలోనుగ సర్వముఁ జేసి ప్రాణులక్
గీకిలఁ బెట్టి యెల్లెడలఁ ధ్వగీప్పులు సూపెడివిష్ణుమాయ నే
ఁకమణిం గలంచి తిది ధ్వగనే ల మహాసురరూపు మాని సు
శ్లోకుఁ బురాణపూరుషుని ధ్వశోభనచూర్ణి ధరింపు మింపునన్. 423

ఉ. నీయమనంబు సల్పితివొ ధ్వయెట్టిమహాతపు మాచరించితో
పూని రిపోగుణాభిరతిఁ ధ్వబొందినినీమతి శాంతిదాంతిస
న్మానసమాంసానుభవధ్వమత్త[1]మరాళుని లోకభావన
మ్మానను నామేయు నాదనుజధ్వమర్దనుభక్తి పొసంగ నెంతయున్. 424

కి. నారాయణసుధామృత, పారావారమునఁ [2]దేలుధ్వభక్తుఁడు దా భూ
దారకరఖాతకోదక, పూరంబుల నేల తృష్ణ ధ్వబొందు మహత్మా. 425

వ. అని పలుకుసురేంద్రు నుపలక్షించి వృత్రాసురుం డాయోధనదుర్వర్ణనసంఘ
ర్షమాణమానసుం డై వైరిం బురికొల్పుకొని వామహస్తంబునం బరిఘుంబుం
ద్రిప్పుచు నుప్పరంబునకుం గుప్పించుచు బ్రహ్మాండకర్పరంబు నిష్పురభైరవారా
వంబునం బగిలించుచు సముత్థంగమత్తమాతంగ(పుంగవ)ంబు [3]నృషభంబుపైఁ
గవియుభంగి సురనృషభుపేపురం బుపలక్షించి భీషణాశనినిపాతవేగంబునం గొ
ట్టినినింద్రుండు కులిశధార నప్పరిఘుంబుఁ దునిమి తోడన శేషఫణావిశేషభాసురం

1 'మరాళుఁ డిగోషభావన, మ్మానుఁ డిమేయుఁ డాదనుజ.' ఆ. ప్ర. 2 'నొనసు పటుభక్తి యుఁజే, యీరిత్తఖాడకోదక.' 3 సింగంబుపై.

బయినబాహుదండంబు ఖండించె నప్పుడు వృత్రుండు భిన్నబాహుద్వయమూలుం డై రక్తధారావలిం దోఁగుచు వజ్రిచేతఁ బఱిహతం బై దివంబుననుండి జాఱు చున్నకులపర్వతంబునుంబోలెఁ జూపట్టి ప్రళయకాలసంహారనిటలచ్ఛట చ్ఛటార్భటకరోరకీలాభీలాగ్నిసమానకూర్మకుటిలనిరీక్షణదుర్నిరీక్షుం డయి భూమిం గ్రిందిదాఁడును నాకాశంబు మీఁదిదాఁడును హత్తించి నభోమండలంబునుంబోలెఁ దుది మొద లెఱుంగ రాక వికృతంబుగా వక్త్రంబు దెఱచి మంద రమథనమధ్యమానవిషధరజనితవిషవిషమజిహ్వాభీలం బగునాలుక నభంబు నాకుచుఁ గాలసంహారకారణుం డయినకాలునిభుజాదండమండింతం బగుకాల దండంబునుం బోనిదంష్ట్రలచేత జగత్త్రయంబును మ్రింగెడువాఁడునుంబోలె నతిమాత్రమహాకాయుం డయి పర్వతంబులం దలంగ మీటుచు నడిగొండ యుంబోలె నభోభాగభూభాగంబుల నాక్రమించి యప్పుడు. 426

ఉ. కాలమునాఁటిమృత్యువుముఖంబునఁబోలెను విస్ఫులింగముల్
గ్రాలఁగ దేవసంఘములు గంపము నొంద జగంబు లెల్ల నా
హాలులితారవం బెసఁగ నభ్రగజంబును నాయుధంబుతో
నాలుకఁ జుట్టిపట్టి సురనాథుని మ్రింగె మహాద్భుతాకృతిన్. 427

ఆ. లోక మెల్ల నపుడు కాకుపడెఁ దమం, బడరె నుడుగణంబు లవనిఁబడియె
[1]సోనవాన గురిసె సూర్యచంద్రాగ్నుల,రశ్మి లడఁగె దిశలు రభస మయ్యె. 429

వ. అప్పుడు. 429

ఉ. కందఁడు భీతిఁ గుందఁడు ప్రకంపము నొందఁడు పెద్దనిద్దురం
జెందఁడు తత్తఱింపఁడు విశేషముఁ బప్పఁడు వైష్ణవీజయా
నందపరైకవిద్యను మసంబునఁ దాల్చుచు నుండెఁ గాని సం
క్రందనుఁ డానిశాచరునిగర్భములో హరిరక్షితాంగుఁ డై. 430

వ. ఇట్లు కవచరూపశ్రీనారాయణకృపా[2]పాలితుం డై యోగబలంబున బలభేది యతనియుదరంబు వజ్రాయుధంబున భేదించి యైరావణసహితుం డై వెడలి యతని కంధరంబు తెగ నడువ వజ్రంబుఁ బ్రయోగించిన నతినిష్ఠురవేగంబున వృత్ర హరణార్థంబుగం దిరుగుచు సూర్యాదిగ్రహనక్షత్రంబులకు దక్షిణోత్తరగతి రూపంబయినసంవత్సరసంధియందు నహోరాత్రమధ్యంబున వృత్రశిరంబు పర్వతశిఖరంబునుంబోలెఁ ద్రుంచి కూలం ద్రోచె నప్పుడు. 431

మ. మొరసెఁ దుందుభు లంబరంబునఁ గడుఁ గ్రమోదించి గంధర్వులుఁ
సురలుఁ సాధ్యులు సిద్ధులుఁ మునివరుల్ సాంపార వృత్రఘ్ను భీ
కరతేజోవిభవప్రకాశకరవిఖ్యాతైకమంత్రంబులం

---

1 'రక్తవృష్టి గురిసె రవిచంద్రవహ్నుల, ప్రభలు మాసె దిశలు భస్మ మయ్యె' వ్రా. ప్ర.
2 దంపతుం డై,

దిర మొప్పం బఱియించుచుం గురిసి రెంగతేఁ గ్రొత్తపూసోనలన్ 432

ఆ. ఏమి సెప్ప నప్ప కడిం ద్రారితనువున, నొక్కదివ్యతేజ కముబ్బి వెడలి
లోక మెల్ల ఁ జూడ కలోకులు నూడ నీ,లోక మరసి విష్ణులోనఁ సొచ్చె. 433

వ. ఇట్లు లోకభీకరుం డై వృత్రాసురుండు గూలిన నఖిలలోకంబులుఁ బరితాపంబు లుడిగి సుస్థితిం బొందె దేవర్షి పితృగణంబులు (దానవులతోడం) గూడి యిం ద్రునకుం జెప్పక తమతమస్థానంబునకుం జని రనిన విని పరీక్షిన్న రేం ద్రుండు శుకయోగీం ద్రున కిట్లనియె. 434

ఆ. ఏమి కారణమున కనిం ద్రుతోఁ బలుకక, సురలు వోయి రట్టికసురగణంబు
లెందుచేత సుఖముఁ కెందిరి వజ్రికిఁ, జేటు గలుగు నెట్లు కెప్పవయ్య. 435

వ. అనిన శుకుం డిట్లనియె వృత్రపరాక్రమచకితు లయిననిఖలదేవతలును మహర్షి గణంబులును మున్ను వృత్రవధార్థం బిం ద్రునిం బ్రార్థించిన నతండు బ్రహ్మహా త్యకుం జాలక తొల్లి విశ్వరూపునిం జంపినపాపంబు స్త్రీలయందును భూమియం దును జలంబులందును ద్రుమంబులందును విభజించి పెట్టితి నిపు డీహత్య యేమి టం బాపుకొనువాఁడ నా కశక్యం బనిన మహాక్రతు లశ్వమేధయజ్ఞంబు సేయించి యజ్ఞపురుషుం డయిన శ్రీనారాయణదేవుని సంతుష్టునిం జేసి యీహత్యం బాపం గలవారము స్వభావంబున బ్రాహ్మణపితృగోమాతృసజ్జనహంత లైనవార లేదే వునిం గీర్తించి శుద్ధాత్ములగుము రద్దేవుని నశ్వమేధమహామఖంబున శ్రద్ధాన్వి తుండ వై మాచేత ననుష్ఠితుం డై సేవించిన నీకు ఖలుం డైనయిద్రుహాత్మని హింసించినహత్య యేమి సేయం గల దని యొడంబఱిచిన నింద్రుండు వల్లె యని యవ్విధంబున మా గ్రహించి బ్రహ్మహత్యం బొంది యప్పాపంబు భరి యింప నోపక దుర్దశం బొందె నప్పుడు. 436

సీ. పాపంపుఁజండాలరూపంబు గలదాని, ముదిమిచే నొడ లెల్లఁ గదలుదాని
ఱియకుష్ఠరోగసంచయకృతం బగుదాని, నురుర క్తపూరంబు దొరఁగుదాని
నరసినవెండ్రుకల్ బెరసినతలదాని, నటఁ బోకు పో కుండు మనెడుదానిఁ
గదురుకంపునఁ బ్రేవు లదర జేసెడుదానిఁ, దా నెందుఁ బాఱినఁ దడయుదాని

ఆ. నాగుణంబు లెల్ల భోగింప కీర్తితి, నగుగ నెంతవాఁడ నవనెడుదాని
బిట్టు దిరిగి చూచి భీతిల్లి సిగ్గుతో, దేవనాయకుండు దెగచి పఱచె. 437

వ. ఇ ట్లతివికృతత్వంబుతో బ్రహ్మహత్య వెనుతగుల నింద్రుండు నభోభాగభూభాగ దిగ్భాగంబు లెల్లం దిరిగి చోరం దెరువు లేక దీర్ఘనిశ్శ్వాసతాపోపనిశ్శ్వాసదూషి తుం డై యీశాన్యభాగంబునకుం బఱచి యద్దివ నమేయపుణ్యగణ్యం బయిన మానససరస్సునం బ్రవేశించి యం దొక్కకమలనాళంబు సొచ్చి యందుఁ దం తువులం గలసి రూపంబు లేక యలబ్ధభోగుం డై బ్రహ్మహత్యావిమోచనంబుఁ

1. లోకంబు నూడని, లోక మరిగి విష్ణు. 2. బరితోపంబు నొందె. 3. తోపమనిశ్శ్వాస.

జింతించికొనుచు సహస్రవర్షంబు లుండె నాచండాలియు నది పరమేశ్వరదిగ్భాగం
బగుటంజేసి యందుం జొర రాక కాచి యుండె నంతకాలంబుఁ ద్రిదివంబున న
హుషుండు విద్యాబలతపోబలయోగబలంబులం బాలించుచుండి సంపద్దైశ్వర్య
మదాంధుం డై యింద్రపత్నిం గోరి యింద్రుండు వచ్చునందాఁక నాకుం బత్నివి
గమ్మనిన నాశచీదేవి బృహస్పతిప్రేరితయై బ్రహ్మర్షివాహ్యశిబికనెక్కి వచ్చినన్ను
భోగింపు మనిన నతండట్లచేసి కుంభసంభవశాపహతుండై యజగరయోనియం
దుఁ బుట్టె నంతి నింద్రుండు బ్రహ్మర్షిగణోపహూతుం డై త్రిదివంబునకు వచ్చె
నంతిగాలంబు నారాయణచరణారవిందధ్యానపరుం డై చింతించుచుఁ దద్దిశాధి
నాయకుం డైనశంకరుచేతి రక్షితుం డై యుండుటంజేసి తద్గోమబలంబు
దఱిఁగి సహస్రాక్షుం బీడింప లే దయ్యె నప్పు డింద్రుండు నిజైశ్వర్యంబునుం
బొంది బ్రహ్మర్షి పరివృతుం డై మహాపురుషారాధనంబు సేసి హయమేధాధ్వ
రంబునకు దీక్షుఁ గైకొని బ్రహ్మవాదులచేత యజింపఁబడుచున్నవాఁ డయి సర్వ
దేవతామయుం డైననారాయణుం బరితృప్తుం జేసి మంచు విరియించుమూర్ధా
ననిచందంబునఁ ద్వాష్ట్రవధరూపపాపంబు నాశంబు నొందించి సకలదివిజయక్ష
గంధర్వసిద్ధమునిజననస్తుత్యుఁ డనుం డయి త్రిభువనైశ్వర్యభోగభాగ్యంబులం
గయికొనియె నప్పుడు. 438

చ. సతతమరీచిముఖ్యమునిసంఘముచేత యథోచితంబుగాఁ
గృతఘనవాజిమేధమునఁ గ[1]గేశవు నీశుఁ బురాణపూరుషున్
హితు జగదీశు యజ్ఞపతి [2]నిష్టఫలప్రదు నంతరంగసం
గతు భజియించి వజ్రి గతకల్మషుఁ డై నెగడెన్ మహేశ్వరా. 439

సీ. మఱియుఁ బుట్టింపంగ మనసు వెట్టినయట్టి, కూరిరకర్మాంభోధికుంభజుండు
అంగారములు సేయ నాహుతిఁ గన నోపు, బహుపాపకాననపావకుండు
కందక దిగ్మింగి గట్టునఁ ద్రేపంగఁ, గల్మషగరళగంగాధరుండు.
ఘనగుహాంతరములఁ గాలూన నియ్యని, కలుషదుస్తరతమోగ్రహవిధుండు

ఆ. సకలముక్తిలోకసామ్రాజ్యసమధిక, సహజభోగభాగ్యసంగ్రహైక
కారణాప్రమేయ, కంజాక్షసర్వేశ, కేశవాదినామకీర్తనంబు. 440

సీ. అఖిలదుఃఖైకసంహారకారణమును, నఖిలార్థసంచయాహ్లాదకరము
విమలభక్త్యేకవిభవసందర్శనం, బనుపమభక్తవర్ణనరతంబు
విబుధర్షభానేకవిజయసంయుక్తంబు, గ్రస్తమేంద్రమోక్షక్రమంబు
బ్రహ్మహత్యానేక[3]పాపాబ్ధితారణ, కారణసజ్జనకాంక్షితంబు

తే. నైనయీయితిహాసంబు నధికభక్తి, వినినఁ జదివిన [4]వాడికి ననుదినంబు

---

1. 'గీర్తితుఁ డైనపురాణ. 2. నీశు గమేశు నిజాంతరంగ' వ్రా.ప్ర. 3. 'పాపనిస్తరణంబు, గమనీయసజ్జనకాంక్షితంబు. 2 వ్రాసిన... నాయురారోగ్యభాగ్యభోగాభివృద్ధి...గల్గునసఘు' ఆ.ప్ర.

నాయురారోగ్యకరము జయాభివృద్ధి,కర్మనాశము సుగతియుఁ గల్గు చుండు.

సీ. నావుడు యోగీంద్ర నామనం బీవృత్త్రవివరంబు నీచేత విన్నమొదలు
కడు నద్భుతంబునఁ గళవళం బందెడుఁ, గొఱలు రజస్తమోగుణములందు
వర్తించునీపాపవర్తికి నేరీతి, మాధవపదభక్తి మది వసించె
సత్త్వస్వభావు లై సమబుద్ధు లై తపో. నియమప్రయత్నులై నిష్ఠచేత

తే. నిర్మలాత్మకు లైనట్టిధర్మపరుల, కమరులకుఁ బుణ్యమునులకు నంబుజాక్షు
భూర్మికేవల్యసంప్రాప్తిసూల మైన, భక్తి వీనికిఁబోలె నేర్పాటు గాదు. 441

సీ. [1]భూస్థలిఁ గల రేఁగువులకన్న దట్ట మై, కడు నొప్పుజీవసంకులములు గలవు
ఆజీవములలోన సరయు ధర్మాయతి,మతి వసించినవారు మనుజజాతి
యామనుష్యులలోనఁగామంబుఁబెడఁబాసి, మోక్షార్థులగువారు మొదల నరిది
మోక్షమార్గం బాత్మమూలంబుగా నుండు,నారిలోఁ ముక్తులు లేరు తఱుచు

తే. ముక్తు లైనట్టివారిలోఁ యుక్తిఁ దలఁప, జాలదుర్లభుఁ డమితప్రశాంతిపరుఁడు
పరమసుజ్ఞాననిరతుండు భద్రగుణుఁడు, రమణ శ్రీవాసుదేవపరాయణుండు.

తే. సకలలోకోపకారి దుస్సంగతుండు, వృత్త్రుఁ జోక్రియ సుజ్ఞానవేది యయ్యె
సమరమునఁ బొగుమఁబుచేసమరవిభుని, నెట్లుమెప్పించెనీనాకెఱుఁగఁ జెపుమ.

చిత్రకేతూపాఖ్యానము.

న. అని పరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రు నడిగె ననిసూతుండు శౌనకాదిమునులకుం జెప్పి మఱియు నిట్లనియె నన్నుఁ గజపురనల్లభుండు సంప్రశ్నంబు సేసిన శాండరాయణి హరిస్మరణశ్రద్ధాపరుం డయి యిట్లనియె దొల్లి కృష్ణద్వైపాయన నారద దేవల మహర్షులు నా కెఱింగించినయితిహాసంబు గలదు దాని నెఱింగించెద సానధానుండవై యాకర్ణింపుము. 444

చ. అమితవిభూతిఁ జాల నమగ్రాధిపుఁ బోలుచు శూరసేనదే
శములకు భర్త యై ప్రజలు సంతస మందఁగ సార్వభౌముఁ డై
ఱుమదన కెల్లకాలమును గామదుహంబు గఁ జిత్రకేతునా
మమునఁ బ్రసిద్ధి కెక్కు గుణగ్రమండనుఁ డంచితకీర్తికాముఁ డై. 445

సీ. మానితతారుణ్యమదసతురంగులు, కందర్పవిజయైకఖడ్గలతలు
మదనసమ్మోహనమంత్రాధిదేవతల్, పంచశిలీముఖప్రబంధకవ్రె
లసమాస్త్రుఁ డఖిలంబు నడకించుబొమ్మలు, నాత్మసంభవునికట్టాయితములు
పుంజీభూతకోదండుఁభూరితేజంబులు, శంబరవిద్వేషిసాహసములు

తే. నాఁగఁగొలుపారునొకకోటినలినముఖులు, దనకుఁబత్నులుగాఁగ నత్యంతవిమల
కీర్తివై భవసనార్గవర్తి యగుచు, జగతిఁ బాలించు చుండె నాజనవిభుండు.446

తే. కడిమి వేవేలుభార్యలు గలిగి యుండి, పరఁగ సంతతి యొకరందుఁబడయలేక

---

1 'ఊర్వరఁ గలరేణువుల' 2 మదనాంగులు' వ్రా. ప్ర.

చిత్తమునఁ జాలఁ బాయనిచింత వొడమి, బడలఁజొచ్చెను వేనవిభుఁడువుఁబోలె.

ఉ. రూపము సత్ప్రతాపము మగధుత్పత్తిభోగము యౌవనంబు సం
దీపితచారువర్తనము దిగ్విజయంబును సత్యముఁ జగ
ద్వ్యాపితకీర్తియుఁ సతులు వైభవముఖ్యము లెల్ల మాస్పఁగా
నోపక యుండె నానృపతి నొందినసంతతి లేనిదుఃఖమున్. 448

న. ఇట్లు సంతతి లేక యతిదుఃఖమానసుం డయినయవసరంబున కంగిరసమహాముని వచ్చి యతనిచేత నతిథిసత్కారంబులు నడసి కుశలం బడిగి రాజ్యంబు భవదధీనంబ కదా పృథివ్యప్తేజోవాయ్వాకాశమహదహంకారంబు లని యెడియెడింటిచేత రక్షింపంబడ్డజీవుండునుంబోలె నమాత్యజనపదదుర్గద్రవిణ సంచయదండమిత్రంబు లనెడిసప్తప్రకృతులచేత రక్షితుండ వై ప్రకృతిపురుషులయందు భారంబు వెట్టి రాజ్యసుఖంబు లనుభవింతువు గదా మతీయు దార ప్రజామాత్యభృత్యమంత్రిపౌరజానపదభూపాలురు నీకు వశవర్తులుగదా సర్వంబునుం గలిగి సార్వభౌముండ వైననీవనదనంబున విన్నఁదనంబు గలిగి యున్న యది కతం బేమి యనిన నామునిప్రభునకు నతఁ డిట్లనియె మీతపోబలంబున మీకు నెఱుంగరాకయున్నయదియుం గలదే యని తల వంచి యూరకున్న నతని యభిప్రాయం బెఱింగి యాభగవంతుం [1]డైనయంగిరసుండు దయాళుండై పుత్రకామేష్టి వ్రేల్చి యజ్ఞశేషం బతనియగ్రమహిషియయినకృతద్యుతి కిచ్చి నీకుం బుత్రుండు గలిగెడి నతనివలన సుఖదుఃఖంబు లనుభవింపంగలవని చెప్పి యమ్మహాత్ముండు సనియె నాకృతద్యుతి యనుదేవి గర్భంబు ధరియించి నవమాసావసానంబునం గుమారునిం గనియె నాకాలంబున రాజును సమస్తభృత్యామాత్యజనంబులుఁ బరమానందంబుఁ బొంది రప్పుడు చిత్రకేతుండు గృతస్నానుండై సకలభూషణభూషితుండై సుతునకు జాతకర్మంబు నిర్వర్తించి బ్రాహ్మణులకు నపరిమితహిరణ్యరజతదానంబులు వస్త్రాభరణంబులును గ్రామంబులును గజంబులును వాహనంబులును ధేనువులును నాతేసియర్బుదంబుల (ద్రవ్యంబును) దానంబుసేసి ప్రాణిసముదయంబునకుం బర్జన్యుండునుంబోలెఁ దక్కినవారలకు నిష్టకామంబులు వర్షించి పరమానందహృదయుండై యుండెఁ గుమారుండును మాతృపితృబంధుజనంబులకు సంతోషంబు సేయుచు దినదినప్రవర్ధమానుండై పెరుగుచుండె నంత బుత్రమోహంబునం గృతద్యుతియందు బద్ధానురాగుండై మహీధవుండు వర్తించుచుండం దక్కినభార్యలు సంతానసంతోషవికలలై యామోహంబునకుం గారణంబు పుత్రుండ యని యీర్ష్యాంజేసి దారుణచిత్తలై కుమారునకు విషంబుఁ బెట్టించిన సుఖనిద్రితుండునుంబోలె బాలుండు మృతిఁ బొందె నప్పుడు వేగుటయు దాది బోధింపం జని యాకుమారునివికృతాకారం

---

1 డైనబ్రహ్మపుత్రుండు.

బుఁ జూచి విస్మయశోకభయార్థయై పుడమిం బడి యార్తక్రందించె నప్పుడు.

తెరలము. పుడమి నిట్టకనిల్వ్వనం బడి కొకొ పొక్కుచుం గడుదీన యై
యడఁకు వేమియు లేనివాక్కుల కొ నావు రంచు విలాపమం
[1]దెడరు దోఁప భృశాతురోన్నతి కొ నేడ్చినఁ విని భీతితోఁ
గడుపు బి ట్టవియంగ భూపతికొకాంతి గ్రక్కున నేగుచున్. 450

ఆ. బాలుఁ డొక్కఁడుండు కొ పరిణామశీలుండు, వంశకర్త తపసికొవరమువలనఁ
బుట్టి మిన్న కట్లు కొ వోలిసియున్నట్టియా, కొడుకుఁ జూచి తల్లి కొ యడలఁజొచ్చె.

ఉ. కుంకుమరాగరమ్యకుచకుంభములం గడుఁ గజ్జలంబుతోఁ
బంకిల మైనబాష్పములకొపాల్పడ మజ్జన మాచరించుచుం
గంకణపాణిపల్లవయుగంబున వక్షము మోఁదికొంచు నా
పంకరుహాక్షి యేడ్చెఁ బరికొభావితపంచమసుస్వరంబునన్. 452

క. ఆయార్తరవమునకు భూ,నాయకుఁడు భయంబు నొంది కొనయ ముడిగి సుశ్రో
ణీ యగు వేగంబునఁ జని, పాయనిమోహంబుతోడ కొ బాలునిమీఁదన్. 453

స్రగ్విణి. నాలి యోపుత్ర నీకొవార్త దంభాళియై, కూలఁగా వేయ కీకొకొర్తిసన్నేటికిక్
జాలి నొందించె నాకొజాడ యిం కెట్టిదో, తూలుమీతల్లికిక్ కొదుఃఖ మెట్లాఱునో.

వ. అని తల మొల యెఱుంగక పలవించుచు భృత్యామాత్యబంధుజనంబులం గూడి
యడలుచు నున్నయూరాజుదుఃఖం బెఱింగి యంగిరసుండు నారదునితోడం గూడి
చనుదెంచి మృతుం డైనపుత్రునిపదతలంబున మృతుండునుంబోలె బడియున్న
యూరాజుం గనుంగొని యి ట్లనియె. 455

సీ. నికు వీఁ డెవ్వఁడు కొ నీ వెవ్వనిక శోక,సంతాప మందదు కొ సార్వభౌమ
పుత్రమిత్రాదులు కొ పూర్వజన్మంబున, నెవ్వనినారిలో కొ యెఱుఁగఁ గలనె
మొదల నదీవేగకొమున నాడ కాడకు, సికతంబు గూడుచుఁ కొ జెఱచు చుండు
నారీతిఁ బ్రాణుల కొకతికాలగతిచేతఁ, బుట్టుట చచ్చుట కొ పొసఁగు చుండుఁ

ఆ. గాన భూతములకుఁ కొ గలుగు భూతంబులు, మమతతోడి విష్ణుమాయఁజేసి
దీని కడల నేల కొ ధృతిఁ దూలఁగా నేల, బుద్ధిఁ దలఁప వలదె కొ భూతసృష్టి.456

వ. మఱియు నేము నీవును దక్కినవారలును బ్రవర్తమానకాలంబునం గలిగినజన్మం
బు నొంది మృత్యువువలన విరామంబు నొందం గలవార మై యిపుడ లేక పోవు
దుము చావువుట్టువులకు నిక్కువంబు లే దీశ్వరుండు దనమాయచేత భూతజా
లంబులవలన భూతంబులం బుట్టించు నాని నాభూతంబులచేతన రక్షించు నాని
నాభూతంబులచేతన హరించు స్వతంత్రుఁ బు లేనితనసృష్టిచేత బాలుండునుం
బోలె నపేక్ష లేక యుండు దేహి యైనపితృదేహంబుచేత దేహి యైనపుత్రదే
హంబు మాతృదేహంబువలనం గలుగు చుండు నా ప్రకారంబున బీజంబువలన

---

1 దెడఁదఁ దోఁప-దెడము లేక.

బీజంబు వుట్టు చుండ దేహికి నివి శాశ్వతంబై జరుగుచునుండుఁ బూర్వకాలంబున [1]సామాన్యవిశేషంబులు సన్మాత్రం బైనవస్తువులం దేవిధంబునంగల్పింపంబడియె నా ప్రకారంబున దేహాంబునకు జీవునకు ననోన్యవిభాగంబు (పూర్వకాలంబున) నజ్ఞానకల్పితం బయ్యె [2]జన్మస్థలంబులను జూచు చున్నవారికి మహానకీయల నగ్ని పెక్కురూపంబులం గానంబడుభంగి నొక్కండైనజీవుండు పెక్కుభంగుల వెలుం గుచుండు నివి యన్నియు నాత్మజ్ఞానంబు గాలక దేహి దేహసంయోగంబు స్వప్నంబునందు భయావహం బైన ప్రయోజనంబు నడపు చుండి మేల్కాంచి యాస్వప్నార్థం బైన ప్రయోజనంబు తనది గాదని యెఱుంగుభంగి జీవుండే తా నని జ్ఞానగోచరుం డైనవాఁ డెఱుంగుం గావున నన్నియును మనోమాత్రం బని తెలిసి మోహతమంబు వాసి భగవంతుం డైనవాసుదేవునియందుఁ జిత్తంబు నెట్టి నిర్మలాత్మకుండ వగు మని బోధించినఁ బుత్రకేతుండు లేచి నారల కిట్లనియె.

సీ. యతివేషములు పూని గృహయతిగూఢగతి నిందు, నేపొంచినట్టివిూ గ్రేవన్వరయ్య
కడఁగి [3]నక్ బోలినగ్రామ్యబుద్ధుల నెల్ల, బోధింప వచ్చినగ్పుణ్యమతులా
రమణఁ గుమార నాగ్రహ [4]ఋషభాదులా, దేవలాసితు లనుగ్ధీరమతులా
వ్యాస వసిష్ఠ [5]దుగ్రర్వాసో మృకండుజ, గౌతమ శుక నామగ్రకపిలమునులా

తే. యాజ్ఞవల్క్యుండుఁ దరణియు గ్నారుణియును,జ్యవనరోమశు లాసురిగ్జాతుకర్ణ
దత్త మైత్రేయ వరభరగ్ద్వాజబోధ్య, పంచశిఖులా పరాశర గ్ప్రభృతిమునులా.

క. వీరలలో నెవ్వరు సుర,చారణగంధర్వసిద్ధగ్సంఘంబులలో
వారలలో యీసుజ్ఞానము, కారణ మై యెవరియందుఁ గ్గలదు తెలంపన్. 459

క. పొందుగ గ్రామ్యపశుత్వము,బొంది మహాశోకతమత గ్బ్రుంగిననాకున్
ముందఱ దివ్యజ్ఞానము, జెందించినవారి మిమ్ముఁ గ్జెప్పఁడు హరియన్. 460

వ. అనిన నంగిరసుం డి ట్లనియె నేను బుత్రకాంక్షి వై ననీకుఁ బుత్రుం బ్రసాదించినయంగిరసుండ నితండు బ్రహ్మపుత్రుం డయిననారదభగవంతుండు దుస్తరం బైనపుత్రశోకంబున మగ్నుండ వైననిను ననుగ్రహించి పరమజ్ఞానం బుపదేశింప వచ్చితిమి నీదుఃఖంబెఱింగి పుత్రు నిచ్చితిమేనిఁ బుత్రవంతు లైననారితాపంబు నీచేత ననుభవింపంబడు నీ ప్రకారంబున లోకంబున సతులును గృహంబులును సంపదలును శబ్దాదులయినవిషయంబులును రాజ్యవైభవంబును జంచలంబులు మఱియు రాజ్యంబును భూమియును బలంబును ధనంబును భృత్యామాత్యసుహృజ్జనంబులును మొదలైనవి శోకమోహభయపీడితులం జేయుచుండుఁగాని సుఖంబుల నీ నేరవు గంధర్వనగరంబునుంబోలె స్వప్నలబ్ధమనోరథంబు

---

1 'జాతివ్యక్తివిభాగంబులఁ దన్మాత్రంబు లైన. 2 దారువికారంబు లైన దీర్ఘత్వవక్రత్వాదులగ్నియందుఁ గానంబడుభంగి నసద్ధర్మంబు లయిననానాత్వంబును తుయవృద్ధులను గ్రియాఫలంబుం జూచుచున్నయాత్మయందుఁ గానంబడు.3ననోర్బలైన.4ఋషాంగీరసదేవలా.5దుర్వాసమార్కండేయ.

నుంబోలె నర్థంబును బాసి కానంబడుచు మనోభవంబు లయినయర్థంబులంగూడి స్వార్థంబు లై కానంబడనేరవు కర్మంబులచేత ధ్యానంబులు సేయుచుండు [1]మనంబులు నానాకర్మంబు లగుచు నుండు నీదేహి దేహంబు ద్రవ్యజ్ఞానక్రియాత్మకంబై దేహికి వివిధక్లేశసంతాపంబులం జేయుచుండుఁ గావున నివ్వు నిర్మలం బయినమనంబుచేత నాత్మగతి [2]వెదకి ధ్రువం బయినపదవి నొందు మనియె నప్పుడు నారదుం డిట్లనియె నుపనిషద్గోప్యం బగు నేనిచ్చుమంత్రం బెవ్వండేని సప్తరాత్రంబులు పఠియించు నతండు సంకర్షణుండై నభగవంతునిం జూచు నెవ్వనిపాదమూలంబు సర్వాశ్రయం బైయుండు నట్టిశ్రీమన్నారాయణునిపాదంబులు సేవించి యీమోహంబు వడలి యతిశీఘ్రంబున నుత్తమపదంబు నొందు మిప్పు డిక్కుమారునకును నీకును బ్రయోజనంబు గల దేనిం జూడు మని నారదుండు మృతబాలకునికళేబరంబుఁ జూచి యోజీవుండ నీకు శుభం బయ్యెడు మిందుఁ బ్రవేశించి మీతల్లిదండ్రుల బంధుజనులం జూచి వీరలనుఃఖంబు లార్చి యీకళేబరంబునందుఁ బ్రవేశించి యీయుశ్శేషంబు ననుభవించి పితృధ్యానం బై నరాజ్యాసనంబునఁ గూర్చుండు మనిన నబ్బాలుఁ డిట్లనియె. 461

తే. కర్మవశమున నెందు సుఃఖంబు లేక, దేవతిర్యఙ్మనోనులఁ బ్రదిగునాకు
వెలయ నేజన్మమందునొ ఁ బీరు తల్లి,దండ్రు లయినారు చెప్పవే ఁ తాపసేంద్ర.

తే. బాంధవజ్ఞాతిసుతులును ఁ బగతు రాత్మ,వరు లుదాసీనమధ్యస్థవర్గములును
సరవి[3]గనుచుందురొక్కొక ఁజన్మమునను, నెఱయఁ బ్రాణికిఁ గొకవావి ఁనిజముగలదె.

తే. రత్నములు హేమములు ననుఁరాగలీల
నమ్మకంబుల నీవల ఁ నావల నగు
భంగి నరులందు జీవుండు ఁ బ్రాప్తుఁ డగుచు
నెలమిఁ దిరుగుచు నుండుఁ దా ఁ నెందుఁ జెడఁడు. 464

సీ. ఒక్కఁడై నిత్యుఁడై ఁయొక్కఁడఁ గడలేక, పొరిది జన్మాదుల ఁ శూన్యుఁ డగుచు
సర్వంబునం దుండి ఁ సర్వంబుఁ దనయందు, నుండంగ సర్వాశ్రయుం డనంగ
సూక్ష్మమై స్థూలమై ఁసూక్ష్మాధికములకు, సామ్యమై స్వప్రకాఁశమున వెలిఁగి
యఖలంబుఁజూచుచు ఁనఖలప్రభావుఁడై, యఖలంబుదనయందఁ ఁయడఁచికొనుచు

తే. నాత్మమాయాగుణంబుల ఁ నాత్మమయము
గాఁగ విశ్వంబుఁ దనసృష్టి ఁ ఘనతఁ జెందఁ
జేయు చుండును సర్వసంఁజీవనుండు
రమణ విశ్వాత్ముఁ డయిననాఁరాయణుండు. 465

క. సతు లెవ్వరు సుతు లెవ్వరు, పతు లెవ్వరు మిత్రశత్రుఁబంధుప్రియసం

---

1 మనంబునకు-నానాకర్మంబులు గలుగుచుండు-నాకరంబులగుచుండు. 2 వెదకి శ్వేతభ్రాంతి విడిచి ధ్రువం బయిన. 3 నగుచుంగు-దగుచుందు. 4 ఘటననొంద.

గతు లెవ్వరు సర్వాత్మక, గతుఁ డై గుణసాక్షి యైనశ్రీపతినుఁ డొక్కనికిన్. 466

చిత్రకేతుండు తపం బాచరించి భగవత్ప్రసాదంబు నొందుట.

వ. మఱియు సుఖదుఃఖంబులం బొందక సర్వోదాసీనుండై పరమాత్మ యై యుండు నప్పరమేశ్వరరూపుండు నయిననాకును మీకు నెక్కడిసంబంధంబు మీకు దుఃఖ బునకుం బని లేదని పలికి యాజీవుండు వోయినం జిత్రకేతుండును బంధువులు నతివిస్మితచిత్తులై శోకంబులు విడిచి మోహంబులం బాసి యమునానదియందు నక్కమారునకు నుత్తరకర్మంబులు[1]నిర్వర్తించిరి చిత్రకేతుండు గాఢపంకంబు నం బడి వెడలినయేనుంగునుంబోలె గృహాంధకూపంబునందుండి వెడలి కాళిందీ నదికిం బోయి యందు విధిపూర్వంబుగఁ గృతస్నానుండై మానసంబుతోడ నారదునకు నమస్కరించిన నతండు ప్రసన్నుం డై భగవన్మంత్రంబు విధిపూర్వకం బుగా నతనికి నుపదేశించి యంగిరసుతోడం గూడి బ్రహ్మలోకంబునకుం జని యే శ్వేతకేతుండును నారదోపదేశమార్గంబున నిరాహారుం డై సమాధినియ తుండై నారాయణరూపం బయినయాత్మ నారాధించి సప్తరాత్రాంతంబున నప్రతిహతం బయినవిద్యాధరాధిపత్యంబును భాస్వన్మణిదివ్యవిమానంబునుం బడసి నారాయణానుగ్రహంబునుం బొంది మనోగమనంబునం ద్రిజగంబులం జరియించు చుండఁ గొన్నిదినంబులకు నొక్కచోట. 467

సీ. తారహారపటీరశ్వేతవర్ణదేహమువాని, రమణీయసిలాంబరంబువాని
మణికిరీటస్ఫురన్నవస్తకంబులవాని, కంకణకేయూరకరమువాని
గగ్గరమయదీప్తకటిసూత్రములవాని, దరళియజ్ఞోపవీతములవాని
నతిసుప్రసన్నవక్త్రాంబుజంబులవాని, దగుణవివృత్తనేత్రములవాని

ఆ. సిద్ధమండలంబు సేవింప బుణ్యప్ర, సిద్ధి వెలసినట్టి సిద్ధచరితుఁ
బద్మలోచనునకుఁ బాదపీఠం బైన, ఘనునిఁ బన్నగేంద్రు గాంచె సతీడపు.

ఆ. కన్నమాత్ర సతీడు కల్మంషంబులఁ బాసి, విమలచిత్తుఁ డగుచు విశదభక్తి
నిట్టగోమములకుఁ బట్టగు చానంద, బొప్పనేత్రుఁ డగుచుఁ బ్రణుతి సేసె.

క. సంతోషాశ్రులచేతి స, నంతునిఁ బరిషిక్తుఁ జేసి యతఁడు ప్రమోదం
బెంతయు నరికట్టిన నొక, కొంతియుఁ బలుకంగ లేక కొండొకవడికిన్. 470

చ. మది నొకయింతమాత్రము సమంబుగఁ జేయుచు బాహ్యవర్తనం
గదిసినయింద్రియంబుల [2]నొకంతకుఁ దెచ్చి వచోవిలాసముల్
గుదురుగఁ ద్రోచి తత్త్వమునఁ గూర్చుచు [3]శాశ్వతవిగ్రహంబు నా
సదయుఁ బ్రశాంతు లోకగురు సన్నుతి సేయఁ దొడంగె నిమ్ములన్. 471

---

1 నిర్వర్తించి శాభూపాలుభార్యలు బాలహత్యాదోషంబు బ్రాహ్మణోత్తమనిరూపితవ్రతం బున నివర్తించి రంత. 2 వికారము మాన్చి. 3 సాత్వతవిగ్రహంబు.

క. అజితుఁడ వై భక్తులచే, విజితుఁడ [1]వైనాఁడ విపుడు నీ వేడుక వారల్
విజితులు నీచేఁ గోర్కులు, భజియింపనివారు నిన్నుఁ బడయుదురే హరీ. 472

ఉ. నీవిభవంబు లీజగము నీండుట యుండుట నాశ మొందుటల్
నీవిమలాంశజాతములు నెమ్మి జగంబు సృజించువార లో
దేవ భవద్గుణాంబుధులతీరముఁ గానక యీశ బుద్ధితో
వావిరి జర్చ సేయుదురు నీ వారికి వారలు దొడ్డవార లై. 473

క. పరమాణువు మొదలు గఁ గొని, పరమము దుది గాఁగ మధ్యనపరికిల్పనచే
స్థిరుఁడవు త్రయీవిభుఁడ వై, సరి సత్యాద్యంతమధ్యసద్భినగతి వై. 474

తే. ఊర్వి మొదలై నయేడు నొంగడొకటికంకు, దశగుణాధికమై యుండుదాని నండ
కోశమందురజాండంబుకోటులెవ్వ, నంతనణుమాత్రమగుననంతాఖ్యుఁడతఁడు.

వ. మతియు నొక్కచోట విషయతృష్ణాపగు లై నరపశువులు పరతత్త్వంబ వైన
నిన్ను మాని యైశ్వర్యకాము లై తెక్కినదేవతల భజియింపుదురు నా రిచ్చుసం
పదలు రాజకులంబునుంబోలె నారలఁ గూడి నాశంబునం బొందుచుండువిష
యకాము లేని నిన్ను సేవించి నేని వేఁచినవిత్తనంబునుంబోలె దేహాంతిరోత్పత్తి
నొందకుండుదురు నిర్గుణుండ వై (జ్ఞానవిజ్ఞానరూపంబు నొందియున్ననిన్ను గుణ
సమేతునిఁ గా జ్ఞానులు భావింపుదురు) నిభజనం బేరూపున నయిన మోక్షంబు
ప్రసాదించు జితిమతి వైనసీపు భాగవతధర్మం బే ప్రకారంబున నిర్ణయించితి నా
ప్రకారంబున సరోత్కృష్టుండ నయిననిన్ను సనత్కుమారాదులు మోక్షంబు
కొఱకు సేవించు చున్నా రీభాగవతధర్మంబునందు జ్ఞానహీనుం డొక్కఁడును లే
డన్యకామ్యధర్మంబులందు విషమబుద్ధిచేఁ నేను నివు నాకు నీకు నని [2]నచియిం
చు చున్నవాఁ డధర్మనిరతుండై తీయించు చుండు స్థావరజంగమప్రాణిసమూ
హంబునందు సమం బై నభాగవతధర్మంబుల నర్థించు చున్నమనుజునికి భవద్ధ
ర్మనంబువలనఁ బాపంబు తీయించుట దోమిచిత్రం బిపుడు భవత్పాదావలోక
నంబున నిరస్తాశేషమలుండ నై తి మూఢుండ నయిననాకుఁ బూర్వకాలంబున
నారదుం డనుగ్రహించి భగవద్ధర్మంబు జయసేసె నది నేఁడు నాకు వరదుండ
వైననీకటంబున దృష్టం బయ్యె ఖద్యోతంబులచేత సూర్యుండు గోచరుండు గాని
మాడ్కి జగదాత్మకుండ వైననీమహత్త్వంబు మనుజులచేత నాచరింపంబడి ప్ర
సిద్ధం బైనది గా దుత్పత్తిస్థితిలయకారణుండ వై భగవంతుండ వైననీకు నమ
స్కరించెద నని మతియును. 476

తే. అరయ బ్రహ్మాదులెవ్వనిననునయించి, భక్తియుక్తుల భయమునఁ బ్రస్తుతింతు
రవని యెవ్వనితలమీఁద నావగిండఁ, బోలు నావేయుశిరములభోగి గొల్తు.

---

1 'వై యుంటి విపుడు వేడుకతోడఁ, విజితాత్ములసుచుఁ గోర్కులు,భజియింపనివారు నిన్నుఁ బడయుదురు హరీ. 2 రచియింపఁబడుచున్న.

క. ఈవిధమున వినుతింపఁగ, నావిద్యాధరులభర్త కనియె ననంతుం
డోవిమలబుద్ధి నీదగు, ధీవిభవంబునకు మెచ్చితిం బ్రియ మారన్. 478

ఆ. అరయ నారదుండు నంగిరసుండును, దత్త్వ మొసఁగినారు దానికతన
నన్నుఁ జూడఁ గల్గె నాభక్తిమదిఁ గల్గె, నాప్తుఁడంబు నీకు నమ్మఁ గలిగె.479

సీ. పూని నారూపంబు భూతజాలంబులు, భూతభావనుఁడ నేఁ బొందువడఁగ
బ్రహ్మంబు మఱియు శబ్దబ్రహ్మమును శాశ్వ, తంబైనతనువులు దగిలె నాకు
నఖిలలోకములందు ననుగతంబైయుండు, లోకంబు నాయందు జోకఁజెందు
నుభయంబు నాయందునభిగతంబైయుండు, నభిలీనమగుదునయ్యుభయమందు

తే. వెలయనిద్రించువాఁడాత్మవిశ్వమెల్ల, జూచిమేల్కాంచితానొక్కచోటినాని
గా వివేకించుమాడ్కి నీజీవితేశ, మాయదిగనాడి పరమధర్మంబుఁ దెలియు.

ఆ. నిద్ర పోవువేళ నిరతుఁడై దేహి దా, నెట్టిగుణముచేత నింద్రియములఁ
గడచినట్టిసుఖముఁగను నట్టిబ్రహ్మంబు, గడిమి మెఱయ నన్నుఁగానెఱుంగు.

ఆ. స్వప్నమందు నెట్లు సంచారమొనరించు, మేలుకాంచి దృష్టమోలి నెఱుఁగు
నుభయ మెఱుఁగునట్టియుత్తమజ్ఞానంబు, తత్త్వ మట్టి దైనతిలఁపు నేను.

సీ. అరయంగ నెవ్వని కలవి గానట్టియీ, సలలితమానుషజాతిఁ బుట్టి
యాత్మతత్త్వజ్ఞానహేతుఁడైనవానికిఁ, గలుగునె యెందు సుఖం బొకింత
వెలయఁ బ్రవృత్తినివృత్తిమార్గంబుల, సుఖములు దుఃఖంబు సారిదిఁ దెలిసి
పనిచెడిసంకల్పఫలమూలమునఁ బాఱు, కడు సుఖదుఃఖమోహములకొఱకు

ఆ. దంపతి క్రియామతంబు వర్తింతురు, దాన మోక్షమేల దక్కియుండు
నఖిలదుఃఖహేతు వనయనయాకర్మంబు, నెఱిఁగి నన్నుఁ దలఁపఁ దరిచ్చులోన.

న. మఱియు విజ్ఞానాభిమాను లయినమనుష్యులకు నతిసూక్ష్మం బయినయాత్మగతి నిజస్థాన త్రయలక్షణంబునఁ జతుర్థాశ్రంబు నెఱింగి యైహికాముష్మికవిషయం బులచేతను వివేకబలంబులచేతను నియుక్తుం డై జ్ఞానవిజ్ఞానసంతృప్తుం డైనపురు షుండు నాకు భక్తుం డగు నివిధంబులు గలవారలు యోగనైపుణబుద్ధి గలవా రలు నై స్వార్థం బయినయాత్మచేతం బరమాత్మను దెలియుచుందురు నీవు నీక్ర మంబున మద్భక్తిశ్రద్ధాపరుండవై విజ్ఞానసంపన్నంబు లైనవాక్కులచేత నన్ను స్తోత్రంబు సేసి ముక్తుండవైతి వని యాశేషభగవంతుండు విద్యాధరపతి యైన చిత్రకేతుం బలికి యతని కదృశ్యుం డై పోయె నేదిక్కునఁ గనరాత్మకుం డైనయ నంతుం డంతర్ధానంబు సొందె నాదిక్కునకు విద్యాధరభర్త నమస్కరించి గగ నచరుం డై చని లక్షలసంఖ్య లైనదివ్యవర్షంబు లవ్యాహతబలేంద్రియుం డై పరమయోగిపురుషులును దివ్యమునీంద్రులును సిద్ధచారణగంధర్వులును వినుతి సేయం గులద్రోణాదిశైలంబులను రమ్యప్రదేశంబులను సంకల్పసిద్ధప్రదేశంబు

1 జీవదేశ. 2 దృష్ట మెల్ల. 3 నిర్ముక్తు లై జ్ఞానవిజ్ఞాన.

లను వినోదించుచు శ్రీనారాయణనత్తం బగుదివ్యవిమానంబునందుఁ జరియించుచు నుండి. 484

శా. ఆడించుఁ హరిదివ్యనాటకగుణవ్యాపారనృత్యంబులం
బాడించుఁ జలజాతనేత్రబిరుదప్రఖ్యాతగీతంబులం
గూడించుఁ సతతంబు జిహ్వలతుదిఁ గోవిందనామావళుల్
[1]క్రీడం గిన్నరయక్షకామినులచేఁ గృష్ణార్పితస్వాంతుఁ డై. 485

సీ. వాసించు నాత్మఁ బో వైష్ణవజ్ఞానంబు, నాశించు భాగవతార్చనంబు
భూషించు నేప్రొద్దుఁ బుండరీకాక్షుని, భాషించు హరికథాప్రౌఢి మెఱసి
ఘోషించు హరినామగుణనికాయంబులు, పోషించుఁ బరతత్త్వబోధ మరసి
సేవించు శ్రీకృష్ణసేవకానీకంబు, సుఖమునఁ జేయు నిశ్రేణినకు బలులు

తే. పాడుఁ బాడించు వైకుంఠభవనటన,రూపవర్తనగుణనామదీపితోరు
గీతజాతప్రబంధసంగీతవిధులఁ, గేశవప్రీతి గాఁ జిత్రకేతుఁ డపుడు. 486

—చిత్రకేతుం డీశ్వరధిక్కారంబున గారిచే శాప మొందుట.—

మ. హరిఁ గీర్తించుచు నల్లనల్ల మదిలోఁ గన్గొన్చు [2]సేవించుచుం
బరమానందము నొందుచుఁ జగములం బ్రఖ్యాతి వర్తించుచుఁ
సురరాజోపమమూర్తి యక్షగణముల్ సాంపార విద్యాధరా
ప్సరసల్ గొల్వఁగఁ బాడఁగా సితగిరిప్రాంతంబున న్నేఁగుచున్. 487

శా. ఆవిద్యాధరభర్త గాంచె హరనీహారామృతాహాసముఁ
శ్రీవిభ్రాజితముఁ నిరస్తగిరిజాసేవాగతాయాసముఁ
దేవాసీకవికాసముఁ శుభమహాదేవాంఘ్రిసంవాసముఁ
భూవిఖ్యాతవిలాసముం ద్రిభువనీపూతంబుఁ గైలాసమున్. 488

క. ఆరజతభూధరంబున, నీరేజభవాదినికరము గొల్వం
జేరోలగమున నుండిన, గౌరీయుతుఁ డయినహరునిఁ గనియె నరేంద్రా. 489

సీ. తననిజరూప [3]మింతయు నున్కి దెలియక, వాదంబు సేసెడువేదరవముఁ
గరుణావలోకనాకాంక్షితు లై యున్న,బ్రహ్మాదిసనకసంస్తుతిరవము
సారశివానందసల్లాపముల నొప్పు, ప్రమథగణాళియూర్ధ్వకరవంబు
డమరుమృదంగాదిధమధమధ్వనితోడి, పటుభృంగినాట్యవిస్ఫారరవము

తే. మానుగాఁ జామరలు వీచుమాతృకాది, కామినీజనమహితకంకణరవంబు
మెండుఁజెలఁగంగఁగన్నులపండువయ్యెఁ, గొండరాచూలిపెనిమిటిఁగనిండుకొల్వు. 490

వ. ఇట్లు బ్రహ్మాదిసురనికరసేవితుం డై యూరుపీఠంబున నున్నభవానిం గౌఁగిటం జేర్చికొని యొడ్డోలగంబున నున్నపరమేశ్వరుం జూచి చిత్రకేతుండు పకపక నగి యద్దేవి వినుచుండ నిట్లనియె. 491

---

1 గ్రీడించుఁ నరయుఁ. 2 సేవించుచుం. 3 మింతిం తని.

సీ. కొమ రొప్పఁగా లోకగురుఁడును గడలేని,ధర్మస్వరూపంబుఁ గ్రీ దాన యగుచు
జడలు ధరించియు గ్ర సరిలేనితపమునఁ, బొడ వైనయోగిగ్రపుంగవులును
బ్రహ్మవాదులుఁ గొల్వ గ్ర భాసిల్లుకొల్వులో, మిథునరూపంబున గ్రమెలఁతతోడఁ
బ్రాకృతుండునుబోలె గ్ర బద్ధానురాగుఁ డై, లాలితుం డయ్యె నిగ్రర్లజ్జత నిట

ఆ. నకటప్రకృతిపురుషుఁ గ్ర [1]డైనఁ దా నేకాంత,మందు సతులతోడ గ్ర నలరుఁ గాని
యిట్లు ధర్మసభల గ్ర నింతులతోఁ గూడి, పరిఢవింపలేఁడు గ్ర భ్రాంతి నొంది.492

క. అన విని సర్వేశ్వరుఁ డా,తని నేమియు ననక నవ్వి గ్ర తత్సభవారల్
గనుఁగొన నూరక యుండెను, మనుజేశ్వర యీశుధైర్య గ్రమహిమ మెట్టిదయో.

వ. ఇట్లు దనపూర్వకర్మశేషంబున నింద్రియజయుండ నని పుట్టినయహంకారంబున
జగద్గురువుం బెక్కు-ప్రల్లదంబు లాడుచున్న చిత్రకేతుం జూచి భవాని యిట్లనియె.

క. మముబోఁటిలజ్జ లుడిగిన,కుమతులకుం గర్త యగుచుఁ గ్రీ గోపింపంగా
నమితాజ్ఞానిపుఁ డగు,శమనుండా వీఁడు నేఁడు గ్ర జగముల కెల్లన్. 495

క. భృగునారదకపిలాదులు, నిగమాంతజ్ఞులును యోగ గ్రనిర్ణయనిపుణుల్
త్రిగుణాతీతు మహేశ్వరు, నగ రెన్నఁడు వారు ధర్మ గ్రనయ మెఱుఁగ రొకో.

సీ. ఎవ్వనిపదపద్మ గ్ర మిందాదివిబుధుల,చూడాగ్రపంక్తులఁ గ్రీడఁ జూచు
నెవ్వనిత త్త్వం బ గ్ర దెనయంగ బ్రహ్మాది,యోగిమానసపం క్తి గ్ర నోల లాడు
నెవ్వనిరూపంబు గ్ర నేర్వాటు గానక, వేదంబు లండంద గ్ర వాద మడుచు
నెవ్వనికారుణ్య గ్ర మిమ్మిలోకముల నెల్లఁ, గనిపి యెంతయు ధన్య గ్రతములఁ జేయు

తే. నట్టిసర్వేశుఁ బాపసంగ్రహారు ధీరు, శాశ్వతైశ్వర్యు నాత్మసంగ్రసారు నీశు
నెగ్గు వల్కినపాపాత్ముఁ గ్ర డెల్లభంగి, దండనార్హుండు గా కెట్లు గ్రదలఁగఁగలఁడు.

తే. నిఖిలలోకాశ్రయంబు సగ్రన్మిహితసుఖము, సకలభద్రైకమూలంబు గ్రసాధుసేవ్య
మైనకంజాతపాదపగ్రద్వార్చనంబు, ననుచరింపంగ ఖలుఁడు వీఁ గ్ర డర్హుఁ డగునె.

వ. కావున నోరిదురాత్మక యీపాపంబునం శాపస్వరూపం బైనరాక్షసయోనిం బు
ట్టు మని శపియించి యింతనుండి మహాత్ములకు నవజ్ఞ సేయ కుండు మని పలికినఁ
జిత్రకేతుండు విమానంబు డిగ్గి వచ్చి యద్దేవికి దండప్రణామంబు లాచరించి
కరకమలంబులు దోయిలించి యి ట్లనియె నోజగన్మాతా భవచ్ఛాపవాక్యంబు
లట్ల కై కొంటిఁ బ్రాచీనకర్మంబులం బ్రాప్తంబైనసంసారచక్రంబుచేత నజ్ఞానమో
హితు లై తిరుగు చున్నజంతువులకు సుఖదుఃఖంబులు నైజంబు లై ప్రవర్తిల్లు
చుండు నిందులకుఁ బరతంత్రు లైనవా రాత్మపరసుఖదుఃఖంబులకు నెవ్వరు కర్త
లీగుణంబులనిమిత్త మై శాపానుగ్రహంబులను స్వర్గనరకంబులును సుఖదుఃఖం
బులును సమంబులు భగవంతుం డొక్కండ తనమాయచేత జగంబు సృజియిం
చుచుండు వారివారికి బంధాదిరాగంబులు గలుగఁజేయుచుఁ దాను వానికిలోను

---

1 డైనను నేకాంతసీమ సతులతోడఁ జెలఁగువాని.

గాక నిష్కళంకుం డై యుండు నీవిధంబునం బుట్టు చున్ననరునకుం బత్నీబంధుశ
త్రుమిత్రోదాసీనత్వంబు లెక్కడివి వారివారికర్మవశంబునం బరమేశ్వరుండు గ
ల్పించుచు సర్వంబునందు సర్వసముం డై యుండునప్పరమేశ్వరునకు సుఖదుఃఖం
బులచేత రాగంబు లేదు రాగానుబంధం బైనరోషంబును లేదతనిమాయాగుణ
విసర్గంబు జంతువులకు సుఖదుఃఖంబులను బంధమోక్షంబులను గల్పించుచుండుం
గావున నీకు నమస్కరించుచున్ననన్ను ననుగ్రహింపుము శాపభయశంకితుండం
గాను జగన్మాత వై ననిన్నుఁ బలికినదోషంబునకు శంకించుచున్న వాఁడ నని దండ
ప్రణామంబు లాచరించి పార్వతీపరమేశ్వరులం బ్రసన్నులం జేసి తనవిమానం
బెక్కి చనియె నప్పుడు పరమేశ్వరుండు బ్రహ్మాదిదేవర్షిదైత్యదానవప్రమథ
గణంబులు వినుచుండఁ బార్వతికి నిట్లనియె నీకు నిప్పుడు దృష్టం బయ్యెఁ గదా
నారాయణదాసదాసానుచరులనిస్స్పృహాభావంబు హరితుల్యార్థదర్శను లై
నిస్స్పృహు లైనభాగవతులకు స్వర్గాపవర్గనరకభేదభావంబులు లేవు ప్రాణులకు
దేహసంయోగంబువలన నారాయణలీలంజేసి యుండి ద్వంద్వాదిసుఖదుఃఖంబు
లాత్మయందు నజ్ఞానంబున భేదంబుసేయంబడియె నిట్టివిపర్యయంబులు భగవం
తుండయిన వానుదేవునిభక్తి గలవారిం జెందవు మఱియును. 499

ఉ. నేనుఁ గుమారనారదులు గీరజగర్భుఁడు దేవగర్భులు
మానితయోగివర్యమునిగ్రమండలి మున్నగువ
దానవవిద్విడంశజనిగ్రతంబుల మయ్యెఁ దదీయ
గానఁగ నేర మిాశు ఘనగ్రగర్వమునం దలపో

క. ఆతనికిం బ్రియుఁ డప్రియుఁ, డే లెరువున లేఁ
భూతెముల కాత్మ యగుటయు, భూతి ప్రియుఁ

ఆ. అరయఁ జిత్రకేతుఁ గీడతిశాంతుఁ డఖిలలోక
నితని నేమి సెప్ప గీశుండ నగునేను, నువి

క. కావున భగవద్భక్తుల, భావమునకు విస్మయ
ధీవిభవశాంతచిత్తులు, పావనపరతత్త్వనిపు

వ. అనిన విని యద్రినందన విస్మయంబు మాని
గవతుం డయినచిత్రకేతుం డద్దేవికిం బ్ర
మరల శపింపక యతిశాంతరూపంబునఁ ద
సాధులక్షణంబులు నారాయణపరాయణు
గలుగనేర్చునే యట్లు శాపహతుం డయిన
దక్షిణాగ్నియందు దానవయోనిం బుట్టి
భగవద్జ్ఞానపరిణతుం డయ్యెం గావున.

సీ. నరనాథ యీవృత్రునకు రాక్షసాకృతి, కలిగినయీపూర్వకారణంబు
చిరపుణ్యుఁడయినట్టిచిత్రకేతుమహాను,భావంబు భక్తితోఁ బరఁగ విన్న
చదివినవారికిఁ జకలమునుష్కర్మముల్, శిథిలంబు లై కడుఁ జెదరి పోవు
సకలవైభవములు సమకూరుఁ దమయంతఁ, గొల్కాడుకోర్కలతోడఁగూడి

ఆ. నిర్మలాత్మ లగుచు నిత్యసత్యజ్ఞాన, నిరతు లగుచు విగతదురితు లగుచు
బంధుమిత్రపుత్రపౌత్రాదులను గూడి, యనుభవించు చుందు రధికసుఖము.

—❀ సవిత్రు వంశ ప్రవచనాదికథ. ❀—

సీ. వినవయ్య నరనాథ విశదంబుగాఁ ద్వష్టృవంశంబు సెప్పితి వానివెనుక
సవిత్రుండు పృశ్నియు సావిత్రి వ్యాహృతి, యనుభార్యలందు నింపారువేడ్క
నగ్నిహోత్రంబుల నరయంగఁ బశుసోమ,పంచయజ్ఞంబులఁ బరఁగఁ గనియె
భగుఁడు సిద్ధిక యనుభార్యకుమహిమాను,భవులవిభవులఁ దాఁ బడసెమువురఁ

ఆ. దనయ నొకతెఁ గాంచెఁ దదనంతరమున నా,తరళినేత్ర [1]సవ్యభితస్వధామ
పుణ్యశీల సుగుణపూరితచారిత్ర, యఖిలలోకపూజ్య యాశిషాఖ్య. 506

వ. మఱియు ధాతకుఁ గల కుహూ సినివాలీ రాకానుమతు లనియెడునలువురుభార్య
లలోఁ గుహూదేవి సాయ మనుసుతునిం గాంచె సినివాలి దర్శాఖ్యునిం బడసె
[illegible] నిఁ గాంచె ననుమతి పూర్ణిమాఖ్యునిఁ గనె విధాత క్రియ యను
లం గనియె వరుణునకుఁ జర్షి యనుభార్యయందుఁ
ం డయినభృగువును వల్మీకంబునం జనియించిన
శ్రవసులకు నూర్వసియందు రేతఃస్కలనం బైన
ం జేయ సందు సగస్త్యుఁడును వసిష్ఠుండును జని
ం రేవతియందు నుత్సర్గసంభవు లైనయరిష్టయుఁ
యించిరి శక్రునకుఁ బౌలోమియందు జయంతుఁబు
వామనుం డయినయురుక్రమదేవునకుఁ గీర్తి య
ఘవుఁ బెట్టె నాబృహద్భోకునకు సౌభగాదులు వుట్టిరి
కశ్యపప్రజాపతికి నదితియందు శ్రీమన్నారా
ణు వెనుక వివరించెద దితిసుతు లైనదైతేయుల
శంబునం దైనను ప్రహ్లాదబలులు పరమభాగవ
లసిరి దితికొడుకులు హిరణ్యకశిపుహిరణ్యాక్షు
కశిపునకు జంభాసురతనయ యైనదత్తకుఁ బ్ర
లుగురుగొడుకులును సింహిక యనుకన్యకయు
నియించె నారాహుమ్రుశిరం బమృతపానంబు సే
సంహ్లాదునకు గతి యనుభార్యయందుఁ బంచ

---

[1] గారిత్రను, దనర శగ్నియు నెడుఁ దాని నతఁడు' వ్రా.ప్ర.

జనుండు వుట్టె స్లోదునకు దమని యనుభార్యయందు వాతాపీల్వలులు వుట్టిరి వారల నగస్త్యుండు భక్షించె ననుస్లోదునకు నూర్మి యనుభార్యయందు బాష్కలమహిషులు గలిగిరి ప్రస్లోదునకు దేవి యనుభార్యయందు విరోచనుండు వుట్టె నతనికి బలి జన్మించె నాబలికి నశన యనుభార్యయందు బాణుండు జ్యేష్ఠుండుగా నూర్వురు గొడుకులు వుట్టి రాబలిప్రభావంబు వెనుక వివరించెద బాణాసురుండు పరమేశ్వరు నారాధించి ప్రమథగణంబులకు ముఖ్యం డయ్యె మతియు నాదితినంతానంబు లగుమరుత్తు లేకోనపంచాశత్సంఖ్య గలవార లందఱు ననపత్య లై యింద్రుతోఁ గూడి దేవత్వంబు నొంది రనిన విని పరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రున కి ట్లనియె. 507

ఆ. ఏమికారణమున నింద్రునికిని మరు,చ్చయము నాప్త మగుచు శాంతి నొంది
యరయఁ దత్సమానగమగుచు వర్తించెను, దీని వినఁగ వలయుఁ దెలుపవయ్య.

వ. అనిన శుకుం డి ట్లనియె. 509

సీ. నరనాథ విను తనగనందను లందఱు, నమరేంద్రుచె హతు లగుచు నుండఁ
గోపశోకంబులఁ గ్రమ్మిచుఁ దనలోన, మండుచు దితి సాల మఱుఁగఁదొడఁగె
భ్రాతృహంతకుఁ డతిపాతకుం డీయింద్రుఁ, జంపక నా కేల సొంపు గలుగు
వీని భస్మము సేయువానిఁ గా నొకసుతుఁ, బడసెద ననిచాల భర్తఁ గోరి

ఆ. ప్రియముసేయఁ దొడఁగెఁ బెక్కుభావంబుల, భాషణముల నధికపోషణములఁ
భక్తియుక్తిచేతఁ బరిచర్యగతిచేత, నుతులచేత సతులరతులచేత. 510

చ. కలికికటాక్షవీక్షణవికారములన్ హృదయానురాగసం
కలితవిశేషవాగ్ఝరగర్జనలన్ లలితాననేందుమం
డలపరిశోభితామృతవిడంబితసస్మితసుప్రసన్నతా
ఫలరుచిరప్రధానముల భామిని భర్తమనంబు లోఁగొనెన్. 511

తే. అఖల మెఱిఁగినకశ్యపునంతవాని, హితవు తల కెక్కురతులసంగతులచేత
నవశుఁ గావించె వ్రేల్మిడి నబ్జవదన, పతుల భ్రమియింప నేరనిసతులుఁ గలరె.

క. ఏతలఁ పెఱుఁగక నిలిచిన,భూతంబులఁ జూచి ధాత పురుషులమనముల్
భీతి గొలుపంగ యువతి,వ్రాతంబు సృజించెఁ బతులు వారల కరుదే. 513

వ. ఇట్లు నిజసతిచేత నుపలాలితుం డై కశ్యపప్రజాపతి యాసతికిం బరమప్రీతుం డై యి ట్లనియె నో తన్వీ నికుఁ బ్రసన్నుండ నైతి వరంబు గోరు మిచ్చెద నాధుండు ప్రసన్నుం డైన స్త్రీలకుం గోరిక నంభవించుట కేమి గొఱంత సతికిం బతియె దైవంబు సర్వభూతంబులమానసంబులకు వాసుదేవుండె భర్త నామరూపకల్పితు లైనసకలదేవతామూర్తులచేతను బురుషులచేతను భర్తృరూపధరుం డయినభగవంతుండు సేవింపంబడుచుండు విశేషించి స్త్రీలచేతఁ బతిరూపంబున భజియింపంబడుఁగావునం బతివ్రతలైనసుందరులు శ్రేయస్కాములై యేకచిత్తంబునానాత్మేశ్వ

రుం డయినయప్పరమేశ్వరుని భ ర్తృభావంబున సేవించుచుండుదు నేనును సి కీ
భావంబున వరదుండ నైతి దుశ్శీల లయినవనితలకుం బొందరా నివరంబు ని
కిచ్చెద వేఁడు మనిన నాకశ్యపునకు దితి యి ట్లనియెఁ. 514

ఆ. వరము గోర నాకు ర్‌ వరదుండ వేనియు, నింద్రుఁ ద్రుంచునట్టి ర్‌యిద్ధబలుని
నమిత తేజుఁ దనయు ర్‌ నమరత్వసంప్రాప్తు, నెందుఁ జెడనివాని ర్‌ నిమ్ము నాథ. 516

వ. అనవుడు. 516

క. ఉట్టిపడునట్టివర మీ,కట్టిడి న న్నెట్లు వేఁడెఁ ర్‌ గటకట యనుచుఁ
మిట్టిపడి యతఁడు మదిలోఁ, బుట్టినతల్లడముతోడఁ ర్‌ బొక్కుచు నాత్మన్. 517

చ. ప్రకృతిని గర్మపాశముల ర్‌ బద్ధుఁడ నైతిఁ గ దయ్య నేఁడు నే
వికటసతీస్వరూపమున ర్‌ వేదుఱు గొల్చినమాయ నింద్రియా
ధికమతి యైనవాఁడు దన ర్‌ తెంపునఁ జిత్తము వెచ్చఁ బెట్టి పా
తకములఁ గూల కున్నె నను ర్‌ దైవము నవ్వదె లోలితాత్మునిన్. 518

సీ. ఖండశర్కరతోడఁ ర్‌ గలహించుపలుకులుఁ, బద్మవిలాస మే ర్‌ పుచుమోమునఁ
దుహినాంశుకళలతో ర్‌ దులఁదూఁగుచెయ్యుఱుఁ, జెమటఁగ్రొన్నెత్తురు ర్‌ సేయుమేను
నిలు వెల్లఁ గరఁగించు ర్‌ నేర్పులు ఘంపులు, పువ్వుల కరుదైన ర్‌ ప్రోది సేఁత
తమకంబు రెట్టించు ర్‌ తరితీపుతలఁపులు, నెనసినమదిలోని ర్‌ యిచ్చగింత

ఆ. గలిగి కఱవ నున్న ర్‌ కాలాహిపోలికిఁ, జెలఁగు చున్న సతుల ర్‌ చి త్తవృత్తిఁ
దెలియ వశమె యెంత ర్‌ ధృతి గలవారికి, నాక కాదు నిఖల ర్‌ లోకములకు. 519

ఆ. కోరి సతుల కెల్లఁ ర్‌ గూర్చువా రెవ్వరు, పతుల నైన సుతుల ర్‌ హితుల నైన
బలిమిఁ జేసి యైనఁ ర్‌ బరహస్తమున నైన, హింస సేతు రాత్మ ర్‌ హితముకొఱకు.

వ. అని చింతించి దీనికి నే మని ప్రతివాక్యం బిచ్చువాఁడ మద్వచనం బెందు నమో
ఘంబు త్రిలోకపరిపాలనశీలుం డయినభిదురపాణి వధాస్త్రుండె యేను దీనికి
నైనది యొకటి గల్పించెద నని దితిం జూచి యోతినుమధ్య నీకు నట్ల దేవ
బాంధవుం డయిన యింద్రసూత యగుపుత్రుండు గలిగెడు నొక్క సంవత్సరం బీ
వ్రతంబు నాచరింపుము దాని ప్రకారం బెల్ల నేను జెప్పెద వినుమెల్ల జీవుల
వలన హింసాభావంబు లేక యతిధ్వనివాక్యంబు లుడిగి కోపంబు మాని య
నృతంబులు వలుకక నఖరోమచ్ఛేదనంబు సేయక యస్థికపాలాదు లయినయ
మంగళంబుల సంటక జలంబులు సొచ్చి కాని ఘటోదకకూపోదకంబుల స్నా
నంబు సేయక దుర్జనసంభాషణంబు వర్జించి కట్టినకోకను ముడిచినపువ్వులను
గ్రమ్మఱ ధరియింపక భోజనంబులయందు నుచ్ఛిష్టాన్నంబును జండికాని వేదితా
న్నంబును (గోశునకమార్జారకంక క్రిమి)పిపీలికాదివిదూషితాన్నంబును సామి
షాన్నంబును వృషలాహితాన్నంబును ననునీపంచవిధనిషిద్ధాన్నంబులు వర్జించి
దోయిట నీళ్లు ద్రావక సంధ్యాకాలంబుల ముక్తకేశి గాక మితభాషిణి యై

యలంకారవిహీనగాక వెలుపలందిరుగక పాదప్రక్షాళనంబు సేసికొని కాని శయనింపక యార్ద్రపాద యై పవ్వళింపక పశ్చిమశిరస్కయయ్యును నగ్నయయ్యును సంధ్యాకాలంబుల నిద్రింపక నిత్యంబును ధౌతవస్త్రంబులు గట్టి శుచి యై సర్వమంగళసంయుక్త యై ప్రాతఃకాలంబునఁ దూర్పుమొగంబై లక్ష్మీనారాయణుల నారాధించి యావాహనార్ఘ్యపాద్యోపస్పర్శనస్నానవాసఉపవీతభూషణపుష్పధూపదీపోపహారాద్యుపచారంబులనర్చించిహవిశ్శేషంబుద్వాదశాహుతులవేల్పించి దండప్రణామంబు లాచరించి భగవన్మంత్రంబును దశవారంబు లనుసంధించి స్తోత్రంబు సేసి గంధపుష్పాక్షతంబుల ముప్పొదనలం బూజించి పతిని సేవించి పుత్రుం గుఱిగతుంగా భావించి యివ్విధంబున మార్గశీర్షశుద్ధప్రతిపదారంభంబుగా నొక్క సంవత్సరంబు సలిసి యాద్వాదశమాసాంత్యదివసంబున విధ్యుక్తంబుగా నుద్యాపనంబు సేయ వలయు నీ వీపుంసవనం బనియెడివ్రతంబు ద్వాదశమాసపర్యంతం బేమఱక సల్పిన నీవు గోరినకుమారుండు గలిగెడు ననిన దితి యావ్రతంబుతోడనె గర్భంబు ధరియించి వ్రతంబు సలుపుచు నుండ నింద్రుండు మాత్రభిప్రాయం బెఱింగి యాయమ్మ నహరహంబును రహస్యంబున సేవించుచు వ్రతంబునకుం దగినపుష్పఫలసమిత్కుశపత్త్రాంకురంబులు మొద లయినవస్తువితతిం ద్రికాలంబులం దెచ్చియిచ్చుచుఁ బుండరీకంబు హరిణికిం బొంచి యున్న భంగిదద్వ్రితభంగంబునకై కాచి శుశ్రూషసేయుచు నాయమ్మగర్భంబు ధరియించినతేజోవిశేషంబునకు దిగులుగుడుచుచుఁ గృశించుచు నుండె నొక్కనాఁడు.

సీ. వామాక్షి యనుదినవ్రతధారణోన్నత, పరిచర్యవిధులచే బడలి యలసి
యొంటి సంధ్యావేళ నచ్చిష్ట యై పద, ప్రక్షాళనాదులఁ బాసి మఱచి
తనకర్మమోహంబుఁదవిలి నిద్రింపంగ, నింద్రుండు సయ్యన నెడరు గాంచి
యోగమాయాబలోద్యుక్తుఁడై రయాంతి,యుదరంబుఁజొరబడి యుగ్రుడగుచు

తే. దివిరి దేదీప్యమాన మై తేజరిల్లు
నర్భకుని వజ్రధారల నడిచె నేడు
దునుకలు గ వాఁడు దునిసియుఁ దునుక దునుక
చెడక యొక్కొక్క బాలుఁడై చెలఁగు చున్న. 522

క. వా రేడ్వ రగుచుఁ గుయ్యిడ, నో రేడ్వకుఁ డనుచుఁ ద్రుంచె నొక్కొక్కని నా
శూరుం డేడేసి దునుక, గా రయమున వారు సెడక ఖండితు లయ్యున్. 523

క. ఖండము లన్నియు నందఱుఁ, జండాంశుసమప్రకాశశాశ్వతు లగుచున్
మెండుకొని నిల్చి యని రా, ఖండలునకుఁ గరుణ వుట్టి గతి మతిఁ దోఁపన్. 524

వ. అందఱు ముకుళితకరకమలు లై నీకుం దోడంబుట్టువులము మమ్ము హింసింపం బనిలేదు నీకుం బారిషదులమై మరుద్గణముల మై నిన్ను సేవించెదము మమ్ము రక్షింపు మనిన నారాయణప్రసాదంబునం జెడనిమరుద్గణంబులపలుకులకుం గృపా

ళుండై యిం ద్రుండు వారల సహోదరులం గాఁ గైకొని మఱి హింసింపకమానె నశ్వత్థామశరాగ్నివలన నారాయణరక్షితుండ వయిననీవునుంబోలెఁ గులిశధా రలశకలంబు లయినకుమారుం డన్నిరూపంబు లై సంవత్సరంబునకు నొక్కింతక డమగా హరిం బూజించిన నుద్భవించినవారు గావున నింద్రుతోడం గూడ నేకోన పంచాశద్దేవత లయినమరుద్గణంబులు దితిగర్భంబు వెలువడి రంత దితి మేల్కాంచి యనల్పప్రకాశులై యింద్రుతోడంగూడి వెలుంగుచున్నకుమారులం జూచి సం తోషింపక యింద్రుం జూచి నీకు మృత్యురూపం బయినపుత్రుం గోరి దుస్తరం బయినవ్రతంబు సలిపితి సంకల్పించినపుత్రుం డొక్కరుం డీస ప్తస ప్తసంఖ్య గల కుమారు లగుట కేమికతంబు నీ వెఱింగినభంగిన తథ్యంబు వలుకు మనిన నిం ద్రుం డి ట్లనియెఁ దల్లీ భవద్వ్రితంబుఁ జింతించి సమయవిచ్ఛేదనంబున గర్భం బుఁ జ"చ్చి పాపచిత్తుండ నై వజ్రధారల గర్భంబు విదళనంబు సేసిన నాశకలం బులు సెడక మహాశ్చర్యంబు గా నివ్విధంబునం గుమారకు లైరి మహాపురుష పూజాసంసిద్ధి కార్యానుషంగి గా కుండునే భగవదారాధనంబు గోరికలఁ బాపి యెవ్వరు గావింతురు వా రిహపరంబుల సర్వార్థకుశలు లగుదు రమ్మహాపురుష వ్రతసమున్నత్తేజంబు నడంప నెవ్వం డోపుఁ గావున దుర్మదంబున బాలిశ స్వభావుండ నై దోషంబు సేసిననాదార్ఢ్యకర్మంబు సహింపఁ బల్లికన్న నెవ్వరు సమర్థులు పాపాత్ముండ నగుననున్నం గావుము నేను వీరలతోడివాఁడ నని నిష్క పటంబుగాఁ బ్రార్థించిన నద్దేవి యట్ల కాక యని శాంతచి త్త యయ్యె నింద్రుం డును వారలం గూడి త్రిదివంబునకుం బోయి సోమపానహవిర్భాగంబులు వార లకుం బంచి పెట్టి కూడి సుఖం బుండె నని చెప్పి పరీక్షిన్నరేంద్రునకు శుక యోగీంద్రుండు వెండియు ని ట్లనియె. 525

క. హరి వరదుఁ డయిన వ్రత మటఁ, హరియంశజు లగుచు నెగడు[1]నమరులజన్మ
స్ఫురణం బఁట పరియించిన, నరయఁగ నురుదీర్ఘ కర్మ[1]హర మగు టరుదే. 526

వ. అని విష్ణుకథాశ్రవణకుతూహలాయమానమానసులై నశౌనకాదిమహామునులకు సూతుండు సెప్పె నని శుకయోగీంద్రుండు పరీక్షిన్నరేంద్రునకుఁ జెప్పెననుటయు.

క. రాజీవరాజపూజ్య, శ్రీజిత గోపీకటాక్ష[1]సేవాంతరవి
భ్రాజితమూ ర్తి మదోద్ధత, రాజకులోత్సాహ [1]రామ[1]రాజాఖ్యనిధీ. 528

తరలము. మురవిదారణ ముఖ్యకారణ [1] మూలత త్త్వవిచారణా
దురితతారణ దుఃఖవారణ [1] దుర్మదాసురమారణా
గిరివిహారణ కీ ర్తిపూరణ [1] కీ ర్తనీయమహారణా
ధరణిధారణ ధర్మతారణ [1] తాపసస్తుతిపారణా. 529

---

1 గుణవిరామాఖ్యనిధీ; సుగుణరామాఖ్యహరీ;

తోటకము. కరుణాకర శ్రీకర గోకంబుకరా, శరణాగతనంగతగోజాడ్యహరా
పరిరక్షితశిక్షితగోభక్తమురా, కరిరాజశుభప్రదగోకాంతిధరా. 530

గద్యము. ఇది శ్రీసకలసుకవిజనమిత్ర శ్రీవత్సగోత్రపవిత్ర కసువయామాత్యపుత్ర బుధజనప్రసంగానుషంగ సింగయనామధేయప్రణీతం బైనశ్రీమహాభాగవత పురాణంబునందు నజామిళోపాఖ్యానంబును బ్రచేతసులఁ జంద్రుం డామంత్రణం బుసేయుటయు దక్షోత్పత్తియుఁ బ్రజాసర్గంబును దక్షుండు శ్రీహరింగూర్చి తపం బు సేయుటయు నతనికి నప్పరమేశ్వరుండు ప్రత్యక్షం బగుటయు హర్యశ్వశబళా శ్వులజన్మంబును వారలకు నారదుండు బోధించుటయు నారదువచనప్రకారం బున వారు మోక్షంబు నొందుటయుఁ దద్వృత్తాంతంబు నారదువలన విని దక్షుండు దుఃఖాక్రాంతుం డగుటయుఁ దదనంతరంబ బ్రహ్మవరంబున దక్షుండు శబళాశ్వసంజ్ఞుల సహస్రసంఖ్యకు లగుపుత్రులం గాంచుటయును సృష్టినిర్మాణే చ్ఛానిమిత్తంబున దక్షుపంపున వార లగ్రజన్ములు సిద్ధిం బొందినతీర్థరాజం బైన నారాయణసరస్సునకుం జనుటయు వారికి నారదభగవంతుండు బ్రహ్మజ్ఞానం బు నుపదేశించుటయు వారు పూర్వజు లేగినప్రకారంబున మోక్షంబు నొం దుటయుఁ దద్వృత్తాంతంబును దక్షుండు దివ్యజ్ఞానంబున నెఱింగి నారదోపదిష్టం బని తెలిసి నారదుని శపియించుటయు నారదుండు దక్షుశాపంబు ప్రతిగ్రహిం చుటయు దక్షునకు మరల బ్రహ్మవరంబున సృష్టివిస్తారంబుకొఱకుఁ గూఁతు లఱువండ్రు జనియించుటయు నందుఁ గశ్యపునకు నిచ్చినపదుమ్మువ్వురవలన సక లలోకంబులు నిండుటయు దేవాసుర నర తిర్య గ్జ్మగ ఖగాదులజన్మంబులును దేవేంద్రతిరస్కారంబున బృహస్పతి యథాత్మమాయచేతం గానరా కుండుట యుఁ దద్వృత్తాంతంబు రాక్షసులు విని శుక్రోపదిష్టు లై దేవతలపై నె ట్టి వచ్చుటయు దేవాసురయుద్ధంబును నాచార్యతిరస్కారంబున దివిజరాజపలాయ నంబును బలాయమాను లైనదేవతలు బ్రహ్మసన్నిధికిం జనుటయును బ్రహ్మవా క్యంబునఁ దద్విష్ణుకుమారుం డయినవిశ్వరూపు నాచార్యునిం గా దేవతలు వరించుటయును విశ్వరూపుప్రసాదంబున నింద్రుండు నారాయణవర్మం బను మంత్రకవచంబు ధరియించి రాక్షసుల జయించుటయుఁ బరోక్షంబున రాక్ష సులకు ననుకూలుం డయినవిశ్వరూపు నింద్రుండు వధించుటయు విశ్వరూపవ ధానంతరంబున నింద్రునకు బ్రహ్మహత్య సంప్రాప్తం బయిన నింద్రుండు స్త్రీ భూజలద్రుమంబులయందుఁ బంచి పెట్టుటయు విశ్వరూపుండు హతుం డగుట కుఁ దద్విష్ట గోపించి యింద్రవధార్థంబు మారణహోమంబు సేయ వృత్రాసు రుండు జనించుటయు వృత్రాసురయుద్ధంబునఁ బరాజితు లై యింద్రసహితు లయినదేవతలు శ్వేతద్వీపంబునకుం జనుటయు నందు శ్రీహరి ప్రసన్నుం డయి దధీచివలన భిదురంబు గైకొన నుపదేశించుటయు నింద్రుండు వజ్రాయుధంబున

వృత్రుని సంహరించుటయు నింద్రుఁడు బ్రహ్మహత్యాపీడితుం డయి మానస సరస్సు ప్రవేశించుటయును సహుషుండు శతాశ్వమేధంబులం జేసి యింద్రాధిపత్యంబు వడయుటయు సహుషుం డగస్త్యశాపంబున సురరాజ్యచ్యుతుం డై యజగరయోనిం బుట్టుటయు నింద్రాగమసంబును సశ్వమేధంబును నింద్రుం డు మరలఁ ద్రిలోకాధిపత్యంబు వడయుటయును జత్రకేతూపాఖ్యానంబును మరుద్గణంబులజన్మప్రకారంబును సనుకథలం గలషష్ఠస్కంధము.

ఓం తత్సద్బ్రహ్మార్పణ మస్తు.

శ్రీ ర స్తు.

శ్రీరామచన్ద్రాయ పరబ్రహ్మణే నమః.

శ్రీ మ దా ం ధ్ర మ హా భా గ వ త ము

స ప్త మ స్క ం ధ ము.



మద్విఖ్యాతిలతా
క్రామితగోదోంతరాళ కమనీయమహా
జీమూతతులితదేహా
శ్యామలరుచిజాల రామచంద్రస్మృపాలా. 1

న. మహనీయగుణగరిష్ఠు లగునమ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణన్యాఖ్యానవైఖరీసమేతుం డయినసూతుం డి ట్లనియె నట్లు స్రాయోపవిష్టుం డయినపరీక్షిన్నరేం దుర్నిండు శుకయోగీందుర్ని నలోకించి. 2

సీ. సర్వభూతములకు సమముఁడునెచ్చెలి ప్రియుం. డైనవైకుంఠుఁ డసంతుఁ డాద్యుం
డిందునికొఱకు దైత్యేందుల నేరికి, విషమునిక్కెవడి వెనకి చంపె
సురులఁ జంపంగ సమరులచేఁ దన, కయ్యెడిలాభ మిం దొనఁగలదె
నిర్వాణనాథుండు నిస్పృహుం డగుతన, కసురులవలనిభయంబుఁ బగయుఁ

ఆ. గలుగనేర వట్టిగుణునుఁడు దైత్యులఁ జంపి, సురలఁ గాచుచునికి చోద్య మనుచు
సంశయంబు నాకు జనియించె మునినాథ. ప్రజ్ఞ మెఱసి తెలియఁ బలుకనయ్య. 3

వ. అనిన శుకుం డి ట్లనియె. 4

శా. నీసంప్రశ్నము వర్ణనీయము గదా నిక్కంబు రాజేంద్ర ల
క్ష్మీసంభావ్యునిసచ్చరిత్రము మహాచిత్రంబు చింతింపఁ ద
ద్దాసాఖ్యానము లొప్పు విష్ణుచరణధ్యానప్రధానంబు లై
శ్రీసంధానము లై మునీశ్వరవచోగేయమానంబు లై. 5

క. చిత్రంబులు లైలోక్యప,విత్రంబులు భవలతాలవిత్రంబులు స
న్మిత్రంబులు మునిజనవన,చైత్రంబులు విష్ణుదేవుచారిత్రంబుల్. 6

వ. నరేంద్రా కృష్ణద్వైపాయనునకు నమస్కరించి హరికథనంబులు సెప్పెద వినుము వ్యక్తుండు గాక గుణంబులు లేక ప్రకృతిం జెందక భవంబుల నొందక పరమేశ్వరుండు దనమాయవలన నయినగుణంబుల నావేశించి కార్యకారకత్వం

బుల నొందు నతండు గుణరహితుండు స త్త్వరజ స్తమంబులు ప్రకృతిగుణంబు లాగుణంబులకు నొక్కొక్క కాలంబున హానివృద్ధులు గల వాయీశ్వరుండు స త్త్వంబున దేవఋషులను రజోగుణంబున నసురులను దమోగుణంబున యక్షరక్షోగణంబులను విభజించె సూర్యుండు పెక్కెడలం గానంబడియు నొక్కరుం డయిన యెఱుంగునఁ దద్విభుండును సర్వగతుం డయ్యును భిన్నుండు గాఁడు త త్త్వవిదు లయిన పెద్దలు దమలోనం బరమాత్మస్వరూపంబున నున్న యీశ్వరు నివ్విధంబున నెఱుంగుదురు జీవాత్మకుఁ బరుం డైనసర్వమయుండు దనమాయచేత రజంబును విశ్వంబు సృజియింపం గోరి స త్త్వంబును స్థితింపం గోరి తమంబును నిర్దింపం గోరి యుత్పాదించి చరమైనకాలంబును సృజియించు నాకాలంబున సర్వదర్శనుం డయినయీశ్వరుండును గాలాహ్వయుండును నై హరి స త్త్వగుణం బయిన దేవానీకంబునకు వృద్ధియు రజ స్తమోగుణు లయిన రాక్షసులకు హానియుం జేయు చుండు. 7

క. జననాయక యీయర్థము, ఘనయశుఁ డగుధర్మజునకుఁ గ్రమ్మతుకాలమునఁ
మును నారదుండు నెప్పెను, వినిపించెద వినుము చెవులు విమలత నొందన్.

వ. మున్ను ధర్మరాజు సేయురాజసూయయాగంబున బాలుం డైనశిశుపాలుండు హరిని నిందించి నిశితనిర్వక్రచక్రధారాదళితమస్తకుం డయి తేజోరూపంబున వచ్చి హరిదేహంబు సొచ్చినం జూచి వెఱఁగుపడి ధర్మజుండు సభలో నున్న నారదునిం జూచి యి ట్లనియె. 9

ఆ. ఎట్టివారి కైన నేకాంతులకు నైన, వచ్చి చొరఁగ రానివాసుదేవు
తత్త్వమందుఁ జేదిధరణీశుఁ డహితుఁ డై, యెట్లు సొచ్చె మునివరేణ్య నేఁడు.

ఉ. వేనుఁడు మాధవుం దెగడి విప్రులు దిట్టిన భగ్నుఁ డై తమో
లీనుఁడు గాఁడె తొల్లి మదలిప్తుఁడు చైద్యుఁడు పిన్ననాఁటనుం
డేనియు మాధవున్ విన సహింపఁడు భక్తి వహింపఁ డట్టివాఁ
డేనిబడప్రభావమున నీపరమేశ్వరునందుఁ జొచ్చెనో. 11

మ. హరి సాధింతు హరిన్ గ్రసింతు హరిఁ బ్రాణాంతంబు నొందింతుఁ దా
హరికిన్ వైరి నటంచు వీఁడు పటురోషాయత్తుఁ డై యెప్పుడుం
దిరుగుం బ్రువ్వదు నోరు వ్రీలి పడదున్ దేహంబు దాహంబుతో
నరకప్రాప్తియు నొందఁ డేక్రియ జగన్నాథుం బ్రవేశించెనో. 12

వ. అదియునుం గాక దంతవక్త్రుండును వీఁడును నిరంతరంబు గోవిందు నింద సేయుదురు నిఖిలజనులు సందర్శింప నేఁడు వీనికి విష్ణుసాయుజ్యంబు గలుగుట కేమి హేతువు వినిపింపుము ప్రవనచ్ఛలితదీపశిఖయునుంబోలె నాహృదయంబు సంచలించు చున్న దనిన ధర్మనందననకు నారదుం డి ట్లనియె ద్రుమాభూషణతిరస్కారంబులు శరీరంబునకుం గాని పరమాత్మకు లేవు శరీరాభిమానంబునం జేసి

దండవాక్పారుష్యంబులు హింసయై తోఁచుతెఱంగున నేను నాయది యని యెడువైషమ్యంబును భూతంబులకు శరీరంబునంద సంభవించు నభిమానంబు బంధంబు నిరభిమానుండై వధించినను వధంబు గాదు కర్తృత్వ మొల్లని వానికి హింసయు సిద్ధింపదు సర్వభూతాత్మకుం డైనయీశ్వరునికి వైషమ్యంబు లేదు గావున. 13

ఆ. అలుక నైనఁ జెలిమి నైనఁ గామంబున, నైన బాంధవమున నైన భీతి
నైనఁ దగిలి తలఁప నఖిలాత్ముఁ డగుహరిఁ, జేర వచ్చు వేఱు సేయఁ డతఁడు.

క. వైరానుబంధనంబునఁ, జేరినచందమున విష్ణుఁ జిరతరభక్తిం
జేరఁగ రా దని తోఁచును, నారాయణభక్తియుక్తి నాచిత్తమునన్. 15

క. కీటకముఁ దెచ్చి భ్రమరము, పాటవమున బంభ్రమింప భ్రాంతం బై త
త్కీటకము భ్రమరరూపముఁ, బాటించి వహించుఁ గాదె భయయోగమునన్.

వ. ఇవ్విధంబున. 17

శా. కామోత్కంఠత గోపికల్ భయమునం గంసుండు వైరక్రియా
సామగ్రిన్ శిశుపాలముఖ్యనృపతుల్ సంబంధు లై వృష్ణులుం
బ్రేమన్ మీరలు భక్తి నేము నిడె చక్రిం గంటి మె ట్లైన ను
ద్దామధ్యానగరిష్ఠుఁ డైనహరిఁ జెంగట వచ్చు ధాత్రీశ్వరా. 18

శ్రీహరిద్వారపాలకులను సనకాదులవలన శాపంబు గల్గుట.

వ. మఱియుం బెక్కండ్రు కామద్వేషభయస్నేహసేవాతిరేకంబులఁ జిత్తంబు హరి పరాయత్తంబుగాఁ జేసి తద్గతిం జెందిరి హరి నుద్దేశించి క్రోధాదు లైనయేనింటి లోపల నొక్కటి యైన వెన్నునికి లేనినిమిత్తంబున నతండు వ్యర్థుం డయ్యె మీ తల్లిచెలియలికొడుకు లయినశిశుపాలదంతవక్త్రులు దొల్లి విష్ణుమందిరద్వార పాలకులు విప్రశాపంబునఁ బడభ్రష్టు లై భూతలంబునఁ జన్మించి రనిన విని యుధిష్ఠిరుండు నారదున కిట్లనియె. 19

మ. అలుగం గారణ మేమి విప్రులకు ముక్తాత్మావిప్రు లెవ్వారు ని
శ్చలు లేకాంతులు నిర్జితేంద్రియులు నిస్సంసారు లీశానువ
ర్తులు వైకుంఠపురీనివాసు లసు విఖ్యాతు వారి కెబ్బంగి సి
ద్ధులజన్మంబులు వచ్చె నారద వినం గౌతూహలం బయ్యెడిన్. 20

వ. అనిన నారదుం డిట్లనియె నొక్కనాఁడు బ్రహ్మమానసపుత్రు లైనసనకసనంద నాదులు దైవయోగంబున భువనత్రయంబునందును సంచరించుచు నైదాఱేం డ్లప్రాయంపుబాలకులభావంబున దిగంబరు లయి హరిమందిరంబునకు వచ్చి చొచ్చునెడ మొగసాల నున్నపురుషు లిరువురు వారలం జూచి. 21

క. డింభకుల ననర్గళవి, స్రంభకుల రమాధినాథనిల్లాపసుఖా

రంభకుల ముక్తమానస,దంభకులం జొరఁగ నీక గ్రతతిమి రధీశా. 22

క. వారించినతమకంబున, వా రించుక నిలువ లేక గ్రవడిఁ దిట్టిరి దా
వారికుల నసురయోని న, వారితు లై పుట్టుఁ డనుచు గ్ర వసుధాధీశా. 23

వ. మఱియు నాపిన్నపెద్దలు వారలం జూచి మీర లీయెడ నుండ నర్హులు గారు నారాయణచరణమూలంబు విడిచి రజస్తమోగుణు లై రాక్షసయోనిం బుట్టుం డని శపియించిన వారు నాశాపవశంబునఁ బదభ్రష్టు లై కూలుచు మొఱలిడిన నమ్మహాత్ములు దయాళువు లై క్రమ్మఱం గరుణించి మూఁడుజన్మంబులకు వైరంబున భగవత్సన్నిధానంబు గలిగెడు మని నిర్దేశించి చని రివ్విధంబున శాపహతు లై హరిపార్శ్వచరు లైనపురుషు లిరువురు హిరణ్యకశిపు హిరణ్యాక్షు లన దితికి జన్మించి రందుఁ గనిష్ఠుం డైనహిరణ్యాక్షుని హరి వరాహ రూపంబున సంహరించె నగ్రజుం డయినహిరణ్యకశిపుండు నరసింహమూర్తి యయినశ్రీహరిచేత విడళితుం డయ్యె నతనికొడుకు ప్రహ్లాదుండు దండ్రిచేత హింసితుం డయ్యును నారాయణపరాయణుం డై శాశ్వతుం డయ్యె రెండవ భవంబునఁ గైకేశి యనురాక్షసికి రావణకుంభకర్ణు లయి సంభవించిన విశ్వం భరుండు రఘుకులంబున రాఘవుం డయి యవతరించి వారల వధియించె నమ్మహాత్మునిపరాక్రమంబులు మార్కండేయఋషివలన నెఱింగెదవు తృతీయ జన్మంబున మీతల్లిచెలియలికి శిశుపాలదంతవక్త్రు లన నుద్భవించి. 24

శా. వక్ర నింతయు లేక పాయనిమహావైరంబునన్ నిత్యజా
తక్రోధస్మరణంబులన్ విడళితోగ్రధ్యాపసంఘాతు లై
చక్రచ్ఛిన్నశిరస్కు లై మునినచఃశాపావధిప్రాప్తు లై
చక్రిం జెందిరి వారు పార్శ్వచరు లై గ్ర సారూప్యభావంబునన్. 25

వ. అనిన విని ధర్మనందనుం డిట్లనియె. 26

క. బాలున్ హరిపదచింతా, శీలున్ సుగుణాలవాలు గ్ర శ్రీమన్నీథా
జాలున్ సంతోషింపక, యేలా శిక్షించె రాక్షగ్రసేంద్రుం డనఘా. 27

క. పరిభూతవ్యధనంబులు, నిరుపమసంసారజలధిగ్రనిర్మథనంబుల్
నరకేసరికథనంబులు, పరిరక్షితదేవయక్షగ్రఫణిమిథునంబుల్. 28

వ. ముసీంద్రా వినిపింపు మనిన నారదుం డిట్లనియెఁ గమలోదరుచేతం దన సహోదరుండు హతుం డయ్యె ననివిని హిరణ్యకశిపుండు గోషశోకదందహ్యమానమానసుం డయి ఘూర్ణిల్లుచు నాభీలదావదహనజ్వాలాకరాళంబులయినవిలోకనజాలంబుల గగనంబునం బొగ లెగయ నిరీక్షించుచుఁ దటిల్లతాంకురసంకాశధగద్ధగితదంతసందష్టదశనచ్ఛదుండును నదభ్రభయంకరభ్రకుటితఫాలభాగుండును నిరంతరాశాంతదురంతవైరవేగుండును నై మహాప్రభాజాలజటాలం బగుశూలంబుఁ గేల నందుకొని సభామండపంబున నిలువంబడి

త్రిమస్తక త్రిలోచన శకుని శంబర శతిబాహు నముచి హయగ్రీవ పులోమ విప్ర
చిత్తిప్రముఖు లైనదైత్యదానవుల నాలోకించి యిట్లనియె. 29

శా. నాకుం దమ్ముఁడు మీకు నెచ్చెలి రణన్యాయైకదక్షుండు బా
హాకుంఠీకృతదేవయక్షుఁడు హిరణ్యాక్షుండు వానిఁ మహా
సౌకర్యాంగము దాల్చి దానవవధూసౌకర్యముల్ నీఱు గా
వైకుంఠుండు వధించి పోయె నట యీవార్తాస్థితిఁ వింటిరే. 30

చ. వనముల నుండుఁ జొచ్చు మునివర్గములోపల ఘోణి గాఁడు సం
జనన మెఱుంగ రెవ్వరును జాడ యొకింతయు లేదు తన్ను జూ
సిన మతి డాయు 1వెంటఁ బడి చిక్కక చిక్కఁడు వీని నొక్కఁ డీ
లున మన మెల్ల లోఁబడక లోఁబడఁ బట్టుకొనంగ వచ్చునే. 31

సీ. భుజశక్తి నాతోడఁ బోరాడి శంకించి, మున్నీట మునిఁగిన మునుఁగుఁ గాక
యలయించి పెనఁగునాయచలసంభ్రమమున, 2కెఱఁగి వెన్నిచ్చినఁనిచ్చుఁగాక
జగడంబు సైఁపక సౌకర్యకాంక్షి యై, యిలక్రింద నీఁగిన నీఁగుఁ గాక
క్రోధించి యటు గాక కొంతి పౌరుషమున, హరిభంగి నడరిన నడఁగుఁ గాక

ఆ. కరినఖాలధారిఁ గంఠంబు విదళించి, వానినోణితమున వాఁడి మెఱసి
మత్సహోదరునకు మహిఁ దర్పణము సేసి, మెఱసి వత్తు మీకు మేలు దెత్తు.

క. ఖండితమూలద్రుమముల, యెండినవిటపములభంగి నితఁడు నడిన నా
ఖండలముఖ్యులు వమదురు, భండనమున నితఁడు దమకుఁ బ్రాణము లగుటన్.

సీ. పొండు దానవులార భూసురక్షేత్రసం,గత యైనభూమికి గములు గట్టి
మఖతపస్వాధ్యాయ మానసవ్రతస్థుల, వెదకి ఖండింపుఁడు విష్ణుఁ డంగ
సన్యుఁ డొక్కఁడు లేఁడుయజ్ఞంబు వేదంబు, నతఁడె భూదేవక్రియాదిమూల
మతఁడె దేవర్షిపిత్రాదిలోకములకు, ధర్మాదులకు మహాధారి మతఁడె

తే. యేస్థలంబుల గోభూసురేంద్రవేడ, వర్ణధర్మాశ్రమంబులు వసన నుండు
నాస్థలంబుల కెల్ల మీ రరిగి చెఱిచి, దగ్ధములు సేసి రండు మీదర్ప మెఱ్ఱి.

వ. అని యిట్లు నిర్దేశించిన దివిజమర్దనునిర్దేశంబులు శిరంబుల ధరియించి రక్క
సులు పెక్కండ్రు భూతలంబునకుం జని. 35

సీ. గ్రామ పుర క్షేత్ర ఖర్వాట ఘోష, పారామ సగ రాశ్రమాదికములు
గాలిచి కోలఁకులు గలఁచి ప్రాకారగో, పుర సేతువులు ద్రవ్వి పుణ్యభూజ
చయములు ఖండించి సౌధ స్రపా గేహ, పర్ణశాలాదులు పాడు చేసి
సాధుగోబ్రాహ్మణసంఘంబులకు హింస, గావించి వేదమార్గములు సెఱచి

ఆ. కుతల మెల్ల నిట్లు కోలాహలంబుగా, దైత్యు లాచరింపఁ దల్లడించి
నష్టమూర్తి లగుచు నాకలోకము మాని, యడవులందుఁ జొచ్చి రమరవరులు.

---

1 వెంటఁబడఁ జిక్కఁడు సుక్కఁడు. 2 కెడలి.

వ. అంతి హిరణ్యకశిపుండు దుఃఖితుం డై మృతుం డయినసోదరునకు నుదక ప్రదానాదికార్యంబు లాచరించి యతనిబిడ్డల శకుని శంబర కాలనాభ మదోత్కచ ప్రముఖుల నూఱుడించి వారలతల్లితోఁ గూడ హిరణ్యాక్షునిభార్యల నండఱ రావించి తమతల్లి యైనదితి నవలోకించి యి ట్లనియె. 37

శా. నీరాగారనివిష్టపాంథులక్రియ న్ నిక్కంబు సంసారసం
చారుల్ వత్తురు గూడి విత్తురు సదా సంగంబు లే దొక్కచో
శూరుల్ వోయెడి త్రోవఁ బోయెను భవత్తాతుండు దల్లీ మహా
శూరుం డాతఁడు తద్వియోగమునకున్ శోకింప నీ కేటికిన్. 38

సీ. సర్వజ్ఞుఁ డీశుండు సర్వాత్ముఁ డవ్యయుం, డమలుండు సత్యుఁ డనంతుఁ డాద్యుఁ
డాత్మరూపంబున నశాంతమును దన, మాయా ప్రవర్తనమహిమవలన
గుణములఁ గల్పించి గుణసంగమంబున, లింగశరీరంబు లీలఁ దాల్చి
కంపితజలములోఁ గదలెడిక్రియఁ దోఁచు, పాదపంబులభంగి భాస్యమాన
ఆ. చత్వువుల ధరిత్రి చలిత యై కానంగఁ, బడినభంగి వికలభావరహితుఁ
డాత్మమయుఁడు గంపితాంతరంగంబునఁ. గదలినట్ల తోఁచుఁ గదల కుండు.

బాలవేషము దాల్చినముముండు దెలిపెడుసుయజ్ఞోపాఖ్యానము.

ఏ. అవ్వా యివ్విధంబున లక్షణవంతుండు గానియీశ్వరుండు లక్షితుం డై కర్మసంసరణంబున యోగవియోగంబుల నొందించు సంభవవినాశశోకవివేకావివేక చింతాస్మరణంబులు వివిధంబు లీయర్థంబునకుఁ బెద్దలు ప్రేతబంధుయమసంవాదం బనునితిహాసంబు నుదాహరింతురు వినుండు చెప్పెద నుశీనరదేశంబునందు సుయజ్ఞుం డనురాజు గలం డతండు శత్రువులచేత యుద్ధంబున నిహతుం డయి యున్నయెడ. 40

సీ. చిరఁగినబహురత్నచిత్రనర్మముతోడ, రాలినభూషణరాజితోడ
భీకరకృాణనిర్భిన్నవక్షముతోడఁ, దఱుచు గాతెమశోణితంబుతోడఁ
గీర్ణ మై జాఱినకేశబంధముతోడ, రయరోషదష్టాధరంబుతోడ
నిమిషహీనంబైననేత్రయుగ్మముతోడ, భూరజోయుతముఖాంబుజముతోడఁ
ఆ. దునిసి పడినదీర్ఘదోర్దండములతోడ, జీవరహితుఁ డగునుశీనరేంద్రుఁ
జుట్టి బంధుజనులు సారిది నుండఁగ భయా, క్రాంత లగుచు సతినికాంత లెల్ల.

శా. స్రస్తాకంపితకేశబంధములతో సంఛిన్నహారాళితో
హస్తాబ్జంబులు సాఁచి మోఁదిరొనుచున్ హా నాథ యంచున్ బహు
ప్రస్తావోక్తులతోడ నేడ్చిరి వగం బ్రాణేశుపాదంబుపై
నస్తోక స్తనకుంకుమారుణవికీర్ణాస్రంబు వర్షించుచున్. 42

మ. అనఘా నిన్ను నుశీనరప్రజల కీర్థానందసంధాయిఁ గా

మును నిర్మించిన బ్రహ్మ నిర్దయతి [1]నుగ్మాలించెనే వీరికిం
దనయశ్రేణికి మాకు దిక్కు గలదే ధాత్రీశ నీబోంటికిం
జనునే పాసి చనంగ [2]భ్రాతృజనులక్ సన్నిత్తులం బుత్తులన్. 43

మ. జనలోకేశ్వర నిన్నుఁ బాసిననిమేషంబుల్ మహాబ్దంబు లై
చను లోకాంతరగామి వై మరల కీచందంబునక్ నివు వో
యిన మే మెట్లు చరింతు మొల్లము గదా యీలోకవృత్తంబు నే
డనలజ్వాలలఁ జొచ్చి వచ్చెదము నీయంఘ్రిద్వయిం జూడఁగన్. 44

వ. అని యిట్లు రాజభార్య లారాజశవంబు డిగ్గఁటి విలపింపం గ్రొత్తఁ గ్రుంకెడుసమ
యంబున వారలవిలాపంబులు విని బ్రాహ్మణబాలకుం డై యముండు సనుదెంచి
ప్రేతబంధువులం జూచి యి ట్లనియె. 45

ఉ. మచ్చిగ వీరికెల్ల బహుమాత్రముఁ జోద్యము దేహి వుట్టుచుం
జచ్చుచు నుంటఁ జూచెదరు చావక మానెడువారిభంగి ని
చచ్చినవాని కేడ్చెదరు చావుని కొల్లక రాఁగ వచ్చునే
యెచ్చటఁ బుట్టి [4]నచ్చటికి నేఁగుట నైజము ప్రాణికోటికిన్. 46

క. జననిజనకులఁ బాసియు, ఘనప్రకములబాధ పడక గడుఁబిన్నల మై
పునియెద మెవ్వఁడు గర్భం,బున [5]మును మోషించె వాఁడె పోషకుఁ డవినిన్.

క. ఎవ్వఁడు సృజించుఁ బ్రాణుల, నెవ్వఁడు రక్షించుఁ ద్రుంచు నెవ్వఁ డనంతుం
డెవ్వఁడు విభుఁ డెవ్వఁడు నా, డివ్విధమున [6]మనుచుఁ బెనుచు నేలారితుఁ డై.

ఆ. ధనము వీఁడఁ బడిన దైవవశంబున, నుండుఁ బోవు మూల నున్న నైన
నడవి రక్ష లేనియబలుండు వర్ధిల్లు, రక్షితుండు మందిరమునఁ జచ్చు. 49

క. కలుగును మఱి లేకుండును, గలభూతిమ లెల్లఁ గాలకర్మవశము లై
నిలువఁబడుఁ బ్రకృతిఁ దద్గుణ, కలితుఁడు గా డాత్మమయుఁ డగమ్యుఁడఁటఁన్.

సీ. పాంచభౌతిక మైనశరీరంబు దేహంబు, పురుషుండు దీనిలోఁ బూర్వకర్మ
వశమున నొకవేళ వర్తించు దీపించుఁ, దఱి యైన నొకవేళ నడఁగిపోవుఁ
జెడనేని దేహంబు చెడుఁ గాని పురుషుండు, చెడఁ డాతనికి నింతనేటు లేదు
పురుషునికిని దేహపుజంబునకు వెఱు, గాని యేకత్వంబు గానరాదు

ఆ. దారువుల వెలుంగుదహనునికై వడిఁ, గాయములఁ జరించుగాలిభంగి
నాశలీన మైనశరీరము చూడ్వున వేఱు, దెలియవలయు దేహిదేహములకు. 51

వ. అని మఱియు ని ట్లనియె. 52

సీ. భూపాలకుఁడు నిద్రలోయెడి [7]నోఁ డేమి, విలపింప నేటికి వెఱ్ఱులార
యెవ్వఁడు భాషించు నెవ్వఁ డాకర్ణించు, నట్టివా డెన్నఁడో యరిగినాఁడు

---

1 'సున్మాలింప నీపీటికిం. 2 భ్రాతృజనులక్ - నాత్మజనులక్. 3 భృత్యులక్. 4 నయ్యెడల
కేగుట. 5 మును బోషించు. 6 మనుపుఁ-బెనుపు-పెనుపు. 7 నో యేమి' వా. ప్ర.

ప్రాణభూతుండైనవాయువునుఁ డాకర్ణింప, భాషింప నేరఁడు గ ప్రాణిదేహ
ములకు వేఱై తానగ ముఖ్యుఁడైయింద్రియ, వంతుఁడై జీవుండుగవలనుమెఱయుఁ
ఆ. బ్రాభవమున భూతగపంచకేంద్రియమనో,లింగదేహములను గ లీలఁ గూడు
విడుచు నన్యుఁ డొకఁడు గ విభుఁడు దీనికి మీరు, వొగుల నేల వగలఁగబొరలనేల.
క. ఎందాఁక నాత్మ దేహము, నొందెడు నందాఁకఁ గర్మగయోగము లటపైఁ
జెందవు మాయాయోగ, స్పందితు లై రిత్త జాలిఁ గ బడి నేమిటికిన్. 54
మ. చెలులుం దల్లులు దండ్రు లాత్మజులు సంగసేవ్యుల్ సతుల్ చారుని
ర్మలగేహంబు లటంచుఁ గూర్చురు మహాగమాయాగుణభ్రాంతు లై
కలలోఁ గోచినయోగముల్ నిజములే గ కర్మానుబంధంబులం
గలుగుఁ గ్రమ్ము సంగము లేక మానుఁ బదపం గ గర్మాంతకాలంబునన్. 55
ఏ. మతియు మాయాగుణప్రపంచంబు నెఱుంగెడుతత్త్వజ్ఞులు నిత్యానిత్యంబులం
గూర్చి సుఖదుఃఖంబులం జెంది రజ్జులు గొండఱు యోగవియోగంబులకు
సుఖదుఃఖంబుల నొందుదురు తొల్లి యొక్కమహాగహనంబున విహంగంబులకు
సంతికభూతుండైనయెఱుకు గలఁ డతం డొక్కనాఁడు స్వభావంబున లేచి వా
టం బైనవేటతెమకంబున. 56
క. వల లుగులు జగురుఁగఁడెలుఁ,జలిదియుఁ గ్రక్కంబు ధనువుగశరములుఁగొనుచుం
బులుఁగులఁ బట్టఁబోవుక, యలుఁగులు వెడలంగఁ గడలి గ యడవికిఁ జనియెన్.
వ. ఇట్లడవికిం జని తత్పక్షిదేశంబునందు. 58
క. కట్టలుకఁ దడుకుచాటునఁ, బిట్టల నురిగోలఁ దిగిచి గ బిఱుసున తెక్కల్
ఎట్టి వితిచి చిక్కములోఁ, బెట్టుచు విహరించె లోకగభీకరలీలన్. 59
వ. మతియు నానావిధంబు లగుశకుంతంబుల సంతంబు నొందించుచు సకలపక్షి
సంహార[1]సంరబ్ధకుం డైనలుబ్ధకుండు దినముందటఁ గాలచోదితం బై సంచరించు
చున్నకుళింగపక్షిమిథునంబు గనుంగొని యందుఁ గుళింగి నురిం దిగిచి నొక్క-
చిక్కంబులో వైచినం జూచి దుఃఖించి కుళింగపక్షి యిట్లనియె. 60
చ. అడవులమేఁత మేసి మన గ మన్యుల కెన్నఁడు నెగ్గు సేయ కి
క్కడ విహరింప నేఁ డకట గ కట్టిడిబ్రహ్మ కిరాతుచేతిలోఁ
బడు మని వ్రాసెనే నుదుటఁ గ బాపపుదైవముకంటి కింతయె
క్కుడుబరు వయ్యెనే బ్రదుకు గ గోమలి యే మన నేర్తు జెల్లరే. 61
క. ఒకమాటు మనల నందఱఁ, బ్రకటించి కిరాతువలలఁ గ బడఁ జేయక ని
న్నొకతిన్ వలఁ బడఁ జేసిన, [2]వికటీకృతదక్షమైనగవిధి నే మందున్. 62
ఉ. తెక్కలు రావు పిల్లలకు గ తెపటనుండియు మేఁత గానమిం
బొక్కెడుఁ గూటిలో నెగసి గ పోవఁగ నేరవు మున్ను తల్లి యీ

---

1 లగ్నకుం డైన. 2 వికలీకృతచతుఃడైన.

దిక్కున నుండి వచ్చు నని శ్రీత్రిప్పనిచూడ్కుల నిక్కి నిక్కి న
ల్దిక్కులుఁ జూచుచున్న వతిశ్రీదీనత నెట్లు భరింతు నక్కటా. 63

వ. అని యివ్విధంబున. 64

క. కుంఠితనాదముతోడను, గంఠము శోషింప వగచుశ్రీఖగమును హననో
త్కంఠుం డైనకిరాతుఁ డ,కుంఠితగతి వేసె నొక్కశ్రీకోలం గూలన్. 65

క. కాలము వచ్చిన శబరుని, కోలను ధరఁ గూలె ఖగము శ్రీఘూపముతోడం
గాలము డాసిన నేలం, గూలక పో వశమె యెట్టిశ్రీగుణవంతులకున్. 66

ఉ. కావున మీరు చచ్చుతఱిఁ శ్రీగానరు చచ్చి ధరిత్రిఁ బడ్డధా
త్రీవిభుదేహముం గదిసి శ్రీదీనత నేడువ నేల పొండు చిం
తావతులార వత్సరశతంబుల కైన నిజేశుచక్కిఁకిం
బోవుట దుర్లభంబు మృతిఁ శ్రీబొందినవారలు సేర వత్తురే. 67

వ. అని యిట్లు కపటబాలకుం డైన క్రీడించుచున్న యమునియుపలాలనాలాపంబులు
విని సుయజ్ఞునిబంధువులెల్ల వెఱఁగుపడి సర్వప్రపంచంబు నిత్యంబు గాదని తలంచి
శోకింపక సుయజ్ఞునికి సాంపరాయికకృత్యంబులు సేసి చని రంత నంతికుం డంత
ర్హితుం డయ్యె నని చెప్పి హిరణ్యకశిపుండు దనతల్లిని దమ్మునిభార్యలం జూచి
యి ట్లనియె. 68

క. పరు లెవ్వరు దా మెవ్వరు, పరికింపఁగ నేక మగుట శ్రీభావింపు త
త్పరమజ్ఞానము లేమిని, బరులును నే మనుచుఁ గోరుచుఁ శ్రీభ్రాణుల కెల్లన్.

వ. అని తెలియం బలికిన హిరణ్యకశిపునివచనంబులు విని దితి గోడండ్రనుఁ దా
నును శోకంబు మాని తి త్త్వవిలోకనంబు గలిగి లోకాంతరగతుం డైనకొడుకు
నకు వగవక చనియె నని చెప్పి నారదుండు ధర్మనందనున కి ట్లనియె. 70

క. అజరామరభావంబును, ద్రిజగద్రాజ్యంబు నప్రతిద్వంద్వము గో
ర్వి జితాఖిలశాత్రవమును, గజరిపుబలమును హిరణ్యశ్రీకశిపుఁడు గోరెన్. 71

న. ఇట్లు గోరి మందరాచలగ్రోణికిం జని యందుఁ గాలిపెనువేళ్ల నేల నిలువంబడి
యూర్ధ్వబాహుం డయి మిన్ను చూచుచు నాఁడిమయూఖంబులతోడి సాళియ
కాలభానుండునుంబోలె దీర్ఘజటాగుణప్రభాజాలంబులతోడ నెవ్వరికిం దేజి
చూడ రాక పరిమదాగుణం బైనతపంబు సేయు చుండె నిర్జరులు నిజస్థానంబుల
నుండి రంత. 72

మ. అదరెం గుంభిని సాద్రి యై కలఁగె నేశ్రీడంభోనిధుల్ దారకల్
సెదరెన్ సగ్రహసంఘ మై దిశలు విశ్రీచ్ఛిన్నాంత మై మండెఁ బె
ల్లదరెన్ గుండెలు జంతుసంహతికి నుశ్రీగ్రాచారమై త్యేంద్రమూ
ర్ధదిశోద్ధూతసధూమ హేతిపటలోశ్రీదంచ త్తపోవహ్ని చేన్. 73

వ. ఇట్లు తై్రలోక్యసంతాపకరం బైనదైత్యరాజతపోవిజృంభణంబు సైరింపక నిలిం

పులు నాకంబు విడిచి బ్రహ్మలోకంబునకుం జని లోకేశ్వరుం డయిన బ్రహ్మకు
వినతు లయి యి ట్లని విన్నవించిరి. 74

క. దితికొడుకుతపమువేఁడిమి, నతితప్తుల మైతి మింక నలజడి నమరా
వతి నుండ వెఱతు మెయ్యది, గతి మాకును దేవదేవ కారుణ్యనిధీ. 75

మ. శంకాలేశము లేదు దేవ త్రిజగత్సంహారముఁ దేవతా
సంకోచంబును వేదశాస్త్రపదవీసంక్షేపముఁ 1లేక యే
నంకఁ లేవ నటంచు దుస్సహతపోవ్యావృత్తి చిత్తంబులో
సంకల్పించె నిశాచరుండు ప్రతిసంస్కారంబు చింతింపవే. 76

శా. నీ వేరీతిఁ దపోబలంబున జగన్నిర్మాణముం జేసి యీ
2దేవాధీశులకంటె నెక్కుడుసిరిం దీపించి తిబ్బంగిఁ దా
నీవిశ్వంబుఁ దపస్సమాధిమహిమఁ హింసించి వే ఱొక్కవి
శ్వావిర్భావకరత్వశక్తి మదిలో నర్థించినాఁ డీశ్వరా. 77

వ. అదియునుం గాక కాలాత్మకు లగుజీవాత్మల కనిత్యత్వంబు గలుగుటంజేసి తపో
యోగసమాధిబలంబునం దనకు నిత్యత్వంబు సంపాదింతు నని తలఁచినాఁ డని
మఱియు ని ట్లనిరి. 78

మ. భవదీయం బగునున్నతోన్నతమహాబ్రహ్మైక్యపీఠంబు సం
స్తవనీయం బగుభూతియుఁ విజయముఁ సౌఖ్యంబు సంతోషముఁ
భువనశ్రీశికి నిచ్చు దైత్యునితపఃస్ఫూర్తిఁ నివారించి యో
భువనాధీశ్వర కావవే భువనముల్ పూర్ణప్రసాదంబునన్. 79

.. బ్రహ్మదేవుండు హిరణ్యకశిపునకు వరంబు లిచ్చుట. —

వ. అని దేవతలు విన్నవించిన స్వయంభూతుండును భగవంతుండును నైననలుమొ
గంబులపోడి భృగుదక్షాదులతోడ మందరపర్వతంబునకు వచ్చి యందు నియ
మయుక్తుండును బిపీలికాహృతమేదోమాంసచర్మరక్తుండును వల్మీకతృణవేణు
పటలపరిచ్ఛన్నుండును మహాతపఃప్రభావసంపన్నుండును నై నీరంధ్రనిబిడనీరద
నికరనివిష్టనీరజబంధుండునుంబోలె నివసించి యున్న నిర్జరారాతిం జూచి వెఱఁ
గుపడి నగుచు ని ట్లనియె. 80

మత్తకోకిలము. ఓసురారికిలేంద్ర నీక్రియ నగ్ర మైనతపంబు ముఁ
చేసి చూపినవారు లే రిఁకఁ జేయువారును లేరు నే
నీసమాధికి మెచ్చితిఁ విను నీయభీష్టము లిత్తు నా
యాస మేటికి లెమ్ము లెమ్ము మహాత్మ కోరుము కోరికల్. 81

శా. దంశచాతములుం బిపీలికలు మేదఃక్రవ్యరక్తంబులఁ
సంశీర్ణంబులు సేసి పట్టి తినఁగా శల్యావశిష్టుండ వై

1 గాక. 2 దేవానీకముకంటె.

ధంశచ్ఛన్నతృణావళీయుతమహాగ్రవల్మీకమం దింద్రియ
భ్రంశం బింతయు లేక నీకు నిలువం గ్రాణంబు [1]లె ట్లుండెనో. 82

ఉ. ఉత్సుకతన్ జలాన్నముల గ్రొల్లక యీక్రియ నూఱుదివ్యసం
వత్సరముల్ శరీరమున గ్రవాయువులన్ నిలుపంగ వచ్చునే
యుత్సవ మయ్యెఁ జూచి మము గ్రనుగ్రతపంబున గెల్చి తీవు నే
వత్సలతన్ నినుం గదియ గ్రవచ్చితిఁ గోరిక లెల్ల నిచ్చెదన్. 83

వ. అని పలికి వనమత్స్యకాపిపీలికాభక్షితం బైనరథ్యోవిభుని దేహంబుమీఁదం గమం
డలుజలంబులు ప్రోక్షించిన నద్దానవేంద్రుండు గమలాసనకరకమలకమనీయకనక
మయదివ్యామోఘకమండలునిర్గతనిర్మలనీరధారాబిందుసందోహసంసిక్తసకలాం
గుం డయి తపంబు సాలించి సాంద్రకీచకసంఘాతసంఘాదితవామభూరు
మధ్యంబు వెలువడి మహాప్రభావబలసౌందర్యతారుణ్యసహితుండును వ
జ్రసంకాశదేహుండును దప్తసువర్ణవర్ణుండును నై నిరసేంధనవికరనిర్గతవహ్ని
నుంబోలె వెలుంగుచుం జనుదెంచి. 84

మ. దివిజానీకవిరోధి మొక్కెఁ గని నాగ్రగ్గేవీమనో నేతకున్
సవిశేషోత్సవసంవిధాతకు నమగ్రత్సంత్రాతకున్ సత్తపో
నివహాభీష్టవరప్రదాతకు జగగ్రన్నిర్మాతకున్ ధాతకున్
వివిధప్రాణిలలాటలేఖనమహాగ్రవిద్యానుసంధాతకున్. 85

వ. ఇట్లు ద్వైత్యేశ్వరుండు దివి నున్నహంసనాహానుసరి ధరణీతలంబున నడఁచ ప్రణా
మంబు లాచరించి సంతోషబాష్పసలిలసంవర్ధితపులకాంకురుం డై యంజలి సేసి
కంజగర్భునిమీఁద దృష్టి యిడి గద్గదస్వరంబున ని ట్లని వినుతించె. 86

సీ. కల్పాంతమున నంధగ్రకారసంవృత మైన, జగము నెవ్వఁడు దనగ్రసంప్రకాశ
మున వెలిఁగించుచుగ్రమూఁడుభంగుల రజ,స్సత్త్వతమోగుణగ్రసహితుఁ డగుచుఁ
గల్పించు రక్షించుఁగ్రగడపటఁ బ్రహరించు, నెవ్వఁ డాద్యుఁడు సర్వగ్రహేతువగుచు
శోభితుం డై స్వయంగ్రజ్యోతి యై యొక్కఁట, విలసిల్లు నెవ్వఁడు గ్రవిభుత మెఱసి

ఆ. సమయ మయిన మానగ్రసప్రాణబుద్ధీంద్రియములతోఁడ నెవ్వఁగ్రడలఘుమహిమ
నడరు నట్టిసచ్చిగ్రదానందమయునకు, మహితభక్తి నే నగ్రమస్కరింతు. 87

వ. దేవా నీవు ముఖ్యప్రాణం బగుటంజేసి ప్రజాపతివి మనోబుద్ధిచిత్తేంద్రియంబు
లకు నధీశ్వరుండవు మహాభూతగణంబులకు నాధారభూతుండవు త్రయీతను
వునం గ్రతువులు విస్తరింతువు సకలవిద్యలు నీతనువు సర్వార్థసాధకులకు
సాధనీయుండ వాత్మనిష్ఠాగరిష్ఠులకు ధ్యేయం బగునాత్మవు కాలమయుండ వై
జనులకు నాయుర్నాశంబు సేయుటవు జ్ఞానవిజ్ఞానమూర్తి వాద్యంతరహి
తుండ వంతరాత్మవు మూఁడుమూర్తులకు మూలం బగుపరమాత్మవు జీవలో

---

1 లె ట్లోర్చెనో.

కంబునకు జీవాత్మవు సర్వంబును నీవ నీవు గానిది లేశంబును లేదు వ్యక్తుం
డవు గాక పరమాత్మ వై పురాణపురుషుండ వై యనంతుండ వై ననీవు ప్రాణేం
ద్రియమనోబుద్ధిగుణంబుల నంగీకరించి పరమేష్ఠిపదవిశేషంబున నిలిచి స్థూల
శరీరంబునంజేసి యింతయుం బ్రపంచింతువు భగవంతుండ వై ననీకు మ్రొక్కెద
నని మఱియు ని ట్లనియె. 88

క. కోరినవారలకోర్కులు, నేరుపుతో నిచ్చి మనుపఁ నీక్రియ నన్యుల్
నేరరు కరుణాకర నే, గోరెద నీ విచ్చె దేనిఁ గోరిక లభనా. 89

శా. గాలిం గుంభిని నగ్ని నంబువుల నాకాశస్థలిక్ దిక్కులక్
లేలఁ ఘుస్రములం దమఃప్రభల భూరిగ్రాహరక్షోమృగ
వ్యాళాదిత్యనరాదిజంతుకలహవ్యాప్తి సమస్తాస్త్రశ
స్త్రాళిక్ మృత్యువు లేనిజీవనము లోకాధీశ యిప్పింపవే. 90

న. అని మఱియు రణంబులందుఁ దన కెదురు లేనిశౌర్యంబును లోకపాలుర నతిక్ర
మించుమహిమయను భువనత్రయజయంబును హిరణ్యకశిపుండు గోరిన నతని
తపంబునకు సంతోషించి దుర్లభంబు లయినవరంబు లన్నియు నిచ్చి కరుణించి
విరించి యి ట్లనియె. 91

శా. అన్నా కశ్యపపుత్ర దుర్లభము లీయర్థంబు లెవ్వారికిఁ
ము న్నెవ్వారలుఁ గోర రీవరములఁ గ్రమోదించితిఁ నీయెడఁ
నన్నుం గోరిన వెల్ల నిచ్చితిఁ బ్రవీణత్వంబుతో బుద్ధిసం
పన్నత్వంబున నుండుమీ సుమతి వై భద్రైకశీలుండ వై. 92

వ. అని యి ట్లమోఘంబు లయినవరంబు లిచ్చి దితినందనునిచేతం బూజితుండై
యరవిందసంభవుండు బృందారకసందోహవంద్యమానుం డగుచు నిజమందిరం
బునకుం జనియె నివ్విధమ్మున నిలింపారాతి వరపరంపరలు సంపాదించుకొని. 93

క. సోదరుఁ జంపినపగకై, యాదర మించుకయు లేక నీయసురేంద్రుఁడు గం
జోదరుపై వైరము దు, ర్మాదరతుం డగుచుఁ జేసెఁ మనుజాధీశా. 94

సీ. ఒకనాఁడు గంధర్వయూథంబుఁ బరిమార్చు. దివిజుల నొకనాఁడు దెరలఁదోలు
భుజగుల నొకనాఁడు భోగంబులకుఁబాపు, గ్రహముల నొకనాఁడుగట్టివైచు
నొకనాఁడు యక్షుల ననుగ్రత దండించు, నొకనాఁడు విహగుల నొడిసిపట్టు
నొకనాఁడు సిద్ధుల నోడించి బంధించు, మనుజుల నొకనాఁడు మద మడంచుఁ
తే. గడిమి నొకనాఁడు కిన్నరఖచరసాధ్య, చారణప్రేతభూతపిశాచవన్య
సత్త్వవిద్యాధరాదుల సంహరించు, దితినతనూజుండు దుస్సహతేజుఁ డగుచు. 95

క. అట్లల్లతోడఁ గోటలఁ, గట్టలుకం గూలఁ ద్రోచి క్రవ్యాదులతోఁ
జుట్టు విడిసి దిక్పాలుర, పట్టణములు గొనియె నతఁడు బలమున నధిపా. 96

క. కృశ లై సంపాదితదు,ర్దశ లై సర్వంకషోగ్ర లై తేయాజ్ఞా

వశలై నిశలును దివములు, దిశలెల్లను గట్టువడియె గీనత నసఘూ. 97

వ. మఱియు నద్దానవేంద్రుండు విద్రుమసోపానంబులును మరకతమణిమయప్ర
దేశంబులును వైదూర్యరత్నస్తంభసముదయంబులును జంద్రకాసన్నిభస్ఫటిక
సంఘటితకుడ్యంబులును బద్మరాగపీరకనకకవాటగేహళీవిటంకవాతాయనంబు
లును విలంబమానముక్తాఫలదామవితానశోభితధవళపల్యంకంబులును వివిధ
విచిత్రవిమానంబులును నిరంతరసురభికుసుమశబలరితపాదపమహోద్యానంబు
లును హేమారవిందసౌగంధికబంధురసరోవరంబులును రమణీయరత్నప్రాసాద
విశేషంబులును మనోహరపరిమళశీతలమందమారుతంబులును మృదుమధురనిన
దకీరకోకిలకులకోలాహలంబులును గలిగి విశ్వకర్మనిర్మితం బై, వై రిలోక్యరాజ్య
లక్ష్మీశోభితం బైనమహేంద్రభవనంబు సొచ్చి. 98

మ. దితిపుత్రుండు జగత్త్రయైకవిభుఁడై గీ దేవేంద్రసింహాసనో
న్నతుఁడై యుండ హరాచ్యుతాంబుజభవుల్ గీ దప్పించి భీతిన్ సమా
గతులై తిక్కనయజ్ఞకిన్నరమరుద్గంధర్వసిద్ధాదులా
నతులై కానిక లిచ్చి కొల్వు రతనిన్ గీ నానాప్రకారంబులన్. 99

శా. ఏదిక్పాలురఁ జూచి నేఁ డలుగునో గీ యే దేవు బంధించునో
యేదిగ్భాగముమీఁద దాఁడి చనునో గీ యే ప్రాణులం జంపునో
యీదైత్యేశ్వరుఁ డించు నొండొరులు దా గీ రిం ద్రాదు లాస్థానభూ
వేదిన్ మెల్లన నిక్కి చూతురు భయాగ్రవిర్భూతరోమాంచులై. 100

సీ. కోలాహలము మాని గీ కొలువుండి సురలార, తలఁగి దీవింపుఁడీ గీ తపసులార
ఘణ లెత్తకుఁడు నిక్కి- గీ పన్నగేంద్రములారి, ప్రణతులై సనుఁడి దిగ్పాలురార
గానంబు సేయుఁడీ గీ గంధర్వవరులారా, సందడిఁ బడకుఁడీ గీ సాధ్యులార
యాడుఁడీ నృత్యంబు గీ లప్సరోజనులారి, చేరిక మ్రొక్కుఁడీ గీ సిద్ధులారి

తే. శుద్ధకర్పూరవాసితగీసురభిమధుర, భవ్యనూతనమై రేయగీపానజనిత
సుఖవిలీనత నమరారి గీ సొక్కినాఁడు, శాంతి లే దండ్రు నిచ్చలుఁ గీ జారు లధిప. 101

శా. లీలోద్యానలతానివాసములలో గీ లీలావతీయుక్తుఁడై
హేలాపానవిసర్జనాసమదలో గీలావృత్తతామ్రాక్షుఁడై
కేళిం దేలఁగ నేనుఁ దుంబురుఁడు సంగీతప్రసంగంబులన్
[1]వాలాయంబుఁ గరంగఁ జేయుదుము దేగీవద్వేషి నుర్వీశ్వరా. 102

క. యాగములు బుధులు ధరణి, భాగములం జేయు చుండఁ గీ బఱ తెంచి హవి
ర్భాగములు దాన కై కొనుఁ, జాగింపఁడు దైత్యుఁ డమరగీసంఘంబునకున్. 103

సీ. సకలమహాద్వీపగీసహితవిశ్వంభరా, స్థలిని దున్నక పండు గీ సస్యచయము
గామధేన్వాదులగీకరణి సర్థులు గోరు, కోర్కిలు గగనంబు గీ గురియు చుండు

---

1 వాలాయించి.

వసనిధు లేడును గ్రహాహానీసంఘాత, మును వీచులను రత్నగ్రములు వహించు
నుర్వీరుహంబులు గ్రనుగులతాజాలంబు, నఖిలస్తుగుణముల గ్రనతిశయిల్లు
తే. నంబుసంపూరితద్రోణి గ్రలగుచు నొప్పు, బర్వతంబులు సర్వదిగ్రక్పాలవివిధ
గుణము లెల్లనుదానైకై గ్రకొనుచు దైత్య,విభుడు పై లోక్యరాజ్యసంగ్రవృద్ధినుండ.
వ. ఇట్లు సకలదిక్కులు నిర్జించి త్రోక్కైకనాయకుం డై తనయిచ్ఛాప్రకారంబున
నింద్రియసుఖంబు లనుభవించుచుం దనియక శాస్త్రమార్గంబు నతిక్రమించి
విరించివరజనితమదుర్వారగర్వాతిరేకంబున సురర్వారాతి యైశ్వర్యవంతుం డై
పెద్దకాలంబు రాజ్యంబు సేయునెడ. 105
ఉ. ఎన్నఁడు మాకు దిక్కు గల గ్రదెన్నఁడు దైత్యునిబాధ మాను మే
మెన్నఁడు వృద్ధిఁ బొందఁ గల గ్రమెవ్వరు రక్షకు లంచు దేవతా
కిన్నరసిద్ధసాధ్యమునిగ్రఖేచరనాయకు లాశ్రయించి రా
పన్నగతల్పు భూరిభవగ్రబంధవిమోచనుఁ బద్మలోచనున్. 106
వ. ఇట్లు దానవేంద్రునియుగ్రదండఁబునకు నెఱుచి యనన్యశరణ్యు లై రహస్యంబున
నందఱుం గూడికొని. 107
ఉ. ఎక్కడ నున్నవాఁడు జగగ్రదీశ్వరుఁ డాత్మమయుండు మూఢపు
డెక్కడ కేఁగి శాంతులు ముగ్రనిశులు భిక్షులు రారు క్రమ్మఱుం
దిక్కుల నెల్ల నెక్కుడుతుగ్రదిం బొర దిక్కగు నట్టిదిక్కుకై
మ్రొక్కెద మేము హస్తయుగగ్రములన్ ముకుళించి మదీయరక్షకున్. 108
సి. అని మఱియు నాహారనిద్రలు మాని చిత్తంబులు పరాయత్తంబులు గా నీక స
మాహితబుద్ధు లై భగవంతుండును మహాపురుషుండును మహాత్ముండును విశుద్ధ
జ్ఞానాసంతమయుండు నై సమ్యమ్మే కేశునకు నమస్కరించు చున్నయెడ మేఘ
రవసమానగంభీరనినదంబున దిశలు మోయించుచు సాధులకు నభయంబు
గావించుచు దృశ్యమానుండు గాక పరమేశ్వరుం డైనహరి యిట్లనియె. 109
మ. భయముం జెందకుఁ డయ్య నిర్జరవరుల్ గ్రభద్రంబు మీ కయ్యెడున్
జయముఁ లాభము భూతసంతతికి మగ్రత్సందర్శనప్రాప్తి న
వ్యయ మై చేరు నెఱుంగుదుఁ దితిసుతగ్రవ్యాపారభాషావిప
ర్యయముల్ గాలము గూడఁ జంపెదఁ జనుం గ్రడందాఁక మీత్రోవలన్. 110
ఆ. శుద్ధసాధులందు గ్రసురలందు శ్రుతులందు, గోవులందు విప్రగ్రకోటియందు
ధర్మపదవియందుఁ గ్రదగిలి నాయందు వాఁ,డెన్నఁడలుగు నాఁడె గ్రహింసనొందు.
క. కన్నకొడుకు శమదమసం,పన్నుఁడు నిర్వైరుఁ డనక గ్రప్రహ్లాదుని వాఁ
డెన్నఁడు రోషంబున నా,పన్నత నొందించు నాఁడె గ్రపట్టి వధింతున్. 112
శా. వేధోదత్తవరప్రసాదగరిమ గ్రవీఁ డింతవాఁ డై మమ
బాధం బెట్టుచు నున్నవాఁ డని మదిగ్రభావింతు భావించి నే

నాధింపం డతి గాడు గావునఁ గడుఁ గైసెరించితిఁ మీఁదటఁ
సాధింతుఁ సురలార నేఁడు సనుఁడా శంకింప మీ కేటికిన్. 113

వ. అని యిట్లు దనుజమర్దనుండు నిర్దేశించిన నిలింపులు గుంపులు గొని మొక్కి రక్కసుండు మ్రొక్కుట నిక్కఁ బని తమతమదిక్కులకుం జనిరి హిరణ్యకశిపు నకు విచిత్రచరిత్రులు నలువురు పుత్రు లుద్భవించి రందు. 114

ప్రహ్లాదచరిత్రము.

సీ. తనయందు నఖిలభూతములందు నొకభంగి, సమహితత్వంబున జరగువాఁడు
పెద్దలఁ బొడగన్న భృత్యునికైవడిఁ, జేరి నమస్కృతుల్ సేయువాఁడు
కన్నదోయికి నన్యకాంత లడ్డం బైన, మాతృభావన నేసి మరలువాఁడు
తల్లిదండ్రులభంగి ధర్మవత్సలతను, దీనులఁ గావఁ జింతించువాఁడు

తే. సములయెడ సోదరస్థితిఁజరపువాఁడు, దైవతము లంచు గురువులఁదలఁచువాఁడు
లీలలందును బొంకులు లేనివాఁడు, లలితమర్యాదుఁ డైనప్రహ్లాదుఁ డధిప. 115

వ. మఱియును. 116

సీ. ఆకారజన్మవిద్యార్థవరిష్ఠుఁ డై, గర్వసంస్తంభసంగతుఁడు గాఁడు
వివిధమహానేకవిషయసంపన్నుఁ డై, పంచేంద్రియములచేఁ బట్టువడఁడు
భవ్యవయోబలప్రాభవోపేతుఁ డై, కామగోపాదులఁ గ్రందుకొనఁడు
కామినీప్రముఖభోగము లెన్ని గలిగిన, వ్యసనసంసక్తి నాగవంకఁ బోఁడు

ఆ. విశ్వమందుఁ గన్నవిన్నయర్థములందు, వస్తుదృష్టిఁ జేసి నాంచ యిడఁడు
ధరణినాథ దైత్యతనయుండు హరిపర,తంత్రుఁ డై హితాన్యతంత్రుఁ డగుచు.

ఆ. సద్గుణంబు లెల్ల సంఘంబు లై వచ్చి, యసురరాజతనయుసందు నిలిచి
పాసి చనవు విష్ణుఁ బాయనివిధమున, నేఁడుఁ దగిలియుండు నిర్మలాత్మ.

మ. పగవా రైనసురేంద్రులుఁ సభలలోఁ బ్రహ్లాదసంకాశులఁ
సుగుణోపేతుల నెందు నే మెఱుఁగ మంచున్ వృత్తబంధంబులం
బొగడం జొత్తురు సత్కవీంద్రులకియ్యన్ భూనాథ మీబోటిస
ద్భగవద్భక్తులు దైత్యరాజతనయుం బాటించి కీర్తింపఁ దే. 119

క. గుణనిధి యగుప్రహ్లాదుని,గుణము లనేకములు గలవు గురుకాలమునఁ
గణుతింప నశక్యంబులు, ఫణిపతికి బృహస్పతికిని భాషాపతిక్షిన్. 120

వ. ఇట్లు సద్గుణగరిష్ఠుం డయినప్రహ్లాదుని భగవంతుం డయినవాసుదేవునియందు సహజసంవర్ధమానానిరంతరధ్యానరతుం డై. 121

సీ. శ్రీవల్లభుఁడు దన్నుఁ జేరినయట్లైనఁ, జెలికాండ్ర నెవ్వరిఁ జేర మఱచు
నసురారి దనమ్రోల నాడినయట్లైన, నసుర బాలురతోడ నాడ మఱచు

భ క్తవత్సలుఁడు సంభాషించినఁ్లైనఁ, బరభాషలకు మాఱు పలుక మఱుచు
సురవంద్యుఁ డనలోనఁ జూచినయ్లైనఁ, జొక్కి సమస్తంబుఁ జూడ మఱుచు
హరిపదాంభోజయుగచింతనామృతమున, నంతరంగంబు నిండినఁ్లైన నతఁడు
నిత్యపరిపూర్ణుఁడగుచు నన్నియును మఱచి, జడతలేకయునుండునుజమునిభంగి.

శా. పానీయంబులు ద్రావుచుం గుడుచుచుఁ భాషించుచుఁ హాసలీ
లానిద్రాదులు సేయుచుం దిరుగుచుఁ లక్షించుచుఁ సంతత
శ్రీనారాయణ పాదపద్మయుగళీచింతామృతాస్వాదనం
ధానుం డై మఱచెన్ సురారిసుతుఁ డోతద్విశ్వముఁ భూవరా. 123

సీ. వైకుంఠచింతావిరహవర్జితచేష్టుఁ డై, యొక్కఁడు నేడుచు కొక్కచోట
సశ్రాంతిహరిభావనారూఢచిత్తుఁ డై, యుగ్గతుఁ డై పాడు కొక్కచోట
విష్ణుఁ డింతియకాని వేఱొండులే దని, యొగిలి నగుచుండు కొక్కచోట
నలినాక్షుఁ డనునిధానమునఁ గంటి నే నని, యబ్బిగంతులువై చుఁకొక్క చోటఁ

ఆ. బలుకు కొక్కచోటఁ బరమేశు గేశవు, బ్రణయుహర్ష భానితోభాష్పసలిల
మిళితపులకుఁ డై నిమీలితనేత్రుఁ డై, యొక్కచోట నిలిచి యూర కుండు.

వ. ఇట్లు పూర్వజన్మపరమభాగవతసంసర్గసమాగతం బైనముకుంగచరణారవిందసే
వాతిరేకంబున నఖర్వనిర్వాణభావంబు విస్తరించుచు నప్పటప్పటికి దుర్జనసంసర్గ
నిమిత్తంబునం దనచిత్తం బన్యాచిత్తంబు గాసిక నిజాయత్తంబు సేయుచు
నప్రమత్తుండును సంసారనివృత్తుండును బుధజనవిధేయుండును మహాభాగధే
యుండును సుగుణమణిగణగరిష్ఠుండును బరమభాగవతశ్రేష్ఠుండును గర్భబంధ
లతాలవిత్రుండును (బవిత్రుండును) నైనపుత్రునియందు విరోధించి సురవిరోధి
యనుకంప లేక చంపం బంపె నని పలికిన నారదునకు ధర్మజుం డి ట్లనియె. 125

శా. పుత్రుల్ నేర్చిన నేర కున్న జనకుల్ పోషింతు రెల్లప్పుడుఁ
మిత్రత్వంబున బుద్ధి సెప్పి దురితోన్మేషంబు వారింతు రే
శత్రుత్వంబుఁ దలంప రెట్టియెడ నాసౌజన్యరత్నాకరుం
బుత్రుఁ లోకపవిత్రుఁ దండ్రి నెగులుం బొందింప నె ట్లొర్చెనో. 126

ఉ. బాలుఁ బ్రభావిశాలు హరిపాదపయోరుహచింతనక్రియా
లోలుఁ గృపాళు సాధుగురులోకపదానతఫాలు నిర్మల
శీలు సమస్తసభ్యనుతశీలు విఖండితమోహవల్లికా
జాలు న దేల తండ్రి వడిఁ జంపఁగఁ బంపె మునీంద్ర చెప్పవే. 127

వ. అనిన నారదుం డి ట్లనియె. 128

---

1 తానాన-తధ్యాన-సం. 2 డింతయుఁగాని.

శా. లభ్యం [1]బై నసురాధిరాజపదముక్ గ లక్ష్మింపఁ డశ్రాంతముక్
సభ్యత్వంబున నున్నవాఁ డబలుఁ డై గ జాడ్యంబుతో వీఁడు వి
ద్యాభ్యాసంబునఁ గాని తీవ్రమతి గాఁ గ డంచుక్ విచారించి వై
త్యేభ్యుం డొక్కఁడినంబుసిం బ్రయసుతుక్ గ వీక్షించి సోత్కంఠుఁ డై. 129

క. చదువనివాఁ డజ్ఞుం డగుఁ, జదివిన సదసద్వివేకగ్రచతురత గలుగుం
జదువఁగ వలయును జనులకుఁ, జదివించెద నార్యులొద్దఁ గ జదువుము తండ్రీ.

వ. అని పలికి యసురలోకపురోహితుండును (భగవంతుండును)నయిన శుక్రాచార్యు
కొడుకులఁ బ్రచండవితర్కు లఁ జండామర్కు లఁ బిలిపించి సత్కరించి యిట్లనియె.

శా. అంధప్రక్రియ [2]నున్నవాఁడు వలుకం గ డస్మత్పితాపక్రియా
గంధం బించుక లేదు మీరు గురువుల్ గ గారుణ్యచిత్తుల్ మనో
బంధుల్ మాన్యులు మాకుఁ బెద్దలు మముం గ బాటించి యీబాలకుక్
గ్రంథంబుల్ సదివించి నీతికుశలుం గ గావించి రక్షింపరే. 132

వ. అని పలికి నారలకుఁ బ్రహ్లోమ సప్పగించి తోడ్కొని పోం డనిన నాతను
దనుజరాజకుమారునిం గొనిపోయి యతనికి సవయస్కు లగుసహాధ్యాయుల
నసురకుమారులం గొందఱుం గూర్చి. 133

ఉ. అంచితభక్తితోడ నినుగ్రజాధిపగేహసమీపముం బ్రవే
శించి సురారిరాజసుతుఁ గ జేకొని శుక్రకుమారకుల్ పఠిం
పించిరి పారయోగ్యములు గ పెక్కులు శాస్త్రము లాకుమారుఁ డా
లించి పఠించె సన్నియుఁ జగ్రలింపనివై ష్ణవభక్తిపూర్ణుఁ డై. 134

క. ఏపగిది నాఁగు సెప్పిన, నాపగిదిం జదువ్రు గాని గ యట్టి ట్టని యా
త్మోపింపఁడు దా సన్నియు, రూపించిన మిథ్య లని నిగ్రహమనీషన్. 135

శా. అంతం గొన్నిదినంబు లేఁగిన సురేంగ్రద్రారాతి శంకాన్వితస్వాంతుం డై నిజనందనుక్ గురువు లోగ్రజాడిం బరింపించిరో
భ్రాంతుం జేమి పఠించెనో పిలిచి సంగ్రభాషించి విద్యాపరిశ్రాంతిం జూచెదఁ గాక నేఁ డని మహాగ్రసౌధాంతరాసీనుఁ డై. 136

ఉ. మోదముతోడ నై త్యకులగ్రముఖ్యుఁడు రి మ్మని చీరఁ బంచే బ్ర
హ్లోదకుమారకుక్ భవమగ్రహార్ణవతారకుఁ గామరోషిలో
భాదివిరోధివర్గపరిగ్రహారకుఁ గేశవచింతనామృతా
స్వాద[3]కరోరకుం గలుషగ్రజాలమహోగ్రవనీకుఠారకున్. 137

వ. ఇట్లు చారులచేత నాహూయమానుం డై ప్రహ్లోదుండు సనుదెంచిన. 138

శా. ఉత్సాహప్రభుమంత్రశక్తియుత మై గ యుద్యోగ మారూఢసం
పత్సంపన్నుఁడ వైతివే చిదివితే గ వేదంబులున్ శాస్త్రముల్

---

1 బైనసురాధిరాజ్యపదముక్. 2 నుండువాఁడు; నుండుఁగాని. 3 చకోరకుం.

వత్సా ర మ్మని చేరఁ జీరి కొడుకున్ గ్ వాత్సల్యసంపూర్ణుఁ డై
యుత్సంగాగ్రముఁ జేర్చి దానవవిభుం గ్ డుత్కంఠ దీపింపఁగన్. 139

క, అనుదినసంతోషణములు, జనితశ్రమతాపదుఃఖసంశోషణముల్
తనయులసంభాషణములు, జనకులకుం గర్ణయుగళ్ సద్భూషణముల్. 140

వ. అని మఱియుఁ బుత్రు నిఁ కెయ్యది భద్రం బై యున్నది సెప్పు మనిసఁ గన్న
తండ్రికిఁ బ్రియనందనుం డి ట్లనియె. 141

ఉ. ఎల్లశరీరధారులకు గ్ ని ల్లనుచీఁకటినూతిలోపలం
ద్రెళ్ళక మీరు మే మనుమగ్తిభ్రమణంబున భిన్న మై ప్రవ
ర్తిల్లక సర్వముఁ సతినిగ్తిన్యకళామయ మంచు విష్ణునం
దుల్లముఁ జేర్చి తా రడవి గ్ నుండుట మేలు నిశాచరాగ్రణీ. 142

వ. అని కుమారకుం డాడినప్రతిపక్షానుకూపంబు లయినసల్లాపంబులు విని దాన
వేంద్రుండు నగుచు ని ట్లనియె. 143

క. ఎ ట్టాడిన న ట్టాడుము, [1]రిట్టి ట్టని పలుక నెఱుఁగ గ్ రితిరుల శిశువుల్
దట్టించి యెన్న రే మని, పట్టించిరొ బాలకునకుఁ గ్ బరపక్షంబుల్. 144

శా. నాకుం జూడఁగఁ జోద్య మయ్యెఁడిఁ గదా గ్ నాతండ్రి యీబుద్ధి దా
నీకుఁ లోపలఁ దోఁచెనో పరులు దుగ్ర్నీతుల్ పరింపించిరో
యేకాంతంబున భార్గవుల్ వలికిరో గ్ యీదానవశ్రేణికిఁ
బైకుంటుండు గృతాపరాధుఁ డితనిఁ గ్ వర్ణింప నీ కేటికిఁ. 145

మ. సురలం దోలుటయో సురాధిపతుల్ గ్ స్రుక్కించుటో సిద్ధులం
బరివేధించుటయో మునిప్రవరుల్ గ్ బాధించుటో యక్షకి
న్నరగంధర్వవిహంగనాగపతులన్ గ్ నాశంబు నొందించుటో
హరి యంచుఁ గిరి యంచు నేల చెడ మోగ్హాంధుండ వై పుత్రికా. 146

వ. అనినఁ దండ్రిమాటలకుఁ బురోహితుం నిరీక్షించి ప్రహ్లాదుం డి ట్లనియె మోహా
నిర్మూలనంబు సేసి యెవ్వనియందుఁ దత్పరు లయి యెఱుక గలపురుషులకుం
బరులు దా రనియెడుమాయాకృతం బయిసయసద్గ్రాహంబు గానంబడ దట్టిపర
మేశ్వరునకు నమస్కరించెద. 147

శా. అజ్ఞుల్ గొందఱు నేము దా రనుచు మాగ్యం జెంది సర్వాత్మకుం
[2]బజ్ఞాలభ్య దురన్వయక్రమముల్ గ్ భాషింపఁగా నేర రా
జిజ్ఞాసాపథమందు మూఢులు గదా గ్ చింతింతు బ్రహ్మాదివే
దజ్ఞుల్ తత్పరమాత్ము విష్ణు నితరుల్ గ్ దర్శింపఁగా నేర్తురే. 148

తే. ఇను మయస్కాంతసన్నిధి గ్నెట్లుభ్రాంత,మగు హృషీకేశునన్నిధి గ్నావిధమునఁ

---

1 రిట్టి ట్టని మాఱు పలుక నెఱుఁగరు -రిట్టిట్టని పలుక నెఱుఁగ రెల్ల-శిశువు. 2 బజ్ఞాలబ్ధ దురన్వయక్రమములుల్.

గరఁగుచున్నదిదైవయోగమునఁజేసి, బ్రాహ్మణోత్తమచిత్తంబుభ్రాంతమగుచు,
సీ. మందారమకరందమాధుర్యమునఁ దేలు,మధుపంబు వోవునే యమృదనములకు
నిర్మలమందాకినీవీచికలఁ దూఁగు,రాయంచ సనునె తరంగిణులకు
లలితరసాలపల్లవఖాది యై చొక్కు,కోయిల సేరునే కుటజములకుఁ
బూర్ణేందుచంద్రికాస్ఫురితచకోరక, మరుగునే సాంద్రనీహారములకు
తే. నంబుజోదరదివ్యపాదారవింద, చింతనామృతపానవిశేషమత్త
చిత్త మేరీతి నితరంబుఁ జేర నేర్చు, వినుతగుణశీల మాటలు వేయు నేల.
వ. అనిన విని రోషించి రాజసేవకుం డైనపురోహితుండు ప్రహ్లాదుం జూచి తిర
స్కరించి యిట్లనియె. 151
ఉ. పంచశరద్వయస్కుఁడవు గాలుఁడ వించుక గాని లేవు భా
షించెదు తర్కవాక్యములు సెప్పినశాస్త్రములోనియర్థ మె
క్కించుక యైనఁ జెప్ప వసుధేంద్రునిముందట మాకు నౌదలల్
వంచుకొనంగఁ జేసితివి వైరివిభూషణ వంశదూషణా. 152
చ. తసయుఁడు గాఁడు శాత్రవుఁడు దానవభర్తకు వీఁడు దైత్యచం
దనవనమందుఁ గంటకయుతక్షితిజాతముభంగిఁ బుట్టినాఁ
డనవరతంబు రాక్షసకులాంతకుఁ బ్రస్తుతి సేయు చుండు నం
దనముసఁ గాని శిక్షలకు డాయఁడు వట్టుఁడు కొట్టుఁ డుద్ధతిన్. 153
క. ఈపాపనిఁ జదివింతుము, నీపాదము లాన యింక నిపుణతతోడం
గోపింతుము దండింతుము, కోపింపకు మయ్య దనుజకుంజర వింటే. 154
వ. అని మతియు నారాచపాపనికి వివిధోపాయంబులం బురోహితుండు వెఱపుఁ
జూపుచు రాజసన్నిధిం బాపి తోడుకొని పోయి యేకాంతంబున. 155
క. భార్గవనందనుఁ డతనికి, మార్గము సెడ కుండఁ గైకొఁగ[1]మాఱులు నిచ్చల్
వర్ణత్రితయము సెప్పె స,నర్గళ మగుమతివిశేష మమర నరేంద్రా. 156
వ. మతియు గురుండు శిష్యునకు సామదానభేదదండోపాయంబు లన్నియు నెఱిం
గించి నీతికోవిదుం డయ్యె నని నమ్మి నిశ్చయించి తల్లికి నెఱింగించి తల్లిచేత
నలంకృతుం డయినకులదీపకు నవలోకించి. 157
ఉ. త్రిప్పకు మన్న మామతము దీర్ఘము లైనత్రివర్గపారముల్
దప్పకు మన్న నేఁడు మనదైత్యవరేణ్యునిమోములఁ నేము ముఁ
చెప్పిననీతిఁ గాని మఱి సెప్పకు మన్న [1]విరోధినీతులఁ
విప్పకు మన్న దుష్ట మగువిష్ణుచరిత్రకథార్థజాలముల్. 158
వ. అని బుజ్జగించి దానవేశ్వరునిసన్నిధికిం దోడితెచ్చిన.
సీ. అడుగడ్డునకు మాధవానుచింతనసుధా,మాధుర్యమున మేను మఱి

---

1 'విరోధిస్త్రీముల్' అ. ప్ర.

నంభోజగర్భాదు లభ్యసింపఁగ లేని,హరిభ క్తిపుంభావ మైనవాని
మాతృగర్భము సొచ్చి మన్నది మొదలుగాఁ,జిత్తమచ్యుతుమీఁదఁ జేర్చువాని
నంకించి తనలోన నఖలప్రపంచంబు, శ్రీవిష్ణుమయ మని చెలఁగువాని
తే. వినయ కారుణ్యబుద్ధివివేకలక్ష,ణాదిగుణముల కాటప ట్టయినవాని |మనుచు,
శిష్యు బుధలోకసంభావ్యుఁజేరి గురుఁడు, ముందటికిఁ గొబ్బి తండ్రికి మ్రొక్కు
క. శిక్షించితి మన్యము లగు, పక్షంబులు మాని నీతిపారగుఁ డయ్యె
రక్షోవంశాధీశ్వర, వీక్షింపుము నీకుమారువిద్యాబలమున్. 161
వ. అని పలికిన శుక్రకుమారకువచనంబు లాకర్ణించి దానవేంద్రుండు దనకు దండ
ప్రణామంబు చేసి నిలుచున్నకొడుకును గీవించి బాహుదండంబు సాఁచి ది
గ్గనన్ డగ్గఱి దిగిచి గాఢాలింగనంబు సేసి తనతొడలమీఁద నిడుకొని చుంచు
దువ్వి చిబుకంబుఁ బుడికి చెక్కిలి ముద్దుగొని శిరంబు మూర్కొని ప్రేమాతి
రేకసంజనితబాష్పసలిలబిందుసందోహంబుల సతినివక్త్రారవిందంబు దడుపుచు
మండమధురాలాపంబుల ని ట్లనియె. 162
శా. చోద్యం బయ్యెడి నింతకాల మరిగెఁ శోధించి యే మేమి సం
[1]వేద్యాంశంబులు నెప్పిరో గుఱువు లేఁ వెంటం [2]బరింపించిరో
విద్యాసార మెఱుంగఁ గోరెఁ భవఁద్విజ్ఞాతశాస్త్రంబులో
బద్యం బొక్కటి నెప్పి నార్థముగఁ దాఁత్పర్యంబు భావింపుమా. 163
శా. నిన్నున్ మెచ్చురు నీతిపారమహిమఁ శ్రీ నీతోడిద్దా త్యార్భకుల్
గన్నా రిన్నియుఁ జెప్పనేర్తురు గదా శ్రీ గ్రంథార్థముల్ నీకు నై
యన్నా యెన్నఁడు నిన్ను నీతివిదుఁ డో శ్రీ దంచునే మహానాంచతో
నున్నాఁడక నీనుఁ గన్నతండ్రి భవదీశ్రేయోత్కర్షము ం జూపవే. 164
వ. అనినం (గన్న)తండ్రికిఁ (బ్రియనందనుం డియిసప్రశ్నోదయం డి ట్లనియె. 165
క. చదివించిరి నను గురువులు, చదివితి ధర్మార్థముఖరశాస్త్రంబులు నే
జదివినవి గలపు పెక్కులు, చదువులలో మర్మ మెల్లఁ జదివితిఁ దండ్రీ. 166
మ. తనుహృద్భాషల సఖ్యము శ్రవణము శ్రీ దాసత్వము వందనా
ర్చనముల్ సేవయు నాత్మలో నెనుకయు శ్రీ సంకీర్తనల్ చింతనం
బనునీతొమ్మిదిభక్తిమార్గముల సశ్రద్ధాత్ముఁ హరిన్ నమ్మి స
జ్జనుఁ డై యుండుట భద్ర మంచుఁ దలతుఁ శ్రీ సత్యంబు దైతోయ్తమా. 167
శా. అంధేందూదయముల్ మహాబధిరశంఖారావముల్ మూకస
శ్లింథాఖ్యాపనముల్ నపుంసకవధూశ్రీకాంక్షల్ శ్మృతిఘ్నావలీ
తే. ఇనుత్వంయులు భస్మహవ్యములు లుబ్ధద్రవ్యముల్ క్రోడన
ట్టిట్టుల్ హరిభక్తివర్జితులరిక్తవ్యర్థసంసారముల్. 168

1 దురన్వయక్రమములుయులు. 2 వితర్కించిరో.

సీ. కమలాక్షు నర్చించుఁకరములు కరములు,శ్రీనాథు వర్ణించుఁజిహ్వా జిహ్వా
సురరక్షకునిఁ జూచుఁచూడ్కులు చూడ్కులు, శేషశాయికి మ్రొక్కుఁశిరము శిరము
విష్ణు నాకర్ణించుఁవీనులు వీనులు, మధుఘ్నవైరిఁ దవిలినఁమనము మనము [శిరము
భగవంతు వలగొనుఁపదములు పదములు, పురుషోత్తమునిమీదిఁబుద్ధి బుద్ధి
తే. దేవదేవునిఁ జింతించుఁదినము దినము, చక్రహస్తునిఁ బ్రకటించుఁచదువు చదువు
కుంభినీధవుఁ జెప్పెడిఁగురుఁడు గురుఁడు, తండ్రి హరిఁజేరుమనియెడిఁతండ్రి తండ్రి.

సీ. కంజాక్షునకుఁ గానిఁకాయంబు కాయమే, పవనకుంభితచర్మఁభస్త్రి గాక
వైకుంఠుఁ బొగడనిఁవక్త్రంబు వక్త్రమే, ధమధమధ్వనితోడిఁధిక్కఁగాక
హరిపూజనము లేనిఁహస్తంబు హస్తమే, తనుశాఖనిర్మితఁదర్వి గాక
కమలేశుఁ జూడనిఁకన్నులు కన్నులే, తనుకుడ్యజాలరంఁధ్రములు గాక
ఆ. చక్రిచింత లేనిఁజన్మంబు జన్మమే, తరళసలిలబుద్బుదంబుఁగాక
విష్ణుభక్తి లేనిఁవిబుధుండు విబుధుఁడే, పాదయుగముతోడిఁపశువు గాక. 170

సీ. సంసారజీమూతసంఘంబు విచ్చునే, చక్రిదాస్యప్రభంజనము లేక
తాపత్రయాంభోలదానాగ్ను లాఱునే, విష్ణుసేనామృతవృష్టి లేక
సర్వంకషాఘౌఘజలరాసు లింకునే, హరిమనీషాబడబాగ్ని లేక
ఘనవిపద్ధూమాంధకారంబు లడఁగునే, పద్మాక్షునుదితరవిప్రభలు లేక
తే. నిరుపమాపునరావృత్తినిష్కళంక, ముక్తినిధి గాఁ దవచ్చునే ముఖ్యమైన
శార్ఙ్గకోదండచింతనాంఛనము లేక, తామరసగర్భునకు నైనఁ దానవేంద్ర. 171

వ. అని యివ్విధంబున వెఱపు మఱపు నెఱుంగక యులుకు సెడి పలికెడికోడుకునుడువులు సెవులకు ములుకులక్రియ నొదవినఁ బెదవి లదరం గమచుచు నుదరిపడి గురుసుతునిం గనుంగొని విమతకథనంబులు గఱపెనాఁడు వని చానవేండ్రుం డిట్లనియె. 172

చ. పటుతరనీతిశాస్త్రచయపారగుఁ జేసెద నించు శాలు నీ
వటు గొనిపోయి వానికి నశేషార్థము లైనవిరోధిశాస్త్రముల్
కుటిలతఁ జెప్పినాఁడవు భృగుప్రవరుండు వటంచు నమ్మితిం
గటకట బ్రాహ్మణాకృతివి గాక యథార్థపు బ్రాహ్మణుండవే. 173

క. [1]ధర్మేతరవర్తనులును, దుర్మార్గులు నైనజనుల దురితము లొందున్
మర్మములు గలఁచి కల్మష, కర్మల రోగములు వొందుఁగైవడి విప్రా. 174

వ. అనిన రాజునకుఁ బురోహితుం డిట్లనియె. 175

ఉ. తప్పులు లేవు మావలన దానవనాథ విరోధిశాస్త్రముల్
సెప్పము క్రూరు లై పరులుఁ జెప్పరు మీచరణంబులాన సు

---

1 ధర్మేతరులు నధర్ములు.

మ్మెప్పుడు మీకుమారునకు గ్రనింతయు నైజమనీష యెవ్వరుం
జెప్పెడిపాటి గాదు ప్రతిగ్రచింతఁ దలంపుము నేర్పుకైవడిన్. 176

క. మిత్రులము పురోహితులము, పాత్రుల మే మదియుఁ గాక గ్ర భార్గవులము నీ
పుత్రుని నిటువలెఁ జేయఁగ, శత్రులమే దైత్యజలధిగ్రచంద్రమ వింటే. 177

వ. అనిన గురునందనుం గోపింపక దైత్యవల్లభుండు గొడుకు నవలోకించి యి ట్లనియె.

క. ఒజ్జలు సెప్పనియీమతి, మజ్జాతుఁడ వైననీకు గ్ర మఱి యెవ్వరిచే
నుజ్జాత మయ్యె బాలక, తజ్జనులం బేరుకొనుము గ్ర తగ నామోగ్రలన్. 179

వ. అనినఁ దండ్రికిఁ బ్రహ్లాదుం డి ట్లనియె. 180

ఉ. అచ్చపుఁజీఁకటిం బడి గృగ్రహవ్రతు లై విషయప్రవిష్టు లై
చచ్చుచుఁ బుట్టుచుఁ మరలఁ గ్ర జర్వితచర్వను లైనవారికిం
జెచ్చెరఁ బుట్టునే పరులు గ్ర సెప్పిన నైన నిజేచ్ఛ నైన నే
మిచ్చిన నైనఁ గానలకు గ్ర నేగిన నైన హరిప్రబోధముల్. 181

ఉ. కాననినాని నూతగొని గ్ర కాననినాఁడు విశిష్టనస్తువుల్
గాననిభంగిఁ గర్మములు గ్ర గైకొని కొందఱు కర్మబద్ధు లై
కానరు విష్ణుఁ గొంద ఱటఁ గ్ర గంచు రకించనవైష్ణనాంఘ్రిసం
స్థానరజోభిషిక్తు లగుగ్రసంహృతకర్ములు దానవేశ్వరా. 182

శా. శోధింపం బడె సర్వశాస్త్రములు గ్రతోనాథ వే యేటికిఁ
గాధిల్ మాధవశేముషీతరణిసాంగ్రగత్యంబుసం గాక దు
ర్బోధఁ దాఁటఁగ వచ్చునే సుతవధూగ్రమినోగ్రనాంఘ్రిమద
కోగ్రిన్గ్లోలవిశాలసంసృతిమహాగ్రహూరాశితాంభోనిధిన్. 183

వ. అని పలికినకొడుకును ధిక్కరించి మక్కున నేయక రక్కసులతోడు దనతోడల
పై నుండనీక గొబ్బున దిగద్రొబ్బి నిబ్బరంబు లగుకోపతాపంబులు దీపింప
వేఁడిచూపుల మింట మంట లెగయ మంత్రులం జూచి యి ట్లనియె. 184

శా. కోగ్రిడం బై పినతండ్రి జంపె ననిఁ తాఁ గ్ర గోగ్రిధించి చి త్తంబులో
[1]వీడం జేయఁడు బంటుభంగి హరికిఁ గ్ర నిద్వేషికిఁ భక్తుఁ డై
యోడఁ డక్కట ప్రాణవాయువులు వీఁ గ్ర డోపించుచున్నాఁడు నా
తోడఁ బ్రవైరము వల్లె నిట్టిజనకగ్రద్రోహిఁ మహిం గంటిరే. 185

వ. అని రాక్షసవీరుల నీక్షించి యి ట్లనియె. 186

—❖ హిరణ్యకశిపుఁడు ప్రహ్లాదుని వివిధోపాయంబుల హింసించుట. ❖—

శా. పంచాబ్దంబులవాఁడు తండ్రి నగునాగ్రపకుంబు నిందించి య
త్యంచిద్భీతియు లేక విష్ణు నహితుం గ్ర గీర్తించు చున్నాఁడు వ
ల్దంచుం జెప్పిన మానఁ డంగమునఁ బుగ్రత్రాకారతఁ వ్యాధి జ

---

1 వీడం. 2 గనుంగొంటిరే.

న్నించెఁ వీని వధించి రండు దనుజుల్ గ్రమ్మిమాపటిత్వంబులన్. 187

శా. అంగస్నాతములోఁ జికిత్సకుఁడు దుగ్ధాంగంబు ఖండించి శే
షాంగశ్రేణికి రక్ష సేయుక్రియ నీగ్రయజ్ఞుం గులద్రోహి దు
స్సంగుం గేశవపక్షపాతి నధముం గ్రంపించి వీరవ్రతో
త్తుంగఖ్యాతిఁ జరించెదఁ గులము నిర్దోషంబు గావించెదన్. 188

క. హంతవ్యుఁడు రక్షింపను, మంతవ్యుఁడు గాఁడు యమునిగ్రమందిరమునకుఁ
గంతవ్యుఁడు వధమున కుప,రంతవ్యుం డనక చంపి గ్రరం డీపడుచున్. 189

వ. అని చానవేంద్రుం డానతిచ్చిన వాఁడికోఱలు గలరక్కసులు పెక్కండ్రు శూల
హస్తు లై వక్త్రంబులు దెఱచికొని యుబ్బి బొబ్బ లిడుచు ధూమసహితదావ
దహనంబునుంబోలెఁ దామ్రసంకాశంబు లయిన కేశంబులు మెఱయ భేదన
వాదనచ్ఛేదనంబులు సేయుచు. 190

ఉ. బాలుఁడు రాచబిడ్డఁడు కృగ్రపాళుఁడు సాధుఁడు లోకమాన్యసం
శీలుఁడు వీఁ డవధ్యుఁ డని గ్రచిక్కక స్రుక్కక కూగ్రరచిత్తు లై
శూలములం దదంగముల గ్రసుస్థిరు లై గ్రహరించి రుగ్రవా
చాలత నందఱుఁ దివిజగ్రశత్రుఁడు న ల్దనఁ డయ్యె భూవరా. 191

చ. పలువురు చానవుల్ వొడువ గ్రబాలుని దేహము లేశమాత్రము
[1]న్నాలియదు లోపల రుధిర గ్రముబ్బదు కందదు శల్యసంఘముల్
సలియదు దృష్టివైభవము గ్రనష్టము గాదు ముఖేందుకాంతియుం
బాలియదు నూతనశ్రమము గ్రవ్రుట్టదు [2]పట్టదు దీనభావమున్. 192

ఉ. తన్ను నిశాచరుల్ వొడువ గ్రదైత్యకుమారుఁడు మాటిమాటి కో
పన్నగశాయి యో దనుజగ్రభంజన యో జగదీశ యో మహా
పన్నశరణ్య యో నిఖిలగ్ర[3]పావన యంచు నుతించుఁ గాని తాఁ
గన్నుల నీరు దేఁడు భయగ్రకంపసమేతుఁడు గాఁడు భూవరా. 193

ఉ. పాఱుఁడు లేచి దిక్కులకు గ్రబాహువు లొడ్డఁడు బంధురాజిలోఁ
దూఱఁడు ఘోరకృత్య మని గ్రదూఱఁడు తండ్రిని మిత్రవర్గముం
జీరఁడు మాతృసంఘము వగ్రసించుసువర్ణగృహంబులోనికిం
దాఱఁడు కావరే యనఁడు గ్రతాపము నొందఁడు కంటగింపఁడున్. 194

వ. ఇట్లు సర్వాత్మకం బై యిట్టి దట్టి దని నిర్దేశింప రానిపరబ్రహ్మంబు దాన యై
యమ్మహావిష్ణునియందుఁ జిత్తంబుఁ జేర్చి తన్మయుం డయి పరమానందంబునం
బొంది యున్నప్రహ్లాదునియందు రాక్షసేంద్రుండు దనకింకరులచేతం జేయించు
చున్నమారణకర్మంబులు పాపకర్మునియందుఁ బ్రయుక్తంబు లైనసత్కారంబు
లుంబోలె విఫలంబు లగుటం జూచి. 195

---

1 న్నలియదు. 2 మోయున దీనభావమున్. 3 భావన.

ఉ. శూలములక్ నిశాచరులు గ్రస్తుక్కక దేహము నిగ్రహింపఁగా
బాలుఁడు నేలపైఁ బడఁడు గ్రాఁబడు చావఁడు తండ్రి నైన నా
పాలికి వచ్చి చక్రధరుగ్రపఱుము మానితి నంచుఁ బాదముల్
ఫాలము సోక మ్రొక్కఁ డనగ్రపాయత నొందుట కేమి హేతువో. 196

వ. అని శంకించుచు. 197

సీ. ఒకమాటు దిక్కుంభిగ్రయూథంబుఁ దెప్పించి, కెరలి డింభకునిఁ దొగ్రక్కింపఁబంపు
నొకమాటు విషభీకగ్రరోరగశ్రేణులఁ, గడువడి నర్భకుఁ గ్రగఱవఁ బంపు
నొకమాటు హేతిసంగ్రఘోగ్రానలములోన, విసరి కుమారుని గ్రవ్రేయఁ బంపు
నొకమాటు కూలంకగ్రపోల్లోలజలధిలో, మొత్తించి శాబకు గ్రముంపఁ బంపు
ఆ. విషముఁ బెట్టఁ బంపుగ్రవిదళింపఁగాఁ బంపు, దొడ్డకొండచఱులఁగ్రద్రోయఁబంపుఁ
బట్టి కట్టఁ బంపు గ్రబాధింపఁగాఁ బంపు, బాలుఁ గినిసి దనుజగ్రపాలుఁ డధిప.

సీ. ఒకవేళ నభిచారగ్రహోమంబు సేయించు, నొకవేళ నెండల గ్రనుండఁ బంచు
నొకవేళ వానల గ్రనుపహతి నొందించు, నొకవేళ రంధ్రంబు గ్రలుక్కఁబట్టు
నొకవేళఁ దనమాయగ్రనొదవించి బెగడించు,నొకవేళ మంచునగ్రనొంటి నిలుపు
నొకవేళఁ బెనుగాలిగ్రకున్ముఖుఁ గావించు, నొకవేళఁ బాఁతించు గ్రనుర్వియందు
తే. నీరు నన్నంబు నిడ నీక గ్రనిగ్రహించుఁ
గశల నడిపించు ఱువ్వించు గ్రగండశిలల
గదల వ్రేయించు సేయించు గ్రఘనశరములఁ
గొడుకు నొకవేళ నమరారి గ్రక్రోధి యగుచు. 199

వ. మఱియు ననేకమారణోపాయంబులఁ బాపరహితుం డైనపాపనిరూపు మాప
లేక యేకాంతంబున దురంతచింతాపరిశ్రాంతుం డయి రాత్రిసేంద్రుండు దన
మనంబున. 200

ఉ. ముంచితి వార్ధులక్ గదల గ్రమొత్తితి శైలతటంబులఁదు గ్రో
బ్బించితి శస్త్రరాజిఁ బొడిగ్రపించితి మీఁద నిభేంద్రపంక్తి మో
ప్పించితి ధిక్కరించితి శగ్రపించితి ఘోరదవాగ్నులందుఁ ద్రో
యించితిఁ బెక్కుపాట్ల నలగ్రయించితిఁ జావఁ డి దేమి చిత్రమో. 201

చ. ఎఱుఁగఁడు జీవనౌషధము గ్ర లెవ్వరు భర్తలు లేరు బాధలం
దరలఁడు నైజతేజమునఁ గ్రదధ్యము జాడ్యము లేదు మిక్కిలిక్
మెఱయుచు నున్నవాఁ డొకనిగ్రమేషము దైన్యము నొందఁ డింక నే
తెఱుఁగునఁ ద్రుంతు వేసరితి గ్ర దివ్యము వీని ప్రభావ మెట్టిదో. 202

వ. అదియునుం గాక తొల్లి శునశ్శేపుం డనుమునికుమారుండు దండ్రిచేత యూగ
పశుత్వంబునకు దత్తుం డయి తండ్రి తనకు నపకారి యని తలంపక బ్రదికిన
చందంబున. 203

క. ఆగ్రహమున నేఁ జేసిన, నిగ్రహములు పరులతోడ నెఱి నొకనాఁడున్
విగ్రహము లనుచుఁ బలుకఁడు,నుగ్రహములుగా స్మరించుఁనొవ్వఁడు మదిలోనన్.

వ. కావున వీఁడు మహాప్రభావసంపన్నుండు వీని కెందును భయంబు లేదు వీని తోడివిరోధంబునం దనకు మృత్యువు సిద్ధించు నని నిర్ణయించి చిన్నఁబోయి ఖిన్నుం డై ప్రసన్నుండు గాక క్రిందు సూచుచు విషణ్ణుం డై చింతనంబు సేయు చున్న రాజునకు మంతనంబునఁ జండామర్కు లి ట్లనిరి. 205

శా. శుభ్రఖ్యాతివి నీప్రతాపము మహోగ్రద్వేష్యంబు దైత్యేంద్ర గో
షభ్రీయుగ్మవిజృంభణంబున దిగీశశ్రాతముం బోరులన్
విభ్రాంతంబుగఁ జేసి యేలితి గదా నీ విశ్వంబు వీఁ డెంతి యీ
దభ్రోక్తుల్ గుణకోషహేతువులు చింతం బొంద నీ కేటికిన్. 206

శా. వక్రుం డైనజనుండు వృద్ధగురుసేవం జేసి మేధాసయో
పక్రాంతిన్ విలసిల్లు మీఁదట నయోపాకంబుతో బాలకున్
శక్రద్వేషణబద్ధుఁ జేయము మదిం జాలింపు మీరోషమున్
శుక్రాచార్యులు వచ్చునంత కితఁడున్ నీసుశ్రీయుతుం డయ్యెడున్. 207

వ. అని గురుపుత్రులు వలికిన రాక్షసేశ్వరుండు గృహస్థులైనరాజులకు నుపదేశింపఁ దగినధర్మార్థకామంబులు ప్రహ్లాదునకు నుపదేశింపుం డని యనుజ్ఞ సేసిన వారు నతనికిఁ ద్రివర్గంబు నుపదేశించిన నతండు రాగద్వేషంబులచేత విషయాసక్తు లైనవారలకు గ్రాహ్యంబు లైనధర్మార్థకామంబులుఁ దనకు నగ్రాహ్యంబు లని యును వ్యవహారప్రసిద్ధికొఱ కైనభేదంబు గాని యాత్మభేదంబు లే దనియును ననర్థంబులయం దర్థకల్పన సేయుట దిగ్భ్రమం బనియును నిశ్చయించి గురూప దిష్టశాస్త్రంబులు మంచి వని తలంపక గురువులు దమగృహస్థకర్మానుష్ఠానం బులికుం బోయినసమయంబున. 208

క. ఆటలకుఁ దన్ను రమ్మని, పాటించి నిశాటసుతులు శ్రీభాషించిన దో
పాటకులేంద్రకుమారుఁడు, పాటనమున వారిఁ [1]జేరి శ్రీప్రజ్ఞాన్వితుఁ డై. 209

క. చెప్పఁ డొకచదువు మంచిది, చెప్పెడిఁ దగులములు సెవులు శ్రీసిందఱుగొనఁగాఁ
జెప్పెడు మనయెడ నొజ్జలు, సెప్పెద నొకచదువు వినుఁడు శ్రీచిత్తము లలరన్.

వ. అని రాజకుమారుండు గావునఁ గరుణించి సంగడికాండ్రతోడ నగియెడిచందం బునఁ గ్రీడలాడుచు సమానవయస్కు లైనదైత్యకుమారుల కెల్ల నేకాంతంబున ని ట్లనియె. 211

ఉ. బాలకులార రండు మనశ్రీప్రాయపుబాలురు కొంద ఱుర్విపైఁ
గూలుట గంటిరే గురుఁడు శ్రీకూర్మరుఁ డనర్థచయంబునందు దు
శ్శీలత నర్థకల్పనముఁ శ్రీ[2]జేసెడి గ్రాహ్యము గాదు శాస్త్రముల్

---

1. జీరి. 2 జెప్పెడి.

మే లెఱిఁగించెదఁ వినిన ట్టిమీకు నిరంతరభద్ర మయ్యెడిన్. 212

వ. వినుండు సకలజన్మంబులందును ధర్మాచరణకారణం బయినమానుషజన్మంబు దుర్లభం బందుఁ బురుషత్వంబు దుర్గమం బదియు శతవర్షపరిమితం బైనజీవిత కాలంబున నియతం బై యుండు నందు సగ మంధకారబంధురం బయి రాత్రి రూపంబున నిద్రాదివ్యవహారంబుల నిరర్థకం బయి చనుఁ జిక్కినపంచాశ ద్వత్సరంబులందును బాల్య క్రైశోర కౌమారాదివయోవిశేషంబుల వింశతి హాయనంబులు గడచుఁ గడమముప్పదియబ్దంబులు నింద్రియంబులచేతఁ బట్టు వడి దురవగాహంబు లయినకామక్రోధలోభమోహమదమత్సరంబు లను పాశంబులం గట్టువడి విడివడ సమర్థుండు గాక ప్రాణంబులకంటె మధురాయ మాణ మైనతృష్ణకు లోనై భృత్యతస్కరవణిక్కర్మంబులఁ బ్రాణహాని యైన నంగీకరించి పరార్థంబుల నర్థించుచు రహస్య సంభోగచాతుర్యసౌందర్యవిశేషం బుల ధైర్యవల్లీకాలవిత్రంబు లయినకళత్రంబులను మహనీయనుంజులమధురా లాపంబులు గలిగి వశు లయినశిశువులను శీలవయోరూపధన్య లగుకన్యలను వినయవివేకవిద్యాలంకారు లయినకుమారులను గామితఫలప్రదాత లగుభ్రాత లను మమత్వప్రేమదైన్యజనకు లయినజనకనిజనకులను సకలసౌజన్యసింధువు లయినబంధువులను ధనకనకవస్తు వాహనసుందరంబు లయినమందిరంబులను సుక రంబు లైనపశుభృత్యనికరంబులను వంశపరంపరాయత్తంబు లయినవిత్తంబు లను వర్జింప లేక సంసారంబు నిర్జించునుపాయంబుఁ గానక తంతువర్ధంబున నిర్గమద్వారశూన్యం బయినమందిరంబుఁ జేరి చుట్టునడి వెడలెడిపాటవంబు సాలక తగులువడుకీటకంబుచందంబున గృహస్థుండు స్వయంకృతకర్మబద్ధుం డై శిశ్నో దరాదిసుఖంబులఁ బ్రమత్తుం డయి నిజకుటుంబపోషణపారవశ్యంబున విర క్తి మార్గంబుఁ దెలియనేరక స్వకీయపరకీయభిన్నభావంబున నంధకారంబునం బ్రవే శించుం గావునఁ గౌమారసమయంబున మనీషిగరిష్ఠుండై పరమభాగవతధర్మం బు ననుష్ఠింప నలయు దుఃఖంబులు వాంఛితంబులు గాక చేకుఱుథంగి సుఖంబు లును గాలానుసారంబు లై లబ్ధంబు లగుంగావున వృథాప్రయాసంబున నాయు ర్వ్యయంబు సేయంజనదు హరిభజనంబున మోక్షంబు సిద్ధించు విష్ణుండు సర్వ భూతంబులకు నాత్మేశ్వరుండు ప్రియుండు ముముక్షు వైనదేహికి దేహావసాన పర్యంతంబు నారాయణచరణారవిందసేవనంబు గర్తవ్యంబు. 213

సీ. కంటిచే మనవారు గ్రహనులు గృహస్థులై, విఫలులై కైకొన్నవెట్టితనము
భద్రాస్థులై యుండి గ్రపాయస సంసార,పద్ధతి నూరక గ్రట్టువడిరి
కలయోనులం దెల్ల గ్రగర్భాద్యవస్థలఁ, బురుషుండు దేహి యై గ్రపుట్టు చుండుఁ
ద న్నెఱుంగఁడు కర్మగ్రతంత్రుఁ డై కడపట, ముట్టఁడు భవశతగ్రములకు నయిన

ఆ. దీన శుభము లేదు గ్రదివ్యకీర్తి యు లేదు, జగతిఁ బుట్టి పుట్టి గ్రచచ్చి చచ్చి

పొరల నేల మనకుఁ బుట్టని చావని, త్రోవ వెదకికొనుట దొడ్డబుద్ధి. 214

శా. హాలాపానవిజృంభమాణమదఘర్వాతీతదేహోల్లస
ద్బాలాలోకనశృంఖలానిచయసంబద్ధాత్ముఁ డై లేశమున్
వేలానిస్సరణంబు గానక మహావిద్వాంసుఁడుం గామినీ
హేలాకృష్టకురంగశాబక మగుచ్ ధీహీనస్థితిఁ బింటిరే. 215

ఆ. విషయసక్తు లైనవిబుధాహితులతోడి,మనికి వలదు ముక్తిమార్గవాంఛ
నాదిదేవు విష్ణు నాశ్రయింపుఁడు ముక్త,సంగజనులఁ గూడి శైశవమున.

వ. కావున విషయంబులఁ జిక్కువడినరక్కసులకు హరిభజనంబు శక్యంబు గాదు రమ్య మయ్యును బహుతరప్రయాసగమ్య మని తలంచితిరేనిఁ జెప్పెద సర్వభూతాత్మకుం డై సర్వదిక్కాలసిద్ధుం డై బ్రహ్మకడపలగాఁ గలచరాచరస్థూలసూక్ష్మజీవసంఘంబులందును నభోవాయుకుంభినీసలిలతేజంబు లనియెడుమహాభూతంబులయందును భూతవికారంబు లయినఘటపటాదులయందును గుణసామ్యం బయినప్రధానమందును గుణవ్యతికరం బైనమహత్తత్త్వాదియందును రజస్సత్త్వతమోగుణంబులయందును భగవంతుం డవ్యయుం డీశ్వరుండు పరమాత్మ పరబ్రహ్మ మనియెడువాచకశబ్దంబులు గల్గి కేవలానుభవానందస్వరూపకుండు నవికల్పితుండు ననిర్దేశ్యుండు నయినపరమేశ్వరుండు త్రిగుణాత్మకం బైనతనదివ్యమాయచేత నంతర్హితైశ్వర్యం డై వ్యాప్యవ్యాపకరూపంబులంజేసి దృశ్యుండును ద్రష్టయు భోగ్యుండును భోక్తయు నయి నిర్దేశింపం దగి వికల్పితుం డైయుండుఁ దత్కారణంబున నాసురభావంబు విడిచి సర్వభూతంబులందును దయాసుహృద్భావంబులు గర్తవ్యంబులు దయా(సుహృద్భావంబులు) గల్గిన నధ్గోక్షజుండు సంతసించు ననంతుం డాద్యుండు హరి సంతసించిన నలభ్యం బెయ్యది యు లేదు జనార్దనచరణసరసీరుహయుగళస్మరణసుధారసపానపరవశుల మైతిమేని మనకు దైవవశంబున సకాంక్షితంబు లై సిద్ధించుధర్మార్థకామంబులుఁ గాంక్షితం బై సిద్ధించుమోక్షంబును నేల త్రివర్గంబును నాత్మవిద్యయుం దర్కదండనీతి జీవికాదు లన్నియుఁ దైగుణ్యవిషయంబు లైనవేదంబులవలనం బ్రతిపాద్యంబులు నిస్త్రైగుణ్యలక్షణంబునం బరమపురుషుం డైనహరికి నాత్మసమర్పణం జేయుట మేలు పరమాత్మతత్త్వజ్ఞానోదయంబునంజేసి స్వపరభా[illegible]
పురుషుండు యోగావధూతత్వంబున నాత్మవికల్పభేదంబునం గలలోకములభంగిం దథ్యం బనక మిథ్య యని తలంచు నని మఱియుఁ
డిట్లనియె.

మ. నరుఁడుం దానును మైత్రితో మెలఁగుచుఁ నారాయణుం డింత
వరునఁ నారదసంయమీశ్వరునకుఁ వ్యాఖ్యానముం జేసె మా
హరిభక్తాంఘ్రిపరాగశుద్ధతను లేఁకాంతుల్ మహాకించనుల్

పరత త్త్వజ్ఞులు గాని నేరరు మదిఁ గ్రి భావింప [1]సిద్ధానమున్. 218

వ. తోల్లి నేను దివ్యదృష్టి గలనారదమహాముని వలన సవిశేషం బయినయాజ్ఞానం బును బరమభాగవతధర్మంబును వింటి ననిన వెఱఁగుపడి దైత్యబాలకు లద్దనుజ రాజకుమారున కి ట్లనిరి. 219

ఉ. మంటిమి గూడి భార్గవకుగ్రమారకులొద్ద ననేకశాస్త్రముల్
వింటిమి లేదు సద్గురుఁడు గ్రి వేఱొకఁ డెన్నఁడు రాజశాల ము
క్కంటికి నైన రాదు సారఁ గ్రి గా వెలికిఁ జన రాదు నీకు ని
ష్కంటకవృత్తి నెవ్వఁడు ప్రగల్భుఁడు సెప్పె గుణాఢ్య చెప్పుమా. 220

క. సేవింతుము ని న్నెప్పుడు, భావింతుము రాజ వనుచు గ్రి బహుమానములం
గావింతుము ాలియము నీ, కీవింతమతిప్రకాశ గ్రి మేక్రియఁ గలిగెన్. 221

వ. అని యిట్లు దైత్యనందనులు ద న్నడిగినఁ బరమభాగవతకులాలంకారుం డైన ప్రహ్లాదుండు నగి తనకుఁ బూర్వంబునందు వినంబడిననారదుమాటలు దలంచి యి ట్లనియె. 222

శా. అక్షీణోగ్రతపంబు మందరముపై గ్రి నర్థించి మాతండ్రి శు
ద్ధక్షాంతిం జని యుండఁ జీమగమిచేగ్రిత భోగిచండంబునన్
భక్షింపంబడెఁ బూర్వపాపములచేఁ గ్రి బాపాత్మకుం డంచు ము
ర్కక్షస్సంఘముమీఁద నిర్దయులు సంగ్రరంభించి యుద్ధాగ్రు లై. 223

శా. ప్రస్థానోచితభేరిభాంకృతులతోఁ గ్రి భాకారియుం దారు శే
ర్ష్యస్థైర్యంబుల నేగుదెంచినఁ దదీగ్రియూటోపవిభ్రాంతు లై
స్వస్థైమల్ దిగ నాడి పుత్రధనయోగ్రిపామిత్రసంపత్కళా
ప్రస్థానంబులు డించి పాతి రసురుల్ గ్రి ప్రాణానవోద్యుక్తు లై. 224

మత్తకోకిలము. ప్రల్లదంబున వేల్పు లుద్ధతిఁ గ్రి బాతి రాజనివాసముం
గొల్లవెట్టి సమస్తవిత్తముఁ గ్రి గూరతం గొని పోనఁగా
నిల్లు సొచ్చి విశంకుఁ డై యమగ్రి రేశ్వరుం డదలించి మా
శల్లిదాఁ జెఱపట్టె సిగ్గునఁ గ్రి దప్తు యై విలపింపఁగాన్. 225

సురేంద్రుండు మాతల్లిం జెఱగొని పోవు చుండ నమ్మగువ కురరి యను గుక్రియ మొఱ లిడినఁ దెరువున దైవయోగంబున నారదుండు పొడగని నియె. 226

నాధినాథ సురగ్రిస త్తమ వేల్పులలోన మిక్కిలి
మూర్తివి సుగ్రినీతివి మానినిఁ బట్ట నేల యీ
పరి విడువు గ్రి కల్మషమానసురాలు గాదు నీ

దుర్భరరోషముఁ నిలుపుఁ దుర్జయుఁ డైనని లింపవైరిపై. 227

వ. అనిన వేల్పుఁదపసికి వేయిగన్నులు గలగఱువ యిట్లనియె. 228

ఉ. అంతనిధాన మైనదివిఁజాధిపువీర్యము దీనికుక్షి సం
త్యంతసమృద్ధి నొందెడి మఁహాత్మక కావునఁ దత్పఁసూతిప
ర్యంతము బద్ధఁ జేసి జనిఁతార్భకు వజ్రముధారఁ ద్రుంచి ని
శ్చింతుఁడ నైతుదిఁ విడుతుఁ సిద్ధము దానవరాజవల్లభన్. 229

వ. అని పలికిన వేల్పుఁజేనికిం దపసి యిట్లనియె. 230

శా. నిర్వీకుండు ప్రశస్తభాగవతుఁ డుఁన్నిద్రుండు జన్మాంతరా
విర్భూతాచ్యుతపాదభక్తిమహిమాఁవిష్టుండు దైతేయాంగనా
గర్భస్థుం డగుబాలకుండు బహుసంఁగ్రామాద్యుపాయంబులఁ
దుర్భావంబునఁ బొంది చావఁడు భవఁద్దోర్దండవిభాంతుఁ డై. 231

వ. అని దేవముని నిర్దేశించిన నతనివచనంబులు మన్నించి తానును హరిభక్తుండు గావున దేవేంద్రుండు భక్తిభావంబున మాయవ్వను విడిచి వలగొని సుర లోకంబునకుం జనియె మునీంద్రుండును మజ్జననియందుఁ బుత్రకాభావంబు సేసి యూఱడించి నిజాశ్రమంబునకుం గొనిపోయి నీవు పతివ్రతవు నియుదరంబు నఁ బరమభాగవతుం డయిన ప్రాణి యున్ననాఁడు తపోమహత్వంబునం గృతా ర్థుం డై నీపెనిమిటి రాఁ గలం డందాఁక నీ విక్కడ నుండు మనిన సమ్మతించి.

శా. యోషారత్నము నాథదైవత విశాఁలోద్యోగ మాతల్లి ని
ర్వ్యాషమ్యంబున నాథురాక మదిలోఁ గాంక్షించి నిర్దోష యై
యీషద్భీతియు లేక గర్భపరిరఁక్షేచ్ఛన్ విచారించి శు
శ్రూషల్ సేయుచు నుండె నారదునకుఁ సువ్యక్తశీలంబునన్. 233

వ. ఇట్లు దనకుఁ బరిచర్య సేయుచున్నదైత్యరాజకుటుంబినికి నాశ్రితరక్షావిశారదుం డైననారదుండు నిజసామర్థ్యంబున సభయం బిచ్చి గర్భస్థుండ నైననన్ను నుద్దే శించి ధర్మత్వతింబును నిర్మలజ్ఞానంబును నుపదేశించిన సమ్మృద్ధియ దద్దయుం బెద్దకాలంబునాఁటివినికి గావున నాఁడుది యగుటంజేసి పరిపాటి దప్పి సూటి లేక మఱచె నారదుండు నాయెడఁ గృప గలనిమిత్తంబున. 234

క. వెల్లిగొని నాఁటనుండియు, నుల్లసితం బైనదైవయోగంబున శో
భిల్లెడు మునిమత మంతియు, నుల్లంబున మఱపు వుట్ట దొకనాఁ డైనన్. 235

ఆ. వినుఁడు నాదుపలుకు విశ్వసించితిరేని, సతుల కయిన బాలజనుల కయినఁ
దెలియ వచ్చు మేలు దేహాద్యహంకార,దళననిపుణ మైనతపసిమతము. 236

వ. అని నారదోక్తప్రకారంబున బాలకులకుఁ బ్రహ్లాదుం డిట్లనియె నిశ్వరమూర్తి యైనకాలంబునంజేసి వృక్షంబు గలుగు చుండ ఫలంబునకు జన్మసంస్థానవర్ధ నాపక్షీణత్వపరిపాకనాశంబులు ప్రాప్తంబులయిన తెఱంగున దేహంబులకుం గాని

షడ్భావవికారంబు లాత్మకు లే వాత్మ నిత్యుండు క్షయరహితుండు శుద్ధుండు క్షేత్రజ్ఞుండు గగనాదులకు నాశ్రయుండుఁ గ్రియాశూన్యుండు స్వప్రకాశుండు సృష్టిహేతువు వ్యాపకుండు నిస్సంగుండుఁ బరిపూర్ణుండు నొక్కఁడు నని వివేక సమర్థంబు లగునాత్మలక్షణంబులు పండ్రెండు నెఱుంగుచు దేహాదులందు మోహజనకంబు లగునహంకారమమకారంబులు విడిచి పసిండిగనులు గలనెల వున విభ్రాజమానకనకలేశంబు లైనపాషాణాదులందుఁ బుటంబు వెట్టి వహ్ని యోగంబునఁ గరంగ నూఁది హేమకారకుండు పాటవంబున హాటకంబు: బడయుభంగి నాత్మకృతకార్యకారణంబుల నెఱింగెడినేర్పరి దేహంబునం దాత్మ సిద్ధికొఱకు నయినయుపాయంబునంజేసి బ్రహ్మభావంబుఁ బడయు మూలప్రకృతి యు మహదహంకారంబులును బంచతన్మాత్రంబులు నివి యెనిమిదియుం బ్రకృతు లనియును రజస్సత్త్వతమంబులు మూఁడును బ్రకృతిగుణంబు లనియును గర్మేంద్రియంబు లయినవాక్పాణిపాదపాయూపస్థంబులును జ్ఞానేంద్రియంబు లైనశ్రవణనయనరసనాఘ్రాణంబులును మనంబును మహీసలిలతేజోవాయు గగనంబులును నివి పదాఱును వికారంబు లనియును గపిలాదిపూర్వాచార్యుల చేతఁ జెప్పం బడియె నాత్మిత్వంబున నీయిరువదేడింటిని నాత్మ గూడి యుండుఁ బెక్కింటికూటువ దేహ మదియు జంగమస్థావరరూపంబుల రెండువిధంబు లయ్యె మూలప్రకృతి మొదలయినవర్గంబునకు వే ఱై మణిగణంబులం జొచ్చి యున్నసూత్రంబుచందంబున నాత్మ యిన్నింటియందునుం జొచ్చి దీపించు నాత్మకు ఒన్నస్థితిలయంబులు గల వంచు మిథ్యాతిత్పపులు గాక వివేకశుద్ధ మైన మనంబునంజేసి విచారించి దేహంబునం దాత్మ వెడక వలయు నాత్మకు నవస్థలు గలయట్లుండుఁ గాని యవస్థలు లేవు జాగరణస్వప్నసుషుప్తులనువృత్తు లెవ్వని చేత నెఱుంగంబడు నతం డాత్మ యంద్రు కుసుమఫర్మంబు లయినగంధంబుల చేత గంధాశ్రయుం డయినవాయువు నెఱింగెడుభంగిం ద్రిగుణాత్మకంబు లయి కర్మజన్యంబు లయినబుద్ధిభేదంబుల నాత్మ నెఱుంగం దగు నని చెప్పి. 237

సీ. సంసార మిది బుద్ధిసాధ్యము గుణకర్మ,గణబద్ధ మజ్ఞానకారణంబు
గలవంటి దింతియ కాని నిక్కము గాదు, సర్వార్థములు మనస్సంభవములు
స్వప్నజాగరములు సమములు గుణశూన్యుఁ, డగుపరమునికి గుణాశ్రయమున
భవవినాశంబులు వాటిల్లిన ట్లుండుఁ, బట్టి చూచిన లేవు బాలుకార

తే. కడఁగి త్రిగుణాత్మకము లైనకర్మములకు, జనక మైవచ్చునజ్ఞానసముదయమును
ఘనతరజ్ఞానవహ్నిచే గాల్చి పుచ్చి, కర్మవిరహితు లై హరిఁ గనుట మేలు.

వ. అది గావున గురుశుశ్రూషయు సర్వలాభసమర్పణంబును సాధుజనసంగమంబు ను నీశ్వరప్రతిమాసమారాధనంబును హరికథాతత్పరత్వంబును వానుదేవునియం

దలిపే్రమయు నారాయణగుణకర్మకథానామకీ ర్తనంబును వైకుంఠచరణకమల ధ్యానంబును విశ్వంభరమూ ర్తివిలోకనపూజనంబును మొద లయినవిజ్ఞానవై రాగ్యలాభసాధనంబు లైనభాగవతధర్మంబులపై రతి గలిగి సర్వభూతంబుల యందు నీశ్వరుండు భగవంతుం డాత్మ గలం డని సమ్మానంబు సేయుచుఁ గామ క్రోధలోభమోహమదమత్సరంబులక్ గెలిచి యింద్రియవర్గంబును బంధించి భ క్తి సేయు చుండ నీశ్వరుం డయినవిష్ణుదేవునియందలిగతి సిద్ధించు. 239

సీ. దనుజారిలీలావ తారంబులందలి, శౌర్యకర్మంబులు స సద్గుణములు
విని భ క్తుఁ డగువాఁడు వేడ్కతోఁ బులకించి, కన్నుల హర్షాశు కణములొలుక
గద్గదస్వరముతోఁ గమలాక్ష వైకుంఠ, వరద నారాయణ వాసుదేవ
యనుచుఁ దలిపాడు నాడు నాలోచించు, నగుఁ జింతనము సేయు నతిభయోన్మ
తే. మరులుకొనియుండుఁదనలోనఁ బ్రమాటలాడు, వేల్పుసోఁకినపురుషునివ్ వ్ పిదిరుగు
బంధములఁబాసియజ్ఞానపటలిఁగాల్చి, విష్ణుఁ బ్రాపించుఁదుది భ క్తివినశుఁడగుచు.

వ. కావున రాగాదియు క్తమనస్కుం డయినశరీరికి సంసారచక్రనివ ర్తకం బయిన హరిచింతనంబు బ్రహ్మమందలినిర్వాణసుఖం బెట్టి దట్టి గని బుధులు దెలియు దురు హరిభజనంబు దుర్గమంబు గాదు హరి సకలప్రాణిహృదయంబులయందు నంతర్యామి యై యాకాశంబుభంగి నుండు విషయార్జనంబుల నయ్యెడిది లేదు నిమిషభంగురు ప్రాణు లయిసమస్తులకు మమతాస్పదంబులును జంచలంబు లును నైనపుత్రమిత్రకళత్ర పశుభృత్యబలబంధురాజ్యకోశమణిమందిరమంత్రి మాతంగమహాప్రముఖవిభవంబులు నిరర్థకంబులు యోగప్రముఖపుణ్యలబ్ధంబు లైనస్వర్గాదిలోకభోగంబులు పుణ్యానుభవక్షీణంబులు గాని నిత్యంబులు గావు నరుండు విద్వాంసుండ నని యభిమానించి కర్మంబు లాచరించి యమోహంబు లమనవిపరీతఫలంబుల నొందుఁ గర్మంబులు గోరక చేయ వలయుఁ గోరి చేసిన దుఃఖంబులు ప్రాప్తించుఁ బురుషుండు దేహంబుకొఱకు భోగంబుల నపేక్షించు దేహంబు నిత్యంబు గాదు పోడ రాదు మృతం బయిన దేహమును శునకాదులు భక్షించు దేహి గర్భంబు లాచరించి కర్మబద్ధుం డయిక్రమ్మఱి గర్భానుకూలం బయినదేహంబుఁ దాల్చు నజ్ఞానంబునఁజేసి పురుషుండు గర్మదేహంబుల వి స్తరించు నజ్ఞానతంత్రంబులు ధర్మార్థకామంబులు జ్ఞానలభ్యంబు మోక్షంబు మోక్షప్రదాత యగుహరి సకలభూతంబులకు నాత్మేశ్వరుండు ప్రియుండు నన చేత నయినమహాభూతంబులతోడ జీవసంజ్ఞితుం డయి యుండు నిష్కాము లై హృదయగతుం డయినహరిని నిజభ క్తిని భజింప వలయు. 241

క. దానవదైత్యభుజంగమ, మానవగంధర్వసురసమాజములో ల
క్ష్మీనాథుచరణకమల, ధ్యానంబున నెవ్వఁ డయిన ధన్యత నొందున్. 242

క. చిక్కఁడు వ్రతములఁ గ్రతువులఁ, జిక్కఁడు దానముల శౌచశీలతపములం

జిక్కఁడు యుక్తిని భక్తిని, జిక్కినక్రియ నచ్యుతుండుఁగసిద్ధము సుండీ. 243

క. చాలదు భూదేవత్వము, సాలదు దేవత్వ మధికశాంతత్వంబుం
జాలదు హరి మెప్పింప వి, శాలోద్యములార భక్తిఁ సాలినభంగిన్. 244

ఆ. దనుజభుజగయక్షదైత్యమృగాభీర, సుందరీవిహంగశూద్రశబరు
లైనఁ బాపజీవులైన ముక్తికిఁ బోదు, రఖిలజగము విష్ణుఁ డనుచుఁ దలఁచి. 245

క. గురువులు దమకును లోఁబడు, తెరువులు సెప్పెదరు విష్ణుదివ్యపదవికిం
దెగువులు సెప్పరు చీఁకటిఁ, బగువులు వెట్టంగ నేల బాలకులారా. 246

క. తెం డెల్లపుస్తకంబులు, నిం డాచార్యునకు మరల నేకతమునకుఁ
రండు విశేషము సెప్పెదఁ, బొం డొల్లనివారు కర్మపుంజముపా లై. 247

క. ఆపదము మనము హరి రతిఁ, గాపద మే ప్రొద్దు విష్ణుభద్రయశంబుల్
వీడుదము దనుజసంగతిఁ, గూడుదము ముకుందభక్తకోటిఁ గూటిన్. 248

క. విత్తము సంసృతిపటలము, వ్రత్తము కామాదివైరినర్గంబుల నేఁ
డిత్తము చిత్తము హరికిని, నొత్తము నిర్వాణపదముఁ శుభ మగు మనకున్.

వ. అని యిట్లు ప్రహ్లాదుండు రహస్యంబున నన్యోన్యవేళల రాక్షసకుమారులకు నప
వర్గమార్గం బెఱింగించిన వానిను గురుశిక్షితంబు లైనచదువులు సాలించి నా
రాయణభక్తి చిత్తంబులం గీలించి యుండుటం జూచి వారలతోఁ కాంతభావంబు
దెలిసి వెఱచి వచ్చి శుక్రనందనుండు శక్రవైరి కిట్లనియె. 250

శా. రక్షోబాలుర నెల్ల నీకొడుకు సేఁరం జీరి లోలోన నా
శిక్షామార్గము లెల్లఁ గల్ల లని యాఁకల్పించి తా నంగఱుఁ
మోక్షోపాయత్తులఁ జేసినాఁడు మనకుఁ గ్రమోసంబు వాటిల్లె నీ
దక్షత్వంబునఁ జక్కఁ జేయ వలయుఁ గ్రైతేయవంశాగ్రణీ. 251

క. ఉల్లసితవిష్ణుకథనము, లెల్లప్పుడు మాకుఁ జెప్పుఁ గ్రమీగురుఁ డని న
న్నుల్లంఘించి కుమారకు, లొల్లరు చదువంగ దానవోత్తమ వింటే. 252

క. ఉడుగఁడు మధురిపుకథనము, విడివడి జడుపగిదిఁ దిరుగుఁ గ్రవికసనమున నే
నొడివినయొడువులు నొడువఁడు, దుడుకనిఁ జదివింప మాకుఁ గ్రదుర్లభ మధిపా.

క. చొక్కపురక్కసికులమున, వెక్కుగు జన్మించినాఁడు [2]విష్ణునియందున్
నిక్కపుమక్కువ విడువం, డెక్కడిసుతుఁ గంటి రాక్షసేశ్వర వెట్టిన్. 254

వ. అని యిట్లు గురుసుతుండు సెప్పినఁ గొడుకువలనివిరోధవ్యవహారంబులు గర్ణరం
ధ్రంబుల ఖడ్గప్రహారంబు లయి సోకిన బిట్టు మిట్టిపడి పాదాహతం బైనభుజం
గంబుభంగిఁ బవనప్రేరితం బైనదవానలంబుచందంబున దండతాడితం బయిన
కంఠీరవంబుకైవడి భీషణరోషరసావేశజాజ్వల్యమానచిత్తుండును బుత్ర[3]సంహా
రోద్యోగాయత్తుండును గంపమానగాత్రుండును నరుణీకృతనేత్రుండును నై

1 విష్ణుదివ్యపదము నఁ దెరువులు సెప్పరు. 2 విష్ణునితోడఁ. 3 మరణాయత్తుండు,

కొడుకును రప్పించి సమ్మానకృత్యంబులు దప్పించి నిర్దయుండై యశనిసంకాశ భాషణంబుల నదల్చుచు. 255

శా. సూనుఁ శాంతగుణప్రధాను సతిసంశుద్ధాంచితజ్ఞాను స
జ్ఞానారణ్యకృశాను నంజలిపుటీసంభావితమానుఁ సదా
శ్రీనారాయణపాదపద్మయుగళీచింతామృతాస్వాదనా
ధీనుఁ ధిక్కరణంబు సేసి పలికెఁ దేవాహితుం డుగ్రతన్. 256

సీ. అస్మదీయం బగునాదేశమునఁ గాని, మిక్కిలి రవి మింట మెఱయ వెఱచు
నన్నికాలములందు ననుకూలుఁడై కాని, విద్వేషి యై గాలి వీవ వెఱచు
మత్పితాపానలమందీకృతార్చి యై, విచ్చలవిడి నగ్ని వెలుఁగ వెఱచు
నతిశాత యైననాయాజ్ఞ నుల్లంఘించి, శమనుండు ప్రాణుల జంప వెఱచు

తే. నింద్రుఁ డొదల నాప్రేమాల నెత్త వెఱచు, నమరకిన్నరగంధర్వయక్షవిహగ
నాగవిద్యాధరావలి నాకు వెఱచు, నేల వెఱవవు పలువ నిఁ కేది దిక్కు.

శా. ప్రజ్ఞావంతులు లోకపాలకులు శుంభద్ద్వేషు లయ్యుఁ మదీ
యాజ్ఞాభంగము సేయ నోడుదురు రోషాపాంగదృష్టిఁ వివే
కజ్ఞానచ్యుతి మై జగత్త్రితయముం గంపించు ని ట్టిచో
నాజ్ఞోల్లంఘన మెట్లు సేసితివి సాహంకారతఁ దుర్మతీ. 258

శా. కంఠక్షోభము గాఁగ నొత్తిలి మహాగాఢంబుగా డింభ వై
కుంఠుం జెప్పెదు దుర్జయుం డనుచు వైకుంఠుండు వీరవ్రతో
త్కంఠాబంధురుఁ డౌని నే సమగులఁ ఖండింప దండింపఁగాఁ
గుంభీభూతుఁడు గాక రా వలదె మద్ఘోరాహవక్షోణికిన్. 259

శా. ఆచార్యోక్తము గాక శాలురకు మోక్షోన్ముక్తిఁ బుట్టించి ని
వాచాలత్వముఁ జూపి విష్ణు సహితుఁ గా వర్ణించి మద్దైత్యవం
శాచారంబులు నీఱు సేసితివి మూఢాత్ముం గులధ్వంసి నిఁ
నిచుం జంపుట మేలు చంపి కులముఁ గా నిర్దోషముం జేసెదన్. 260

క. దిక్కులు గెలిచితి నన్నియు, దిక్కెవ్వఁడు గోరి నీకు గా దేవేంద్రాదుల్
దిక్కులరాజులు వే ఱొక, దిక్కెఱుఁగక కొలుతు రితఁడె గా ది క్కని నన్నున్. 261

క. బలవంతుఁడ నే జగముల, బలములతోఁ జనక వీరభావమున మహా
బలుల జయించితి నెవ్వని, బలమున నాడెదవు నాకుఁ గా బ్రతివీరుఁడ వై. 262

వ. అనినఁ దండ్రికి మెల్లన వినయంబునఁ గొడు కి ట్లనియె. 263

క. బలయుతులకు దుర్బలులకు, బల మెవ్వఁడు నీకు నాకు గా బ్రహ్మాదులకుఁ
బల మెవ్వఁడు ప్రాణులకును, బల మెవ్వం డట్టివిభుఁడు గా బల మసురేంద్రా.

క. దిక్కులు గాలముతో నే, దిక్కున లే కుండుఁ గలుగుఁ దిక్కులమొద లై
దిక్కు గలలేనివారికి, [1]ది క్కయ్యెడువాఁడు నాకు దిక్కు మహాత్మా. 265

సీ. కాలరూపంబులఁ గ్రమవిశేషంబుల, నలఘుగుణాశ్రయుం డయినవిభుఁడు
నత్వబలేంద్రియసహజప్రభావాత్ముఁడై వినోదంబున సఖిలజగము
గల్పించు రక్షించు ఖండించు నవ్యయుం, డన్నిరూపములందు నతఁడు గలఁడు
చిత్తంబు సమముగాఁ జేయుము మార్గంబుఁ, దప్పి వర్తించుచిత్తంబుకంటె

తే. వైరు లెవ్వరు చిత్తంబు వైరి గాక, చిత్తమును నీకు వశముగాఁ జేయవయ్య
మదయుతాసురభావంబుమానసయ్య, యయ్యనిమోలమేలాడిరయ్య జనులు. 266

ఉ. లోకము లన్నియుఁ గడియలోన జయించినవాఁడ విం ద్రియా
నీకముఁ జిత్తముఁ గెలువ నేరవు నిన్ను నిబద్ధుఁ జేయు నీ
భీకరశత్రు లార్వురఁ బ్రభిన్నులఁ జేసినఁ బ్రాణికోటిలో
నీకు విరోధి లేఁ డొకఁడు నేర్పునఁ జూడుము దానవేశ్వరా. 267

క. పాలింపుము శేముషి ను,న్మూలింపుము కర్మబంధములసమదృష్టిం
జాలింపుము సంసారముఁ, గీలింపుము హృదయమందుఁ గేశవభక్తిన్. 268

వ. అనినఁ బరమభాగవతశేఖరునకు గోపాచరశేఖరుం డిట్లనియె. 269

క. చంపినఁ జచ్చెద ననుచును, గంపింపక యోరిపసుచ కరినోక్తుల నఁ
గుంపించెదు చావుసకుం. దెంపరి వై వదరువానిఁ బెఱుఁగునఁ గుమతీ. 270

శా. నాతోడం బ్రతిభాష లాడెదు జగన్నాథుండ నాకంటె నీ
భూతశ్రేణికి రాజు లేఁ డొకఁడు సంపూర్ణప్రభావుం డ మ
ద్భీతిం జంపిన మున్ను నే వెదకితిం బల్మాఱు నారాయణుం
డేతద్విశ్వములోన లేఁడు మఱి వాఁ డెందుంటరా దుర్మతీ. 271

క. ఎక్కడఁ గలఁ డేక్రియ నే.చిక్కటి వర్తించు నెట్టిజాడను నచ్చుం
జక్కడుతు నిన్ను విష్ణుని, బెక్కులు సైలెదవు వానిభృత్యునిపగిదిన్. 272

వ. అనిన హరికింకరుండు శంకింపక హర్షపులకాంకుసంకలితవిగ్రహుం డై యూగ్ర
హంబు లేక హృదయంబున హరిం దలంచి నమస్కరించి బాలవర్తనంబున
నర్తనంబు సేయుచు నిట్లనియె. 273

మ. కలఁ డంభోధిఁ గలండు గాలిఁ గలఁ డుర్వీకాశంబునం గుంభినిం
గలఁ డగ్నిఁ దిశలం బగళ్లఁ నిశలఁ ఖద్యోతచంద్రాత్మలం
గలఁ డోంకారమునం ద్రిమూర్తులఁ ద్రిలింగవ్యక్తులం దంతటం
గలఁ డీశుండు గలండు తండ్రి వెదకం గా నేల యీయాయెడన్. 274

క. ఇందుఁ గలఁ డందు లే డని, సందేహము వలదు చక్రి సర్వోపగతుం
డెందెందు వెదకి చూచిన, నందందే కలఁడు దానవాగ్రణి వింటే. 275

---

1 ది క్కెవ్వఁడి యుడియి నాకు దిక్కు. 2 డనుసందేహము లేదు.

వ. అని యివ్విధంబున. 276

మ. హరి సర్వాకృతులం గలం డనుచుం బ్రహ్లాదుండు భాషింప స
త్వరుఁ డై యెందును లేఁడు లేఁ డని సుతున్ దైత్యుండు దర్జింప శ్రీ
నరసింహాకృతి నుండె నచ్యుతుఁడు నాగేనాజంగమస్థావరో
త్కరగర్భంబుల నన్ని దేశముల నుగ్రద్రండప్రభావంబునన్. 277

వ. అయ్యవసరంబున సద్భావనవేంద్రుండు. 278

క. డింభక సర్వస్థలముల, నంభోరుహనేత్రుఁ డుండు నీనుచు మిగుల సం
రంభంబునఁ బలికెద వీ, స్తంభంబునఁ జూపఁ గలవె చక్రక్ గిక్రన్. 279

క. స్తంభమునఁ జూప వేనిం, గుంభిని నిశిరముఁ ద్రుంచి కూల్వఁగ రథా
రంభమున వచ్చి హరి వి, స్తంభంబున నడ్డపడఁగ నీశ్వం డగునే. 280

న. అనిన భక్తవత్సలునిభటుం డిట్లనియె. 281

శా. అంభోజాసనుఁ డాది గాఁగఁ ద్రిణపర్యంతంబు విశ్వాత్మకుఁ డై
సంభావంబున నుండుఁ బ్రోడ విపులస్తంభంబునం దుండఁడే
స్తంభాంతర్గతుఁ డయ్యు నుండుటకు నేకసందేహముఁ లేదు ని
ర్దంభత్వంబున నేఁడు గానఁబడుఁ బ్రహ్లాదోక్తస్వరూపంబునన్. 282

వ. అనిన విని కరాళించి గ్రద్దసలేచి గద్దియ డిగ్గి నుతికి (యొఱఁ బెట్టిన) ఖడ్గంబు (వెతి
కి) కేలనమర్చి జలిపించుచు మహాభాగవతశిఖామణి యైన ప్రహ్లాదునిధిక్కరించుచు.

మ. వినరా డింభక మూఢచిత్త గరిమన్ నీ విష్ణుండు విశ్వాత్మకుం
డని భాషించెద వైన నిందుఁ గలఁడే నీ యంచున్ మదోద్రేకి యై
దనుజేంద్రుం డఱచేత వ్రేసెను మహోగ్రస్తంభమున్ భీకర
జనదభ్రగ్భీషణదంభమున్ హరిజనుగ్రస్తంభమున్ స్తంభమున్. 284

శ్రీహరి నరసింహరూపంబున స్తంభంబునం దావిర్భవించుట.

వ. ఇట్లు దానవేంద్రుండు పరిగృహ్యమాణావేశుండును వైరానుబంధజాజ్వల్యమాన
రోషానలుండును రోషానలజంఘన్యమానవిజ్ఞానవినయుండును వినయగాంభీర్యధై
ర్యజేగీయమానహృదయుండును హృదయచాంచల్యమానతామసుండును దామ
సగుణచంక్రమ్యమాణసైన్యుండును నై విస్రంభంబున హుంకరించి గాలుని ధిక్క
రించి హరి నిందుఁ జూపు మని కనత్కనకమణిమయకంకణక్వేంకారశబ్దపూర్వకం
బుగా దిగ్దంతిదంతభేదనపాటవప్రకాశస్తంబగుహస్తంబున సభామండపస్తంభంబు
వ్రేసిన వ్రేటుతోడన దశదిశలను మిడుంగుఱులు సెదరం జిటిలి పెటిలి పడి బం
భజ్యమానంబగునమ్మహాస్తంభంబువలనఁ బ్రళయవేళాసంభూతసప్తస్కంధబంధుర
సమీరణసంఘటిత ఘోరజోషుష్యమాణ మహాబలాహకవర్గనిర్గత నిబిడనిష్ఠుర

దుస్సహనిర్ఘాతసంఘనిర్ఘోషనికాశంబు లై నఘటచ్ఛటస్ఫటస్ఫటధ్వనిప్రముఖభ
యంకరారావపుంజంబులు జంజన్యమానంబు లయి యెగసి యాకాశకుహరాం
తరాళంబు నిరవకాశంబు సేసి నిండినం బట్టు సాలక దోధూయమానహృద
యంబు లయి పరవశంబు లై నపితామహామహేంద్రవరుణవాయుశిఖిముఖర
చరాచరజంతుజాలంబులతోడి బ్రహ్మాండకటాహంబు వగిలి పరిస్ఫోటితంబు
గాఁ బ్రఫుల్లపద్మయుగళిసంకాశ భాస్వర చక్ర చాప హల కులిశ జలచర శే
ఖాంకితచారుచరణతలుండును జరణచంక్రమణఘనవినమితవిశ్వవిశ్వంభరాభార
ధౌరేయ దిక్కుంభి కుంభీనస కుంభినిధర కూర్మకుల శేఖరుండును జలరాశిజాత
శుండాలశుండాదండమండితి (ప్రకాండప్రచండ) మహోరు స్తంభయుగళుండును
ఘణఘణాయమానమణి(కింకిణీగణముఖరితి) మేఖలావలయావలయిత పీతాంబర
శోభితకటిప్రదేశుండును నిర్జరనిమ్నగావర్తవస్తులకమలాకరగంభీరనాభివివరుం
డును (ముష్టిపరిమేయవినుత)తినుతరస్నిగ్ధమధ్యుండును గులాచలసానుభాగసదృ
శకర్కశవిశాలవక్షుండును పుర్జనదనుజభట్టధైర్యలతికాలవిత్రాయమాణరక్షో
రాజ వక్షోభగవిశంకట శ్రేత్రవిలేఖనచంగ లాంగలాయమాన ప్రతాపజ్వలన
జ్వాలాయమానశరణాగతనయనచకోరచంద్రరేఖాయమాణవజ్రాయుధప్రతిమాన
భాసమాననిశాత(ఖరతిరముఖ)నఖరుండును శంఖచక్రగదాఖడ్గకుంతతోమ
రప్రముఖ నానాయుధ మహితి మహోత్తుంగ మహీధరశృంగసన్నిభ వీరసాగర
వేలాయమాన మాలికావిరాజమాన నిరర్గళానేకశతభుజార్గళుండును మంజు
మంజరమణిపుంజరంజితమంజులహార కేయూర కంకణకిరీటమకరకుండలాదిభూషణ
భూషితుండును ద్రివళీయుతశిఖరిశిఖరాభపరిణద్ధబంధురకంధరుండును బ్రకంపన
కంపితపారిజాతపాదపఫల్లవప్రతీకాశకోపావేశసంచలితాధరుండును శరత్కాల
మేఘజాలమధ్యధగద్ధగాయమానతటిల్లతాసమానదేదీప్యమాన దంష్ట్రాంకురుం
డును గల్పాంతకాలసకలభువనగ్రసనవిలసనవిజృంభమాన ప్రజిహ్వాజిహ్వాతు
లితతిరలతరాయమాణవిభ్రాజమానజిహ్వుండును మేరుమందరమహాగుహాంత
రాళవిస్తారవిపులవక్త్రనాసికారంధ్రుండును నాసికారంధ్రనిస్సరన్నిబిడనిశ్వాస
నికరసంఘట్టనసంక్షోభితసంతప్యమానసప్తసాగరుండును బూర్వపర్వతవిద్యోత
మానఖద్యోతమండలసదృక్షసమంచితలోచనుండును లోచనాంచలసముత్క్ష
ర్యమాణవిలోలకీలాభీలవిస్ఫులింగవితానరోరుధ్యమాన తారకాగ్రహామండలుం
డును శక్రచాపసురుచిరాదభ్రమహాభ్రాలతాబంధబంధురభయంకరవదనుండు
ను ఘనతరగండశైలతుల్యకమనీయగండభాగుండును సంధ్యారాగరక్తధారా
ధరమూలికాప్రతిమమహాభ్రంకషతంత్యమానపటుతరసటాజాలుండును సటా
జాలసచాలనసంజాతవాతసోలాయమానవైమానికవిమానుండును నిష్కంపిత
శంఖవరమహోర్ధ్వకర్ణుండును మంథదండాయమానమందరవసుంధరాధరపరి

భ్రమణ వేగసముత్పన్నమాన వియ న్మండలమండితసుధారాశికల్లోల శీకరాకార భాసుర కేసరుండును బర్వాఖర్వశిశిరకిరణమయూఖగౌరతనూరుహుండును నిజ గర్జానినదనిర్ధళిత కుముద సుప్రతీక వామ నైరావణ సార్వభౌమ ప్రముఖదిగ్భ రాజకర్ణకోటరుండును ధవళధరాధరదీర్ఘదురవలోకనీయదేహుండును దేహ ప్రభాపటలని ర్ధ్వమానపరిపంథియాతుధాననికుంబగర్వాంధకారుండును బ్ర హ్లాదహిరణ్యకశిపుర౦జనభ౦జననిమిత్తాంతరంగబహిరంగ జేగీయమానకరుణావీర రససంయుతుండును మహాప్రభావుండును నయినశ్రీనృసింహ దేవుం డావిర్భవిం చినం గనుంగొని. 285

క. నరమూర్తి [1]గాదు కేవల,హరిమూర్తియుఁ [2]గాదు మానగ్రవాకారముఁ గే
సరియాకారము నున్నది, హరిమాయారచిత మగు యగ్రధార్ధము సూడన్.

ఉ. తెంపున శాలుఁ [3]డాడినను గ్రధీరత సర్వగతత్వముం బ్రతి
ష్ఠింపఁ దలంచి యిందు నరగ్రసింహశరీరముఁ దాల్చి చక్రి శి
ష్ఠింపఁగ వచ్చినాఁడు హరిగ్రచే మృతి యంచుఁ దలంతు నైన నా
సాంపును బెంపు నంచఱును గ్రజాడఁ జరింతు హరింతు శత్రువున్. 287

నృసింహమూర్తి హిరణ్యకశిపుతోఁ బోరి వధంచుట.

వ. అని మెత్తంబడినచిత్తంబున గద యెత్తికొని తత్తఱంబున నాక్రుచు నకుంఠిత కంఠీరవంబు డగ్గఱుగంధసింధురంబుచందంబున నక్కంచరకుంజసుండు నరసింహ దేవున కెదురు నడచి తగీయదివ్యతేజోజాలసన్నికర్షంబుసంజేసి దనాశలంబు డగ్గఱినఖద్యోతంబునుంబోలెఁ (గర్తవ్యాకర్తవ్యంబులు దెలియక) నిర్గతప్రభుం డయి యుండె నప్పుడు. 288

మ. ప్రకటం బై ప్రళయావసానమున ముక్ర్బహ్మాండభాండావనా
ధక మై యున్నతమిస్రముఁ జగము నుగ్రత్వాదించుచోఁ ద్రావి సా
త్త్వికతేజోనిధి యైనవిష్ణునెడ నుగ్రద్వీపించునే నట్ల మై
వికలం బై చెడుఁ గాక తామసులప్రగ్రవీణ్యంబు రాజోత్తమా. 289

వ. అంత నద్దానవేంద్రుండు మహోగ్రండం బగుగదాదండంబు గిరగిరం ద్రిప్పి నర మృగేంద్రుని ప్రేసిన నతండు నర్పంబున సర్పంబు నొడిసిపట్టుసర్పపరిపంథినే ర్పున దితిపట్టిం బట్టికొనిన మిట్టిపడి దట్టించి బిట్టుకట్టలుక నయ్యసురవరుండు దృఢబలంబున ని ట్టట్టు జడిసి పట్టు దప్పించుకొని విడివడి దిటవు దప్పక కుప్పించి యుప్పరం బెగసి విహంగకులరాజచరణనిర్గళితభుజంగంబు తెఱంగునం దలంగ నుఱికి తనభూజాటోపంబున నరకంఠీరవుండు గుంఠితుం డయ్యెడి నని తలంచి కలంగక చెలంగుచుఁ దన్ను నిబిడనీగదనికరంబులమాటున నిలింపులు గుంపులు గొని డాఁగి మూఁగి క్రమ్మఱ నా త్మీయజీవనశంకాకళంకితు లై మంత

1 గాఁడు, 2 గాఁడు, 3 'డాడినసుధీరత' ఆ. ప్ర.

నంబులఁ జింతనంబులు సేయుచు నిరీక్షింప నక్షీణసమరదక్షతావిశేషం బుప
లక్షించి ఖడ్గవర్మంబులు ధరియించి భూనభోభాగంబుల వివిధవిచిత్రలంఘన
లాఘవంబులం బరిభ్రమణభేదంబులం గరాళవదనుఁ డయి యంతరాళంబునఁ
దిరుగుసాళినపుడేగచందంబున సంచరించిన సహింపక. 290

సీ. పంచాననోద్ధూతకృపావకజ్వాలలు, భూనభోంతర మెల్లఁ గ్రబూరితముగ
దంష్ట్రాంకురాభీలకృధగధగాయితదీప్తి, నసుచేంద్రనేత్రము గ్రలంధములు గఁ
గంటకసన్నిభోత్కటకేసరాహతి, నభ్రసంఘము భిన్నగ్రమై చలింపఁ
బ్రళయాభ్రచంచలాగ్రప్రతిమభాస్వరము లై, ఖరనఖరోచులు గ్రగ్రమ్మిదేర

తే. సటలు జళిపించి గర్జించిగ్రసంభ్రమించి,దృష్టిసారించి గ్రొమలు బంగ్రధించి కెరలి
జిహ్వ యూడించి లంఘించి గ్రచేతనొడిసి, పట్టి నరసింహుఁ డాదితిగ్రపట్టి నధిప.

క. సరికు గానక లీలాగతి, నురిచేంద్రుఁడు మూషికంబు గ్రనొడసినపగిదిఁ
నరకేసరి దను నొడిసిన, సురవిమతుఁడు ప్రాణభీతి గ్రసుడివడియె నృపా. 292

క. సురరాజువైరి లోఁబడఁ, బరిభావితసాధుభక్తగ్రపటలాంహునకుఁ
నరసింహునకు నుదంచ, త్ఖరతరజిహ్వాన కుదగ్రగ్రఘనరంహునకుఁ. 293

వ. అంత. 294

మ. విహగేంద్రుం డహి వ్రచ్చుకైవడి మహోగ్రద్వృత్తిఁ నృసింహుండు సా
గ్రహుఁ డై యూరువులందుఁ జేర్చి నఖసంగ్రఘాతంబులఁ వ్రచ్చె దు
స్సహు దంభోళికఠోరదేహు సచలోగ్రత్రాసహుఁ మహాగాహు నిం
ద్రహుతాశాంతికభీకరుఁ ఘనకరుఁ గ్రై తాస్వయశ్శీకరున్. 295

శా. చించుఁ హృత్కమలంబు శోణితము నగ్రక్షించుఁ ధరామండలిం
ద్రించుం గర్కశనాడికావళులు భేగ్రదించుఁ మహానఖముం
ద్రుంచుఁ మాంసము సూక్ష్మఖండములుగా గ్రమస్తాసురుఁ వ్రచ్చి ద
ర్పించుం బ్రేవులు కంఠమాలికలు గగ్రల్పించు నఖోద్భాసి యై. 296

సీ. వక్షఃకనాటంబు గ్రవ్రక్కలు సేయుచో, ఘనకుఠారంబులగ్రకరణి నొప్పు
గంభీరహృదయపంగ్రకజము భేదించుచోఁ, గుడ్రాలములభంగిఁ గ్రగొమరు మిగులు
ధమనీవితానంబు గ్రదవిలి ఖండించుచోఁ, బటులవిత్రంబులగ్రపగిది మెఱయు
జఠరవిశాలాంత్రగ్రజాలంబుఁ ద్రెంచుచోఁ, గ్రకచసంఘంబులగ్రగరిమఁ జూపు

తే. నంకగతుఁ డైనదైత్యుని గ్రనాగ్రహమున, శస్త్రచయములనొంపక గ్రసంహరించి
యమరునరసింహునఖరంబుగ్రలతివిచిత్ర, సమరముఖరంబు లైయుండెగ్రజనవర్ణ్య.

క. స్ఫురితవిబుధజనముఖములు, పరివిదళితదనుజనివహగ్రపతితనుముఖముల్.
గురురుచిజితశిఖిశిఖములు, నరహరిఖరనఖము లమరు గ్రనతజనసఖముల్. 298

వ. ఇట్లు కేవలపురుషరూపంబును మృగరూపంబునుం గానినరసింహరూపంబున
రేయునుం బవలునుం గానిసంధ్యాసమయంబున నంతరంగంబును బహిరంగం

బునుం గానిసభాద్వారంబున గగనంబును భూమియునుం గానియూరుమధ్యం బునఁ బ్రాణసహితంబులును బ్రాణరహితంబులునుం గానినఖంబులం దైత్యలోక్య జనహృదయభల్లుం డయినదైత్యమల్లుని వధియించి మహాదహనకీలాభీలదర్శనుం డును గరాళవదనుండును లేలిహానభీషణజిహ్వుండును శోణితపంకాంకితకేసరుం డును నై ప్రేవులు కంరమాలికలుగ ధరించి కుంభికుంభవిదళనంబు సేసి చను దెంచుపంచాననంబునుంబోలె దనుజకుంజరహృదయకమలవిదళనంబు సేసి తదీ యరక్తసిక్తంబు లైననఖంబులు సంధ్యారాగరక్తచంద్రరేఖలచెలువు వహింప సహింపక లేచి తనకశ్రేదుర నాయుధంబు లెత్తుకొని తత్తిఅంబున రణంబు నకు నురవణించురక్కసులం బెక్కుసహస్రంబులం జక్రాదికినిర్వక్రసాధనం బుల నొక్కనిఁ జిక్క కుండం జక్కడించె నివ్విధంబున. 299

శా. రక్షోవీరుల నెల్లఁ ద్రుంచి రణసంరంభంబు సాలించి దృ
ప్తిశ్రేపంబు భయంకరంబు గ సభాగ్రసింహాసనారూఢుఁ డై
యక్షీణాగ్రహుఁ డై నృసింహుఁడు కరాగ్రాస్యంబుతోఁ నొప్పెఁగా
వీక్షింపం బలికింప నోడి యితరుల్ గ విభ్రాంతు లై రంగగన్. 300

క. సురచారణవిద్యాధర, గరుడోరగయక్షసిద్ధగణములలోఁ నొ
క్కరుఁ డైన డాయ వెఱచును, నరహరి నయ్యవసరమున గ నరలోకేశా. 301

క. తర్షంబుల నరసింహుని, హర్షంబులఁ జూచి నిర్జరాంగనలు మహో
త్కర్షంబులఁ గుసుమంబుల, వర్షంబులు గురిసి రుత్సవంబుల నధిపా. 302

వ. మఱియు నయ్యవసరంబున మింట ననేకదేవతావిమానంబులును గంధర్వ గానంబులును నప్సరోగణనర్తనసంవిధానంబులును దివ్యకాహళభేరీపటహముర జాదిధ్వానంబులును బ్రకాశమానంబు లయ్యె సునందకుముదాదు లయినహరి పార్శ్వచరులును విరించి మహేశ్వర మహేంద్రపురస్సరు లగుత్రిదశ కిన్నర కిం పురుష పన్నగ సిద్ధ గరుడ గంధర్వ చారణ విద్యాధరాదులును బ్రజాపతు లును నరకంఠీరవదర్శనోత్కంఠు లయి చనుదెంచి. 303

—❖ బ్రహ్మాదిదేవతలు శ్రీనృసింహదేవుని వేఱువేఱ స్తుతించుట. ❖—

క. కరకమలయుగళకీలిత,శిరు లై డగ్గఱక భక్తిఁ గ జేసిరి బహుసం
సరణాభ్రితరికి నఖరికి, నరభోజనహస్తిహరికి గ నరకేసరికిన్. 304

వ. ఆసమయంబున దేవత లందఱు వేఱువేఱ వినుతించి రందుఁ గమలాసనుం డి ట్లనియె. 305

మ. ఘనలీలాగుణచాతురీక భువనముల్ గ ల్పించి రక్షించి భే
దనముం జేయుదురంతశక్తికి ననంతజ్యోతికిం జిత్రవీ
ర్యునికిక్ నిత్యపవిత్రకర్తునికి నే గ నుత్కంఠతో నవ్యయా

త్తునికిఁ వందన మాచరించెదఁ గృపాముఖ్యప్రసాదార్థి నై. 306
వ. రుద్రుం డి ట్లనియె. 307
చ. అమరవరేణ్య మీఁదట సహస్రయుగాంతమునాఁడు గాని కో
పమునకు వేళ గాదు సురభీబాధకుఁ డైనతమస్వినీచరున్
సమరమునఁ వధించితివి భీచాలుఁ దదాత్మజుఁ డైనవీఁడు స
ద్వ్యమలుఁడు నీకు భక్తుఁడు పవిత్రుఁడు గావుము భక్తవత్సలా. 308
వ. ఇంద్రుం డి ట్లనియె. 309
సీ. ప్రాణిసంఘములహృత్పద్మమధ్యంబుల, నివసించి భాసిల్లునీవ యెఱుఁగు
దింతకాలము దానవేశ్వరుచే బాధ, పడి చిక్కి యున్నయూపన్నజనుల
రక్షించితివి మము శీఘ్రంబుఁ జంపితి, క్రతుహవ్యములు మాకుఁగలిగె మరల
మంటిమి నీసేవ సమరగినవారలు, కైవల్యవిభవంబు కాంక్ష సేయ
ఆ. రితరసుఖము లెల్ల నిచ్ఛయింపఁగ నేల, యస్థిరంబు లివి యనంతభక్తిఁ
గొలువ నిమ్ము నిన్ను ఘోరదైత్యానీక,చిత్తభయదరంహ శ్రీనృసింహ. 311
వ. ఋషు లి ట్లనిరి. 311
మ. భవదీయాదరలీల లోకముల నుత్పాదించి రక్షింప నే
డవి దైత్యేశునిచేత భేదితము లై హ్రస్వంబు లై యుండ నీ
యవినీతున్ నరసింహరూపమున సంహారంబు నొందించి వే
దవిధిం గ్రమ్మఱ నుద్ధరించితి గదా ధర్మానుసంధాయి వై. 312
వ. పితృదేవత లి ట్లనిరి. 313
శా. చండక్రోధముతోఁ దైత్యుఁడు వడిఁ శ్రాద్ధంబులఁ మత్సుతుల్
పిండంబుల్ సతిలోదకంబులు గ నర్పింపంగ మా కీక యు
ద్దండత్వంబునఁ దాన కైకొను మహోగ్రదగ్రుండు వీఁ డిక్కడఁ
ఖండింపంబడె నీనఖంబుల నుతుల్ గావింతు మా తేశ్వరా. 314
వ. సిద్ధు లి ట్లనిరి. 315
క. క్షుద్ధుం డై యణిమాదిక,సిద్ధులు గైకొనినదైత్యుఁ జీరితివి మహా
యోద్ధపు నీకృప మాకును, సిద్ధులు మరలంగఁ గలిగె శ్రీనరసింహా. 316
వ. విద్యాధరు లి ట్లనిరి. 317
క. దానవునిఁ జంపి యంత,ర్ధానాదికవిద్య లెల్ల దయతోఁ మరలం
గా నిచ్చితివి విచిత్రము, నీనిరుపమవైభవంబు నిజము నృసింహా. 318
వ. భుజంగు లి ట్లనిరి. 319
క. రత్నములను మత్కాంతా,రత్నంబులఁ బుచ్చికొన్నరక్కసునురమున్
యత్నమున వ్రచ్చివైచితి, పత్నులు రత్నములుఁ గలిగి బ్రదికితి మీశా. 320

వ. మనువు లిట్లనిరి. 321

క. దుర్ణయుని దైత్యుఁ బొరిగొని, వర్ణాశ్రమధర్మ[1]సేతుఁవర్గము మరలం
బూర్ణము సేసితి వే మని, వర్ణింతుము కొలిచి బ్రదుకుఁవారము దేవా. 322

వ. ప్రజాపతు లిట్లనిరి. 323

మ. ప్రజలం జేయుటకై సృజించితి మముం బాటించి దైత్యాగ్ని చే
బ్రజలం జేయక యింతకాలము మహాభారంబుతో నుంటి మీ
కుజనుఁ వటుముఁ జీరి చంపితివి సంకోచంబు లే కెల్లచో
బ్రజలం జేయుచు నుండువారము జగద్బ్రహ్మాయమాణోదయా. 324

వ. గంధర్వు లిట్లనిరి. 325

క. ఆడుదుము రేయుఁ బగలుం, బాడుదుము నిశాటునొద్ద బాధించు దయం
జూడఁడు నీచే జమునిం, గూడె మహాపాతకునకుఁ గుశలము గలదే. 326

వ. చారణు లిట్లనిరి. 327

క. భువనజనహృదయశల్యుఁడు, దివిజేంద్రవిరోధి నేఁడు దెగె నీచేతఁ
భవరోగనివర్తక మగు, భవదంఘ్రియుగంబుఁ జేరి బ్రదికెద మీశా. 328

న. యక్షు లిట్లనిరి. 329

ఉ. భ్రంశము లేనినీభటుల భంగవిముక్తుల మమ్ము నెక్కి ని
స్సంశయవృత్తి దిక్కులఁ బ్రచారము సేయుచు నుండు వీఁడు ని
స్త్రింశముతోడ వీనిఁ గడతేర్చితి వాదయు మాన నోచతు
ర్వింశతితత్త్వశాసక త్రివిష్టపముఖ్యజగన్నివాసకా. 330

వ. కింపురుషు లిట్లనిరి. 331

క. పురుషోత్తమ నేరము కిం,పురుషుల మల్పులము నిన్ను భూషింపఁగ దు
ష్పురుషుఁ సకలసుజనహృ,త్పురుషుం జంపితివి జగము బ్రదికె నధీశా. 332

న. వైతాళికు లిట్లనిరి. 333

క. త్రిభువనశత్రుఁడు వడియెను, సభలందును మఖములందు జగదీశ్వర నీ
శుభగీతములు పఠించుచు, నభయుల మై సంచరింతు మా ర్తశరణ్యా. 334

వ. కిన్నరు లిట్లనిరి. 335

క. ధర్మము దలఁపఁడు లఘుతర,కర్మము సేయించు మమ్ముఁ గలుషాత్మకు దు
ష్కర్మునిఁ జంపితి వున్నత,శర్ముల మై నీదుభక్తి సలిపెదము హరీ. 336

వ. విష్ణుసేవకు లిట్లనిరి. 337

ఉ. సంచితవిప్రశాపమునఁ జండనిశాచరుఁ డైనవీని శి
క్షించుట కీడు గాదు కృప సేసితి వీశ్వర భక్తితోడ నే
వించుటకంటె వైరమున వేగమ చేరఁగ వచ్చు నిన్ను నీ

---

1 మెల్లఁగలయుగ మరలఁ.

యంచితనారసింహతను గవద్భుత మాపదఁ బాసి రందఱున్. 338

వ. ఇట్లు బ్రహ్మరుద్రేంద్రసిద్ధసాధ్యపురస్సరు లైనదేవముఖ్యు లందఱు నెడ గలిగి యనేకప్రకారంబుల వినుతించి రోషసంరంభవిజృంభమాణుం డయిననరసింహ దేవునిడగ్గఱఁ జేర వెఱచి లక్ష్మీదేవిం బిలిచి యి ట్లనిరి. 339

క. హరికిం బట్టపుదేవివి, హరిసేవానిపుణమతివి గహరిగతివి సదా
హారిరతివి నీవు సని నర,హరిరోషము డింపవమ్మ గహరివరమధ్యా. 340

వ. అనిన నియ్యకొని మహోత్కంఠతోడ నాకలకంఠకంఠి నరకంఠీరవునియుప కంఠంబునకుం జని. 341

సీ. ప్రళయార్కబింబంబుగపగిది నున్నదిగాని, నెమ్మోము పూర్ణేందుగనిభము గాదు
శిఖిశిఖాసంఘంబుగచెలువు సూపెడుఁ గాని, చూడ్కి ప్రసాదభాగసరము గాదు
వీరరౌద్రాద్భుతావేశ మొప్పెడుఁ గాని, భూరికృపారసగస్ఫూర్తి గాదు
భయదదంష్ట్రాంకురగప్రభలు గప్పెడుఁ గాని, గరహసితాంబుజాగతంబు గాదు

తే. కఠిననఖరనృసింహవిగ్రహము గాని, కామినీజనసులభవిగ్రహము గాదు
విన్నదియుఁగాదు తొల్లి నేగవిష్ణువలనఁ, గన్నదియుఁగాదు భీషణాగకారమనుచు.

క. పలికెద నని గమకము గొనుఁ, బలికినఁ గడు నలుగు విభుఁడుగప్రతివచనములం
బలుకఁ డనినిలుచు శశిముఖ,బలువిడి హృదయమునఁజనవుగభయమునుగదురన్.

వ. ఇట్లు నరహరిరూపంబు వారిజనివాసిని వీక్షించి శంకించి శాంతుం డైనవెనుక డగ్గఱెద నని చింతించు చున్నవారిజసంభవుం డద్దేవునిరోషంబు నివారింప నితరుల కలవి గా దని ప్రహ్లాదుం జేరి యి ట్లనియె. 344

క. తీండ్ర మగురోషమున మీ, తండిగి నిమిత్తమునఁ జక్రి గదారుణమూర్తి
వేండ్రిము విడువఁడు మెల్లన, తండీగి శీతలునిఁ జేసి గసయసేయఁగదే. 345

వ. అనిన నోఁగాక యని మహాభాగవతశేఖరుం డయినబాలకుండు గరకమలంబులు ముకుళించి మందగమనంబున నమందవినయవివేకంబుల నరసింహదేవునిసన్నిధి కిం జని సాష్టాంగదండప్రణామంబు సేసిన భక్తపరాధీనుం డగునయ్యీశ్వరుం డాలోకించి కరుణాయత్తచిత్తుం డై. 346

ఉ. ప్రాభవ మొప్ప నుత్కటకృపామతి యై కదియంగఁ జేరి సం
శోభితదృష్టిసంఘములఁ గజూచుచు బాలునిమూళియందు లో
కాభినుతుండు వెట్టె నసుగరాంతకుఁ డుద్భటకాలసర్పభీ
తాభయదానశస్తము నగనర్గళమంగళహేతుహస్తమున్. 347

వ. ఇట్లు హరికరస్పర్శనంబున భయవిరహితుండును బ్రహ్మజ్ఞానసహితుండును బులకితదేహుండును సముత్పన్నసంతోషబాష్పసలిలధారాసమూహుండును బేర్మాతిశయగద్గదభాషణుండును వినయవివేకభూషణుండును నేకాగ్రచిత్తుండును

భ క్తిపరాయత్తుండును నయి యద్దేవునిచరణకమలంబులు దనహృదయంబున
నిలిపికొని కరకమలంబులు ముకుళించి యి ట్లని వినుతించె. 348

—ప్రహ్లాదుఁడు నరసింహమూ ర్తిని స్తుతించుట.—

మ. అమరుల్ సిద్ధులు సంయమీశ్వరులు బ్రహ్మాదుల్ సతాత్పర్యచి
త్తములన్ నిన్ను బహుప్రకారముల నిత్యంబున్ విచారించి పా
రము ముట్టన్ నుతి సేయ నోపరఁట నే నీరజోస్తసూజుండ గ
ర్వమదోద్రిక్తుఁడ బాలుఁడన్ జడమతిన్ నీ వర్ణింప శక్తుండనే. 349

మ. తపమున్ వంశముఁ దేజమున్ శ్రుతము సౌందర్యంబు నుద్యోగమున్
నిపుణత్వంబుఁ బ్రతాపపౌరుషములున్ నిష్ఠాబలప్రజ్ఞలున్
జపరూపంబులుఁ జాల వీశ్వర భవన్మంతుష్టికై దంతియూ
ధపుఁజందంబున భ క్తి సేయ వలయుం దాత్పర్యసంయుక్తుఁ డై. 350

మ. అమలజ్ఞానత దానధర్మరతి సత్యక్షాంతినిర్మత్సర
త్వములన్ యజ్ఞతపోనసూయలఁ గడున్ దీపించుధాత్రీసురో
త్తముకంఱున్ శ్వపచుండు ముఖ్యుఁడు మనోర్థప్రాణనాకర్మముల్
సమతన్ నిన్ను నయించె నేని నిజవంశశ్రీకరుం డౌఁ దుదిన్. 351

మ్రో. అజ్ఞుండు సేసినయపరాధములను జే, పట్టఁ డీశ్వరుఁడు కృపాళుఁ డగుటఁ
జేపట్టు నొకచోట నిస్ధ మీశ్వరునకు, నర్థంబు లేకున్న నీ నతఁడు పూర్ణుఁ
డైన నర్థము లీశ్వరార్పణంబులు గాఁగఁ, జేయుట ధర్మంబు నీ సేసె నేని
నద్దంబుఁ జూచిన నీ నళికలలామ్నంబు, ప్రతిబింబితం బగునిగది మరల
తే. నర్థములు దోఁచుఁ గావున నీ నధికబుద్ధి, భ క్తి సేయంగవలయును నీ భ క్తిఁ గాని
మెచ్చుఁడర్థంబులొసఁగెడునీమేరలందుఁ, బరమకరుణాఢుండుహరి భక్తబాంధవుండు.
క. కావున నల్పుఁడ సంస్తుతిఁ, గావించెద వెఱపు లేక నీ కలనేరుపునన్
సీవర్ణనమున ముక్తికిఁ, బోవు నవిద్యను జయించి నీ పురుషుఁ డనంతా. 353

సీ. సత్త్వాకరుఁడ వై నసర్వేశ నీయాజ్ఞ, శిరముల నిడుకొని నీ చేయువారు
బ్రహ్మాదు లమరులు నీ భయ మందు చున్నారు, నీభీషణాకృతి నీ నేఁడు సూచి
కోపంబు మాను నీరుచిరవిగ్రహములు, కల్యాణకరములు నీ గాని భీతి
కరములు గావు లోకములకు వృశ్చిక, పన్నగంబులభంగి నీ భయముఁ జేయు
తే. నసుర మర్దించితివి సాధుహర్ష మయ్యె, నవతరించినఁపని దీఱె నీ నలుక యేల
కలుషహారివి సంతోషకారి వనుచు, నిన్నుఁ దలఁతురు లోకులు నీ నిర్మలాత్మ.

మ. ఖరదంష్ట్రాభృకుటీసటానఖయు నుగ్రధ్వానయుఁ రక్తకే
సరయుఁ దీర్ఘతరాంత్రమాలికయు భాస్వన్నేత్రయు నైనసీ
నరసింహాకృతిఁ జూచి నే వెఱవఁ బూర్ణకారుణ్యారుద్రార్ద్ర
ర్భరసంసారదవాగ్నికిన్ వెఱతు నీపాదాశ్రయుం జేయవే. 355

వ. దేవా సకలయోనులందును సుఖవియోగదుఃఖసంయోగసంజనితం బైనశోకా
నలంబున దందహ్యమానుండ నై దుఃఖనివారకంబు గాని దేహాద్యభిమానంబున
మోహితుండనై పరిభ్రమించుచున్నయేను నాకుం బ్రియుండవు సఖుండవుఁ బర
దేవతవు నైననీ వగుబ్రహ్మగీతింబు లయినలీలావతారకథావిశేషంబులఁ బరి
యించుచు రాగాదినిర్ముక్తుండ నై దుఃఖపుంజంబులఁ దరియించి భవదీయచరణ
కమలస్మరణసేవానిపుణు లైనభక్తులం జేరి యుండెద బాలునిఁ దల్లిదండ్రులును
రోగిని వైద్యదత్తం బయినయౌషధంబును సముద్రంబున మునింగెడివాని నావ
యును వక్కొరులు రక్షింప నేరనితెఱంగున సంసారతాపసంతప్యమానుం డై
నీచేత నుపేక్షితుం డయినవాని నుద్ధరింప నీవుదక్క నన్యుండు సమర్థుండుగాఁడు
జగంబులనెవ్వం డేమికృత్యంబు నెవ్వనిచేతం బ్రేరితుం డై యేయింద్రియంబులం
జేసియే మిటికొఱకు నెవ్వనికి సంబంధి యై యేస్థలంబున నేసమయంబునం
దేమిరూపంబున నేగుణంబున నపరం బయినజనకాదిభావంబున నుత్పాదించి
పరం బయినబ్రహ్మాదిభావంబున రూపాంతరంబు నొందించు నట్టివివిధప్రకారంబు
లన్నియు నిత్యముక్తుండవు రక్తుకుండవు నైననీవ నియంశం బైనపురుషునికి నీ
యనుగ్రహంబునఁ గాలంబుచేతం బ్రేరిత యై కర్మమయంబును బలయుతంబును
బ్రధానలింగంబును నైనమనంబును నీమాయ సృజియించు నవిద్యార్పితవికారం
బును వేనోక్తకర్మప్రధానంబును సంసారచక్రాత్మకం బైనయీమానసమును నిన్ను
సేవింపక నియమించి తరియింప నొక్కండును సమర్థుండు లేఁడు [1]విజ్ఞాననిర్జిత
బుద్ధిగుణుండవు నీవు నివలన వశీకృతకార్యసాధనశక్తి యైనకాలంబు మాయ
తోడం గూడ షోడశవికారయుక్తం బయినసంసారచక్రంబుఁ జేయు చుండు
సంసారదావదహనతంతప్యమానుండ నగుననన్ను రక్షింపుము. 356

సీ. జనులు దిక్పాలురక్షసంపదాయుర్విభవములు గోరుదురు భక్ష్యంబు లనుచు
నవి యంత క్రోషహేతనవిజృంభితం బైన, మాతండ్రిబొమముడిక్రమహిమఁజేసి
విహతంబు లగు నట్టివీరుండు నీచేత, నిమిషమాత్రంబున క్షేడు మడిసెఁ
గావున ధ్రువములు క్ష గావు బ్రహ్మాదుల, శ్రీవిభవంబులు క్ష జీవితములుఁ
తే. గాలరూపకుఁ డగునురుక్రమునిచేత, విదళితము లగు నిలువవు క్ష వేయు నేల
యితరమేనొల్ల నీమాఁదియెఱుకగొంత, గలిగియున్నదిగొలుతుఁగింక్షకరుఁడనగుచు.

మత్తకోకిలము. ఎండమావులవంటిభద్రము క్ష లెల్ల సార్థము లంచు మ
ర్త్యుండు రోగనిధానదేహముక్షతో విరక్తుఁడు గాక యు
ద్దండమన్మథవహ్ని నెప్పుడుఁ క్షదహ్యఁ డై యొకనాఁడుఁ జే
రండు పారము దుష్టసౌఖ్యక్షరంపరాక్రమణంబునన్. 358

---

1 ఈవాక్యము మూలవిరుద్ధము. 'విజ్ఞా...గుణుండవు వశీ...కాలంబ వగునీవు మాయతోడం గూడి...చక్రంబువఁ బరిభ్రమించుచున్నవన్ను రక్షింపుము' అని మూలము.

ఉ. శ్రీమహిళామహేశసరసీరుహగర్భుల కైన నీమహో
ద్దామకరంబుచే నభయదానము సేయవు నేను బాలుఁడం
దామసవంశసంభవుఁడ దైత్యుఁడ నుగ్రజోగుణుండ ని
స్సీమదయం గరాంబుజము శీర్షముఁ జేర్చుట చోద్య మీశ్వరా. 359

వ. మహాత్ముసుజను లయినబ్రహ్మాదులందును దుర్జను లైనమాయందును సేవాను రూపంబుగం బఱుపఱుంబులు లేక కల్పవృక్షంబుచందంబునం ఫలప్రదానంబు సేయుదువు కందర్పసమేతం బగుసంసారకూపంబునం గూలు చున్నమూఢజను లం గూడి కూలెడినేను భవదీయభృత్యుం డగునారదునియనుగ్రహంబునం జేసి నీకృపకుఁ బాత్రుండ నైతి నన్ను రక్షించి మజ్జనకుని వధియించుట నా యందులఁ బక్షపాతంబు గాదు దుష్టదనుజసంహారంబును శిష్టభృత్యమునిజన రక్షాప్రకారంబును నీకు నైజగుణంబులు విశ్వంబు నీవ గుణాత్మకం బయిన విశ్వంబు సృజియించి యందుం బ్రవేశించి హేతుభూతగుణయుక్తుండ వై రక్షక సంహారకాదినానారూపంబుల నుండుదువు సదసత్కారణకార్యాత్మకం బయిన విశ్వంబునకుం బరమకారణంబు నీవ నీమాయచేత వీఁడు దా ననియెడిబుద్ధి వికల్పంబు దోఁచుఁ గాని నీకంటె నొం డెద్దియు లేదు బీజంబునందు వస్తుమా త్రభూతసౌక్ష్మ్యంబును వృక్షంబునందు నీలత్వాదివర్ణంబునుం గలుగుటెఱుం గున విశ్వంబునకు నీయంద జన్మస్థితిప్రకాశనాశంబులుం గలుగు నిచేత నయిన విశ్వంబు నీయంద నిలుపుకొని తుల్లి ప్రళయకాలపారావారంబునఁ బన్నగేంద్ర పర్యంకంబునఁ గ్రియారహితుండ వై నిజసుఖానుభవంబు సేయుచు నిద్రితుని భంగి యోగనిమీలితలోచనుండ వై మెలంగుచుఁ గొంతకాలంబునకు నిజకాల శక్తిచేతం బ్రేరితంబు లై ప్రకృతిధర్మంబు లయినసత్త్వాదిగుణంబుల నంగీకరించి సమాధి సాలించి విలసించు చున్ననినాభియందు వటబీజంబువలన నుద్భవించు వటంబుతెఱంగున నొక్కకమలంబు సంభవించె నట్టికమలంబువలన నాల్గు మోములబ్రహ్మ జన్మించి దిశలు వీక్షించి కమలంబునకు నొం డయినరూపంబు లే కుండుటఁ జింతించి జలాంతరాశంబుఁ బ్రవేశించి జలంబులందు నూఱు దివ్యవత్సరంబులు వెదకి తనజన్మంబునకు నుపాదానకారణం బైననిన్ను దర్శింప సమర్థుండు గాక మగిడి కమలంబుకడకుం జని విస్మయంబు నొంది చిరకాలం బు నిర్భరతపంబు సేసి పృథివియందు గంధంబు గనుచందంబునఁ దనయందు నానాసహస్రవదనశిరోనయననాసాకర్ణవక్త్రభుజకరచరణుండును బహువిధా భరణుండును మాయాకలితుండును మహాలక్షణలక్షితుండును నిజప్రకాశదూ రీకృతతముండును బురుషోత్తముండును నయిననిన్నుదర్శించె నయ్యవసరంబున.

క. ఘోటకవదనుఁడ వై మధు, కైటభులం ద్రుంచి నిగమగణముల నెల్లం
బాటించి యజున కిచ్చిన, కూటస్థుఁడ వీశ్వరుఁడవు కోవిదవంద్యా. 361

వ. ఇవ్విధంబునఁ గృతత్రేతాద్వాపరంబు లనుమూఁడుయుగంబులందును దిర్యఙ్మా నవముని జలచరాకారంబుల నవతరించి లోకంబుల నుద్ధరించుచు ధరించుచు హరించుచు యుగానుకూలధర్మంబులం బ్రతిష్ఠించుచు నుండుదువు దేవా యవధరింపుము. 362

సీ. కామహర్షాదిసంక్షుటిత మై చిత్తంబు, భవదీయచింతనక్షపదవి సొరదు
మధురాదిరసముల క్షమరగి చొక్కుచు జిహ్వ, నివర్ణనమునకు క్షనిగుడ నీదు
సుందరీముఖములఁ క్షజూడఁ గోరెడిచూడ్కి, తావకాకృతులపైఁ క్షదగులువడదు
వివిధదుర్భాషలు క్షవిన గోరువీనులు, వినవు యుష్మత్కథాక్షవిరచనములు

తే. భూర్ణ మురవడిఁ దిరుగు దుక్షర్గంధములకుఁ
దనివు గొలుపదు వైష్ణవక్షధర్మములకు
నడఁగి యుండవు కర్మేంద్రి క్షయములు పురుషుఁ
గలఁచు సవతులు గృహమేధిఁ క్షగలఁచునట్లు. 363

వ. ఇవ్విధంబున నింద్రియంబులచేతఁ జిక్కువడి స్వకీయపరకీయశరీరంబులందు మి త్రామిత్రభావంబులు సేయుచు జన్మమరణంబుల నొందుచు సంసారవైతరణీ నిమగ్నం బయినలోకంబు నుద్ధరించుట లోకసంభవస్థితిలయకారణుండ వైన నీకుం గర్తవ్యంబు భవదీయసేనకుల మయినమాయందుఁ బ్రియభక్త లయిన వారల నుద్ధరింపుము. 364

మ. భగవద్దివ్యగుణానునర్తనసుధాక్షప్రాప్తైకచిత్తుండ నై
బెగడఁ సంసరణోగ్రవైతరణికిఁ క్షభిన్నాత్ము లై తానకీ
యగుణస్తోత్రపరాఙ్ముఖత్వమున మాక్షయాసౌఖ్యభావంబులఁ
సుగతిం గాననిమూఢులం గని మదిఁ క్షశోకింతు సర్వేశ్వరా. 365

వ. దేవా ముసీంద్రులు నిజవిము క్తకాము లయి విజనస్థలంబులం దపంబు లాచరిం తురు కాముకత్వంబు నొల్లరు విశ్వంబున వీరికి నీకంటె నొండు శరణంబు లేదు గావున నిన్ను సేవించెదరు కొందఱు కాముకులు గరద్వయకండూతిచేతం దని యనిచందంబునఁ దుచ్ఛం (బయి పశుపక్షిక్రిమికీటసామాన్యం బయిన) మైథు నాదిగృహమేధిసుఖంబులం దనియక కడపట నతిదుఃఖవంతు లగుదురు నీప్ర సాదంబు గలసుగుణుండు నిష్కాముం డయి యుండు మీనవ్రతజపతపశ్శ్రీ తాధ్యయనంబులును నిజధర్మవ్యాఖ్యానవిజనస్థలనివాససమాధులును మోక్ష హే తువు లగు నయిన నివి పదియు నింద్రియజయంబు లేనివారికి భోగార్థంబు లయి విక్రయించువారికి జీవనోపాయంబు లయియుండు డాంబికులకును వార్తాకరంబు లయిసఫలంబులు గావు భక్తి లేక భవదీయజ్ఞానంబు లేదు రూపరహితుండ వైననీకు బీజాంకురంబులకైవడిఁ గారణకార్యంబు లయిన సదసద్రూపంబులు

రెండును బ్రకాశమానంబు ల
మంతులు మథనంబున దారువు
గందురు పంచభూతతన్మాత్రంబ
ద్ధ్యహంకారచిత్తంబులును సీవ
లయి జన్మమరణంబుల నొందువి
వైనని న్నెఱుంగరు తత్త్వజ్ఞు లం
బులు మాని వేదాంతప్రతిపాద్యుం
వింతు రది గావున.

సీ. నిగ్రహోంగణభూమి గ్రనిటలంబు మో
నీమంగళ స్తవగ్రనికరవర్ణంబులు, పా
నీయుధీనములుగా గ్రనిఖలకృత్యంబు
నీపదాంబుజముల గ్రని ర్మలహృదం

తే. నిన్నుఁ జెప్పులార వినఁడేని గ్రసీకు
యోగి యైనఁ దపోవ్రతగ్రయోగి

వ. కావున భవదీయదాస్యయోగంబ
వర్ణనంబులకు మెచ్చి నిర్గుణుం

శా. సంతోషించితి నీచరిత్రమునకుఁ
యంతర్వాంఛితలాభ మెల్లఁ గఁ
జింతం జెందకు భక్తకామదుఁడ
జంతుశ్రేణికి నన్నుఁ జూచినఁ బు

ఆ. సకలభావములను గ్రసాధులు వి
గోర్కు లిమ్మటంచుఁ గ్రగోరుదు

వ. అని పరమేశ్వరుండు ప్రస్తోదు
వంచించి యి ట్లానతిచ్చిన
గామంబు భక్తియోగంబునకు
మొదలు కామాద్యనుభవానక్తి
సారబీజంబులును హృదయబంధ
ఱుండ నై నేమంబుకొఱకు నేమం
బులును మనశ్శరీరధైర్యంబుల
లక్ష్మీసత్యతేజోవిశేషంబులును
లయి రాజుల సేవింతురు రాజులు
బు లొసంగుదు రవిద్ధంబు గా

1' 'ఆఱుగ్మకొమాపక్తుంతుసైవచాట'

ద వేనిఁ గామంబులు వృద్ధిఁ బొం
డిచినపురుషుండు నీతోడ సమాన
త్తమ యని ప్రణవపూర్వకంబుగా
371

లు నాయందుఁ గోర నొల్ల
సాగి మన్వంతరసమయ మెల్ల
ణబుద్ధి నాకథలు వినుము
న్ను, యజ్ఞేశు నీశ్వరు గా త్మ నిలిపి
మాచరింపు మీశ్వరార్పణముగ
, బాపసంచయములు పాయు నిన్ను.
బరంబు విడిచి త్రిలోక్యవిరాజమా
పూరితదశదిశంబును నయనయశంబు
) వినుము. 373
, నీయుదారగీతకనికరములను
బంధచయముఁ గడచిపోవు. 374
375
వు సంపుటఁజేసి నిగ్రహమున
రుఁ బరము ని నెఱుఁగ లేక
రములు సేసె నతిఁడు నేఁడు
పునఁ బాపసంఘంబువలనఁ
రము వేఁడెద నాకిమ్ము వనజనేత్ర
ల్మషవల్లికాపటులవిత్ర. 376
377
ండ్రి త్రిస్నప్తపూ
ర్తించు విజ్ఞానదీ
నోదించు దే
త్యంబు దైతోత్తమా. 378
వాంఛలు మాని యెవ్వ రయిన
ద్భక్తు లగుదురు మత్పరులకు
ఁద, వేదచోదిత మైనవిధముతోడఁ
బ్రేతకార్యములు సంప్రీతిఁ జేయు
మున నిర్మలదేహుఁడై నవ్యమహిమ

నపగతాఖిలకల్మషుఁ డై తనర్చి, పుణ్యలోకంబులకు నేగుఁ బుణ్యచరిత.

వ. అని యిట్లు నరసింహదేవుం డాన తిచ్చిన హిరణ్యకశిపుసకుం బ్రహ్లాదుండు పర లోకక్రియలు సేసి భూసురో త్తములచేత నభిషిక్తుం డయ్యె నయ్యెడం బ్రసాద సంపూర్ణముఖుం డైన శ్రీనృసింహదేవునిం జూచి దేవతా ప్రముఖసహితుం డైన బ్రహ్మదేవుం డి ట్లనియె. 380

సీ. దేవదేవాఖిలదేవేశ భూతభా,వన వీఁడు నాచేత వరము వడసి
మత్సృష్టజనులచే మరణంబు నొందక, మత్తుఁ డై సకలధర్మములుఁ జెఱచి
నేఁడు భాగ్యంబున నీచేత హతుఁ డయ్యెఁ, గల్యాణ మమరె లోకముల కెల్ల
బాలు నీతని మహాభాగవతశ్రేష్ఠు, బ్రదికించితివి మృత్యుభయముఁ బాపి

తే. వరము గృప సేసితివి మేలు వారిజాక్ష, నీనృసింహావతారంబు నిష్ఠతోడఁ
దగిలి చింతించువారలు దండధరుని, బాధ నొందరు మృత్యువుబారిఁ బడరు.

వ. అనిన నరసింహదేవుం డి ట్లనియె. 382

క. మన్నించి దేవశత్రుల, కెన్నఁడు నిటువంటివరము లీకుము ప్రాప్తో
త్పన్నులకు వరము లిచ్చుట, పన్నగముల కమృత మిడుట పంకజగర్భా. 383

వ. అని యిట్లానతిచ్చి బ్రహ్మాది దేవతాసమూహంబుచేఁ బూజితుం డై భగవంతుం డైన శ్రీనృసింహదేవుండు దిరోహితుండ యయ్యెఁ బ్రహ్లాదుండును శూలికిఁ బ్రణమిల్లి తమ్మిచూలికి వందనంబులు సేసి ప్రజాపతులకు మొక్కి భగవత్కళ లైన దేవతలకు నమస్కరించినం జూచి బ్రహ్మదేవుండు శుక్రాదిమునీంద్రసహితుం డై దైత్యదానవరాజ్యంబునకుం బ్రహ్లాదుం [1]బట్టంబు గట్టి యతనిచేతఁ బూజితుం డై దీవించె నంత నీశానాదినిఖలదేవతలు వివిధంబు లగునాశీర్వాదంబులచేత నాప్రహ్లాదునిఁ గృతార్థుం జేసి తమ్మిచూలిని ముందట నిడుకొని నిజస్థానంబులకుఁ జని రిట్లు విష్ణుదేవుండు నిజపార్శ్వచరు లిరువురు బ్రాహ్మణశాపంబునఁ జేసి ప్రథమజన్మంబున దితిపుత్రులై నహిరణ్యాక్షహిరణ్యకశిపులను వరాహనారసింహరూపంబుల నవతరించి వధియించె ద్వితీయభవంబున రాక్షసజన్మంబు దాల్చినరావణకుంభకర్ణులను శ్రీరామరూపంబున సంహరించెఁ దృతీయజన్మంబున శిశుపాలదంతవక్త్రులనుపేరులం బ్రసిద్ధి నొందినవారలను శ్రీకృష్ణరూపంబున ఖండించె నివ్విధంబున మూఁడుజన్మంబుల గాఢవైరానుబంధంబున నిరంతరసంభావితధ్యాను లై వారలు హరినిందాదిపాపవిముక్తు లై హరింగదిసి రని చెప్పి నారదుం డి ట్లనియె. 384

ఉ. శ్రీరమణీయ మైననరసింహవిహారము నింద్రశత్రుసం
హారముఁ బుణ్యభాగవతుఁ డై ననిశాచరనాథపుత్రుసం
చారము నెవ్వఁ డైన సవిచారత విన్నఁ బఠించినఁ శుభా

---

1 'బట్టంబు గట్టి నతనిచేతం బ్రతిపూజితు లై దీవించి బ్రహ్మాదులు నిజస్థానంబులకుం జనిరి' వ్రా.ప్ర.

కారముతోడ నేభయముఁ గల్గనిలోకముఁ జెందు భూవరా. 385

మ. జలజాతప్రభవాదులుఁ మనములోఁ గర్చించి భాషావళిం
బలుకఁ లేనిజనార్దనాహ్వయపరబ్రహ్మంబు నీయింటిలోఁ
జెలి యై మేనమఱంది యై సచివుఁ డై చిత్తప్రియుం డై మహా
ఫలసంధాయకుఁ డై చరించు టది నీభాగ్యంబు రాజోత్తమా. 386

త్రిపురాసురసంహారము.

క. బహుమాయుఁ డైనమయుచే, విహతం బగుహరునియశము గవిఖ్యాతజయా
వహముగ నీభగవంతుఁడు, మహితాత్ముఁడు మున్నొనర్చె గమనుజనరేణ్యా. 388

వ. అనిన ధర్మనందనుం డిట్లనియె. 388

క. ఏకర్మంబున విభుఁ డగు, శ్రీకరునియశము మయునిఁచే సుడివడియెఁ
వైకుంఠుఁ డెవ్విధంబునఁ, గైకొని తత్పురి చక్కఁగా నొనరించెన్. 389

వ. అనిన నారదుం డిట్లనియె. 390

క. చక్రాయుధబలయుతు లగు, శక్రాదుల కోహటించి గశ్రమమున నసురుల్
సాకోశంబున నరిగిరి, విక్రమములు మాని మయునిఁవెనుకకు నధిపా. 391

న. ఇట్లు రక్కసులు దనవెనుకఁ జొచ్చిన మాయానిలయుండును దుర్ణయుండును
నైనమయుండు దనవిద్యాబలంబున నయోరజతసువర్ణమయంబు లై యెవ్వరి
కిని లక్ష్యింప రానిగమనాగమనంబులును వితర్కింప రానికర్కశపరిచ్ఛదం
బులును గలిగినత్రిపురంబుల నిర్మించి యిచ్చిన నక్తంచరులందఱు నందుంబ్రీవే
శించి కామసంచారు లై పూర్వవైరంబుఁ దలంచి సనాయకానీకంబు లయిన
లోకంబుల నస్తోకంబు లయిననిజబలాతిరేకంబున శోకంబు నొందించిన. 392

క. లోకాధినాథు లెల్లను, శోకాతురు లగుచు శరణుఁ గజొచ్చిరి దుష్టా
నీకవిదళనాకుంఠున్, శ్రీకంఠున్ భువనభరణగచిత్తోత్కంఠున్. 393

వ. ఇట్లు సకలలోకేశ్వరుం డగుమహేశ్వరుం జేరి లోకపాలకులు ప్రణతు లై పూ
జించి కరకమలంబులు ముకుళించి. 394

క. త్రిపురాలయు లగుదానవు, లపరాజితు లగుచు మాకు గనశ్రాంతంబుఁ
వపురాదిపీడఁ జేసెద, రపరాధికులను వధింపు గమగజాధీశా. 395

క. దీనులము గాక యుష్మద, ధీనుల మై యుండుమేము గదేవాహితదో
ర్లీనుల మైనారము బల, హీనుల మగుమమ్ముఁ గావు గమీశాన శివా. 396

వ. అనిన భక్తవత్సలుం డగుపరమేశ్వరుండు శరణాగతు లై నగీర్వాణుల వెఱవకుం
డని దుర్వారబలంబున బాణాసనంబుఁ గేల నందికొని యొక్కదివ్యబాణంబు
సంధించి త్రిపురంబులపయి నేసిన మార్తాండమండలంబున వెలువడు
మయూఖజాలంబులచందంబునఁ దద్బాణంబువలన దేదీప్యమానంబు లై యనేక

బాణసహస్రంబు [1]లుప్పతిల్లి కకుప్పలు నిండి మండి తెప్పలుగాఁ గుప్పలుగొని త్రిపురంబులఁ గప్పె నప్పుడు తద్బాణపావకహేతిసందోహదందహ్యమాను లై గతాసు లైనత్రిపురనివాసులం దెచ్చి మహాయోగి యైనమయుండు సిద్ధరస కూపంబున వైచిన. 397

క. సిద్ధామృతరసమహిమను, శుద్ధమహావజ్రతుల్యశోభితతను లై
వృద్ధిం బొందిరి దానవు, లుద్ధతనిశ్శాతపావకకోపము లగుచున్. 398

క. కూపామృతరససిద్ధిని, దీపితు లై నిలిచి యున్న దేవాహితులన్
రూపించి చింత నొందెడు, గోపధ్వజుఁ జూచి చక్రి కుహనాన్వితుఁ డై. 399

శా. ఉత్సాహంబున నొక్కపాఁడిమొద వై యూధంబు ఘూర్ణింపుచున్
వత్సం బై తనవెంట బ్రహ్మ నడవఁ గై వైకుంఠుఁ డేతెంచి యు
ద్యత్సత్త్వంబునఁ గూపమధ్యరసమున్ ద్రావెఁ బ్రలోకించుచుం
దత్సౌభాగ్యనిమగ్న లై మఱచి రాకైదైత్యుల్ నివారింపఁగన్. 400

వ. ఇట్లు విష్ణుండు మోహనాకారంబున ధేనువయి వచ్చి త్రిపురమధ్యకూపామృ తరసంబు ద్రావిన నెఱింగి శోకాకులచిత్తు లయినరసకూపపాలకులం జూచి మ హాయోగి యైనమయుండు వెఱఁగుపడి దైవగతిం జింతించి శోకింపక యిట్లనియె.

ఆ. అమరు లైన దనుజు లై లైనను నరు లైన, నెంతనిపుణు లైన నై వ్వ లైన
దైవికార్థచయమునుఁ గదప్పింపఁగా లేరు, వలమి దనుజులార కవగవ మనకు.

వ. అని పలికె నంత విష్ణుండు నైజంబులైనధర్మజ్ఞానవిద్యాతపోవిరక్తిసమృద్ధిక్రియా శక్తివిశేషంబుల శంభునికిఁ బ్రాధాన్యంబు సమర్పించి రథసూతకేతువర్మకాణా సనప్రముఖసంగ్రామసాధనంబులు సేసినం గైకొని. 403

మ. శరి యై కార్ముకి యై మహాకవచి యై కసన్నాహి యై వాహి యై
సరథుం డై సనియంత యై సబలుఁ డై కసత్కేతనచ్ఛత్రుఁ డై
పరమేశుం డొకబాణముఁ విడిచెఁ దకద్బాణానలజ్వాలలం
బురముల్ గాలె ఛటచ్ఛటధ్వని నభోకభూమధ్యముల్ నిండఁగన్. 404

వ. ఇట్లు హరుండు మురనగాహంబు లైనత్రిపురంబుల నభిజిన్ముహూర్తంబున భస్మం బు సేసి కూల్చిన నమరగరుడగంధర్వసిద్ధసాధ్యయక్షవల్లభులు వీక్షించి జయ జయశబ్దంబులు సేయుచుఁ గుసుమవర్షంబులు వర్షించిరి ప్రజలు హర్షిం చిరి బ్రహ్మాదులు గీర్తించి రప్సరసలు నర్తించిరి దివ్యకాహళదుందుభిరవంబు లును మునిజనోత్సవంబులును బ్రచురంబు లయ్యె నిట్లు విశ్వజనీనం బగు త్రిపురాసురసంహారంబున నఖలలోకులును సంతసిల్లి యుండ నయ్యవసరంబున.

ఆ. తృణకణములభంగిఁ గత్రిపురంబులదహించి, పరముఁడవ్యయుండు కభద్రయశుఁడు
శివుఁడు పద్మజాదికజేయమానుఁ డై, నిజనివాసమునకు క నెమ్మిఁ జనియె. 406

---

1 ఁలు సంభవించి భూనభోంతరాళంబులు నిండి' అ. ప్ర.

వ. ఇట్లు నిజమాయావిశేషంబున మర్త్యలోకంబున విడంబించు చున్న విష్ణునిపరాక్రమవిధానంబులు మునిజనవంద్యమానంబు లై సకలలోకకల్యాణప్రదానంబు లై యుండు ననిన విని నారదునకు ధర్మనందనుం డి ట్లనియె. 407

—— నారదుండు ధర్మరాజునకు వర్ణాశ్రమధర్మంబులు చెలుఫుట. ——

సీ. అనఘాత్మ సకలవర్ణాశ్రమాచారస,మ్మతధర్మ మెయ్యది ర మానవులకు
నేధర్మమున నరుం ర డిగ్ధవిజ్ఞానము, భ క్తియుఁ బ్రాపించుఁ ర బద్మజునకు
సాక్షాత్సనుండవు ర సర్వజ్ఞుఁడవు నీవు, నెఱుఁగరానిది ధర్మ ర మింత లేదు
నారాయణపరాయర్ణస్వాంతు లనఘులు, శాంతులు సదయులుర సాధువృ త్తి

అ. మెఱయుచున్న ఘనులు ర మీవంటినా రెద్ది, పరమధర్మమనుచు ర భ క్తిఁదలఁతు
రట్టిధర్మరూప ర మఖిలంబు నెఱిఁగింపు, వినఁగ నిచ్చ గలదు ర వివలచరిత.408

వ. అనిన నారదుండు ధర్మరాజుం జూచి దాక్షాయణీయందు నిజాంశంబున నవతరించి భువనశోభనంబుకొఱకు బదరికాశ్రమంబునఁ దపోనిరతుం డయి యున్ననారాయణునివలన సనాతనధర్మంబు వింటి నది నెప్పెద సకలవర్ణంబులజనులకు సత్యంబును దయయును నుపవాసాదితపంబును శౌచంబును స్మరణయు సదసద్వివేకంబును మనోనియమంబును బహిరింద్రియజయంబును హింస లేమియు బ్రహ్మచర్యంబును దానంబును యథోచితజపంబును సంతోషంబును మార్దవంబును సమదర్శనంబును మహాజనసేవయు గ్రామ్యంబు లయిన కోరికలు మానుటయు నిష్ఫలక్రియలు విడుచుటయు మితభాషిత్వంబును దేహంబు గానితన్ను వెదకికొనుటయు ననోన్నదకంబులు ప్రాణులకుం బంచియిచ్చుటయుఁ బ్రాణులందు దేవతాబుద్ధియు నాత్మబుద్ధిం జేయుటయు శ్రీనారాయణచరణస్మరణకీర్తనశ్రవణసేవార్చన నమస్కారదాస్యాత్మసమర్పణసఖ్యంబు లనియెడిత్రింశల్లక్షణంబులు గలుగ వలయు నందు సత్క్రియాచారుం డయి మంత్రవంతంబు లైనగర్భాధానాదిసంస్కారంబు లవిచ్ఛిన్నంబులు గాఁ గల వాఁడు ద్విజుండు ద్విజునకు యజనయాజనాధ్యయనాధ్యాపనదానప్రతిగ్రహంబులనుషట్కర్మంబులు విహితంబులు రాజునకుఁ బ్రతిగ్రహవ్యతిరిక్తంబు లయిన యజనాదికర్మంబు లయిదును బ్రజాపాలనంబును బ్రాహ్మణులు గానివారివలన దండశుల్కాదులు గొనుటయు విహితకర్మంబులు వైశ్యునికిఁ గృషివాణిజ్యగోరక్షణాదికర్మంబులును బ్రాహ్మణకులానుసరణంబును విహితంబులు శూద్రునకు ద్విజశుశ్రూష సేయ వలయు. 409

సీ. వినుకర్షణాదికర్వృత్తికంటెను మేలు, యాచింప నొల్లనిర యట్టివృత్తి
ప్రాప్తంబుఁగై కొనిర బ్రదుకుకంటెను లెస్స, యనుదినంబును ధాన్యమడిగికొనుట
యాయావరముకంటెనధికకళ్యాణంబు, పఱిగయెన్నలధాన్యర భక్షణంబు

శిలవృత్తికంటెను శ్రేయోపాపణములఁ. బడ్డగింజలు దిని బ్రదుకుఁ గనుట
ఆ. యెడరుచోట నృపతి కీనాల్గువృత్తులుఁ, దగుఁ బ్రతిగ్రహంబుకడగదు తలఁప
నాపదవసరముల సధముఁ డెక్కువజాతి,వృత్తి నున్న దోషవిధము గాదు.
వ. వినుము శిలవృత్తియు నుంఛవృత్తియు ఋత మనియు నయాచితవృత్తి యమృత మనియు యాయావరవృత్తి మృతమనియుఁ గర్షకవృత్తి ప్రమృత మనియు నెన్నుదు రట్టివృత్తు లెఱింగి జీవించుట మేలు వాణిజ్యంబు సత్యానృత మనియు శ్వవృత్తి నీచసేవ యనియుఁ బలుకుమరు సర్వవేదమయుండు బ్రాహ్మణుండు సర్వదేవమయుండు క్షత్త్రియుండు బ్రాహ్మణక్షత్త్రియులకు నీచసేవనంబు గర్హ్యంబు గాదు. 411
క. దమమును శౌచముఁ దపమును, శమమును మార్దవముఁ గృపయు సత్యజ్ఞాన
క్షమలును హరిభక్తియు హ, ర్షము నిజలక్షణము లగ్రజాతికి నధిపా. 412
ఉ. శౌర్యము దానశీలముఁ బ్రసాదము నాత్మజయంబుఁ దేజముఁ
ధైర్యము దేవభక్తియును ధర్మము సర్థముఁ గామముఁ బుధా
చార్యముకుందసేవలును సత్కృతియుం బరితోషణంబు స
గ్వీర్యము రక్షణంబుఁ బృథివీనరశేఖరి రాజచిహ్నముల్. 413
క. ధర్మార్థకామనాంఛయు, నిర్మలగురుదేవవిప్రనివహార్చనముల్
నిర్మలభావముఁ బ్రమదము, శర్మకరత్వమును వైశ్యజనలక్షణముల్. 414
ఉ. స్తేయము లేనివృత్తియు శుచిత్వము సన్నుతియుఁ నిజేశులఁ
మాయలు లేక డాయుటయు మంత్రము సెప్పక పంచయజ్ఞముల్
సేయుటయుఁ ధరామరులసేవయు గోవులరక్షణంబు స
న్న్యాయము లేమియుఁ మనుజనాథ యెఱుంగుము శూద్రధర్మముల్. 415
సీ. నిలయము వాటించి నిర్మలదేహి యై, శృంగార మేప్రొద్దుఁ జేయనలయు
సత్యప్రియాలాపచతుర యై ప్రాణేశు, చిత్తంబు ప్రేమ రంజింప వలయు
దాక్షిణ్యసంతోషధర్మమేధాదుల, దైవతి మని ప్రియుఁ దలఁప వలయు
నాథుఁ డేపద్ధతి నడచు నాపద్ధతి, నడచి తద్బంధుల నడప వలయు
ఆ. మార్దవమునఁ బతికి మజ్జనభోజన, శయనపానరతులు జరప వలయు
విభుఁడు పతితుఁడైన వెలఁది పాతివ్రత్య,మహిమఁ బుణ్యఁ జేసి మనుపవలయు.
క. తరుణి దనపాణివల్లభు, హరిభావముగా భజించి యతఁడును దానుఁ
సిరికైవడి వర్తించును, హరిలోకమునందు సంతతానందమునన్. 417
క. ఉపవాసంబులు వ్రతములుఁ, దపములు వే నేల భర్త దైవతి మని ని
ష్కపటతఁ గొల్చిసాధ్వికి, స్వపనర చుర్లభము లేదు నిఖిలజగములన్. 418
వ. మఱియు సంకరజాతులయినరజక చర్మకారక సట బురుడక కైవర్తక మ్లేచ్ఛ భిల్ల లనునంత్యజాతులు లేడ్వురకును జండాల పుల్కస మాతంగజాతులకును

నాయాకులాగతంబు లయినవృత్తులఁ జౌర్యహింసాదులు వర్జించి సంచరింప వలయు మానవులకుఁ బ్రతియుగంబున నైసర్గికంబు లైనధర్మంబులు రెండు లోకంబులందును సుఖకరంబు లని వేదవిదు లైనపెద్దలు సెప్పుదురు కాఁబోలు నను దున్నెడుక్షేత్రంబు లాపు సెడు నందుఁ జల్లినబీజంబులు నిస్తేజంబు లై యుండి లెస్సగ నంకురింపవు నిరంతరక్షుతధారావర్షంబున దహనునకు దాహకత్వంబు లేక శాంతిం జెందు నందు వేల్చినహవ్యంబులు ఫలింపవు తద్వి ధంబున ననవరతకామానుసంధానంబునఁ గామోన్ముఖం బైనచిత్తంబు కామం బులం దనిసి నిష్కామం బై విరక్తి నొందుం గావున నత్త్వస్వభావంబుతోడ నెప్పుడుఁ దప్పక నిజవంశాచారవిహితధర్మంబున వర్తించుచునరుండు మెల్లన స్వభావికకర్మపరత్వంబు విడిచి ముక్తి నొందు జాతిమాత్రంబునఁ బురుషునికి వర్ణంబు నిర్దేశింపం బని లేదు శమదమాదివర్ణలక్షణవ్యవహారంబులఁ గన వలయు నని మఱియు నారదుం డిట్లనియె. 419

క. క్రమమున వర్ణంబులచి,హ్నము లెల్లను జెప్పఁబడియె నాశ్రమములధ
ర్మము లెఱిఁగించెద నన్నియు, సమదాహితహృదయశోల సకలమలశీలా.420

ఏ. వినుము బ్రహ్మచారి మూంజీకౌపీనయజ్ఞోపవీతకృష్ణాజినపలాశదండకమండలు ధుఁడును సంధ్యారహీనశిరోరుహుండును దర్భహస్తుండును శీలప్రశస్తుం డును మౌనియు నై త్రిసంధ్యంబును బ్రహ్మగాయత్రి జపియించుచు సాయం ప్రాతరవసరంబుల నర్కపావకగురుదేవతోపాసనంబులు సేయుచు గురుమందిరం బునకుం జని దానునిచందంబున భక్తివినయసౌమనస్యంబులు గలిగి వేడంబులు సడువుచు సధ్యయనోపక్రమావసానంబుల గురుచరణంబులకు నమస్కరించుచు రేపు మాపును విహితగృహంబుల భిక్షించి భైక్షంబు గురువునకు నివేదించి య నుజ్ఞ గొని మితభోజనంబు గావించుచు సర్వకాలంబుల నుపవసించుచు నంగన లందు నంగనాసక్తులందుం బ్రియోజనమాత్రభాషణంబు లొనర్చుచు గురు పరాంగనలవలన సభ్యంగనకేశప్రసాధనశరీరమర్దనమజ్జనరహస్యయోగంబులు వర్జించుచు గృహంబున నుండక జితేంద్రియత్వంబున సత్యభాషణుం డయి సంచరింపవలయు. 421

ఆ. పొలఁతి దావవహ్ని పురుషుఁ డాజ్యఘటంబు, కరఁగ కుండ రాదు కదిసెనేని
బ్రహ్మ యైనఁ గూఁతుఁ బట్టక మానఁడు, వడుగు కింతిపొత్తు వలదు వలదు.

వ. వినుము స్వరూపసాక్షాత్కారంబున దేహా బహిరింద్రియాదికం బయినయింత యు నాభాసమాత్రంబుగా నిశ్చయించి యెందాఁక జీవుండు స్వతంత్రుం డయిన యీశ్వరుండు గాకుండు నంతదడవు నంగన యిది పురుషుండ నే ననియెడిభేదబు ద్ధిమానుట కర్తవ్యంబు గాదు బ్రహ్మచారియతిగృహస్థులం దెవ్వఁ డైన జిత్తంబు

పరిపక్వంబు గాక యద్వైతానుసంధానంబు సేసిన మూఢుం డగుం గావున రహస్యంబునఁ బుత్రిక నైనం డాయ కుండ వలయు. 423

చ. శిరమున మేన సంస్కృతులు గ్రక్కేయక చందనభూషణాద్యల—
కరణము లెల్ల మాని బుతుగ్రకాలములక్ నిజభార్యఁ బొందుచుం
దరుణులఁ జూడఁ బాఱక ధృతవ్రతుఁ డై మధుమాంసవర్జి యై
గురుతరవృత్తితో మెలఁగుగ్రకోవిదుఁ డొక్క-గృహస్థు భూవరా. 424

వ. మఱియు ద్విజుండు గృహస్థుం డై గురువులవలన నుపనిషదంగసహితం బైన వేదత్రయంబును బఠియించి నిజాధికారానుసారంబుగ నర్థవిచారంబు సేసి తన బలంబుకొలంది గురువులకు నభీష్టంబు లొసంగి గృహంబున నొండె వనంబున నొండె నైష్ఠికత్వంబు నాశ్రయించి యొండెఁ బ్రాణులతోడ జీవించుచు గురువునందు నగ్నియందు నాత్మయందు సర్వభూతంబులందు నచ్యుతదర్శనంబు సేయుచు నింద్రియవ్యసనాదిమగ్నుండు గాక యెఱుకగలిగి వర్తించుచు బ్రహ్మంబు నొందు.

క. వినుము వసుప్రస్థునకుఁ, మునికథితము లైననియమగ్రములు గల వాఁచో
ప్పున వనగతుఁ డై మెలఁగెడి, ఘనుఁడు మహార్లోకమునకు గ్రగమనించు నృపా.

వ. అటమీఁద గృహస్థాశ్రమంబు విడిచి వనంబునకుం జని దున్నక పండెడినీవారాదికంబు లగ్నిపక్వంబు సేసి యొండె నామంబులు సేసి యొండె నర్కపక్వంబు లైనఫలాదు లొండె భక్షించుచు వన్యాహారంబుల నిత్యకృత్యంబు లఱనచరుపురోడాశంబు లొనర్చుచుఁ బ్రతిదినంబును బూర్వసంచితంబులు పరిత్యజించి నూతనద్రవ్యంబులు సంగ్రహించుచు నగ్నికొఱకుఁ బర్ణశాల యైనఁ బర్వతకందరం బయిన నాశ్రయించుచు హిమ వాయు వహ్ని వర్షాతపంబులకు సహించుచు నఖశ్మశ్రుకేశతనూరుహంబులు ప్రసాధితంబులు సేయక జటిలుం డై వసియించుచు దండాజినకమండలువల్కలపరిచ్ఛదంబులు ధరియించి పండ్రెండు నైన నెనిమి దైన నాలు గైన రెండు డైన నొకవత్సరం బయినఁ దపఃప్రయాసంబున బుద్ధినాశంబు గా కుండ ముని యై చరించుచు దైవవశంబున జరారోగంబుల చేతఁ జిక్కి నిజధర్మానుష్ఠానసమర్థుండు గానిసమయంబున నిరశనవ్రతుం డయి యగ్నుల నాత్మారోపణంబు సేసి సన్న్యసించి యాకాశంబునందు శరీరరంధ్రంబులును గాలియందు నిశ్శ్వాసంబును దేజంబులోపల నూష్మంబును జలంబుల రసంబును ధరణియందు శల్యమాంసప్రముఖంబులును వహ్నియందు వక్తవ్యంబుతోడ వాక్కును నింద్రునియందు శిల్పంబుతోడఁ గరంబులును విష్ణునియందు గతితోడఁ బదంబులును బ్రజాపతియందు రతితోడ సుపస్థంబును మృత్యువందు విసర్గంబుతోడఁ బాయువును దిక్కులందు శబ్దంబుతోడ శ్రోత్రంబును వాయువందు స్పర్శంబుతోడఁ ద్వక్కును సూర్యునియందు రూపంబుతోడఁ

జఱువులును సలిలంబులందుఁ బ్రచేతస్సహిత యయినజిహ్వయు క్షితియందు గంధసహితం బయినఘ్రాణంబును జంద్రునియందు మనోరథంబులతోడ మనం బును గవి యైనబ్రహ్మయందు బోధంబుతోడ బుద్ధియు రుద్రునియం దహంకా రంబుతోడ మమత్వంబును క్షేత్రజ్ఞునియందు సత్త్వంబుతోడఁ జిత్తంబును బరంబునందు గుణంబులతోడ వైకారికంబును డిందించి యటమీఁదఁ బృథివిని జలంబునందు జలంబును దేజంబునందుఁ దేజంబును వాయువునందు వాయువును గగనంబునందు గగనంబును నహంకారతత్త్వంబునందు నహంకారంబును మహ తత్త్వంబునందు మహత్తత్త్వంబును బ్రకృతియందుఁ బ్రకృతిని నఱుఁ డైనపర మాత్మయందు లయంబు నొందించి చిన్మాత్రావశేషితుం డయినక్షేత్రజ్ఞుని నఱు రత్వంబున నెఱింగి ద్వయరహితుం డై దగ్ధకాష్ఠుం డైనవహ్ని చందంబునఁ బర మాత్మ యైననిర్వికారబ్రహ్మంబునందు లీనుండు గా వలయు. 427

క. అనఘ వనప్రస్థుం డై, చని తద్ధర్మంబు లిట్లు క్రమలుపుచు మఱియున్
మనె నేని సన్న్యసింపం, జను నటమీఁదటను ముక్తసంగత్వమునన్. 428

వ. ఇట్లు వానప్రస్థాశ్రమంబు జరిపి సన్న్యసించి దేహమాత్రావశిష్టుండును నిర పేక్షుండును భిక్షుండును నిరాశ్రయుండును నాత్మారాముండును సర్వభూత సముండును శాంతుండును సమచిత్తుండును నారాయణపరాయణుండును నై కౌ పీనంబునకు నాచ్ఛాదకమాత్రం బైనవస్త్రంబు ధరియించి దండాదివ్యతిరిక్తం బులు విసర్జించి యాత్మపరంబులు గానిశాస్త్రంబులు వర్జించి గ్రహనక్షత్రాది విద్యల నభ్యసింపక భేదవాదంబు లైనతర్కంబులు దర్కింపక యెందును బక్షిక రింపక శిష్యులకు గ్రంథంబులు వంచించి యుపన్యసింపక బహువిద్యల జీవింపక మత్తాదివ్యాపారంబుల నుల్లసిల్లక పెక్కుదినంబు లొక్కయెడ వసియింపక యారూఢ నొక్కొక్కరాత్రి నిలుచుచుఁ గార్యకారణవ్యతిరిక్తంబైనపరమాత్మ యందు విశ్వంబు దర్శించుచు సదసన్మయం బైనవిశ్వంబునందుఁ బర బ్రహ్మం బయినయాత్మ నవలోకించుచు జాగరణస్వప్నసంధిసమయంబుల నాత్మ నిరీక్ష ణంబు సేయుచు నాత్మకు బంధమోక్షణంబులు మాయామాత్రంబులు గాని వస్తుప్రకారంబున లేవనియును దేహంబునకు జీవితంబు ధ్రువంబు గా దనియును మృత్యువు ధ్రువం బనియు నెఱుంగుచు భూతదేహంబులసంభవనాశంబులకు మూలం బయినకాలంబుఁ బ్రతీక్షించుచు నివ్విధంబున జ్ఞానోత్పత్తిపర్యంతంబుఁ జరియించి యటమీఁద విజ్ఞానవిశేషంబు సంభవించినఁ బరమహంసుం డై దండా దిచిహ్నంబులు ధరియించి యొండె ధరియింపక యొండె బహిరంగవ్యక్త చిహ్నుండు గాక యంతరంగవ్యక్తం బైనయాత్మానుసంధానంబు గలిగి మనీషి యై బాహ్యానుసంధానాభావంబున మనుష్యులకుఁ దనవలన నున్మత్తబాల మూకుల లెఱుంగుఁ జూపు చుండ వలయును. 429

—❁ ప్రహ్లాదాజగరసంవాదము. ❁—

క. మునివల్ల భుఁ డజగరుఁ డను,సుసయుండు హిరణ్యకశిపు ననూనుండును ము
న్నొనరించినసంవాదము, విను మీయర్థంబునందు నె వెలయు నరేంద్రా.' 430

వ. తొల్లి భగవత్ప్రియుం డయిన ప్రహ్లాదుండు గతిపయామాత్యసమేతుం డయి లౌకికతత్త్వంబు నెఱింగెడికొఱకు లోకంబుల సంచరించుచు నొక్కనాఁడు కావేరీతీరంబున సహ్యపర్వతతటంబున ధూళిధూసరితంబు లయినకరచరణాద్యవయవంబులతోఁ గూఢం బైననిర్మలతేజంబుతోఁ గర్మాకారవచోలింగవర్ణాశ్రమాదుల నెవ్వరికి నెఱుంగఁ బడక నేల నిద్రించుచు నజగరవ్రతధరుం డైన మునిం గని డాయం జని విధివత్ప్రకారంబున నర్చించి మునిచరణంబులకు శిరంబు మోపి మొక్కి యతనిచరిత్రంబు దెలియ నిచ్ఛయించి యి ట్లనియె. 431

సీ. భూమి నుద్యోగి యై నభోగి యై యుండెడి, నరునికైవడి మునినాథ నీవు
ఘనశరీరము దాల్చి నకదలవు చిత్ర ము,ద్యమయుక్తునకుఁ గాని ధనము లేదు
ధనవంతునకుఁ గాని తగుభోగములు లేవు, భోగికిఁ గాని సంపూర్ణ మైన
తనువు లే దుద్యోగధనభోగములు లేక, నేల నూరక పడి నిద్ర వోవు

ఆ. నీకు నెట్లు గలిగె నిరుపమదేహంబు, సముఁడ వార్యుఁడవు విశారదుఁడవు
బుద్ధినిధివి జనులఁ బొగడవు దెగడవు, నిద్ర ప్రతిదినంబు నిలుపనేల. 432

వ. అని యిట్లు ప్రహ్లాదుం డడిగిన వికసితముఖుండయి మునీంద్రుండు దదీయమధురాలాపనుధారసప్రవాహంబులు గర్ణంబులఁ బరిపూర్ణంబు లైన నతని నవలోకించి యి ట్లనియె. 433

సీ. ఆంతరంగికదృష్టి నంతయు నెఱుఁగుదు, వార్యసమ్మతుఁడ వీ వసురవర్య
విశ్వజంతువులప్రవృత్తినివృత్తుల,ఋణములు నియెఱుంగనివి లేవు
భగవంతుఁ డగుహరి పాయక నిమనో,వీథి రాఁబిల్లుచు నెలుఁగుతెఱఁగు
క్రమమున బహుళాంధకారంబుఁ బరిమార్చు, బరమసాత్త్వికుఁడవు భద్రబుద్ధి

ఆ. వై ననీవు నన్ను నడిగెదు గావున, విన్నధర్మ మెల్ల వివిస్తరింతు
నిన్నుఁ జూడఁ గలిగె నీతోడిమాటల, నాత్మశుద్ధి గలిగె ననఘచరిత. 434

వ. వినుము ప్రవాహకారిణి యై విషయంబులచేతం బూరింప రానితృష్ణచేతం బడి కర్మంబులఁ బరిభ్రమ్యమాణుండ నై ననేను నానావిధయోనులందుఁ బ్రవేశించుచు వెడలుచు నెట్టకేలకు మనుష్యదేహంబు ధరియించి యందు ధర్మంబున స్వర్గద్వారంబును నధర్మంబున శునకసూకరాదితిర్యగ్జంతుయోనిద్వారంబుల నొందిక్రమ్మఱు మనుష్యుండై పుట్ట వలయు నని వివేకించి సుఖదుఃఖమోహఋణంబులకొఱకు ధర్మంబు సేయుదంపతులవ్యవహారంబు గని సర్వక్రియానివృత్తి గలిగినజీవుండు స్వతంత్రుం డై ప్రకాశించు నని నిర్ణయించి భోగంబులు

మనోరథజాతమాత్రంబులు గాని శాశ్వతంబులు గా వని పరీక్షించి నివృత్తుం
డ నై యుద్యోగంబు లేక నిద్రించుచుఁ బ్రారబ్ధభోగంబుల ననుభవించుచు
నుండుదు నివ్విధంబునఁ దనకు సుఖరూపం బైనపురుషార్థంబు దనయందుఁ
గలుగుట యెఱుంగక పురుషుండు శైవాలజాలనిరుద్ధంబు లైనశుద్ధజలంబుల
విడిచి యెండమావులు జలంబు లని పాఱెడుమూఢునివడువున సత్యంబు గాని
ద్వైతంబుఁ జొచ్చి ఘోరసంసారచక్రపరిభ్రాంతుం డై యుండు దైవతంత్రంబు
లైన దేహాదులచేత నాత్మకు సుఖంబును దుఃఖనాశంబునుం గోరుచు నిరీశుం డైన
వానిప్రారంభంబులు నిష్ఫలంబు లగు నదియునుం గాక మర్త్యునకు ధనంబు
ప్రాప్తం బయిన నది దుఃఖకరంబు గాని సుఖకరంబు గాదు లోభవంతు లయిన
ధనవంతులు నిద్రాహారంబులు లేక రాజ చోర యాచక శత్రుమిత్రాదిసర్వస్థలంబు
లందును శంకించుచు దానభోగంబులు మఱచి యుందురు ప్రాణార్థవంతు
లకు భయంబు నిత్యంబు శోకమోహభయక్రోధరాగశ్రమాదులు వాంఛా
మూలంబులు వాంఛ లే కుండ వలయును. 435

మ. సరఘుల్ గూర్చినతేనె మానవులకుఁ గ్రసంప్రాప్త మైనట్లు లో
భరతుల్ గూడ్చినవిత్తముల్ పరులకుం గ్రబ్రాపించుఁ బ్రాప్తాశి యై
తిరుగం బోనిమహోరగంబు బ్రదుకుఁ గ్రదీర్ఘాంగ మై యుండియుం
జిరకాలం బగునార్జనము నేఁ గ్రజింతించి యేకాంతి నై. 436

క. అజగరమును జుంటీఁగయు, నిజగురువులుగాఁ దలంచి గ్రనిశ్చింతుఁడ నై
విజనస్థలిఁ గర్మంబుల, గజిబిజి లేకున్నవాఁడ గ్రగౌరవవృత్తిన్. 437

సీ. అజినల్కలదుకూగ్రలాంబరంబులు గట్టి, యైనఁ గట్టక యైన గ్రనలరు చుందు
నాందోళికారథగ్రహయనాగముల నెక్కి, యైన నెక్కక యైన గ్రనరుగు చుందుఁ
గర్పూరచందనగ్రకస్తూరికాలేప, మైన భూరజ మైన గ్రనలఁదికొందు
భర్మశయ్యల నైనఁ గ్రబర్ణశిలాతృణ, భస్మంబులం దైనఁ గ్రబండుచుందు

ఆ. మానయుక్త మైన గ్రమానహీనం బైనఁ, దీయ నైన మిగులఁ గ్రదిక్త మైనఁ
గుడుతు సగుణ మైన గ్రగుణవర్జితంబైన, నల్పమైనఁ జాల గ్రనధికమైన. 438

క. లే దని యెవ్వరి నడుగను, రా దని చింతింపఁ బరులు గ్రప్పించినచోఁ
గా దని యెద్దియు మానను, ఖేదము మోదమును లేక గ్రక్రీడింతు మదిన్.

క. నిందింపఁ బరుల నెన్నఁడు, వందింప ననేకపీడ గ్రవచ్చిన మది నా
క్రందింప విభవముల కా,నందింపఁ బ్రకామవర్తగ్రనంబున నధిపా. 440

వ. ఇట్లు గోరికలు లేక యొక్కసమయంబున దిగంబరుండనై పిశాచంబుచందంబున
నుండుచుఁ బెక్కుదినంబులంగోలెఁ బెనుఁబాపవర్తనంబుఁ గైకొని నిమీలితలో
చనత్వంబున నేకాంతభావంబున విష్ణునియందుఁ జేర్చి వికల్పంబు భేదగ్రాహకచి
త్తవృత్తులఁ జిత్తంబు నర్థరూపవిభగ్రమంబు గలమనంబునందు మనంబును సహం

కారంబునందు నహంకారంబును మాయయందు మాయను నాత్మానుభూతియందు లయింబు నొందించి సత్యంబు దర్శించుచు విరక్తినొంది స్వానుభవంబున నాత్మస్థితుండ నైయుండుదు నీవు భగవత్పరుండవు గావున రహస్యం బైనపరమహంసధర్మంబు (స్వానుభవగోచరం బైనతెఱంగున నీకు హృద్గోచరం బగునట్లు) సెప్పితి ననిన విని. 441

క. ఘను నజగరమునివల్లభు, దనుజేంద్రుఁడు పూజసేసి కృతగ వీడ్కొవి నె
మ్మనమున సంతోషించుచుఁ, జనియెఁ నిజగేహమునకు శిశికులతిలకా. 442

ప. అనిన యుధిష్ఠిరుం డి ట్లనియె. 443

క. ననుబోఁటిజడగృహస్థుఁడు, మునివల్లభ యిట్టిపదవి కిమోదంబున నే
యనువునఁ జెందును వేగమ, వినిపింపుము నేఁడు నాకు కృవిజ్ఞాననిధీ. 444

వ. అనిన నారదుం డి ట్లనియె గృహస్థుం డయినవాఁడు నానుదేవార్షణంబుగా గృహోచితక్రియ లనుసంధించుచు మహామునుల సేవించి నారలవలన నారాయణదివ్యావతారకథాకర్ణనంబు సేయుచు నయ్యెవిహితకాలంబుల శాంతజనులం గూడి మెలంగుచుఁ బుత్రమిత్రకళత్రాదిసంగంబులు గలలవంటి వనియెఱుంగుచు లోపల నాసక్తి లేక సక్తునికైవడి వెలుపలఁ బురుషకారంబులొనర్చుచుఁ దగులంబు లేక విత్తంబు లిచ్చి జనక సుత సోదర సఖి జ్ఞాతిజనుల చిత్తంబులు సమ్మదాయత్తంబులు గావించుచు ధనధాన్యనిధానాద్యైవలబ్ధంబుల వలన నభిమానంబు మాని యనుభవించుచు గృహాక్షేత్రంబులఁ జొచ్చి యుదర పూరణమాత్రంబు దొంగిలినవాని దండింపక భుజగమృగమూషికమర్కట మక్షికాఖుకోష్ట్రింబుల హింసింపక పుత్రులభంగి నీక్షించుచు దేశకాలద్రవ్యంబులకొలందిని ధర్మార్థకామంబులఁ బ్రవర్తించుచు శునకపతిత చండాలాదులకైన భోజ్యపదార్థంబులు దగినభంగి నిచ్చుచు నిజవృత్తిలబ్ధంబు లగుసశనాదులచేత దేవఋషిపితృభూతమానవుల సంతర్పించుచుఁ బంచమహాయజ్ఞావశేషంబుల నంతర్యామిపురుషయజనంబును నాత్మజీవనోపాయంబును సమర్థించుచు నుండవలయు. 445

ఆ. జనకగురుల నైనఁ గ్రంపు నర్థమునకై, ప్రాణ మైన విడుచు భార్యకొఱకు
నట్టిభార్యఁ బురుషుఁ డతిథిశుశ్రూష సేయించి గెలుచు నజితు నీశు నైన.

ఆ. పరముఁ డీశ్వరుండు బ్రాహ్మణముఖమున, నాహరించి తుష్టుఁ డయినభంగి
నగ్నిముఖమునందు హవ్యకవ్యములు గొని,యైనఁ దుష్టి నొందఁ డనఘుచరిత.

వ. కావున గృహస్థుండు బ్రాహ్మణులందును దేవతలందును మర్త్యపశుప్రముఖ జాతులందును నంతర్యామియు బ్రాహ్మణాననుండును నైనక్షేత్రజ్ఞునందు నయ్యెకోరికలు సమర్పించి సంతర్పణంబు సేయ వలయు భాద్రపదంబునఁ గృష్ణపక్షంబునందును దక్షిణోత్తరాయణంబులందును రేయుంబగలు సమమైనకా

లంబులందును వ్యతీపాతంబులందును దినక్షయంబులందును సూర్యచంద్ర గ్రహణంబులందును శ్రవణద్వాదశియందును వైశాఖశుక్ల తృతీయయందును గార్తికశుక్లనవమియందును హేమంతశిశిరంబులలోని వాలు గష్టకలందును మాఘశుక్ల సప్తమియందును మాసనక్షత్రంబులతోడం గూడినపున్నమలందును ద్వాదశితోడం గూడినయుత్తరాత్రయశ్రవణానూరాధలందును నుత్తరాత్రయ సహితంబు లయినయేకాదశులయందును జన్మనక్షత్రయుక్తదివసంబులందును మఱియుం బ్రశస్తకాలంబులందును జననీజనకబంధుజనులకు శ్రాద్ధంబులును జప హోమస్నానవ్రతంబులును దేవబ్రాహ్మణసమారాధనంబులును నాచరింప వలయు భార్యకుఁ బుంసవనాదికంబును నపత్యంబునకు జాతకర్మాదికంబును దనకు యజ్ఞదీక్షాదికంబును ప్రేతజనులకు దహనాదికంబును మృతదివసంబున సాంవత్సరికంబును జరప వలయు. 448

మ. వినుమీ దేశములన్ దయాగుణతపోవిద్యాన్వితం బైనవి
ప్రనికాయంబు వసించు నేస్థలములన్ గ్రీభాగీరథీముఖ్యవా
హిను లుండున్ హరిపూజ లెయ్యెడల భూరియిష్టప్రకారంబులం
దనరున్ భూవరి యట్టిచోటులఁ దగున్ ధర్మంబులం జేయఁగన్. 449

క. హరియందు జగములుండును, హరిరూపము సాధుపాత్రమం దుండు శివం
కర మగుపాత్రము గలిగిన, నరయఁగ సది పుణ్యదేశ మనఘచరిత్రా. 450

వ. మఱియుఁ గురుక్షేత్రంబును గయాశీర్షంబును బ్రయాగంబును బులహాశ్రమంబును నైమిశంబును ఫాల్గునంబును సేతువును బ్రభాసంబును గుశస్థలియును నారణాసియు మధురాపురియును బంపాబిందుసరోవరంబులును నారాయణాశ్రమంబును సీతారామాశ్రమంబును మహేంద్రమలయాదు లైన కులాచలంబులును హరిప్రతిమార్చనప్రదేశంబులును (హరిసేవాపరు లైనపరమ భాగవతులు వసించెడుపుణ్యక్షేత్రంబులును) శుభకాముం డైనవాఁడు సేవింప వలయు. 451

ఆ. భూవరేంద్ర యిట్టిపుణ్యప్రదేశంబు,లందు నరుఁడు సేయునట్టిధర్మ
మల్ప మైన నది నహస్రగుణాధిక,ఫలము నిచ్చు హరికృపావశమున. 452

వ. వినుము చరాచరం బయినవిశ్వ మంతయు విష్ణుమయం బగుటంజేసి పాత్రనిర్ణ యనిపుణు లైనవిద్వాంసులు నారాయణుండు ముఖ్యపాత్రం బని పలుకుదురు దేవఋషులును బ్రహ్మపుత్త్రు లైనసనకాదులును నుండ భవదీయరాజసూయం బున నగ్రపూజకు హరి సమ్మతుం డయ్యె ననేకజంతుసంఘాతసంకీర్ణం బైన బ్రహ్మాండపాదపంబునకు నారాయణుండు మూలంబు దన్నిమిత్తంబు నారా యణసంతర్పణంబు సకలజంతుసంతర్పణం బని యెఱుంగుము ఋషినరతిర్యగ మరశరీరంబులు పురంబులు వానియందుఁ దారతమ్యంబులతోడ జీవరూపం

బున భగవంతుం డయినహరి వర్ణించుటంజేసి పురుషుం డనఁ బ్రసిద్ధుం డయ్యె నందుఁ దిర్యగ్జాతులకంటె నధికత్వంబు పురుషునియందు విలసిల్లుటంజేసి పురుషుండు పాత్రంబు పురుషులలోన హరితను వైనవేదంబును ధరించుచు సంతోషవిద్యాతపోగరిష్ఠుం డైనబ్రాహ్మణుండు పాత్రంబు బ్రాహ్మణులలోన నాత్మజ్ఞానపరిపూర్ణుం డయినయోగి ముఖ్యపాత్రం బని పలుకుదురు పరస్పర పాత్రంబులకు సహింపనిమనుష్యులకుఁ బూజనార్థంబుగాఁ ద్రేతాయుగంబు నందు హరిప్రతిమలు గల్పింపంబడియెఁ గొందఱు ప్రతిమార్చనంబు సేయుదురు పాత్రపురుషద్వేషు లైనవారలకు నట్టిప్రతిమార్చనంబు ముఖ్యార్థప్రదంబు గాదు మందాధికారులకుఁ బ్రతిమార్చనంబు పురుషార్థప్రదం బగును. 453

ఆ. అఖలలోకములకు హరి దైవతము సూడ, హరికి దైవతము ధరణీధనాథ
పదపరాగలేశభక్తిచేఁ దైర్లోక్య, పావనంబు సేయుబ్రాహ్మణుండు. 454

వ. అట్టి బ్రాహ్మణజనులందుఁ గర్మనిష్ఠులుఁ దపోనిష్ఠులు వేదశాస్త్రనిష్ఠులు జ్ఞాన యోగనిష్ఠులు నై కొందఱు పర్యంతు రందు జ్ఞాననిష్ఠునికి ననంతఫలకామి యైన గృహస్థుండు పితృజనుల నుద్దేశించి కవ్యంబులును దేవతల నుద్దేశించి హవ్యం బులును బెట్టుట ముఖ్యంబు దైవకార్యంబునకు నిరువుర నైన నొకరి నైనఁ బితృకార్యంబునకు మువ్వుర నైన నొకరి నైన భోజనంబు సేయింప వలయు ధనవంతుని కైనను శ్రాద్ధవిస్తారంబు గర్హ్యంబు గాదు దేశకాలప్రాప్తకంద మూలఫలాదికం బయినహరినైవేద్యంబున విధిచోదితప్రకారంబుగా శ్రద్ధ తోడఁ బాత్రంబునందుఁ బెట్టినయన్నంబు గామదం బయి యజ్ఞయఫలకారి యగు ధర్మతత్త్వవేది యైనవాఁడు శ్రాద్ధంబులందు మాంసప్రదానంబు సేయక భక్షింపక చరింపవలయుఁ గందమూలాదిదానంబున నయ్యెడిఫలంబు పశుహింస నంబున సంభవింపదు ప్రాణిహింస సేయక వర్ణించుటకంటె మిక్కిలి ధర్మంబు లేదు యజ్ఞవిదు లై నిష్కాము లయినప్రోడలు సౌహ్యకర్మంబులు విడిచి యాత్మజ్ఞానదీపంబులందుఁ గర్మమయంబు లయినయజ్ఞంబుల నాచరింతురు.

క. పశువులఁ బొరిగొని మఖములు, విశదములుగఁ జేయుబుధుని వీక్షించి తమ
విశసనము సేయునో యని, క్రమమఁ బెగ డొందు భూతగణము నరేంద్రా.

వ. అది గావున ధర్మవేది యయినవాఁడు దైవపాత్రంబు లయినకందమూలాది కంబులచేత నిత్యనైమిత్తికక్రియలఁ జేయ వలయు నిజధర్మబాధకం బయిన ధర్మంబును బరధర్మప్రేరితం బయినధర్మంబును నాభాసధర్మంబును భాషండ ధర్మంబును గపటధర్మంబును ధర్మజ్ఞుం డయినవాఁడు మానవలయు నైసర్గిక ధర్మంబు దురితశాంతిసమర్థం బగు నిర్ధనుండు ధర్మార్థంబు యాత్ర సేయుచు నైన ధనంబు గోర వలవదు జీవనోపాయంబునకు నిట్టట్టుఁ దిరుగక కార్పణ్యంబు లేక జీవించుచు మహాసర్పంబు తెఱంగున సంతోషంబున నాత్మారాముండై యెద్ది

యుం గోరక బ్రదికెడిసుగుణునికిం గలసుఖంబు గామలోభంబుల దశదిశలం బరిధావనంబుసేయువానికి సిద్ధింపదు పాదరక్షలు గలవానికి శర్కరాకంటకాదుల వలనభయంబు లేక మెలంగ నలవడుభంగిఁ గామంబులవలన నివృత్తి గలవానికి నెల్లకాలంబును భద్రం బగునుపస్థమునకును జిహ్వైశ్వర్యంబునకును బురుషుండు గృహపాలకశునకంబుకైవడి సంచరించుచు సంతుష్టి లేక చెడు సంతోషి గాని విపుర్నివిద్యాతపోవిభవయశంబులు నిరర్థకంబు లగు నింద్రియలోలత్వంబున విజ్ఞానంబు నశించు సకలభూలోకభోగంబులు భోగించియు దిగ్విజయంబు సేసియు బుభుక్షాపిపాసలవలనఁ గామపారంబును హింసవలనఁ గోధపారంబును జేరుట దుర్లభంబు సంకల్పవర్జనంబునఁ గామంబును గామవర్జనంబునఁ గోధంబును నర్థానర్థదర్శనంబున లోభంబును నద్వైతానుసంధానంబున భయంబును నాత్మానాత్మవివేకంబున శోకమోహంబులును సాత్త్వికసేవనంబున దంభంబును మానంబున యోగాంతరాయంబును శరీరవాంఛ లేమిని హింసయు హితాచరణంబున భూతజం బయినదుఃఖంబును సమాధిబలంబున దైవిక వ్యధయుఁ బ్రాణాయామాదికంబున మన్మధవ్యధయు సాత్త్వికాహారంబుల నిద్రయు సత్త్వగుణంబున రజస్తమంబులును నుపశమంబున సత్త్వంబును గురు భజనకుశలుఁ డై (శీలంబున) జయింపవలయు. 457

క. హరిమహిమ దనకుఁ జెప్పిన, గురువుఁ నరుఁ డనుచుఁ దలఁచి కుంఠితభక్తిం
దిరుగుపురుషుశ్రీమ మెల్లను, గరిశౌచముక్రియ నిరర్థకం బగు నధిపా. 458

ఉ. ఈవనజాతనేత్రుఁ బరమేశు మహత్తు బ్రధానపూరుషున్
దేవవరేణ్యు సజ్జనవిధేయు ననంతు బురాణయోగిసం
సేవితపాదపద్ము దమచిత్తములన్ నరుఁ డించు లోకులి
చ్చావిధిఁ జూచు చుండుదురు సన్మతి లేక నరేంద్రచంద్రమా. 459

వ. వినుము పడింద్రియంబులలోన నొకటియందుఁ దత్పరు లై యిచ్ఛాపూరణ విధానంబులఁ జరితార్థుల మైతి మనువారలు ధారణాభ్యాససమాధియోగంబుల సాధింప లేరు కృషిప్రముఖంబులు సంసారసాధనంబులు గాని మోక్షసాధనంబులు గావు కుటుంబసంగంబునఁ జిత్తవిక్షేపం బగుఁ జిత్తవిజయప్రయత్నంబున సన్న్యసించి సంగంబు వర్జించి మితం బయినభిక్షాన్నంబు భక్షించుచు శుద్ధవివిక్తసమప్రదేశంబున నొక్కరుండు నాసీనుం డై సుస్థిరత్వంబునఁ బ్రణవోచ్చారణంబు సేయుచు రేచకపూరకకుంభకంబులఁ బ్రాణాపానంబుల నిరోధించి కామహతం బయినచిత్తంబునఁ బరిభ్రమణంబు మాని కామవిసర్జనంబు సేసి మరలునంతకు నిజనాసాగ్రనిరీక్షణంబు సేయుచు నివ్విధంబున యోగాభ్యాసంబు సేయువానిచిత్తంబు గాఢరహితం బయినవహ్ని తెఱంగున శాంతిం జెందుఁ గామాదులచేత వేధింపంబడక పరిశాంతసమస్తవృత్తం బయినచిత్తంబు

బ్రహ్మసుఖనమ్మర్శనంబున లీనం బై మతియు నెగయ నేరదు. 460

మ. ధరణీదేవుఁడు సన్న్యసించి యతి యై ధర్మార్థకామంబులం
బరివర్జించి పునర్విలంబమునఁ దత్ప్రారంభ యూ నేని లో
భరతిం గ్రక్కినకూడు మంచి దనుచుఁ భక్షించి జీవించుదు
ర్నరుచందంబున హాస్యజీవనుఁ డగుఁ నానాప్రకారంబులన్. 461

క. మలమునఁ గ్రిమియును బడుక్రియ,నిలఁబడునొడలా త్మగాదుహేయం బనుచుం
దలఁతురు తజ్జులు వొగడుదు, రలసత నొడ లా త్మ యనుచు నష్టులిలేశా.

ఆ. వ్రతము మానఁ దగదువడుగుఁగుట్టనికిని,క్రియలుమానఁ దగదుగృహగతునికిఁ
దపసి కూర నుండఁ దగదు సన్న్యసికిఁ, గరుణితోడిపాత్తు దగదు తగదు.

సీ. రథము మే నెల్ల సారథి బుద్ధి యింద్రియ,గణము శుష్కములు పగ్గములు మనము
ప్రాణాదిదశవిధపవనంబు లిరుసు ధ,ర్మార్థ ర్మగతులు రథాంగకములు
బహుళతరం బైనబంధంబు చి త్తంబు, శబ్దాదికములు సంచారభూము
లభిమానసంయుతుం డయినజీవుఁడు రథి, ఘనతర ప్రణవంబు కార్ముకంబు

తే. శుద్ధజీవుండు బాణంబు శుభదమైన,బ్రహ్మ మంచితలక్ష్యంబు పరులు రాగ
భయమదద్వేషశోకలోభప్రమోహ, మానమత్సరముఖములు మానవేంద్ర.

న. ఇట్లు మనుష్యశరీరరూపం బయినరథంబు దనవశంబు సేసికొని మహాభాగవత చరణకమలసేవానిశితం బయినవిజ్ఞానఖడ్గంబు ధరియించి శ్రీమన్నారాయణకరుణావలోకనబలంబున రాగాదిశత్రునిర్మూలనంబు గావించి ప్రణవబాణాసనంబున శుద్ధజీవశరంబును సంధించి బ్రహ్మ మనియెడిగురియందుఁ బడవేసి యహంకార రథికుండు రథికత్వంబు మాని నిజానందంబున నుండ వలయు నట్టివిశేషంబు సంభవింపనిసమయంబున బహిర్ముఖంబు లయినయింద్రియషూటకంబులు బుద్ధి సారథిసహితంబు లై స్వాభిమానరథికునిప్రమత్తత్వంబు దెలిసి ప్రవృత్తిమార్గంబు నొందించి విషయశత్రుమధ్యంబునం గూల్చిన. 465

ఆ. విషయశత్రు లెల్ల విక్రాంతితోడ సా,రథిసమేతుఁ డయినరథికుఁ బట్టి
యుగ్రతిమిరమృత్యుయుత మగుసంసార,కూపమధ్యమందుఁ గూల్తు రధిప.

వ. వినుము వైదికకర్మంబు ప్రవృత్తంబును నివృత్తంబును నన రెండుదెఱంగు లయ్యె నందుఁ బ్రవృత్తంబునఁ బునరావర్తనంబును నివృత్తంబున మోక్షంబును సిద్ధించుఁ బ్రవృత్తకర్మంబులోన నిష్టాపూర్తంబు లన రెండుమార్గంబులు గల వందు హింసాద్రవ్యమయకామ్యరూపంబు లయినదర్శ పూర్ణమాస పశు సోమయాగ వైశ్వదేవ బలిహరణప్రముఖంబు లైనయాగాదికంబు లిష్టంబులు దేవతాలయ వన కూప తటాకప్రముఖంబులు పూర్తంబులు ప్రవృత్తకర్మంబున దేహంబు విడిచి దేహాంతరారంభంబు నొందుదేహి హృదయాగ్రంబు వెలుంగ వాని

తోడ నింద్రియంబులం గూడి భూతసూక్ష్మయుక్తుం డై ధూమదక్షిణాయన కృష్ణపక్ష రాత్రి దర్శంబులవలన సోమలోకంబుఁ జేరి భోగావసానంబున విలీన దేహుం డై వృష్టిద్వారంబునఁ గ్రమంబున నోషధిలతాన్నశుక్లరూపంబులం బ్రాపించి భూమియందు జన్మించు నిది పునర్భవరూపం బయినపితృమార్గంబు నివృత్తకర్మనిష్ఠుం డయినవాఁడు జ్ఞానదీప్తంబు లయినయింద్రియంబులందుఁ గ్రియాయజ్ఞంబుల యజించి యింద్రియంబుల దర్శనాదిసంకల్పమూలం బయిన మనంబునందు వికారయుక్తం బయినమనంబును వాక్కునందు విద్యావిలక్షణ యయినవాక్కును వర్ణసముదాయంబునందు వర్ణసముదాయంబును నకారాది స్వరత్రయాత్మకం బయినయోంకారంబునందు నోంకారంబును బిందువందు బిందువును నాదంబునందు నాదంబును బ్రాణంబునందుఁ బ్రాణంబును బ్రహ్మమందు నిలుప వలయును దేవమార్గం బయినయుత్తరాయణ శుక్లపక్ష దివా ప్రాహ్ణ పూర్ణిమా రాకలవలన సూర్యద్వారంబున బ్రహ్మలోకంబునందుఁ జేరి భోగావసానంబున స్థూలోపాధి యైనవిశ్వుం డై స్థూలంబును సూక్ష్మంబునందు లయించి సూక్ష్మోపాధి యైనతైజసుండై సూక్ష్మంబును కారణంబునందు లయించి కారణోపాధి యైనప్రాజ్ఞుం డై కారణంబును సాక్షిస్వరూపంబునందు లయించి తుర్యుండై సూక్ష్మలయంబునందు శుద్ధాత్ముండై యివ్విధంబున ముక్తుండగును.

ఆ. అమరనిర్మితంబు గా లై యొప్పుపితృదేవ,నరణు లెవ్వఁ డెఱుఁగు గా శాస్త్రదృష్టి
నట్టివాఁడు దేహి గా మై మోహమున నొందఁ, డతిశయించి బుద్ధి గా నవనినాథ.

వ. వినుము దేహాదులకుఁ గారణత్వంబున నాదియందును ననధిత్వంబున నంతమం దును గలుగుచు బహిరంగంబున భోగ్యంబును నంతరంగంబున భోక్తయుఁ బరంబు నపరంబును జ్ఞానంబును జ్ఞేయంబును వచనంబును వాచ్యమును నప్రకా శమును బ్రకాశంబును నైనవస్తువునకు వేఱొండు లేదు ప్రతిబింబాదికంబు వస్తు త్వంబునఁ జేసి వికల్పితంబై తలంపఁబడుభంగి నైంద్రియకంబై నసర్వంబును నర్థ త్వంబున వికల్పితం బయి తోఁచుం గాని పరమార్థంబు గాదు దేహాదికంబులు మిథ్యాత్మకంబులు వానికి హేతువు లయినక్షితిప్రముఖంబులకును మిథ్యా త్వం బగుట సిద్ధంబు పరమాత్మకు నవిద్యచేత నెంతదడవు వికల్పంబు దోఁచు నంతదడవును భ్రమంబునుం దోఁచు నవిద్యానివృత్తి యైన సర్వంబును మిథ్య యని శాస్త్రవిధినిషేధంబులు కలలోపల మేలు గన్న తెఱం గగు భావాద్వైతక్రియాద్వైతద్రవ్యాద్వైతంబులు మూఁడు గల వందుఁ బటతంతు న్యాయంబునఁ గార్యకారణంబులందు వస్త్వేకత్వాలోచనంబు సేసి వికల్పంబు లే దని భావించుట భావాద్వైతంబు మనోవాక్కాయకృతంబు లైనసర్వకర్మంబులను ఫలభేదంబు సేయక పరబ్రహ్మార్పణంబు సేయుట క్రియాద్వైతంబు పుత్రమిత్రకళత్రాదిసర్వప్రాణులకుం దనకును దేహంబునకుం

బంచభూతాత్మకత్వంబున భోక్త యొక్కం డనుపరమార్థత్వంబున నర్థకామం బులయెడ నైక్యదృష్టిఁ జేయుట ద్రవ్యాద్వైతంబు నేర్పున నాత్మతత్త్వానుభవం బున నద్వైతత్రయంబును విలోకించి వస్తుభేదబుద్ధియుఁ గర్మభేదబుద్ధియు స్వ కీయపరకీయబుద్ధియు స్వప్నంబులుగాఁ దలంచి ముని యైనవాఁడు మాన వలయు.

క. వాదములు వేయు నేటికి, వేదోక్తవిధిం జరించుఁవిబుధుఁడు గృహమం
దాదరమున నారాయణ, పాదంబులు గొలిచి ముక్తిఁపడమున కేఁగున్. 470

శా. భూపాలోత్తమ మీరు భక్తిగరిమఁసూర్చిక్ సరోజేక్షణ
శ్రీపాదాంబుజయుగ్మముక్ నియతు లై ఁసేవించి కాదే మహో
గ్రోపత్సంఘములోనఁ జిక్కక సమఁస్తాశాంతనిర్జేత లై
యే పారంగ మఖంబు సేసితివి దేఁవేంద్రప్రభావంబునన్. 471

—❁ నారదునిపూర్వజన్మవృత్తాంతము. ❁—

వ. వినుము పోయినమహాకల్పంబునందు గంధర్వులలోన నుపబర్హణుం డనుపేర గంధర్వుండ నైననేను సౌందర్యనూఢుర్యగాంభీర్యాదిగుణంబుల సుందరులకుఁ బ్రియుండ నై కోడించుచు నొక్కనాఁడు విశ్వసృష్ట లైనబ్రహ్మలు దేవసత్ర మనియెడియాగంబులోన నారాయణకథలు గానంబు సేయుకొఱకు సప్సరో జనులను గంధర్వులనుం జీరిన. 472

ఆ. క్రతువులోని కేఁగుఁగంధర్వగణముతోఁ, గలసి పోయి విష్ణుఁగాథ లచటఁ
గొన్ని పాడి సతులఁ గూడి మోహితుఁడ నై, తలఁగి చనితి నంత ఁధరణినాథ. 473

క. వారిజగంధులపొత్తున, వారిం గైకొనక తలఁగి ఁవచ్చిన బుద్ధిఁ
వా రెఱిఁగి శాప మిచ్చిరి, నారింపఁగ రానిరోషఁవశమున నధిపా. 474

ఆ. పంకజాక్షు నిచటఁ బొడక కామినీగణముఁ గూడి చనినఁకల్మషమున
జిహ్మకాంతి వగుచు ఁధరణీతలంబున, శూద్రజాతిసతికి ఁసుతుఁడ వగుము. 475

వ. అని యిట్లు విశ్వసృష్టలు శపించిన నొక్కబ్రాహ్మణదాసికిఁ బుత్రుండ నై జన్మిం చి యందు బ్రహ్మవాదు లయినపెద్దలకు శుశ్రూష సేసినభాగ్యంబున నిమ్మహా కల్పంబునందు బ్రహ్మపుత్రుండ నై జన్మించితి. 476

ఆ. కౌశలమున మోక్షఁగతికి గృహస్థుఁ డే,ధర్మ మాచరించి ఁతగిలి పోవు
నట్టిధర్మ మెల్ల ఁనతివిశదంబు గాఁ, బలుకబడియె నీకు ఁభవ్యచరిత. 477

మ. అఖిలాధారుఁ డజాదిదుర్లభుఁడు బ్రహ్మం బైనవిష్ణుండు నీ
మఖమం దర్చితుఁ డై నివాసగతుఁ డై ఁమత్స్యాకృతిఁ జేవ్యుఁ డై
సఖు యై చారకుఁ డై మనోదయితుఁ డై ఁసంబంధి యై మంత్రి యై
సుఖదుం డయ్యె భవన్మహామహిమ దాఁ ఁజోద్యంబు ధాత్రీశ్వరా. 478

వ. అని యిట్లు నారదుండు సెప్పినవృత్తాంతం బంతయు విని ధర్మనందనుండు ప్రేమ విహ్వలుం డై వాసుదేవునిం బూజించె వాసుదేవధర్మనందనులచేతఁ బూ

జితుం డై నారదమునియు దేవమార్గంబునం జనియె నని శుకయోగీంద్రుండు పాండవపౌత్రునకుం జెప్పె నని సూతుండు శౌనకాదులకుం జెప్పిన. 479

క. రాజీవసదృశలోచన, రాజీవభవాదిదేవరాజివినుత వి
భ్రాజితకీర్తిలతావృత, రాజీవభవాండభాండ రఘుకులతిలకా. 480

మాలిని. ధరణిదుహితృరంతా రా ధర్మమార్గానుగంతా
నిరుపమనయవంతా రా నిర్జరారాతిహంతా
గురుబుధసుఖకర్తా రా కుంభినీచక్రభర్తా
సురభయపరిహర్తా రా సూరిచేతోవిహర్తా. 481

గద్యము. ఇది శ్రీధరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రిపుత్రసహజపాండిత్య పోతనామాత్యప్రణీతం బయిన శ్రీమహాభాగవతం బనుమహాపురాణంబునందు ధర్మనందనునకు నారదుండు హిరణ్యాక్షహిరణ్యకశిపుల పూర్వజన్మవృత్తాంతంబు సెప్పుటయు హిరణ్యకశిపుదితిసంవాదంబును సుయజ్ఞోపాఖ్యానంబును యమసల్లాపంబును బ్రహ్మవరలాభగరిత్వం డైనహిరణ్యకశిపుచరిత్రంబును బ్రహ్లాదవిద్యాభ్యాసకథయును బ్రహ్లాదహిరణ్యకశిపులసంవాదంబును బ్రహ్లాదువచనంబు ప్రతిష్ఠింప హరి నరసింహరూపంబున నావిర్భవించి హిరణ్యకశిపుని సంహరించి ప్రహ్లాదునకు నభయం బిచ్చి నిఖలదేవతానివహప్రహ్లాదాదిస్తూయమానుం డై తిరోహితుం డగుటయుఁ ద్రిపురాసురవృత్తాంతంబును నీశ్వరుండు ద్రిపురంబుల దహించుటయు వర్ణాశ్రమధర్మవివరణంబును బ్రహ్లాదాజగరసంవాదంబును స్వధర్మప్రవర్తకుఁ డగుగృహస్థుండు ముక్తుం డగుమార్గంబు నారదుండు ధర్మజునకుఁ దెలుపుటయు నారదునిపూర్వజన్మవృత్తాంతంబును ననుకథలం గలసప్తమస్కంధము. 482

ఓం తత్స ద్బ్రహ్మార్పణ మస్తు.

శ్రీ ర స్తు.

శ్రీరామచన్ద్రాయ పరబ్రహ్మణే నమః.

శ్రీ మ దా ం ధ్ర మ హా భా గ వ త ము.

అ ష్ట మ స్క ం ధ ము.



మన్నామ పయోద
శ్యామ ధరాభల్లలామ జగదభిరామా
రామాజనకామ మహో
ద్దామ గుణస్తోమధామ నగశరధరామా. 1

వ. మహనీయగుణగరిష్ఠు లగునమ్మునిశ్రేష్ఠులకు నిఖలపురాణవ్యాఖ్యానవై ఖరీసమేతుం డైనసూతుం డి ట్లనియె నట్లు ప్రాయోపవిష్టుం డైనపరీక్షిన్నరేం ద్రుండు శుకయోగీం ద్రుం గనుంగొని. 2

క. వినఁబడియెను స్వాయంభువ, మనువంశము వర్ణధర్మనయమర్యాదలతో
మనుజులనుజులవేల్పుల, జననంబులు సృష్ట లెల్ల నగజని యించుటయున్. 3

ఉ. ఏమనుకాలమందు హరి నయాశ్వరుఁ డేటికి సంభవించె నే
మేమి యొనర్చె సమ్మనువు నలే రతఁ డేక్రియఁ జేయు చున్నవా
డేమి నటించు మీఁగ గత నమెయ్యది సజ్జను లైనవాగు ము
న్నే మని చెప్పి చుందురు మునీశ్వర నా కెటిఁగింపవే యనన్. 4

వ. అనిన శుకుం డి ట్లనియె. 5

క. ఈకల్పంబున మనువులు, ప్రాకటముగ నార్వు రైరి నపమలులుర్వరలో
లోకములజనులపుట్టువు, లాకథితము లయ్యె వరుస నఖిలము ను నృపా. 6

వ. ప్రథమమను వైనస్వాయంభువునకు నాకూతిదేవహూతు లనునిరువురుగూఁతులు గలరు వారికిఁ గ్రమంబునఁ గపిలయజ్ఞనామంబుల లోకంబులకు ధర్మజ్ఞాన బోధంబు సేయుకొఱకు హరి పుత్రత్వంబు నొందె నంకుఁ గపిలునిచరిత్రంబు మున్న చెప్పంబడియె యజ్ఞునిచరిత్రంబు నెప్పెద వినుము. 7

మ. శతరూపాపతి గామభోగవిరతిన్ నసంత్యక్తభూభారుఁ డై
సతియుం దానును1 గాన కేఁగి శతవర్షంబుల్ సునందానదిన్
వ్రతి యై యేకపదస్థుఁ డై నియతుఁడై నవాచంయమస్ఫూర్తితో
గతదోషుండు దపంబు సేసె భువనఖ్యాతంబుగా భూవరా. 8

---

1 వనంబు కేఁగి. 2 వాక్సంయమ.

వ. ఇట్లు తపంబు సేయుచు స్వాయంభువమనువు దనమనంబులోన. 9

సీ. సృష్టిచే నెవ్వఁడు గ 1చేతనపడ కుండు, సృష్టి యెవ్వనిచేఁత గ్రచే జనించు
జగములు నిద్రింప గ జాగరూకత నొంది, యెవ్వఁడు బ్రహ్మాండ గ మెఱుఁగుచుండు
నాత్మ కాధారంబు గ నఖిలంబు నెవ్వఁడే, నెవ్వనినిజధనం గ బింతవట్టుఁ
బొడగాన రా కుండఁ గ బొడగను నెవ్వఁడే, నెవ్వనిసృష్టికి గ నెదురు లేదు

ఆ. జననవృద్ధివిలయ గ్రసంగతిఁ జెందక, యెవ్వఁ డెడమ కుండు గ నెల్ల యెడలఁ
సన్మహత్త్వతత్త్వ గ్రసంజ్ఞ నెవ్వఁడు దాన, విశ్వరూపుఁ డనగ గ విస్తరిల్లు. 10

వ. అని మతియు నిరహంకృతుండును నిర్గతబుద్ధుండును నిరాశయుఁ బరిపూర్ణుండును ననన్యప్రేరితుండును నృశిఖోపరుండును నిజమార్గసంస్థితుండును నిఖిలధర్మ భావనుండును నైనపరమేశ్వరునకు నమస్కరించెఁ దని యుపనిషత్పర్థంబులు పలుకు చున్నమనువుం గనుంగొని. 11

క. రక్కసులు దినఁగఁ గడఁగిన, వెక్కసముగ యజ్ఞనామ గ్రవిష్ణుఁ నారిం
జక్కడిచెఁ జక్రధారల, మిక్కుటముగ వేల్పు లెల్ల గ మే లని పొగడన్. 12

వ. ఇది ప్రథమమన్వంతరం బింక ద్వితీయమన్వంతరంబు వినుము. 13

సీ. స్వారోచిషుం డన గ సప్తార్చిబిడ్డఁడు, మనువు నానికి నాద్య గ్రమత్సుఁ పేణ
రోచిష్మదాదు లా గ్రరూఢపుత్రులు ధాత్రి, నేలిరి రోచనుఁ గ డింద్రుఁ డయ్యె
నధికులు తుషితాదు గ్రలమరు ఋజ్వాద్యంబ,ముఖ్యులాఢ్యులు సప్త గ్రమునులు నాఁడు
వేదశిరుం డను గ్రవిప్రునిదయితకుఁ, దుషితకుఁ బుత్రుఁ డై గ తోయజాక్షుఁ

ఆ. డవతరించెను విభుఁ గ డన నశీత్యష్టస, హస్రమునులు సధికు గ లయినవానిఁ
ఘను లనుగ్రహింపఁ గ గామారక బ్రహ్మ,చారియగుచు నతఁడు గ సలిపెన్రతము.

వ. తదనంతరంబ. 15

సీ. మనువుమూఁడవవాఁడు గ్రమనుజేంద్రయుత్తముం,డనఁ బ్రియవ్రతునకు గ్రనాత్మజుండు
పాలించె నిల యెల్లఁ గ బవనసృంజయయజ్ఞ,హోత్రాను లాతనిగ్రపుత్రు లధిక
గుణులు వసిష్ఠుని గ్రకొడుకులు ప్రమధాదు, లైరి సప్తర్షులు గ నమరవిభుఁడు
సత్యజిత్తనువాఁడు గ సత్యభద్రాద్యులు, సురలు ధర్మునికిని గ సూనృతకును

అ. బుట్టి సత్యనియతిఁ గ బురుషోత్తముఁడు సత్య,సేనుఁ డనఁగ దుష్ట గ్రశీలయుతుల
దనుజయక్షపతుల గ దండించె సత్యజి, న్మిత్రుఁ డగుచు జగము గ మే లనంగ.

—❁గజేంద్రమోక్షణకథాప్రారంభము.❁—

వ. చతుర్థమనువుకాల(ప్రసంగ)ంబు వివరించెఁ. 17

సీ. మానవాధీశ్వర గ్రమనువు నాలవవాఁడు, తామసుం డనఁగ ను గ్రత్తమునిభాగిత
పృథివీపతులు కేతు గ్రవృషనరఖ్యాత్యాదు, లతనిపుత్రులు పద్దు గ్రరధికబలులు
సత్యకహరివీర గ్రసంజ్ఞులు వేల్పులు, త్రిశిఖనామముఁ డాఁడు గ దేవవిభుఁడు

1 చేపడకుండును.

మునులుజ్యోతిరోవ్యమ్ముఖ్యులుహరివుట్టె,హరిమేధునకుఁబ్రీతిహరిణియందు.

ఆ. గ్రాహబద్ధుఁడయినగజరాజు విడిపించి, ప్రాణభయమువలనఁ బాపి కాచె
హరి దయాసముద్రుఁ డఖిలలోకేశ్వరుఁ,డనిన శుకునిఁ జూచి యవనివిభుఁడు.

క. నీరాటవాటములకుఁ, బోరాటం బెట్లు గలిగెఁ బురుషోత్తముచే
నారాట మెట్లు మానెను, ఘోరాటవిలోనిభద్రకుంజరమునకున్. 19

క. మునినాథ యీకథాస్థితి, వినిపింపుము వినఁగ నాకు వేడుక వుట్టెన్
వినియెడఁ గర్ణేంద్రియముల, పెనుఁబండువు సేయ మనముఁ బ్రీతిం బొందన్. 20

క. ఏకథలయందుఁ బుణ్యశ్లోకుఁడు హరి సెప్పఁబడును సూరిజనముచే
నాకథలు పుణ్యకథ లని, యాకర్ణింపుదురు పెద్ద లతిహర్షమునన్. 21

వ. ఇవ్విధంబునఁ బ్రాయోపవిష్టుం డైనపరీక్షిన్నరేంద్రుండు బాదరాయణి నడిగె నని చెప్పి సభాసదు లయినమునుల నవలోకించి సూతుండు పరమహర్షమే తుం డై చెప్పె నట్లు శుకుండు రాజున కిట్లనియె. 22

సీ. రాజేంద్ర విను సుధారాశిలో నొకపర్వతము త్రికూటం బనఁ దనరుచుండు
యోజనాయుత మగునున్నతత్వంబును, సంతియవెడలుపు నతిశయిల్లుఁ
గాంచనాయస్సారకలధౌతమయము లై, మూఁడుశృంగంబులుమొనసియుండుఁ
గటశృంగబహురత్నధాతుచిత్రితము లై, దిశలు భూనభములుఁ దేజరిల్లు

తే. భూరిభూజలతాకుంజపుంజములును, మోసిపఱి పెంచు సెలయేటిమెత్తములును
మరగితిరిగెడుదివ్యవిమానములును, జఱులఁ గ్రీడించుకిన్నరచయముఁ గలిగి.

వ. అది మఱియును మాతులుంగ లవంగ లుంగ చూత కేతకీ భల్లాత కాస్రోతక సరళ పనస బదరీ వకుళ వంజుళ వట కుటజ కుంద కురవక కురంటక కోవిదార ఖర్జూర నారికేళ సిందువార చందన పించుమంద మందార జంబూ జంబీర మాధవీ మధూక తాల తక్కోల తమాల హింతాల రసాల సాల ప్రియాళ బిల్వామలక క్రముక కదంబ కరవీర కదళీ కసిత కాంచన కందరాళ శిరీష శింశుపాశోక పలాశ నాగ పున్నాగ చంపక శతపత్త్రి మరువక మల్లికామతిల్లికా ప్రముఖనిరంతరవసంతసమయసౌభాగ్యసంపన్నంకురిత। పల్లవిత కోరకిత కుసుమిత ఫలితలలితవిటపవిటపీపరిరున్నివహాలంకృతంబును। మణివాలుకానేకవిమలపులిన తరంగిణీసంగతవిచిత్ర(విస్రమ)లతామహోద్యానశుకపికనికరనిశితసమంచితచం చూపుటనిర్దళితశాఖిశాఖాంతర పరిపక్వఫలరంధ్రప్రవర్షితరసప్రవాహ బహుళం బును। గనకమయసలిలకాసారకాంచనకుముదకహ్లారకమలపరిమళమిళితకబళా హారసంతతాంగీకారభారపరిశ్రాంతకాంతాసమాలింగితకుమార మత్తమధుకర విటసముదయసమీపసంచారసముదంచిత శకుంత కలహంస సారండవ జల కుక్కుట చక్రవాక బక బలాక కోయష్టికముఖరజలవిహంగపరవివిధకోలా హలబధిరీభూతభూనభోంతరాళంబును।గుహినకరకాంతమరకత కమలరాగ వజ్ర

వైడూర్య (నీలగోమేధిక పుష్యరాగ మనోహర)కనక కలధౌతమయమూనేకశిఖర తటదరీవిహారమాణ విద్యాధర విబుధ సిద్ధ చారణ గరుడ గంధర్వ కిన్నర కింపురుషమిథునసంతతసరససల్లాపసంగీత ప్రసంగమంగళాయతనంబును గంధగజ గవయ గండభేరుండ ఖడ్గికంరీరవ శరభ శార్దూల శశ చమర శల్య భల్ల సారంగ సాలావృక వరాహ మహిష మర్కట మహోరగ మార్జాలాదినిఖిలమృగ నాథసమూహ సమరసన్నాహసంరంభసంచకితశరణాగతశమకింకరంబు నై యొప్పునప్పర్వతసమీపంబునందు. 24

క. భిల్లీ భిల్ల లులాయక, భల్లుక ఫణి ఖడ్గి గవయ కేవలిముఖ చమరీ
ఝిల్లీ హరి శరభక కిటి, మల్లాద్భుత కాక ఘూక క్రమయ మగునడవిన్. 25

శా. అన్యాలోకనభీకరంబులు వితాకీర్ణానేకపానికముల్
వన్యేభంబులు గొన్ని మత్తతను లై కేవల్యావిహారాగతో
దన్యత్వంబున భూరిభూధరదరీద్వారంబులం దుండి సౌ
జన్యక్రీడల నీరుగాలి పడి కాకాసారావగాహార్హ మై. 26

ఆ. అంధకారి మెల్ల కేనద్రిగుహాంతర,వీథులందుఁ బగలు కేవెఱచి డాఁగి
యెడరు వెచి సంధ్యకేనినుఁగు వృద్ధతనున్న,వెడలెనన్‌గ గుహలుకేవెడలెఁగనులు.

క. తలఁగవు కొండల కైనను, మలఁగవు సింగముల కైన కేమార్కొనుకడిమిం
గలఁగవు పిడుగుల కైనను, నిల బలసంపన్నవృత్తి కేనేనుఁగున్నల్. 28

సీ. పులుమొత్తంబులుకేపొదరింట్లలోఁదూఱు, ఘోరభల్లూకముల్ కేగుహలుసొచ్చు
భూదారములు నేలకేబొఱియలలో డాఁగు, హరిదంతముల కేఁగుకేహరిణచయము
మడువులఁజొరబాఱుక్రమహిషసంఘంబులు,గండశైలంబుల కేఁగుకేహరిణచయము
వల్మీకములు సొచ్చు కేవనభుజంగంబులు, నీలకంఠంబులు కేనింగి కెగయు

తే. వెఱచి చమరీమృగంబులు కేవిసరు వాల, చామరంబుల విహరణక్లేశమువాయ
భయదపరిహేల విహరించు కేభద్రకరుల, గాలి వాటీనమాత్రాన కేజాలిఁ బొంది.

క. మదగజదానామోదము, గదలనితమకములఁ దావి కేకడుపులు నిండం
బొదలుచుఁ దుమ్మెదకొదమల, కదుపులు[1] జుంజు మ్మటంచు కేగానము సేసెన్. 30

క. తేఁటి యొకటి యొరు ప్రియకును, మాటికిమాటికిని నాగకేమదజలగంధం
బేటి కని తన్నుఁ బొందెడి, బోటికి నందిచ్చు నిండుకేబోటుఁదనమునన్. 31

క. అంగీకృతరంగన్మా, తంగీమదగంధ మగుచుఁ కేదగ్గయు వేడ్కన్
సంగీతవిశేషంబుల, భృంగీగణ మొప్పె వ్రాను కేపెట్టిడిమాడ్కిన్. 32

క. వల్లభలు వాఁకి మునుపడ, వల్లభ మని ముసరి రేని కేవారణదానం
బొల్లక మధుకరవల్లభు, లుల్లంబులఁ బొంది రెల్ల కేయుల్లాసంబుల్. 33

వ. అప్పుడు. 34

---

1 రుం రు మ్మటంచు.

మ. కలభంబుల్ సెరలాడుఁ బల్వలము లాఘ్రాణించి మట్టాడుచుఁ
ఫలభూజంబులు రాయుచుం జివురుజొంపంబుల్ వడిఁ మేయుచుం
బులులం గాఁచెనుపోతులఁ మృగములం బోసీక శిక్షించుచుం
గొలఁకుల్ సొచ్చి కలంచుచుఁ గిరులపైఁ గొబ్బిళ్లు గోరాడుచున్. 35

క. తుండంబుల మదజలవృత, గండంబులఁ గుంభములను ఘట్టన సేయం
గొండలు దలక్రిందై పడు, బెండుపడుఁ దిశలు సూచి బెగడుఁ జగముల్.

క. ఎక్కడఁ జూచిన లెక్కకు, నెక్కువ యై యడవి నడచు నిభయూథములో
నొక్కకరినాథుఁ డెడ తెగి, చిక్కె నొకక రేఁగికోటి సేవింపంగన్. 37

వ. ఇట్లు వెనుక ముందట నడుమ నుభయపార్శ్వంబులఁ దృషార్దితంబు లై యగు
గుందెంచునేనుంగుగములం గానక తెఱంగు తప్పి తొలంగుడుపడి యాశ్వరా
యత్తం బైనచిత్తంబు సంవిత్తంబు గా కుండుటంజేసి తానును దనకరేఁగినము
దయంబును నొక్కతెఱు వై పోవుచు. 38

సీ. పల్వలంబుల లేతగ్రచ్చిక మచ్చికఁ, జెలుల కందిచ్చు నగ్రచ్చికము లేక
నివురుజొంపములఁగ్రొవ్వెలయుపూఁగొమ్మలఁ, గ్రాణవల్లభలకుఁ బాలువెట్టు
ఘనదానశీతలగ్రకర్ణతాళంబుల, నయితలచెమ టార్చుఁ గదనువు లరసి
మృదుపుగాఁ గొమ్మలగ్రమెల్లన గళములు, నివురుచుఁ బ్రియలతోఁ నెఱపువలపు

తే. పెఱుఁదుచక్కట్ల డగ్గఱిగ్రప్రేమతోడ, డాసి మూర్కొనిదివికిఁ దొంగడంబుసాఁచు
వెద వివేకించుఁ గ్రీడించుగ్రవిశ్రమించు, మత్తమాతంగమల్లంబుగ్రమహిమతోడ.

సీ. తనకుంభములపూర్ణగ్రతకు డిగ్గి యువతుల, కుచములు పయ్యెదగ్రకొంగు లీఁగఁ
దనయానగంభీరగ్రతకుఁ జాల కబలల, యానంబు లండెల గ్రనడగొనఁగఁ
దనకరశీగ్రి గని గ్ర తలఁకి బాలలచిఱు, దొడలు మేఖలదీ ప్తిఁ గ్రదోడు పిలువఁ
దనదంతరుచి కోడి గ్ర తెనుఁబులనగవులు, ముఖచంద్రదీప్తుల గ్రముసుఁగు దిగువఁ

తే. దనదులావణ్యరూపంబు గ్రదలఁచి చూడ, నంజనా భ్రముకపిలాదిగ్రహరిదిభేంద్ర
దయితలండఱుఁదనవెంటఁగ్రదగిలినడవఁ, గుంభివిభుఁడొప్పె నోప్పులగ్రకుప్పవోలె.

వ. మఱియు నానాగహనవిహరణమహిమతో మదగజేంద్రంబు మార్గంబుఁ దప్పి
పెపాసాపరాయత్తచిత్తంబున మత్తకరేణువులమొత్తంబునుం దానునుం జనిచని.

మ. అట కాంచెం గరిణీవిభుండు నవపుల్లాంభోజకహ్లారముల్
నటదిందీవరవారముం గమరమీనగ్రాహదుర్వారముల్
వట హింతాల రసాల సాల సుమనోగ్రవల్లీకుటీరంబుం
జటులోద్ధూతమరాళచక్రబకసంగ్రచారంబుఁ గాసారమున్. 42

వ. ఇట్లనన్యపురుషసంచారం బై నిష్కళంకం బై నయప్పంకజాకరంబుఁ బొడగని.

---

1 'సెలపు గఱపు' అ. ప్ర.

వైడూర్య (నీలగోమేధిక పుష్యరాగ మనోహర)కనక కలధౌతమయనూనేకశిఖర తటదరీవిహారమాణ విద్యాధర విబుధ సిద్ధ చారణ గరుడ గంధర్వ కిన్నర కింపురుషమిథునసంతతసరససల్లాపసంగీతప్రసంగమంగళాయతనంబును గంధగజ గవయ గండభేరుండ ఖడ్గికంరీరవ శరభ శార్దూల శశ చమర శల్య భల్ల సారంగ సాలావృక వరాహ మహిష మర్కట మహోరగ మార్జాలాదినిఖిలమృగ నాథసమూహ సమరసన్నాహసంరంభసంచకితశరణాగతశమనకింకరంబు నై యొప్పునప్పర్వతసమీపంబునందు. 24

క. భిల్లీ భిల్ల లులాయక, భల్లుక ఫణి ఖడ్గ గవయ కవలిముఖ చమరీ
ఝిల్లీ హరి శరభక కిటి, మల్లాద్భుత కాక ఘూక క్రమయ మగుసడవిన్. 25

శా. అన్యాలోకనభీకరంబులు ఎతాశాసేకపానికముల్
వన్యేభంబులు గొన్ని మత్తతను లై కవిజ్యావిహారాగతో
దన్యత్వంబున భూరిభూధరదరీద్వారంబులం దుండి సౌ
జన్యక్రీడల నీసుగాలి పడి కాసారావగాహార్థి మై. 26

ఆ. అంధకారి మెల్ల కద్రిగుహాంతర,వీథులందుఁ బగలు కవెఱచి డాఁగి
యెడరు వెచి సంధ్యకనినుఁదు వృద్ధతనున్న,వెడలెననఁగ గుహలుకవెడలెఁగతలు. 27

క. తలఁగవు కొండల కైనను, మలఁగవు సింగముల కైన కమాంద్యానుకడిమిం
గలఁగవు పిడుగుల కైనను, నిల బలసంపన్నవృత్తి కనేనుఁగుగున్నల్. 28

సీ. పులులమొత్తంబులుకపొదరిండ్లలోఁదూఱు, ఘోరభల్లూకముల్కగుహలుసొచ్చు
భూదారములు నేలకబొఱియలలో డాఁగు, హరిదంతములకేఁగుకహరిణచయము
మడువులఁజొరబొఱ్ఱుమహిషసంఘంబులు,గండశైలంబులకేఁగుకహరిణచయము
వల్మీకములు సొచ్చు కవనభుజంగంబులు, నీలకంఠంబులు కనింగి కెగయు

తే. వెఱచి చమరీమృగంబులు కవిసరి వాల, చామరంబుల విహరణకశ్రమముపాయ
భయదపరిపేల విహరించు కభద్రకరుల, గాలి వాతినమాత్రాన కజాలిఁ బొంది. 29

క. మదగజదానామోదము, గదలనితమకములఁ దావి కకడుపులు నిండం
బొదలుచుఁ దుమ్మెదకొదమల, కదుపులు[1] జుంజు మ్మటంచు కగానము సేసెన్. 30

క. తేటి యొకటి యొరుప్రియకును, మాటికిమాటికిని నాగమదజలగంధం
బేటి కని తన్నుఁ బొందెడి, బోటికి నందిచ్చు నిండుకబోటుఁదనమునన్. 31

క. అంగీకృతరంగన్మా, తంగీమదగంధ మగుచుఁ కదర్దయు వేడ్కన్
నంగీతవిశేషంబుల, భృంగీగణ మొప్పె వ్రాను కపెల్చిడిమాడ్కిన్. 32

క. వల్లభలు వాఱి మునుపడ, వల్లభ మని ముసరి రేని కవారణదానం
బొల్లక మధుకరవల్లభు, లుల్లంబులఁ బొంది రెల్ల కయుల్లాసంబుల్. 33

వ. అప్పుడు. 34

---

1 ఝుం ఝు మ్మటంచు.

మ. కలభంబుల్ సెరలాడుఁ బల్వలము లాఘ్రాణించి మట్టాడుచుఁ
ఫలభూజంబులు రాయుచుం జివురుజొంపంబుల్ వడిఁ మేయుచుం
బులులం గాఁచెనుపోతులఁ మృగములం బోనీక శిక్షించుచుం
గొలఁకుల్ సొచ్చి కలంచుచుఁ గిరులపై గొబ్బిళ్లు గోరాడుచున్. 35

క. తుండంబుల మదజలవృత, గండంబులఁ గుంభములను ఘట్టన సేయం
గొండలు దలక్రిందై పడు, బెండుపడుఁ దిశలు సూచి బెగడుఁ జగముల్.

క. ఎక్కడఁ జూచిన లెక్కకు, నెక్కువ యై యడవి నడచు నిభయూథములో
నొక్కకరినాథుఁ డెడఁ తెగి, చిక్కె నొకక రేఁగికోటి సేవింపంగన్. 37

వ. ఇట్లు వెనుక ముందట నడుమ నుభయపార్శ్వంబులఁ దృషార్దితంబు లై యగు
గుదెంచునేనుంగుగములం గానక తెఱంగు తప్పి తొలంగుడుపడి యాశ్వరా
యత్తం బైనచిత్తంబు సంవిత్తంబు గా కుండుటంజేసి తానును దనక రేఁగినము
దయంబును నొక్కఁ తెరు వై పోవుచు. 38

సీ. పల్వలంబుల లేతఱపచ్చిక మచ్చికఁ, జెలుల కందిచ్చు నఱచ్చికము లేక
నివురుజొంపములఁగ్రొవ్వెలయుపూఁగొమ్మలఁ, గ్రాణవల్లభలకుఁ బాలువెట్టు
ఘనదానశీతలకర్ణతాళంబుల, నయితలచెమ టార్చుఁ దనువు లరసి
మృదువుగాఁ గొమ్మలమెల్లన గళములు, నివురుచుఁ బ్రియలతోఁ నెఱపువలపు

తే. పెఱుఁదుచక్కట్ల డగ్గఱిప్రేమతోడ, డాసి మూర్కొనిదివికిఁ దొంకడంబుసాఁచు
వెది వివేకించుఁ గ్రీడించువిశ్రమించు, మత్తమాతంగమల్లంబుమహిమతోడ.

సీ. తనకుంభములపూర్ణతకు డిగ్గి యువతుల, కుచములు పయ్యదకొంగు లీఁగఁ
దనయానగంభీరతకుఁ జాల కబలల,యానంబు లండెల నడగొనఁగఁ
దనకరశ్రీఁ గని తలఁకి బాలలచిఱు, దొడలు మేఖలదీప్తిఁ దోడు పిలువఁ
దనదంతరుచి కోడి తనుగులనగవులు, ముఖచంద్రదీప్తుల ముసుఁగు దిగువఁ

తే. దనదులావణ్యరూపంబు దలఁచి చూడ, నంజనాభ్రమకపిలాదిహరిదిభేంద్ర
దయితలండఱుఁదనవెంటఁదగిలిసడవఁ, గుంభివిభుఁడొప్పె నోప్పులకుప్పవోలె.

వ. మఱియు నానాగహనవిహరణమహిమతో మదగజేంద్రంబు మార్గంబుఁ దప్పి
పసాసారాయత్తచిత్తంబున మత్తకరేణువులమొత్తంబునుం దానునుం జనిచని.

మ. అట కాంచెం గరిణీవిభుండు నవపుల్లాంభోజకహ్లారముల్
నటదిందీవరవారముం గమరమీనగ్రాహదుర్వారముల్
వట హింతాల రసాల సాల సుమనోవల్లీకుటీరంబులం
జటులోద్ధూతమరాళచక్రబకసంచారంబుఁ గాసారమున్. 42

వ. ఇట్లనన్యపురుషసంచారం బై నిష్కళంకం బై నయప్పంకజాకరంబుఁ బొడగని.

---

1 'సెలఱు గఱపు' అ. ప్ర.

సీ. తోయజగంధంబు గ్రోగిచల్లని, మెల్లనిగాడ్పుల గ్రమేను లలరఁ
గమలనాళాహారగ్రవిమలవాక్కాలహంస, రవములు సెవులపండువులు సేయ
ఫుల్లదిందీవరాంగ్రభోగమహామోదంబు, ఘ్రాణరంధ్రంబుల గ్రగారవింప
నిర్మలకల్లోలగ్రనిర్గతాసారంబు, వదనగహ్వరములగ్రవాడు దేర్పఁ
తే. ద్విజగడభినవసౌభాగ్యగ్రదీప్త మైన, విభవ మాత్మణములకును గ్రవిందుసేయ
నరిగిపంచేంద్రియవ్యవగ్రహారములను, మఱచిమ త్తేభయూథంబుగ్రమడుఁగుసొచ్చె.
క. తుండంబులఁ బూరించుచు, గండంబులఁ జల్లుకొనుచు గ్రగళిగళిరవముల్
మెండుకొన వలుఁదకడుపులు, నిండఁగ వేదండకోటి గ్రనిటిం ద్రావెన్. 45
వ. అప్పుడు. 46
మ. ఇభలోకేంద్రుఁడు హస్తరంధ్రముల నిగ్రరెక్కించి పూరించిచం
డభమార్గంబున కెత్తి నిక్కివడి నుగ్రడ్డాడించి పింజింప నా
రభటిఁ నీరములోనఁ బెల్లగసి నగ్రక్రగ్రాహాపారీనముల్
నభమం దాడెడుమీనకర్కటముల గ్రన్బట్టి సురల్ మాగ్రన్పడెన్. 47
వ. మఱియు నగ్గజేంద్రంబు నిరర్గళవిహారంబున. 48
సీ. కరిణీకరగ్రోష్మితగ్రకంకణచ్ఛటఁ దోఁగి, సెలయేటినీలాద్రిగ్రచెలువుఁ దగడు
హస్తినీహస్తవిగ్రన్యస్తపద్మంబుల, వేయిగన్నులవానిగ్రవెరవు సూపుఁ
గలభీసముత్కీర్ణగ్రకస్తూరరజమునఁ, గనకాచలేంద్రంబు గ్రఘనతఁ దాల్చుఁ
గుంజరీపరిచితగ్రకుముదకాండంబుల, ఫణిరాజమండనగ్రప్రభ వహించు
ఆ. మదకరేణుముక్తగ్రమౌక్తికశుక్తుల, మెఱుఁగుమొగిలుతోడ గ్రమేలమాడు
నెదురు లేనిగరిమ గ్రనిభరాజమల్లంబు, వనజగేహకేళి గ్రవ్రాలుసపుడు. 49
వ. మఱియు నాసరోవరలక్ష్మి మదగజేంద్రవివిధవిహారవ్యాకులితనూతనసలక్ష్మీవిభవ
యై యనంగవిద్యానిరూఢపల్లవప్రబంధపరికంపిత శరీరాలంకార యగుకుసుమ
కోమలియనుంబోలె వ్యాకీర్ణచికురమత్తమధుకరనికరయు విగతరసవదసకమల
యు నిజస్థానచలితకుచరథాంగయుగళియు లంపటితజఘనపులినతలయు నై
యుండె నంత. 50
సీ. భుగభుగాయితభూరిగ్రబుద్బుదచ్ఛటలతోఁ, గదలుచో దివికి భంగ్రగంబు లెగయ
భువనభయంకరగ్రపూత్కారరవమున, ఘోరనక్రగ్రాహగ్రకోటి జెగడ
వాలవిక్షేపదుగ్రర్వారఝంఝానిల, వశమున ఘుమఘుమాగ్రవర్త మడరఁ
గల్లోలజాలసంగ్రఘట్టనంబులఁ దటీ, తరు లమూలంబు లై గ్రధరణిఁ గూల
తే. సరసిలోనుండి పొడగని గ్రసంభగ్రమించి, యుదరి కుప్పించి లంఘించిగ్రహుంకరించి
భానుఁ గబళించి పట్టుస్వగ్రర్భానుపగిది, నొక్కమకరేంద్రుఁ డిభరాజుగ్రనొడిసిపట్టె.
క. వడిఁ దప్పించి కరీంద్రుఁడు, నిడుదకరం బెత్తి వ్రేయ గ్రనీరాటంబుం
బొడ వడఁగినట్లు జలములఁ, బడి కడువడిఁ బట్టెఁ బూర్వగ్రపదయుగళంబున్. 52

చ. పదములఁ బట్టినం దలఁకుఁగ్రి బా టొకయింతయు లేక శూరతఁ
మదగజవల్లభుండు ధృతిగ్రిమంతుఁడు దంతయుగాంతఘట్టనం
జెదరఁగ జిమ్మె నమ్మకరిగ్రిచిప్పలు పాదులు దప్ప నొ ప్పుఱ
వదలి జలగ్రహంబు కరిగ్రివాలమూమూలముఁ జీరెఁ గోఱలన్, 53

క. కరిఁ దిగుచు మకరి సరసికిఁ, గరిదరికిని మకరిఁ దిగుచుఁ గ్రిగరకరి బెరయుం
గరికి మకరి మకరికిఁ గరి, భర మనుచును నతలకుతలగ్రిభటు లరుదుపడన్. 54

వ. ఇట్లు కరిమకరంబులు రెండును నొండొండ సముద్దడదండంబు లై తలపడి నిఖిలలోకాలోకనభీకరంబు లై యన్యోన్యవిజయశ్రీవశీకరంబు లై సంక్షోభిత కమలాకరంబు లై హరిహరియును గిరిగిరియునుం దాఁకి పిఱుతివియక పెనంగు పెఱుంగున నీరాటం బయినపోరాటంబునం బట్టుచు వెలికి లోనికిం దిగుచుచుఁ గొలంకు గలంకం బొందఁ గడువడి నిట్టట్టుఁబడి తడఁబడి బుడబుడానుకారంబు లై బుగులుబుగుల్లనుచప్పళ్లతో నురువులు గట్టుచు జలంబు లుప్పరంబెగయం జప్పరించుచుఁ దప్పక వదనగహ్వారంబుల నప్పళించుచు నిశితనితాంతదురంతదంత కుంతంబుల నింతింతలుతునియ లయి నప్పళింబునం బునుకచిప్పలు గుమిళ్లుదప్పి ర క్తంబులు గ్రమ్మ్ను దేర హుమ్మని యెక్కుమ్మడిం జిమ్ముచు నితరేతరసమాకర్ష ణంబులం గదలక పదంబులమొదలిపట్టు వదలక కుదు రై వర్తించుచుఁ బరి భ్రమణవేగంబున జలంబులఁ దిరుగుచు మకరకమఠకర్కటగండకమండూకాది సలిలనిలయంబులప్రాణంబులు క్షీణంబులుగా నొండొంటిం [3]దాఁకురభసంబున నిక్కలువడ మ్రక్కఁ గ్రొక్కుచు మెంకుచెడి బెండుపడి నాఁచుగుల్లసిప్పతండం బులఁ బరస్పరతాడనంబులకు నడ్డంబుగా నొడ్డుచు నోలమూస గొనక గెలుపుఁ దలంపులు బెట్టిదంబు లై రెట్టింప నహోరాత్రంబులుంబోలెఁ గ్రమక్రమ విజృంభమాణంబు లై బహుకాలకలహవిహారంబు లై నిర్గతనిద్రాహారంబు లై యవక్రపరాక్రమఘోరంబు లై పోరు చున్నసమయంబున. 55

క. జవమును జలమును బలమును, వివిధములు గఁ బోరుకరటి గ్రివీరతకు భువిఁ
దివి మకరమీనకర్కట, నివహము లొక్కటన మిత్రగ్రినిలయముఁ బొందెన్. 56

శా. ఆటోపంబునఁ జిమ్ము. మ్మొగల వగ్రిజ్రాభీలదంతంబులం
దాటించుఁ మెడఁ గట్టి బిట్టు హరిదోగ్రిర్దండాభశుండాహతిఁ
నీటఁ మాటికి మాటికిం దిగువఁగా గ్రినీరాటము న్నీటిపో
రాట [4]నోటమిపాటుఁ జూపుట కరగ్రిణ్యాటంబు వాచాట మై. 57

వ. అప్పుడు. 58

ఆ. మకరితోడఁ బోరు గ్రిమాతంగవిభుని నొ, క్కరుని డించి పోవఁ గ్రిగాళ్లు రాక
శిరి చూచుచుండెఁ గ్రిగుంజరీయూథంబు,మగలు దగులుగాఁ గ్రిమగువలకును.

---

1 గోరుల, 2 మనఁగా నతలకుతలపతు లరుదుపడన్. 3 దాఁకుచు. 4 ంబోటమిపాటు.

వ. అంత. 60

ఆ. జీవనంబుదనకు గ్ జీవనం బై యుంట, నలవుఁ జలము నంత గ్ కంత కొక్కి-
మకర మొప్పె డస్సె గ్ మ త్తేభమల్లంబు, బహుళపటుశీతగ్ భానుపగిది. 61

మ. ఉఱుకుం గుంభయుగంబుపై హరిక్రియ గ్ హు మ్మంచుఁ బాదంబులన్
1 నెఱయుం గంరము వెన్ను దన్ను నెగయు గ్ న్లోలాగతిన్ వాలముం
జఱుచున్ నుగ్గు గఁ దాకు ముంచు మునుఁగున్ గ్ శల్యంబులున్ దంతముల్
విఱుగ వే గ్ యుచుఁ బొంచి పొంచి కదియు గ్ వేదండయూథోత్తమున్. 62

మ. పొడగానంబడ కుండ డాఁగు వెలికిం గ్ 2బోవంగఁ దా నడ్డ మై
పొడిసూపుం జరణంబులఁ బెనఁగొనుం గ్ బోరాక రారాక బె
గ్గడిలం గూలఁగఁ దాఁచు లేచుతతి నుగ్ఘాటించు లంఘించు బ
ల్వాడిఁ జీకుం దలఁగున్ మలంగు నొడియున్ గ్ వేధించుఁ గోధించుచున్. 63

వ. ఇట్లు విస్మితనక్రచక్రంబయి నిర్వక్రవిక్రమంబున నల్పహృదయజ్ఞానదీపంబు నతి
క్రమించుమహామాయాంధకారంబునుం బోలె నంతకంతకు నుత్సాహకలహ
సన్నాహబహువిక్షజలావగాహం బయిన గ్రాహంబు మహాసాహసంబున. 64

శా. పాదద్వంద్వము నేల మోపి పవనున్ గ్ బంధించి పంచేంద్రియో
న్మాదంబుం బరిమార్చి బుద్ధిలతికున్ గ్ మారాకు 4హత్తించి ని
క్షేపబ్రహ్మపదావలంబనరతిం గ్ గ్రీడించుయోగీంద్రుమ
ర్యాదన్ నక్రము విక్రమించెఁ గరిపాగ్ దాక్రాంతినిర్వక్ర మై. 65

ఆ. వనగజంబు నెగచు గ్ వనచారిఁ బొడగని, వనగజంబకాన గ్ వ్రీగజము
వెల్ల నై సురేంద్రు గ్ వేచి సుధాంధులు, పట్టఁ బట్ట నీక గ్ బయలు వ్రాఁకె. 66

ఉ. ఊహ గ్లంగి జీవనపుగ్ టోలమునం బడి పోగుచున్ మహా
మోహలతానిబద్ధపదగ్ముక్ విడిపించుకొనంగ లేక సం
దేహముఁ బొందుదేహి క్రియ గ్ దీనదశన్ గజ ముండె భీషణ
గ్రాహదురంతగంతిపరిగ్ఘట్టితపాదఖురాగ్రశల్య మై. 67

వ. ఇవ్విధంబున. 68

క. అలయక సొలయక వేసట, నొలయక కరి మకరితోడ గ్ నుద్దండత రా
త్రులు సంధ్యలు దివసంబులు, సలిపెం బో రొక్కవేయి గ్ సంవత్సరముల్. 69

మ. పృథుశక్తిన్ గజ మాజలగ్రహముతోఁ గ్ బె క్కేండ్లు పోరాడి సం
శిథిలం బై తనలావు వైరిబలముం గ్ జింతించి మిథ్యామనో
రథ మిం కేటికి దీని గెల్వ సరిఁ బోగ్ రం జాల రా దంచు న
వ్యథ మై యి ట్లనుఁ బూర్వపుణ్యఫలదిగ్ వ్యజ్ఞానసంపత్తితోన్. 70

---

1 దిరుగుం. 2 బోఁ బోవఁగా. 3 దూఁటు. 4 లొత్తించి. 5 మతిక్రమించె.

శా. ఏరూపంబున దీని గెల్తు నిట మీఁ [1]దేవెంటఁ జింతింతు నె
వ్వారిం జీరుదు నెవ్వ రడ్డ మిఁక నివ్వారిప్రచారోత్తముల్
వారింపం నగునారి లెవ్వ రఖిలవ్యాపారపారాయణుల్
లే రే మ్రొక్కెద దిక్కుమాలినము లీవిలింపం బ్రపుణ్యాత్మకుల్. 71

శా. నానానేకపయూథముల్ వనములోనం బెద్దకాలంబు స
న్మానింపఁ దశలక్షకోటికరిణీనాథుండ నై యుండి మ
ద్దానాంభఃపరిపుష్టచందనలతాంతేచ్ఛాయలం దుండ లే
కీనీరాశ ని లేల వచ్చితి భయం బెట్లో కదే యీశ్వరా. 72

ఉ. ఎవ్వనిచే జనించు జగ మెవ్వనిలోపల నుండు లీన మై
యెవ్వనియందు డిందుఁ బరమేశ్వరుఁ డెవ్వఁడు మూలకారణం
బెవ్వఁ డనాదిమధ్యలయుఁ డెవ్వఁడు సర్వముఁ దాన యైనవాఁ
డెవ్వఁడు వాని నాత్మభవు నీశ్వరు నే శరణంబు వేఁడెదన్. 73

క. ఒకపరి జగములు వెలి నిడి, యొకపరి లోపలికిఁ గొనుచు ననుభయముఁ దా నై
సకలార్థసాక్షి యగుచు, నయ్యకలంకుని నాత్మమూలు నర్థిం దలంతున్. 74

క. లోకంబులు లోకేశులు, లోకస్థులుఁ దెగినఁ దుది నలోకం బగుపెం
జీకటి కవ్వల నెవ్వం, డేకాకృతి వెలుఁగు సతని నే సేవింతున్. 75

క. పర్వకునిభంగిఁ బెక్కగు, మూర్తులతో నెవ్వఁ డాడు మునులు దివిజులుం
గీర్తింప నేర రెవ్వని, వర్తన మెరు లెఱుఁగ రట్టివాని నుతింతున్. 76

ఆ. ముక్తసంగు లైనమునులు దిగ్వస్తులు, సర్వభూతహితులు సాధుచిత్తు
లసదృశస్వతాత్పర్యు లై కొల్తు రెవ్వని, దివ్యపదము నాఁడు దిక్కు నాకు. 77

సీ. భవము దోషంబు రూపంబుఁ గర్మంబు నా, హ్వయములు గుణము నెవ్వనికి లేక
జగములఁ గలిగించు సమయించుకొఱకునై, నిజమాయ నెవ్వఁడిన్నియనుదాల్చు
నానాపరేశునకు నసంతశక్తికి బ్రహ్మ, కిన్నరూపికి రూపహీనునకును
జిత్రచారునికి సాక్షికి నాత్మరుచికిని, బరమాత్మునకుఁ బర బ్రహ్మమునకు

ఆ. మాటల నెఱుకల మనములఁ జేరంగఁ, గానిశుచికి సత్య గమ్యుఁ డగుచు
నిపుణుఁ డైనవానినిష్కర్మతకు మెచ్చు, వాని కే నొనర్తు నవనతములు. 78

సీ. శాంతున కపవర్గసౌఖ్యసంవేదికి, నిర్వాణభర్తకునిర్విశేషు
నకు ఘోరునకు మూఢునకు గుణధర్మికి, సౌమ్యున కధికవిజ్ఞానమయున
కఖలేంద్రియద్రష్ట కధ్యక్షునకు బహు, క్షేత్రజ్ఞునకు దయాసింధుమతికి
మూలప్రకృతి కాత్మమూలున కఖలేంద్రి, యజ్ఞాపకునకు దుఃఖాంతికృతికి

ఆ. నెట్టి నసత్య మనెడినీడతో వెలుఁగుచు, నుండు నెక్కటికి మహోత్తరునకు
నిఖలకారణునకు నిష్కారణునకు న, మస్కరింతు నన్ను మనుచుకొఱకు. 79

---

1 దివేల్పుఁ. 2 నాపరమేశుకనంత.

క. యోగాగ్ని దగ్ధకర్మలు, యోగీశ్వరు లేమఁ జూత్ము గ్రొం డెఱుఁగక స
ద్యోగవిభావితమనముల, బాగుగ వీక్షింతు రట్టి పరము భజింతున్. 80

సీ. సర్వాగమామ్నాయ జలధికి నపవర్గ,మయునికి నుత్తమ మందిరునకు
సకలగుణారణి చ్ఛన్నబోధాగ్నికిఁ, దనయంత రాజిల్లు ధన్యమతికి
గుణలయోద్దీపిత గురుమానసునకు సం, వర్తితకర్మని ర్వర్తితునకు
దిశ లేనినాఁటి పశువుల పాపంబు, లడఁచువానికి సమస్తాంతరాత్మ
ఆ. డైన వెలుంగువాని కిచ్ఛన్నునకు భగ, వంతునకుఁ దనూజ పశునివేశ
దారసక్తు లయిన వారి కందఁగ రాని, వాని కాచరింతు నందనములు. 81

వ. మఱియును. 82

సీ. వరధర్మకామార్థ వర్జితకాము లై, విబుధు లెవ్వాని సేవించి యిష్ట
గతిఁ బొందుదురు చేరి కాంక్షించువారిక, వ్యయదేహ మిచ్చు నెవ్వాఁడుకరుణ
ముక్తాత్ము లెవ్వని మునుకొని చింతింతు, రానంగవాఙ్మ గ్మనంతరంగు
లేకాంతు లెవ్వని నేమియుఁ గోరక, భద్రచరిత్రంబు గొనాడు చుంగు
ఆ. రామహేతు నాద్యు నవ్యక్తు సధ్యాత్మ, యోగగమ్యుఁ బూర్ణు నున్నతాత్ము
బ్రహ్మ మయినవానిఁ బరము నతీంద్రియు, నీశు 1స్థూలు సూత్ము నే భజింతు. 83

వ. అని మఱియు ని ట్లని వితర్కించె. 84

సీ. పావకుం డర్చుల భానుండు దీప్తుల, నెబ్బంగి నిగిడింతు రె ట్లడంతు
రా క్రియ నాత్మక రావళిచేత బ్ర,హ్మాదుల వేల్పుల నఖిలజంతు
గణముల జగముల ఘననామరూపభే,దములతో మెఱయించి తగ నడించు
నెవ్వఁడు మనము బుద్ధీంద్రియంబులుఁ దాన,యై గుణసంప్రవాహంబు నెఱపు
తే. స్త్రీనపుంసకపురుషమూర్తియును గాక, తిర్యగమరనరాదిమూర్తియును గాక
కర్మగుణభేదసదసత్ప్రకాశి గాక, వెనుక నన్నియుఁ దా నగు విభుఁ దలంతు. 85

క. కలఁ డందురు దీనులయెడఁ, గలఁ డందురు పరమయోగిగణములపాలం
గలఁ డందు రన్నిదిశలను, గలఁడు కలం డనెడువాఁడు గలఁడో లేఁడో. 86

సీ. కలుగఁడే నాపాలి కలిమి సందేహింపఁ, గలిమి లేములు లేక కలుగునాఁడు
నా కడ్డపడరాఁడె నలినసాధువులచేఁ, బడినసాధుల కడ్డపడెడువాఁడు
చూడఁడే నాపాటుఁ జూపులఁ జూడక, 2చూచువారలఁ గృపఁ జూచువాఁడు
లీలతో నామొఱ ఆలింపఁడే మొఱఁగుల, మొఱలెఱుంగుచుఁ దన్ను మొఱఁగు
తే. అఖలరూపముల్ దనరూప మైనవాఁడు [వాఁడు
3ఆదిమధ్యాంతములు లేక యుడరువాఁడు
భక్తజనములదీనుల పాలివాఁడు
వినఁడె చూడఁడె తలఁపఁడె వేగ రాఁడె. 87

---

1 దూరు సూత్ము. 2 చూచెడువారలఁ జూచు. 3 ప్రథమమధ్యాంతములుగానఁబడనివాఁడు.

క. విశ్వకరు విశ్వదూరుని విశ్వాత్మని విశ్వవేద్యు విశ్వ నవిశ్వే
శాశ్వతు నజు బ్రహ్మప్రభు, నీశ్వరునిం బరపురుషు నే భజియింతున్. 88

వ. అని పలికి తనమనంబున నగ్గజేంద్రుం డీశ్వరసన్నిధానంబు గల్పించుకొని (యి ట్లనియె.) 89

శా. లా వొక్కింతయు లేదు ధైర్యము విలో లంబయ్యెఁ బ్రాణంబులుఁ
తావుల్ దప్పెను మూర్ఛ వచ్చెఁ దనువుఁ డస్సెన్ శ్రమం బయ్యెడిఁ
నీవే తప్ప నితఃపరం బెఱుఁగ మన్నింపం దగుఁ దీనునిఁ
రావే యీశ్వర కావవే వరద సంరక్షింపు భద్రాత్మకా. 90

క. విను దఁట జీవులమాటలు, సను దఁట చనరానిచోట్ల శరణార్థులకో
యను దఁట పిలిచిన సర్వముఁ, గను దఁట సందేహ మయ్యెఁ గరుణావార్ధీ. 91

ఉ. ఓకమలా స్థ యోవరద యోప్రతిపక్షవిపక్షదూర కు
య్యోకవియోగివంద్యసుగుణోత్తమ యోశరణాగతామరా
నోకహ యోముసీశ్వరమనోహర యోవిమలప్రభావ రా
వే కరుణింపవే తలఁపవే 1శరణార్థిని నన్నుఁ గావవే. 92

వ. అని పలికి మఱియు నరక్షితరక్షకుం డైనయీశ్వరుం డాపన్నుం డైననన్నుఁ గాచుఁ గాక యని నింగి నిక్కి చూచుచు నిట్టూర్పులు నిగిడించుచు బయలాలకించుచు నగ్గజేంద్రుండు మొఱ సేయు చున్నసమయంబున. 93

ఆ. విశ్వమచుత లేమి నీ వినియు నూరక యుండి, రంబుజాసనాదు లడ్డపడక
విశ్వమయుఁడు విభుఁడు నీ విష్ణుండు జిష్ణుండు, భక్తియుతుల కడ్డపడుఁ గలంచె. 94

మ. అల వైకుంఠపురంబులో నగరిలో నీ నామాలసౌధంబుదా
పల మందారనవీనతారామృతసరస్సీ ప్రాంతేందుకాంతోపలో
త్పలపర్యంకరమావినోది యగునీ పన్నసన్నుండు వి
హ్వలనాగేంద్రము పాహి పాహి యనఁ గుహ్యాలించి సంరంభి యై. 95

మ. సిరికిం జెప్పఁడు శంఖచక్రయుగముం జేకోయి సంధింపఁ జే
పరివారంబునుజేరఁ డభ్రగపతిం 2బన్నింపఁ డాకర్ణికాం
తరథమ్మిల్లముఁ డక్క నొత్తఁడు వినా దప్రోక్షితశ్రీకుచో
పరిచేలాంచల మైన వీడఁడు గజప్రాణావనోత్సాహి యై. 96

వ. ఇట్లు భక్తజనపాలనపరాయణుండును నిఖిలజంతుహృదయారవిందసదాయనుండును నగునారాయణుండు గరికులేంద్రవిజ్ఞాపితనానావిధదీనాలాపంబు లాకర్ణించి లక్ష్మీకాంతావినోదంబులం దనివి సాలించి సంభ్రమించి దిశలు నిరీక్షించి గజేంద్రరక్షాపరత్వంబు నంగీకరించి నిజపరికరంబు మరల నవధరించి గగనంబున కుద్గమించి వేంచేయునప్పుడు. 97

---

1. వినవే శరణార్థిఁ గావవే. 2 బల్లింపఁ.

మ. తనవెంటన్ సిరి లచ్చి వెంటనవరోధవ్రాతమున్ దానివె
నకును బఱీంద్రుఁడు వానిపొంతను ధనుఃకౌమోదకీశంఖచ
క్రనికాయంబును నారదుండు ధ్వజినీకాంతుండు రా వచ్చిరో
య్యన వైకుంఠపురంబునం గలుగువా రా రాబాలగోపాలమున్. 98

వ. తదనంతరంబ ముఖారవిందమకరందబిందుసంగోహపరిష్యందనానందదిందిందిర
యగునయ్యిందిరాదేవి గోవిందకరారవిందసమాకృష్యమాణసంన్యానచేలాంచల
యయి పోవుచు. 99

మ. తనవేంచేయుపదంబుఁ బేర్కొనఁ డనాద్ధస్త్రీజనాలాపముల్
వినెనో మ్రుచ్చులు మ్రుచ్చిలించిరో ఖలుల్ వేదప్రపంచంబులన్
దనుజానీకము దేవతానగరిపై దండెత్తెనో భక్తులం
గని చక్రాయుధుఁ డేఁడి చూపుఁ డని ధిక్కారించిరో దుర్జనుల్. 100

వ. అని వితర్కించుచు. 101

శా. తాటంకాచలనంబులో భుజనటద్ధమ్మిల్లబంధంబులో
శాటీముక్తకుచంబులో నదృఢచంచత్కాంచితో శీర్ణలా
లాటాలేపములో మనోహరకరాలగ్నోత్తరీయంబులో
గోటీందుప్రభలో నుగోజభరసంకోచద్వలగ్నంబులో న్. 102

క. అడిగెద ననిఁ కడు వడిఁ జను, నడిగినఁ దను మగుడ నుడువఁడని నడ యుడుగుఁ
దెడవెడ సిడిముడి తడఁబడ, నడుఁ గిడు నడుఁ గిడదు జడిమనడుఁగిడు నెడలన్. 103

సీ. నిటలాలకము లంట నివుర జుంజుమ్మని, ముఖసరోజము నిండ ముసుఁదేంట్లు
నళులఁ జోపఁగఁ జిల్క లల్ల నల్లన చేరి, యోష్ఠబింబద్యుతు లొడియ నుఱుకు
శుకములఁ దోలఁ జక్రుర్మీనములకు మం, దాకినిపాగీనలోక మెనఁగు
మీనపంక్తుల దాఁట మెయిదీఁగతో రాయు, శంపాలతలు మింట సరణిగట్టు

ఆ. శంపలను జుంపఁ జక్రవాకంబులు, కుచయుగంబుఁ దాఁకి క్రొవ్వు సూపు
మెలఁతమొగులుపిఱుఁదిఁ మెఱుఁగుదీవయుఁబోలె, జలదవర్ణవేనుకఁజనుగునపుడు. 104

మ. వినువీథిఁ జను దేరఁ గాంచి రమలుల్ విష్ణుసురారాతిజీ
వనసంపత్తినిరాకరిష్ణుఁ గరుణావర్ధిష్ణు యోగీంద్రహృ
ద్భవనవర్తిష్ణు సహిష్ణు భక్తజనబృందప్రాభవాలంకరి
ష్ణు నవోద్ధోల్లసదింది రాపరిచరిష్ణుఁ జిష్ణు రోచిష్ణునిన్. 105

వ. ఇట్లు వొడగని. 106

మ. చనుదెంచెఁ ఘనుఁ డల్లవాఁడె హరిపక్షం గంటిరే లక్ష్మీ శం
ఖనినాదం బదె చక్ర మల్లదె భుజంగధ్వంసియుఁ నాఁడె క్ర
న్నన యేఁ జెంచె నటంచు వేల్పులు నమోనారాయణాయేతిని
స్వను లై సైరిక్కిరి మింట హస్తిదురవస్థావక్రికిం జక్రికిన్. 107

వ. అయ్యవసరంబునఁ గుంజరేంద్రపాలనపారవశ్యంబున దేవతానమస్కారంబు లంగీకరింపక మనస్సమానసంచారుం డై పోయి పోయి కొంతదూరంబున శింశు మారచక్రంబునుంబోలె గుగుమకరకుళీరమీనమిథునం బై కిన్నరేంద్రునిభాండా గారంబునుంబోలె స్వచ్ఛవరకచ్ఛపం బై భాగ్యవంతునిభాగధేయంబునుంబోలె సరాగజీవనం బై వైకుంఠపురంబునుంబోలె శంఖచక్రకమలాలంకృతం బై సంసారప్రకరంబునుంబోలె ద్వంద్వసంకులపంకసంకీర్ణం బై యొప్పునప్పంక జాకరంబుఁ బొడగని. 108

మ. కరుణాసింధుఁడు శౌరి చారిచరముక్ రిఖండింపఁగాఁ బంపె స
త్వరితాకంపితభూమిచక్రము మహోద్యద్విస్ఫులింగచ్ఛటా
పరిభూతాంబరశుక్రముక్ బహువిధబ్రహ్మాండభాండచ్ఛటాం
తరనిర్వక్రముఁ బాలితాఖిలసుధాంధశ్చక్రముం జక్రమున్. 109

వ. ఇట్లు వంచిన. 110

శా. అంభోజాకరమధ్యనూతిననలిన్యాలింగనక్రీడనా
రంభుం డైనవెలుంగుఁ దేనిచెలు వార్ధర్ వచ్చి నీటన్ గుభుల్
గుంభధ్వానముతోఁ గొలంకువు కలంకం బొందఁగాఁ జొచ్చి దు
స్తంభోవర్తి వసించుచక్రటికి డుంభయం బోయి హృద్వేగ మై. 111

శా. భీమం బై తలఁ ద్రుంచి ప్రాణములఁ బాఱింపం జక్ర మాశుక్రియ
హేమశ్మాధర దేహముం జకితవన్యేభేంద్రసందోహముం
గామక్రోధనగేహముక్ గరటిరక్తస్రావగాహంబు ని
స్సీమోత్సాహము వీతదాహము జయశ్రీమోహముక్ గ్రాహమున్. 112

వ. ఇట్లు నిమిషస్పర్శనంబున సుదర్శనంబు మకరితలఁ ద్రుంచునవసరంబున. 113

క. మకర మొకటి రవిఁ జొచ్చెను, మకరము మఱియొకటి ధనదుఁ బ్రమాథిని డాఁగెన్
మకరాలయమునఁ దిరిగెడు, మకరంబులు కూర్మరాజు మఱువున కరిగెన్. 114

మ. తమముం బాసినరోహిణీవిభుక్రియ్ రిదర్పించి సంసారదు
ఃఖము వీడ్కొన్నవిరక్తచిత్తునిగతిక్ రిగ్రాహంబుపట్టూడ్చి పా
దము లల్లార్చి కరేణుకావిభుఁడు సౌందర్యంబుతోఁ బొల్పె సం
భ్రమదాశాకరిణీకరోష్ఠితసుధాంధస్నానవిశ్రాంతుఁ డై. 115

శా. పూరించెన్ హరి పాంచజన్యముఁ గృపాంభోరాశిసౌజన్యముక్
భూరిధ్వానచలాచలీకృతమహాభూతప్రచైతన్యముక్
సారోదారశితప్రభాచకితపర్జన్యాదిరాజన్యముక్
దూరీభూతవిపన్నదైన్యమును నిర్ధూతద్విషద్వైన్యమున్. 116

మ. మొరసెన్ నిర్జరదుందుభుల్ జలరుహోన్మోదంబు లై వాయువుల్
దిరిగెం బువ్వులవానజల్లు గురిసెన్ రిదేవాంగనాలాస్యము

ల్వరఁగెఁ దిక్కులయందు జీవజయశబ్దధ్వానముల్ నిండె సా
గర ముప్పొంగెఁ దరంగచుంబితనభోగంగాముఖాంభోజ మై. 117

క. నిడుద యుగుకేల గజమును, మడువున వెడలంగఁ దిగిచి గ్రమదజలరేఖల్
దుడుచుచు మెల్లన పుడుకుచు, నుడిపెఁ విష్ణుండు దుఃఖ గ్రమూర్వీనాథా. 118

క. శ్రీహరికరసంస్పర్శను, దేహము దాహంబు మాని గ్రధృతిఁ గరిరాజం
దోహంబుఁ దాను గజపతి, మోహనఘీంకారశబ్దగ్రములతో నొప్పెన్. 119

క. కరముల మెల్లన నివురుచుఁ, గర మనురాగమున నొరసి గ్రకలయంబడుచుం
గరి హరికతమున బ్రదికినఁ, గరపీడనఁ మాచరించెఁ గ్రగరిఁబలు మరలన్. 120

సీ. జననాథ దేవలగ్రశాపవిముక్తుఁ డై, పటుతరగ్రాహరూగ్రపంబు మాని
ఘనుఁడు హూహూనామగ్రగంధర్వుఁ డప్పుడు, దనతొంటినిర్మలగ్రతనువుఁ చాల్చి
హరికి నవ్యయునకు గ్రనతిభక్తితో మ్రొక్కి, తవిలి కీర్తించి గీగ్రతములు వాడి
యా దేవుకృప నొంది గ్రయందంద మటియును, వినతశిరస్కుఁ డై గ్రవేడ్కతోడ

ఆ. గళితపాపుఁ డగుచుఁ గ్రదనలోకమున కేఁగె, నపుడు శౌరి గేల గ్రనంటి తడవ
హస్తిలోకనాథుఁగ్రడజ్ఞానరహితుఁ డై, విష్ణురూపుఁ డగుచు గ్రవెలుఁగు చుండె.

మ. అవనీనాథ గజేంద్రుఁ డామకరితో గ్రనాలంబు గావించె ముక్
ద్రవిణాధీశుఁ డతండు పుణ్యతముఁ డింగ్రద్రద్యుమ్ననాముండు వై
ష్ణవముఖ్యుండు గృహీతమానసనియతిఁ గ్రసర్వాత్మ నారాయణు
సవిశేషంబుగఁ బూజ సేసెను మహాగ్రశైలాగ్రభాగంబునన్. 122

మ. ఒకనాఁ డాన్నృపుఁ డచ్యుతుఁ మగముఁలో గ్రనూహించుచుఁ మూని యై
యకలంకస్థితి నున్నచోఁ గలశజుం గ్రడచ్చోటికిఁ వచ్చి లే
వక పూజింపక యున్నమూనిఁ గని నగ్రవ్యక్రోధుఁ డై మూఢలు
బ్ధ కరీంద్రోత్తమయోనిఁ బుట్టు మని శాగ్రపం బిచ్చె భూవల్లభా. 123

క. మునిపతి నవమానించిన, ఘనుఁ డింద్రద్యుమ్నవిభుఁడు గ్రగొందరయోనిం
జననం బందెను విప్రులఁ, గని యవమానింపఁ దగదు గ్రఘనపుణ్యులకున్. 124

క. కరినాథుఁ డయ్యె నాతఁడు, కరు లైరి భటూదు లెల్ల గ్రగజ మై యుండిఁ
హరిచరణసేవకతమునఁ, గరివరునకు నధికముక్తి గ్రగలిగె మహాత్మా. 125

ఆ. కర్మతంత్రుఁడగుచుఁ గ్రగమలాక్షుఁ గొల్చుచు,నుభయనియతవృత్తి గ్రనుండుచుండఁ
జెడును గర్మ మెల్ల గ్రశిథిల మై మెల్లన, ప్రబల మగుచు విష్ణుగ్రభక్తి సెడదు.126

క. చెడుఁ గరులుహరులుధనములుఁ, జెడుదురు నిజసతులుసుతులుఁ గ్రజెడుచెనఁటులకుం
జెడక మనునెఱుగుఁబులకుఁ, జెడనిపదార్థములు విష్ణుగ్రసేవానిరతుల్. 127

వ. అప్పుడు జగజ్జనకుం డగునప్పరమేశ్వరుండు దరహసితముఖకమల యగున
క్కమల కిట్లనియె. 128

క. బోలా నావెనువెంటను, హేలన్ వినువీథినుండి రయ్యెఁ జనుచు ని
చేలాంచలంబుఁ బట్టుట, కాలో నే మంటి నన్ను రక్షింపుజముఖీ. 129

క. ఎఱుఁగుదు తెఱువా యెప్పుడు, మఱువను సకలంబు నన్ను మఱచినయెడలన్
మఱుతునని యెఱిఁగిమొఱఁగక, మఱువక మొఱ యిడిరయ్యెనిమతియన్యములన్.

వ. అని పలికిన సరవిందమందిర (యగునయ్యిందిరాదేవి) మందస్మితచంద్రికా
సుందరవదనారవింద యగుచు ముకుందున కిట్లనియె. 131

క. దేవా దేవరయడుగులు, భావంబున నిలిపి కొలుచుభక్తని నాపని గా
కో వల్లభ యే మనియెద, నీవెంటను వచ్చు చుంటి నిఖలాధిపతీ. 132

క. దీనులకు యాశ్రయింపను, దీనుల రక్షింప మేలుదీవనఁ బొందన్
దీనావన నీకొప్పను, దీనపరాధీన దేవదేవ మహేశా. 133

వ. అని మఱియును సముచితసంభాషణంబుల సంకించు చున్నయప్పరమవైష్ణవీ
రత్నంబును సాదరసరససల్లాపమందహాసపూర్వకంబుగా నాలింగనంబు గావించి
సపరివారుం డై గరుడగంధర్వసిద్ధవిబుధగణజేగీయమానుం డై (గరుడరూఢుం
డగుచు)హరి నిజసదనంబునకుం జనియె నని చెప్పి శుకయోగీంద్రుం డి ట్లనియె.

ఏ. సరనాథ నీకును నాచేత వివరింపఁ, బడినయీకృష్ణానుభావ మైన
గజరాజమోక్షణకథ వినునారికి, యశము లిచ్చును గల్మషాపహంబు
దుస్స్వప్ననాశంబు దుఃఖసంహారంబుఁ. బొద్దున మేల్కాంచి పూతివస్తి
నిత్యంబుఁ బఠియించు నిర్మలాత్మకు లైన, విప్రులకును బహువిభవ మమరు

తే. సంపదలు గల్గుఁ బీడలు శాంతిఁ బొందు
సుఖము సిద్ధించు వర్ధిల్లు శోభనములు
మోక్ష మఱచేతి దై యుండు ముదము సేరు
ననుచు విష్ణుండు ప్రీతుఁ డై యాన తిచ్చె. 135

వ. అని మఱియు నప్పరమేశ్వరుం డిట్లని యాన తిచ్చె నెవ్వరేనియు నపరరా
త్రాంతంబున మేల్కాంచి సమాహితమనస్కు లయినన్నును నిన్నును నిసరోవరం
బును శ్వేతద్వీపంబును నాకుం బ్రియం బైనసుధాసాగరంబును హేమనగంబును
నిగ్గిరికందరకాననంబులను వేత్రకీచకవేణులతాగుల్మసురపాదపంబులను నేనును
బ్రహ్మయు ఫాలలోచనుండును నివసించి యుండునకొండశిఖరంబులను గౌ
మోదకీ కౌస్తుభ సుదర్శన పాంచజన్యంబులను శ్రీదేవిని శేష గరుడ వాసుకి ప్ర
హ్లాదనారదులను మత్స్యకూర్మవరాహాదివ్యవతారంబులను దదవతారకృతకార్యం
బులను సూర్యసోమపావకులను బ్రణవంబును ధర్మతపస్సత్యంబులను వేదంబును
వేదాంగంబులనుశాస్త్రంబులను గోభూసురసాధుపతివ్రతాజనంబులను జంద్రకా
శ్యపజయాసముదయంబును గౌరీ గంగా సరస్వతీ కాళిందీ సునందాప్ర ముఖపు
ణ్యతరంగిణీనిచయంబును నమరులను నమరతరువులను నైరావతంబును నమృతం

బును ధ్రువుని బ్రహ్మర్షినివహంబును బుణ్యశ్లోకు లయినమానవులను సమాహిత చిత్తులై తలంతురు వారలకుఁ బ్రాణావసానకాలంబున మదీయం బగువిమలగతి నిత్తు నని హృషీకేశుండు నిర్దేశించిశంఖంబు పూరించి(సకలామరవందితచరణార విందుఁ డై) విగతపరివృఢవాహనుం డై నేంచేసె విబుధానీకంబు సంతోషించె నని చెప్పె శుకుండు రాజున కిట్లనియె. 136

క. గజరాజమోక్షణంబును, నిజముగఁ బరియించునట్టినియతాత్ములకుఁ
గజరాజవరదుఁ డిచ్చును, గజతురగస్యందనములుఁ గైవల్యంబున్. 137

క. తామసుతమ్ముఁడు రైవత, నామకుఁ డై వెలసె మనువు గనలువురమీఁదఁ
భూమికిఁ బ్రతివింధ్యాద్రిని, నామాదులు నృపులు మనువుగనందనులు నృపా.

సీ. మునులు హిరణ్యరోగముఁడు నూర్ధ్వబాహుండు, వేదశీర్షుం డనుగవీగు మొదలు
నమరులు భూతరయాదులు శుభ్రని, పత్ని వికుంఠాఖ్య గపరమనాథ్వి
యాయిద్దఱకుఁ బుత్రుఁ గైడై తనకళలతో, వైకుంఠుఁ డనఁ బుట్టి గనారజాక్షుఁ
డవనిపై వైకుంఠ గమనియెడిలోకంబుఁ, గల్పించె నెల్లలోగకములు మొగిక్క-

తే. రమయెదురోఁ-లు సేకొనెగరాజముఖ్య, తదనుభావంబుగుణములుగదలఁజనరుద
యీధరారేణుపటలంబుగనెఱుఁగవచ్చుఁ, గాని రాదయ్యహరిగుణగగణముసంఖ్య.

వ. తదనంతరంబ. 140

సీ. చక్షుస్తనూజుండుగచాక్షుషుం డనువీరుఁ, డాఱవమను వయ్యె గనవనినాథ
భూమీశ్వరులు పురుఃగపురుషసుద్యుమ్నాదు, లాతనినందను గలమరవిభుఁడు
మంత్రద్యుమాఖ్యుఁ డగమగ్ను లాప్యాదికు, లాహవిష్మద్వీరగకాదిఘనులు
మును లందు విభుఁడు సంగభూతికి వైరాజు, నకుఁ బుట్టి యజితుండుగనాఁగనొప్పె

ఆ. నతఁడ కాఁడె కూర్మగమై మందరాగంబు, నుదధిజలములోనగనుండి మోచె
నతఁడ చువ్వె దివిజు గలర్థింప నమృతాబ్ధిఁ, ద్రచ్చి యిచ్చె నాసుగధారసంబు.

క్షీరసాగరమథనకథాప్రారంభము.

వ. అని పలికినం బరీక్షిన్నరేంద్రుండు మునీంద్రున కిట్లనియె. 142

మ. వినుము న్నేటికిఁ ద్రచ్చె పాలకడలిఁ గవిష్ణుండు గూర్మాకృతిఁ
వనధిం జొచ్చి య డ్లెట్లు మోచె బలుగవ్వం బైనశైలంబు దే
వనికాయం బమృతంబు నెట్లు వడసెఁ గవారాశి నేమేమి సం
జనితం బయ్యె మునీంద్ర చోద్యము గదా గసర్వంబుఁ జెప్పం గదే. 143

క. అప్పటనుండి బుధోత్తమ, చెప్పెడుభగవత్కథావిగశేషంబులు నా
కెప్పుడుఁ దనివి జనింపదు, సెప్పుఁ గదే చెవులు నిండ గశీహరికృతముల్. 144

వ. అని మఱియు నడుగంబడినవాఁ డై యతని నభినందించి హరిప్రసంగంబు సెప్పనుపక్రమించె నని సూతుండు ద్విజుల కిట్లనియె నట్లు శుకుండు రాజుం జూచి.

క. కసిమసఁగి యసురవిసరము, లసిలతికల సురల నెగవ నసువ్రులు వెడలం
బసఁ జెడిరి పడిరి కెడసిరి, యసమసమరవిలసనముల ననను వెడలి నృపా. 146

క. సురపతివరుణాదులతో, సురముఖ్యులు గొంద ఱరిగి నసుర శైలముపై
సురనుతుఁ డగుసజఁ గని యా,సురనుష్కృతిఁ జెప్పి రపుడు నసాలయుచు నతులై.

క. దుర్వాసుశాపవశమున, నిర్వీర్యత జగము లెల్ల నసిశ్శ్రీకము లై
పర్వతరిపుతోఁ గూడ న,పర్వము లయి యుండె హతసుపర్వావళు లై. 148

వ. అప్పుడు. 149

ఆ. నెలవు వెడలి వచ్చి నసిస్తేజు లైనట్టి, వేల్పుగములఁ జూచి నవేల్పుఁబెద్ద
పరమపురుషుఁ డలఁచి నప్రణతుఁడై సంఘుల్ల,పగ్మనయనుఁడగుచుఁ బలికెఁ దెలియ.

క. ఏనును మీరును గాలము, మానవతిర్యగ్ల తాద్రుమస్వేదజముల్
మానుగ నెవ్వనికళలము, వానికి మ్రొక్కుదుము గాక నవగవఁగ నేలా. 151

క. వధ్యుఁ డరక్షణీయుఁడు, సాధ్యుఁడు మాన్యుఁ డని లేక నసర్గిత్రాణా
వధ్యాదు లొనర్చునతం, డధ్యంతవిధానమునకు ననస్వుఁడు మనకున్. 152

క. నరదునిఁ బరము జగద్గురుఁ, గరుణాపరతంత్ర మనము నగనుఁగొన దుఃఖ
జ్వరములు సెడు నని సురలకు, సరసిజజని చెప్పి యజితు నసగనంబుసకున్. 153

వ. తానును దేవతాసమూహంబును సత్వరయంబునం జని వినయంబునఁ గానం
బడనియవ్విభు నుద్దేశించి ద్వైవికంబు లగువచనంబుల నియతేంద్రియుం డై
యి ట్లని స్తుతియించె. 154

సీ. ఎవ్వనిమాయకు నసింతయు మోహించుఁ, దటిమి యెవ్వనిమాయ నదాఁట రాను
తనమాయ నెవ్వఁ డింతయు గెల్చినట్టివాఁ, డెవ్వనిఁ బొడగాన నసెట్టిమునులు
సర్వభూతములకు నసమవృత్తి నెవ్వఁడు, చరియించుఁ దనచేత నజనిత మయిన
ధరణి పాదములు చి నత్తము సోముఁ డగ్నిము,ఖంబుగన్నులుసోమ నకమలహితులు

తే. నెవ్రులు దిక్కులు చేతంబు నసిద్ధజలము
మూఁడుమూర్తులపుట్టిల్లు నమొదలినెలవు
గర్భ మఖిలంబు మూర్ధంబు నగగన మగుచు
మలయు నెవ్వఁడు వాని నసమస్కరింతు. 155

వ. మఱియు నెవ్వనిబలంబున మహేంద్రుండును బ్రసాదంబున దేవతలును గోపం
బున రుద్రుండును బహుమంబున విరించియు నింద్రియంబులవలన వేదంబులును
మునులును మేధ్యంబునఁ బ్రజాపతియును వక్షంబున లక్ష్మియు ఛాయవలనఁ బిత్ర
దేవతలును స్తనంబులవలన ధర్మంబును బృష్ఠంబువలన నధర్మంబును శిరం
వలన నాకంబును విహాసంబువలన నప్సరోజనంబులును ముఖంబువలన విప్రులు
ను గుహ్యం బైన బ్రహ్మంబును భుజంబులవలన రాజులును బలంబును నూరువుల
వలన వైశ్యులును నైపుణ్యంబును బదంబులవలన శూద్రులును నవేదంబును

నధరంబున లోభంబును నుపరిరదచ్ఛదంబువలనఁ బ్రీతియు నాసాపుటంబు వలన ద్యుతియు స్పర్శంబునఁ గామంబును భూర్యుగళంబున యమంబును బఱుంబునఁ గాలంబును సంభవించె నెవ్వనియోగమాయాజనితంబులు ద్రవ్య వయఃకర్మగుణవిశేషంబులు చతుర్విధభూతసర్గం బెవ్వనియాత్మతంత్రం బెవ్వని వలన సిద్ధించి లోకంబులును లోకపాలురుఁ బ్రదుకు చుందురు పెరుఁగు చుందురు దివిజులకు నాయువు నంధంబు బలంబు నై నగంబులకు నీశుం డై ప్రజ లకుఁ బ్రజనుం డై (ప్రజావన)క్రియాకాండనిమిత్తసంభవుం డగుజాతవేగుం డై యంతస్సముద్రంబున ధాతుసంఘాతంబులం [1]బ్రపంచించుచు బ్రహ్మమయుం డై ముక్తికి ద్వారం బై యమృతమృత్యుస్వరూపుండై చరాచరప్రాణులకుఁ బ్రాణం బై యోజస్సహోబలవాయురూపంబు లైనప్రాణేంద్రియాత్మాసుశరీరకేతనుం డై పరమవిభూతి యగునపరమేశ్వరుండు మాకుం బ్రసన్నుం డగుం గాక యని మఱియును. 156

క. మొదల జల మిడిన భూజము, దుది నడుమను జల్లఁదనము గ దొరకొనుమాడ్కిన్
మొదలను హరికిని మ్రొక్కిన, ముద మొందుదు మెల్ల వేల్పుగమూఁకలునేనున్.

క. ఆపన్న లగుదిగృత్తుల, కోపుణ్య భవన్ముఖాబ్జ గ మొయ్యన తఱితోఁ
బాపింపఁ జేయు సంపద, నోపరమదయానివాస గ యుజ్జ్వలతేజా 158

వ. అని యిట్లు దేవగణసమేతుం డై యనేకవిధంబులం గీర్తించుచు నున్నపరమేష్ఠి యందుఁ గరుణించి దయాగరిష్ఠం డగువిశ్వగర్భుం డావిర్భవించె. 159

మ. ఒకవేయర్కులు గూడి గట్టి[2]కరు వై గ యుద్యత్ప్రభాభూతితో
నోకరూ పై చనుదెంచుమాడ్కి హరి దా గ నొప్పారె నావేలుపుల్
వికలాలోకను లై విషణ్ణమతు లై గ విభ్రాంతు లై మోలఁ గా
నక శంకించిరి కొంతప్రొద్దు విభుఁ గాగ నం బోలునే నారికిన్. 160

వ. అప్పుడు. 161

సీ. హారకిరీటకేయూరకుండలపాద, కటకకాంచీలతాగ కంకణాది
కౌస్తుభోపేతంబుఁ గ గామోదకీశంఖ, చక్రశరాసన గసంయుతంబు
మరకతశ్యామంబు గ సరసిజనేత్రంబు, గర్ణాభరణకాంతి గండయుగముఁ
గలితకాంచనవర్ణ గకౌశేయవస్త్రంబు, శ్రీవనమాలికా గసేవితంబు

ఆ. నై మనోహరంబు గ నై దివ్యసౌభాగ్య, మైనయతనిరూపు గ హర్ష మెసఁగఁ
జూచిబ్రహ్మహరుఁడు గసురలును దానును, బొంగినముఁడగుచుఁ గబగడఁదొడఁగె.

క. జననస్థితిలయదూరుని, మునినుతు నిర్వాణసుఖస గముద్రుని సుగుణుం
దనుతనునిఁ బృథులపృథులుని, ననఘాత్మ మహానుభావు గ నభినందింతున్. 163

---

1 బచరించుచు బ్రహ్మ. 2 కదు వై.

క. పురుషో త్తమ నీరూపము, పరమశ్రేయంబు భువనపంక్తుల కెల్లన్
స్థిరవైదికయోగంబున, వరుసను మాయంద కానవచ్చెను మాకున్. 164

క. మొదలును నీవో దోచెను, దుదియును నటఁ దోచె నడుము దోచెను నీవే
మొదలునడుముదుది సృష్టికిఁ, గదియఁగ ఘటమునకుమన్ను గతియగుమాడ్కిన్.

క. నీమాయచేత విశ్వము, వేమాఱు సృజింతు వనుచు విష్ణుఁడ వనుచున్
ధీమంతులు గుణపదవిని, నేమంబున సగుణుఁ డైన నినుఁ గాంతు రొగిన్. 166

ఆ. అన్న మనని యందు నమృతంబు గోవుల, యందు వహ్నిసమిధలందు నరులు
యోగవశత బొందునోజను బుద్ధిచే, నగుచు నిన్నుఁ గాంతు రాత్మఘనులు.

మత్తకోకిలము. పట్టు లేక బహుప్రకారవిపన్నచిత్తుల మైతి మే
మెట్టకేలకు నిన్నుఁ గంటి మభీప్సితార్థ1మ నంచుఁ బె
న్వెట్ట యైనదవానలంబున వేఁగునేనుఁగుమొత్తముల్
నిట్ట వేర్చినగంగలోపల నీరు గాంచినచాడ్పునన్. 168

మత్తకోకిలము. నీకు నే మని విన్నవింతుము నీవు సర్వమయుండ వై
లోక మెల్లను నిండి యుండఁగ లోకలోచన నీపదా
లోకనంబు శుభంబు మాకును లోకపాలకు లేను నీ
నాకనాసులు నీవ వహ్నిఁ దనగ్గు కేతుతతిక్రియన్. 169

వ. అని కమలసంభవప్రముఖులు వినుతి సేసి రని చెప్పి నరేంద్రునకు శుకుం డిట్లనియె.

శా. ఈరీతిం జతురాననాదినుతుఁ డై నే పార జీమూతగం
భీరం బై సరవంబునం బలికె సంప్రీతాత్ముఁ డై యీశ్వరుం
డ రోమాంచితకాయులన్ నవవిముక్తాపాయులం బ్రేయులం
శారద్భోగ్రమహార్ణవోన్మథనవాంఛానల్పులన్ వేల్పులన్. 171

క. ఓనేలువ యోసురేశ్వర, యోనిటలతటాక యోసుగోత్తములారా
దానవులతోడ నిప్పుడు, మానుగఁ బోరాడి గలిగి మనుటి యొప్పన్. 172

వ. అది యె ట్లంటి రేని. 173

క. ఎప్పుడు దనకును సత్త్వము, సొప్పడు నందాఁక రిపులఁ జూచియుఁ దనమేఁ
గప్పికొని యుండవలయును, నొప్పగ నహి మూషికమున కొదిగినభంగిన్.

క. అమృతోత్పాదనయత్నము, విమృష్టమతిఁ జేయు టొప్పు వేల్పులు వినుఁడీ
యమృతంబుఁ ద్రావి జంతువు, లమృతగతిఁ బ్రతుకుచుండు నాయుర్వృద్ధిన్.

సీ. పాలమున్నీటిలోపల సర్వతృణలతౌషధములు దెప్పించి చాల వైచి
మందరశైలంబు మంథానముగఁ జేసి, తనర వాసుకిఁ దరిత్రాడు సేసి
నాసహాయంబున నలి నింతయును మీరు, తరువుఁడు వేగ మతంద్ర లగుచు
ఫలము మీఁదయ్యెడు బహుళదుఃఖంబులఁ, బడుదురు దైత్యులు పాపమతులు

---

1 ము కచ్చుఁ.

ఆ. అలస లేమి లేక ష్ యఖిలార్థములుఁ గల్గు, విషధిలోన కొక్క ష్ విషము వుట్టు
గలఁగి వెఱవ వలదు ష్ కామరోషంబులు, వస్తుచయమునందు ష్ వలదు చేయ
వ. అని యూదేశించి. 177

క. అంతాదిరహితుఁ డచ్యుతుఁ, డంతర్ధానంబు నొందె ష్ నజఫాలాక్షుల్
సంతోషంబునఁ దమతమ, కాంతాలయములకుఁ జనిరి ష్ గౌరవ మొప్పన్. 178

క. కయ్యంబు సేయ నొల్లక, నెయ్యంబున నతులు వెట్టి ష్ నిర్జరనికరం
బియ్యప్పనములు వెట్టుచుఁ, దియ్యంబునఁ గొల్చె బలిని ష్ దేవద్వేషిన్. 179

క. పస సెడి తనకును వశ మై, సురపుగతిఁ గొల్చుచున్న ష్ సురసంఘముల్
గసిమసఁగి చంపఁ బూనిన, నసురుల వారించె బలియు ష్ నతినయయు క్తిన్. 180

వ. అట్లు వారించి వైరోచని రాక్షససముదయంబున కిట్లనియె. 181

క. పగవారు శరణు చొచ్చిన, మగతనములు నెఱుపఁ దగునె ష్ మగవారలకుం
దగుసమయ మెఱుఁగ వలదే, మగఁటిమిఁ బాటింప వల ద ష్ మత్స్యలతోడన్.

వ. అని పలికి కొలువుకూటంబున సురనికరపరివృతుం డై నిఖలలోకరాజ్యలక్ష్మీసహితుం డై యఖలవిబుధవీరవిజయాహంకారనిజాలంకారుం డై సుఖంబునం గొలువున్నవిరోచననందనుం గని శచీవిభుం డుత్తమసచివుండునుంబోలె సాంత్వనవచనంబుల శాంతిం బొందించి పురుషోత్తమశిక్షితం బైననీతిమార్గంబున శంబరునికిం బ్రియంబు సెప్పి యరిష్టనేమి ననునయించి త్రిపురవాసు లగుదానవుల నొడంబఱిచి జంభనిసమ్మతంబు సేకొని హయగ్రీవునివిగ్రహంబు మాన్పి నముచితారకబాణాదులతో సఖ్యంబు నెఱపి విప్రచిత్తికిం బొత్తు హత్తించి శకుని విరోచన ప్రహేతులకుఁ బోరామి సూపి మయ మాలి సుమాలిప్రముఖులకు మైత్రి యెఱింగించి కుంభనికుంభులకు సౌజన్యంబు గైకొలిపి పులోమకాలకేయనివాతకవచాదులయెడ బాంధవంబు ప్రకటించి వజ్రదంష్ట్రికి [1]వశుం డై యితరదానవదైత్యసమూహంబువలన నతిస్నేహంబు సంపాదించి మనకు నక్కసెలియండ్రబిడ్డలకు నొడ్డారంబు లేమిటికి నేకకార్యపరత్వంబున నడ్డంబు లేక బ్రిదుకుద మన్యోన్యవిరోధంబు లేల తొల్లి యన్యోన్యవిరోధంబున నలంగితి మిది మొగలు దనుజదివిజసముదయంబులకు రాజు విరోచననందనుండ మన మందఱ మతనిపంపు సేయం గలవార ముభయకులంబును వర్ధిల్లునట్టియుపాయం బెఱింగింతు నని యమృతజలధిమథనప్రారంభకథనంబు దెలియం జెప్పె నట్లు సురాసురయూథంబులు బలిబలారాతిప్రముఖంబు లై పరమోద్యోగంబున సుధాసంపాదనాయత్తచిత్తు లై యైకమత్యంబు నొంది యమందగమనంబున మందరనగంబునకుం జని 183

---

1 నశక్తుం డై.

సీ. వాసవవర్ధకి ర్వాఁడిగాఁ జఱచిన,కుద్దాలముఖములఁ ర్గొంత ద్రవ్వి
ముసలాగ్రములు సొన్ని ర్మొదలిపాఁ తగలించి, దీర్ఘ పాశంబుల ర్ద్రిండు సుట్టి
పెకలించి బాహులఁ ర్బీడించి కదలించి, పె ల్లార్చి తమతమ ర్పేరు వాడి
పెఱికి మీఁదికి నె త్తి ర్పృథులహా స్తంబులఁ, దలల భుజంబులఁ ర్దరల కుండ
తే. నాని మెల్లన కుఱుదప్ప ర్బడుగు లిడుచు, భారమధికంబు[1]మఱవక ర్పట్టుఁడనుచు
మందరాగంబుఁ దెచ్చి ర ర్మందగతిని, దేవదైత్యులు జలరాశి ర్తెరువు వట్టి.
క. మందరము మోవ నోపమి, నందఱుపైఁ బడియె నదియు ర్నతిచోద్యముగాఁ
గొందఱు నేలం గలిసిరి, గొందఱు ను గ్గఱుచి చనిరి ర్కొందఱు భీతిన్. 185
క. ఏలా హరికడ కేఁగితి, మేలా దొరఁకొంటి మధిక ర్హేలన శైలో
న్మూలనము సేసి తెచ్చితి, మేలా పెక్కండ్రు మడిసి ర్రేలా నడుమన్. 186
క. ఏటికి మముఁ బని పంచెను, నేటికిఁ దమబోఁటివారి ర్కింతలు పను లిం
కేటికి రాఁడు రమేశ్వరుఁ, డేటి కుపేక్షించె మఱవ ర్నేటికి మనలన్. 187
వ. అని కులకుధరపతనజన్యా బగుదైన్యంబు సహింప నోపక పలవించు చున్నదివిజ
దితిజులభయంబు మనంబున నెఱింగి సకలవ్యాపకుం డగుహరి దత్సమీపంబున.
మ. గరుడారోహకుఁ డై గదాదిధరుఁ డై ర్కారుణ్యసంయుక్తుఁ డై
హరికోటిప్రభతో నొహో [2]వెఱవకుం ర్డంచుం బ్రదీపించి త
ద్గిరిఁ గేలఁ నవకుందకందుకముమా ర్డ్కిం బట్టి క్రీడించుచు
న్గరుణాలోకసుధ సురాసురులప్రా ర్ణంబుల్ సమర్థించుచున్. 189
క. వారలు గొలువఁగ హరియును, వారాన్నిధి కరుగు మనఁగ ర్వసుధాధరమున్
వారిజనయనునిఁ గొంచు న,వారితగతిఁ జనియె విహగ ర్వల్లభుఁ డఱుతన్. 190
క. చని జలరాశితటంబున, వనజాక్షుని గిరిని డించి ర్వందనములు స
ద్వినుతులు సేసి ఖగేంద్రుఁడు, పనివినియెను భక్తి నాత్మ ర్భవనంబునకున్.191
వ. అప్పుడు. 192
సీ. భూనాథ వినవయ్య ర్భోగీంద్ర వాసుకిఁ, బిలిపించి యతనికిఁ ర్బ్రియము సెప్పి
ఫలభాగ మీ నొడఁ ర్బడి సమ్మతునిఁ జేసి, మెల్లన చేతుల ర్మేను నివిరి
నీవ కా కెవ్వరు ర్నేర్తు రీపని కియ్య,కొ మ్మని యతనికై ర్కోలు వడసి
కవ్వంపుఁగొండ నిర్ష్కంటకంబుగఁ జేసి, [3]ఘర్షించి యతనిభో ర్గంబుఁ జుట్టి
ఆ. కడఁగి యమృతజలధిఁ ర్గలశంబుఁ గావించి, త్రచ్చునచ్చలమునఁ ర్దలఁపులమర
భర్గవస్త్ర కేశ ర్భారు లై యారెండు, గములవారు తరువఁ ర్గదిసి రచట. 193
వ. తదనంతరంబ. 194
క. హరియును దేవానీకము, నురగేంద్రునితలలు పట్ట ర్నుద్యోగింపన్
హరిమాయాపరవశు లై, సురవిమతులు గూడి పలుకఁ ర్జొచ్చిరి కడిమిన్.195

---

1. 'మఱుఁడీ. 2 వెఱుఁడీ' వ్రా. ప్ర. 3 గర్షించునతని.

మ. త్తకోకిలము. స్వచ్ఛ మైనఫణంబు నీరలు గ్రక్కఁ బట్టి మథింపఁగాఁ
బుచ్ఛ మేటికి మాకుఁ బట్టఁగఁ గ్రబూరుషత్వము గల్గి మే
మచ్ఛ మైనతపోబలాధ్యయగ్రనాస్వయంబులవార మై
[1]యిచ్ఛయింతుమె తుచ్ఛవృత్తికి గ్రనిండు మాకు ఫణాగ్రముల్. 196

వ. అని పలుకుదనుజులం జూచి. 197

క. విస్మయముఁ బొంది దానవ,ఘస్మరుఁ డహిఫణము విడువఁ గ్రగైకొని యసురుల్
సస్మితముఖు లై యార్చి ర,విస్మేరతఁ గొనిరి సురలు గ్ర వీఁకం దోఁకన్. 198

వ. ఇట్లు సమూకర్షణస్థానభాగనిర్ణయంబు లేర్పఱచుకొని దేవతలు పుచ్ఛంబును
బూర్వదేవతలు ఫణంబులుం బట్టి పయోరాశిమధ్యంబునం బర్వతంబు వెట్టి పర
మాయత్తచిత్తు లై యమృతార్థంబు త్రచ్చు చున్నసమయంబున. 199

క. విడువిడుఁ డని ఫణి పలుకఁగఁ, గడుభరమున మొదలఁ గుదురుగ్రగలుగమి [2]గెడవై
బుడబుడరవమున నఖిలము, వడవడ వడఁకఁగ మహాద్రి గ్రవనధి మునిఁగెన్. 200

ఉ. గౌరవ మైనభారమునఁ గ్ర గవ్వపుఁగొండ ధరింప లేక దో
స్సారవిహీను లై యుభయగ్రసైనికులుం గడుసిగ్గుతో నకూ
పారతటంబునం బడిరి గ్ర పౌరుషముఁ జెడి పాండవేయ యె
వ్వారికి నేరఁ బోలు బలగ్రవంతపుదైవము నాక్రమింపఁగన్. 201

క. వననిధిజలములలోపల, మునిఁగెడిగిరిఁ జూచి దుఃఖగ్రమునఁ జింతాబ్ధి
మునిఁగెడివేల్పులఁ గనుఁగొని, వనజాక్షుఁడు నార్ధినడుమ గ్ర వారలు సూడన్.

—శ్రీకూర్మావతారకథాప్రారంభము.—

సీ. సవర నై లక్షయోగ్రజనములవెడలుపై, కడుఁగఠోరము నైనగ్రకర్పరమును
నద నైనబ్రహ్మాండ గ్ర మైన నాహారించు, ఘనతరం బగుముఖగ్రగహ్వరంబు
సకలచరాచరగ్రజంతురాసుల నెల్ల, మ్రింగి లోఁగొనునట్టిగ్రమేటికడుపు
విశ్వంబుపై వేయుగ్రవిశ్వంబు పైఁబడ్డ, నాఁగినఁ గదలనిగ్రయట్టికాళ్లు

తే. వెలికి లోనికిఁ జనుదెంచుగ్రవిపులతుండ, మంబుజంబులఁ బోలెడుగ్రనక్షియుగము
సుందరంబుగ విష్ణుండుగ్రసురలతోడి, కూర్మి సెలుఁగొంద నొకమహాగ్రకూర్మమయ్యె.

మ. కమఠం బై జలరాశిఁ జొచ్చి లఘుముగ్రక్తాశుక్తి చందంబునఁ
నమదద్రీంద్రము నెత్తె వాసుకిమహాగ్రనాగంబుతో లీలతో
నమరేంద్రాదులు మూళికంపములతో గ్ర నా నాఁ గదే బాపురే
కమలాక్షు శర ణంచు భూదిశలు నాగ్రకాశంబునుఁ మోయఁగన్. 204

వ. ఇవ్విధంబున. 205

క. తరిగాండ్రలోన నొకఁ డఁట, తరిగడవకుఁ గుదురు నాఁకగ్రత్రా డఁట చేరుల్
దరిగవ్వంబును దా నఁట, హరిహరి హరిచిత్రలీల గ్ర హరియే యెఱుఁగున్. 206

---

1. 'ఇచ్ఛయింతుము' అనియే పోతనప్రయోగము. 2 కెడఁగ్రై.

ఆ. జలధిఁ గడవ సేయ శైలంబుఁ గవ్వంబు, సేయ భోగిఁ దాల్చు సేయుఁ దరువ
సిరియుసుధయుఁబడయ శ్రీవల్లభుఁడుదక్క, నొరుఁడుశక్తిమంతుఁడొకఁడుగలఁడె.

ఆ. గొల్లవారిబ్రదుకు గొఱఁ తన వచ్చునె, గొల్లరీతిఁ బాలఁకుప్పఁ ద్రచ్చి
గొల్ల లైరి సురలు గొ ల్లయ్యె విష్ణుండు, సేటు లేనిమంచ సిరియుఁ గనిరి.

వ. ఇట్లు సురాసురయూథంబులు హరినాథంబు లయి కవచంబులు నెట్టబులు వెట్టికొని పుట్టంబులు పిరిచుట్లు సుట్టికొని కరంబులు గరంబుల నప్పళించుచు భుజంబులు భుజంబుల నొరయించుచు లెండు లెండు దరువఁదొడంగుఁడు (రండని యమందగతిం) బెరుఁగుఁ ద్రచ్చుమందగొల్లలచందంబున మహార్ణవమధ్యంబున మంథాయమానమందరమహీధరవిలగ్నభోగిభోగాగ్రాంతంబులం గరంబులం దె మల్చుచుఁ బెనుబొబ్బలం బ్రహ్మాండ[1]కుడ్యంబు నిబ్బరం బయి గుబ్బగు బ్బని యురులఁ గొండకవ్వంబుగు త్తి జిఱుజిఱుం దిరుగు వేగంబున ఘటచ్చటాయమానంబు లయి బుగులుబుగుళ్లనుచప్పు ళ్లుప్పరం బెగసి లెక్కకు మిక్కిలిచుక్కల కొమ్మలచెక్కుల నిక్కలువడుమిసిమిగలమీఁదిమీఁగడపాలతేటనిగ్గుఁదుంపరలపరంపరలవలన నిజకరక్రమక్రమాకర్షణపరిభ్రాంతఫణిఫణాగర్భసముద్భూతనిర్భరవిషకీలికీలాజాలంబుల నప్పటప్పటికి నుప్పతిల్లి నదప్పిం గొండొక మందగతిం జెందక యకూపారవేలాతటకుటజకుసుమగుచ్ఛపిచ్ఛిలస్వచ్ఛమకరందసుగంధి గంధవహంబులం గ్రొంజెమటనీటి పెనువఱదగము లొడళ్లఁ నిగుర నొం డొరులం బరిహసించుచుఁ బేసునాడి విలసించుచు మేలుమే లని యగ్గించుచుఁ (గాదు కాదని భంగించుచు) నిచ్చ మెచ్చనిమచ్చరంబులవలన వనధివలమాన వైశాఖవసుంధరాధరపరివర్తనసముజ్జనితఘుమఘుమారావంబును మథనగుణాయమానమహాపీనద్రముఖముహుర్ముహురుచ్చరితభూరిఘోరఘూత్కారఘోషంబును గులకుధరపరిక్షేపణక్షోభితసముల్లంఘితసమాకులితంబు లై వెఱచఱచి గుబురుగుబురు లై యెరలుకమరకర్కటకాకోదరమకరతిమితిమింగిలమరాళచక్రవాకబలాకభేకసారసానీకంబులమొఱలునుం గూడికొని ముప్పిరిగొని దనుజదివిజభటాట్టహాసతర్జనగర్జనధ్వనులు నలువురి యై మొత్తిన క్లైన దిశదిగంతభిత్తులును బేఁ పెత్తి పెల్ల డుల్లం ద్రుళ్లుచుఁ గికురు పొడుచుచు నోకఁ డొకని కంఠవడియునుం [2]గడపునుం గలుగఁ ద్రచ్చుచుఁ బంతంబు లిచ్చుచు సుధాజనంబుఁ జింతించుచు నూతనపదార్థంబులకు నెదుళ్లు నూచుచు నెంతదడవు దగిత్తు మని హరి నడుగుచు నెడపడనితమకంబుల నంతకంతకు మురువుడింపక త్రచ్చు సమయంబున. 209

---

1 కటాహంబు. 2 దడవునుం.

క. అప్పాలవెల్లిలోపల, నప్పటి కప్పటికి మందరాగము దిరుగం
జప్పడు నిండె నజాండము, సెప్పెడి దే మజుని చెవులు సిందఱుగొనియెన్ . 210

వ. అంత నప్పయోరాశిమధ్యంబున. 211

క. ఎడమఁ గుడి మునుపు దిరుగుచుఁ,గుడి నెడమను వెనుకఁ దిరుగుకులగిరి గడలిం
గడలెడల సురులుఁనసురులుఁ,దొడిలోఁ డిషణిషణము మొదలుఁ దుదియునుదిగువన్ .

క. వడిగొని కులగిరిఁ దిరుగఁగ, జడనిధి ఖగమకరకమఠరథుషణిగణముల్
సుడివడఁ డఁబడుఁ గెలఁకులఁ,బడు భయపడి నెగసి బయలఁ బడు నురలిపడున్ .

క. అమరాసురకరవిపరి,భ్రమణధరాధరవ శేంద్రబంభ్రమణము దాఁ
గమ శేంద్రువీఁపుతీఁటను, శమియింపఁగఁ జాల దయ్యె జగతీనాథా. 214

వ. తదనంతరంబ. 215

క. ఆలోలజలధిలోపల, నాలో నహి విడిచి సురలు నసురలుఁ బఱవం
గీలాకోలాహల మై, హాలాహలవిషము పుట్టె జగనీనాథా. 216

వ. అదియునుం బ్రళయకాలాభీలఫాలలోచనలోచనానలశతంబుచందంబున సమందం
బై విలయదహనసహస్రంబుకైవడి వడి యై కడపటిపట్టపగలింటివెలుంగుల
లక్ష తెఱంగున దుర్లక్షితం బై తుదిరేయి వెలింగినమొగిలుగములనలనం బడు
బలుపిడుగులవడువున బెడిదం బై పంచభూతంబులుం దేజోరూపంబు లైనచా
డ్పున దుస్సహంబై భుగభుగాయమానంబు లైనపొగలును జిటచిటాయమానం
బు లైనవిస్ఫులింగంబులును ధగధగాయమానంబు లైనయెఱమంటలును గలిగి
మహార్ణవమధ్యంబున మందరనగం బమంథరంబుగం దిరుగునెడ జనియించి
పటాపటాయమానం బై నింగికి నుప్పొంగి దిశలకుం దీఁగలు సాగి బయళ్లు ప్ర
బ్బికొని తరగవ్వంపుగొండ నండగొనక నిగిడి కడలినలుగడలకుం బఱచి దరు
ల కుతికి సురాసురసముదయంబులక్ దరికొని గిరివరగుహాగహ్వరంబుల సుడివ
డక కులశిఖరిశిఖరంబుల నెరగలివడి గహనంబుల దహించి కుంజమంజరీపుంజం
బుల భస్మంబుసేసి జనపదంబు లేర్చి నదీనదంబు లెరియించి దిక్కుంభికుంభంబు
లు నిక్కలువడ నిక్కి తరణితారామండలంబులపై మిట్టించి మహర్లోకంబు నంటు
కొని యుపరిలోకంబునకు మాఱుగొన లిడి సుడివడి మునరుకొని బ్రహ్మాండగో
ళంబు సిటిలిపడక్ దాఁటి పాతాళాదిలోకంబులకు వేళ్లువాఱి సర్వలోకాధికం
బై శక్యంబు గాక యెక్కడఁ జూచినం దానయై కురంగంబుక్రియం గ్రేళ్లుఱుకుచు
భుజంగంబువిధంబున నొడియుచు సింగంబుభంగి లంఘించుచు విహంగంబుపగిది
నెగయుచు మాతంగంబుపోలికి నిలువంబడుచు నిట్లు హాలాహలదహనంబు జగం
బులం గోలాహలంబు సేయుచున్నసమయంబున మెలంగ మిడుకం జాలక నీ త్రైన
దేవతలును నేలం గూలినరక్కసులును డుల్లినతారకంబులును గీటడంగినకిన్నర
మిథునంబులును గమరినగంధర్వవిమానంబులును జీకాకుపడినసిద్ధచయంబులు

ను జిక్కువడినగ్రహంబులును [1]జిందఱవందఱు లయినవర్ణాశ్రమంబులును నిగిరి పోయిననదులును నింకినసముద్రంబులును గాలినకాననంబులును బొగిలినపురంబులును బొనుఁగుపడినపురుషులును బొక్కిపడినపుణ్యాంగనాజనంబులును బగిలిపడినపర్వతంబులును భస్మంబు లైనప్రాణిసంఘంబులును వేఁగినలోకంబులును వివశ లైనదిశలును నొడ్డగెడవు లైనభూజచయంబులును నఱవఱ లైనభూములును నై యకాలవిలయకాలం బై తోఁచు చున్నసమయంబున. 216

క. ఒడ్డారించి విషంబున, కడ్డము చనుదెంచి కావ నధికులు లేమిఁ
గొడ్డోటి మ్రంది రా లన, బి డ్డిన నెడ లేక జనులు భృధ్వీనాథా. 217

వ. అప్పుడు. 218

మ. చని కైలాసముఁ జొచ్చి శంకరునివాసద్వారముం జేరి యీ
సున దౌవారికు లడ్డపెట్టఁ దల మంచుం జొచ్చి కుయ్యో మొఱో
విను మాలింపుము చిత్తగింపుము దయన్ వీక్షింపు మం చంబుజా
సనముఖ్యుల్ గని రా ర్తరక్షణకళాసంరంభునిఁ శంభునిన్. 219

క. వారలు దీనత వచ్చుటఁ, గూరిమితో నెఱిఁగి దక్షుకూఁతుఁడు దానుం
బేరోలగమున నుండి ద, యారతుఁ డై చంద్రజూటుఁ [2]డవసరి మిచ్చెన్.

వ. అప్పుడు భోగిభూషణునకు సాష్టాంగదండప్రణామంబు గావించి ప్రజాపతిముఖ్యు లిట్లని స్తుతియించిరి. 221

సీ. భూతాత్మ భూతేశ భూతిభావనరూప, దేవ మహాదేవ దేవవంద్య
యీలోకముల కెల్ల నీశ్వరుండవు నీవ, బంధమోక్షములకుఁ బ్రభుఁడనీవ
యీ ర్తశరణ్యుండ వగుగురుండవు నిన్నుఁ, గోరి భజింతురు కుశలమతులు
సకలసృష్టిస్థితిసంహారకర్త వై, బ్రహ్మవిష్ణుశివాఖ్యఁ బరఁగు నీవు

ఆ. ఎరమగుహ్య మయినబ్రహ్మంబు సదసత్తు, మంబు నీవ నీ క్తిమయుఁడ వీవ
శబ్దయోని వీవ జగదంతరాత్మవు, నీవ ప్రాణ మరయ నిఖిలమునకు. 223

క. నీయంద సంభవించును, నీయంద వసించి యుండు నిఖిలజగములుఁ
నీయంద లయముఁ బొందును, నీయుదరము సర్వభూతినిలయము రుద్రా. 224

సీ. అగ్ని ముఖంబు పృథ్వీరాపరాత్మక మాత్మ, కాలంబు గతి రత్నగర్భ పదము
శ్వసనంబు నీయూర్పు రసన జలేశుండు, దిశలు కర్ణంబులు దివము నాభి
సూర్యుండు గన్నులు శుక్లంబు సలిలంబు, జరరంబు జలధులు సదలు శిరము
సర్వౌషధులు రోమచయములు శైల్యంబు, లద్రులు మానస మమృతకరుఁడు

తే. ఛందములు ధాతువులు ధర్మసమితి హృదయ
మాస్యపంచక ముపనిషద్వాహ్యయంబు

---

1 వరుస లెడలినవర్ణా. 2 డవసరమించెన్.

నయిననీరూపు పరతత్త్వ మై శివాఖ్య
మై స్వయంజ్యోతి యై యొప్పు నాద్య మగుచు. 225

క. కొందఱు గలఁ డందురు నినుఁ, గొందఱు లేఁడందు రతఁడు గుణిగాఁ డనుచుం
గొందఱు గలఁ డని లే డని, కొందల మందుదురు నిన్నుఁ గూర్చి మహేశా.

సీ. తలఁపఁ బ్రాణేంద్రియద్రవ్యగుణస్వభా,వుఁడవు కాలక్రతువులును నీవ
సత్యంబు ధర్మ మృఱుఁరము ఋతంబును, నీవ ముఖ్యుండవు నిఖిలమునకు
ఛందోమయుఁడవు నత్త్వరజస్తమ,శ్చక్రుండ వై యుందు సర్వరూప
కామపురాధ్వరకాలగరాదిభూ,త [1]దోహభయము చోద్యంబు గాదు

తే. లీల లోచనవహ్నిస్ఫులింగశిఖల, సంతికాదులఁ గాల్చినయట్టినీకు
రాజఖండావతంస పురాణపురుష, దీనరక్షిక కరుణాత్మ దేవదేవ. 227

ఆ. మూఁడుమూర్తులకును మూఁడులోకములకు
మూఁడుకాలములకు మూల మగుచు
భేద మగుచుఁ దుది నభేద మై యొప్పారు
బ్రహ్మ మనఁగ నీవ ఘాలనయన. 228

క. సదసత్తత్త్వపరావర, సదనం బగునిన్నుఁ బొగడ జలజభవాదుల్
పెదవులు గదలుప వెఱతురు, వదలక నినుఁ బొగడనెంతినారము రుద్రా.

మత్తకోకిలము. బాహుశక్తి సురాసురుల్ సని పాలవెల్లి మథింప హా
లాహలంబు జనించె నేరి కరాలంఘ్య మై భువనంబు గో
లాహలంబుగఁ జేసి చిచ్చును లాగముం గొని ప్రాణిసం
దోహమున్ బ్రదికింపవే దయ దొంగలింపఁగ నీశ్వరా. 230

క. లంపటము నివారింపను, సంపదఁ గృపసేసి జయము సంపాదింపం
జంపెడివారి హరింపను, సొం పారఁగ నీక చెల్లు సోమార్ధధరా. 231

క. నీకంటె నోఁ డెఱుంగము, నీకంటెం బరులు గావ నేరరు జగముల్
నీకంటె నోడయఁ డెవ్వఁడు, లోకంబుల కెల్ల నిఖలలోకస్తుత్యా. 232

వ. అని మఱియు నభినందించు చున్నప్రజాపతిముఖ్యులం గని సకలభూతసముం
డగు నద్దేవదేవుండు దనప్రియసతి కిట్లనియె. 233

—శివుండు దేవప్రార్థితుం డై హాలాహలమును భానము సేయుట.—

క. కంటే జగములదుఃఖము, వింటే జలజనితవిషముఁ వేఁడిమి ప్రభు వై
యుంటకు నాగ్రహయాపద, గెంటించుట ఫలము దానఁ గీర్తి మృగాక్షీ. 234

క. ప్రాణేచ్ఛ వచ్చి చొచ్చిన,ప్రాణుల రక్షింప వలయుఁ బ్రభువుల కెల్లం
బ్రాణుల కిత్తురు సాధులు, ప్రాణంబులు నిమిషభంగురము లని మగువా. 235

---

1 ద్రోహిచయము.

క. పరహితము సేయ నెవ్వఁడు, పరమహితుం డగును భూతపంచకమునకుం
బరహిత మై పరమధర్మము, పరహితునకు నెదురు లేదు భర్వేందుముఖి. 236

క. హరి మది నానందించిన, హరిణాక్షి జగంబు లెల్ల నానందించున్
హరియును జగములు మెచ్చఁగ, గరళము వారించు టొప్పుఁ గమలదళాక్షీ.

క. శిక్షింతు హాలహలమును, భక్షింతును మధురసూక్ష్మఫల[1]రసము క్రియన్
రక్షింతుఁ బ్రాణికోట్లను, వీక్షింపుము నీవు నేఁడు వికచాబ్జముఖీ. 238

వ. అని పలికిన ప్రాణవల్లభునకు వల్లభ దేవా దేవరచిత్తంబుకొలంది నవధరింతు
గాక యని పలికె ననిన నరేంద్రుం డిట్లనియె. 239

మ. అమరక్ లోకహితార్థ మంచు నభవుం డేఁగాక యం చాడఁ బో
యమగుల్ భీతిని మ్రింగవే యనిరి వో యంభోజగర్భాదులుం
మదమ కేమీ హర లెమ్ము లెమ్మనిరి వో తాఁ జూచి కన్గంట న
య్యువమ ప్రాణేశ్వరు నెట్లు మ్రింగు మనె నయ్యుగ్రానలజ్వాలలన్. 240

వ. అనిన శుకుం డిట్లనియె. 241

క. మ్రింగెడువాఁడు విభుం డని, మ్రింగెడిదియు గరళ మనియు మే లని ప్రజకున్
మ్రింగు మనె సర్వమంగళ, మంగళసూత్రంబు నెంత మది నమ్మినదో. 242

మ. తనచుట్టున్ సురసంఘముల్ జయజయధ్వానంబులన్ బొ బ్బిడన్
ఘనగంభీరరవంబుతోఁ శివుఁగు లోకద్రోహి హుం పోకు ర
మ్మని కెంగేలఁ దెమల్చి కూర్చి కడిగా నంకించి జంబూఫలం
బని సర్వంకషముఁ మహావిషము నాహారించె హేలాగతిన్. 243

న. అయ్యవిరళ(మహా)గరళదహనపానసమయంబున. 244

మ. కదలం బాఱవు పాఁపఁ బేగు లొడలన్ ఘర్మాంబుజాలంబు వు
ట్టదు నేత్రంబుల కెఱ్ఱ రాదు నిజజూటార్ధేందుఁడుం గందఁడున్
వదనాంభోజము వాడ దావిషము నాహ్వానించుచో డాయుచోఁ
బదిలుం డై కడి సేయుచోఁ దిగుచుచో భక్షించుచో మ్రింగుచోన్. 245

క. ఉదరము లోకంబులకును, సదనం బగు నెఱిఁగి శివుఁడు చటులవిషాగ్నిం
గుదురుకొనఁ గంరబిలమునఁ, బదిలంబుగ నిలిపె సూక్ష్మఫల[2]రసము క్రియన్.

క. మెచ్చిన మచ్చిగ గలిగిన, నిచ్చిన నీ వచ్చుఁ గాక యిచ్చ నొరులకుం
జిచ్చుఁ గడిగొనఁగ వచ్చునె, చిచ్చఱచూ పచ్చుపడిన శివునకుఁ దక్కన్. 247

ఆ. హరుఁడు గళమునందు హాలాహలము వెట్టఁ, గప్పగలిగి తొడవు కరణి నొప్పె
సాధురక్షణంబు సజ్జనులకు నెన్న, భూషణంబు గాదె భూవరేంద్ర. 248

వ. తదనంతరంబ. 249

---

1 ముక్రియన్ కే రక్షింతు. 2 రసము గాఁగన్' అ. ప్ర. 3 గతి నధిపా.

క. గరళంబుఁ గంఠబిలమున, హరుఁడు ధరించుటకు మెచ్చి శ్రీయా నా ననుచుఁ
హరియు విరించియు నుమయును,సురనాథుఁడుఁ బొగడి రంత సుస్థిరమతితోన్.

క. హాలాహాలభయంకర, హేలాగతి నైన విన్న శ్రీ నెలమిఁ బఠింపఁ
వ్యాళానలవృశ్చికముల, పా లై చెడ రెట్టిజనులు శ్రీ భయవిరహితు లై. 251

వ. మఱియు నారదాకారంబు సురాసురులు ద్రచ్చునెడ. 252

—❖ పాలకడలిం దరుచునెడ నైరావతాదులు జనింపట. ❖—

క. తెల్లనిమేనును నమృతము, జిల్లున జల్లించుపొదుఁగు శ్రీ శితశృంగములుం
బెల్లుగ నర్థులకోర్కులు, వెల్లిగొలుపు మొదవు పాల శ్రీ వెల్లిం బుట్టెన్. 253

ఆ. అగ్నిహోత్రి యనుచు శ్రీ నాసురభిని దేవ,మునులు పుచ్చికొనిరి శ్రీ మున్నె యడిగి
విబుధసంఘములకు శ్రీ వెరవుతో నధ్వర, హవ్యములు వెట్టుకొఱకు శ్రీ నవనినాథ. 254

వ. మఱియు నాజలరాశియందు. 255

క. సచ్చంద్రపాండురంబై, యుచ్చైశ్శ్రీవ మనఁగఁ దురగ శ్రీ మొగి జనియించెం
బుచ్చికొనియె బలిదైత్యుం, డిచ్చగొనం డయ్యె నింద్రుఁ శ్రీ డిశ్వరశిక్షన్. 256

క. ఒఱ పగునురమును బిఱుఁదును, నెఱిదోఁకయుముఖము సిరియు శ్రీ నిర్మలఖురముల్
కుఱుచచెవులుఁ దెలిగన్నులుఁ, దఱ చగుకందంబుఁ జూడఁ శ్రీ దగు నాహరికిన్.

వ. అంత నప్సాలకుప్పయందు. 258

క. దంతచతుష్టాహతి శ్రీ, లాంతంబులు విఱిగి పడఁగ శ్రీ నవదాతకుభృ
త్కాంతం బగునై రావణ, దంతావళ ముద్భవించె శ్రీ ధరణీనాథా. 259

క. తెడ లేనినడపునడి గల, యొడ్డును బెనునిడుదకరము శ్రీ నురుకుంభములుఁ
బెడఁ గై యునతులమురిపపు, సుడిపులకుఁ మూలగురువ శ్రీనఁ గజ మొప్పెన్.

వ. మఱియు నత్తరంగిణీవల్లభు మథించునయ్యెడ. 261

ఆ. ఎల్లఋతువులందు శ్రీ నెలరారి పరువ మై, యింద్రవిరులతోఁట శ్రీ కేపు దెచ్చి
కోరి వచ్చువారిశ్రీకోర్కుల నీనెడు, వేల్పుమాను పాల శ్రీ వెల్లిం బుట్టె. 262

వ. మఱియునుం గొండకవ్వంబునం గడలి గిలకరింప నప్సరోజనంబు జనించె నంత.

క. కొక్కారుమెఱుఁగుమేనులుఁ, గిక్కిఱిసినచన్నుఁగవలుఁ శ్రీ గిస్సిననడుముల్
సిక్కటిలి యున్నతొఱుములుఁ, జక్కనిచూపులును దివిజ శ్రీ సతులకు నొప్పెన్.

వ. వెండియు నారదాకారంబునందు (సుధాకరుం డుద్భవించి విరించియనుమతం
బునఁ దనయథాస్థానంబునం బ్రవర్తించు చుండె నంత.) 265

క. తొలుకారుమెఱుఁగుచెవడిఁ, దళతళ మని మేను మెఱువ శ్రీ ధగధగ మనుచుం
గలుముల నీనెడుచూపులఁ, జెలువంబులమొదలిచెంకి శ్రీ సిరి పుట్టె నృపా. 266

సీ. పాలమున్నీటిలోఁ బలిమిఁ దివిరిఁగడ,మిసిమి[1]జిడ్డునఁ జేసి శ్రీ మేను వడసి
కొక్కారుమెఱుఁగుల శ్రీ కొనలక్రొత్తళుకుల,మేనిచే గలనిగ్గు శ్రీ మెఱుఁగు సేసి

---

1 జి డ్డఱసేసి,

నాఁటినాఁటికి బోదఁగనవకంపుఁదీవల, ననుఁబోదనెయ్యంబు ఁ గూలుకొలిపి
క్రొవ్వారుకెందమ్మిఁకొలఁకునఁ బ్రొద్దునఁ, బొలసినవలపులఁ ఁబోఁది వెట్టి
తే. పసిఁడిచంపకదామంబుఁబాగుఁ గూర్చి, వాలుక్రొన్నెల[1]చెలువున ఁ వాఁడి దీర్చి
జాణతనమునఁ జేతులఁజడ్డు విడిచి, నలువ యీకొమ్మ నొగిఁ జేసి ఁనాఁడు నేఁడు.
క. కెం పారెడునధరంబును, జం పారెడినడుము సతికి ఁ శం పారుచులఁ
సాం పారుమోముఁ గన్నులుఁ, బెం పారుచు నొప్పు గొప్పఁ ఁపిఱుఁదును గుచముల్.
న. అని జనులు వొగడు చుండ. 269

సీ. తరుణికి మంగళఁస్నానంబు సేయింత, మని పెట్టె నింద్రుఁ డఁనర్ఘమైన
మణిమయపీఠంబు ఁ మంగళవతు లైన, వేలుపుగరితలు ఁ విమలతోయ
పూర్ణంబు లై యున్నఁపుణ్యాహకలశంబు, లిడిరి పల్లవముల ఁ నిచ్చె భూమి
గడిమి గోవులు పంచఁగవ్యంబులను నిచ్చె, మలసి వసంతుండు ఁ మధు వొసంగె
తే. మునులు గల్పంబుఁజెప్పిరిఁ మొగిలుగములు, పణవగోముఖకాహళఁపటహమురజ
శంఖవల్లకీవేణునిఁస్వనము లిచ్చెఁ, గాడి రాడిరి గంధర్వఁపతులు సతులు. 270
క. పండితసూక్తులతోడుతఁ, దుండంబులు సాఁచి తీర్థతోయము లెల్లం
గుండముల ముంచి దిగ్వ్రఁదండంబులు జలక మాఁడ్చెఁ ఁదరుణీమణికిన్. 271

సీ. కట్టంగఁ బచ్చనిఁపట్టుఁబుట్టపుదోయి, ముదితకుఁ దెచ్చి సఁముద్రుఁ డిచ్చెఁ
మత్తాళినికరంబు ఁ మధు వాన మూఁగిన, వైజయంతీమాల ఁ వరుణుఁ డిచ్చెఁ
గాంచనకేయూరఁకంకణకింకిణీ, కటకాదులను విశ్వఁకర్మ యిచ్చె
భాగతి యొకమంచిఁతారహారము నిచ్చెఁ, బాణిపద్మము నిచ్చెఁ ఁబద్మభవుఁడు
ఆ. గుండలిన్రజంబు ఁ గుండలముల నిచ్చె, శ్రుతులు భద్ర మైనఁనుతులు సేసె
నెల్లలోకములకు ఁ నేలికసాని వై, బ్రదికె దనుచు దిశలు ఁ వలికె నధిప. 272
వ. మఱియును. 273

సీ. పలుకుల నమృతంబుఁ సిలుక నెవ్వానితో, భాషించె వాఁడెపో ఁ బ్రహ్మ యనఁగ
నెలయించి కెంగేల ఁ నెవ్వని వరియించె, వాఁడె లోకములకు ఁ వల్లభుండు
మెయిదీఁగె నెవ్వనిఁమేనితోఁ గదియించె, వాఁడె పో పరమసఁర్వజ్ఞమూర్తి
నెలఁతుక యెప్పుడు ఁ నివసించె నేయింట, నాయిల్లు పర మగుఁనమృతపదము
ఆ. నింతిచూపు వాఁతె ఁ నెచ్చోటి కచ్చోటు, జిష్ణుధనదధర్మఁజీవితంబు
గొమ్మపిన్నసగవు ఁ గురుతరదుఃఖని, వారణంబు సృష్టిఁకారణంబు. 274
వ. మఱియు నక్కొమ్మ నెమ్మనంబున. 275

సీ. భావించి యొకమాఱుఁ బ్రహ్మాండ మంతయు, నాటలబొమ్మరి ఁ ల్లని తలంచుఁ
బోలించియొకమాఱుఁభువనంబు లన్నియుఁ, గనయింటిలోదొంతుఁలని తలంచుఁ

1 చెన్నువ.

బాటించి యొకమాటు బ్రహ్మాది[1]సురులను, దనయింటిలో బొమ్మలని తలంచు
గొనకొని యొకమాటు కుంభినీచక్రంబు. నలవడ బొమ్మపీట యని తలంచు
అ. సొలసి యొక్కమాటు సూర్యేందుకోచుల, నచటిదీపకళిక లని తలంచు
భామ యొక్కమాటు భారతీదుర్గల, నాత్మసఖు లటంచు నాదరించు. 276
వ. తదనంతరంబ. 277
ఆ. చంచరీకనికర ఝంకారనినదంబు, దనరునుత్పలములదండఁ బట్టి
మేఘకోటినడిమి మెఱుఁగుఁబు త్తడిమాడ్కి, సురలనడుమ నిల్చె సుందరాంగి.
క. ఆకన్నులు నాచన్నులు, నాకురు లాపిఱుఁదు నడుము నాముఖ మాన
వ్యాకారముఁ గని వేల్పులు, సీకాకునఁ బడిరి కలఁగి శ్రీహరి దక్కన్. 279
వ. అట్లు నిలిచి దశదిశలం బరివేష్టించి యున్నయతిరథస్నిగ్ధసాధ్యదివిజగరుడగం
ధర్వచారణప్రముఖనిఖలయూథంబులం గనుంగొని యప్సరాణపౌష్కలకన్య
కారత్నంబు దనమనంబున నిట్లని వితర్కించె. 280
సీ. ఐదువ నై యుండ నలవడ నొకచోట, నొకచోట సవతితో నోర్వరాదు
తగ నొకచోట సంతతవైభవంబు గా. దొకచోట వేడిమి నుండఁ బోల
దొకచోటఁ గరుణ లే దొక్కింత వెదకిన, నొకచోట డగ్గఱి యుంట బెట్ట
నెఱయంగ నొకచోట నిలుకడ సాలదు. చర్చింప నొకచోట జడత గలకు
ఆ. కొన్నిచోట్లు కామగుణగరిష్ఠంబులు, క్రోధసంయుతములు గొన్నిచోటు
గొన్ని మోహలోభకుంఠితంబులు గొన్ని, ప్రమదమత్సరానుభావకములు.
వ. అని సకలసత్పురుషజననవర్తనంబులు మానసించి పరిహరించి. 282
సీ. అమర ముఖ్యుదువ నై యుండవచ్చును, వరుసకు సవతు లెవ్వరును లేరు
వెలయంగ నశ్రాంతవిభవ మీతనియిల్లు, శృంగారచందనశీతలుండు
గలఁగఁ డెన్నఁడు శుద్ధకారుణ్యమయమూర్తి, విమలుండు గదిసి సేవింప వచ్చు
నెటి నాడి తిరుగఁడు నిలుకడ గలవాఁడు, సకలకార్యములందు జడత లేదు
ఆ. సాధురక్షకుండు షడ్వర్గరహితుండు. నాథుఁ డయ్యెనేని నడప నోపు
నితఁడె భర్త యనుచు నింతి సరోజాక్షుఁ, బుష్పదామకమునఁ బూజ సేసె.
క. ఇందీవరదామమున ముకుందునిఁ బూజించి తనకుఁ గూడి వసింపఁ
మందిరముగఁ దద్భక్తము, నందంద సలజ్జదృష్టి నాలోకించెన్. 284
ఆ. మోహరుచులవలన నిద్దియ దల యెత్తు, సిగ్గువలన శీల శిరము వంచు
నింతి వెఱఁగువలన నెత్తదు వంపదు, తనదుముఖము ప్రాణహృదయితుఁ జూచి.
క. హరి సూచిన సిరి సూడదు, సిరి సూచిన హరియుఁ జూడ సిగ్గునఁ బొందుఁ
హరియును సిరియును దమలో, సరిఁ జూపులఁ జూడ మరుఁడు సందడివెట్టెన్.

---

1 జంతువు లనువందులో బొమ్మ.

చ. జగములతండ్రి యై తనరుశౌరి జగంబులతల్లి నిందిరం
దగ నురమందుఁ దాల్చె నటఁ దత్కుణారసదృష్టిచేఁ బ్రజల్
మగుడఁగఁ దొంటిభంగి సతిరమంగళసాధ్వీపతిత్వసంపదఁ
నెగడినలోకముల్ గని రనేకశుభంబులఁ బొంది రత్తఱిన్. 287

వ. (అట మున్న యబ్ధిరాజు తనయందు నున్నయమూల్యం బయినకౌస్తుభంబుపేరిటి యనర్ఘమణిరాజంబు నయ్యంబుజాక్షునకు సమర్పించిన దానిం దనవక్షస్థలంబున ధరియించె నప్పు డయ్యాదిలక్ష్మియు శ్రీవత్సకౌస్తుభవై జయంతీవనమాలికాతారహారాద్యలంకృతం బైనపుండరీకాక్షువక్షస్థలంబున వసియించె నయ్యవసరంబున.) 288

శా. మ్రోసెఁ శంఖమృదంగవేణురవముల్ రమున్నాడి పెంజీకటుల్
వాసెఁ నర్తనగానలీలల సురల్ రభాసిల్లి రాస్యుల్ జగ
ద్వాసుల్ విష్ణుని బ్రహ్మరుద్రముఖరుల్ రదల్లింగమంత్రంబులు
బ్రాసక్తిఁ వినుతించి రుల్లసితపుష్పశ్రేణి వర్షించుచున్. 289

క. ఆపాలవెల్లికూఁతును, గీపులచూపులను గోరి రతిలకించి ప్రజల్
చేపట్టిరి సంపదలను, భాగ్యపించెను మేలు జగము రబ్రదికె సరేంద్రా. 290

క. పాలేటిరాచకన్నియ, మే లారెడుచూపు లేక రనిమిడుమిడు కంచుం
జాలిం బురపురఁ బాకొక్కుచుఁ, దూలిరి రక్కసులు కీడు రంగోచిన యధిపా. 291

క. వారిధిఁ దరునఁగ నంతెట, వారుణి యను నొక్క కన్య రవెచ్చిన నసురుల్
వారిజలోచనుసమ్మతి, వారై శ్రీకొనిరి దాని రవారిజనేత్రన్. 292

వ. మఱియుఁ దరువం దరువ నప్పయోరాశియందు. 293

సీ. తగుఁనుండు గీర్ణగోర్దండుండు గంబుకం,ధరుఁడు పీతాంబరరధారి స్రగ్వి
లాసితభూషణాలంకృతుం డరుణాక్షుఁ, డున్నతోరస్కుఁ డరత్యుత్తముండు
నిలకుంచితకేశనివహుండు జలధర,శ్యాముండు మృగరాజసత్త్వశాలి
మణికుండలుఁడు రత్నరమంజీరుఁ డచ్యుతు, నంశాంశసంభవుం రడిమలమూర్తి

ఆ. భూరియాగభాగభోక్త ధన్వంతరి, యనఁగ సమృతకలశరహస్తుఁ డగుచు
నిఖలవైద్యశాస్త్రనిపుణుఁ డయ్యెవాఁడు, వేల్పువెజ్జ గడలి రవెడలి వచ్చె. 294

వ. తదనంతరంబ. 295

ఆ. అతనిచేత నున్నరయమృతకుంభము సూచి, కెరలు వొడిచి సురలఁ రగికురువెట్టి
పుచ్చికొనిరి యసురరపుంగవు లెల్లను, మాఱు లేనిబలిమి రమానవేంద్ర. 296

వ. వెండియు. 297

ఆ. చావు లేనిమందు రచక్కఁగ మన కబ్బె, ననుచుఁ గడవ నసురు రలాఁచికొనిన
వెఱచిసురలుహరికిరమొఱలువెట్టిరి సుధా,పూర్ణఘటముహోయెఁ రబోయె ననుచు.

---

1. మిడుక మిడుకుచుం.

—శ్రీవిష్ణుమూర్తి మోహినీస్వరూపంబు నొందుట.—

వ. ఇట్లు శరణాగతు లైన వేల్పులదైన్యంబు వొడగని భృత్యజనకామదుం డగునప్పర మేశ్వరుండు మిం దరలు దుఃఖింపవలవ దేను నామాయాబలంబునం జేసి మీయ ర్థంబు మరల సాధించెద నని పలికెఁ దత్సమయంబున నయ్యమృతపూర్ణంబు నేమ త్రాప్తుమ మని తమకించుదైత్యదానవజనంబులలోపల నమంగళం బగుకలి సంభ వించినకతంబునఁ బ్రబలు లగురక్కసులు విలోకించి స త్త్రీయాగంబు(నందు నడ చు)చందంబునఁ దుల్యప్రయాసహేతువు లగునురలును సుధాభాగంబున కర్హు లగుదురు గావునఁ బంచి కుడుచుట కర్తవ్యం బిది సనాతనం బగుధర్మం బగుటం జేసి యయ్యమృతకుంభంబు విడువుం డని దుర్బలు లగునిశాచరుల(జాతిమత్సరు లై తమవారల) వారించు చున్నసమయంబున. 299

ఆ. ఒకనిచేత నుండ నొకఁడు బలిష్ఠుఁడై, పుచ్చికొనిన వానిఁ బొదుగఁ బట్టి
యంతకంటె నధికుఁడమృతకుంభమునె త్తి,కొంచుఁ బాఱెఁ బరులుగయ్యిడంగ.

వ. అంతి. 300

సీ. మె త్తనియడుగులు మెఱుఁ గారుజానువు, లరటికంబములగో యైనతొడలు
ఘన మగుజఘనంబుఁ గడులేతనడుమును, బల్లవారుణకాంతిపాణియుగముఁ
గడుగొడ్డపాలింపులుగంబుకంఠంబును, బింబాధరముఁ జంద్రబింబముఖముఁ
దెలిగన్నుఁగవయును నలికుంతలంబులు, బాలేందుసన్నిభఫాలతలము

తే. నమరఁ గుండలకేయూరహారకంక, ణాది లేపార మంజీర నాద మొప్ప
[1]నల్లనవ్వులఁ బద్మదళాక్షుఁ డసుర,పతుల నడఁగింప నాఁడురూపంబు దాల్చి.

వ. అయ్యవసరంబున జగన్మోహనాకారంబున. 303

సీ. పాలిండ్లపై నున్నపయ్యెద జాఱించు, జాఱించి మెల్లన చక్కనొత్తుఁ
[2]దళ్కుదళ్కనుగండఫలకంబు లొలయించు, నొలయించి కెంగేలనుజ్జగించుఁ
గడుమెఱుంగులు[3]వాఁ కడకన్ను లల్లార్చు, నల్లార్చి తెప్పల నండగొలుపు
సవరనిదరహాసచంద్రికఁ జిలికించుఁ, జిలికించి కెమ్మోవిఁ జక్కుపఱుచు

తే. జళితధమ్మిల్లకుసుమగంధమ్ము నెఱపుఁ, గంకణాదిఝణంకృతుల్ గడలుకొలుపు
నొడలికాంతులు పట్టు లే కులుకఁబాఱు, [4]సన్నవలిపెంపుబయ్యెదసొకళింప.

వ. ఇవ్విధంబున నక్కపటయువతీరత్నంబు జగన్మోహనదేవతయునుంబోలె నెమ్మో గంబుతావికి మత్తిల్లినతేటిమొత్తంబుల్ గెలిచి చిగురుజొంపంబుల నెడ గలుగ జడియుచు మరియు చుండ రాక్షసవరులు గనుంగొని. 305

సీ. బొగడే లావణ్య మొగడే మాధుర్య, మొగడే సతి నవయౌవనాంగి
యెటనుండి వచ్చితి వే మిచ్చగించెదు, నీనామ మెయ్యది నీరజాక్షి

---

1 నల్ల నగుచుఁ. 2 దళు దళుక్కున గండ. 3 వాఁ గడ. 4 సన్నవలిపెంపు కెలుకడి.

యమరగంధర్వవిద్యాధరచారణ,మనుజకన్యలకు నిర్మహిమ గలదె
ప్రాణచిత్తేంద్రియపరిణామదాయి యై, నిర్మించెఁ బో విధి నిన్నుఁ గరుణ
తే. వనిత కశ్యపుసంతతివార మేము, భ్రాతలము [1]గృతసమయత్నపౌరుషులము
జ్ఞాతులకు మాకు నేకార్థసంగతులకుఁ, బాలుదేఱనియర్థంబు వంచియిమ్ము.306
క. సభ యై యుండెడ మిందఱు, మభయంబున వచ్చుకొలఁది నమృతంబునుని
విభరాజగమన తప్పక, విభజింపు విపక్షపక్షవిరహితమతి వై. 307
వ. అని నిమంత్రించుదైత్యులం గని మాయాయువతీరూపుం డగుహరి తనవాఁడి
వాలుఁజూపుటంపఱవలన వారలతాలుముల నగలించి చిఱునగవు లెగయ మొగ
మె త్తి యి ట్లనియె. 308
క. సుందరు లగుపురుషులఁ గని, పొందెడునాయందు [2]నిజము పుట్టునె మీకున్
బృందారకరిపులారా, చెందరు కామినుల విశ్వసింపరు పెద్దల్. 309
క. ఏలుకులు మధురసధారలు, దలఁపులు నానాప్రకారదావానలముల్
సెలుములు సాలావృకములు, సెలువల సమ్మోటలు వేదసిద్ధాంతము లే. 310
క. నానేర్చుకొలఁది మీకును, మానుగ విభజించి యిత్తు మానుఁడు శంకం
గా నిం డనవుడు నిచ్చిరి, దానవు లమృతంపుఁగడవఁ దరుణీమణికిన్. 311
క. ఆశాంతాలోకనములు, నాశీతలభాషణములు నాలాలితముల్
రాశిపరంపర లగుచుం, బాశము లై వారినోళ్లు బంధించె నృపా. 312
వ. ఇట్లు సుధాకలశంబు కేల నందికొని మందస్మితభాషణంబుల సుందరీరూపుం
డగుముకుందుండు మేలు గీడనక యేను బంచి(యిచ్చి)నతెఱంగున నంగీకరించుట
కర్తవ్యం బనవుడు నగుం గాక యని సురాసురదైత్యదానవసమూహం బుపవ
సించి కృతస్నాను లై హోమంబు లాచరించి విప్రులకు గోభూహిరణ్యాది
దానంబులు సేసి తదాశీఃప్రవచనంబులు గైకొని ధవళపరిధాను లై గంధ
మాల్యధూపదీపాలంకృతం బగుకనకరత్నశాలామధ్యంబునఁ బ్రాగగ్రకుశోపరంబు
లం బూర్వదిశాభిముఖు లై పంక్తులు గొని యున్నసమయంబున. 313
క. శ్రోణీభరకుచయుగభర, వేణీభరములను డస్సి వివిధాభరణ
క్వాణ యయి యువిద వచ్చెను, భాణిసరోజమున నమృతభాండముఁ గొంచున్.
క. భాసురకుండలభాసిత, నాసాముఖకర్ణగండనయనాంచల యై
శ్రీసతి యగుసతిఁ గని దే, వాసురయూథరబు మోహవశ మందె నరేంద్రా. 315
వ. అప్పుడు. 316
క. అసురుల కమృతము వో యుట, వొసఁగదు పాములకుఁ బాలువోసినమాడ్కిన్
దోసఁ గగు నంచును వే తొక, దెసఁ గూర్చుండంగఁబెట్టి దేవాహితులన్. 317
వ. ఇట్లు రెండుపంక్తులుగా నేర్పరించి. 318

---

1 'సురలకు నిద్ధపౌరు' అ. ప్ర. 2 బుద్ధి.

సీ. వెగిరపడకుఁడీ ∫ వినుఁడు దానవులార, తడవుసేయక వత్తు ∫ దైత్యులార
యటు సక్కఁ గూర్చుండుఁ∫డని కన్ను లల్లార్చి, చనుఁగవపయ్యెద∫జాఱుఁదిగిచి
[1]వదినెమఱందుల∫వావులు కల్పించి, మర్మంబు లెడలించి ∫ మఱుఁగు సేసి
మెల్లనినగవుల ∫ మేనులు మఱపించి, కడుజాణమాటలఁ ∫ గాకుపఱిచి
ఆ. యసురవరుల నెల్ల ∫ నడకించి సురలను, దడవు సేయ వలదు ∫ దాఁవు డనుచు
వచ్చుకొలఁది నమృత∫వారి విభాగించెఁ, దరుణి దివిజు లెల్లఁ ∫ దనిసి పొగడ. 320

వ. అయ్యవసరంబున.

సీ. మనకు వేల్పులకును ∫ మందట లేకుండఁ, బంచి పెట్టెద నని ∫ పడఁతి వూనెఁ
దా నేల తప్పను ∫ దప్పదు తరళాక్షి, గాక ర మ్మనుచు వే∫గంబ చీర
మఱుమాట లాడదో ∫ మతి చూడకుండునో, చనుఁగవఁ గప్పనో∫చాలునను చు
నొండెడ కేఁగునో ∫ యొక్కింత సొలయునో, మనయెడఁ గంసునో ∫ మగువ యనుచు
ఆ. నెలఁతచూడ్కి∫గముల ∫నీ రై కరంగుచుఁ
బ్రణయభంగభీతి∫బద్ధు లగుచు
నూర కుండ్రి గాని ∫యువిద తే తెమ్మని
యడుగఁ జాల రై రి ∫ యసురవరులు. 321

వ. అప్పుడు. 322

మ. అమరవ్రాతములోనఁ జొచ్చి దివిజుం ∫ డై రాహు పీయూషపా
నము సేయం గని చంద్రభాస్కరులు స∫న్నల్ సేయ నారాయణుం
డమరారాతిశిరంబు చక్రహతిఁ దు∫న్మాడెన్ సుధాసిక్త మై
యమరత్వంబును జెందె మూర్ధము దదీ∫యాంగంబు నేలం బడెన్. 323

ఆ. అజుఁడు వానిశిరము ∫ నంబరవీథిని, గ్రహము సేసి పెట్టి ∫ గారవించె
వాఁడు పర్వములను ∫ వైరంబు దప్పక, భానుచంద్రములను ∫ బట్టు చుండు.

క. ఒకబొట్టుఁ జిక్క కుండఁగ, సకలసుధారసము సమర∫[2]సంఘంబులకుం
బ్రకటించి పోసి హరి దన, సుకరాకృతిఁ దాల్చె నసుర∫సుభటులు బెగడన్.

మ. అమరుల్ రక్కసులుం బ్రయాసబలస∫త్త్వార్థాభిమానంబులన్
సము లై లబ్ధవికల్పు లై రి యమరుల్ ∫ సంశ్రీయముం బొంది ర
య్యమరారుల్ బహుదుఃఖములన్ గనిరి తా ∫ మత్యంతదోర్దర్ప్య లై
కమలాక్షున్ శరణంబు వేఁడనిజనుల్ ∫ గల్యాణసంయుక్తులే. 326

—❁దేవాసురయుద్ధము❁—

క. దానవు లమృతము దా∫వం, బూని పయోరాశిఁ ద్రచ్చి ∫ పొగిలినమాడ్కిన్
శ్రీనాథపరాఙ్ముఖు లగు, హీనులు వొఁదఁగఁ జాల ∫ రిష్టార్థంబుల్. 327

క. శోధించి జలధి నమృతము, సాధించి నిలింపవైరి∫చయుర్గతులన్

---

1 ‘వదినెమఱందలి’ అ. ప్ర. 2 సంఘము కొల్ల ఁ.

రోధించి సురల కిడి హరి, బోధించి ఖగేంద్ర నెక్కి గ పోయె నరేంద్రా, 328

క. శుద్ధముగ సురల కమృతము, సిద్ధించిన నసురవరులు గ సిడిముడిపడుచుం
గ్రుద్ధులు నానాయుధన,న్నద్ధులు నయి యుద్ధమునకు గ నడచిరి బలిమిన్. 329

క. ధన్యులు వైరోచనిశిత,మన్యుప్రముఖులు మదాభిమానులు దమలో
ననోన్యవరణము బాహా, సిన్యాసంబులను బేర్చి గ చేసిరి కడిమిన్. 330

మ. అరుదై కామగ మై మయాసురకృతం గ బై లోకితాలోక్య మై
వరశస్త్రాస్త్రసమేత మై తరళ మై గ వైహాయసం బై మహా
సురమోదాన్విత మైనయానమున సంగ్రహోభిల్లెఁ బూర్ణేందుసు
స్థిరకాంతిఁ బలి చామరధ్వజచమూగ్రీ ప్రస్థితిఁ ముందటన్. 331

వ. మఱియు నముచి శంబర బాణ ద్విమూర్ధ కాలనాభ శకుని జంభోముఖ
ప్రహేతి హేతి భూతసంత్రాస హయగ్రీవ కపి లేల్వ లోత్కల మేఘదుందుభి
మయ త్రిపురాధిప విప్రచిత్తి విరోచన వజ్రదంష్ట్ర తారకారి ష్టారిష్టనేమి శుం
భ నిశుంభ శంకుశిరఃప్రముఖులును బాలోమ కాలేయులును నివాతకవచప్ర
భృతులును దక్కినదండమోధులునుం గూడికొని యరదంబులం దురగంబుల
మాతంగంబుల హరిణంబుల హరి కిరి శరభ మహిష గవయ ఖడ్గ గండభేరుండ
చమరీ జంబుక శార్దూల గో వృషాదిమృగంబులను గంక గృధ్ర కాక కుక్కుట
బక శ్యేన హంసాదివిహంగంబులను దిమి తిమింగిలాదిజలచరంబులను నరులను
నసురసురనికరవికృతవిగ్రహరూపంబు లగుజంతువులను నారోహించి తమకు నడి
యాలంబు లగుగొడుగులు పడగలు జోడుగైదువులు పక్కరలు బొమికిడికం
బులు మొద లగుపోటుము ట్లాయితంబుగఁ గైకొని వేఱువేఱ మొన లై విరో
చనసనందనుం డగుబలిముందట నిలువంబడిరి దేవేంద్రుండును నై రావతారూఢుం
డై వైశ్వానరవరుణవాయుదండధరాద్యనేకనిర్జరవాహినీసందోహంబును దాను
నెదురుపడి పిఱుతివియక మోహరించె నట్లు సంరంభసన్నాహసముత్సాహంబు
ల రెండుదెఱంగులవారునుం బోరాడువేడుకల మీఁ టగుమాటల సండడించు
చున్నసమయంబున. 332

సీ. వజ్రదంష్ట్రాంచితగ్రీవ్యజనంబులును బర్హ,చామరంబులు సితచ్ఛత్రములును
జిత్రవర్ణధ్వజగ్రీచేలంబులును వాత,చలితో త్తరోష్ణీషగ్రీజాలములును
జప్పళ్ళ నెసఁగుభూగ్రీషణకంకణంబులుఁ, జండాంశురోచులగ్రీశస్త్రములును
వివిధఖేటకములు గ వీరమాలికలును, బాణపూర్ణము లై నగ్రీతూణములును

ఆ. నిండి పెచ్చు రేఁగి గ నిర్జరాసురవీర, సైన్యయుగ్మకంబు గ సాల నొప్పె
గాహితతులతోడఁ గ గలహంబునకు వచ్చు, సాగరములభంగి గ జనవరేణ్య.

క. భేరీభాంకారంబులు, వారణఘీంకారములును గ వరహరిహేషల్
భూరిరథనేమిరవములు, ఘోరము లై పెల్లగించెఁ గ గులశైలములన్. 334

వ. ఇవ్విధంబున నుభయబలంబులును మోహరించి బలియు నింద్రుండును దారకుండు
ను గుహుండును హేతియు వరుణుండును బ్రహేతియు మిత్రుండును గాలనాభుం
డును యముండును మయుండును విశ్వకర్మయు శంబరుండును ద్వష్టయు విరోచ
నుండును సవితయు నముచియుఁ బరాజితుండును వృషపర్వుండును నశ్వి దేవతలు
ను బలిసుతబాణాదిపుత్రశతంబును సూర్యుండును రాహువును సోముండును
బులోముండును ననిలుండును శుంభనిశుంభులును భద్రకాళీదేవియు జంభుండును
వృషాకపియును మహిషుండు విభావసుండును నిల్వలవాతాపులును బ్రహ్మపు
త్రులును దుర్మర్షణుండునుఁ గామదేవుండును నుత్కలుండును మాతృకాగణం
బును శుక్రుండును బృహస్పతియు నరకుండును శనైశ్చరుండును నివాతకవ
చులు మరుత్తులును గాలేయులును వసువులు నమరులును బౌలోములును [1]విశ్వే
దేవగణంబును గ్రోధవశులును రుద్రులును నివ్విధంబునం గలసి పెనంగి ద్వంద్వ
యుద్ధంబు సేయుచు మఱియు రథికులు రథికులను పదాతులు పదాతులను (నాహ
నారూఢులు వాహనారూఢులనుం) దాఁకి సింహనాదంబులు సేయుచు నట్టహా
సంబు లిచ్చుచు నాహ్వానంబు లొసంగుచు ననోన్యతిరస్కారంబులు సేయుచు
బాహునాదంబుల విజృంభించుచుఁ బెనుబొబ్బల నుబ్బి రేఁగుచు హుంకరిం
చుచు నహంకరించుచు ధనుర్గుణంబులఁ డంకరించుచు శరంబుల నాటించు
చుఁ బరశువుల నఱకుచుఁ జక్రంబులం జెక్కుచు శక్తులం దునుముచుఁ గశలం
బెట్టుచుఁ గుఠారంబులఁ బొడుచుచు గదల నడుచుచుఁ(గరంబులఁ బొడుచుచుఁ)
గరవాలంబుల వ్రేయుచుఁ బట్టిసంబుల నొంచుచుఁ బ్రాసంబులం ద్రెంచుచుఁ
బాశంబులం గట్టుచుఁ బరిఘంబుల మొత్తుచు ముసలంబుల మోఁదుచు ముద్గ
రంబులఁ జలిపించుచు ముష్టివలయంబుల ఘట్టించుచుఁ దోమరంబుల నుఱు
ముచు శూలంబులఁ జిమ్ముచు నఖంబులం జీరుచుఁ దరుశైలంబుల నువ్వుచు
నుల్లకంబులం జూఁడుచు నిట్లు బహువిధంబులం గలహవిహారంబులు సలుపు
నవసరంబున భిన్నంబు లైనశిరంబులును విచ్ఛిన్నంబు లైనకపాలంబులును వికల
లంబు లైనకపోలంబులును జిక్కువడినకేశబంధంబులును భగ్నంబు లైనదం
తంబులును గృత్తంబు లైనభుజంబులును ఖండితంబు లైనకరంబులును విదళి
తంబు లైనమధ్యంబులును వివృతంబు లైనవదనబింబంబులును వికలంబు లైన
నయనంబులును వికీర్ణంబు లయినకర్ణంబులును విశీర్ణంబు లైననాసికలును విఱిగి
పడినయూరుదేశంబులును విసంధు లయినపదంబులును జిరిగినకంకటంబు
లును రాలినభూషణంబులును వ్రాలినకేతనంబులును గూలినచత్త్రంబులును
మ్రొగ్గినగజంబులును ను గ్గయినరథంబులును నుఱు మైనహయంబులును జింద

---

1 సకోధవశు లైన రుద్రవిశ్వేదేవతలును గ్రోధవశు లై తక్కినరక్కసులును దక్కినసుర
లను దాఁకి

అవందఅ లైనభటసమూహంబులును నొరలెడుకొఅప్రాణంబులును నుబ్బి యూ
డెడుభూతంబులును బాతెడుర క్తప్రవాహంబులును గట్టలు గొన్నమాంసంబు
లును నెగసి తిరిగెడికబంధంబులును గలకలంబులు సేయుకంకగృధ్రాదివిహంగం
బులు నయి యొప్పునప్పో రతిఘోరం బయ్యె నప్పుడు. 335

శా. నాకాధీశుఁ బదింట మూఁట గజముల్ నాల్గింట గుఱ్ఱంబులఁ
ఏకాస్త్రంబున సారథిం జొనిపె దైత్యేంద్రుండు దా నావియ
ల్లోకాధీశుఁడు ద్రుంచి యన్నిటిని దోర్దండోన్నిభల్లంబులఁ
రా కుండఁ 1రిపువర్గముం దునిమె గీర్వాణారి యగ్గింపఁగన్. 336

సీ. తనతూపు లన్నియుఁ దరమిడి శక్రుండు, నఱికిన జోదువిన్నను మెఱసి
బలి మహాశక్తి చేఁ బట్టిన నదియును, నతఁడు ఖండించె నత్యద్భుతముగ
మఱి ప్రాసశూలతోమరములు గైకొన్నఁ, దోర్దండోడ నవియును దునిమి వైచె
నంతటఁ బోకయెయ్యది వాఁడు సారించెఁ, దొడరి తా నదియును దుమురుసేసె

ఆ. నసురభర్త విరథుఁ డై పోయి పగఱకుఁ, గానఁబడక వివిధకపటవృత్తి
నేర్పు మెఱసి మాయ నిర్మించె మింటను, వేల్పుగములు గూడి వెఱఁగుపడఁగ.

వ. ఇట్లు దానవేంద్రునిమాయావిశేషవిధానంబున సురానీకంబుపైఁ బర్వతంబులు
వడియె దావాగ్నిదందహ్యమానతరువర్షంబులు గురిసె సటంకశిఖరనికరశిలా
సారంబులు గప్పె మహోరగదందశూకంబులు గఱచె వృశ్చికంబులుఁ గీ
ఱె వరాహవ్యాఘ్రసింహంబులు గదిసి విదళింప దొరఁకొనియె వనగజంబులు
మట్టి మల్లాడం జొచ్చె శూలహస్తులు దిగంబరులు నై రండు రండని బలురక్క
సులు శతసహస్రసంఖ్యలు భేదనచ్ఛేదనభాషణంబు లాడం దొడంగిరి వికృత
వదనులు గదాదండధారులు నాలంబితకేశభారులు విపాశులు నై యనేకరా
క్షసవీరులు పోసీకు పోసీకుఁడు తునుము తునుముం డని వెనుతగిలిరి పరుషగం
భీరనిర్ఘాతసమేతంబు లయినజీమూతసంఘాతంబులు (వాతాహతంబు లై)
యుప్పతిల్లిన నిప్పులకుప్పలు మంటలప్రోవులుం గురిసె మహోపవనవిజృంభితం
బైనకార్చిచ్చు ప్రళయానలంబుచందంబునం దరికొనియెఁ బ్రచండఝంఝానిల
ప్రేరితసముత్తుంగతరంగావర్తభీషణం బయినమహార్ణవంబు సెలియలికట్ట దాఁటి
వెల్లివిరిసిన ట్లయి యుండె నాసమయంబునం బ్రళయకాలంబునుంబోలె మిన్ను
మన్నును రేయుం బగలు నెఱుంగ రా దయ్యె నయ్యవసరంబున. 338

క. ఆయసురేంద్రునిబహుతర,మాయాజాలంబులకును మా తెఱుఁగక వ
జ్రాయుధముఖరాదిత్యు ల,పాయంబునఁ బొంది చిక్కి వడిరి నరేంద్రా. 339

వ. అప్పుడు. 340

క. ఇయ్యసురులచేఁ జిక్కితి, మెయ్యది వెర వెందుఁ జొత్తు మిటు వొలయఁ గదే

1 రిపుసర్వముం దునుము నిర్వాణార్థభంగిఁ దెసన్.

యయ్యా దేవ జనార్దన, కుయ్యో కుయ్యో యటంచుఁ గ్రూయిడి రమరుల్.
వ. అయ్యెడ. 342
మ. విహగేంద్రాశ్వనిరూఢుఁ డై మణిరమాగ్రవిభ్రాజితోరస్కుఁ డై
బహుశస్త్రీ స్త్రీమహాభుజాకలితుఁ డై గ్ర భాస్వత్కిరీటాదిదు
స్సహుఁ డై నవ్యపిశంగవస్త్రిధరుఁ డై గ్ర సంఫుల్లపద్మాక్షుఁ డై
విహితాలంకృతితోడ మాధవుఁడు దా గ్ర వేంచేసె నచ్చోటికిన్. 343
చ. అసురులమాయ లన్నియును గ్ర నబ్జభవాత్మజుఁడు వచ్చినంతటఁ
గసిబిస లై నిరర్థమయి గ్ర గ్రక్కునఁ బోయెను నిద్ర నొంది సం
తసమున మేలుకొన్నగతిఁ గ్ర దాల్చి చెలంగిరి వేల్పు లందఱుం
బస సెడ కేల యుండు హరిగ్రపాదపరిష్కృతి సేయ నాపదల్. 344
వ. అయ్యెడ. 345
ఆ. కాలనేమిఘోరగ్రకంఠీరవము నెక్కి, తార్క్ష్యశిరము శూలగ్రధారఁ బొడువ
నతనిపోటుముట్టు గ్ర హరి గేల నంకించి, దానఁ జావఁ బొడిచె గ్ర దానవుననిన్. 346
క. పదపడి మాలిసుమాలులు, బెదరించినఁ దలలు ద్రుంచెఁ గ్ర బృథుచక్రహతిఁ
గదఁ గొని గరుడునితొక్కలు, సెదరించినమాల్యవంతుఁగ్రశిరముఁ ద్రెసెన్. 347
వ. ఇట్లు పరమపురుషుం డగుహరికరుణాపరత్వంబునం బ్రత్యుపలబ్ధమనస్కు
లై వరుణవాయువాసవప్రముఖులు పూర్వంబున నెవ్వ రెవ్వరితోఁ గయ్యంబు
సేయుదురు వారు వారలం దలపడి నొప్పించి రయ్యవసరంబున. 348
క. బాహుబలంబున నింద్రుఁడు, సాహసమున బలిని గెలువ గ్ర సమకట్టి నము
త్సాహమున వజ్ర మెత్తిన, హాహానినదంబు సేసి గ్ర రక్షలజనములున్. 349
వ. ఇట్లు సముద్యతభిదురహస్తుం డై యింద్రుండు దనపురోభాగంబునం బ్రకాశ
మించు చున్నవిరోచననందను నుపలక్షించి యి ట్లనియె. 350
మ. జగతిఁ వైరి మొఱంగి గెల్చుట యిసీ గ్ర శౌర్యంబె ధైర్యంబె తా
మగవాఁ డయ్యును దన్నుఁ దా నెఱిఁగి సాగ్రమర్థ్యంబునుం గల్గియుఁ
బగవానిం గని డాఁగెనేని మెయి సూగ్రపం జాలఁ డేనిం గటా
నగరే బంధులు దిట్టరే బుధులు గ్రన్యల్ గూర్తురే దానవా. 351
శా. మాయల్ సేయఁగ రాదు పో నగవులే గ్ర మాతోడిపోరాటముల్
దాయా చిక్కితి వ్రక్కలించెద వడిఁ గ్ర దంభోళిధారాహతిఁ
నీయిష్టార్థము లెల్లఁ జూడుము వెస గ్ర నీవారలం గూడుకో
నీయాటోపము నిర్జరేంద్రుఁ డడఁచుఁ గ్ర నేఁ డాజిలో దుర్మతీ. 352
వ. అని యుపాలంభించిన విని విరోచననందనుం డి ట్లనియె. 353
శా. నీవే పోటరివే సురేంద్ర జగతిఁ గ్ర నీ కేల గెల్పోటముల్
లేవే యెవ్వరిపాలఁ బోయినవి మే గ్ర ల్లీడుల్ విరించాదులుం

ద్రోవం జాలుదు రెవ్విధానమున సంగతోషింప శోకింప నా
దైవం బేమి కరస్థలామలకమే కదర్పోక్తులుం బాడియే. 354

ఆ. జయము లపజయములు గసంపద లాపద, లనిలచలితదీపికాంచలములు
చంద్రకళలు మేఘుగచయములు దరఁగలు, మెఱుఁగు లమరవర్య గమిట్టిపడకు.

వ. అని యిట్లూహించి. 356

క. వీరుఁడు దానవనాథుఁడు, నారసముల నింద్రుమేన గనాటించి మహా
ఘోరాయుధకల్పము లగు, శూరాలాపములు సెవులఁ గొనిపెఁ మతియున్. 358

వ. ఇట్లు తధ్యవాది యైనబలిచే నిరాకృతుం డై. 359

క. శత్రువునాక్షేపంబునఁ, దోత్రాహతగజముభంగిఁ గద్రుళ్లుచు బలి నా
వృత్రారి వీచి వైచిన, గోత్రాకృతి సతఁడు నేలఁ గూలె నరేంద్రా. 360

వ. అప్పుడు. 361

క. చెలికానిపాటు గనుఁగొని, బలిసఖుఁ డగుజంభుఁ డతులగతాహశక్తిం
జెలితనము సాల నెఱపుచు, నిలు నిలు మని వీఁకఁ దాఁకె గనిర్జరనాథున్. 362

క. పంచాననవాహనుఁ డై, చంచద్గద జంభుఁ డెత్తి గశైలారిని దాఁ
కించి సురేభంబును నొ, ప్పించి విజృంభించి యార్చి గపేర్చెం గడిమిన్. 363

క. వీఁక సెడి ఘనగదాహతిఁ, దోఁకయుఁ గదలింప లేక గదుస్సహపీడఁ
మోఁకరిలఁ బడియె నేలను, సోఁ కోర్వక దిగ్గజంబు గసుడిసుడిగొంచున్. 364

వ. అయ్యెడ. 365

క. సారథి వేయుహయంబుల, తే రాయితపటిచి తేర గదేవేంద్రుఁడు దా
నారోహించెను దైత్యుఁ డు,దారతి మాతలిని శూలగధారం బూడిచెన్. 366

ఆ. శూలనిహతి నొంది గస్రుక్కక యార్చిన, సూతు వెఱుకు మంచు గసురవిభుండు
వాసిశిరముఁ దునిమె గవజ్రఘాతంబున, దైత్యసేన లెల్లఁ గదల్లడిల్ల. 367

చ. చని సురనాథుచేఁ గలన గజంభుఁడు సచ్చుట నారదుండు సె
ప్పిన విని వానిభ్రాతలు గగభీరబలాధికుఁ డాబలుండు పా
కనముచు లాపురందరునిఁ గాంచి ఖరోక్తులఁ దూల నాడుచుఁ
ఘనజలధారలఁ నగముఁ గప్పినచాడ్పునఁ గప్పి రమ్ములన్. 368

సీ. విబుధలోకేంద్రుని గవేయిగుట్టంబుల, నన్నికోలల బలుఁ గడదర నేసె
నిన్నూట మాతలి గనిన్నూట రథమును, నారీతి నింద్రుప్రత్యంగకమును
వేధించెఁ బాకుండు గింట వాఁడ స్త్రింబు, లేయుట దొడుగుటగెఱుఁగరాదు
కనకపుంఖంబులగకాండంబు లొక పది,యేనింట సముచియు గనేసి యార్చె

ఆ. బలిమి నిట్లు మిగురు గపగవాని రథసూత,సహితు ముంచి రస్త్రగజాలములను
వనజలోకసఖుని గవానకాలంబున, మొగిలుగములు మునుఁగ గముంచునట్లు.

వ. అయ్యవసరంబున. 369

మ. అమరారాతులబాణజాలములపా ర్శ్వ లై పోయితే చెల్లరే
యమరాధీశ్వర యంచు ఖిన్నతరు లై ర్యంభోధిలోఁ జంచల
త్వమునం గ్రుంకువణిగ్జనంబుల క్రియ ర్ధై త్యాధిపవ్యూహమ
ధ్యమునం జిక్కిరి వేల్పు లందఱు విపర్ధ్వానంబులం జేయుచున్. 370

వ. అంత. 371

శా. ఓహో దేవతలార కు య్యిడకుఁ డే ర్నున్నాఁడ నం 1చంబుభృ
ద్వాహుం డాశరబద్ధపంజరము సంర్తం జించి తేజంబునఁ
వాహో పేతరథంబుతోడ వెలికిఁ ర్వచ్చెఁ నిశాంతోల్లస
న్నాహోత్సాహంబునఁ దూర్పునం బొడుచునార్మామార్తాండుచందంబునన్. 372

వ. ఇట్లు వెలువడి. 373

చ. విఱిగినసేనఁ గాంచి సుర ర్వీరుఁ డోహో యని బిట్టు చీరి క్ర
మ్మఱఁ బురికొల్పి పాకబలర్మ స్తకముల్ నిశితాస్త్రధారల
నెఱసినతీక్ష్ణవజ్రమున ర్నేలకు వ్రాల్చెను వానిచుట్టముల్
వెఱచిరితెచ్చుమూపతులు ర్విహ్వలు లై చెడి పాఱి రార్తితోన్. 374

వ. అప్పుడు సముచి నిలువంబడి. 375

మ. తనచుట్టంబులఁ జంపె వీఁ డనుచు నుర్యత్రోర్ధశోకాత్ముఁ డై
కనకాంతంబును నశ్మసారమయముల్ ర్ఘంటాసమేతంబు నై
జనదభ్రగ్గుస్సహా మైనశూలము నొగిఁ ర్సారించి వై చెఁ సురేం
ద్రునిపై దీ హతుండ వౌ దని మృగేంర్ద్రం బోలి గర్జించుచున్. 376

శా. ఆకాశంబున వచ్చుశూలమును జంర్భారాతి ఖండించి నా
నాకాండంబుల వానికంరము దెగ ర్నం భోళియుఁ వై చె న
స్తోకేంద్రాయుధముల్ సురారిగళముం ర్ద్రుంపంగ లేదయ్యె వాఁ
డాకసింపక నిల్చె దేవవిభుఁ డర్తాశ్చర్యముం బొందఁగన్. 377

వ. ఇట్లు నిలిచి యున్ననముచిం గనుంగొని వజ్రంబు ప్రతిహతం బగుటకు శంకించి
బలభేది దనమనంబున. 378

సీ. కొండలతెక్కలు ర్ఖండించి వైచుచో, వజ్ర మెన్నఁడు నింతర్వాఁడి సెడదు
వృత్రాసురాదుల ర్విదళించుచో నిది, దిరుగ దెన్నఁడు పనిఁ ర్దీర్ఘికాని
యింద్రుండఁగానొకో ర్యేను దంభోళియుఁ, గాదొకో యిది ప్రయోర్గంబుసెడెనొ
దనుజాధముఁడు మొనర్తాఁకుఁ దప్పించెనో, భిదురంబు నేఁ డేల ర్బెండుపడియె
ఆ. ననుచు వజ్ర వగవ ర్నార్ద్రశుష్కంబులఁ, జావ కుండఁ దపము ర్నలిపె నీతఁ
డితర మెద్ది యైన ర్నింద్ర ప్రయోగింపు, వైళ మనుచు దివ్య ర్వాణి వలికె. 379

వ. ఇట్లా దేశించినదివ్యవాణిపలుకు లాకర్ణించి (పురందరుండు) 380

---

1 చుం బృహద్బాహుం.

ఆ. ఆ త్మబుద్ధిఁ దలఁచి కృయార్ద్రంబు శుష్కంబు, గానిసాధనంబు కృఫేన మనుచు
నది యమర్చి దాన కృనమరులు మెచ్చఁగ,నముచిశిరముఁ ద్రుంచె కృనాకవిభుఁడు.

వ. అయ్యవసరంబున. 382

సీ. పురుహూతు నగ్గించి కృపుష్పాంజలులు సేసి, మునులు దీవించిరి కృముదముతోడ
గంధర్వముఖ్యులుకృఘనుఁడు విశ్వావసుఁ,డును బరావసుఁడు నింకృపెనయఁ బాడి
రమరాంగనాజను కృలాడిరి దేవతా,చుంచుభులును మోసె కృదురములోన
వాయ్వగ్నిసమవ ర్తికృవరుణాదులును బ్రతి,ద్వంద్వాల గెల్చి రుకృద్దండవృత్తి

తే. నల్పమృగముల సింహంబుకృలట్ల తోలి, రమరవర్యులు దనుజుల కృనడతు వాయ
నజుఁడు వు త్తేర నారదుఁకృడరుగుదెంచె, దైత్యహరణంబు వారింప కృధరణినాథ.

వ. వచ్చి సురలకు నారదుం డి ట్లనియె. 384

శా. సిద్ధించెఁ సురలార మీ కమృతముఁ కృశ్రీనాథసంప్రాప్తు లై
వృద్ధిం బొందితి రెల్లవారలును వికృద్వేషుల్ మృతిం బొంది రీ
యుద్ధం బేటికి నింకఁ జాలుఁ బని లే కృదోహో పురే యంచు సం
బద్ధాలాపము లాడి మాన్చె సురలఁ కృబొండవ్యవంశాగ్రణీ. 385

ప. ఇట్లు నారదవచననియుక్తు లై రాక్షసులతోడిసంగ్రామంబు సాలించి సకలదేవ
ముఖ్యులును ద్రివిష్టపంబునకుం జనిరి హతశేషు లైనదైత్యదానవులు విషణ్ణుం
డైనబలిం చోడ్కొని పశ్చిమశిఖరిశిఖరంబుఁ జేరిరి విధ్వంసమానకంధరు లై విన
ష్టదేహు లగుయామినీచరుల నెల్లను శుక్రుండు మృతసంజీవని యైనతనవిద్య
పెంపునంజేసి బ్రదికించె బలియును భృర్గవానుగ్రహంబున విగతశరీరవేదనుం
డై పరాజితుం డయ్యును లోకకాలవిచక్షణుం డగుటంజేసి దుఃఖపడక యుండె
ననిఁ జెప్పి రాజునకు శుకుం డి ట్లనియె. 386

సీ. కైలాసగిరిమీఁద కృఖండేందుభూషణుం, డొకనాఁడు గొలువున కృనున్నవేళ
నంగన యై విష్ణుఁ కృడసురుల వంచించి, సురలకు నమృతంబు కృసూఱ లిడుట
విని దేవియును దానుకృవృషభేంద్రగమనుఁడై కడువేడ్క భూతసంకృములుగొలువ
మధుసూదనుం డున్నకృమందిరంబున కేఁగి, పురుషోత్తమునిచేతఁ కృబూజ వడసి

తే. తానుగూర్చుండిపూజించెకృదనుజవైరి, గుశలమేమీకు మాకునుకృగుశలమనుచు
మధురభాషలహరిమీఁదకృమైత్రి నెఱపి, హరుఁడుపద్మాక్షుఁజూచియికృట్లనియెఁ బ్రీతి.

సీ. దేవ జగన్మయ కృదేవేశ జగదీశ, కాలజగద్వ్యాపకృకస్వరూప
యఖిలభావములకు కృనాత్మయ సేతువు, నైనయీశ్వరుఁడ వాకృద్యంతములకు
మధ్యంబు బహిర్యను కృమతి లోపలయు లేక,పూర్ణమై యమృతమైకృభూరిసత్య
మానందచిన్మాత్ర కృవికార మాద్య మ,నన్య మశోకంబు కృనగుణ మఖిల

తే. సంభవస్థితిలయమూల కృదంభకంబు, నైనబ్రహ్మంబు నీవ నీకృయంఘ్రియుగము
నుభయసంగవిసృష్టు లై కృయున్నమునులు, గోరి కైవల్యకాము లై కృకొల్తురెపుడు.

సీ. భావించి కొందఱు బ్రహ్మంబు నీ వని, తలపోసి కొందఱు ధర్మ మనియుఁ
జర్చించి కొందఱు సకలదిశ్వరుఁ డని,నరవిఁ గొందఱు శక్తిసహితుఁ డనియుఁ
జింతించి కొందఱు చిరతరుం డవ్యయుఁ,డాత్మతంత్రుఁడు పరుండధికుఁడనియుఁ
దొడరి యూహింతురు తుది నద్వయాద్వయ, సదసద్విశిష్టసంశ్రయుఁడ వీవ
తే. తలఁప నొక్కింతవస్తుభేదంబుగలదె, కంకణాదులుఁ బసిఁడి యొక్కటియ కాదె
కడలుపైకొన్నవార్ధియొక్కటియకాదె, భేద మంచును నినువి కల్పింపవలదు.
సీ. యద్వీలాసము మరీచ్యాదు లెఱుంగరు, నెన్నఁడుఁ జెడకుండు నేను నెఱుఁగ
యన్మాయ నంధు లై యమరాసురాదులు, వనరెద రఁట యున్నవార లెంత
యేరూపమునఁ బొంద కేపారుదువు నీవు, రూపి వై సకలంబు రూపు సేయ
రక్షింపఁ జెఱుపఁ గారణ మైనసచరాచ,రాఖ్య మై విలసిల్లు దంబరమున
తే. ననిలుఁ డేరీతి విహరించు నట్ల నీవు, గలసి వర్తింతు సర్వాత్మకత్వ మొప్ప
జగములకు నెల్ల బంధమోక్షములు నీవ, నీవ సర్వంబు దలపోయ నీరజాక్ష.
ము. ఘనతఁ నీమగపోఁడుములో పలుమఱుం గన్నారముఁ వేమఱుఁ
నిను విన్నారముఁ జూడ మెన్నఁడును ముఁ నీయాఁడుఁజందంబు మో
హిని వై దైత్యులఁ గన్నఁబ్రామి యమృతం బిం‌ద్రాదిదేవాళి కి
చ్చిననీరూపముఁ జూపుమా కుతుకముం జిత్తంబునం బుట్టెడిన్. 391
క. మగనాఁడ వయ్యు జగములఁ, దగులం జిక్కులను బెట్టుదంటకు నీకుఁ
మగువతనంబున జగములఁ, దగులము బొందింప 1నెంతదడవు ముకుందా. 392
వ. అని పలుకుచున్నకోలపాణిచే నపేక్షితుం డై విష్ణుండు భావగంభీరం బగునవ్వు
నివ్వటిల్ల నవ్వామదేవున కిట్లనియె. 393
శా. శ్రీకంఠా నిను నీవ నేమఱుకుమీ చిత్తంబు రంజించెదఁ
నాకద్వేషుల డాఁగురించుటకు నై నాఁ డేను గైకొన్నకాం
తాకారంబు జగన్నివాసజనము నీ వై చూచెదే జూపెదం
గైకో నర్హము లండ్రు కామకులు సంకల్పప్రభూతాత్మముల్. 394
హరి దనమోహినీరూపంబుచే నీశ్వరుని మోహింపఁ జేయుట.
వ. అని పలికి కమలలోచనుం డంతర్హితుం డయ్యె నయ్యుమాసహితుం డయిన
భవుండు విష్ణుం డెట్లు వోయెనో యెందుఁ బొచ్చెనో యని దశదిశలం గలయ
నవలోకించు చుండం దనపురోభాగంబున. 395
సీ. ఒకయెలదోఁటలో నొకవీథి నొకనీడఁ, గుచకుంభములమీఁదికొంగు దలఁగఁ
గబరికాబంధంబు గంపింప నుదుటిపైఁ, జికురజాలంబులు సిక్కువడఁగ
ననుమాన మై మధ్య మల్లాడఁ జెక్కులఁ, గర్ణకుండలకాంతి గంతు లిడఁగ
నాలోహభరమున నడుగులు దడఁబడ, దృగ్దీప్తిసంఘంబు దిశలఁ గప్ప

1 గొంతదడవె,

తే. వామకరమున జాతీనగ్రవలునఁ బట్టి, కనకనూపురయుగళంబు గ్రగల్లనంగఁ
గంకణంబులఝుణఝుణగ్రత్కార మెసఁగ, బంతిచే నాడుప్రాయంపుగ్రటింతిఁ గనియె.

వ. కని మున్ను మగువ మరగి సగ మయినమగవాఁ డమ్మగువవయోరూపగుణ
విలాసంబులు దన్ను నూరింపం గనుఱెప్ప వ్రేయక తప్పక చూచి మెత్తనయిన
చిత్తంబున. 397

శా. ఈకాంతాజనరత్న మెవ్వరిదొకో గ్రయీయాఁడుగూపంబు మున్నేకల్పంబులయందుఁ గాన మజుఁ డీగ్రయింతిఁ సృజింపంగఁ దా
లే కుం కొల్ల నిజంబు వల్లభత నిగ్రలీలావతిం జేరఁగా
నేకాంతుండు గలండొ క్రీడలకు నాగ్రకీయింతి సిద్ధించునే. 398

వ. అని మతియుం జెఱుకువిలుతునిమెఱుపడిఁ దరపినఁ బెఱిగిరుదు వెఱంగుపడం దెఱువ
దుఱిమికొనినతుఱుముబిగిముడి వడలి కడలి భుజముల మెడల నొడల నదిరి చెదరి
నకురులు నొసలిమృగమదతిలకంపుటసలు మసలిన విసవిస నగుమొగముమెఱుం
గులు దశదిశలం బసలుకొలుపఁ జిఱునగవు మెఱయ నునుఁజెమటం దడంబడి
పులకరములు కులకరములు గొన హృదయాసంధకందం బగుకందుకంబు గరార
విందంబునం దమర్చి యక్కునం జేర్చిచెక్కున హత్తించి చుబుకంబు మోపి చూ
చుకంబులం గదియించి నఖంబుల మీటుచు మెల్ల(మెల్లన)గెల్లాడుకర(కమలం
బుల) కనకమణివలయంబులు ఝుణఝుణ యనం గుచకలశంబు లొండొంటి
నొరయ నెడమఁ గుడిం దడంబడఁ గ్రమ్మున నెగురఁ జిమ్ముచు నెగురఁజిమ్మి తన
కుఁ దానె కొన్నిచిన్నిపన్నిదంబులు సేసికొని బడుగునడుము బెడఁకి వడవడ వడం
క నతీతిసరులు గలయంబడఁ దిరుగుచు (తిరుగునెడఁ) బెనఁకువలుగొనఁ జెవులతొ
డవులరుచులు[1]గటముల నటనములు సలుపఁ బవిరితిరిగియొడియుచు నొడిసి కెలం
కులకుఁ జడియుచు జడిసి జడనుపడక వలువ నెలవెడలి దిగంబడం[2]గటిస్థలంబునఁ
గాంచీకనకమణికింకిణులు మొరయఁ జరణకటకమ్ములు గల్లుగల్లుమనం గరకంక
ణమణిగణములు మెఱయ వెనుకొని యుతికి పట్టుచుఁ బట్టి పుడమిం బడనైచి
పాటువెంటన మింటికెగసి కెంటక కరంబునం గరంబు దిరం బయి పలుమఱు మర
ల నడుచుచు నెగయునెడం దిగంబడుతఱిని నీలంపుమెఱుంగునిగ్గుసోగపగ్గంబుల
వలులు వైచి రాఁ దిగిచినపగిది వెనుకొనంగ విలోకనజాలంబులు నిగిడించుచు మగి
డించుచుఁ గరలాఘవంబున నొకటి పది నూఱు వేయి సేసి నేర్పు వాటించుచు
నరుణచరణకమలరుచుల నుషఃశిఖరిశిఖరతరణికరణి సేయుచు ముఖచంద్రచం
ద్రికలఁ జంద్రమండలంబులు గావించుచు నెడనెడ నురోజదుర్గనిర్గతచేలాంచలం
బుఁ జక్కనొత్తుచుఁ గపోలపాలికాలోలఘర్మజలబిందుబృందంబుల నఖాంకు
రంబుల నోసరించుచు నధరబింబఫలభ్రాంతిసమాగతరాజకీరంబులం జోపుచు

1 గటీరముల. 2 గటిగుణంబు మొరయ.

ముఖసరోజపరిమళాస క్తమత్తమధుకరంబుల నివారించుచు మందగమనాభ్యాస కుతూహలాయ త్తమరాళయుగళంబులకుం దలంగుచు విలాసవీక్షణానందితమ యూరమిథునంబులకు నెడగలుగుచుఁ బొదరిండ్లIయీఆములకుం బోక మలంగు చు నరసకిసలయాస్వాదకాముకకలకంఠదంపతులకు దూరించుచుఁ దీఁగయుయ్యె లల నూఁగుచు మాధవీమండపంబు లెక్కుచుఁ గుసుమరేణుపటలంబులగుబ్బ ల్లి న్నాఁకుచు మకరందస్యందబిందుబృందంబు నుత్తరించుచుఁ గృతకశైలంబులఁ బొడసూపుచు నున్నతకేతకీస్తంభంబుల నొరగుచుఁ బుష్పనళినచితవాతాయనం బులందొంగిచూచుచుఁగమలకాండపాలికల నాలంబించుచుఁజంపకదేహళీమధ్య బుల నిలువంబడుచుఁ గదళికాపత్రికావాటంబుల నున్ఘాటించుచుఁ బరాగనిర్మిత సాలభంజికానివహంబుల నాదరించుచు మణికుట్టిమంబుల మురియుచుఁ జంద్ర కాంతవేదికల నొలయుచు రత్నపంజరశారికానివహంబులకుం జదువులు నెప్పు చుఁ గోరినక్రియం జూచుచుఁ జూచినక్రియ మెచ్చుచు మెచ్చినక్రియ వెఱఁగు పడుచు వెఱఁగుపడినక్రియ మఱచుచు మఱువక యేకాంతం బగునవ్వనాంతం బున ననంతవిభ్రమంబుల జగన్మోహిని యై విహరించుచు నున్నసమయంబున.

ఆ. వాలుఁగంటివాఁడిచూలారుఁజూపుల, ఝరులి ధైర్య మెల్లఁ జొలుపోయి
తఱులి యెఱుక లేక మఱచె గుణంబుల, నాలి మఱచె నిజగణాలి మఱచె.

వ. అప్పుడు. 401

ఆ. ఎగుర వైచి పట్ట నెడలేమిఁ జేదప్పి, వ్రాలుబంతిఁ గొనఁగ నెచ్చునెడను
బడఁతివలువ వీడి పడియె మారుతహతిఁ, జంద్రధరునిమనము సంచలింప.

మ. రుచిరాపాంగిని వస్త్రిబంధనపర రోమాంచవిభ్రాజితం
గుచభారానమితం గరద్వయపుటీగూఢీకృతాంగిం జల
త్కచబంధం గని మన్మథాతురత నాకంపించి శంభుండు ల
జ్జ చలింపం దనకాంత సూడఁ గదిసెం జంద్రాస్యకేల్దమ్మికిన్. 403

ఆ. పదము సేర వచ్చుఫాలాక్షుఁ బొడగని, చీర వీడి పడినసిగ్గుతోడ
మగువ నగుచుఁ దరులమాటున డాఁగెను, వేల్పుఱేఁడు నబలవెంటఁ బడియె.

మ. ప్రబలోద్యత్కరిణిం గరీంద్రుఁడు రమింపఁ వచ్చులీలఁ శివుం
డబలా పోకుము పోకవే యనుచు డాయం బాఱి కెంగేలఁ ద
త్కబరీబంధము వట్టి సంభ్రమముతోఁ గౌఁగిళ్ల నోలార్చె సం
తబహిఃప్రక్రియ నెట్టకేనిఁ గదియం దద్భాహునిర్ముక్త యై. 405

సీ. వీడి వెన్నున నాడువేణీభరంబుతో, జఘనభారాగతశ్రాంతితోడ
మాయావధూటియై మరలిచూచుచుఁ బాఱు, విష్ణు నద్భుతకర్మవెంటఁ దగిలి
యీశాను మరల జయించె మరుం డనఁ, గరిణి వెన్నునకరికరణిఁ దాల్చి

---

1 యిఱుములకుం. 2 బహుప్రక్రియ.

కొండలు నేఱులుఁ గొలఁకులు వనములు, హరుఁడు దాఁటి సనంగఁ నమ్మహాత్మ
తే. నిర్మలామోఘరేతంబుఁ నేలమీఁదఁ, బడినచో నెల్ల వెండియుఁ బసిఁడియయ్యె
ధరణీవీర్యంబువడఁ దన్నుఁదాఁ నెఱింగి, దేవమాయాజడత్వంబుఁదెలిసెహరుఁడు.
క. జగదాత్మకుఁ డగుశంభుఁడు, మగిడెను హరి నెఱిఁగి తనదుఁమాహాత్మ్యమునఁ
విగతత్రపుఁడై నిలిచెను, మగువతనం బుడిగి హరియుఁ మగవాఁడయ్యెన్. 407
ఆ. కాముఁగెలువవచ్చుఁ గాలారి గావచ్చు, మృత్యుజయముగలిగి మెఱయవచ్చు
నాఁడువారిచూపుఁటంపఱ గెలుపంగ, వశముఁ గాదు త్రిపురఁనైరి కైన. 408
వ. ఇట్లు పురుషాకారంబు వహించినహరి హరున కిట్లనియె. 409
సీ. నిఖలదేవోత్తమ నీవొక్కఁడుఁ దక్క, నెవ్వఁడు నామాయ నెఱుఁగ నేర్చు
మానిని యైననాఁమాయచే మునుఁగక, ధృతమోహితుండ వై తెలిసి తీవు
కాలరూపంబునఁ గాలంబుతోడ నా, యందును నీమాయ యధివసించు
నీమాయ నన్ను జఁయింప నేరదు నిజ, మకృతాత్ములకు నెల్ల నఁనుపలభ్య
తే. నేఁడు నీనిష్ఠపెంపున నిలిచి తనుచు, సత్కరించిన సఖ్యంబు సాల నెఱపి
దక్షసుతయునుగణములుఁదన్నుఁగొలువ, భవుఁడువిచ్చేసెఁదగనిజభవనమునకు.
శా. పారావారము దద్ధుచో గిరిసముఁద్యాభ్రార్థ మై కచ్ఛపా
కారుం డైనరమేశువర్తనము నాఁకర్ణింపఁ గీర్తింప సం
సారాంభోనిధిలో మునుంగక జనుల్ నసంశ్రేయమున్ బొంది వి
స్తారోదారసుఖంబుఁ జెందుదురు తత్ధ్యం బెంతయున్ భూవరా. 411
మ. ఎలమిన్ దైత్యుల నాఁడురూపమున మోఁహింపించి పీయూషమున్
జలితాపన్నులకున్ సురోత్తములకుం నజక్కఁ విభాగించి ని
ర్మలశేఖల్ విలసిల్లుశ్రీవిభునిఁ దనఁన్మాయావధూరూపమున్
దలఁతున్ మ్రొక్కుదు నాత్మలోన దురితధ్వాంతోగ్రదీపంబుగన్. 412
వ. అని చెప్పి శుకుం డిట్లనియె. 413
తే. నరవరాధీశ యిప్పుడు నడచు చున్న, వాఁడు సప్తమనువు వై వస్వతుండు
శ్రాద్ధదేవుండు నందురు జనులు వానిఁ, బదురు నందను లతనికిఁ బ్రకటబలులు.
వ. వార లిక్ష్వాకుండును నభగుండును ధృష్టుండును శర్యాతియు నరిష్యంతుండును
నాభాగుండును దిష్టుండును గరూశకుండును బృషధ్రుండును వసుమంతుండు
ను ననువారు పదుగురురాజులు పురందరుం డనువాఁ డింద్రుం డాదిత్యమరుద్వ
సురుద్రసంజ్ఞలు గలవారు దేవతలు గౌతమకశ్యపాత్రివిశ్వామిత్రజమదగ్ని భర
ద్వాజవసిష్ఠు లనువారు సప్తర్షు లయి యున్నవా రందుఁ గశ్యపున కదితిగర్భం
బున విష్ణుండు వామనరూపుం డై జనియించి యిందావరజుం డయ్యె నిప్పు
డేడుమన్వంతరంబులు సెప్పంబడియె రాఁ గలమన్వంతరంబులును (శీహరిపరా
క్రమంబునుం) జెప్పంబడియెడు(దత్తావధానుండ వై) విను మని శుకుం డిట్లనియె.

సీ. జననాథ సంజ్ఞాయు గ్ఛాయము ననువాగు, గల రర్కు_నకు విశ్వగ్గకర్మ తనయ
లిరువురు వల్లభ గ్గలిత మున్న చెప్పితిఁ, బరఁగుఁ దృతీయయు గ్గబడబ యనఁగ
సంజ్ఞకు యముఁడును గ్ఛాయ్ధదేవుండును, యమునయుఁ బుట్టిరి గ్గహర్ష మెసఁగ
ఛాయకుఁ దపతియు గ్గసావర్ణియును శ్నై,శ్చరుఁడును గలిగిరి గ్గసంవరణుఁడు

తే. దపతి నాలిఁగఁ గైకొనెఁ గ్గదా వరించి, యశ్వియుగళంబు బడబకు గ్గనవతరించె
వచ్చునష్టమవసువు సాగ్గనర్ణి వాఁడు, తపము సేయుచు నున్నాఁడు గ్ఛధరణినాథ.

క. ఒకపరి సూచిన నుండియు, నొకపరి సూడంగ లేక గ్ఛయుండుసిరులకై
యొకనొకనిచేటువేళకు, నొకఁ డొక్కఁడు మనువుఁ గాచి గ్ఛయుండు నరేంద్రా.

వ. సూర్యసావర్ణిమన్వంతరంబున నతనితనయులు నిర్మోహవిరజస్కాద్యులు రాజులును సుతపోవిరజోమృతప్రభు లనువారు దేవతలును గాఁ గలరు గాలవుండును దీప్తిమంతుండును పరశురాముండును ద్రోణపుత్రుం డగుసశ్వత్థామయుఁ గృపుండును మజ్జనకుం డగుబాదరాయణుండును ఋశ్యశృంగుండును సప్తర్షులయ్యెదరు వార లిప్పుడు గమతమయోగబలంబుల నిజాశ్రమమండలంబులం జరియించు చున్నవారు విరోచననందనుం డగుబలి యిందుఁ డయ్యెడు నని చెప్పి శుకుం డిట్లనియె. 418

సీ. బలి మున్ను నాకంబు గ్ఛబలిమిమై జేకొన్న,వామనుం డై హరి గ్ఛవచ్చి వేఁడఁ
బాదత్రయం బిచ్చి గ్ఛభగవన్నిబద్ధుఁ డై, సురమందిరముకంటె గ్ఛసుభగ మైన
సుతలలోకంబున గ్ఛసుస్థితి నున్నాఁడు, [1]వెత లేక యటమీఁద గ్ఛవేదగుహికి
నాసరస్వతికిఁ దా గ్ఛనట సార్వభౌముండు, నాఁ బ్రభు వయి హరి గ్ఛనాకవిభునిఁ

ఆ. బదవిహీనుఁ జేసి గ్ఛబలిఁ దెచ్చి నిలుపును, బలియు నిర్జరేంద్రగ్ఛపదము నొందు
నింద్రపదము హరికి గ్ఛనిచ్చినకతమున, దానఫలము సెడదు గ్ఛధరణినాథ. 419

వ. అట మీఁదటికాలంబున వరుణనందనుం డగుదక్షసావర్ణి తోమ్మిదవమను వయ్యెడు నతనికొడుకులు ధృతకేతుదీప్తకేతుప్రముఖులు రాజులును బరమరీచిగర్దాదులు నిర్జరులును నద్భుతుం డనువాఁ డింద్రుండును ద్యుతిమత్ప్రభృతు లగువారలు ఋషులును నయ్యెద రందు. 420

ఆ. దనుజహరణుఁ డంబుగ్ఛధార కాయుష్మంతు, నకు జనించి రక్షగ్గణంబు సేయ
మూఁడులోకములనుగ్గమోదంబుతోనేలు, నద్భుతాఖ్యనొప్పు గ్ఛనమగవిభుఁడు.

వ. మఱియు నుపశ్లోకసుతుం డగు బ్రహ్మసావర్ణి దశమమను వయ్యెడిఁ దత్పుత్రులు భూరిషేణాదులు భూపతులును హవిష్మత్ప్రముఖులు మునులును శంభుం డనువాఁ డింద్రుండును విబుద్ధాద్యులు నిర్జరులును నయ్యెద రందు. 422

ఆ. విశ్వసృజునియింట గ్ఛవిభుఁడు విషూచికి, సంభవించు నంశగ్గసహితుఁ డగుచుఁ
జెలిమి శంభుతోడఁ గ్ఛజేయువిష్వక్సేనుఁ, డనఁగ జగముఁ గాచు గ్ఛనవనినాథ.

---

1 తెఱఁ గొప్పనటమీఁద దేవగుహికి.

వ. మఱియుం దదాగమిష్యత్కాలంబున ధర్మసావర్ణి పదునొకండవమను వయ్యెడి మనుతనూజులు సత్యధర్మాదులు పదుండ్రుధరణిపతులును విహంగమకామగమన నిర్వాణరుచు లనువారు సురలును వైధృతుం డనువాఁ డింద్రుండును నరుణాదులు ఋషులును నయ్యెద రందు. 424

ఆ. అంబుజాతనేత్రుఁ డాసూర్యసూనుఁ డై, ధర్మసేతు వనఁగఁ దగ జనించి
వైభవాఢ్యుఁడగుచు వైధృతుఁ డలరంగఁ, గరుణఁ ద్రిజగములనుగావఁగలఁడు.

వ. మఱియుఁ దదభవిష్యత్సమయంబున భద్రసావర్ణి పండ్రెండవమను వయ్యెడి నతనినందనులు దేవవదుపదేవదేవజ్యేష్ఠాదులు వసుధాధిపతులును ఋతుధాముం డనువాఁ డిందుండును హరితాదులు వేల్పులును దపోమూర్తితపాగ్నిధ్రిగాదులు ఋషులును నయ్యెద రందు. 426

ఆ. జలజలోచనుండు సత్యతపస్సూనృ, తలకు సంభవించుఁ దనయుఁ డగుచు
ధరణిఁ గాచు నంచితస్వధామాఖ్యుఁ డై, మనువు సంతసింప మానవేంద్ర.

వ. మఱియుం దదేష్యత్కాలంబున నాత్మవంతుం డగుదేవసావర్ణి పదుమూఁడవమను వయ్యెడి మనుకుమారకులు చిత్రసేనవిచిత్రాదులు జగతీనాయకులును సుకర్మసుత్రామసంజ్ఞలు గలవారు బృందారకులును దివస్పతి యనువాఁ డింద్రుండును నిర్మోహతత్త్వదర్శాద్యులు ఋషులును నయ్యెద రందు. 428

ఆ. ధరణి దేవహోత్రదయితకు బృహతికి, యోగవిభుఁడు నాఁగ ననుభవించి
వనజనేత్రుఁ డాదివస్పతి కెంతయు, సౌఖ్య మాచరించు జగతినాథ. 429

వ. మఱియు నట వచ్చుకాలంబున నింద్రసావర్ణి పదునాలవమను వయ్యెడి మనునందనులు గంభీరవస్వాదులు రాజులును బవిత్రచాక్షుషు లనువారు దేవగణంబులును శుచి యనువాఁ డింద్రుండును నగ్నిబాహుశుచిశుక్రమాగధాదులు ఋషులును నయ్యెద రందు. 430

తే. తనర సత్రాయణునకు వితానయందు, భవమునొందెడిహరిబృహద్భానుఁడనగఁ
విస్తరించుఁ గ్రియాతంతువిసరములును, నాకవాసులు ముద మంద నరవరేణ్య.

క. జగతీశ త్రికాలములను, బొగడొందుమనుప్రకారములు సెప్పఁబడెం
దగఁ బదునలువురుమనువులుఁ, దెగ యుగములు వేయు నడవ దివమజునకగుచ్.

వ. అనినఁ బరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రున కిట్లనియె. 433

ఆ. ఈపదంబు లందు సీమనుప్రముఖుల, నెవ్వ రనుచు వార లేమికతన
నధికవిభవు లైరి హరి యేల జనియించె, నెఱుఁగఁ బలుకు

వ. అనినం బాదరాశర్యకుమారుం డిట్లనియె.

సీ. మనువులుమునులును మనుసుతు లింద్రులు, నమరుఁ
యాజ్ఞాదు లందఱు హరిపౌరుషాకృతు, లామనువులు

---

1 డేలంగ.

జగముల నడపుము గొరిగి నాల్గుయుగముల, కడపటఁ గాలసంగ్రస్తమైన
నిగమచయంబును గ్రనిజతపోబలముల, మరలఁ గాంతురు ఋషిగ్రవరులు దొంటి
తే పగిది ధర్మంబు నాలుగుగ్రపాదములును, గలిగి వర్తిల్లు మనువులు గ్రగమలనేత్ర
నాజ్ఞఁదిరుగుదు రేలుదుగ్రరవనిపతులు, జగతి భాగించి తమతమగ్రసమయములను.

వ. మఱియుం బ్రాప్తు లయినవారల నింద్రపదంబులను (బహుప్రకారంబుల దేవ పదంబులను) హరి ప్రతిష్ఠించు చుండు వారలు విహితకర్మంబుల జగత్త్రయం బునుం బరిపాలింతురు లోకంబులు సువృష్టు లై యుండు. 437

సీ. యోగీశరూపుఁ డై గ్రయోగంబుఁ జూపుచు, మహనీరూపమునఁ గగ్రర్మంబు దాల్చు
సర్గంబు సేయుఁ బ్రగ్రజాపతిరూపుఁ డై, యింద్రుఁ డై దైత్యుల గ్రనే పడంచు
జ్ఞానంబు నెఱిఁగించుఁ గ్ర జతురసిద్ధాకృతిఁ, గాలరూపమునఁ బాగ్రకంబు సేయు
నానావిధాకారగ్రనామగుణంబులఁ, గర్మలోచనులకుఁ గ్రగలఁడు లేఁడు

ఆ. చనినరూపములను గ్ర జనురూపముల నింకఁ, జనఁగ నున్నరూపగ్రచయము నతఁడు
వివిధుఁ డై యనేకగ్రవృత్తుల వెలిఁగించు, విష్ణుఁ డవ్యయుండు గ్ర విమలచరిత.

—❁ వామనచరిత్రకథాప్రారంభము. ❁—

వ. అనిన భూవరుం డి ట్లనియె. 439

మ. బలి నంభోరుహనేత్రుఁ డేమికొఱ కై గ్రపాదత్రయిఁ వేఁడె ని
శ్చలుఁడుఁ బూర్ణుఁడు లబ్ధకామఁడు రమాగ్రసంపన్నుఁ డై తాఁ బర
స్థలికిఁ దీనునిమాడ్కి నేల చనియెం గ్రద వ్పేమియుఁ లేక ని
ష్కలుషుఁ బంధన మేల చేసెను వినం గ్ర గౌతూహలం బయ్యెడిన్. 440

వ. అనిన మునినందనుం డి ట్లనియె. 441

సీ. పురుహూతుచే నొచ్చి గ్రపోయి భార్గవులచే, బలి యెట్టకేలకు గ్రబ్రదికి వారి
చిత్తంబు రాఁ గొల్చి గ్రశిష్యుఁ డై వర్తింప, వారు నాతనిభక్తిగ్రవలన మెచ్చి
విశ్వజిద్యాగంబు గ్రవిధితోడఁ జేయింప, భవ్యకాంచనపట్టగ్రబద్ధరథము
నర్కువాజులఁ బోలుగ్రహరులుఁ గంరీరవ,ధ్వజము మహాదివ్యగ్రధనువుఁ బూర్ణ

తే. తూణయుగళంబుఁగవచంబుగ్రదొలుతహోమ, పావకుండిచ్చెనమ్లానగ్రపద్మమాలఁ
[2]గలుషహరుఁ డగుతనతాతగ్రకరుణనొసఁగె, సోమసంకాశశంఖంబుగ్రశుక్రుఁడిచ్చె.

వ. ఇవ్విధంబున. 443

[ర]థియుఁ గృపాణియుఁ, దూణియు ధన్వియును స్రగ్వి గ్రతురగియు దేహ
[ర]క్షిమత, ప్రాణియు మణికనకవలయగ్రపాణియు నగుచున్. 444

[ం] దనిపి తగ్రద్భద్రోక్తులం బొంది పె
[దే]వతల నంగ్రతర్భక్తిఁ బూజించి ని
[రి] నమ్రశిరుఁ డై గ్రరాజద్రథారూఢుఁ డై.

[గ]మలజుం డిచ్చె నతనికిఁ గరుణతోడ.

వెలిఁగెఁ దానవభర్తృశైలశిఖరోగ్రద్వేల్లద్దవాగ్నిప్రభన్. 445

క. దండితమృత్యుకృతాంతులు, ఖండితసురసిద్ధసాధ్యగంధర్వాదుల్
పిండితదిశు లమరాహిత, దండాధీశ్వరులు సములు గదన్నుం గొలువన్. 446

క. చూపుల గగనము మ్రింగుచు, నేపున దివి భువియు నాతగీతల సేయన్
రూపించుచు దనుజేంద్రుఁడు, ప్రాపించెను దివిజనగరగపథము నరేంద్రా. 447

వ. ఇట్లు బలవంతుం డగుబలి సురేంద్రుని సాధింప సమకట్టి దండగమనంబు సేసి నిడుదపయ్యనంబులం జని చని. 448

మ. కనియెం బుణ్యజనౌకముఁ బ్రతతరోగస్వప్నపీడాన్నభూ
దనసంశోకముఁ బుష్పఫల్లవఫలోద్దామద్రుమానీకముఁ
స్వనితోద్ధూతపతాకముం బ్రవిచరద్వైమానికానీకముఁ
ఘనగంగాసలిలైకముఁ మఘవయుక్తశ్రీకముఁ నాకమున్. 449

వ. కని రక్కసులజోడు వెక్కసం బై చాల్పు గలవేల్పులనెలవులం దతీయం జొచ్చి చెచ్చెర ముందటికిం జనిచని ముందట నెడపడక మొన మోసి యిగురుచు చిగురు తలిరాకుజొంపంబు నన మొగుడుమొగ్గ యరవిరి నెఱవిరి గుత్తి పిందె పూఁప దోరగాయ పండు గెలకతండంబులవ్రేఁగు లాఁగ లేక మూఁగి వీఁగి వ్రేఁక లగు మ్రోఁకులప్రోకలకుఁ బేట లగుపెందోఁటలును దోఁటల గాటంబు లై నివ్వటిల్లుమవ్వంపుఁ గ్రొవ్విరులకుఁ గవలు విచ్చక కసిమనలు గలిగి ముసరి కొసరి పూని పోని తేనియలాని విసరు గొని మసగు కవిసి క్రొవ్వి రిమ్మగొని జుమ్ము జుమ్మనుచు జంజాటించు తేటిదాటులును దాటువడక నాటుకొని పూవిడుచుకూడి జోడువీడక క్రొమ్మావులకమ్మనికొమ్మ నిమ్ములముసరి మిసిమి గలకిసలయమ్ములువొసంగ మెసంగి కిసరువడక కసరు సెడి బిట్టురట్టడితనంబు లలమి మిగి కరాళించుకోఁ
లలమొత్తంబులును మొత్తంబు లై చిత్తంబుల మగ లగుత
నోయ్యనఁ దియ్యసిపండ్లకుఁ గ్రయ్యంబడి చయ
బులుగాఁ గొని వాసి కెక్కి పలుబాస లాడ
లును గీరంబులకు సరి గడచి మింట నంట నెగసి ఎట్ట
నెట్టుకొని నెలవుల నాలుచు నింపు గలరవమ్ములు గ
రవమ్ములలరం దొలంకులకొలంకుల కెలంకులఁ గడంక
దొమ్మిసేసి యెలదమ్మితూఁడుల వాఁడులగుచంచువుల
లికలఁకలం బడుచు నలబలంబులు సేయుకలహంస
నముల వికవిక నగుచుం బస గలిగి మినమిన మెఱు
దిరమ్ములచందమ్ములుగ నందమ్ము లగుకొలఁ
వడవడ వడంకుచు నల్లిబిల్లులు గొని సాఁగినతీఁ

1 రెమ్మలుగొని. 2 లమరం దలఁకొని కొలంకుల.

ములు సెడి వలువిరులకమ్మవలపులవేఁగునం దూగలేక యీడిగిలంబడుగాడ్పు
లును గాడ్పులవలన నెగసి గగనమున విరిసి పలువన్నెలం జెన్నగుమేలుకట్టుఁబు
ట్టంబులతెఱంగున దట్టంబు లయినకుసుమపరాగంబులును బరాగంబుల పరా
గంబు లగువాఁగు వ్రంతలచెంతెలగుంపులుగొనిగతికిజొంపంబులలంపులు దిని మం
పులుగొని పెల్లునెమ్మల వెట్టుచు నోదుఁగులపొదుగులు గదల వాడలవాడలజాడ
లం బరుగులిడుదూడలక్రీడల వేడుకలం గూడుకొని యిండ్లవాకిండ్లకుం జేరి పొరు
లకోరికల కనుసారిక లగుచు నమృతంబు గురియుకామధేనువులును గామధేనువు
లకు నిలువనీడ లగుచు నడిగినజనమ్ములకు ధనమ్ములు ఘనమ్ములుగఁ బుడుకుకల్ప
తరువులును గల్పతరువులపల్లవమంజరులఁ గుంజరులకు విఱిచి యిచ్చుచు మచ్చిక
లకలిమి నిచ్చమెచ్చుచుఁ గృతకగిరులచఱుల సిరులనడరుపడఁతులనడలకుగుబ్బ
లగుచుమెఱయుమురువుల నొత్తరించుమత్తేభంబులును నిభంబుల సరస నొరసి
కొని వగునఁ బరుసదనము లెడలి సుకరము లగుమకరతోరణస్తంభంబులు
ను దోరణస్తంభంబులచేరువ నిలిచి చెఱుకువిలుతుం డొఱవెఱికిన బెడిదములగు
నవకంపుమెఱుఁగుంజిగురుటడిదములతెఱంగున నిలుకడసంపదలు గలుగుశంపల
సొంపునం గరచరణాదిశాఖలు గలచంద్రరేఖలపోడిమిని వాహిని గలమోహినీ
విద్యల గ్రద్దనఁ జూపులకుం దీపు లొదవించుచు మర్మకర్మంబులవశంబు లరయు
యశంబులు గలిగి యసూనంబు లగుపిసూనంబు లెక్కఁ చచ్చివచ్చినసచ్చరితు
లకుం జెచ్చెర నెమరుచని తూకొని తోకొనిపోవురంభాదికుంభికుంభకుచలకల
కలంబులును గలహంసకారండవకోకసారసబృందసుందరసుందరియు నిందీవ
రారవిందనందదిందిందిరయు నభంగయు సభంగయు నగుగంగ నింగికిం బొంగె
కోయని మిగ దిగులుపడఁ బొగడ్తల కెక్కినయగడ్తలును నగడ్తల మిన్నేటి

సూటిచల్లులాటల వేఁటి ఱాటువలు గొనుచు నేచిన
వారవనితాసుప్రాజితవిరాజితదేహళీపాటవంబు లగు
ఁట వేదికాఘటితమణిగణకిరణోదారంబు లగునిం
ను గంభీరవిమలకమలరాగపాలికావాలికావారంబులగు
ద్వారదేశంబులచావిళ్లం గావ ళ్లండి పొగ్గ వోక
ర్యంబులు నెయ్యంబులం జెప్పికొను చున్నయన్ర
నయినమహాద్వారపాలకవీరులును వీరరపజలధి
శుద్ధస్ఫటికబద్ధమహోత్తాలసోపానసుకుమారంబులును
ప్రంబులు నగువప్రంబులును వహోపరివజ్రకుడ్య
మకరకిరణముఖరంబు లగుసాలశిఖరంబులును
బులును ధారకారమణిశిలాకతోరంబు లగు

ఆ. నిదురాత్మకునకు నెవ్వఁడు దోడయ్యె, నింక వీని గెల్వ నేది త్రోవ
యేమి సేయువార మెక్కుడుమగఁటిమి, నెదురు మోహరింప నెవ్వఁడోపు.

క. మ్రింగెడు నాకాశంబును, బొంగెడు నమరాద్రికంటె బొడవై వీఁడుఁ
మ్రింగెడుఁ గాలాంతకుక్రియ, భంగించును మరలఁబడ్డఁ బంకజగర్భున్. 456

క. ఈ రాదు రాజ్య మెల్లను, బో రాదు రణంబు సేయఁ బోయితిమేనిఁ
రా రాదు దనుజచేతను, జారా దిట మీఁద నేమిజాడ మహాత్మా. 457

వ. అనినసురరాజునకు సురాచార్యుం డిట్లనియె. 458

సీ. వినవయ్య దేవేంద్ర వీనికి సంపద, బ్రహ్మవాదులు భృగుప్రవరు లర్థి
నిచ్చిరి రాఁకుస నెదుర సంచారింప, హరి యీశ్వరుఁడు దక్క నన్యజనులు
సీవును నీసముల్ సీకంటె ఘనులును, జాలరు రాజ్యంబు సాలు నీకు
విడిచి పోవుట నీతి విబుధనివాసంబు, విమతులు నలఁగెడువేళ సూచి

తే. మరలి మఱునాఁడు వచ్చుట మాయతంబు, విప్రబలమున వీనికి వృద్ధి వచ్చె
వారిఁగొన కిటమీఁద వాఁడిసెడును, దలఁగుమండాఁకరిపుపేరుపడవవలదు.

క. పరు గెలువ వలయు నొండెను, సరిఁ బోరఁగ వలఁతుకొండెఁ జావలెనొండెన్
నరిగెలుపు మృతియు దొరకమి, సరసంబుగ ముస్న తోలఁగిచనవలెనొండెన్.

వ. అనినఁ గార్యకాలప్రదర్శి యగుబృహస్పతివచనంబులు విని కామరూపు లై దివి
జులు త్రివిష్టపంబు విడిచి తమతమపొందుపట్లకుం జనిరి బలియునుం బ్రతిభట
వివర్జిత యగుదేవధాని [1]నధిష్ఠించి జగత్త్రయంబునుం దనవశంబు సేసికొని విశ్వ
విజయుం డై పెద్దకాలంబు రాజ్యంబు సేయు చుండె శిష్యవత్సలు లగుభృగ్వా
దు లతనిచేత శతాశ్వమేధంబులు సేయించిరి తత్కాలంబున. 461

శా. అర్థుల్ వేడరు దాతలుం జెడరు సత్కార్యారంభముల్ పండుఁ బ్ర
త్యర్థుల్ లేరు మహోత్సవంబులను దేవాగారముల్ మొల్చుఁ బూ
ర్ణార్థుల్ విప్రులు వర్షముల్ గురియుఁ గాలార్హంబు లై ధాత్రికిఁ
సార్థం బయ్యె వసుంధరాత్వ మసురేంద్రాధీశరాజ్యంబునన్. 462

వ. అంత. 463

సీ. తనతనూజులప్రోలు దనుజులు గొనుటయు, వేల్పులెల్లను డాఁగవెడలుటయును
భావించి సురమాత పరితాపమునఁ బొంది, వగ ననాథాకృతి వనరు చుండ
నాయమ్మపెనిమిటి యగుకశ్యపబ్రహ్మ, మతి యొకనాఁడు సమాధి మాని
తనకుటుంబిని యున్నధామంబునకు నేగి, నాతిచే విహితార్ఘ్యనములు వడసి

ఆ. వంది వారిలికుంది వాడినయిల్లాలి, వదనవారిజంబువడువుఁ జూచి
చేరఁ దిగిచి మగువచిబుకంబు వుడుకుచు, వారిజాక్షి యేల వగచె దనుచు.

వ. అమ్మహాత్ముం డిట్లనియె. 465

---

1 బ్రతిష్ఠించి.

మ. తెఱవా విప్రులు పూర్ణులే జరగునే ్ దేవార్చనాచారముల్
తఱితో వేలుతురే గృహస్థులు సుతుల్ ్ ధర్మానుసంధానులే
నెఱి నభ్యాగతకోటి కన్న మిడుదే ్ నిరంబునుం బోయుదే
మఱి లే కర్థుల దాసులల్ సుజనులల్ ్ మన్నింపుదే పైదలీ. 466

ఆ. అన్న మైనఁ దక్ర ్ మైనఁ దోయం బైన, శాక మైనఁ దనకు ్ జరగుకొలఁది
నతిథిజనుల కడ్డ ్ మాడక యిడరేని, లేమ వారు కలిగి ్ లేనివారు. 467

వ. మఱియు. 468

ఆ. నెలఁత విష్ణునకును ్ నిఖలదేవాళ్ళున, కాననంబు శిఖియు ్ నవనిసురులు
వారుదనియఁ దనియు ్ వనజాతలోచనుఁ,డతఁడు దనియ జగము ్ లన్ని దనియు.

క. బిడ్డలు వెఱతురే ని కొఱ,గొడ్డెంబులు సేయ కెల్ల ్ కోడండ్రును మా
ఱొడ్డారింపక నడతురే, యెడ్డము గా కున్న దే మృ ్ గేక్షణ యింటన్. 470

వ. అని పలికినం బతికి సతి యి ట్లనియె. 471

ఉ. ప్రేమ యొకింత లేక దితి ్ బిడ్డలు బిడ్డలబిడ్డలుల్ మహా
భీమబలాఢ్యు లై తనమ ్ బిడ్డల నందఱఁ దోలి సాహసా
క్రామితవైరు లయ్యు సమ ్ రావతి నేలుచు నున్నవారు నీ
కే మని విన్నవింతు హృదయ ్ యేశ్వర మేలు దలంచి చూడవే. 472

క. అక్కా చెల్లెం డ్రయ్యును, దక్కదు నాతోడిపోరు ్ దానును దితియుల్
రక్కసులు సురల మొత్తఁగ, నక్కట వల దనదు చూచు ్ నౌనౌననుచున్.

సీ. ఎండక న్నెఱుఁగని ్ యింద్రునియిల్లాలు, పలుపంచలును జాలిఁ ్ బడియె నేఁడు
త్రిభువనసామ్రాజ్య ్ విభవంబుఁ గోల్పోయి, దేవేంద్రుఁ డడవులఁ ్ దిరిగె నేఁడు
గలిమి గారాబుబి ్ డ్డలు జయంతాదులు, శబరార్భకులవెంటఁ ్ జనిరి నేఁడు
నమరుల కాధార ్ మగునమరావతి, యసురుల కాటప ్ ట్టయ్యె నేఁడు

ఆ. బలి జగముల నెల్ల ్ బలియుచు నున్నాఁడు, వాని గెలువ రాదు ్ వాసవునకు
యాగభాగ మెల్ల ్ నతఁ డాహరించును, గడఁగి సురల కొక్క ్ కడియు నీఁడు.

క. ప్రజలకు నెల్లను సముఁడవు, ప్రజలను గడు పారఁ గన్న ్ బ్రహ్మవు నయ్యుం
బ్రజలందు దుష్టమతులను, నిజముగ శిక్షింప వలదె ్ నీవు మహాత్మా. 475

మ. సురలల్ సభ్యుల నార్తులల్ విరథులల్ [1] ్ శోకంబు వారించి ని
ర్జరధానిఁ నిలువంగ రాత్రిచరులల్ ్ శాసింప సత్కార్య మీ
వెర బవేరితి ఘటిల్లు నట్టిక్రమముల్ ్ వేగంబ చింతింపవే
కరుణాలోక [2] సుధారుచిం దనుపవే ్ కల్యాణసంధాయకా. 476

వ. అనిన మనోవల్లభపలుకు లాకర్ణించి ముహూర్తమాత్రంబు చింతించి విజ్ఞాన
దృష్టి నవలంబించి భావికాలకార్యంబు విచారించి కశ్యపబ్రహ్మ యి ట్లనియె.

---

1 విరథులల్. 2 'సుధాంబుధిం' వ్రా.ప్ర.

. జనకుం డెవ్వఁడు జాతుఁ డెవ్వఁడు జనిస్థానంబు లెచ్చోటు సం
జననం బెయ్యది మేను లేకొలఁది సంసారంబు లేరూపముల్
వినుమా యింతయు విష్ణుమాయ దలఁపఁ గే వే తేమియుఁ లేదు మో
హనిబంధంబు నిధాన మింతటికి జాయా విన్నఁగో నేటికిన్. 478

వ. అగు నయిననుం గాలోచితకార్యంబు సెప్పెద. 479

మ. భగవంతుం బరముం జనార్దనుఁ గృపాపారీణు సర్వాత్మకుఁ
జగదీశుఁ హరి సేవ సేయు మతఁడుఁ సాంగత్యముం బొంది నీ
కగునిష్టార్థము లెల్ల నిచ్చు నిఖలార్థావాప్తి సేకూరెడిఁ
భగవత్సేవలఁ బొంద రాదె బహుసౌభాగ్యంబులం బ్రేయసీ. 480

వ. అనిన గృహస్థునకు గృహిణి యిట్లనియె. 481

క. నారాయణుఁ బరమేశ్వరు, నేరీతిఁ దలంతు మంత్ర మెయ్యది విహితా
చారంబు లేప్రకారము, లారాధనకాల మెద్ది యానతి యీవే. 482

వ. అనినం (గశ్యప) ప్రజాపతి సతికిఁ బయోభక్షణం బనువ్రతం బుపదేశించి తత్కా
లంబును దన్మంత్రంబును దద్విధానంబును దదుపవాసదానభోజనప్రకారంబు
లును నెఱింగించిన నదితియును ఫాల్గునమాసంబున శుక్లపక్షంబునఁ బ్రథమదివ
సంబునఁ దొరఁకొని పండ్రెండుదినంబులు హరిసమర్పణంబుగా వ్రతంబు సేసి
వ్రతాంతంబున నియత యై యున్నయెడఁ జతుర్బాహుండును బీతవాసుండును
శంఖచక్రగదాధరుండును నై నేత్ర(ంబుల కగోచరుం డైననారాయణదేవుం(డు
ప్రత్యక్షం బైనం) గనుంగొని. 483

క. కన్నులసంతోషాశ్రులు, చన్నులపైఁ బఱవఁ బులక జాలము లెసఁగఁ
సన్నతులును సన్నుతులును, నున్నతకుచఁ జేసె నిటలయుక్తాంజలి యై. 484

క. చూపుల శ్రీపతిరూపము, నాపోవక త్రావి త్రావి హర్షోన్నత యై
వాపుచ్చి మందమధురా, లాపంబులఁ బొగడె నదితి లక్ష్మీనాథున్. 485

సీ. యజ్ఞేశ విశ్వంభ రాచ్యుత శ్రవణమం,గళనామధేయ లోకస్వరూప
యాపన్నభ క్తజనార్తివిఖండన, దీనలోకాధార తీర్థపాద
విశ్వోద్భవస్థితిలయకారణభూత, [1]సంతతానంద శశ్వద్విలాస
యాయువు దేహంబు ననుపమలక్ష్మియు, వసుధయు దివముఁ ద్రివర్గములును

తే. వైదికజ్ఞానమును ముక్తివైరిజయము, నిన్నుఁ గొలువనినరులకునెఱయఁ గలదె
వినుతమందార గుణహార వేదసార, ప్రణతవత్సల పద్మాక్ష పరమపురుష.

ఆ. అసురవరులు సురల నదలించి బెదరించి, నాక మేలు చున్ననాఁటనుండి
నన్నకడుపు గాన కంటఁ గూరుకురాదు, కడుపుఁబొక్కు మాన్పి కావవయ్య.

వ. అనిన విని దరహసితవదనుం డయి యాశ్రితకామధేను వైనయపరమేశ్వరుం

---

1 సంతతైశ్వర్య.

డి ట్లనియె. 488

శా. నీకోడండ్రును నీకుమారవరులుఁ గ నీనాథుఁడుఁ నీవు సం
శ్లోకింపఁ నతులుం బతుల్ మిగుల నగ్మోదింప రాత్రించరుల్
శోకింపఁ భవదీయగర్భమునఁ దేగ్రజోమూ ర్తి జన్మించెదఁ
నాకుఁ వేడుక పుట్టు నీసుతుఁడ నై గ నర్తించి వర్తింపఁగాన్. 489

మ. బలిమిఁ దైత్యులఁ జంప రాదు వినయోపాయంబునం గాని సం
చలనం బొందకు నేను నీనియతికిఁ గ నదృష్టికిఁ మెచ్చితిఁ
బలివిద్వేషణుఁడుఁ నిలింపగణముం గ బ్రోలోమియుఁ మెచ్చ దై
త్యులరాజ్యంబు హరింతు నింద్రునికి నిగ్రత్తుఁ దుఃఖ మిం కేటికిన్. 490

క. నీరమణుని సేవింపుము, నారూపము మానసించి గ నలి నీగర్భా
గారంబు వచ్చి చొచ్చెద, గారామునఁ బెంప వమ్మ గ కరుణఁ నన్నున్. 491

క. ఏలింతు దివము సురలను, బాలింతు మహేంద్రయువతిగ్భాగ్యశ్రీలం
దూలింతు దానవుల ని, ర్మూలింతు రిపుప్రియాంగగ్రములభూషణముల్. 492

వ. అని యిట్లు భక్తజనపరతంత్రుం డగుపురాణపురుషుం డాన తిచ్చి తిరోహితుం
డయ్యె నయ్యదితియుఁ గృతకృత్య యై సంతోషంబునఁ దనమనోవల్లభుం డగు
కశ్యపు నాశ్రయించి సేవించు చుండె నంత నొక్కదినంబున. 493

ఆ. ఘనసమాధినుండి గ కశ్యపుఁ డచ్యుతు, నంశ మాత్మ నొలయు గ నదితియందుఁ
దనదువీర్య మధికగ్తరము సేర్చెను గాలి, శిఖిని దారువందుఁ గ జేర్చినట్లు. 494

వ. ఇట్లు కశ్యపచిరతరతపస్సంభృతవీర్యప్రతిష్ఠగర్భ యై సురలతల్లి యుల్లంబున
నుల్లసిల్లుచు నుండె నంత. 495

గ. చలచల నై పిదపిద నై, 1గలలం బై కరుడు గట్టి గ గళనాళముతోఁ
దల యేర్పఁ గర్భం బై, నెలమనలం జీరచిక్కి గ నెలఁతకు నధిపా. 496

క. నెలఁతకుఁ జూలై నెల రై, న్నెల లై మతి మూఁడు నాల్గుగ్నెల లై వరుసఁ
నెల లంత కలత కెక్కఁగ, నెలలును డగ్గఱియె నసుర గ్నిర్మూలతకున్. 497

క. మహితతరమేఘమాలా, పిహితాయుతచండభానుగ్బింబప్రభతో
విహితాంగంబులఁ గశ్యపు, గృహిణీగర్భమున శిశువు గ్గీడించె నృపా. 498

క. తనకడుపుననొకయిఱుమునఁ, గొనకొనిజగములును నిముడుగ్కొనుపెనుముదుకం
డనిమిషులజననికడుపునఁ, దనుగతిఁ గడు నడఁగి ముడిఁగి గ తనరెడు భైడఁ గై.

వ. అంత సకాంతాతిలకంబు క్రమక్రమంబున. 500

మ. నిలిపెఁ జెప్పల బృందిమఁ విశదిమఁ గ నేత్రంబులం జూచుకం
బుల నాకాళిమ మేఖలం 2గ్రథిమ నెగ్మోమారఁగాఁ బాండిమ
న్బలిమిం జన్నుగ్శోణిపాళిఁ 3బ్రథిమ గ స్నధ్యంబునఁ బృంహిమ

1 కలకల మై. 2 గ్రథిమఁ 3 గరిమఁ,

న్నలితాత్మ లఘిమ మహామహిమ మేగ గర్భదుర్వార మై. 501

క. పెట్టుదురు నుదుట భూతిని, బొ ట్టిడుదురు మేన బట్టుగబుట్టపుదోయిం
బెట్టుదురు వేల్పులమ్మకుఁ, గట్టుదురు సురక్ష పడఁతిగర్భంబునకున్. 502

వ. ఇవ్విధంబున. 503

తే. విశ్వగర్భుఁడు దనగర్భగవివరమందుఁ,బూఁటపూఁటకుఁ బూర్ణుఁడై గ పొటకరింప
ప్రేక్షచూలాలితనమున గ వేల్పుఁబెద్ద,పొలఁతి మెల్లన నీల్గాడఁగ బ్రొద్దు లయ్యె. 504

వ. తదనంతరంబునం జతురాననుం డరుగుదెంచి యదితిగర్భపరిభ్రమవిభ్రముం
డగునప్పరమేశ్వరు నుద్దేశించి యి ట్లని స్తుతియించె. 505

సీ. త్రిజగజ్జయోన్నత గ దేవ యురుక్రమ, పృథులాత్మ శిపివిష్ట గ పృశ్నిగర్భ
ప్రీత త్రిణాభ త్రిగపృష్ఠ జగంబుల, కాద్యంతమధ్యంబు గ లరయ సీవ
జంగమస్థావరగజనన్నాదిహేతువు, నీవ కాలంబ వై గ నిఖిల మాత్మ
లోపల ధరియింతు గ లోనిజంతుల నెల్ల, స్రోతంబులోఁ గొని గ సుందరతమ

తే. బ్రహ్మలకునెల్ల సంభవగభవన మీవ, దివమునకుఁ బాసి దుర్దశ గ దిక్కులేక
శోకవార్ధి మునింగినగసురల కెల్లఁ, దేల నాధార మగు చున్నగ దెప్ప వీవ. 506

క. విచ్చేయు మదితిగర్భము, చెచ్చెర వెలువడి మహాత్మ గ చిరకాలంబున్
విచ్చలవిడి లే కమరులు, ముచ్చటపడి యున్నవారు గ ముద మందింపన్. 507

వామనమూర్త్యవిర్భావఘట్టము.

వ. అని యిట్లు కమలసంభవుండు వినుతి సేయునయ్యవసరంబున. 508

మ. రవి మధ్యాహ్నమునం జరింప గ్రహతారాచంద్రభ
శ్రవణద్వాదశినాఁడు శ్రోణ నభిజిత్సంజ్ఞాతలగ్నంబునన్
భువనాధీశుఁడు పుట్టె వామనగతిం గ బుణ్యవ్రతోపేతకున్
దివిజాధీశ్వరుమాతకుం బరమపాగతివ్రత్యవిఖ్యాతకున్. 509

వ. మతియు నద్దేవుండు శంఖచక్రగదాకమలకలితచతుర్భుజుండు [illegible]శంగవర్ణవ
స్త్రుండును మకరకుండలమండితగండభాగుండును శ్రీవత్సవ[illegible]ను నలిన
చక్షుండును నిరంతరశ్రీవిరాజితరోలంబకదంబవిలంబితవన[illegible]పరిష్కృ
తుండును కనకకంకణకాంచీకిరీటనవయూంగదనూపురాలంకృతు[illegible]మనీయ
కంరకౌస్తుభాభరణుండును నిఖిలజనమనోహరణుండును నై య[illegible]నసమ
యంబున. 510

శా. చింతం బాసిరి యజ్ఞతార్క్ష్యసుమనగస్సిద్ధోరగాధీశ్వరుల్
సంతోషించిరి సాధ్యచారణమునీగశ బ్రహ్మవిద్యాధరుల్
గాంతిం జెందిరి భానుచంద్రములు రంగగద్గీతవాద్యంబులన్
గంతుల్ వై చిరి మింటఁ గింపురుషులు గ గంధర్వ[illegible] 511

క. దిక్కులకావిరి వాసెను, నెక్కుడునిర్మలత నొందె [illegible]ములు

విదుఁ డజ్ఞాతుఁడు సూక్ష్మరూపమున నాగ్రవేశించె నిశ్వాసరం
ధ్రదిశన్ దైత్యహృదంతరాళమునఁ బ్రత్యక్షక్రియాభీరుఁ డై. 561

వ. అంత నద్దైత్యవల్లభుఁడు వైష్ణవాలయంబు సొచ్చి వెదకి హరిం గానక కోపంబు మానక మిన్ను మన్ను నన్వేషించి త్రిదివంబున నరసి దిశలం బరికించి భూవివ బులు వీక్షించి సముద్రంబులు వెదకి పురంబులు శోధించి వనంబులు విమర్శిం పాతాళంబు పరీక్షించి జగంబున నదృష్టశత్రుం డై మార్గణంబు సాలించి ట్లనియె. 562

[illegible]
[illegible]
[illegible]

వడుగం డెక్కడ భూము లెక్కడ కరుల్ ర్‌ వామాత్తు లశ్వంబు లె
క్కడ నితో్యచితకర్మ మెక్కడ మదార్‌కాంక్షామితం బైనమూ
డడుగుల్ మేరయ తో్రివ కిచ్చు టది బ్రర్‌హ్మాండంబు నాపాలికిన్. 576

వ. అదియునుం గాక. 577

క. వ్యా ప్తిం బొందక వగవక, ప్రా ప్తం బగులేశ మైనఁ ర్‌ బదివే లనుచుం
దృ ప్తిం జెందనిమనుజుఁడు, స ప్తద్వీపముల నయినఁ ర్‌ జక్కంబడునే. 578

శా. ఆశాపాశము దాఁ గడుఁ నిడుపు లే ర్‌ దంతంబు రాజేంద్రివా
రాశిప్రావృతమేదినీవలయసార్‌వ్రాజ్యంబు సేకూరియుఁ
గాసిం బొందిరి గాక వైన్యగయభూర్‌కాంతాదులు న్నర్థకా
మాశఁ బాయఁగ నేర్చిరే మును నిజార్‌శాంతంబులం జూచిరే. 579

సీ. సంతుష్టుఁ డీమూఁడుర్‌జగములఁ బూజ్యుండు, సంతోషి కెప్పుడు ర్‌ జరగునుఖము
సంతోషి గా కుంట ర్‌ సంసార హేత్తుల్ల;భ్లస్తసంబున ముక్తి ర్‌సతియు దొరకుఁ
బూఁటపూఁటకు జగంర్‌బుల యద్రృచ్ఛాలాభ, తుష్టిని దేజంబు ర్‌ దోన పెరుఁగుఁ
బరితోషహీనతఁ ర్‌ బ్రభ సెడిపోవును. జలధార ననలంబు ర్‌ సమయునట్లు

ఆ. నీవు రాజ వనుచు ర్‌ నిఖిలంబు నడుగుట, దగవు గాదు నాకుఁ ర్‌ దగినకొలఁది
యేను వేఁడికొనినర్‌యీపదత్రయమును, జాల దనక యిమ్ము ర్‌ చాలుఁ జాలు.

వ. అని యిట్లు పలుకు చున్నఖర్వునకు నుర్వీదానంబు సేయం దలంచి కరకలిత
సలిలకలశుం డైనయవ్వితరణగుణముఖరునిం గని నిజవిచారయుక్తదనుజరాజ్య
చక్రం డగుశుక్రుం డి ట్లనియె. 581

సీ. దనుజేంద్ర యీతఁడు ర్‌ ధరణీసురుఁడు గాఁడు, దేవకార్యంబు సార్‌ధించుకొఱకు
హరి విష్ణుఁ డవ్యయుం ర్‌ డదితిగర్భంబున, గశ్యపసూనుఁ డై ర్‌ కలిగినాఁడు
ఎఱుఁగ వీతనికోర్కి ర్‌ నిచ్చెద నంటివి, దైత్యసంతతి కుపర్‌ద్రవము వచ్చె
నీలక్ష్మీ దేజంబు ర్‌ క్షీవు నైశ్వర్యంబు, వంచించి యిచ్చుఁ దా ర్‌ వాసవునకు

ఆ. మొనసి జగములెల్ల ర్‌ మూఁడుపాదంబుల,నఖలకాయుఁ డగుచు ర్‌ నాక్రమించు
సర్వధనము విష్ణుర్‌సంసర్జనము సేసి, బడుగుపగిది నెట్లు ర్‌ బ్రదికె దీవు. 582

క. ఒక్కపదంబున భూమియు, నొక్కటఁ ద్రిదివంబుఁ ద్రొక్కి ర్‌ యున్నతమూ ర్తి
దిక్కులు గగనముఁ దా నై, వెక్కస మై యున్న నెందు ర్‌ వెడ లెదు చెపుమా.

సీ. ఇచ్చెద నని పల్కి ర్‌ యీకున్న నరకంబుఁ, దోర్చివ నీవును సమర్‌థుఁడవు గావ
యేదానమున నాశ ర్‌ మే తెంచు నదియును, దానంబు గా దండ్రు ర్‌ త త్త్వవిదులు
దానంబుయజ్ఞంబుఁ ర్‌ దపముఁ గర్మంబును, దా విత్తవంతుఁ డై ర్‌తలఁపవలయుఁ
దనయింటఁ గలసర్వర్‌ధనమును నైదుభా,గములుగా విభజించి ర్‌ కామమునకు

ఆ. నర్థమునకు ధర్మర్‌యశముల కాశ్రిత, బృందములకు సమతఁ ర్‌ బెట్టునట్టి
పుణ్యుఁడింపునందుర్‌బూర్ణుఁడై మోదించుఁ,దన్ను మాని చేత ర్‌ దగవు గాదు,

వ. అదియునుం గాక యీయర్థంబునందు బహుళంగి బహ్వృచగీతార్థంబు గల
దొక్కటి సావధానుండ వై యాకర్ణింపుము. 585

సీ. [1]అంగీకరించిన ర్నఖలంబుఁ బోవుచో, నన్యతంబు గాదు లే ర్దనిన్న నధిప
యాత్మవృక్షముమూల ర్మనృతంబునిశ్చయమనృతమూలముగల్గ ర్నాత్మ సెడదు
పుష్పఫలములాత్మ ర్భూజంబునకు సత్య, మా మ్రాను బ్రదుకమి ర్నదియ సెడును
ఫలపుష్పములు లేక ర్పస సెడి వృక్షంబు, మూలంబుతో వృద్ధి ర్బొందుఁగాదె

తే. చేటుఁ గొఱఁతయు లక్ష్మియుఁ ర్జెందకుండ
నిచ్చుపురుషుండు సెడ కుండు ర్నిష్ఠచరిత
కాక యంచితసత్యనం ర్గతి నటంచు
నిజధనం బర్థి కిచ్చిన ర్నీకు లేదు. 586

ఆ. సర్వ మయినచోట ర్సర్వధనంబులు, నడుగ లే దటంచు ర్ననృత మాడి
చెనఁటిపంద నేను ర్నెప్పఁ బ్రాణముతోడి, శవము వాఁడు వాని ర్జన్మ మేల. 587

వ. మఱియు నిం దొక్కవిశేషంబు గలదు వివరించెద. 588

ఆ వారిజాక్షులందు ర్వై వాహికములంచుఁ, బ్రాణవిత్తమాన ర్భంగమందుఁ
జకితగోకులాగ్ర ర్జన్మరక్షణమంచు, బొంక వచ్చు నఘము ర్వొంద దధిప. 589

మ. కులముఁ రాజ్యముఁ దేజముఁ నిలుపు మీ ర్కుజ్జుండు విశ్వంభరుం
డలఁతిం బోఁడు త్రివిక్రమస్ఫురణవాఁ ర్డై నిండు బ్రహ్మాండముం
గలఁడే మాన్య నొకండు నాఁటలుకు లా ర్కర్ణింపు కర్ణంబులఁ
వల దీదానము గీనముం బనుపుమా ర్వర్ణిఁ వదాన్యోత్తమా. 590

న. అని యిట్లు హితంబు వలుకు చున్నకులాచార్యునకు ఋణమాత ర్నిమీలితలోచ
నుం డయి యశస్వి యి ట్లనియె. 591

సీ. నిజ మానతిచ్చితి ర్నీవు మహాత్మక, మహితగృహస్థధ ర్మంబు నిదియ
యర్థంబుఁ గామంబు ర్యశమును వృత్తియు, నెయ్యగి ప్రార్థింప ర్నిత్తు ననియు
నర్థలోభంబున ర్నర్థిఁ బొమ్మను నెట్లు, పలికి లే దనుకంటెఁ ర్బాస మెద్ది
యెట్టిదుష్కర్మునిఁ ర్నే భరించెదఁ గాని, సత్యహీనుని మోవఁ ర్జాల ననుచుఁ

తే. బలుకఁ దే తొల్లి భూదేవి ర్బ్రహ్మతోడ, సమరమం దడ్డు తిరుగక ర్చచ్చుకంటె
బలికి బొంకక నిజమునఁ ర్బరఁగుకంటె, మానధనులకుభద్రంబు ర్మతియుఁగలదె.

క. ధాత్రిని హలికునకును సు, క్షేత్రము బీజము[2]లు నొకటఁ ర్జేకుఱుభంగిం
[3]జిత్రముగ దాత కీవియుఁ, బాత్రము సమకూరునట్టి ర్భాగ్యము గలదే. 593

శా. కాకే రాజులు రాజ్యముల్ గలుగవే ర్గర్వోన్నతిం బొందరే
వా రేరీ సిరి మూట గట్టికొని పో ర్వం జాలిరే భూమిపై
బే రైనం గలదే శిబిప్రముఖులుం ర్బీర్తిఁ యశఃకాము లై

---

1 అంగీకరించెద నన్న సత్యం బైన. 2 ల నలుక. 3 జిత్రంబుగ రాజునకును.

యీ రే కోర్కులు వార లఁ మఱచి రే ర్కి యిక్కా లముఁ భార్గవా. 594

క. ఉడుగని క్రతువులఁ దపములఁ, బొడగనఁ జననట్టిపొడవు ర్కి పొడవునఁ గుఱు చై
యడిగెడి నట నను బోఁటికి, నిడ రాదె మహానుభావ ర్కి యిష్టార్థంబుల్. 595

శా. ఆదిఁ శ్రీసతికొప్పుపైఁ దనువుపై ర్కి నంసో త్తరీయంబుపైఁ
బాదాబ్జంబులపైఁ గపోలతటిపైఁ ర్కి బాలిండ్లపై నూత్నమ
ర్యాదం జెందుకరంబు గ్రిం దగుట మీఁ ర్కి దై నాకరం బుంట మేల్
గాదే రాజ్యము గీజ్యముఁ సతతమే ర్కి కాయంబు నాపాయమే. 596

మ. నిరయం బైన నిబంధ మైన ధరణీర్కినిర్మూలనం బైనదు
ర్మరణం బైనఁ గులాంత మైన నిజముఁ ర్కి రానిమ్ము కా నిమ్ము పో
హరి యైనఁ హరుఁ డైన నీరజభవుం ర్కి డభ్యాగతుం డైన నో
దిరుగఁ నేరదు నాపుజిహ్వ వినుమా ర్కి ధీవర్య వే యేటికిన్. 597

ఆ. నొడివినంతెవట్టు ర్కి నుసలక యిచ్చుచో, నేల కట్టు విష్ణుఁ ర్కి డేటిమాట
గట్టనేనిఁ దాన ర్కి కరుణించి విడుతును, విడువ కుండనిమ్ము ర్కి విమలచరిత. 598

క. మేరువు దలక్రిందై నను, బారావారంబు లింకఁ ర్కి బాజిన లోలో
ధారుణి రజ మై పోయినఁ, దారాధ్వము 1బర్హ మైనఁ ర్కి దప్పక యిత్తున్. 599

మ. తకోకిలము, ఎన్నఁడుం బరు వేఁడఁ బోఁ డట ర్కి 2య్కేకలం బట కన్నవా
రన్నదమ్ములు నైన లే రట ర్కి యన్నివిద్యలమూలగో
ష్ఠి న్నెఱిఁగినప్రోడఁ జ్జట ర్కి చేతు లొగ్గి వసింప నీ
చిన్నిపాపనిఁ ర్సోసి పుచ్చఁగఁ ర్కి జి త్త మె త్తదు స త్తమా. 600

వ. అని యిట్లు 1సత్యపదవీప్రమాణతత్పరుండును 1 వితరణకుతూహలసత్వరుండును
విమలయశస్కుండును దృఢమనస్కుండును నియతసత్యసంధుండును నర్థిజన
కామలబంధుండును నైనబలిం జూచి శుక్రుండు గోపించి మదీయశాసనం బతిక్ర
మించుటంజేసి శీఘ్ర్కాలంబునఁ బదభ్రష్టుండవు గ మ్మని శాపం బిచ్చె బలి
యును గురుశాపతప్తుం డయ్యు 3ననృతమార్గంబున కభిముఖుండు గా కుండె
నప్పుడు. 601

ఆ. బ్రదుక వచ్చుఁ గాక ర్కి బహుబంధనము లైన, వచ్చుఁ గాక లేమి ర్కి వచ్చుఁ గాక
జీవధనము లైనఁ ర్కి జెడుఁగాక పడుఁ గాక, మాటఁ దిరుగ లేరు ర్కి మానధనులు. 603

వ. (అయ్యవసరంబున.)

ఆ. దనుజలోకనాథు ర్కి దయిత వింధ్యావళి, రాజవదన మదమ ర్కి రాళగమన
వటునికాళ్లు గడుగ ర్కి వర హేమఘటమున, జలము దెచ్చె భ ర్త ర్కిం బుర్కి మేర గాదె

వ. అయ్యవసరంబునఁ గపటవటునకు నద్దాన వేండ్రుం డిట్లనియె. వారి ర్కి నేడువలదు.

క. రమ్మా నూఱణవ్ తమ, లెమ్మా నీవాంఛితంబు ర్కి లే దన 640

---

1 బభ్రవిం... 2 యేకతం బటు. 3 నూనృత...కభిము...

దెమ్మా యడుగుల నిటు రా, నిమ్మా కడుగంగవలయు ∫ నేటికిఁ జడయన్.606

వ. అనిన విని. 607

మ. బలిదై త్యేంద్రకరద్వయీకృతజల∫ప్రక్షాళనవ్యాప్తికిఁ
జలజా తాక్షుఁడు నాఁచె యోగిసుమన∫స్సం ప్రార్థితశ్రీడముం
గలితానమ్రమరాలలాటపదవీ∫కస్తూరికాశోభమున్
నలినామోదము రత్ననూపురితనా∫నావేదముం బాదమున్. 608

క. సురలోకసముద్ధరణము, నిరతశ్రీకరణ మఖల∫నిగమాంతాలం
కరణము భవసంహరణము, హరిచరణము నీటఁ గడిగె∫ నసురోత్తముఁడున్.

వ. ఇట్లు ధరణీసురదక్షిణచరణ ప్రక్షాళనంబు సేసి వామపాదంబు గడిగి తత్పావన
జలంబు శిరంబునం జల్లుకొని వార్చి దేశకాలాదిపరిగణనంబు సేసి. 610

శా. విఖ్యాయ ప్రకటవ్రతాయ భవతే ∫ విష్ణుస్వరూపాయ వే
దప్రామాణ్య[1]విదే త్రిపాదధరణిం ∫ దాస్యామి యంచుం గ్రియా
శీఘ్రుం డై దనుజేశ్వరుండు వడుగుం ∫ జే సాఁచి పూజించి బ్ర
హ్మప్రీతమ్మని దార వోసె భువనం ∫ బాశ్చర్యముం బొందఁగన్. 611

(వ. తత్కాలంబున. 612

ఆ. నిరధారఁ బడఁగ ∫ నీక యడ్డంబుగాఁ, గలశరంధ్రి మాఁపఁ ∫ గాను దెలిసి
హరియుఁ గావ్యనేత్ర ∫ మటఁ గుశాగ్రంబున, నడున నేక నేత్రుఁ ∫ డయ్యె నతఁడు.

వ. అంతె.) 614

మ. అమరారాతికరాటతోచ్ఛ్రుతపవి∫త్రాంభఃకణశ్రేణికిం
గమలాధీశ్వరుఁ డొడ్డె ఖండితదివౌ∫కస్వామిజిష్ణుస్తమున్
గమలాకర్షణసుప్రశస్తము రమా∫కాంతక్షుచోపాస్తముల్
విమలశ్రీకుచశాతచూచుకతటీ∫విన్యస్తముల్ హస్తముల్. 615

క. మునిజననియమాధారను, జనితాసురయువతినేత్ర∫జలకణధారన్
దనుజేంద్రనిరాధారను, వనజాక్షుఁడు గొనియె బలివి∫వర్జితధారన్. 616

ఆ. కమలనాభు నెఱిఁగి ∫ కాలంబు ఎఱిఁగి
నెఱిఁగి శుక్రమాట ∫ లెఱిఁగి నాశ
మెఱిఁగి పాత్ర మనుచు ∫ నిచ్చె దానము బలి
మహి వదాన్యుఁ డొరుఁడు ∫ మఱియుఁ గలఁడె. ✓ 617

క. బలి సేసినదానమునకు, నలినాక్షుఁడు నిఖిలభూత∫నాయకుఁ డగుటం
చును దశదిక్కులు, బళిబళి యని పొగడె భూత∫పంచక మనఘా. 618

మిచ్చునతఁడును, నతికాంక్షఁ బరిగ్రహించు∫నతఁడును దురిత
శవత్సరములు, శతమఖలోకమునఁ గ్రీడ ∫ లలుపుదు రెలమిన్.

వ. అట్లు గావున నేదానంబును భూదానంబునకు సదృశంబు గానేరదు గావున వసుం
ధరాదానం బిచ్చితి వుభయలోకంబులం గీర్తిసుకృతంబులు పడయు మని పలికి య
మ్మాయావటుం డిట్లనియె. 620

క. ఇది యేమి వేడి తని నీ, మది వగవక ధార వోయుమా సత్యము పెం
పొదవఁగ గోరినయర్థం, బిది యిచ్చుట ముజ్జగంబు గ్రీచ్చుట మాకున్. 621

వ. అని పలికినవటునిపలుకులకు హర్షనిర్భరచేతస్కుం డై వైరోచనుండు. 622

ఆ. పుట్టి నేర్చుకొనెనో గ్రీపుట్టక నేర్చెనో, చిట్టిబుద్ధు లిట్టిగ్రీపొట్టివడుగు
పొట్ట నున్నవెల్ల గ్రీబూమెలు ననినవ్వి, యెలమి ధరణిదాన గ్రీమిచ్చె నపుడు.

—వామనమూర్తి విశ్వరూపము నొంది విజృంభించుట.—

ఆ. గ్రహమునీంద్రసిద్ధగ్రీగంధర్వకిన్నర, యక్షపక్షి దేవగ్రీతాహిపతులు
వాగడి రతనిపెంపుగ్రీబుష్పవర్షంబులు, గురిసె దేవతూర్యగ్రీకోటి మొరసె.

వ. ఇట్లు ధారాప్రతిగ్రహంబు సేసి. 625

శా. ఖంతిం గ్రై వటుఁ డింత యై మఱియుఁ దా గ్రీనిం గ్రై నభోవీథిపై
నం గ్రై తోయదమండలాగ్రమున క గ్రీల్లంగ్రై ప్రభారాశిపై
నం గ్రైతే చంద్రుని కంత యై ధ్రువునిపై గ్రీనం గ్రై మహర్వాటిపై
నం గ్రై సత్యపదోన్నతుం డగుచు బ్రహ్మాండాంతసంవర్ధి యై. 626

మ. రవిబింబం బుపమింపఁ బాత్ర మగుఛత్రంబు గ్రై శిరోరత్న మై
శ్రవణాలంకృతి యై గళాభరణ మై గ్రీసౌవర్ణకేయూర మై
ఛ[illegible]ంకణ మై కటిసలి నుద్గంచద్ఘంట యై నూపుర
ప్ర[illegible] దా గ్రీబ్రహ్మాండముఁ నిండుచోన్. 627

వ. ఇట్లు [illegible]ండ [illegible]యాత్ర [illegible]విశ్వరూపంబు ధరియించిన భువియును
నభంబును దివంబును దిశలును [illegible]ంబులును సముద్రంబులు
ఖిలభూతనివహంబులుం దాన గ్రీ
నకుం బొడ.గై భువర్లోకంబు
ర్లోకంబు దాఁటి జనోలో
కంబుకంటె నొన్నత్యంబు
కుండ నిండి మహాదేహమ
మహియును జంఘల మ
నూరువుల నింద్రసేనసు

బురందరాదిదేవతలును గర్ణంబుల దిశలును శిరంబున నాకంబును శిరోజంబుల మేఘంబులును నాసాపుటంబున వాయువును నయనంబుల సూర్యుండును వద నంబున వహ్నియు వాణి నఖలచ్ఛందస్సముదయంబును రసజ్ఞను జలేశుం డును భ్రూయుగళంబున విధినిషేధంబులును తెప్పల నహోరాత్రంబులును లలాటంబున మన్యువును నధరంబున లోభంబును స్పర్శంబునఁ గామంబును కేతంబున జలంబును బృష్ఠంబున నధర్మంబును గ్రమణంబుల యజ్ఞంబులును ఛాయల మృత్యువును నగవులవలన ననేకమాయావిశేషంబులును రోమంబుల నోషధులును నాడీపరిదేశంబుల నదులును నఖంబుల శిలలును బుద్ధి నజుం డును బ్రాణంబుల దేవర్షిగణంబులును గాత్రంబున జంగమస్థావరజంతుసంఘం బులును గలవాఁ డయి జలధరనినదశంఖశార్ఙ్గసుదర్శనగదాదండఖడ్గాక్షయబాణ తూణీరవిభ్రాజితుండును మకరకుండలకిరీటకేయూరహారకటకకంకణకౌ స్తుభమ ణిమేఖలాంబరవనమాలికావిరాజితుండును సునంద నంద జయ విజయప్రముఖ పరిచరవాహినీసందోహపరివృతుండును నమేయతేజోవిలసితుండును నై బ్ర హ్మాండంబు దనమేనికప్పుఱొఱుంగున నుండ విజృంభించి. 628

మ. ఒకపాదంబున భూమిఁ గప్పి దివి వే ఱొంట నిరోధించి యొం
డొకట మీఁదిజగంబు లెల్లఁ దొడి నొం ఱొండొంటి విలంఘించి ప
ట్టక బ్రహ్మాండకటాహముం [1]బెటిలి [2]వేఁ ఱడ్రం బై పగుల్ గాన రా
నొకఁ డై వాఙ్మనగోచరుం డై హరివిభుం ఱొడ్పొప్పారె విశ్వాకృతిన్. 629

ఆ. ఒకపదంబు క్రింద ఱనుర్వి పద్మము నంటి, కొనసం[illegible]చి
నొకటిమీఁదఁ దమ్మి ఱొదిగినతేటి నా [illegible]మున.
తత్సమయంబున. 631

[illegible]నఖరచంద్రచంద్రికలను
దివసకరునిరుచుల ఱదివియభంగి.
[illegible]రంబులు సేయు ఱఘనులు రాజు
[illegible]ంద్ర ఱలచట నెపుడు
[illegible]న్నాయనియమేతి ఱహాసధర్మ
[illegible]యును ఱగలుగునట్టి
[illegible]ని మొ ఱక్కి ఱరధికభక్తిఁ
[illegible]నేడు ఱమంతి[illegible]చు.

*

వినువీదిం [1]బ్రవహించె దేవనది నా గ్విశ్వాత్మకీ ర్తిప్రభన్. 634

వ. తత్సమయంబున. 635

సీ. యోగమార్గంబున గ్రహించి బహువిధ,పుష్పదామంబులఁ గ్రబూజ సేసి
దివ్యగంధంబులు గ్రదెచ్చి సమర్పించి, ధూపదీపములఁ దోగ్రడ్తోడ నిచ్చి
భూరిలాజాక్షతంగ్రబులు సల్లి ఫలములు, గానిక లిచ్చి రాగ్రగముసఁ బొంది
శంఖాదిరవములుగ్రజయఘోషములుఁ జేసి, కరుణాంబునిధి త్రివిగ్రక్రమ యటంచు

ఆ. బ్రహ్మ మొదలు లోకగ్రపాలురు గొనియాడి, రెల్లదిశల వనచగ్రరేశ్వరుండు
జాంబవంతుఁ డరిగి గ్రచాఁటు భేరిధ్వని, వెలయఁజేసి విష్ణుగ్రవిజయ మనుచు. 636

క. అన్నిజగంబులఁ దా నై, యున్నజగన్నాథుఁ జూడ గ్రనొగి భావింపం
గ న్నందక మన మందక, సన్నుతులం జేసి రపుడు గ్రసభ్యులు బలియున్. 637

వ. అంత నొయ్యన పూర్వాకారంబున నున్నవామనునిం గని పదత్రయవ్యాజంబున నితండు సకలమహీమండలంబు నాక్రమించెఁ గపటవటురూపతిరోహితుం (డగు విష్ణుం) డని యెఱుంగక మనదానవేంద్రుండు సత్యసంధుండు గావున మాట దిరుగక యిచ్చెనతనివలన నేరంబు లే దీకుబ్జుం (డప్రతిహత తేజఃప్రభావంబున) [2]సజ్జకంబుగా నిజగంబులం బరిగ్రహించి పర్జన్యాదులకు విసర్జనంబు సేయం దలంచి యున్నవాఁడీపాఱునిం జూఱి పాఱ నీక నిర్జించుట కర్జంబని తర్జనంబులును గర్జనంబులును జేయుచు వజ్రాయుధాదిమరుజ్జేత లగుహేతిప్రహేతివిప్రచిత్తి ముఖ్యు లయినరక్కసులు పెక్కండ్రుక్కు మిగిలి యుద్ధంబునకు సన్నద్ధు లై పరశుపట్టిసభల్లాదిసాధనంబులు ధరియించి కసిమసంగి మునరికొని దశదిశలం బ్రసరించినఁ జూచి హరిపరిచరులు సునంద నంద జయ జయంతవిజయ ప్రబలోద్బల కుముద కుముదాక్ష తార్క్ష్య పుష్పదంత విష్వక్సేన శ్రుతదేవ సాత్వత ప్రముఖు లగుదండనాథు లయుతవేదండసముద్దండబలులు దమతమయూథంబుల నాయుధంబులతోడం గూర్చుకొని దానవానీకంబులఁ బరలోకంబున కనుచువార లై వారల నెదురొక్కని కదనంబునకుఁ బరవసంబు సేయు చున్నం గనుంగొని శుక్రశాపంబుఁ దలంచి దనుజవల్లభుం డిట్లనియె. 638

సీ. రాక్షసోత్తములార గ్రరండు పోరాడక, కాలంబు గా దిది గ్రకలహమునకు
సర్వభూతములకు గ్రసంపదాపదలకుఁ, బ్రభు వై నడై వంబుఁ గ్రబరిభవింప
మన మోపుదుమె తొల్లిగ్రమనకు రాజ్యంబును, సురలకు నాశంబు గ్రసారిది నిచ్చి
విగ్రతముగఁ జేయుగ్రవేల్పు నే మందము, మనపాలిభాగ్యంబుగ్రమహిమ కాక

తే. వె[illegible] పలుమ్రాఱుఁ బాఱెడిగ్రవిష్ణుభటులు, మిమ్ముఁ గెగచుట కై వంబుగ్రమీరగాదె
మనకు [illegible]డై వంబుగ్రమంచిదగును, నాఁడు గెలుతము పగవారిగ్రనేఁడువలదు.

వ. అదియు[illegible] 640

---

1 [illegible]జ్ఞంబుగా' వ్రా. ప్ర.

క. బలుదుర్గంబులు సచివులు, బలములు మంత్రౌషధములు గ్ బహుశేముషియుం
గలిగియు సామోపాయం, బులఁ గాల మెటింగి నృపుఁడు గ్ వోరుట యొప్పున్.

వ. అట్లు గావున రణంబున శత్రులకిప్ప డెదురు మోహరించుట కార్యంబు గాదుమ
నకు నుఱ వగుకాలంబున జయింతము నలంగక తొలంగుం డనినఁ గలంగి భాగ
వతభటపలాయితు లై చిక్కి రక్కసులు రసాతలంబునకుం జని రంత హృదయం
బెటింగి తార్క్ష్యనందనుండు యాగసుత్యాహంబున వారుణపాశంబుల నసుర
వల్లభుని బంధించెనఁట. 642

క. బాహులుఁ బడములుఁ గట్టిన, శ్రీహరికృప గాక యేమి గ్ సేయుము నని సం
దేహింపక బలి నిలిచెను, హాహారవ మెసఁగె దశదిగ్గంతములందున్. 643

క. సంపద సెడియును ధైన్యముఁ, గంపంబును లేక తొంటిగ్కంటెను బెంపుం
దెంపును నెఱుకయు ధైర్యము, వంపని సురవైరిఁ జూచి గ్ వటుఁ డి ట్లనియెన్.

సీ. దానముత్రిపదభూమితల మిత్తు నంటివి, [1]తరుణచంద్రార్కు లెంద్దాక నుందు
రంతభూమియు నొక్కఁ గ్యడుగయ్యెనాకును, స్వర్లోకమునునొక్కఁ గ్చరణమయ్యె
నన్న నీసొమ్ము రెండడుగులఁ గలసెను, గడమపాదమునకుఁ గ్ గలదె చోటు
నిచ్చెద నన్నర్థ గ్మిానిమురాత్తుండు, నిరయంబుఁ బొందుట గ్ నిజముగాదె

తే. కాన దుర్గతికిని గొంతగ్కాల మరుగు, కాక యిచ్చెద వేని వేగ్గంబ నాకు
నివుడు మూఁడవపడమునగ్కిమ్ముఁజూపు, బ్రాహ్మణాధీనములుదోగ్వగ్బ్రహ్మవశమె.

వ. అని యిట్లు వామనుండు వలుక సత్యభంగసందేహావిషదిగ్ధశల్యనికృత్తహృద
యుం డయ్యును విష్ణుండు గాక వైరోచని ప్రసన్నవదనంబుతోడఁ జిన్నిపోడ
వడుగున కిట్లనియె. 646

ఆ. సూనృతంబు గాని గ్సుడియము నాజిహ్వ, బొంకఁ జాల నాకు గ్బంకు లేదు
నీతృతీయపడము గ్నిజము నాశిరమున, నెలవు సేసి పెట్టు గ్నిర్మలాత్మ. 647

ఆ. నిరయమునకుఁ బ్రాప్తగ్నిగ్రహంబునకును, బదవిహీనతకును గ్ బంధనమున
కర్థభంగమునకు గ్ నౌవ్యసనమునకు, వెఱువ దేవ బొంక గ్ వెఱుచినట్లు. 648

వ. అదియునుం గాక. 649

ఏ. తల్లిదండ్రులు నన్నగ్దమ్ములుఁ జెలికాండ్రు, గురువులు శిక్షింపఁ గ్గొఱఁతవడు నె
పిదప మే లగుఁగాక గ్పృథుమదాంధులకును, దానవులకు మాకుఁ గ్దతి యెటింగి
విభ్రంశచక్షువు గ్ వెలయ నిచ్చుటఁ జేసి, గురువులలో నాదిగ్గురువ వీవ
నీవు బంధించిన గ్నిగ్రహమో లజ్జయో నష్టియో బాధగ్యో తలంప

తే. నిన్ను నెదిరించి పోరాడి గ్నిర్జరారు
లాదియోగీంద్ర లందెడుగ్నట్టిచొంకి
నందరే తొల్లి పెక్కండు గ్ హర్షమూర్తి

---

1 'ధరణీ జంద్రా. 2 నీసొమ్ముసకలంబు నేఁడు రెండడుగులు.' ఆ.ప్ర[illegible]చిత్తుం డయ్యు.

త్రిదశగణముఁ గన్నఁగయదితి గానుపు దీఱఁ, జిన్ని మేటివడుగుఁ గ[illegible]ల్లు.
వ. ఇట్లు దేవేంద్రుండు వామనభుజపాలితం బగుత్రిభువనసామ్రాజ్యవిభవం[illegible]రల
నంగీకరించె నప్పుడు బ్రహ్మయు శర్వుండును గుమారుండును భృగు[illegible]
లయినమునులును బితృదేవతలును దక్షాదిప్రజాపతులును సిద్ధులును వై[illegible]
కులును మఱియుం దక్కినవారలు నద్భుతప్రకారుం డైనవిష్ణునిప్రచారంబులకు
నాశ్చర్యంబు నొందుచుఁ బ్రశంసించుచు నాడుచుం బాడుచుఁ దమతమనివా
సంబులకుం జని రని చెప్పి శుకుం డిట్లనియె. U End M.A Que 6-8-1977. 690
తే. మనుజనాథత్రివిక్రమప్రహిమకొలఁది, యెఱుఁగఁదర్కింపలేక్కింపఁగనెవ్వఁడోపుఁ
గుంభినీరేణుకణములు గుఱుతు వెట్టు, వాఁడు నేరఁడు దక్కినవారివశమె.
క. అద్భుతవర్తనుఁ డగుహరి, సద్భావిత మైనవిమలచరితము వినువాఁ
డుద్భటవిక్రముఁ డై తుది, నుద్భాసితలీలఁ బొందు నుత్తమగతులన్. 692
తే. తగిలి మానుషపైతృకదైవకర్మ, వేళలందుఁ ద్రివిక్రమవిక్రమంబు
లెక్కడెక్కడఁ గీర్తింతు రెవ్వరేనిఁ, బొందుదురు నిత్యసౌఖ్యంబుభూవరేంద్ర.
మ. [1]జడు లై నాకము గోలుపోవుసురలం జంభారినిం బోనివఁగా
వడు గై భూమిఁ బదత్రయం బిడుటకై వైరోచనిఁ వేఁడి రెం
డడుగుల్ సాఁచి త్రివిక్రమస్ఫురణ బ్రహ్మాండంబుఁ దా నిండుచుం
గడు మోదంబున నుండువామనుని కెక్కాలంబునఁ మ్రొక్కెదన్. 694

—❁మత్స్యావతారకథాప్రారంభము.❁—

వ. అని యిట్లు శుకుండు రాజునకు వామనావతారచరితంబు నెఱపి యని సూతుండు
మునులకుం జెప్పిన విని వార లతని కి ట్లనిరి. 695
సీ. విమలాత్మవినమాకుఁ వేడ్కయయ్యెడి మున్ను, హరిమత్స్యమైనవృత్తాంతమెల్లఁ
గర్మబద్ధునిభంగి ఘనుఁడీశ్వరుఁడు లోక, నిందితం బై తమో[2]నిలయ మైన
మీనరూపము నేల మే లని ధరియించె, నెక్కడ వర్తించె నేమి సేసె
నాద్యమై వెలయునయ్యవతారమునకు నె, య్యది కారణంబు గాఁగ్రాంశమెట్లు
ఆ. నీవు దగుదు మాకు నిఖిలంబు నెఱిఁగింపఁ, దెలియఁ జెప్పవయ్య దేవదేవు
చరిత మఖలలోకసౌభాగ్యకరణంబు, గాఁదె విస్తరింపు కమ్రమముతోడ. 696
వ. అని మునిజనంబులు సూతు నడిగిన నతం (డిట్లనియె) మీర లడిగినయీయర్థం
బుఁ బరీక్షిన్నరేంద్రుం డడిగిన భగవంతుం డగుబాదరాయణి యి ట్లనియె. 697
సీ. విభుఁ డీశ్వరుఁడు వేదవిప్రగోసురసాధు, ధర్మార్థములఁ గావఁ దనువుఁ దాల్చి
గాలిచందంబునఘనరూపములయందుఁ, దనురూపములయందుఁదగిలియుండు
నెక్కువడక్కువ లెన్నఁడు నొందక, నిర్గుణత్వంబున నెఱయుఘనుఁడు
గురుతయుఁగొఱతయుఁగుణసంగతివహించు, మనుజేశ చోద్యమే మత్స్యమగుట

1. ఈపద్య మొక్కొకప్రతియందుఁ గనుపట్టెడి. 2. నియత మైన.

తే. విన[illegible] పోయినకల్పాంతరవేళఁ దొల్లి, ద్రవిళదేశపురాజు సత్యవ్రతుండు
[illegible]వుచు హరిఁగూర్చి నిష్ఠతోడఁ,దపముఁగావించెనొకయేటిరితటమునఁదు.
[illegible]యు నొక్కనాఁ డమ్మేదినీకాంతుండు కృతమాలిక యనునేటిపొంత హరిసమ
ర్పణంబుగా జలతర్పణంబు సేయుచున్నసమయంబున నారాజుదోసిట నొక్కమీ
నుపిల్ల దవిలి వచ్చిన నులికిపడి మరలం దరంగిణీజలంబునందు శకులశాబకంబు
విడిచె నట్లు విడివడి నీటిలోనుండి జలచరపోతంబు భూతలేశ్వరున కి ట్లనియె.

మ త్తకోకిలము. పాటు వచ్చినజ్ఞాతిభూతులు రే పాపజాతిరుషంబు లీ
యేటఁ గొండొకమీనుపిల్లల రేనెఱి పట్టి హరింప ని
చ్చోట నుండక నీదుదోసిలి రే సొచ్చి వచ్చిననన్ను ని
ట్లేటఁ ద్రోవఁగఁ బాడిగాదు కృప రే యింత లేక దయానిధీ. 700

ఆ. వలలు దారు నింక రే వచ్చి జాలరివేట, కాఱు లేఱు గలఁచి రే కార వెట్టి
మిడికి పోవ నీక రే మెడఁ బట్టుకొనియెద, రప్పు డెందుఁ జొత్తు రే ననఘచరిత.

క. భక్షించు నొండె రుషములు, శిక్షింతురు భూర్తు లొండఁ రే జెడ కుండఁగ నా
రక్షింపు దీనవత్సల, స్రక్షణులఁ గాచుకంటె రే భాగ్యము గలదే. 702

వ. అనిన విని కరుణాకరుం డగునవ్విభుండు మెల్లన యమ్మీనడింభకంబును
గమండలు(జలంబు)నం బెట్టి తననెలవునకుం గొనిపోయె నదియు నొక్కరాత్రం
బునం గుండిక నిండి తనకు నుండ నిమ్ము సాలక రాజన్యున కిట్లనియె. 703

క. ఉండ నిది గొంచె మెంతయు, నొండొకటిం దెమ్ము భూవరేంద్రోత్తమ యనుచుఁ
గండకముఁ దెచ్చి విడిచెను, మండలపతి కలశసలిలమధ్యమున నృపా. 704

వ. అదియును ముహూర్తమాత్రంబునకు మూఁడుచేతులనిడుపై యుదంచనంబు
నిండి పట్టు లేక వేఱొండు దెమ్మనవుడు నారాచపట్టి కరుణాగుణంబునకు నాట
పట్టు గావున గండకంబు నొండొక్కచిఱుతమడుఁగున నునిచె నదియు నాసరో
వర(జల)ంబునకు సగ్గలం బై తనకు సంచరింప నది గొంచెం బని పలికినం బుడమి
తేఁడు మంచివాఁ డగుటంజేసి యాకంచరంబు నుదంచితజలాస్పదం బై సహ్య
దంబునందు నిడియె నదియు నాజలాశయంబునకు నధికం బై పెరుఁగ నిమ్ము
సాల దనిచెప్పికొనిన నప్పుణ్యుం డొప్పెడినడవడిం దప్పనివాఁడై నకతంబున నమ్మ
హామీనంబును మహార్ణవంబున విడిచె నదియును మకరాకరంబునం బడి రాజు
న కి ట్లనుఁ బెనుమొసళ్లు ముసరికొని కసిమసంగి మ్రింగెడి నింతకాలంబు నడపి
కడపట దిగవిడువకు వెడలఁ దిగువు మని యెలుంగింప నన్నీటిపొడవునకుం
బుడమితేఁడు దెలిసి యి ట్లనియె. 705

సీ. ఒకదినంబున శతరేయోజనమాత్రము, విస్తరించెదు నివు రే వినము చూడ
మిటువంటిరుషముల రే నెన్నఁడు నెఱుఁగము, మీనజాతుల కిట్టిరామేను గలదె
యేమిటి కెవ్వఁడ రే వేల త్రిప్పించెదు, కరుణ నాపన్నులఁ రే గాన వేఁడి

యంభశ్చరం బైన హరివి నే నెఱిఁగితి, నవ్యయ నారాయణాభిధాన
తే. జననసంస్థితిసంహార చతురచి త్త,దీనులకు భ క్తులకు మాకు ని దిక్కు నీవ
నీదులీలావతారంబు ని ఖిలభూత,భూతి హేతువు మ్రొ క్కెద ని బురుషవర్య.
క. ఇతరులము 1గాము చిత్సం,గతులము మాపాల నీవు ని గలిగితి భ క్త
స్తితుఁడ వగునిన్ను నెప్పుడు, నతి సేసినవాని కేల ని నాశము గలుగున్. 707
క. శ్రీలలనాకుచవీథిని, గేళీపరతంత్రబుద్ధిఁ ని గ్రీడించుసుఖా
లోలుఁడవు దామసాకృతి, నేలా మత్స్యంబ వైతి ని వెఱిఁగింపు హరీ. 708
న. అని పలుకుసత్యవ్రతమహారాజునకు నయ్యుగంబుకడపటఁ బ్రళయసమయసము
గ్రంబున నేకాంతజనప్రియుం డయి విహరింప నిచ్ఛయించుమీనరూపధరుం
డైన హరి యి ట్లనియె. 709
సీ. ఇట మీఁద నీరాత్రి ని కేడవదినమునఁ, బర్వగుబ్బిన కొక్కి పెగలు నిండు
భూర్భువాదికజగంబులు మూఁడు విలయాబ్ధిలోన మునుంగు నాలోనఁ బెద్ద
నావ నేరఁగ వచ్చు ని నాపంపుపెంపున, దానిపై నోషధిగతులు బీజ
రాసులు నిడి పయోగరాశిలో విహరింపఁ, గలవు స ప్తర్షులుఁ గలిసి తిరుగ
ఆ. మోలఁ గాన రాక ముంచుపెంజీఁకటి, 2మినుకుచుండు మునుల మేనివెలుఁగు
దొలఁకుచుండు జలధి దోఘూయమాన మై, నావ దేలుచుండు నరవరేణ్య.
వ. మఱియు నన్నావ మున్నిటికరళ్లికు లోనుగాకుండ నిరుగెలంకుల వెనుక ముం
దట నేమఱకుండఁ బెన్నెఱు లగునాగఱుల జడియుచుఁ బొడువ వచ్చినజల
గ్రహంబుల నొడియుచు సంచరించెద నొక్కపెనుఁబాము చేరువ (నాయను
మతిం) బొడసూపెడు దానంజేసి సుడిగాడ్పులకతంబున నావ 3వడిందిరుగంబడ
కుండ నాకొమ్ముతుదిం బదిలముగా లంకించి నీకును దపసులకును నలజడి సెంద
కుండ మున్నిట నిప్పాటం దమ్మిచూలిరేయి వేగునంతకు మెలంగెద నది కారణం
బుగా జలచరరూపంబుఁ గయికొంటి మఱియును బ్రయోజనంబు గలదు నామ
హిమ పరబ్రహ్మం బని తెలియుము నిన్ను ననుగ్రహించితి ననిసత్యవ్రతుండు
సూడి హరి దిరోహితుం డయ్యె నయ్యవసరంబున. 711
ఆ. మత్స్యరూపి యైన మాధవునడుగులు, దలఁచికొనుచు రాచ తిపసి యొక్క
దర్భశయ్యఁ దూర్పు ని దలగడగాఁ బండి, కాచి యుండె నాటి కాలమునకు.
వ. అంతఁ గల్పాంతంబు డాసిన. 713
క. ఉల్లసితమేఘపంక్తులు, జల్లించి మహోగ్రవృష్టి ని జడిగొని కురియఁ
వెల్లి విరిసి జలరాసులు, సెల్లెలికట్టలకు దాఁటి 4సీమల ముంచెన్. 714
వ. తదనంతరంబ. 715
తే. మున్నుపోయినకల్పాంత ముననె రేంద్ర, బ్రాహ్మమనఁగ నైమి త్తిక ప్రళయమైన

1 మిడుకుచుండు. 2. కదాచిత్సంగతులము. 3 దిరుగుడు వడకుండ. 4 జీవుల.

నింగిపై [1]నిట్టతో లఁకుమ్రన్నీటిలోనఁ, గూలె భూతాళి జగములకొలఁదు లెడలి.

వ. అంత నమ్మహారాత్రియందు. 717

మ. నెఱి నెల్లప్పుడు నిల్చి ప్రాణిచయమున్ నిర్మించి నిర్మించి వీ
పిటియన్ నిల్చుచు నావులించుచు నజుం డీసృష్టియున్ మాని మే
నొఱగన్ తెప్పలు మూసి కేల్ దలగ డైరయుండంగ నిద్రించుచున్
గుఱువెట్టం దొడఁగెం గలల్ గనుచు నిగ్ఘోషించుచున్ భూవరా. 718

ఆ. అలసి సొలసి నిసుర రసందినపరమేష్ఠి, ముఖమునందువెడలె రమొదలిశ్రుతులు
నపహరించెనొకహయగ్రీవుఁడనుదైత్య, భటుఁడు దొంగఁదొడరఁబలువశమె.

క. చదువులు దనచేపడినం, జదువుచుఁ బెఱబయల నుండ రశంకించి వడిం
జదువులముదుకఁడు గూరుకఁ, జదువులతస్కరుఁడు సొచ్చె రజలనిధికడుపున్.

వ. ఇట్లు వేదంబులు దొంగిలి దొంగరక్కసుండు మున్నీట మునింగిన వాని జయింప వలసియు మ్రానుదీఁగెల విత్తనంబుల [2]పొత్తరలు పెన్నీట నాని చెడకుండ నునుప వలసియు నెల్ల కార్యంబులకుం గావలి యగునాపురుషోత్తముండప్పెను రేయిచొరఁగలయందు. 721

క. కుఱుగఱులు వలుఁదనిసలు, చిఱుదోఁకయుఁ బసిఁడియొడలురసిరి గలపొడలున్
నెఱిమొగము నొక్కకొమ్మను, మిఱుచూపులుఁ గలిగి యొక్కరమానంబయ్యెన్.

వ. అట్లు లక్షయోజనాయతం బయినపారీనం బై విశ్వంభరుండు జలధి సొచ్చి. 723

సీ. ఒకమాటు జలజంతురయూథంబుతోఁ గూడు
నొకమాటు దరులకు రనుతికి వచ్చు
నొకమాటు మింటికి రనుదరి యుల్లంఘించు
నొకమాఱు లోపల రనొదిగి యుండు
నొకమాటు వారాశి రనొడలు ముంపమిఁ జూచు
నొకమాటు బ్రహ్మాండ రమొరయఁ దలఁచు
నొకమాటు ఋషకోటి రనొడిసి యాహరించు
నొకమాటు జలముల రనుమిసివైచు

తే. గఱులు సారించు మీసల రగడలు నివురుఁ
బొడలు మెఱపించుఁ గన్నుల రపొలప మార్చు
నొడలు జలిపించుఁ దళుకున రనొలయుమీన
వేషి పెన్నీట నిగమగరవేషి యగుచు. 724

వ. అంతకు మున్న సత్యవ్రతుండు మహార్ణవంబులు మహీవలయంబు ముంచునవ సరంబున భక్తపరాధీనుం డగుహరిం దలంచుచు నుండ నారాయణప్రేరిత యై యొక్కనావ వచ్చినం గనుంగొని. 725

---

1 మెట్టి; దొట్టి. 2 పొత్తంబులు.

మ. చని సత్యవ్రతమేదినీవిభుఁడు నోఁజం బూని మూఁడ్దిఁగెవి
త్తనముల్ పెక్కులు నావపై నిడి హరిధ్యానంబుతో దానిపై
మునిసంఘంబులు దాను నెక్కి వెఱతో ఁ ముస్నీటిలోఁ దేలుచుం
గనియెఁ ముందట భక్తలోకహృదలంఁకర్మీణముఁ మీనమున్. 726

వ. కని జలచరేంద్రునికొమ్మున నొక్కపెనుఁబోఁపత్రాట నన్నావఁ గట్టి సంతసించి డెందంబు నివ్వరుకొని తపస్వులుం దాను నారాచపెద్ద మీనాకారుం డగువేల్పు తోని నిట్లని పొగడె నపుడు. 727

మ. తమలోఁ బుట్టినవిద్య గప్పికొనుడుం ఁ దన్మూలసంసారవి
భ్రమ లై కొండఱు దేలుచుం గలఁగుచుఁ ఁ బల్వెంటలఁ దైవయో
గమునం దేవరమేశుఁ గొల్చి ఘను లై ఁ కైవల్యసంప్రాప్తు లై
ప్రమదం బందుదు రట్టినీవు కరుణం ఁ బాలింపు మమ్మీశ్వరా. 728

ఉ. కన్నులు లేనివాఁడు మతి ఁ కాననివానికిఁ దోఁవఁ జూపఁగాఁ
జన్న తెఱంగు మూఘున కఁ సన్మతి దా గురుఁ డౌట సూర్యుఁడే
కన్నులు గాఁగ భూతములఁ ఁ గాంచుచు నుండుఁ మేశ మాకు ను
ద్యన్నయమూర్తి వై గురువ ఁ వై యలసన్మతిజాడఁ జూపవే. 729

క. ఇంగలముతోడిసంగతి, బంగారము వన్నెగలుగుఁభంగిని ఁ ర్వత్రే
వాంగీకృతులయఘంబులు, భంగంబులఁ బొందు ముక్తి ఁ ప్రాపించు హరీ. 730

క. హృదయేశ నీప్రసన్నత, పదివేలవపాలిలేశఁభాగము కతసం
ద్రిదశేంద్రత్వము గల దఁట, తుదినిను మెప్పింప నేది ఁ గొరకదు శ్రీశా. 731

క. పెఱవాఁడు గురుఁ డటంచును, గొఱగానిపదంబు సూపఁ ఁ గుజనుం డగు నీ
నెఱతోవ నడవ నేర్చిన, గఱగొఱ లే కున్నపదము ఁ గలుగు దయాబ్ధీ. 732

మ. చెలి వై చుట్టమ వై మనస్థితుఁడ వై ఁ చిన్మూర్తి వై యాత్మ వై
వల నై కోర్కులపంట వై విభుఁడ వై ఁ వర్తిల్లుని న్నొల్లకే
పలువెంటం బడి లోక మక్కట వృథాఁబద్ధాశమై పోయెడిఁ
నిలువఁ నేర్చునె హేమరాశిఁ గనియుఁ ఁ నిర్భాగ్యుఁ డంభశ్శయా. 733

ఆ. నీరరాశిలోన ఁ నిజకర్మబద్ధ మై, యుచితనిద్ర బొంది ఁ యున్నలోక
మేమహత్తుచేత ఁ నెప్పటి మేల్కాంచు, నట్టినీవు గురుఁడ ఁ వగుట మాకు. 734

క. ఆలింపుము విన్నప మిదె, వేలుపుగమి తోని నిన్ను ఁ వేఁడికొనియెదఁ
నాలోనిచిక్కు మానిచి, నీలోనికిఁ గొంచుఁ బొమ్ము ఁ నిఖలాధీశా. 735

వ. అని యిట్లు సత్యవ్రతుండు వలికిన సంతసించి మత్స్యరూపంబున మహాసముద్రం బున విహరించుహరి పురాణపురుషుం డగుటంజేసి సాంఖ్యయోగక్రియాసహిత యగుపురాణసంహిత నుపదేశించె నమ్మహారాజు మునిసమేతుం డై భగవన్నిగ దితంబై సనాతనం బగుబ్రహ్మస్వరూపంబు విని కృతాత్ముం డయ్యె నతం డిమ్మహా

కల్పంబున వివస్వంతుం డనంబరఁగినసూర్యునకు శ్రాద్ధదేవుండన జన్మించి శ్రీహరి
కృపావశంబున నేడవమను వయ్యె నంత నవ్విధంబునం బెనురేయి నిండునంతకు
సంచరించి జలచరాకారుం డగునారాయణుండు దన్నిశాంతసమయంబున. 736

మ. ఉఱు కంభోనిధి రోసి వేదములకుఁ య్యో దైన్యముం జూచి వే
గఱు లల్లార్చి ముఖంబు సాఁచి బలువీఁకం దోఁక సారించి మే
న్మెఱయఁ దాఁడలు దీటి మీన లదరఁ గ్రమ్మీనాకృతిఁ విష్ణుఁ డ
క్కఱటిం దాఁకి వధించె ముష్టిదళితగ్రావున్ హయగ్రీవునిన్. 737

వ. అంతం బ్రళయావసానసమయంబున. 738

సీ. ఎప్పుడు వేగునం గ్రచెదురుసూచుచునుండు,మునులఁ డెందంబులు గ్రముదముకొంగఁ
దెలివితోఁ బ్రక్కనిగ్రద్రించుభారతి లేచి, యోరపయ్యెఁ జక్కఁగ్రనొత్తికొనఁగ
మలిన మై పెనురేయి గ్రమ్మక్కినతేజంబు, దొంటిచందంబునఁ గ్రదొంగలింపఁ
శ్రాణులసంచితగ్రభాగధేయంబులు, గన్నులకొలుకులఁ గ్రగానఁబడఁగ

తే. నవయవంబులు గదలించి గ్రయావులించి
నిదురఁ దెప్పిలి మేల్కాంచి గ్రనీల్గి మలఁగి
యొడలు విఱుచుచుఁ గనుఁగవ గ్రలుసుముకొనుచు
ధాత గూర్చుండె సృష్టిసంగ్రధాతి యగుచు. 739

వ. అయ్యవసరంబున. 740

ఆ. వాసవారిం జంపి గ్రనీచేఁ బడియున్న, వేదకోటిచిక్కు గ్రవిచ్చి చెచ్చి
నిదుర మాని యున్నగ్రనీరజాసనునకు, నిచ్చెఁ గరుణ విష్ణుఁ గ్రడీశ్వరుండు. 741

క. జలగుహనాభునికొఁ క్రై. జలతర్పణ మాచరించి గ్రసత్యవ్రతుఁ డా
జలధి బ్రదికి మను వయ్యెను, జలజాక్షునిఁ గొలువ రేని గ్రసంపద గలదే. 742

ఆ. జనవిభుండు దపసిగ్రసత్యవ్రతుండును, మత్స్యరూపి యైనగ్రమాధవుండు
సంచరించినట్టిగ్రసదమలాఖ్యానంబు, వినినవాఁడు బంధగ్రవిరహితుండు. 743

క. హరిజలచరావతారము, బరువడిఁ బ్రతిదినము జదువఁ గ్రబరమపదంబుఁ
నగుఁ డొందు వానికోర్కులు, ధరణీశ్వర సిద్ధిఁ బొందుఁ గ్రదధ్యము సుమ్మా.

మ. ప్రళయాంభోనిధిలోన మేన్మఱచి నిగ్రద్రం జెందువాణీశుమో
ములవేదంబులు గొన్నదైత్యుని మృతిం గ్రబొందించి సత్యవ్రతుం
డలరఁ బ్రహ్మము మాటలం దెలిపి సగ్రశ్వాధారుఁ డై మీన మై
జలధిం గ్రుంకుచుఁ దేలుచుఁ మెలఁగురాగ్రజన్మార్తిఁ మ్రొక్కెదన్. 745

వ. అని చెప్పి. 746

క. రాజేంద్రదైత్యదానవ, రాజమహాగహనదహన గ్రరాజస్తుత్యా
రాజావతంస మానిత, రాజధరార్చితగుణాఢ్య గ్ర1రాఘవరామా. 747


---

1 రాజార్కనిభా.

మాలిని. దివిజరిపువిదారీ ర్ధ దేవలోకోపకారీ
భువనభరనివారీ ర్ధ పుణ్యరక్షానుసారీ
ప్రవిమలశుభమూర్తీ ర్ధ బంధుపోషప్రవర్తీ
భవళబహుళకీర్తీ ర్ధ ధర్మనిత్యానువర్తీ. 748

గద్యము. ఇది శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజ పాండిత్య పోతనామాత్యప్రణీతం బయినశ్రీమహాభాగవతపురాణం బనుమహా ప్రబంధంబునందు స్వాయంభువ స్వారోచి షోత్తమ తామసమనువులచరిత్రం బును గరిమకరంబులయుద్ధంబును గజేంద్రరక్షణంబును రైవతచాక్షుషమను వులవర్ణనంబును సముద్రమథనంబును గూర్మావతారంబును గరళభక్షణం బును నమృతాదిసంభవంబును దేవాసురకలహంబును హరి గపటకామినీ రూపంబున నసురుల వంచించి దేవతల కమృతంబు వోయుటయు రాక్షసవధం బును హరిహరసల్లాపంబును హరికపటకామినీరూపవిభ్రమణంబును వైవస్వత సూర్యసావర్ణి దక్షసావర్ణి బ్రహ్మసావర్ణి భద్రసావర్ణి దేవసావ ర్ణీంద్రసావర్ణి మనువులవృత్తాంతంబులును బలియుద్ధయాత్రయును స్వర్గవర్ణనంబును దేవపలా యనంబును వామనావతారంబును శుక్రబలిసంవాదంబును త్రివిక్రమవిస్తా రణంబును రాక్షసులసుతలగమనంబును సత్యవ్రతోపాఖ్యానంబును మీనావ తారంబును ననుకథలు గలయష్టమస్కంధము. 749

ఓం తత్సద్బ్రహ్మార్పణ మస్తు.



శ్రీ ర స్తు.

శ్రీరామచన్ద్రా)య పరబ్రహ్మణే నమః.

శ్రీ మ దా ం ధ్ర మ హా భా గ వ'త ము.

న వ మ స్క_ ం ధ ము.



—❁—

రాజిత మునిపూజిత
వారిధిగర్వాతిరేక్ర వారణకాణా
సూరిత్రాణమహోజ్జ్వల
సారయశస్సాంద్ర రామ్రచంద్రనరేంద్రా. 1

వ. మహనీయగుణగరిష్ఠు లగుసమ్మునిశ్రేష్ఠులకు నిఖలపురాణవ్యాఖ్యానవై ఖరీసమే తుం డయినసూతుం డి ట్లనియె నట్లు ప్రాయోపవిష్టుం డయినపరీక్షిన్న రేంద్రుం డు శుకయోగీంద్రుం గనుంగొని. 2

సీ. మనువులనడవళ్లు ర్మమర్యాదలును వింటి, మన్వంతరంబుల ర్మా ధవుండు
దిరిగినజాడలు ర్దెలిసె సత్యవ్రతుఁ, డనురాజు ద్రవిళ దేర్శాధిపుండు
పోయినకల్పాంతర్మమున విష్ణు సేవించి, విజ్ఞానమునఁ బొంది ర్వెలుఁగుజెని
కతఁడు వై వస్వతుం ర్డై పుట్టి మను వయ్యె, నతనికి నిక్ష్వాకుఁ ర్డాది గాఁగఁ
తే. బదురు గొడుకులు గల రంటి ర్పరఁగ వారి,వంశ మేరీతి వ ర్తిల్లె ర్వారిలోనఁ
జనినవారిని జనువారిఁ, ర్జననివారిఁ, జెప్పవే వ్యాసనందన ర్చి త్తగించి. 3

క. చెవులార నేఁడు వినియెద, రవివంశమునందుఁ గలుగు ర్రాజులకీ ర్తుల్
వివరింపు వరుసతోడను, భువిఁ బుణ్యులకీ ర్తి వినఁగ ర్బుణ్యము గాదే. 4

వ. అనినం బరాశరమునిమనుమం డి ట్లనియె. 5

ఆ. వినుము మనువుకులము ర్వేయినూఱెండ్లను, బరఁగ వి స్తరించి ర్పలుక రాదు
నాకుఁ దోఁచినంత ర్నరనాథ వేగంబ, యెఱుకపడఁగ నీకు ర్నేర్పరింతు. 6

క. ఎక్కు_వదక్కు_వపొడవుల, కెక్కటి పొడ వయినపురుషుఁ ర్డింతయుఁ జెడఁ దా
నొక్కఁడుఁ గల్పాంతంబున, నక్కు_జ మై యుండి విశ్వ ర్మంతయు నిల్పున్. 7

సీ. భూమీశ యమ్మహా ర్పురుషునినాభిమ,ధ్యమున బంగారుఁగెం ర్దమ్మి మొలచె
నాతమ్మిపూవులో ర్నటమోఁదఁ దనయంత, నాలుగుమోములర్నలువ వుట్టె

నాబ్రహ్మమనమున కనట మరీచి జనించెఁ, గశ్యపుం డతనికిఁ గలిగె నంత
నాకశ్యపునికి దక్షోత్మజ కదితికిఁ, గొమరుఁ డై చీఁకటిగొంగ వోడమె
తే. జలజబంధునిపెండ్లాము కసంజ్ఞయందు
శ్రాద్ధదేవుండు మనువు సంజాతుఁ డయ్యె
మనువునకు శ్రద్ధ యనియెడిగమగువయందుఁ
బడురు గొడుకులు గలిగిరి భద్రయశులు. 8

వ. వార లిక్ష్వాకుండును నృగుండును శర్యాతియు దిష్టుండును ధృష్టుండును గరూశకుండును నరిష్యంతుండును బృషధ్రుండును నభగుండును నవియు ననఁ
నెగడి రట మున్నమనువు గొడుకులు లేనివాఁ డై మితాశివరుణుల నుద్దేశించి.

సీ. మనువు పిల్లలు వుట్ట మఖమాచరించుచో, సతనిభార్యయు హోత కనాశ్రయించి
కూఁతురు వుట్ట నాకుం జేయు మని పల్కి, వరభక్తితోఁ బయోవ్రతముసలిపె
నాసతి సెప్పిన కట్లధ్వర్యుఁడును 1హోత, నగుఁ గాక వేలువు కమనుచుఁ బలికె
హవి సందుకొని కూఁతు కరయ్యెడు మని నష,ట్కారంబు సెప్పుచుఁగదిసి వేల్వ
తే. హోతపెడఁచేత నిల యనుగనువిడవుఁ బో, దానిఁ బొడగని మనువు సంతాపమంది
కొడుకు మేల్గాక యేటికిఁ గూఁతు రకట, చెప్పవే యని పోయె వసిష్ఠుకడకు.
వ. చని యిట్లనియె. 11

క. అయ్యా కొడుకులకొఱకై, యియ్యాగము నియనుజ్ఞ నేఁ జేయం గా
నియ్యాఁడు దేల పుట్టెను, మీయంతలవారి కొండుగమేరలుఁ గలవే. 12

వ. అదియునుం గాక మీరు బ్రహ్మవాములరు మంత్రవాదులరు వేదవాదులనుఁ
బాపంబు లందకుండం జేయువార లిది యేమి యనవుడు మాతాత వసిష్ఠుండు
హోతృవ్యభిచారం బెఱింగి మనువున కిట్లనియె. 13

తే. అధిపసంకల్పనైషమ్య కమగుటఁజేసి, హోతకల్లఁదనంబున కనువిద గలిగె
నైన గలిగింతు నీకుఁ బ్రియాత్మజునిని,నీవు మెచ్చుంగఁ జూడు నాకనేర్పుబలిమి.

వ. అని పలికి (భగవంతుం డగు)వసిష్ఠుండు (గీర్తితిత్పరుండు గావున) మనువుకొమ
రాలిమగతనంబుకొఱకు నేకచిత్తంబున నాదిపురుషుం డగుహరిఁ బొగడిన న
ప్పరమేశ్వరుండు మెచ్చి తపసికోరినవరిఁ జిచ్చె నది నిమిత్తంబుగా నిలాకన్యక
సుద్యుమ్నుం డనుకుమారుం డయి రాజ్యంబు సేయుచు. 15

సీ. ప్రొద్దు వో కొకనాఁడు కపోయి వేరడవుల,వెంట వే టాడెడికవేడ్కతోడఁ
గొందఱుభృత్యులు కగూడి రా సైంధవ, బయినగుఱ్ఱము నెక్కికయడవికేఁగి
బలువిల్లుఁగొనివాఁడికబాణంబులును దాల్చి,చెనుమెకంబులవెంటచిఱుసుతోడ
ను త్తరదిశకు,మకహోగ్రుఁ డై చనిచని, మేరువుపొంతఁ గుకమారవనముఁ

---

1 కూఁతు రగుఁ గాక.

తే. [1]జేరె నందు మహేశుండు శివయు నెపుడు
రతి నలుపు చుందు రందుఁ జొరరంగఁ బోవ
నాఁడు దయ్యెను రాజు రాజానుచరులుఁ
బడఁతు లైరి తదశ్వంబు బడబ యయ్యె. 16

వ. ఇట్లు మగతనంబు సెడి మగువ లై యొండొరులమొగంబులు సూచి [2]మఱుఁగు చుండి రనిన విని శుకునకు రా జిట్లనియె. 17

ఆ. రాజుఁ దోడివారు రమఁగు లై రంటివి, కాంత లగుట కేమి కారణంబు
[3]నిట్టిదేశె మెఱుఁగ మెన్నఁడాకథ యెల్ల, వేడ్క దీరి నాకు విస్తరింపు. 18

వ. అదియునుం గాక. 19

ఆ. మగువతనము మాని మగవాఁడు గా వచ్చుఁ, గాక పేరుఁ బెంపు గాసిగాఁగ
మగతనంబు మాని మగువ గా వచ్చునె, మానవంతుఁ డైన మానవునకు. 20

వ. అని యడిగిన నద్దనపౌత్రునకు వ్యాసపుత్త్రుం డిట్లనియె. 21

సీ. పురవైరి కొకనాఁడు పొడసూపువేడుకఁ, దద్దయు దిక్కులతమము లెల్లఁ
దమతమ వెలుఁగులు దగిలి గొందులు సారఁ, గొందఱుపధికులుగొలిచిరాఁగఁ
బ్రాణేశుతోడలపై భాసిల్లునంబిక, వారలఁ జూచి మై వలువ లేమి
సిగ్గు పుట్టిన లేచి చీరఁ గట్టినఁ జూచి, దేవియు దేవుండు దీర్ఘలీల

తే. నొంటి దమలోనఁ గ్రీడించు చున్నవారు
మనకు సమయంబు గా దని మరలి మునులు
నరుఁడు నారాయణుండు నగ్రనారతంబు
మెలఁగుచోటికి నడచిరి మేదినీశ. 22

వ. అది కారణంబుగా భగవంతుం డగుశివుండు దనప్రియురాలి వేడుకలకొఱకు. 23

క. [4]ఈనెల వెవ్వఁడు సొచ్చిన, మానిని యగు ననినతొంటిమాటకతమునన్
మానవుఁడు మగువపోడిమి, మానక పేరడవులందు మతియుం దిరిగెన్. 24

వ. ఇట్లు చెలిక త్తియలమొత్తంబులుం దానును నారాచపూబోడి వాఁడిచూపుల నాఁడుపోడిమి నెఱపుచు దైవయోగంబున సోమసుతుండును భగవంతుండును నగుబుధునియాశ్రమంబు సేరి మెలంగు చున్నయెడ. 25

ఆ. రాజుకొడుకుఁ జూచె రాజీవదళనేత్ర, రాజనదనఁ జూచె రాజుపట్టి
దొంగకాముఁ డంతదొందడిఁ జిగురాకు, వాలు వెఱికి యుఱికి నారి మోఁదె.

వ. ఇట్లు పూవుంగైదువులు గలనెఱబిరుదుచిగురుటడిదంబుమొనకు నోహాటించి వార లిరువురుం బైపడి వేడుకలకుం జొచ్చిన వారలకుం బురూరవుం డనుకుమారుండు పుట్టె నివ్విధంబున. 27

---

1 'చేరె నవ్వేళ శంభుండు శివయుఁ దాను, నందుఁ గ్రీడింపఁ జొచ్చినయంతమాత్ర, నాఁట దయ్యెను'—వ్రా. ప్ర. 2 నగుచు. 3 నిట్టి దే మెఱుంగ. 4 ఈసే లెవ్వఁడు.

ఆ. మనుసుతుండు ఘనుఁడుమగనాలితనమునఁ, గొడుకుఁ గాంచి విసివికుంది కుంది
చింతఁ బొంది గురు వశిష్ఠుని భావించె, నతనితెలఁపుతోన క్రియతఁడు వచ్చె.

వ. వచ్చి సుద్యుమ్నుండు మగవాఁ డగుకొఱకు నమ్మనిపుంగవుండు శంకరు నారా
ధింప నీశ్వరుండును దపసిప్రయాసంబునకు మెచ్చి యి ట్లనియె. 29

మ. తన మున్నాడినమాటయుఁ నిజముగాఁ దదన్మానికిం బ్రీతిగా
1మనుజుండుఁ నెల వో నెలం బురుషుఁ డై మాసాంతరం బైనఁ గా
మిని యై యీగతి వీడుపా టమర భూమిం దాన రక్షించుఁ బొ
మ్మనినఁ వచ్చె వసిష్ఠుఁ డామనుసుతుం డీరీతి రాజ్యస్థుఁ డై. 30

ఆ. మగువ యగుచు మరలమగవాఁడు నగుచును, నవనిఁగొంతకాల మాతఁడేలెఁ
బ్రజలు సంతసింప బాహాబలముతోడ, గురునికరుణఁజేసి కువలయేశ. 31

వ. ఆతనికి నుత్కలుండును గయుండును వినుతుండును ననుకొడుకులు మువ్వురు
గలిగి ధర్మపరు లై యుత్తరాపథంబునకు రాజు లయిరిసుద్యుమ్నుండు ముదుసలి
యై ప్రతిష్ఠానపురంబు విడిచి పురూరవునకు భూమి యిచ్చి వనంబునకుం జని
యె నివ్విధంబున. 32

సీ. కొడుకుసుద్యుమ్నుండు ఘోరాటవుల కేఁగ, వందుచు మనువు వై వస్వతుండు
దనకు బిడ్డలు గల్గఁ దపమాచరించెను, హరిఁగూర్చి నూఱేండ్లుయమునలోన
హరియును నిత్కోకుఁడాదిగాఁ బదురు పు,త్రుల నిచ్చె మనువుతోఁదొరయువారి
నందులోనఁబృషధ్రుఁడనువాఁడుగురునాజ్ఞ, విమలధర్మంబుగా వెలయఁబూని

తే. పసులకదుపులఁ గాచుచుబలుమొగిళ్లు, వచ్చి నడుఁచేయి బోరునఁ వాన గురియ
మందవిడియించిచుట్టునేఁగఱకయుండె, నడవిమెకములుసొరకుండనరసికొనుచు.

వ.(అంత.) 34

క. ప్రొబ్బికొనిన పెంజీఁకటి, నిబ్బరముగ నడిఁకి నడిఁకి నింగికి వడితో
గొబ్బున నెగసి తటాలున, బెబ్బులి మందావుఁ బట్టెఁ 2బెలుకుఱి యుఱవన్.

క. ఉల్లములు గలఁగి మొదవుల, వెల్లువ లన్నియును లేచి విచ్చలవిడితోఁ
జెల్లాచెద రై పాఱెను, బెల్లుగ నంభా యటంచు బెబ్బులిగాలిన్. 36

వ. అయ్యవసరంబున. 37

శా. ఆపెంజీఁకటి మోలి గాన కడిమం బంకించి శార్దూల మం
చాపుల్లావుశిరంబుఁ ద్రుంచి తెగదో యంచుం బులిఁ వెండియుఁ
వాపోవం దెగ వ్రేసి భూవరుఁడు దోర్వీర్య ఖడ్గర క్తంబు చేఁ
బై పై గీఱుచు వచ్చి చూచెఁ దల ద్రెవ్వంబడ్డయద్దేనువున్. 38

వ. చూచి దుఃఖితుం డై యున్నపృషధ్రునిం గని కులగురుం (డగువసిష్ఠుండు)
కోపించి నీవు రాజత్వంబునకుఁ బొసి యీయపరాధంబున శూద్రుండవు గ మ్మని

1. 'మనుజేంద్రుండు నెలఁ నెలం' ఆ.ప్ర. 2. 'బెంబడి నఱవఁ' వ్రా. ప్ర.

శపియించె నతండును గృతాంజలి యై తనకులాచార్యునివలన మరిలం గైకోలు వడసి యతనియనుమతంబున. 39

సీ. అఖలాత్ముఁ డగు చున్నహరియందుఁ బరుసందు, భక్తితోఁ జాలఁ దత్పరతఁజేసి యూర్ధ్వ రేతస్కుఁడై హయున్నప్రాణుల కెల్ల, నాప్తుఁడై సర్వేంద్రియములు గెల్చి సంగంబునకుఁ బాసి శాంతుఁడై యపరిగ్రహుండు నై కోరకయుండి తనకు వచ్చినయదియ భోగవనము గావించుచుఁ, దనుఁ దాన నిలుపుచు ధన్యబుద్ధి

తే. జడుని తెఱఁగును నంధునిచందమునను
జెవిటిభంగిని మహి నెల్లఁ జెల్లఁ దిరిగి
యడవులకు నేగి కార్చిచ్చునందుఁ జొచ్చి
చిక్కి నియతుఁడై బ్రహ్మంబుఁ జెందె నతఁడు. 40

క. కవి యనుకడపటికొమరుఁడు, భవనము రాజ్యంబు విడిచి బంధులతో నే
గి వనమునఁ బరమపురుషునిఁ, బ్రవిమలమతిఁ దలఁచితలఁచి పరముంబొందెన్.

వ. మఱియుఁ గరూశుం డనుమానవునివలనం గొందఱు కారూశులు క్షత్రియులు గలిగి ధర్మంబుతోడ్ప్రయంబున బ్రహ్మణ్యు లై యుత్తరాపథంబునకు రాజు లైరి ధృష్టునివలన ధార్ష్టం బనునంశంబు గలిగి భూతలంబున బ్రహ్మణుం బై నెగడె నృగునివంశంబున సుమతి పుట్టె నతనికి భూతజ్యోతి పుట్టె నతనికి వసువు జనించె వసువునకుం బ్రతీతుండు గలిగెఁ బ్రతీతునికి నోఘవంతుండు జనించె నతని కూఁతు నోఘవతి యనుదాని సుదర్శనుండు వినాహం బయ్యె నరిష్యంతుం డనుమనుపుత్రునికిఁ బ్రత్రసేనుం డావిభునకు దక్షుం డాపుణ్యునకు మీఢ్వాంసుం డాసుజనునికి శర్వ్యం డమ్మహాత్మునికి నింద్రసేనుం డారాజునకు వీతిహోత్రుం డాసుమతికి సత్యశ్రవుం డాఘనునికి నురుశ్రవుం డావీరునకు దేవదత్తుం డాశండితునకు నగ్నివేశ్యుండు సుతులయి జనియించి రయ్యగ్నివేశ్యుండు గానీనుం డన నెగడి జాతకర్ణుం డనుమహర్షి యై వెలసె నతనివలన నాగ్నివేశ్యాయనంబు నాఁ బరఁగు బ్రహ్మకులంబు గలిగె నివ్విధంబున. 42

క. తెలుపఁబడె సరిష్యంతుని, కుల మెల్లను నీకు దిష్టకులమును వరుసం
దెలిపెద రాజేందో త్తమ, తెలియుము సర్వంబు నీకుఁ దేటపడంగన్. 43

వ. దిష్టునికొడుకు నాభాగుం డనువాఁడు కర్మవశంబున వైశ్యత్వంబు నొందె నానాభాగునికి హలంధనుండు గలిగె నతనికి వత్సప్రీతియు వత్సప్రీతికిఁ బ్రాంశువు నతనికిఁ బ్రమతియుఁ బ్రమతికి ఖమిత్రుండు ఖమిత్రునికిఁ జాక్షుషుండు నతనికి వివింశతియు వివింశతికి రంభుండు రంభునికి ధార్మికుం డైనఖనినేత్రుండు నతనికిఁ గరంధనుండుఁ గరంధనున కవిక్షిత్తు నాయవిక్షిత్తునకు మరుత్తుండు జనియించి రామరుత్తుండు చక్రవర్తి యయ్యె నతనిచరిత్రంబు వినుము. 44

సీ. [1]అంగిరస్సుతుఁడు మహాయోగి సంభూతుఁ, డతనియాగమునకు ధీయాజకుండు
దిరిగి యుండెడివారు ధీమరుదాఖ్యగణము లొ, ప్పారువిశ్వేదేవు ధీలచటిసభ్య
లధికదక్షిణల బ్రాహ్మణకోటిఁ దనిపెను, సోమపానంబున ధీసురవరుండు
మత్తిల్లి బంగారుధీమయము గావించెను, యాగవస్తువు లెల్ల ధీనధికనియతి
తే. నామరుత్తుఁడు సేసినధీయట్టిభంగి, ధీరభావంబుఁ జాగంబుఁధీదెంపుఁ గలిగి
మఖముసేసినవారిని ధీమఱియు నెఱుఁగ, మెల్లలోకములందు నధీరేంద్రముఖ్య.

వ. ఆమరుత్తునకు దముండును దమునకు రాజవర్ధనుండును రాజవర్ధనునకు సుధృతియు సుధృతికి సౌధృతేయుండును సౌధృతేయునకు గేవలుండును గేవలునకు బంధుమంతుండును నతనికి వేదవంతుండును వేదవంతునికి బంధుండును బంధునకు ధృణబిందుండును సంభవించి రంత. 46

క. అచ్చరకన్య యలంబుస, గ్రచ్చుఁ ధృణబిందుఁ జూచి ధీకామించి తుదిం
బచ్చవిలుతుపువుటమ్ముల, ముచ్చిచ్చున వెచ్చి పొందె ధీమోహాతుర యై. 47

వ. ఆదంపతులకు నిలబిల యనుకూఁతురు జన్మించె నాకొమ్మను విశ్రవసుండు వొందిన నై లబిలుం డనం గుబేరుండు పుట్టె మఱియు నాతృణబిందునకు విశాలుండును శూన్యబంధుండును ధూమ్రకేతుండును ననువారు మువ్వురుగొడుకులు గలిగి రందు విశాలుండు వంశవర్ధనుం డై వైశాలి యనునగరంబు నిర్మించె నా రాజునకు హేమచంద్రుం డానరేంద్రునకు ధూమ్రాక్షుం డాపుడమిఱేనికి సహదేవుం డాబలిష్ఠునకుఁ గృశాశ్వుం డతనికి సోమదత్తుండు జనించె నతండు. 43

ఆ. అమరవిభుఁడు మెచ్చ ధీనశ్వమేధము సేసి, భూరిపుణ్యగతికిఁ ధీబోయె నెలమి
సోమదత్తుకొడుకు ధీసుమతికి జనమేజ, యుం డనంగఁ గొమరుఁ ధీపుట్టిల్లె. 49

వ. వీరలువైశాలురనం బరఁగి తృణబిందునిక్రిందివహించి రాజ్యంబుసేసిరి మఱియును.

సీ. శశ్వాతి యనురాజు ధీజనియించె బ్రహ్మపరుం [2]డై నమనువుకు ధీరూఢితోడ
నతఁ డంగిరునిసత్ర ధీమందు రెండవనాఁటి, విహితకర్మము లెల్ల ధీవెలయఁ జెప్పె
నతనికూఁతురు సుకధీన్యక యనుసేరిటి, వనజాక్షి తండ్రితో ధీవనము కేఁగి
చ్యవనాశ్రమముఁ జేరి ధీసఖులును దానును, ఫలపుష్పములుగోయఁధీబాఱఁదిరిగి
ఆ. యొక్కపుట్టలోన ధీనొప్పారుజోతుల, రెంటిఁ గాంచి వాఁడిధీముంటఁ బొడిచెఁ
గన్య ముగుద మఱచి ధీఖద్యోతయుగ మంచు, దైవవశముకతనఁధీదమకియగుచు.

క. జ్యోతుల ముంటం బొడిచిన, వాతుల నెత్తురులు గురిసె ధీవసుధేశ్వరుల
వ్రాతముల కెల్ల నచ్చట, నాతఱి మలమూత్రబంధ ధీమయ్యె నరేంద్రా. 52

వ. వారలం జూచి రాజర్షి యగుశశ్వాతి విస్మితుం డై మీర లియ్యాశ్రమంబున నకృత్యంబు సేయ నోపుదు రది కారణంబు గా మీ కీనిరోధంబు సిద్ధించె నని పలుకునవసరంబునఁ దండ్రికి సుకన్య కయిట్లనియె. 53

---

1. ఆంగీరసుండు. 2 డు నై మన్నన రూఢి. వ్రా. ప్ర.

తే. అయ్య యీపుట్టచేరువ నాడి యాడి, యిందులో రెండుజోతుల నేను గాంచి
కంటకంబునఁబొడువ రక్తంబు గురిసె, నేవిధంబునఁ గురిసెనో యెఱుఁగుమీవు.

వ. అనిన విని శర్యాతి భీతుండై కూతుం దోడ్కొని వల్మీకంబుకడకుం జని యందు
లోఁ దపంబు సేయు చున్నచ్యవనమునిం గని తనసేప్పున నతనివలనఁ బ్రసన్నత
వడసి తపసిచి త్తంబు నెఱింగి తనపుత్రిక నిచ్చి యెట్టకేలకుఁ బ్రదికినవాఁ డై
ముసీశ్వరుని వీడ్కొని పురంబునకుం జనియె నంత. 55

ఆ. పరమకోపుఁ డయినభార్గవుఁ బతిఁ జేరి, మిగులఁ బనులయెడల మెచ్చుఁ దిరిగి
యతనిపర్ణశాల నాసుకన్యక యను, మగువ గొన్నియేండ్లు మనువు మనియె.

వ. అంత నొక్కనాఁ డయ్యాశ్రమంబునకు వేల్పువెజ్జు లైననాసత్యు లిద్దఱు వచ్చిన
వారలం బూజించి తనముదిమి సూసి చ్యవనుం డిట్లనియె మీకు మున్ను యాగ
భాగంబుల లేనిసోమపానంబు నేను గల్పించి యిచ్చెద సోమపానసమయంబునఁ
బానపాత్రంబు మీకు నందిచ్చెద నాముదిమి మానుపుం డని యిట్లనియె. 57

క. నవకం బగుప్రాయంబున, జవరాండ్రఁ గరంగఁ జేయుచక్కఁదనంబుఁ
శివకరముగఁ గృప సేయుఁడు. దివిజాధిపవైద్యులార నీవింతు మిమున్. 58

వ. అనిన నశ్వినీదేవతలు సంతోషించి సిద్ధనిర్మితం బయినయీమడుఁగున మునుఁగు
మని పలికి. 59

సీ. ముసలితాపసుఁ బట్టినెమ్మొగినెత్తుకొని పోయి, ముగుసునామడుఁగున నమునిఁగి లేచి
వనితాజనుల నెల్ల నవలపించువార లై, సుందరమూర్తు లై నసుభగు లగుచుఁ
గమలమాలికలతోఁ గనకకుండలముల, తో మంచిచీరలతోడఁ దుల్యు
లై సూర్యతేజస్కులై యున్నవారల, మువ్వురఁ బొడగాంచి ముగుద బాల

తే. యిందుఁ బొనిమిటి వీఁ డని యెఱుఁగ లేక, గరిత గావున నిజనాథుఁ గానఁగోరి
సుభగమతులారనానాథుఁజూపుఁడనుచు, నశ్వినీదేవతలకప్పు డయ్యబలమ్రొక్కె.

వ. వార లాపతివ్రత నిజమరితనంబునకు మెచ్చి వయోరూపసంపన్నుం డయిన
చ్యవనుం జూపి దంపతుల వీడ్కొని విమానారూఢులై వేలుపులపోలికిం జనిరంత.

సీ. యాగంబు సేయంగ నర్థించి శర్యాతి, చ్యవనమునీంద్రు నాశ్రమముకడకుఁ
గూఁతు నల్లునిఁ దోడుకొని పోవువేడుక, వచ్చి పుత్రికకుఁ బార్శ్వంబునందు
సూర్యతేజంబున సాం పారువరుఁ గని, వీఁ డెవ్వఁడో దీనివిభుఁడు గాఁడు
చెల్లరే యని పుత్రి కేసినప్రియములు, మ్రొక్కులు నొల్లక నామో వాంచి

తే. మాఱుమాటాడ దీవింపమనసు రోసి, చ్యవనుఁ డధికుండు మునిజనసత్తముండు
భువనసన్నుతుఁడతఁడెందుఁబోయెనాతఁ, డెట్లువంచింపఁబడియె వీఁడెవ్వఁడబల.

మ. తగవే ధర్మమె శీలమే కులజ వై దప్పన్ వినోదింప నా
జగదారాధ్యునిఁ బుణ్యశీలుఁ దపసిన్ సాధ్వీమనస్సమ్మతున్

---

1 'నశ్వినీదేవతల కయ్యబల. 2 నిజగరితతనంబునకు' వ్రా. ప్ర.

మగనిఁ మాని భుజంగుఁ బొందఁ దగునే ? మానంబు వాటింపఁగాఁ
దగదే దుర్గతిఁ దోఁచితే కతిన వై ? తండ్రిం బతిం గూఁతురా. 63

ఆ. ప్రమదనయన మగఁడు ? ప్రాయంపువాఁ డైనఁ, గాపువెట్టి కొంతఁ ? గావనేర్చుఁ
[1]గడఁగి ముసలితపసి ? గావంగ నేర్చునే, యువతి ముదుకఁ గూర్ప ? నొప్పదెందు.

వ. అని పలికిన నప్పరమపతివ్రతాలలామంబు చిఱునగవు సెక్కుటద్దంబులఁ జిడిముడిపడఁ దండ్రి కిట్లనియె. 65

క. నీయల్లుఁ డితఁడు భార్గవుఁ, డయ్యా జారుండు గాఁడు ? హర్షముతోడన్
నెయ్యంబు సల్పు మంచును, దొయ్యలి సర్వంబుఁ దండ్రి ? తోఁ వినిపించెన్. 66

వ. అంత శర్యాతియు నప్రమత్తుం డై కూఁతుం గౌఁగిలించుకొని గారవంబున నయి దువవు గమ్మని దీవించె (నంత భార్యాసహితుం డై) చ్యవనుండు (సని) తనమామకు యాగంబు సేయించి యొక్కపాత్రంబున సోమభాగంబుఁ బట్టి నిజతపోబలంబున నశ్వినీదేవతల కర్పించినం జూచి. 67

క. కోపముతోడను వాసవుఁ, డేపున ముని వైవ వజ్ర ? మెత్తిన మరలం
దాపసుఁడు వజ్రిభుజమున, నాపవి నిలిపెఁ ? జగంబు ? లాశ్చర్యపడన్. 68

వ. ఇవ్విధంబున నశ్వినీదేవత లిద్దఱు వైద్య లై సోమభాగంబు లేనివా రయ్యుఁ జ్యనునుసామర్థ్యంబునఁ బ్రాప్తభాగు లయి చనిరి శర్యాతికి నుత్తానబర్హి యు నానర్తుండును భూరిషేణుండు ననుమువ్వురు గొడుకులు గలిగి రందు. 69

సీ. ఆనర్తునకు రైవ ? తాహ్వయుం డుదయించె, నతఁడు కుశస్థలి ? యనుపురంబు
నిరధిలోపల ? నిర్మించి యందులో, నానర్తముఖవిష ? యంబు లేలెఁ
గనియెఁ గకుద్మిముఖ్యుం బైనసంతసి, శతము రైవతుఁడు వి ? శాలయశుఁడు
ననకూఁతు రేవతి ? ధాత ముండటఁ బెట్టి, తగువరు నడిగెడి ? తలఁపుతోడఁ

తే. గన్య: దోడ్కొని బ్రహ్మలో ? కమున కేగి, యచట గంధర్వకిన్నరు ? లజునిమోల
నాటపాటలుసలుపఁగ ? నవసరంబు, గాక నిలుచుండె నతఁ డొక్క ? క్షణముతడవు.

వ. అంత నవసరం బయిన నజునికినమస్కరించి రైవతుండు చేవతింజూపి యిట్లనియె.

ఆ. చాల ముద్దరాలు ? జవరాలుఁ గొమరాలు, నీశుభాత్తురాలి ? కెవ్వఁ డొక్కొ?
మగఁడు సెప్పు మనిన ? మదిఁ జూచి పకపక, నవ్వి భూమిపతికి ? నలువ వలికె.

సీ. మనుజేశ దీని కై ? మదిలోనఁ దలఁచిన, వార లెల్లను గాల ? వశతఁ జనిరి
వారలబిడ్డల ? వారలమనుమల, వారలగోత్రంబు ? వారి నైన
వినము మేదినిలోన ? వెలయ నీవచ్చిన, యీలోన నిరువది ? యేడుమాఱు
లొండొండ నాలుగు ? యుగములుఁ జనియె ని, వటుగాన ధరణికి ? నగుము మిపుడు

తే. దేవదేవుండు హరి బల ? దేవుఁ డనఁగ, భూమిభారంబు వారింప ? బుట్టినాఁడు
సకలభూతాత్మకుఁడునిజాం ? శంబుతోడ, యువతిమణినిమ్ము జనమణి ? కున్న తాత్మ.

---

1 'గపతిముసలి' వ్రా. ప్ర.

వ. అని యానతిచ్చినబ్రహ్మకు నమస్కరించి భూలోకంబునకుఁ (జనుదెంచి) సోదర స్వజనహీనం బగుతననగరంబున కారాజు వచ్చి బలభద్రుం గాంచి రేవతీకన్య నతని కిచ్చి నారాయణాశ్రమం బగుబదరికావనంబునకు నియమంబునఁ దపంబు సేయం జనియె. 74

క. నభగుఁ డనుమానవునకును, శుభమతి నాభాగుఁ డనఁగ సుతుఁ డుదయించెం బ్రభు లై కవి యనుతలఁపున, విభజించిరి భాగిత లతనిఁ బ్రవీతిఁడిధనములన్. 75

వ. అంత నాభాగుండు బ్రహ్మచారి యై తనతోడంబుట్టువులను ధనంబుపా లడిగిన వారలు దండ్రిచెప్పినక్రమంబున నిచ్చెద మనిన నాభాగుండు తండ్రి యగునభగు కడకుం జని విభాగంబు సేయు మని పలికిన నతం డిందు నంగిరసులు మేధగల వార లయ్యును సత్రయాగంబు సేయుచు నాఁటవదినంబున నర్వాక్కర్మంబులు దోఁ పక మూఁఢు లయ్యెదరు వారలకు నీవు వైశ్వదేవసూక్తంబులు రెం డెఱింగించినఁ గవి యనం బ్రసిద్ధి కెక్కెదవు దానంజేసి వారు కృతకృత్యు లై స్వర్గంబునకుఁ బోవుచు సత్త్రిపరిశేషం బైనధనంబు నీ కిచ్చెద రని పలికినం దండ్రి వీడ్కొని నాభాగుండు సని యట్లు సేసిన నంగిరసులు సత్త్రిపరిశేషధనంబు లతని కిచ్చి నాకంబునకుం జని రంత. 76

క. అంగిరసు లిచ్చుచోఁ డికి, మంగళమతిఁ జేరునృపుని గ్రమానిచి యొకఁ డు
త్తుంగుఁడు [1]గృష్ణాంగుఁడు దగ, ముంగల నిలు చుండి వి త్తగ్రముం జేకొనియెన్.

వ. వానిం జూచి మానవుండు దనకు మును లిచ్చుటంజేసి తనధనం బని పలికిన నమ్మహాపురుషుండు మీతండ్రి సెప్పినక్రమం బకర్తవ్యం బనిన నాభాగుండు నభగు నడిగిన నతండు యజ్ఞమందిరగతం బై యుచ్ఛిష్టం బగుధనంబు దొల్లి మునులు రుద్రున కిచ్చి రది గారణంబుగా నాదేవుండు సర్వధనంబునకు నర్హుం డనిన విని వచ్చి మానవుండు మహాదేవునకు నమస్కరించి దేవా యీధనంబు నీయధీనం బని మాత్రండి నాకుం జెప్పె నే నపరాధంబు సేసితి సహింపు మనవుడు భక్తవత్సలుం డగునమ్మహాపురుషుండు నభగునత్యవచనంబునకు నా భాగునినిజంబునకు మెచ్చి నీవు దప్పక పలికితివి కావున సత్త్రిపరిశేషం బగు ధనంబు నీకు నిచ్చితి నని పలికి యంతర్ధర్మిత్వంబును సనాతనం బగుబ్రహ్మజ్ఞా నంబును నుపదేశించి తిరోహితుం డయ్యె నివ్విధంబున. 78

క. భువిలో నాభాగునికథ, తవిలి మతిఁ రేపు మాపుఁ గ్రదలఁచినమాత్రం
గవి యగు మంత్రజ్ఞుం డగుఁ, బ్రవిమలగతిఁ బొందు నరుఁడు గ్రభద్రాత్మకుఁడై.

వ. అంత నాభాగునకు నంబరీషుండు జనియించె నతనియందు జగదప్రతిహతం బైన బ్రాహ్మణశాపంబు నిరర్థకం బయ్యె ననిన విని యే మికారణంబున దురంత మైన బ్రహ్మదండంబువలన నతండు విడువంబడియెననిన నప్పడమి తేనికి శుకుం డిట్లనియె.

---

1 'జలదనిభాంగుఁడు' వ్రా. ప్ర.

అంబరీషోపాఖ్యానము.

శా. సప్తద్వీపవిశాలభూధరము దోస్స్తంభంబునం బూన్చి సం
ప్రాప్తశ్రీయుతుఁ డై మహావిభవసంపచ్ఛాతురిం గల్గి దు
ర్వ్యాప్తిం జెందక వైష్ణవార్చనలమేరం గాలముం బుచ్చుచుఁ
సుప్తిం బొందక యొప్పె సద్గుణగరిష్ఠుం డంబరీషుం డిలన్. 81

సీ. చిత్తంబు మధురిపుశ్రీపాదములయంద, పలుకులు హరిగుణప్రపరనమంద
కరములు విష్ణుమందిరమార్జనములంద, చెవులు మాధవకథాశ్రవణమంగ
చూపులు గోవిందరూపవీక్షణమంద, శిరము కేశవనమస్కృతులయంద
పదము లీశ్వరగేహపరిసర్పణములంద, కామంబు చక్రికైంకర్యమంద

తే. సంగ మచ్యుతజనతనుసంగమంద, ఘ్రాణ మసురారిభక్తాంఘ్రికమలమంద
రసన దులసీదళములంద రతులుపుణ్య, సంగతులయంద యూరాజచంద్రమునకు.

వ. మఱియు నమ్మహీవిభుండు. 83

సీ. ఘనవైభవంబునఁ గల్మషదూరుఁ డై, యజ్ఞేశు నీశు నబ్జాక్షుఁ గూర్చి
మొనసి వసిష్ఠాదిమునివల్ల భులతోడఁ, దగిలి సరస్వతీతటమునందు
మేధతో బహువాజిమేధంబు లొనరించె, గణుతింప రానిదక్షిణలు వెట్టి
సమలోష్టహేముఁ డై సర్వకర్మంబులు, హరిపరంబులుగాఁగ నవని యేలె

ఆ. విష్ణుభక్తులందు విష్ణువునందుఁ గ, లంక యెడల మనసు లంకె వెట్టి
విహితరాజ్యవృత్తి విడువనివాఁడునై, యతఁడు రాచతపసి యనఁగ నొప్పె.

వ. వెండియు నమ్మహాభాగవతుండు. 85

క. హరి యని సంభావించును, హరి యని దర్శించు నంబు నాఘ్రాణించున్
హరి యని రుచిగొనఁ దలఁచును, హరి హరిఘను నంబరీషు నలవియె పొగడన్.

వ. ఇట్లు పుణ్యచిత్తుండు నీశ్వరాయత్తుండు నై యధికరాజ్యంబు సేయుచున్నసమ
యంబున. 87

ఆ. ఆతని కిహ మానె హారులందుఁ గరులందు, ధనములందుఁ గేలివనములందుఁ
బుత్రులందు బంధుమిత్రులయందును, బురమునందు నంతిపురమునందు. 88

వ. అంతఁ గొంతకాలంబున కర్మ్మేదినికాంతుండు సంసారంబువలనితగులంబు విడిచి
నిర్మలుం డై యేకాంతంబున భక్తిపరవశుం డయి యుండ నారాచతపసికి భక్త
లోకవత్సలుం డగుపురుషోత్తముండు ప్రతిభటశిక్షణంబును నిజజనరక్షణంబును
నిఖిలజగదవక్రంబును నగుచక్రంబు నిచ్చి చనియె నంత. 89

క. తనతోడినీడకైవడి, ననుగూపగుణాఢ్య యైనయాత్మమహిషితో
జనవిభుఁడు ద్వాదశీవ్రత, మొనరఁగ హరిఁ గూర్చి చేసె నొకయేఁ డధిపా.

వ. ఇట్లు వ్రతంబు సేసి యావ్రతాంతంబునం గార్తికమాసంబున మూఁడురాత్రు
లుపవసించి కాళిందీజలంబుల స్నాతుం డయి మధువనంబున మహాభిషేకవి

ధానంబున విహితపరికరసంపన్నుండయి హరి నభిషేకంబు సేసి మనోహరంబులయినగంధాక్షతంబులు సమర్పించి యభినవామోదంబు లైనపుష్పంబులం బూజించి తదనంతరంబ. 91

శా. పా లే తై [1]పఱవంగ డగ్గఱుచు లేఁగ్రాయంబు లై రూపము
ల్మే లై ధూ ర్తలు గాక వెండిగొరిజ కొ మ్మోరుశృంగంబులుం
గ్రాలం గ్రేపులయట్లు నాఁకుచును రంగచ్చాయ లై యున్నమం
దాల న్యగ్రోధపటక్ర మిచ్చె విభుఁ డుద్యద్వైదికశ్రేణికిన్. 92

క. పెక్కండ్రవిప్రవరులకు, గ్రక్కున సతిభక్తితోడఁ గడుపులు నిండం
జొక్కపుటన్నం బిడి విభుఁ, డొక్కఁడఁ బారణము సేయ ననుద్యోగించెన్. 93

వ. అయ్యవసరంబున. 94

క. భాసురనిగమపదోప, న్యాసుఁడు సుతపోవిలాసుఁ డనుపమయోగా
భ్యాసుఁడు రవిభాసుఁడు దు, ర్వాసుఁ డతిథి యయ్యెఁ దన్ని వాసంబునకున్. 95

వ. (అట్లతిథి యై వచ్చిన)నమ్మునినల్ల భునకుఁ బ్రత్యుత్థానంబు సేసి కూర్చుండ గద్దియ యిడి పాదంబులు గడిగి పూజించి సేమం బరసి తనయింట నన్నంబు గుడువు మని నమస్కరించిన నమ్మహాత్ముండు సంతసించి భోజనంబునకు నంగీకరించి నిర్మలంబు లగుకాళిందీజలంబులం బరమధ్యానంబు సేయుచు మునింగి లేచి రాక తడవు సేసిన ముహూర్తార్ధావశిష్ట యగుద్వాదశియందుఁ బారణ సేయ వలయుటఁ జింతించి బ్రాహ్మణాతిక్రమదోషంబునకు శంకించి విద్వజ్జనంబుల రావించి వారల నుద్దేశించి. 96

క. ముని నీరు సొచ్చి వెడలఁడు, చనియెడుద్వాదశియు నింతఁ జనియెను నిలో
నన పారణసేయ వలయు, [2]వినిపింపుం డర్థధర్మవిధ మెట్టిదియో. 97

వ. అని పలుకు రాజునకు బుధజను లి ట్లనిరి. 98

ఆ. అతిథి వోయి రామి కధిప యీద్వాదశి, పారణంబు మానఁ బొడి గాదు
గుడువ కుంట గాదు కుడుచుటయును గాదు, సలిలభక్షణంబు సమ్మతంబు.

వ. అని ధర్మసందేహంబు వాపిన నారాజర్షి శ్రేష్ఠుండును మనంబున హరిం దలంచి నీరపారణంబు సేసి జలంబుల మునింగినతపసిరాక కెదురుచూచు చున్నసమయంబున. 100

సీ. యమునలోఁ గృతకృత్యుఁ డై వచ్చి రాజుచే, సేవితుం డై రాజుచేష్టితంబు
బుద్ధిలో నూహించి బాహ్మముడిమొగముతో, నదరెడిమేనితో నాగ్రహించి
రెట్టించి యాకలి గొట్టు మిట్టూడంగ, నీసంపదున్మత్తు నీనృశంసు
నీదురహంకారు నిందఱుఁ గంటిరే, విష్ణుభక్తుఁడు గాఁడు వీఁడు నన్నుఁ

తే. గుడువరమ్మనిమునుముట్టఁగుడిచినాఁడు, ధర్మభంగంబు సేసి దుష్కర్మఁ డయ్యె

---

1 'ప్రవహింప నంగరుచులుం బ్రాయం' ఆ. ప్ర. 2 'వినుఁ డర్థం బైనధర్మ' వ్రా. ప్ర.

నయిన నిప్పుడ చూపెద్దనన్నిదిశల, నేను గోపింప మాన్చువాఁడెవ్వఁడనుచు.
చ. పెట పెటఁ బండ్లు గీటుచును భీకరుఁ డై కనుఁగ్రేవ నిప్పుకల్
పొటపొట రాల గండములు పొంగ ముసిండ్రుఁడు హుంకరించుచున్
జటఁ మొద లంటఁగాఁ జెలికి చక్కన దానన కృత్య నాయుధో
త్కటవలమానహస్తయుతఁ గా నొనరించి నయించె రాజుపైన్. 102
వ. (అంత.) 103
క. కాలానలసన్నిభ యై, శూలాయుధహస్త యగుచు సుఱుసుఱు స్రుక్కన్
నేలఁ బదంబులఁ ద్రొక్కుచు, వాలి మహాకృత్య మనుజవల్లభుఁ జేరెన్. 104
ఆ. ఆప్రకార మెఱిఁగి హరి విశ్వరూపుండు, వెట్టితపసి సేయువేడబంబుఁ
జక్కఁబెట్టు మనుచుఁ జక్రంబుఁ బంచిన, వచ్చె నదియుఁ బ్రళయవహ్నిపగిది.
వ. వచ్చి మునిసేసినకృత్యను గహించి తనివి సనక మునివెంటం బడిన మునియును
మేరగుహ సాచ్చిన నదియు నురగంబు వెనుకొనువానలంబు తెఱంగునఁ దోన
చొచ్చి మఱియును. 106
మ. భువిఁ దూఱు భువిఁ దూఱు నబ్ధిఁ జొర నబ్ధుల్ సొచ్చు నుద్వేగ మై
దివిఁ బాఱుఁక దివిఁ బాఱుఁ దిక్కులకుఁ బో దిగ్వీథులం బోవుఁ జి
క్కి వెసం గ్రుంగినఁ గ్రుంగు నిల్వ నిలుచుం గేడింపఁ గెడించు నో
క్కవడిఁ దాపసువెంట నంటి హరిచక్రం బన్యదుర్వక్ర మై. 107
శా. ఏలోకంబున కైన వెంటఁ బడి తో నేతెంచుచక్రానల
జ్వాలల్ నూనుపువారు లేమిఁ జని దేవజ్యేష్ఠు లోకేశు వాఁ
డాలోకించి విధాత విశ్వజననవ్యాపారపారీణ రే
ఖాలేఖన చూడవే కరుణఁ జక్రంబుఁ నివారింపవే. 108
వ. అనిన బ్రహ్మ యి ట్లనియె. 109
మ. కర మర్థిఁ ద్విపరార్ధసంజ్ఞ గలయీకాలంబుఁ గాలాత్ముఁ డై
సారిదిఁ నిండఁగఁ జేసి లోకములు నాఁచోటుఁ విభుం డెవ్వఁడో
పరిపూర్తిఁ గనుఁగ్రేవఁ గెంపు గొలుపఁ భస్మంబు లై పోవు నా
హరిచక్రానలకీల కన్యుఁ డొకరుం డడ్డంబు గా నేర్చునే. 110
ఆ. ఏనుభవుఁడుగతుఁడింద్రాదులును బ్రజా,పతులుభృగుఁడు భూతపతులు శిరము
లందుఁ దాల్చు మతనియాజ్ఞ జగద్ధితం, బంచు భూరికార్య మితుల మనుచు.
వ. కావున సుదర్శననివారణంబునకు నోప నని పలికిన సంచలించి దుర్వాసుండు
గైలానంబునకుం జనుదెంచి శర్వు నాలోకించి చక్రికానుసారంబు తెఱం గె
ఱింగించిన నమ్మహాదేవుం డి ట్లనియె. 112

నీ. వినవయ్య తండ్రి యోవిశ్వేశ్వరునియందుఁ, జతురాన్యజీవకోశములు పెక్కు

---

1 'వరశూలహస్తయుత' ఆ. ప్ర. 2 బ్రహ్మక బుధుం డాలో. 3 హతుల మగుచు.

వేలసంఖ్యలు గూడి కేళతో నిబ్బంగి, నగు చుండుఁ జనుచుండు కనదియుఁగాక
యెవ్వానిచే భ్రాంతి కనే మందు చున్నార, మేను దేవఁడుఁ డనుకరేంద్రసుతుఁడు
నారదుఁ డజుఁడు సనత్కుమారుఁడు ధర్ముఁ, డాకపిలుఁడు మరీచ్యాదు లన్య
ఆ. పారవిదులు సిద్ధపతులు నెవ్వనిమాయ, నెఱుఁగలేము దాన కనింత వడుదు
మట్టినిఖలనాథుకనాయుధశ్రేష్ఠంబు, దొలఁగఁజేయ మాకు కదుర్లభంబు.113
వ. ముసీంద్రా నీవు నమ్మహాత్మునిశరణంబు వేఁడు మతండు మేలు సేయం గలవాఁ
డని పలికిన నిశ్వరునివలన నిరాశుండై దుర్వాసుండు వైకుంఠనగరంబునకుం జని.
శా.ఆవైకుంఠములోనిభర్మమణిసౌధాగ్రంబుపై లచ్చి దాఁ
గేవక మెల్లన నర్మభాషణములం గ్రీడించుపుణ్యాక హరిక
దేవాధీశ్వరుఁ గాంచి యోవరద యోకదేవేశ యోభ క్తర
క్షావిద్యాపరతంత్ర మానుపఁగదే కచకానలజ్వాలలన్. 115
ఉ. నీమహిమార్ణవంబుతుది కనిక్కముగా నెఱుఁగంగ లేక నీ
ప్రేమకు వచ్చుదాసులకుఁ గ్రించుతనంబున నెగ్గు సేసితిక
నామఱుపుక సహింపు మట కనారకుఁ డైన మనఁబులో భవ
న్నామము చింత సేసిన నకనంతసుఖస్థితి నొంద కుండునే. 116
వ. అని పలికి పాదకమలంబులకు మ్రొక్కి లేవక యున్నదుర్వాసునిం గని హరి
యి ట్లనియె. 117
చ. చలమున బుద్ధిమంతు లగుకసాధులు నాహృదయంబు లీల దొం
గిలి కొని పోవు చుండుదు రకకిల్బిషభ క్తిలతాచయంబులక
నిలువఁగఁ బట్టి కట్టుమరు కనేరుపుతో మదకుంభికైవడిక
వలలకుఁ జిక్కి భ క్తజనకవత్సలతం జను చుండుఁ దాపసా. 118
ఆ. నాకు మేలు గోర కనాభక్తులక కాని, భ క్తజనుల కేన కపరమగతియు .
భ క్తుఁ డెందు జనినఁ కబఱ తెంతు వెనువెంట, గోవువెంటఁ దగులుకోడెభంగి.
వ. అదియునుం గాక. 120
ఆ. తనువు మనువు విడిచి కతనయులఁ జుట్టాల, నాలి విడిచి సంపకదాలి విడిచి
నన్నకాని యన్య కమెన్నఁడు నెఱుఁగని,వారి విడువ నెట్టికవారి నైన. 121
క. పంచేంద్రియముల తెరువుల, వంచించి మనంబులందు కవరమతులు ప్రతి
ష్ఠించి వహింతురు నన్నును, మంచిపతిం బుణ్యసతులు కమరగించుక్రియన్.
క. సాధులహృదయము నాయది, సాధులహృదయంబు నేను కజగముల నెల్లక
సాధుల నేన యెఱుంగుదు, సాధు లెఱుంగుదురు నాదుకచరితము విస్రా. 123
ఆ. ధారుణీసురులకుఁ కదపము విద్యయు రెండు, ముక్తిసేయు చుండుకముదముతోడ
దుర్వినీతు లగుచు కదుర్జను లగువారి, కివియుఁ గీడు సేయ కకేల యుండు. 124
క. నాతేజము సాధులలో, నాతత మై యుండు వారి కనలఁచుజనులకుక

హేతిక్రియ భీతి నిచ్చుం, జేతోమోదంబుఁ జెఱుచు శ్రీసిద్ధము సుమ్మా. 125

క. అడెపో బ్రాహ్మణ నీకును, సఖయుఁడు నాభాగసుతుఁడు శ్రీజనవినుతగుణా
స్పదుఁ డిచ్చు నభయ మాతని, మది సంతసపఱిచి వేఁడుశ్రీమా శరణంబున్.

మ. అని శ్రీవల్లభుఁ డానతిచ్చిన మహోగ్రవ్యచ్చక్రకీలావళీ
జనితాయాసుఁడు నిర్వికాసుఁ డుదితశ్వాసుండు దుర్వాసుఁ డ
ల్లన యేఁతెంచి సుభక్తిఁ గాంచెఁ గరుణాశ్రీలావణ్యవేషుఁ విదో
షు నయోదారమనీషు మంజుమితభాషు న్నంబరీషున్ వెసన్. 127

వ. కని దుఃఖితుం డయి యమ్మహీవల్లభుపాదంబులు వట్టి విడువ కున్న నానరేంద్ర
చంద్రుండు చరణస్పర్శనంబునకు నోడుచుఁ గరుణారసపీడితహృదయుం డయి
హరిచక్రంబు నిట్లని స్తుతియించె. 128

సీ. నీవ పావకుఁడవు శ్రీనీవ సూర్యుండవు, నీవ చంద్రుండవు శ్రీనీవ జలము
నీవ నేలయు నింగి శ్రీనీవ సమీరంబు, నీవ భూతేంద్రియశ్రీనికరములును
నీవ బ్రహ్మంబును శ్రీనీవ సత్యంబును, నీవ యజ్ఞంబును శ్రీనీవ ఫలము
నీవ లోకేశులు శ్రీనీవ సర్వాత్మయు, నీవ కాలంబును శ్రీనీవ జగము

తే. నీవ బహుయజ్ఞభోజివి శ్రీనీవ నిత్యమూలతేజంబు నీకు నే శ్రీమ్రొక్కువాఁడ
నీరజాక్షుండు చాల మన్నించునట్టిశస్త్రముఖ్యమ కావవే శ్రీచాలు మునిని.

మ. హరిచే నీవు విసృష్ట మై చనఁగ ము శ్రీన్నాలించి నీధారలన్
ధరణిన్ నాలుగు నిక్కఁ మించు మునుపే శ్రీదైత్యేంద్రమధ్యంబులో
శిరముల్ పాదములున్ భుజోరుయుగముల్ శ్రీచేతుల్ నిజాంగంబు లం
దురులం బ్రాణసమీరముల్ వెడలు నీయుద్ధంబులం జక్రమా. 130

ఆ. కలఁగి నిద్ర వోవఁ శ్రీగలలోన వచ్చిన, నిన్నుఁ జూచి దీర్ఘశ్రీనిద్ర వోదు
రసురవరులు శయ్యాశ్రీలం దున్న సతులు ప్రభాతమందు లేచి శ్రీపలవరింప. 131

ఉ. చీకటిఁ బాపుచున్ వెలుఁగు శ్రీసేయుచు సజ్జనకోటి నెల్ల స
శ్రీకులఁ జేయు నీరుచులు శ్రీసెల్వొగ ధర్మసమేత లై నినున్
వాకున నిట్టి దట్టి దని శ్రీవర్ణన సేయ విధాతి నేరఁ డ
[1]స్తోకము నీదురూపు గలశ్రీదుం దుది లేదు పరాత్పరాద్య మై. 132

ఆ. కమలలోచనుండు శ్రీఖలుల శిక్షింపఁగఁ, బాలు సేయ నీవు శ్రీపాలు వడితి
వైన నింకఁ జాలు శ్రీనాపన్నుఁ డై యున్న, తపసిఁ గావు మీవు శ్రీధర్మవృత్తి. 134

వ. అని వినుతించి చేకమ్మిదోయి నొసలం బొనంగించి యిట్లనియె. 134

ఆ. ఏ నమస్కరింతు శ్రీనింద్రశాత్రవధూమ, కేతువునకు ధర్మశ్రీసేతువునకు
విమలరూపమునకు శ్రీవిశ్వగోపమునకుఁ, జక్రమునకు గుప్తశ్రీశక్రమునకు. 135

వ. అని మఱియు నిట్లనియె. 136

---

1 స్తోకము నీమహామహిమ ♦ దోషనివారి పరాపరాద్యమున్. ఆ. ప్ర.

ఆ. విహితధర్మమందు వివరింతునేనియు, నిష్ట మైనద్రవ్య మిత్తునేని
ధరణిసురుఁడు మాకు దైవతం బగునేని, విప్రునకు శుభంబు వెలయుఁ గాక.

క. అఖిలగుణాశ్రయుఁ డగుహరి, సుఖ మై నాకొలువువలనఁ జొక్కిడినేనిఁ
నిఖలాత్మమయుం డగుటను, సుఖ మందుం గాక భూమిసురుఁ డివ్వేళన్. 138

వ. అని యివ్విధంబునం బొగడుపుడమితెనివలన మన్నించి తపసిని దూహాంబు నొం
దింపక రక్కసులగొంగచక్రంబు తిరిగి చనియె నంత దుర్వాసుండు శాంతిం
బొంది మెల్లనిమేలిమాటల నారాజుఁ దీవించి యిట్లనియె. 139

మ. నరనాథోత్తమ మేలు సేసితి కదా నాతప్పు మన్నించి శ్రీ
హరిపాదాబ్జము లింత ముట్టఁ గొలుతే యాశ్చర్య మా నెన్నుచో
నరుఁ డంజక్రే నినుబోటిసాధునకుఁ దా నై యిచ్చుటల్ గాచుటల్
సారిదిఁ నైజగుణంబు లై సరస వర్తించుం గాదె మిత్రాకృతిన్. 140

వ. అదియునుంగాక. 141

మ. ఒకమా టెవ్వనిపేరు కర్ణములలో నొకొయ్యార మై సోకినఁ
సకలాఘంబులు పల్లటించి తొలఁగుఁ సంభ్రాంతితో నట్టిస
త్సుకరుఁ మంగళతీర్థపాదు హరి విష్ణుఁ దేవదేవేశుఁ దా
రకలంకస్థితిఁ గొల్చుభక్తులకు లే దడ్డంబు రాజాగ్రణీ. 142

మత్తకోకిలము. తప్పులోఁగొని చక్రపానకదాహముం బెడఁబాపి తో
నొప్పు నొప్పు భవద్దయారస మొనారేశ్వర ప్రాణముల్
సెప్పవుఁ మును వోయి క్రమ్మఱఁ జేరె ధన్యుఁడ నైతినీ
కెప్పుడుఁ శుభ మేను గోరెద నింకఁ బోయెద భూవరా. 143

క. అనినవిని రాజముఖ్యుఁడు, మునివల్లభుపాదములకు మ్రొక్కి కడుఁ మ
న్నన సేసి యిష్టభోజన, మనువుగఁ బెట్టించెఁ దృప్తుఁ డయ్యె నతండున్.

వ. మఱియు నమ్మునీంద్రుం డిట్లనియె. 145

శా. కంటిఁ నేఁటికి నిన్ను నీవచనముల్ కర్ణద్వయిం బ్రీతిగా
వింటి న్నన్నము గొంటి నీగృహమునఁ వేడ్కఁ ఫలం బబ్బె నే
మంటిం బోయెద నీచరిత్ర మమరుల్ మర్త్యుల్ సుఖాసీను లై
మింటఁ మేదిని సన్నుతింపఁ గల రీవిమోదఁ నరేంద్రాగ్రణీ. 146

వ. అని చెప్పి దుర్వాసుం డంబరీషుని దీవించి కీర్తించి మింటితెరువున బ్రహ్మలో
కంబునకుం జనియె ముసీశ్వరుండు వచ్చి మగుడం జనువేళకు నొక్కవత్సరం
బు నిండి వ్రతంబు పరిపూర్ణం బయ్యె నైన. 147

ఆ. అవనిసురుఁడు గుడువ నతిపవిత్రం బైన, వంటకంబు భూమివరుఁడు గుడిచెఁ
దపసినెగులుమాన్పఁదా నెంతవాఁ డను, హరికృపామహత్త్వమనుచుఁ దలఁచి.

వ. మఱియును, 149

క. హరిఁ గొల్చు చుండువారికిఁ, బరమేష్ఠిపదంబుమొదలు గ[1]పదభోగంబుల్
నరకసమము లనుతలఁపున, ధరణీరాజ్యంబుతోడిగ్రతగులము మానెన్. 150

వ. ఇట్లు విరక్తుం డై. 151

ఆ. తనకు సదృశు లైనగ్రతనయుల రావించి, ధరణిభరము వారిఁ గ్రదాల్పఁ బంచి
కాననంబు సొచ్చెఁ గ్ర గామాదివిజయుఁ డై, నరవిభుండు హరినగ్రనాథుఁ డగుచు.

క. ఈయంబరీషుచరితము, దీయంబున విన్నఁ జదువఁ గ్ర ధీసంపన్నుం
డై యుండును భోగపరుం, డై యుండును నరుఁడు పుణ్యుఁ గ్ర డై యుండు నృపా.

వ. వినుమయ్యంబరీషునకు విరూపుండును (కేతుమంతుండును శంభుండును సను
వారు మువ్వురు గొడుకు లందుఁ గేతుమంతుండును శంభుండును హరిం గూర్చి
తపంబు సేయువారై వనంబునకుం జనిరి) విరూపునికిఁ బృషదశ్వుండును బృష
దశ్వునకు రథీతరుండును గలిగి రమ్మహాత్మునికి సంతతి లేకున్న సంగిరసుఁ డను
ముసీంద్రుం డతనిభార్యయందు బ్రహ్మతేజోనిధు లయినకొడుకులం గనియె.
వారలు రథీతరగోత్రులు నాంగిరసు లనుబ్రాహ్మణులు నై యితగులందు ముఖ్యు
లయి ప్రవర్తిల్లి రని చెప్పి శుకుం డిట్లనియె. 154

ఇక్ష్వాకువంశానుక్రమము.

క. ఒకనాఁడు మనువు దుమ్మిన, వికలుఁడు గా కతనిఘ్రాణగ్రవివరమువెంటం
బ్రకటయశుం డిక్ష్వాకుం, డకలంకుఁడు పుట్టె రవికుగ్రలాధీశుం డై. 155

సీ. ఇక్ష్వాకునకుఁ బుత్రు గ్ర లెలమిఁ బుట్టిరి నూర్వు, రమర వికుక్షియుగ్రనిమియు గండ
కుండు నాతనిపెద్దగ్రకొడుకులు మువ్వు రా, ర్యావర్తమందు హిగ్రమాచలంబు
వింధ్యాద్రిమధ్య ముగ్రర్వీమండలము గొంత, యేలిరి యిరువదిగ్రగేవు రొక్క
పొందున నాతూర్పుగ్రభూమి పాలించిరి, యందఱు పడమటి గ్ర కధిపు లైరి

తే. యున్ననలువదియేడ్వురు గ్ర ను త్తరోర్వి, దక్షిణోర్వియుఁ గాచిరి గ్ర తండ్రియంతి
నష్టకాశాగ్రిద్ధ మొనరింతు గ్ర ననుచు నగ్ర, సుతు వికుక్షి నిరీక్షించి గ్ర శుద్ధ మైన
మాంసఖండంబు దె మ్మన గ్ర మహితయశుఁడు. 156

మ. అగుఁ గా కంచు వికుక్షి వేఁట సని ఘోగ్రారణ్యభూమిం దగ
మృగసంఘంబులఁ జంపి బి ట్టలసి తా గ్ర మే నొల్లఁబో నాఁకటఁ
సగ మై యొక్కశశంబుఁ బట్టి తిని శేగ్రషం బైనమాంసంబు శే
ఘ్రగతిం దండ్రికిఁ దెచ్చి యిచ్చె నకలంగ్రకస్ఫూర్తి వర్తిల్లఁగాన్. 157

తరలము. కులగురుండు వసిష్ఠుఁ డంత విగ్రకుక్షి కుండెలు దింట లో
పల నెఱింగి యనర్హ మెంగిలి గ్ర పైతృకం బొనరింపఁగా
వలసు వీడు దురాత్మకుం డన గ్ర వానితండ్రియు వానిఁ జెం
తలఁ జరింపఁగ నీక దేశము గ్ర దాఁటి పో నడిచెఁ వడిన్. 158

1 ఫలభోగంబుల్.

ఆ. కొడుకుఁ వెడలఁ గొట్టి కృగుణవంతుఁ డిక్ష్వాకుఁ, డావసిష్ఠుఁ డేమి కృయానతిచ్చె
నదియుఁ జేసి యోగికృయై వనంబునఁ గలే, బరము విడిచి ముక్తికృపదము నొందె.

చ. జనకుఁడు ముక్తి కేఁగ నయకృశాలి వికుక్షి శశాదుఁ డంచు భూ
జనులు నుతింప నీధరణికృచక్ర మశేషము నేలి యాగముల్
గొనకొని చేసెఁ బ్రీతి హరిఁ కృగూర్చి పురంజయుఁ బుత్రుఁ గాంచెఁ బే
ర్కొనియె సురేంద్ర వాహుఁడుఁ గకుత్థ్సుఁడు నంచును వాని లోకముల్. 160

సీ. కృతయుగాంతంబున కృదితిసుతామకులకు, రణ మయ్యె నందులో కృరాక్షసులకు
నమరవల్లభుఁ డోడి కృహరితోడఁ జెప్పిన, జలజనేత్రుఁడు పురంకృజయునియందు
వచ్చి నే నుండెన కృవాసవ వృషభంబ, వై మోపు మని పల్క కృనమరవిభుఁడు
గోరాజమూర్తిఁ గకుత్స్థదేశంబున, నాపురంజయు మోచె కృనంత నతఁడు

తే. విష్ణుతేజంబు దనయందు కృవిస్తరింప, దివ్యచాపంబు చేఁ బట్టి కృదీర్ఘ నిశిత
బాణములఁ బూని వేల్పులు కృప్రస్తుతింప, నంతఁ గాలాగ్ని చాడ్పున కృననికి నడచె.

చ. నడచి శరావళిఁ దనుజకృనాథులమేనులు సించి కంఠముల్
దొడిఁదొడిఁ ద్రుంచి కాలుపురికృశ్రోనకుఁ గొందఱఁ బుచ్చి కొందఱన్
వడి నురగాలయంబున నికృవాసము సేయఁగఁ దోలి యంత నూ
ఱడక నిశాచరేంద్రులపుకృరంబులు గూల్చెఁ బురంజయాఖ్యుతన్. 162

వ. ఇవ్విధంబున శశాదపుత్త్రుండు రాక్షసులపురంబులు జయించినకతనం బురంజయుండును వృషభరూపుం డైనయింద్రుండు వాహనం బగుటంజేసి యింద్ర వాహనుండును నతనిమూఁపురం బెక్కి రణంబు సేసినకారణంబున గకుత్థ్సుండును నన నీమూఁడునామంబులం బ్రసిద్ధి కెక్కి దైత్యులధనంబుల నింద్రున కిచ్చె నప్పురంజయునిపుత్త్రుం డనేనసుం డతనిపుత్త్రుండు పృథుండు వానికొడుకు విశ్వగంధుండు వానినందనుండు చంద్రుండు వానిసుతుండు యువనాశ్వుండు వాని తనూభవుండు శవస్తుం డతండు శ్రావస్తినామనగరంబు నిర్మించె వానితనయుండు బృహదశ్వుండు వానికిఁ గువలయాశ్వుండు జనించె [1]నాసరేంద్ర చంద్రుండు. 163

క. లావు మెఱసి యిరువదియొక, వేవురు నందనులుఁ దాను కృవీరుఁ డతఁడు భూ
దేవుఁ డుదంకుఁడు వనుప దు, రావహుఁ డై చంపె ధుంధు కృనమరాబంధున్.

వ. అది కారణంబుగా ధుంధుమారుం డన నెగడె నయ్యసురముఖానలంబునఁ గువలయాశ్వకుమారు లందఱు భస్మంబై రందు దృఢాశ్వుండును గపిలాశ్వుండును భద్రాశ్వుఁడును ననువారలు ముగ్గురు సిక్కి రందు దృఢాశ్వునకు హర్యశ్వుండును హర్యశ్వునకు నికుంభుండును నికుంభునకు బర్హ్ణాశ్వుండును బర్హ్ణాశ్వు

1. 'నానరేంద్రచంద్రుఁ డేకవింశతిసహస్రసంఖ్యు లగుపుత్రులతోడఁ గూడి యుదంకుఁడుకుఁ బ్రియార్థంబుగా ధుంధు వనురాక్షసుని వధియించె నది కారణంబుగాధుంధుమారుం డన' వ్రా. ప్ర.

నకుఁ గృతాశ్వుండును గృతాశ్వునకు సేనజిత్తును సేనజిత్తునకు యువనాశ్వుండును జనించి రయ్యువనాశ్వుండు గొడుకులు లేక నూర్వురు భార్యలుం దానును నివ్వెఱపడి యుండ నారాజునకు మునులు గృప చేసి యింద్రునిఁ గూర్చి సంతతి కొఱకు నైంద్రయాగంబు సేయించి రందు. 165

సీ. భూమీశుభార్యకు బుత్రలాభమునకై, పోయుతిలంపున భూమిసురులు
జలములు మంత్రించి జలకలశము దాఁచి, నియమంబుతోఁ గూఁడి నిద్రవోవ
ధరణీశ్వరుఁడు పేరుఱదప్పితో నారాత్రి, ధృతి లేక యజ్ఞమందిరము జొచ్చి
యానీరు ద్రావిన నంత మేల్కనివార, లెవ్వఁడు ద్రావె నీ రెందుఁ బోయె
ఆ. ననుచు రాజు ద్రావుటంతయు భావించి, యెఱిఁగి చోద్యమంది యీశ్వరాజ్ఞ
యెవ్వఁడిపుఁ గడవ నీశ్వరునకు నమ, స్కార మనుచు నేదికార్య మనుచు.

వ. వారలు గుఱిఁచు చుండునంతఁ గొంతదడవునకు యువనాశ్వునికడుపు వ్రక్కలించుకొని చక్రవర్తిచిహ్నంబులు గలకుమారుండు జన్మించి తల్లి లేనికతంబున నఁ గడుపునకు లేక యేడ్చుచుండ నింద్రుండు వచ్చి శిశువునకు నాఁకలి దీఱు కొఱకు వానినోరం 1దనదేశిని నిడినం డాశివనకతంబున వానిపేరు మాంధాత యని నిర్దేశించి చనియె నివ్విధంబున. 167

ఆ. కడుపు వగుల ముద్దుగొడుకు జన్మించినఁ, దీఱఁ డయ్యెఁ దండ్రి దేవవిప్ర
కరుణ యట్లకాదె కడిఁదిదైవములావు, గలుగువాఁడు బ్రదుకుఁగాక చెడునె.

వ. ఇట్లు బ్రదికి యున్నయువనాశ్వుండు గొంతకాలంబునకుఁ దపంబు సేసి సిద్ధిం బొందె నంత. 169

సీ. పడమటఁబొడమెడు బాలచంద్రునిమాడ్కిఁ, బూఁటపూఁటకువృద్ధిఁబొందెబాలుఁ
డల్లన పరిపూర్ణయౌవనారూఢుఁ డై, రావణాదిరిపుల రాజవరుల
దండించి తనుఁ ద్రసదస్యుఁడంచు సురేంద్రుఁ,డంకింప శూరుఁ డై యఖలదేవ
మయ నతీంద్రియ విష్ణు మాధవు ధర్మాత్మ,నజుని యజ్ఞాధీశు నాత్మఁగూర్చి
తే. చేసెఁ గ్రతువులు భూరిదక్షిణల నిచ్చి, ద్రవ్యయజమానవిధిమంత్రధర్మయజ్ఞ
కాలబుత్విక్ప్రదేశముఖ్యంబు లెల్ల, విష్ణురూపంబు లనుచు భావించి యతఁడు.

క. 2బలిమి నడంచుచు నరులం, జలివెలుఁగుఁ వేఁడివెలుఁగుఁ జనుచో కొల్లన్
జలరుహనయనునికరుణను, జెలువుగ మాంధాత యేలె సిరి నిండారన్. 171

వ. అంత నారాజునకు శశిబిందునికూఁతు రగుబిందుమతియందుఁ బురుకుత్సుండు నంబరీషుండును ముచుకుందుండును ననువారు ముగ్గురు గొడుకులు నేబండ్రు గూఁతులును జనియించి పెరుఁగు చున్నయెడ. 172

సీ. యమునాజలములోన నధికుఁడు సౌభరి, తపము సేయుచు జలస్థలమునందుఁ
బిల్లలుఁ దనప్రాణవల్లభయును గూడి, మెలఁగ నానందించుమీనరాజుఁ

---

1. దెనుఁకే లిడినం. 2. బలిమి నిల యేఁడుసెఱఁగులు.

గనుఁగొని సంసారక్రకాంక్షి యై మాంధాత, నొకకన్య నడుగ నృపోత్తముండు
దరుణి నిత్తును స్వయంవరమునఁ జేకొను, మనవుడు ననుఁ జూచి రయూవనాంగి

ఆ. నేల ముసలిఁ గోరు రిట్టట్టు వడఁకెడి, వాఁడఁ జాల నరసి రానాఁడ నొడల
జిగియు బిగియు లేనిశిథిలుండఁ గరఁగింప, బాలఁ దిగిచికొనునుపాయ మెట్లు.

వ. అదియునుం గాక. 174

ఆ. బాల పువ్వుఁబోఁడి ప్రాయంపువానిని, జెన్నువాని ధనముఁ జేర్చువాని
మరఁగె నేనిఁగొంత మరఁగుఁ గా కెదిరిఁ ద, న్నెఱిఁగి ముసలితపసి నేల మరగు.

వ. అని విచారించి సౌభరి దనతపోబలంబునంజేసి ముసలితనంబు విడిచి యెల్ప్రాయంపుఁగొమరుం డయి యలంకరించికొని ముందట నిలువంబడిన మాంధాతయుఁ గన్నియలనగరు గాచికొని యున్నవారికి సెలవు నేసిన వా రమ్మునీంద్రుని నారాజపుత్రిక లున్నయెడకుం గొనిపోయి చూపిన. 176

ఉ. కోమలులార వీఁడు నలకూబరుఁడో మరుఁడో జయంతుఁ డో
యేమఱి వచ్చె వీనిఁ దడ వేల వరింతుము నేమ నేమ యం
చామునినాథుఁ జూచి చలిత్తాత్మిక లై సొరిదిఁ వరించి రా
భామిను లందఱుం గుసుమబాణుఁడు గీ యని ఘంట వేయఁగన్. 177

వ. ఇట్లు రాజకన్యకల నందఱం జేకొని సౌభరి నిజతపఃప్రభావంబున ననేకలీలా వినోదంబులఁ గల్పించి. [లందుఁ

సీ. గృహరాజములయందుఁ [1]గృతకాచలములందుఁ, గలువలు విలసిల్లుకొలఁకు
గలకంఠశుభమధుకరనినాదములచే, వర్ణనీయము లైనవసములందు
మణివేదికలయందుఁ మహనీయపర్యంక, పీరలీలాశైలబిలములందు
శృంగారవతు లగుచెలువలు పలువురు, తనపంపు నేయ సుస్థలములందు

తే. వస్త్రమాల్యానులేపనువర్ణహార, భూరిసంపద నిష్టాన్నభోజి యగుచుఁ
బూటపూటకు నొకవింతపొలుపు దాల్చి, రాజకన్యల నందఱరతులఁ దేల్చె.

క. పెక్కండ్రురాజముఖులకు, నొక్కఁడు మగఁడయ్యుఁ దనియకుండె మునీంద్రుం
డొక్కుడుఘృతధారలచే, నొక్కజ మై తృప్తి లేనియనలునిభంగిన్. 180

వ. ఇవ్విధంబున. 181

క. ఆరామంబున మునివరుఁ, డారామలతోడ బహువిహారామలుఁ డై
[2]పోరాములఁ దనకిట్టటు, పోరాములు నేసి కొన్నిభ్రాద్దులు వుచ్చెన్. 182

వ. అంత నొక్కనాఁడు మాంధాతృమేదినీవల్లభుండు మునీశ్వరుం డెందుఁ బోయెఁ గూతు లెక్కడ నలజడి పడు చున్నవారలో యని తలంచి వెదక వచ్చి యొక్కమహాగహనంబున మణిమయసౌధంబులం జక్రవర్తియుంబోలెఁ గ్రీడించు చున్న తాపసరాజుం గని సంతసించి వెఱఁగువడి మన్ననలం బొంది మెల్లన కూఁతు

1 'గేళిగృహములందుఁ గుసుమవల్లరులందు' వ్రా. ప్ర. 2 'గారాముల' అ. ప్ర.

లం బొడగని సత్కరించి యిట్లనియె. 183

క. నాతోడులార మీపతి, మీతోడిద పనులయెడల గమేలే యనుచున్
నాతోడిద నాతోడిద, తాతా మే లనుచు ననిరి గతరుణులు వరుసన్. 184

వ. అంతఁ గొంతకాలంబునకు బహుభార్యాచర్యం డగుసౌభరి యేకాంతంబునఁ దన్నుఁ దాన చింతించుకొని మీనమిథునసంగదోషంబునం గాఁపురంబు దనకు నగపడుట యెఱింగి పశ్చాత్తాపంబున నిట్లనియె. 185

మ. ఉపవాసంబుల డయ్యుటో విషయసంగయోగంబు వర్జించుటో
తపముం బూని చరించుటో హరిపదధ్యానంబునన్ నిల్చుటో
యపలాపంబున నేల పొందితి హతం గబయ్యెం దపం బెల్ల నీ
కపటస్త్రీపరిరంభముల్ మునులకుం గైవల్యసంసిద్ధులే. 186

చ. మునినటఁ తత్త్వవేదినటఁ గామోత్తమ కాని సుఖంబు లెవ్వియుం
జనవటఁ కాంత లేఁబదటఁ గౌధచయం బటవాసదేశముం
దనయులు నైదువే లటనిధానము మీనకుటుంబి సౌఖ్యముం
గనుటఁట చెల్లరే నగవు గాక మహాత్ములు సూచి మెత్తురే. 187

ఆ. తపముసేయువాఁడు దత్త్వజ్ఞుఁడగువాఁడు, నెలమి మోక్ష మిచ్చగయించువాఁడు
నేకతంబు విడిచి గనేర్పడ నేరఁడు, కాఁపురంబు సేయుఁ గఱటితపసి. 188

వ. అని దుఃఖించి తన్నుం దాన నిందించుకొని తనవేడబంబు [1]వివేకించుచు నిహపర సాధకుం డై కాఁపురంబు విడిచి సతులుం దానును వానప్రస్థధర్మంబున నడవికిం జని ఘోరతపంబు సేసి శరీరంబు గుదియించి యగ్నిసహితుం డై పరబ్రహ్మంబు సొచ్చె నంత. 189

క. మునిపతి వనమున కరిగిన, వనితలుఁ దో నరిగి ప్రాణవల్లభుగతికిం
జనిరి వెనుతవిలి విడువక, యనలము సన శిఖలు నిలువ గరిగినభంగిన్. 190

వ. అంత మాంధాతపెద్దకొడు కగునంబరీషునిం దత్పితామహుం డగుయువ నాశ్వుండు దనకుఁ బుత్రుండుగా వలయు ననిఁ గోరి పుచ్చుకొనియె నయ్యంబరీషునకు యౌవనాశ్వుం డతనికి హారితుండు జనియించి రది కారణంబుగా నంబరీషయౌవనాశ్వహారితులు మాంధాతృగోత్రంబునకుఁ బ్రవరు లైరి మాంధాతి రెండవకొడుకు పురుకుత్సు నురగలోకంబునకుఁ గొనిపోయి నాగకుమారులు దమచెలియలి నర్మద యనుకన్యకను వివాహంబు చేసిరి పురుకుత్సుండు నక్కడ ననేకగంధర్వనాథుల వధించి తెననాగలోకసంచరణంబు దలంచువారికి నురగభయంబు లేకుండ వరంబు వడసి తిరిగి వచ్చె నాపురుకుత్సునకుఁ గ్రసదస్యుం డుద్రసదస్యునకు ననరణ్యుండు నాయనరణ్యునకు హర్యశ్వుండు హర్యశ్వునకు నరుణుండు నరుణునకుఁ ద్రిబంధనుండు త్రిబంధనునకు సత్యవ్రతుండును

1 ప్రపంచంబు సేయుచు.

జన్మించి సాసత్యవ్రతుండ త్రిశంకుం డనం బరఁగె నతండు. 191

సీ. గురుశాపవశమునఁ గ్రూలి చండాలుఁడై, యనఘాత్ముఁ గౌశికు గ్రానా శ్రయించి
యతనిలావున దివిజాలయంబున కేఁగ, మన్నింప కమరులు గ్రమరలఁ ద్రోయఁ
దలక్రిందుగాఁ బడి గ్రదైన్యంబుతో నాఁగఁ, గౌశికుఁ డెప్పటిగ్రఘనత మెఱసి
నిలిపె నాకసమున గ్రనేఁడు నున్నాఁడు త్రిశంకుఁ డాతఁడు హరిగ్రశ్చంద్రుఁగనియె

తే. నాహరిశ్చంద్రుఁ గౌశికుఁ గ్రడ్డిఁ జేరి
యాగదక్షిణామిషమున గ్రసఖిలధనముఁ
గొల్లగొని మీఁదఁ గులహీనుఁ గ్రగొలువఁ బెట్ట
బొంక కలజడిఁ బొందె నాగ్రభూవరుండు. 192

వ. ఇట్లు విశ్వామిత్రుండు హరిశ్చంద్రు నెగులుపఱచుట విని వసిష్ఠుండు విశ్వామిత్రుని [1]గృధ్రిమ్మవు గమ్మని శపించె విశ్వామిత్రుండును వసిష్ఠుని బకంబవు గమ్మని శపించెఁ బక్షిరూపు లయ్యును (వైరంబు మానక) యయ్యిరువురును యుద్ధంబు సేసి రంత హరిశ్చంద్రుండు పుత్రులు లేక న్నారదునుపదేశంబున (వరుణోపాసనంబు నతిభక్తితోఁ జేయ నా)వరుణు(ండు ప్రత్యక్షుఁడైన నత)నికిమ్రొక్కి యిట్లనియె.

ఆ. వరుణదేవ నాకు గ్రవరవీరగుణముల, కొడుకు వుట్టునేనిఁ గ్రగొడుకుఁ బట్టి
పశువుఁ జేసి నీవు గ్రపరిణమింపఁగ వేల్తుఁ, గొడుకు నీఁ గదయ్య గ్రకొసరు లేక.

వ. అని పలికినం గుమారుండు గలిగెడు మని వరం బిచ్చి వరుణుండు సనియె నంత హరిశ్చంద్రునకు వరుణప్రసాదంబున రోహితుం డనుకుమారుండు జన్మించె వరుణుండును హరిశ్చంద్రకుమారు నుద్దేశించి. 195

సీ. పురిటిలోపల వచ్చి గ్రపుత్ర వేలువు మన్నఁ, బురుడుమోయినఁగాని గ్రపాసఁగదనియెఁ
బలుకాకమును వచ్చి గ్రబాలువేలువు మన్న ఁ, బంప్లు లేకుంట నగ్రభావ్యుఁ డనియెఁ
బంప్లు రాఁ జూచి డింగ్రభకుని వేలువు మన్నఁ, బడిపంప్లురామి నగ్రభావ్యుఁ డనియెఁ
బడిపంప్లు వోడమినఁ గ్రగొడుకు వేలువు మన్నఁ, బోరుల కొదవక గ్రపోలఁదనియెఁ

ఆ. దొడరి యిట్లు గొడుకుగ్రతోడిమోహంబునఁ, బ్రీతి లెడపు చుండఁగ్రబుత్రుఁడవుడు
దండ్రితలఁపుకొలఁదిఁ గ్రదనలోనఁ జింతించి, యింట నుండ కడవి గ్రకేఁగె వెఱచి.

వ. ఇట్లు వనంబునకుం జని శరశరాసనధరుం డయి రోహితుండు దిరుగు చుండి వరుణగ్రస్తుం డై హరిశ్చంద్రుండు [2]మహోదరవ్యాధిచేఁ బీడితుండుగా నుండుట విని పురంబునకుం దిరిగి రా గమకింప నింద్రుండు మునలితపసి యై వచ్చి యిట్లనియె. 197

ఆ. పుణ్యభూము లరుగు గ్రపుణ్యతీర్థంబులఁ, గ్రుంకు పుణ్యజనులఁ గ్రగోరి చూడు
పుణ్యకథలు వినుము గ్రభూపాలనందన, మేలు గలుగు నింటిగ్రమేర వలదు. 198

వ. అని యిట్లు మగిడించినం దిరిగి చని రోహితుం డొక్కయేఁడవ్వనంబునం దిరిగి

---

1. 'నాశేలవు'. 2. బరికడుపుతో - బరగడుపుతో నుంట విని.

క్రమ్మఱఁ జనుదేర నింద్రుండు వచ్చి తొంటియట్ల నివారించె నివ్విధంబున. 199

సీ. ఐదేండ్లు మరలించె శ్రమకేంద్రుఁ డాబాలు, నాఁటవయేఁడు వాఁకడవిఁ బుచ్చి
యింటికి వచ్చుచు శ్రీనెలమి నజీగర్తు, మధ్యమపుత్రు సశ్వాన్యచరితు
ఘను శునశ్శేపునిఁ గొని యాగపశువుగ, నాహరిశ్చంద్రుస కాతఁ డిచ్చెఁ
బురుషమేధము సేసి భూపాలవర్యుఁడు, వరుణాదినిఖిలదేవతలఁ గనిపె

తే. హోత కౌశికుఁ డధ్వర్యుఁ డౌనర భృగువు
బ్రహ్మ జమదగ్ని సామంబు పాడువాఁడు
ముని వసిష్ఠుఁ డామఖమున ముదముఁ బొంది
కనకరథ మిచ్చె నింద్రుఁ డాత్మనుజపతికి. 200

వ. శునశ్శేపునిప్రభావంబు వెనుక వివరించెద నంత భార్యాసహితుం డైనహరిశ్చంద్రునివలనం బ్రీతుం డై విశ్వామిత్రుండు నిరస్తకోషుం డైనయతనికి ముఖ్యజ్ఞానంబు గృపసేసిన మనం బన్నమయంబు గావున మనంబున నన్న రూపియైన పృథివి నెఱింగి పృథివిని జలంబువలన (నడంచి) జలంబుఁ దేజంబువలన (నింకించి) తేజంబు వాయువువలనం జేరిచి వాయువు నాకాశంబునం గలిపి యాకసంబుఁ దామసాహంకారంబునందు లయంబు సేసి యహంకారత్రయంబు మహత్తత్త్వంబునందు డిందించి [1]పరతత్త్వంబునకు లోకంబులు సృజించెద ననుతలంపైన మహత్తత్త్వంబునందు విషయాకారంబు నిగ్రహించి విషయవివర్జితం బైనమహత్తత్త్వంబుగా నెఱుంగుచు నయ్యెఱుకవలన సంసారహేతు వైనప్రకృతిని భస్మంబు సేసి యయ్యెఱుకను నిర్వాణసుఖపారవశ్యంబునం బరిహరించి సకలబంధవిముక్తుం డై హరిశ్చంద్రుండు డనాద్యనసగోచరం బయిననిజరూపంబుతో వెలుంగు చుండె నతనికుమారుం డగులోహితునకు హరితుండు వుట్టె హరితునకుఁ జంపనామధేయుఁడు జనియించె నతండుమనపేరఁ జంపానగరంబు నిర్మించె నాచంపునికి సుదేవుండు సుదేవునికి విజయుండు విజయునకు రురుకుండు రురుకునకు వృకుండు వృకునకు బాహుకుండు జనించి రందు బాహుకుండు.

—••సగరచక్రవర్తికథాప్రారంభము.••—

సీ. దండించి పగవాఁ డనభూమిఁ జేకొన్న, నంగనలును దాను నడవి కేఁగి
యడవిలో ముసలి యై యాతఁడు సచ్చిన, నాతనిభార్య దా ననుగమింపఁ
గదియుచో నా స్త్రీకి గర్భంబు గలుగుట, యూర్యమునీశ్వరుఁ డాత్మ నెఱిఁగి
వారించె నంత నవ్వనజాక్షి సవతులు, సూలు నిం డారినఁ జూడఁ జాల

తే. కర్థి నన్నంబు గుడుచుచో నందుఁ గలిపి
విషము వెట్టిరి పెట్టిన విరిసి పడక
గరముతోఁ గూడ సగరుండు ఘనుఁడు వుట్టి

---

1 శనకుఁ దలం పైన.

వరయశస్సూ ర్తితోఁ జక్రవ ర్తి యయ్యె. 202

శా. చండస్ఫూ ర్తి నతండు తండ్రిపగకై గ సంగ్రామరంగంబులం
జెండెఁ హైహయబర్బరాదుల వధింగచెం దాళజంఘాదులం
ముండీభూతులుగా నిరంబరులు గా గ మూ ర్తుల్ సబీభత్స లై
యుండం జేసె నిజారులఁ సగరనాగమోర్వీవిభుం డల్పుఁడే. 203

క. ఖగరాజరుచులు గలయిల, పగరాజుల నడఁచి యేలె గ బాహాశ క్తిఁ
నగరాజధీరు శూరుఁ, సగరుఁ హతవిమతనగరుఁ గ జను వినుతింపన్. 204

సీ. ఔర్వుండు సెప్పంగ గ నఖలవేదాత్మకు, హరి నీశు నమృతు నగనంతుఁగూర్చి
వాజిమేధంబులు గ వసుధేశ్వరుఁడు నేసె, నం దొక్కమఖమున గహయము విడువ
నగభేది గొనిపో యి గ నాగలోకంబునఁ, గపిలునిచేరువఁ గ గట్టి తోలఁగె
నంత గుఱ్ఱముఁ గాన గ కారాజు దనపుత్ర, నివహంబు దిశలకు గ నెమకఁ బంప

తే. వారు నిలయేడుదీవుల గ వరుస వెఱకి, మఖతురంగంబు లేకున్న గ మగిడి రాక
ప్రాభవంబున దోర్దండగబలము మెఱసి, గ్రొచ్చి కోరాడి త్రవ్విరి గ కుతల మెల్ల.

వ. ఇట్లు సుమతికొడుకులు నేలం ద్రవ్వి పాతాళంబునం దూర్పుమొగియున్నయు త్తర
భాగంబునం గపిలమహామునిపొంత నున్నతురంగంబుఁ గని. 206

చ. ఎఱఁగితి మద్దిరయ్య తడ గ వేటికి గుఱ్ఱపుదొంగబంటు నీ
జఱుభునిఁ బట్టి చంపుఁ డతిగసాధుమునింద్రుఁడపోలె నేత్రము
లెఱువక 1బాకినోరు మెదగలింపక బైసుక 2పక్టె నంచు న
య్యఱువదివేవురుఁ నిజకగరాయుధముల్ జళిపించి డాయుచోన్. 207

చ. కపిలుఁడు నేత్రముల్ దెఱువఁ గ గాఁ దమమేనుల మంట వుట్టి తా
రపగతధైర్య లై పడి యగఘూళికతంబున మూఢచిత్తు లై
నృపసుతు లందఱుఁ ధరణి గ నీ అయి రాక్షణమంద సాధులం
దపసుల గాసిఁ బెట్టెడిమగదస్ఫురితాత్ములు నిల్వ నేర్తు రే. 208

సీ. కొందఱు కపిలునిగకోపానలంబున, మ్రందిరి సగరకుగమారు లనుచు
నందు రాముని శాంతుఁగడానందమయమూ ర్తి, తోడరికోపించునే గ 3దువ్వనేలఁ
గాక జన్మించునే గ గగనస్థలంబున, నేసాంఖ్యమతమున గ నిద్ధమతులు
భవసముద్రము మృత్యుగపదమును లంఘింతు, రాబుద్ధి జేయుపగరాత్మభూతుఁ

తే. డఖిలబోధకుఁ డతనికి గ నరసి చూడ, నఖు లమిత్రులు నెవ్వరు గ సగరసుతులు
దాము దమచేయునేరమిఁ గ దనువులందు, ననలకీలలు వుట్టి నీ గ ఱైరి గాక. 209

వ. మఱియు సగరుండు గేశినియందుఁ గన్నపుత్రుం డసమంజసుం డనువాఁడు సమం
జసగుణంబులు లేక పూర్వజన్మంబున యోగీశ్వరుం డై యుండి సంగదోషంబు
వలన యోగభ్రష్టుం డయి సగరునకు జన్మించి జాతిస్మరజ్ఞానంబు గలిగి లోకం

1 సాక్కి నోరు. 2 పెక్టె. 3 దూర నేల,

బువారలకుఁ దమవారలకు ప్రియం బగువర్తనంబుసం దిగుచు నొక్కనాఁడు.

చ. వసుస నయోధ్యలోనఁ గలవారల నాడెడుపిన్నవాండ్ర నా
సరయువులోన వైచి జనసంఘముఁ దండ్రియు బిట్టు దిట్ట నా
డురుమతిఁ గొన్నిప్రొద్దులకు రోగబలంబునఁజేసి భూలురం
దిరిగి పురంబులోపలికిఁ దెచ్చిన నివ్వెఱఁ గంది రందఱున్. 211

వ.(అయ్యనమంజసునికొడు కంశుమంతుం డనువాఁడు వినీతుం డయి తనయొద్దఁ బనులు సేయుచుండు) నంత సగరుం డమ్మనుమని నంశుమంతు నశ్వంబు వెదకి తెమ్మని పంచిన నతండు దనతండ్రులచొప్పునం జని వారలు ద్రవ్వినమహాఖాతంబు సొచ్చి యందు భస్మరాసులపొంత నున్నహయంబుఁ గని మూసమీపంబునం దున్నకపిలాఖ్యుం డయిననవిష్ణుదేవునికి దండప్రణామంబు సేసి యిట్లని స్తుతి యించె. 212

సీ. మతి సెక్కఁ బట్టి సత్రాధిగౌరవమున. వ్రాలియుఁ దనకు సత్ప్రవ్వల వెలుంగు
నినుఁ గానఁ డొకనాఁడు నిన్నెఱుంగునె బ్రహ్మ, యజునిమనంబునఁ గనవయవముల
బుద్ధి జన్మించినభూరిజంతువులందు, హీనుల మైనమా కెఱుఁగ వశమె
తమలోన నీవుండఁ దా మెఱుంగగు నిన్ను, గుణములఁ జూతురుగుణములైనఁ

తే. గాన రొక వేళఁ జిక్కటి గందు రాత్మ
లందుఁ దెలియరు వెలుపల నమరుబొందు
లరయుదుర దేహధారు లత్యంధు లగుచుఁ
గడిఁదినీమాయ నెన్నఁడుఁ గడవ లేక. 213

ని. అని వినుతి సేయుచు గుఱ్ఱంబుమనవి సెప్పక తనతండ్రులు ని ఱగుటం దడవక మ్రొక్కి నిలు చున్నయంశుమంతునికిఁ గరుణావిపులుం డగుకపిలుం డిట్లనియె.

క. గుఱ్ఱముఁ గొనిపో 1బుద్ధుల, కుఱ్ఱఁడ మీతాతయొగ్గ కీతండ్రుల్
నెఱ్ఱులు నీ తెఱ రడె యీ, మిఱ్ఱున గంగాజలంబు రో మెలఁగ శుభ మగున్

వ. అని పల్కిన నమస్కరించి తురంగంబుఁ గొని వచ్చి మూసగరుని కిచ్చిన సగరుం డపశువువలన జన్నంబుకడమ నిండించి యంశుమంతునకు రాజ్యం బిచ్చి ముక్తబంధనుం డై యూర్వుండు సెప్పినమార్గంబున నుత్తమగతికిం జనియెనంత.

క. జనకులు మ్రగ్గినచోటికి, ననిమిషనదిఁ దెత్తు ననుచు నటవీస్థలికిం
జని తపము సేయఁ జాలక, మనమున వగ లొలయ నంశుమంతుఁడు దీతెన్.

క. ఆతనికొడుకు దిలీపుఁడు, భూతలమున గంగ దెచ్చి పొందించుట కై
ప్రీతిం దపంబు సేయుచు, భూతిం దే లేక కాలపరవశుఁ డయ్యెన్. 216

క. అతనిసుతుండు భగీరథుఁ, డతితప మొనరించి కనియె నమ్మౌతాపాంగ

---

1 ముద్దుల.

సుతరంగక్ ముఖపనగుహా, రతిభృంగక్ శివజటాగ్రరంగక్ గంగన్. 219

వ. కని నమస్కరించిన గంగ గృప చేసి వరంబు వేఁడు మనిన నారాచపట్టి యి ట్లనియె. 220

క. మానారిభస్మరాసుల, నీవారిం గలిపికొనుము గ్రనెతి మానారల్
నివారిం గలయ నాకము, మానారికిఁ గలుగు నిది ప్రగ్రమాణము దల్లీ. 221

ఇంద్ర. చెల్లక్ మదిక్ నిన్ను భగ్రజింతు గంగక్, ఫుల్లత్తరంగక్ బహుగ్రపుణ్యసంగం
గల్లోలలక్ష్మీజితగ్రకాశమల్లిం, గల్లిక్ సుధీకల్పలగ్రతామతల్లిన్. 222

వ. అని వినుతి సేయు చున్నరాజకుమారునకు లోకపావని యి ట్లనియె. 223

మ. వినువీదిం బఱతెంచి నేలఁ బడు నాగ్రవేగంబునక్ నిల్వ నో
పినవాఁ డెవ్వఁడు మేదినీతలము నే గ్రభేదించి పాతాళమున్
జనుదుఁ వచ్చితి నేని నాజలములక్ గ్రసంస్నాతు లై మానవుల్
ననుఁ బొందించునఘవ్రజం బెచట నే గ్రనాశంబుఁ బొందించెదన్. 224

వ. అది కారణంబుగా విచారించెద ననిన పలుకు మన్నలోకమాతకు రాజన్యవర్యుం
డిగుభగీరథుం డి ట్లనియె. 225

మ. పరతత్త్వజ్ఞులు శాంతచిత్తులు తపగ్రపారీను లార్యుల్ ఘనుల్
పురుషశ్రేష్ఠులు వచ్చి తల్లి భవదంగ్రభోగాహాముల్ సేయఁ గా
నరసంఘాఘము నిన్నుఁ బొందునె జగగ్రన్నాథుండు నానాఘసం
హరుఁ డావిష్ణుఁడు వారిచిత్తములఁ దా గ్రనై యుంట మందాకినీ. 226

మ. తనలో నిన్నిజగంబులుం గలుగుటం గ్రదా నిన్నిటం గల్గుటక్
జననీ తంతువులందుఁ జీర గలయా గ్రచందంబునక్ విశ్వభా
వనుఁ డై యొప్పుశివుండు గాక మఱి నీ గ్రవారిక్ నివారింప నే
ర్చినవా రెవ్వరు నిక్ ధరించుకొఱకై గ్ర శ్రీకంఠునిం గొల్చెదన్. 227

వ. అని యెఱింగించి వీడ్కొని చని భగీరథుండు మహేశ్వరు నుద్దేశించి గ్రద్దనఁ
దపంబు సేసిన. 228

ఆ. భక్తవత్సలుండు గ్రపాలాక్షుఁ డాభగీ, రథుని మెచ్చి నిజశిగ్రరంబునందు
శౌరిపాదపూతగ్రసలిల యై దివి నుండి, ధరకు వచ్చుగంగఁ గ్రదాల్చె నపుడు.

—❀శ్రీపరమేశ్వరజటానిర్గతగంగాప్రవాహమహిమానువర్ణనము.❀—

వ. ఇ ట్లమ్మహానదీప్రవాహంబు పురారాతిజటాజూటరంధ్రంబులవలన వెలువడి నిర
ర్గళాయమానం బై నేలకు జల్లించి నెఱసి నిండి పెల్లు వెల్లిగొని పెచ్చుపెరిగి
విచ్చలవిడిం గ్రేపువెంబడి నుఱక క్రేళ్లఱుకుప్రాయంపుఁగామధేనువుచందంబున
ముందఱికి నిగుడుచు ముద్దుఁజందుగతోడినెయ్యంబునఁ గ్రయ్య నడరి చొప్పు
దప్పక సాఁగి చనుదెంచుసుధార్ణవంబు క్రవడిఁ బెంపు గలిగి మహేశ్వరువదనగ
హ్వరంబువలన నోంకారంబుపిఱుంద వెలువడుశబ్దబ్రహ్మంబుభంగి నదభ్రవిభ్ర

మం బై యమ్మహీపాలతిలకంబు తెరువువెంట నంటి వచ్చుచు వెలియేనుఁగుతొం
డంబుల ననుకరించి పఱచువఱద మొగంబులును వఱద మొగంబులపిఱుంద నం
దంద క్రందుకొని పొడచూపి తోలంగుబాలశారదాకుచకుంభంబులపగిది కర్గ
లం బై నబుగ్గలును బుగ్గలసంగడంబునం బారిజాతకుసుమ స్తబకంబులం దెగడు
వెలినగువ్వలును వెలినగువలచెంగట నర్ధోదితకర్పూరతరుకిసలయంబుచక్కం
దనము నేలిగొనునుళ్లును సుళ్ల కెలంకుల ధవళజలధరశ్రేఖాకారంబులబాగు మె
చ్చనినిడుదయేఱులును నేఱులం గలసి వాయువశంబున నొండొంటిం దాఁకి
బిట్టు మిట్టించి మీఁది కెగయుసురితభంగంబు లై నభంగంబులును భంగంబుల
కొనల చిన్నభిన్నంబు లై కుప్పించి యుప్పరం బెగసి ముష్తియంపువలలవడువు
న మల్లికాదామంబులబెడంగునఁ గర్పూరఖండంబులచెలువున నిందుశకలంబుల
తేజంబునఁ దారకానికరంబులపొలుపున మెఱయుచు ముక్తికన్యావశీకరంబు
లై నశీకరంబులునుం గలిగి మధ్యమాలోకశీకరం బై శీకరంబు తెఱంగున విష్ణు
పదంబు ముట్టి విష్ణుపదంబుభాతి నుల్లసితహంసకుచిరం బై రుచిరపద్మంబురీతి
నతిశోభితకువలయం బై కువలయంబుచెన్నున బహుడవనం బై జవనంబులాగున
సుమనోవికాసప్రధానం బై ప్రధానపర్వంబుపొలుపున ననేకచక్రబకభీమమహా
భంగసుభద్రాద్యనుచరిత్రాభిరామం బై రాముచిత్తంబుమెలఁపునం దనవారిలో
జోచ్చినదోషాచరుల కభయప్రదానచణం బై ప్రదానచణవర్తనంబుభాతి
సముపాసితమృత్యుంజయం బై మృత్యుంజయుమూఁబుపోలిక విభూతిసుకు
మారం బై కుమారచరిత్రంబురీతిని గౌంచప్రముఖవిజయం బై విజయర
థంబుభాతిని హరిహయామంథరం బై మంథరవిచారంబుగ్రహ్ణన మహారామ
గిరివనప్రవేశకామం బై కామకేతనంబుపెల్లున నుద్దీపితమకరం బై మకరకేతను
బాణంబుకైవడి నిలీనవరవాహినీకలితశంబరం బై శంబరారాతిచిగురుగొంతం
బుసూటి నధ్వగవేదనాశమనం బై శమనదండంబుజాడ నిమ్మోస్మృతసమవృ
త్తం బై వృత్తశాస్త్రంబువిధంబున వడి గలిగి సదాగుసలఘువాక్యచ్ఛటాపరి
గతితం బై గణితశాస్త్రంబుపోలఁదిని ఘనఘనమూలవర్గమూలసంకలితభిన్న
మిశ్రప్రకీర్ణఖాతభీష్మం బై భీష్మపర్వంబుపెంపున ననేకభగవద్గీతం బై గీతశా
స్త్రంబు నిలుకడను మహాసుషిరతనుఘననానాశబ్దం బై శబ్దశాస్త్రంబుమార్యద
నచ్చువడి వళులు గలిగి మహాభాష్యరూపావతారవృత్తివృద్ధిగుణసమర్థం బై
యర్థశాస్త్రంబుమహిమను బహుప్రయోజనప్రమాణదృష్టాంతం బై దృష్టాం
తంబుతెఱంగున సర్వసామాన్యగుణవిశేషం బై శేషవ్యాపారంబుకరణిని సుస్థి
రోద్ధరణతత్పరం బై పరబ్రహ్మంబుగరిమ నతిక్రాంతానేకనిగమం బై నిగ
మంబునడవడిని బ్రహ్మవర్ణపదక్రమసంగ్రహం బై గ్రహశాస్త్రంబుపరిపాటిని
గర్కటమీనమిథునమకరరాశిసుందరం బై సుందరీముఖంబుపోఁడిమిని నిర్మల

చంద్రకాంతం బై కాంతాధరంబుఁబోలిని శోణచ్ఛాయావిలాసం బై విలాస వతికొప్పునొప్పునఁ గృష్ణనాగాధికం బై యధికమతికుశేలవాదంబుసొంపున నపార సరస్వతీవిజయవిభ్రమం బై విభ్రమవతిచనుదోయినటన (నిరంతరపయోవ్యా ప్తాళులోకజీవనప్రవృత్తుంగభద్రాతి రేఖాసలిలతం బై లలితవతినగవుమించున నపహసితచంద్రభాగధేయం బై భాగధేయవంతునివివాహంబులీల మహామేఖల కన్యకావిస్తారం బై తారకెంగేలియొడికంబున నాక్రాంతసూర్యతనయం బై సూ ర్యతనయుశరవర్షంబుపోలిక భీమరథ్యాటోపవారణం బై వారణంబుపరుసునం బుష్కరోన్నతసంరంభం బై రంభకెమ్మోవిడాలున సురసాతిశయదశం బై దశరథతనయుబాణముడిచాడ్పున సింధుగర్వప్రభంజనం బై పరిభంజనతనయు గదపెల్లుమాడ్కిని సమీపగతమశ్వాసనదుర్మదనివారకం బై వారకన్యకముంజే తిగతిని ముహుస్ముహుఃపులకితకంకణాలంకృతం బై కృతయుగంబునోజ నపం కం బై పంకజాసనముఖంబులోఁబుట్టునఁ బ్రభూతముఖ్యవర్ణం బై వర్ణగుణి తంబుతెఱుకువను బహుదీర్ఘనిసువిసర్గం బై సర్గబంధకావ్యంబువిన్ననువున గంభీరభావమధురం బై మహారాపురంబుసొబగున మహానందనందనం బై నందన వనంబుపొందున విహరమాణకౌశికం బై కౌశికహాయంబురీతి సుదర్శనధ్వనివంబై ధ్వనితలంపుక్రియం 1గ్రియాపరిశీలితవిశ్వంభరం బై విశ్వంభరునిశంఖంబురూపున దక్షిణావర్తోత్తరం బై యుత్తరావినాచుంబుచందంబునఁ బ్రముదితనరం బై నర సింహునఖరంబులభాతి నాశ్రితప్రహ్లాదగురువిభవప్రదానం బై దానకాండంబు సిరిం గామధేనుకల్పలతాన్యభినవం బై నవసూతికాకుచంబు సెర్మిని నిరంతర పయోవర్ధనంబై ధనదునిలయంబునూనికను సంభృతమకరపద్మమహాపద్మకచ్ఛప బై కచ్ఛపకర్పరంబుబలిమిని బత్తితశైలసముద్ధరణం బై ధరాధరంబుసాటి నుత్తుం గతటముఖ్యం బై ముఖ్యవరాహంబుగమనిక నున్నతక్షమం బై క్షమాసుర హస్తంబుగరగరికను సత్పవిత్రమనోభిరామం బై రామచంద్రకాణంబుకడింది నభ్యగతఖరదూషణమదాపహరణముఖరం బై ముఖరరామకుఠారంబురీతిని భూభృన్మాలచ్ఛేదనప్రబలం బై బలరామహాలంబుభాతిని బ్రతికూలసన్నికర్షణ ప్రబుద్ధం బై బుద్ధదేవునిమేనియొఱపున సభిమూతిరక్షోదారమనోహారం బై హరతాండవంబుమేర నుల్లసితానిమిషం బై యనిమిషావతారంబుకీర్తిని శ్రుతి మంగళప్రదం బై ప్రదాతయీగిసూటి సర్గపరంపరావామనం బై వామనచరణ రేఖను బలివంశవ్యపనయం బై సయశాస్త్రంబుమార్గంబున సామభేదమాయో పాయచతురం బై చతురాననాండంబుభావంబున నపరిమితభువనజంతుజాలసే వ్యమానం బై మానిని యన లోతుసూపక గరితి యన నడిచప్పుడు లేక ముగుద యన బయలుపడక ప్రమద యన గ్రయ్యంబాఱుచుఁ బతివ్రత యన నిట్టట్టుఁజనక

---

1 నుపరిశీలితవిశ్వం బై.

తల్లి యన నెవ్వి యైన లోఁగొనుచు దైవం బన భక్తమనోరథంబు లిచ్చుచు
నంతకంతకు గుణి గడచి యవాఙ్మనసగోచరం బై ప్రవహించి. 230

మ. జగతీనాథురథంబుపజ్జ బహుదేశంబుల్ వడిఁ దాటి త
త్సగరక్ష్మాపకుమారభస్మములమీఁదఁ ముంచి పాఱఁ మఱు
న్నగరాధీశ్వరుఁ డాత్మ నందిరి నవీనశ్రీలతోఁ గంగసీ
రుగతిం గాక మహోదరంతసుజనద్రోహానలం బాఱునే. 231

మ. హరు మెప్పించి మహాతపోనియతుఁ డై భగీరథుఁ డాకాశగంగాసరిత్
ధరకుం దెచ్చి నితాంతకీర్తిలతికాస్తంభంబుగా నవ్యసు
స్థిరలీలం బితృకృత్య మంతయు నొనర్చెన్ వారితా నేకదు
స్తరవంశవ్యసుఁ డాభగీరథుఁడు నిస్తంద్రశ్రీకరుం డల్వుఁడే. 232

క. హరిఁ దమమనములలోఁ నిడి, పరిపాదాంభోజజనిత భక్తులు సు
స్థిరు లై క్రుంకి ముసీంద్రులు, హరిఁ గలిసిరి త్రిగుణరహితు భక్తులు వ్యోళన్.

న. అంత నాభగీరథునకు శ్రుతుండును శ్రుతునకు నాభావసుండును నాభావసునకు
సింధుద్వీపుండును సింధుద్వీపునికి నయుతాయువును నయుతాయువునకు ఋతు
పర్ణుండును జనియించె నతండు. 234

ఆ. నయవిశాలబుద్ధి నలచక్రవర్తితో, సంగడించితినము సాలఁ జేసి
యక్షహృదయ మతని కక్షస్తముగ నిచ్చి, యశ్వవిద్య నేర్చె సతనివలన.

న. ఆఋతుపర్ణునకు సర్వకామముండును సర్వకాముసకు సుదాసుండును సుదా
సుండును బుట్టె నారాజశేఖరుని మిత్రసహుండును గల్మషపాదుండు నని
చెప్పుదు రాభూవరుండు వసిష్ఠునిశాపంబున రాక్షసుం డయి నానకర్మంబున నన
పత్యుం డయ్యె ననిన. విని పరీక్షిన్నరేంద్రుం డేమికారణంబున సుదాసునకు గురు
శాపంబు ప్రాప్తం బయ్యె నని యడిగిన శుకుం డిట్లనియె. 236

సీ. ఆసుదాసుఁడు వేట కై వనంబున కేగి, గర్వించి యొక్కరక్కసునిఁ జంపి
వానితోఁ బుట్టినవానిఁ బోవిడిచిన, వాఁడును గసితోడి వానిచావు
వో నీక కపటి యై భూపాలుగృహమున, నడుగాలతినమున నర్థిఁ గొలిచి
యుండ వసిష్ఠున కుర్వీశుఁ డొక్కనాఁ, డన్నంబు సేయంగ సతనిఁ బనుప

తే. వాఁడు మానవమాంసంబు వండి తెచ్చి, మునికివడ్డింపఁగోపించి ముని నరేంద్రు
బిలిచిమనుజామిషంబును బెట్టితనుచు, నలుకతోరాక్షసుండవుగమ్మనిశపించె.

వ. ఇట్లు శపియించి పదంపడి రాక్షసుండు వండి తెచ్చుటయు సుదాసుం డెఱుంగ
మియుఁ దనమనంబున నెఱింగి వసిష్ఠుండు పండ్రెండేండ్లు రక్కసుండ వయి
యుండు మని నియమించె నయ్యవసరంబున. 238

మ. గురువుల్ మాఱు శపింతు రంచు జలముల్ గోపంబుతో నోయిటఁ

---

1 తెప్పించి తనుచు.

నరనాథుండు ధరింపఁ దత్పతి పతి గ్రన్వారింప మిన్నుం దిశల్
ధరయుఁ జీవమయంబ కా నిఖిలముం గ్రదాఁ జూచి చల్లెఁ ధరా
వరుఁ డాత్మీయపదంబులం గరపుటీగ్రవాఃపూరముం బొక్కుచున్. 239

వ. ఇట్లు మిత్రసహుండు గావునఁ గశిత్రానుకూలుం డై శపియింప నొల్లక సుదా
సుండు రాక్షసభావంబునం గొంది కల్మాషవర్ణంబు లయినపాదంబులతో నడవు
లం దిరుగుచు. 240

క. ఆఁకట మలమల మాఁడుచు, వీఁక నతం డడవిఁ దిరుగుగ్రవిశ్రమిఘ్నమునుం
దాఁకి తటాలున విప్రునిఁ, గూఁకటి చేఁ బట్టి మ్రింగఁ గ్రగొనిపోవుతఱిన్. 241

వ. అంత నాబ్రాహ్మణుని పెండ్లము మోఁదికొనుచుం బెగ్గడిల్లి డగ్గుత్తికతోఁ బతికి
నడ్డంబు వచ్చి యేడ్చుచు రాచరక్కసుఁ కిట్లనియె. 242

క. మానుషదేహము గలుగుట, భూనాయక దుర్లభంబు గ్రపుట్టినమాఁదట్
దానముఁ బరోపకారము, భూనుతికీర్తియును వలదె గ్రపుణ్యున కెందున్. 243

మ. రవివంశాగ్రణి వై సమస్తధరణీగ్రరాజ్యానుసంధాత వై
భువనస్తుత్యుఁడ వై పరార్థరతి వై గ్రపుణ్యానుకూలుండ వై
వివరం బేమియు లేక నాపెనిమిటిఁ గ్రవిప్రుం దపశ్శీలు స
త్పవిత్రబ్రహ్మవిదుఁ [1]జగన్నుతగుణుఁ గ్రభక్షింపఁగాఁ బాడిగో. 244

శా. తండ్రీ మీకు దినేశవంశజులకుఁ గ్రజైవం బగుఁ బ్రాహ్మణుం
డుం గ్రామాటలు లేవె భూమిసుర గోగ్రహత్యాభిలాషంబు గ్ల
కొండ్రో మీయటువంటినాథులు రగ్రక్షోభావ మి గ్లేలమిం
తండ్రిం దాతలఁ బూర్వులం గలఁపవే గ్రధర్మంబునం బోఁగదే. 245

శా. అన్నా చెల్లెల నయ్యెఁగ విడువు నీ గ్రకన్నంబు వెట్టింతు నా
హృన్నాథుఁ ద్విజు [2]గంగికుట్టి నకటా గ్రహింసింప నేలయ్య నీ
వెన్నం డింతులతోడఁ బుట్టవె నిజం గ్రబిట్టైన ముఁ ముట్ట నా
పన్నఁ నన్ను శిరంబు దుంచి మఱి మగ్రత్పాణిశేషు భక్షింపవే. 246

క. అని కరుణ వుట్ట నాడుచు, వనితామణి పలవరింప గ్రవసుధాదేవుం
దినియె నలఁడు పులి పశువుం, దినుక్రియ శాపంబుకతన గ్రధీరహితుం డై.

వ. అంత నాబ్రాహ్మణి గోపించి కామాతుర నయిన నాదుపెనిమిటిని భక్షించితివి గా
వున నీవు నెలంతిలం బొందఁ జేరినవేళ మరణంబుఁ బొందు మని కల్మాషపాదుని
శపించి పతిశల్యంబులతో నగ్నిప్రవేశంబు నేసి సుగతికిం జనియె నంతఁ బం
డ్రెం డేండ్లు సనిన నారాజు మునిశాపనిర్ముక్తుం డై.

ఆ. రతులకొఱకు నాలి గ్రరావింప నదియును, బెనరి విప్రసతిశ గ్రపించు నెఱిఁగి

---

1 'జగజ్జనసముఁ. 2. ధర్మవ్రతి' వ్రా. ప్ర.

మగని నడ్డపెట్టి గైమెఘునకర్మంబు, మాన్చి సతులగోష్ఠి గామానె నతఁడు. 249

క. అది కారణముగఁ బుత్రా, భ్యుదయము లే దాసుదాసగ్రభూపాలునకుం
దదనుమతి నవ్వసిష్ఠుఁడు, మదయంతికిఁ గడుపు సేసె గమదనక్రీడన్. 250

వ. ఇట్లు సుదాసునిభార్య యగుమగయంతి వసిష్ఠువలన గర్భిణి యై యే డేండ్లు గర్భం
ము మోసి నీ వ్లాడ సంకటపడుచున్న వసిష్ఠుండు వాఁడి [1]యగునశ్మంబున
నాగర్భంబుఁ జీరిన నశ్మకుం డనుకుమారుండు పుట్టె (సతనికి మూలకుండు పుట్టె)
నతండు. 251

క. వీరుఁ డగుపరశురాముఁడు, ఘోరికుఠారమున సృపులఁ గ్రూలుచు వేళ్ళ
నారీజనములు దాఁచిన, నారీకవచుం డనంగ నలి నుతిఁ కెక్కెన్. 252

వ. ఆనారీకవచుండు నిర్మూలం బయినరవివంశంబునకు మూలం బగుటంజేసి మూల
కుం డనం బరఁగె నామూలకునకు [2]విశ్వసహుండు పుట్టె విశ్వసహునకు ఖ
ట్వాంగుండు పుట్టి చక్రవర్తి యయ్యె నతండు. 253

సీ. అమరులు వేఁడిన గసురనాథులఁ జంపి, త్రిదశులతోఁ దసగ్రబ్రదుకు కాల
మెం తని యడిగిన గనిదె నిండు చున్నది, తెడవు లే దే మైన గనడుగు మని
వరములు గోరక గవరవిమూఢుం జెక్కి, తనపురి కేఁ జెంచి గతత్త్వబుద్ధి
బరమేశ్వరునియంఁ గభావంబుఁ గీలించి, కులద్రైవతిద్విజగ్రకులముకంఁ జె

తే. నంగనాప్రాణరాజ్యపుగ్రతాను లెల్లఁ
గావు ప్రియములు ధర్మంబు గ్రగడచి నాము
మతి ప్రవర్తింప దెన్నఁడు గ్రమది నెఱుంగ
నన్య మాయాశ్వరునిఁ దక్కఁ గ్రనను మతియు. 254

మ. ఇలమీఁదట బ్రదుకఁ గేల వేల్పులవరం గ్రబెలా ధనం బేల చం
చలగంధర్వపురీవిడంబనము లై గ్రశ్వర్యంబు లేలా జగం
బులఁ బుట్టించుతలంపునం బ్రకృతితోఁ గ్రబో యై తుదిం బాసి ని
ర్మల మై నాజ్ఞనసామితిం బగుపరగ్రబ్రహ్మంబు నేఁ జెందెదన్. 255

వ. అని నిశ్చయించి. 256

మ. కలసెఁ సంగము లెల్లఁ బాసి నియతిఁ గ్రఖట్వాంగుఁ డశ్రాంతి మై
కల నయ్యఁ మతి మీఁద లే దనెడి దై గ్రకల్యాణ మై యాత్మలో
నలఁపం బల్కఁగ రాని దై పరమ మై గ్రతత్త్వస్థి లూహించి హృ
జ్జలజాతంబుల వాసుదేవుఁ డని సంగ్రస్థాపించునా బ్రహ్మమున్. 257

వ. అట్టిఖట్వాంగుపుత్రుండు దీర్ఘబాహుండు దీర్ఘబాహునకు రఘువు రఘువునకుం
బృథుశ్రవుండుఁ బృథుశ్రవునకు నజుండు నజునకు దశరథుండును బుట్టి రాదశర

1. యగుతాత నయ్యంగనగర్భంబు. 2. దశరథుం డనుకుమారుండు పుట్టె నతనికి నైబలుండును నతనికి విశ్వసహుండు.

ధునకు సురస్తార్థితుం డై పర బ్రహ్మమయుం డై నహరి నాల్గువిధంబు లై శ్రీరామ లక్ష్మణభరతశత్రుఘ్ననామంబుల నిజాంశసంభూతుం డై జన్మించే దచ్చరిత్రంబు వాల్మీకిప్రముఖు లైనమునులచేత వర్ణితం [1]బైనది యైననుం జెప్పెద సావధాన మనస్కుం డై యాకర్ణింపుము. 258

—శ్రీ రా మ చ రి త్ర ము.—

మ. అమరేం ద్రాశకుఁ బూర్ణచంద్రుఁ డుదితుం గ్రొ న్లు నారాయణాం
శమునం బుట్టె మదాంధరావణశిరఃస్సంఘాతసంఛేదన
క్రమశోద్దాముఁడు రాముఁ డాగరితకుం గౌసల్యకుక్ష సన్నుతా
సమునై ర్మల్య కతుల్య కంచితజనుఃస్సంసార సాఫల్యకున్. 259

మ. సవరఁజొర్తము దండ్రి వంఁ జని విరిశ్వామిత్రుఁడుం గోడ రా
నవలీలం దునుమాడె రాముఁ డదయుం గ్రొ బాలుఁ డై కుంతల
చ్ఛవిసంపత్కృతహాటకం గపటభాస్ఫావిస్ఫురన్నాటక
జనభిన్నార్యమఘోటకం గరవిరాట్రజత్తేటకం దాటకన్. 260

క. గాధిసుతుఁ గౌశికమఖ, మారాముఁడు గాచి ద్రైత్యు గ్రహధికు సుబాహుఁ
ఘోరు జఁ దుఁచి తోలెను, మారీచుఁ సిచుఁ గపటమంజులరోచున్. 261

మ. ఒకముహూర్తము గదల్చి తెచ్చినలలాగ్రతోగాధికుచాపంబు బా
లకరింపంబు సులీలమై జెఱకుఁగోలం దుంచుచందంబునఁ
సకలోర్వీశులు సూడఁగా విఱిచె కోదండ్ని విదేహపుత్రీ
పకజేహంబున సీతకై గుణమణిస్ఫ్రస్ఫీతికై లీలతోన్. 262

క. భూతలనాథుఁడు రాముఁడు, ప్రీతుం డై పెండ్లి యాడెఁ గ్రబృహుగుణమణినం
ఘాతఁ భాగ్యోపేతఁ, సీతఁ ముఖకాంతివిజితస్రసితఖద్యోతన్. 263

క. రాముఁడు నిజబాహుబల, స్తోమంబున భంగపఱిచె గ్రదీర్ఘకురారో
ద్దామఁ విడ్రైకృతనృప, భీముఁ రణరంగభీము గ్రభార్గవరామున్. 264

క. దశరథుఁడు మున్ను గైకకు, వశుఁ డై తా నిచ్చినట్టిగ్రవరముకతన వా
గ్దశ సెడక యడవి కనిచెను, దశముఖముఖకమలతుహినగ్రధాముఁ రామున్.

క. జనకుఁడు పనిచిన మే లని, జనకజయును లక్ష్మణుండు గ్ర సంసేవింపఁ
జనపతి రాముఁడు విడిచెను, జనపాలారాధ్య ద్విషదగ్రసాధ్య నయోధ్యన్. 266

క భరతుఁ నిజపదసేవా, నిరతుఁ రాజ్యమున నునిచి గ్రనృపమణి యొక్కఁ
సురుచిరరుచిపరిభావిత. గురుగోత్రాచలముఁ జిత్రగ్రకూటాచలమున్. 267

ఉ. పుణ్యుఁడు రామచంద్రుఁ డట గ్రహోయి ముదంబునఁ గాంచె దండకా
రణ్యముఁ దాపసోత్తమశరణ్యము నుద్ధతబర్హిబర్హా
వణ్యము గౌతమీవిమలగ్రవాఃకణపర్యటనప్రభూతసా

---

1. 'వినంబడుచుండు నాకర్ణింపుము' వ్రా. ప్ర.

ద్దుణ్యము నుల్లస త్తరునిగ్రకుంజవరేణ్యము నగ్రగణ్యమున్. 268

సీ. ఆవనంబున రాముఁ గ్రడనుజసమేతుఁ డై, సతితోడ నాకపర్ణశాల నుండ
రావణుచెలియలు గ్రరతిఁ గోరి వచ్చిన, మొగి లక్ష్మణుఁడు దానిగ్రముక్కు గోయ
నది విని ఖరదూషణాదులు పదునాల్గు, వేలు వచ్చిన రామగ్రవిభుఁడు గలన
బాణానలంబున గ్రభస్మంబు గావింప, జనకనందనమేనిగ్రచక్కఁదనము

తే. విని దశగ్రీవుఁ డంగజగ్రవివశుఁ డగుచు
నర్థిఁ బంచినఁ బసిఁడిజ్జి గ్రయై నటించు
సీచు మారీచు రాముఁడు గ్రనెఱి వధించె
నంతలో సీతఁ గొనిపోయె గ్రనసురవిభుఁడు. 269

ఉ. ఆయసురేశ్వరుండు వడి గ్రనంబరవీథి నిరాతనూజ న
న్యాయము సేసి నిష్కరుణుఁ గ్రడ్డ కొనిపోవఁగ నడ్డ మైన ఘో
రాయతహేతిఁ స్రుంచె సనగ్రహాయత రామనరేంద్రకార్యద
త్తాయువుఁ బక్షివేగపరిగ్రహాసితవాయువు నగ్జటాయువున్. 270

వ. అంత నారామచంద్రుండు లక్ష్మణసహితుండై సీత వెఱక నహదెంచి నిజకార్యనిహ
తుం డై నజటాయువునకుఁ బరలోక క్రియలు గావించి ఋశ్యమూకంబునకుఁ జని.

క. నిగ్రసోము సీకు వల దిఁక, నగ్రజు వాలిఁ వధింతు గ్రనని నియమముతో
నగ్రచరుఁ గాఁగ నేలెను, సుగ్రీవుం జరణభూతగ్రచూర్ణగ్రావున్. 272

క. లీలఁ రామవిభుం డొక, కోలం గూలంగ నేసె గ్రగురునయశాలిఁ
శీలిఁ సేవితశూలిఁ, నూలిఁ వాలిఁ గశాస్యగ్రమానోన్మూలిన్. 273

క. ఇలమీఁద సీత వెఱకఁగ, నలఘుఁడు రాఘవుఁడు వనిచె గ్రహనుమంతు నతి
చ్చలవంతుఁ మతిమంతుఁ, బలవంతుఁ శౌర్యవంతుఁ గ్రప్రాభవవంతున్. 274

క. అలవాటుకలిమి మాగతి, లలితామితలాఘవమున గ్రలంఘించెను శై
వలసీగణసంబంధిఁ, జలపూరితధరణిగగనగ్రసంధిం గంధిన్. 275

వ. ఇట్లు సముద్రంబు దాటి సీతం గని హనుమంతుండు దిరిగి చనుదెంచుచు
నక్షకుమారాదుల వధియించి. 276

క. సముదగ్రత నిలసుతుం, డమరాహితనత్తవాలగ్రహస్తాగ్నుల భ
స్మము సేసె నిరాతంకఁ, సమదాసురసుభటవిగతగ్రశంకఁ లంకన్. 277

వ. ఇట్లు లంకాదహనంబు సేసి వచ్చి వాయుజుండు సీతాకథనంబు సెప్పిన విని
రామచంద్రుండు వనచరనాథయూథంబులుం దానును జని చని. 278

శా. ఆరాజేందుగ్రీడు గాంచె భూరివిధరగ్రత్నాగారముఁ మీనకుం
భీరగ్రాహకరోరముఁ విపులగంగ్రభీరంబు నభగ్రిభ్గ్రిమ
స్ఫోరాన్యోన్యవిభగ్నభంగభవనిగ్రఘ్షచ్చటాంభఃకణ

---

1 'అతువాయి గలిగి' వ్రా. ప్ర.

ప్రారుద్ధాంబరపారమ్ లవణపాకారావారముఁ జేరువన్. 279

వ. కని తనకుఁ దోడ్పడ యి మ్మని వేడిన నదియు మార్గంబు సూపక మి న్నందిన నారాచపట్టి రెట్టించినకోపంబున. 280

క. మెల్లనినగవున నయనము, లల్లార్చి శరంబు విల్లు గైసందినమాత్రఁ
గుల్లలు నాఁచులుఁ జిప్పలుఁ, బెల్లలు నై జలధి పెద్దబీడై యుండెన్. 281

వ. ఇట్లు విపన్నుం డగుసముద్రుండు నదులతోఁ గూడి మూర్తిమంతుం డయి చను దెంచి రామచంద్రునిచరణంబులు శరణంబుఁ జొచ్చి యి ట్లని స్తుతియించె. 282

శా. ఓకాకుత్స్థకులేశ యోగుణనిధీ గ్రయోదీసమందార నే
నీకోపంబున కెంతవాఁడ [1]జడధిఁ గ్రనీ వేమి భూరాజవే
లోకాధీశుఁడ వాదినాయకుఁడ వీగ్రలోకంబు లెల్లప్పుడుఁ
నీకుక్షిం బ్రభవించు నుండు నడఁగుఁ గ్రనిక్కంబు సర్వాత్మికా. 283

క. ధాతల రజమున దేవ, నాతిమ సత్వమున భూతగ్రణాశిఁ దమమునఁ
జాతులఁగా నొనరించుము, ణాతీతుఁడ వీవు గుణగ్రణాలంకారా. 284

క. కట్టుము నేతువు లంకం, జుట్టుము నీబాణశిఖల గ్రసురవైరితిలల్
గొట్టుము నేలం బడఁ జే, పట్టుము నీయబల నధికగ్రభాగ్యప్రబలన్. 285

ఆ. హరికి మామ నగుదు గ్రనట మీఁగ శ్రీదేవి, తండ్రి నూర కేల గ్రతా [2]గడింపఁ
గట్టఁ గట్టి దాఁటు గ్రకమలా స్తకులచంద్ర, నీయశోలతలకు గ్రనెలవు గాఁగ. 286

వ. అని విన్నవించిన రామచంద్రుండు సముద్రుని బూర్వప్రకారంబున నుండు పొ మ్మని వీడుకొల్పె నంత. 287

క. ఘనశైలంబులుఁ దరువులు, ఘనజవమునఁ బెఱికి గ్రకపికులనాథుల్
ఘనవనరాశిం గట్టిరి, ఘనవాహప్రముఖదివిజగ్రగణము నుతింపన్. 288

వ. ఇట్లు సముద్రంబు దాటి రామచంద్రుండు రావణుతమ్ముం డైనవిభీషణుండు, శరణంబు వేడిన నభయం బిచ్చి కూడుకొని లంకకుఁ జని విడిసి వేడెపెట్టించి లగ్గలు పట్టించిన. 289

సీ. ప్రాకారములు ద్రవ్వి గ్రపరిఖలు పూడిచి, కోటకొమ్మలు నేలఁ గ్రగూలఁ ద్రోచి
వప్రంబు లగలించి గ్రవాకిళ్లు వెకలించి, తలుపులు విఱిచి యంగ్రత్రములు సెఱిచి
ఘనవిటంకంబులు గ్రశిఖండించి గోపురం,బులు విప్పి వీథుల గ్రపాంసుఁ జెఱిచి
మకరతోరణములు గ్రమహిఁ గూల్చి కేతనం,బులు సించి సోపానగ్రములు గదల్చి

ఆ. గృహము లెల్ల వగ్చి గ్రగృహరాజములగొగ్చి, భర్మకుంభచయము గ్రపాఱవైచి
కరులు కొలను సొచ్చి గ్రకలఁచినకైవడిఁ, గపులు లంకఁ జొచ్చి గ్రకలఁచి రపుడు.

వ. అంత నయ్యసురేంద్రుండు వంచినఁ గుంభ నికుంభ ధూమ్రాక్ష విరూపాక్ష సురాం

---

1 జడుఁడఁ. 2 'తాకడింప' వ్రా. ప్ర. 3 'ఖండించి పడవైచి' గోపురంబులు నేలఁ గూలఁ దన్ని. అ. ప్ర.

తిక నరాంతికోద్దుర్మఖ ప్రహస్తమహాకాయ ప్రముఖులగునసుజవీరులు శరశిరా
సనతోమరగదాఖడ్గశూలభిందిపాలపరశు పట్టిసప్రాసములాదిసాధనంబులు ధరి
యించి మాతంగతురంగస్యందననసందోహంబుతో బవరంబు సేయు సుగ్రీవ
పవనజనీలయ పనస గజ గవయ గంధమాదన నీలాంగద కుముద జాంబవదాదు
లారక్కసుల నెక్కటికయ్యంబులందుఁ దరుగిరికరపదాఘాతంబుల నుక్కడంచి
త్రుంచి రంత. 291

క. ఆయెడ లక్ష్మణుఁ డుజ్జ్వల,నాయకములఁ ద్రుంచె శైలసమకాయు సురా
జేయ సనర్గళమాయో,పాయ నయగుణవిధేయు నయ్యతికాయున్. 292

ఆ. రామచంద్రవిభుఁడు రణమున ఖండించె, మేటికడిమి నీలమేఘవర్ణ
బాహుశక్తిపూర్ణుఁ బటుసింహనాదసం, కుచితదిగభకర్ణుఁ గుంభకర్ణ. 293

క. అలపున లక్ష్మణుఁ డుజి,స్థలిఁ గూల్చెఁ మేఘనాదుఁ జటులాస్త్రోద్యు
బలశాలిజయవినోదున్, బలజనితసుపర్వసుభటభావవిషాదున్. 294

వ. అంతఁ. 295

క. తనవా రండఱు స్వర్గన, ననిమిషపతివైరి పుష్పకారూఢుం డై
యనికి నడచి రాముని తో, ఘనరౌద్రముతోడ సంపకయ్యము సేసెన్. 296

న. అయ్యవసరంబున. 297

క. సురపతిపంపున మాతలి, గురుతర మగుదివ్యరథము గొని వచ్చిన నా
ధరణివల్లభుఁ డెక్కెను, ఖరకరుఁ డుదయాద్రి నెక్కు కైవడి దోఁపన్. 298

న. నిట్లు దివ్యరథారూఢుం డయి రామచంద్రుండు రావణున కిట్లనియె. 299

మ. చపలత్వంబున డాఁగి హేమమృగముఁ గసంపోతిఁ బుచ్చించుటో
కపటబ్రాహ్మణమూర్తి వై యబల నాకాంతారమధ్యంబునం
దపలాపించుటయో మదీయశితిదివ్యామోఘబాణాగ్నిసం
తపనం బేగతి నోర్చువాఁడవు దురంతం బెంతయున్ రావణా. 300

క. నిచేసినపాపములకు, నిచాత్మక యముఁడు వలదు నే డిట నానా
రాచములఁ ద్రుంచి వైచెద, ఖేచరభూచరులు గూడి క్రీడం జూడన్. 301

వ. అని పలికి. 302

మ. బలువింటఁ గుణటంకృతంబు నిగుడఁ బ్రహ్మాండభీమంబుగాఁ
బ్రళయోగ్రానలసన్నిభం బగుమహాబాణంబు సంధించి రా
జలలాముం డగురాముఁ డేసె ఖరభాస్వచ్ఛ్రావణున్ దేవతా
బలవిద్రావణు వైరిదారజనగర్భస్రావణున్ రావణున్. 303

క. దశరథసూనుం డేసిన, విశిఖము హృదయంబుఁ దూఱ వివశగతుఁ డై
దశకంధరుండు గూలెను, దశవదనంబులను రక్తధారలు దొరఁగన్. 304

---

1. 'నాజ్ఞ సేసెదఁ' వ్రా. ప్ర.

వ. అంత నారావణుండు దెగుట విని. 305

సీ. కొప్పులు బిగి వీడి కుసుమమాలికలతో, నంసభాగంబుల నావరింప
సేసము త్తియములు సెదరఁ గర్ణిక లూడఁ, గంరహారంబులు గ్రందుకొనఁగ
వదనపంకజములు నాడి నాతెఱ లెండఁ, గన్నిళ్లివఱుగ లంగములు గడుప
సన్నపునడుములు జవ్వాడఁ గొలిండ్లు,[2]బరువులు నడుములఁ బ్రబ్బికొనఁగ
ఆ. నెత్తి మోఁదికొనుచు నెఱిబయ్యెదలు జాఱ, నట్టు నిట్టు ఘట్టనటఁగు లిడుచు
నసురసతులు వచ్చి రట భూతవేతాళ, సదనమునకు ఘోరకదనమునకు. 306

వ. ఇట్లు వచ్చి తమతమసౌధంబులం గని శోకించి రందు మందోదరి రావణుం జూచి యి ట్లని విలపించె. 307

ఉ. హా దనుజేంద్ర హా సురగణాంతక హా మృదయోశ నిర్జరే
ద్రాదుల గెల్చి నివు కుసుమాస్త్రినికోలల కోర్వలేక సో
న్మాదము గా రఘుప్రవరుమానిని నేటికిఁ దెచ్చి తప్పు చే
గా దని చెప్పినఁ వినక కాలవశంబునఁ బొంది తక్కటా. 308

ఆ. ఎండఁగాయ వెఱుచు నినుఁడు వెన్నెలఁగాయ, వెఱుచు విభుఁడు గాలివీవ వెఱుచు
లంకమీఁది నిట్టిలంకాపురికి మాకు, నధిప విధవభావ మడరె నేఁడు. 309

క. మరితముఁ దలఁపరు గానను, జరుగుదు రెట్ట క్రిన నిమిషసౌఖ్యంబుల్కై
పరవనితాసక్తులకును, బరధనరక్తులకు నిహాముఁ బరముం గలదే 310

వ. అని విలపింప నంతి విభీషణుండు రామచంద్రునిపంపు వడిసి రావణునకు దహనాదిక్రియలు గావించె నంత రఘువేంద్రుండు సశోకవనంబున కేగి శింశుపాతరుసమీపంబునందు. 311

శా. దైతేయప్రమదాపరీత సతిభీతక్ గ్రంథబంధాలక
వ్రాతక్ నిశ్వసనానిలాశ్రుకణజీవంజీనదారామభూ
జాతక్ శుష్కకపోలకీలితజరత్కబ్జాతం బ్రపూతం గృశీ
భూతం బ్రాణసమేత సీతఁ గనియెక్ భూమీశుఁ డాముందటన్. 312

వ. కని రామచంద్రుండును దాపంబు నొంది భార్యవలన దోషంబు లే కుండుటవహ్నిముఖంబునం బ్రకటంబు సేసి దేవతలపంపున దేవిం జేకొని. 313

ఉ. శోషితదానవుండు నృపశోమఁడు రాముఁడు రాక్షసేంద్రతా
శేషవిభూతిఁ గల్పసమజీవివి గమ్మని నిల్పె నర్థినం
తోషణుఁ బాపశోషణు సదూషణు శశ్వదరోషణుక్ మితా
భాషణు నార్యపోషణుఁ గృపాగుణభూషణు నవ్విభీషణున్. 314

వ. ఇట్లు విభీషణసంస్థాపనుం జేసి రామచంద్రుండు సీతాలక్ష్మణసమేతుం డై సుగ్రీవ హనుమదాదులం గూడికొని పుష్పకారూఢుం డై వేల్పులు గురియుపువ్వుల

2. 'బరువులు దనుపుల' వ్రా. ప్ర.

సోనలం దడియుచుఁ దొల్లి వచ్చిన తెరువుజాడలు సీతకు నెఱిఁగించుచు మరలి
నందిగ్రామంబునకు వచ్చె నయ్యవసరంబున. 315

ఆ. రామచంద్రవిభునిఁ గాకి వీనుల విని, భరతుఁ డుత్సహించి ఁ పాదుకలను
మోచికొనుచు వచ్చి ఁముదముతోఁ బురజను, లెల్లఁ గొలుచ నన్నఁ కెదురువచ్చె.

వ. వచ్చి పాదుకల ముందట నిడికొని యెడ నెడ సాష్టాంగదండప్రణామంబులు
సేయుచు మెల్లమెల్లన డాసి రామచంద్రునిపాదంబులు దననొసలం గదియించి
తచ్చరణరేణువులు దుడిచి శిరంబునం జల్లికొని తనవి సనక మఱియు నప్పదక
మలంబు లక్కునఁ జెక్కుస నొత్తికొనుచు సంతసంపుఁగన్నీటం గడిగి సేమంబు
లరయు చుండె నంతి సీతాలక్ష్మణసహితుం డై విభుండును దన కెదురు వచ్చిన
బ్రాహ్మణజనంబులకు నమస్కరించి తిక్కనవారలచేత మన్ననలు వొంది నారల
పన్నించె నయ్యవసరంబున. 317

చ. నృపవర పెక్కునాళ్లఁగొలె ఁ 1నిఁక గన కుండినయట్టినేఁడు మా
తపములు పండె నిందఱము ఁ ధన్యుల మైతి మటంచుఁ బుట్టముల్
చపలతఁ ద్రిప్పి పువ్వులవఁ ఁసంతము లాడుచుఁ బాడుచుఁ గతి
స్రపు లయి యూడుచుం బ్రజలు ఁ దద్దయుఁ బండుగు సేసి రెల్లెడన్. 318

సీ. కవ గూడి యిరుదెసఁ ఁ గపిరాజు రాక్షస,రాజు నొక్కటఁ జామఁ ఁరములు వీవ
హనుమంతుఁ డితిధవఁ ఁళాతిపత్రముఁ బట్ట, భావాలు భరతుండు ఁ భక్తి దేర
శత్రుఘ్నుఁ డమ్ములుఁ ఁజామంబు గొనిరాఁగ, సౌమిత్రిభృత్యుఁ డై ఁచసవ్యసూప
జలపాత్ర చేఁ బట్టి ఁ జనకజ గూడిరా, నాంచనాఖ్యుఁ డంఁగదుఁడు మోవఁ

ఆ. 2బసిఁడికేడె మర్థి ఁ భల్లూకపతి మోచి
కొలువఁ బుష్పకంబు ఁ వెలయ నెక్కి
గ్రహము లెల్లఁ గొలువఁ ఁ గను నొప్పసంపూర్ణ
చంద్రుపగిది రామఁచంద్రుఁ డొప్పె. 319

వ. ఇట్లు పుష్పకారూఢుం డై కపిబలంబులు సెరి కొలువ శ్రీరాముఁ డయోధ్య
కుం జనియె నంతకు మున్న యప్పురంబునందు. 320

సీ. వీథులు నున్నఁ గాఁ ఁవించి తోయంబులు, సల్లి రంభాస్తంభఁ ఁచయము నిలిపి
పట్టుఁజీరలు సుట్టి ఁ బహుతోరణంబులుఁ, గలువడంబులు మేలుఁ ఁకట్లుఁ గట్టి
వేదిక లలికించి ఁ వివిధరత్నంబుల, మ్రుగ్గులు పలుచందఁ ఁములుగఁ బెట్టి
కలయ గోడల రామఁకథ లెల్ల వ్రాయించి, ప్రాసాదముల దేవఁ ఁభవనములను

తే. గోపురంబుల బంగారుఁ ఁకుండ లెత్తి, యెల్లనాకిండ్లఁ గానిక ఁ లేర్పరించి
జనులుగై సేసితూర్యఘోఁ ఁషములతోడ, నెదురునడ తెంచి రాఘుఁ ఁవేంద్రుకడకు.

క. సమదగజదానధారల, దుమదుమ లై యున్న పెద్దఁ ఁత్రోవలతోడ

---

1 'నిన్నుఁ గనుంగొనఁ గల్గ నేఁడు. 2 బసిఁడిజోడుఁ బట్టి. వ్రా. ప్ర.

రమణీయమయ్యె నప్పురి, రమణుఁడు వచ్చినఁ గరంగుఁరమణీయపోలెన్. 322

ఆ. రామచంద్రవిభునిఁరాకఁ దూర్యములతో, రథగజాశ్వసుభటఁరాజితోడ
నమరెఁ బురము చంద్రుఁ డిగుదేర ఘూర్ణిల్లు, జంతుభంగమిళితఁజలధిభంగి.

వ. ఇట్లొప్పి చున్నయప్పురంబు ప్రవేశించి రాజమార్గంబున రామచంద్రుం డరుగు చున్నసమయంబున. 324

మ. ఇతఁడే రామనరేంద్రుఁ డయబల కాఁయిందారి ఖండించె ని
ల్లతఁడే లక్ష్మణుఁ డాతఁడే కపివరుం ఁ డాపొంతవాఁడే మరు
త్సుతుఁ డాచెంగట నావిభీషణుఁ డటంఁచుం జేతులం జూపుచున్
సతు లెల్లం బరికించి చూచిరి పురీఁసౌధాగ్రభాగంబులన్. 325

వ. ఇట్లు సమస్తజనంబులు చూచు చుండ (రామచంద్రుఁడు) రాజమార్గంబునం జని చని. 326

సీ. పటికంపుగోడలఁ బవడింపునాకండ్లు, నీలంపుటరుఁగుల నెఱయ నొప్పి
కమనీయవైఢూర్యకస్తంభచయనుల, [1]మకరతోరణముల మహిత మగుచుఁ
బడఁగల మాణిక్యబద్ధచేలంబులఁ, జిగురుతోరణముల జెలువు మీఱి
పుష్పదామకముఁభూరి[2]వాసనముల, బహుతరధూపదీపములఁ బెనుసి

తే. మాఱు వేల్పుల భంగిని మలయుచున్న, సతులుఁ బురుషులు నెన్నడుఁసందడింప
గుఱుతు లిడ రానిధనములఁకుప్ప లున్న, రాజసదనంబునకు వచ్చెఁరామవిభుఁడు.

వ. ఇట్లు వచ్చి. 328

ఉ. తల్లుల కెల్ల మ్రొక్కి తమఁతల్లికి వందన మాచరించి యా
ల్లల్ల బుధాలికిఁ వినతుఁ డై చెలికాండ్రను దమ్ములం బ్రసం
పుల్లతఁ గౌఁగిలించుకొని భూవరుఁ డోలిఁ గృపారసంబు రం
జిల్లఁగఁ జాల మున్నలయు నేసెఁ నమాత్యులఁ బూర్వభృత్యులన్. 329

వ. తత్సమయంబునఁ దల్లులు. 330

చ. కొడుకులుఁ బెద్దకోడలును గొబ్బున మ్రొక్కిన నెత్తి చేతులం
బుడుకుచు మోములుం గలలు బోరన ముద్దులు గొంచు నవ్వుచుం
దొడలకు వారి రాఁ దిగిచి తోఁగఁగఁ జేసిరి నేత్రధారలఁ
దెడలిన ప్రాణముల్ దగఁ బ్రవిష్టము లయ్యె నటంచు నుబ్బుచున్. 331

వ. అంత వసిష్ఠుం డరుగుదెంచి శ్రీరామచంద్రునిజటాబంధంబు విడిపించి కులవృద్ధులుం దానును సమంత్రకరణంబుగ దేవేంద్రుని మంగళస్నానంబు సేయించుబృహస్పతిచందంబున సముద్రనదీజలంబుల సభిషేకంబు సేయించె రఘువరుండును సీతాసమేతుం డై జలకంబులాడి మంచిపుట్టంబులు గట్టికొని కమ్మనిపువ్వులుదుఱిమి సుగంధంబు లలందికొని తొడవులు దొడిగికొని తనకు భరతుండు సమర్పించిన

---

1. మరకతభూమముల్. 2. 'వాసనము' అనియే పోతనప్రయోగము.

రాజసింహాసనంబునం గూర్చుండి యతని మన్నించి కౌసల్యకుం బ్రియంబు సే
యుచు (జగత్పూజ్యంబుగ) రాజ్యంబు సేయు చుండె నప్పుడు. 332

సీ. కలఁగు చెల్లను మానెఁ జలధు లేడింటికి, జలనంబు మానె భూచక్రమునకు
జాగరూకత మానెఁ జలజలోచనునకు, గీనభావము మానె దిక్పతులకు
మాసి యుండుట మానెఁ మార్తాండవిధులకుఁ, గావిరి మానెది క్తటములకును
నుడికి పోవుట మానెఁ నుర్వీరుహంబుల, కడఁగుట మానెఁ ద్రోతాగ్నులకును

ఆ. గడిదివ్రేఁగు మానెఁ గరిగిరికిటినాగ, కమఠములకుఁ బ్రజలకలఁక మానె
రామచంద్రవిభుఁడు రాజేంద్రరత్నంబు, ధరణిభరణలీలఁ దాల్చునపుడు. 334

వ. మఱియును. 335

సీ. పొలఁతులవాలుఁజూపులయంద చాంచల్య, మబలలనడుములయంద లేమి
కాంతాలకములంద కౌటిల్యసంచార, మతివలనడపులయంద జడిమ
ముగుదలపరిరంభములయంద పీడన, మంగనాకుచములయందు పోరు
పడఁతులరతులంద బంధసద్భావంబు, సతులఁ గాయటలంద సంజ్వరంబు

తే. ప్రియులు ప్రియురాండ్రమనముల బెరసి తాప్పు
లంద చౌర్యంబు వల్లభు లాత్మసతుల
నాఁగి క్రొమ్మెఱ్ఱి వట్టులం గర్కమంబు
రఘువరేణ్యుఁడు పాలించు రాజ్యమందు. 336

క. తండ్రిక్రియ రామచంద్రుఁడు, తండ్రుల మఱపించి ప్రజలఁ దా రక్షింపం
దండ్రుల నంగము మఱచిరి, తండ్రి గదా రామధరణిధవుఁ డనుచున్. 337

వ. మఱియు నారామచంద్రుండు రాజర్షిచరితుండును నిజధర్మనిరతుండును నేక
పత్నీవ్రతుండును సర్వలోకసమ్మతుండును సగుచు ధర్మవిరోధంబు గా కుండఁ
గోరిక లనుభవించుచుఁ ద్రేతాయుగం బైన గృతయుగధర్మంబుఁ గావించుచు
బాలమరణంబు (మొద లగునరిష్టంబులు ప్రజలకుఁ) గలుగ కుండ రాజ్యంబు
సేయు చుండె నయ్యెడ. 338

ఆ. సిగ్గు వడుట గల్గి సింగారమును గల్గి, భక్తి గల్గి చాల భయముఁ గలిగి
నయముఁ బ్రియముఁ గల్గి నరనాథుచిత్తంబు, సీత కనకు వశముఁ జేసికొనియె. 339

వ. అనిన విని రాజిట్లనియె. 340

ఆ. భార్గవజనులయందు బంధువులందును, బ్రజలయందు రాజభావ మొంది
యెట్లు గాధిపుత్రవేశ్వరుం డీశ్వరుఁ, గూర్చి క్రతువు లేల గోరి చేసె. 341

వ. అనిన నిమె. 342

సీ. భగవ రామభద్రుండు ప్రీతితో, దేవోత్తముని సర్వదేవమయునిఁ
జన య ధ్వరములు సేసెను, హోతకుఁ దూగుపు నుత్తరంబు
సా శమనదిగ్భాగంబు, బ్రహ్మకుఁ గ్రమమునఁ బడమ రెల్ల

నధ్వర్యునకు శేష శ్రీ మాచార్యునకు నిచ్చి, సొమ్ములఁ బంచి భూసురుల కొనఁగి
తే. తనదు రెండుపుట్టఁబులుఁ దనకు నయిన, మెలఁతమంగళసూత్రంబు శ్రీమినుకుఁదక్క
వినతుఁడై యుండె నారాము శ్రీవితరణంబు, పాండవోత్తమ యే మునిపలుకవచ్చు.
వ. అంత నారామచంద్రునిదానశీలత్వంబునకు మెచ్చి విప్రవరులు దమతమభూ
ములు మరల నిచ్చి యి ట్లనిరి. 343
ఆ. ధరణి వలము మాకుఁ బదపసుల కేల నీ, వఖిలలోకగురుఁడ శ్రీవై నహారివి
మామనంబులందు శ్రీమలయుచీఁకటిఁ బాపు, భవదుదారగుచులఁ శ్రీ శార్ఙ్గిచేంద్ర.
వ. అని పలికి బ్రహ్మణ్యదేవుం డైనరామచంద్రునిని వినయోక్తులం బూజించి ము
నులు సని రిట్లు పెద్దకాలంబు రాజ్యంబు సేసి రాఘువేంద్రుం డొక్కదినంబున.
సీ. వసుధపైఁ బుట్టెడు శ్రీవార్త లాకర్ణించు,కొఱకు నై రాముండు శ్రీ గూఢవృత్తి
నడురేయి దిరుగుచో శ్రీ నాగరజనులలో, నొక్కఁడు దననతి శ్రీ యొప్ప కున్న
నొరునింటఁ గాఁపురం శ్రీ బున్నచంచలురాలిఁ, బాయంగలేక చేఁపట్ట నేమి
తా వెట్టి యగురామ శ్రీధరణీశ్వరుండనే, బేల పొ మ్మనుమాట శ్రీ బిట్టు నలుక
ఆ. నాలకించి మఱియు శ్రీ నామాట చారుల,వలన జగములోనఁ శ్రీ గలుగఁ దెలిసి
సీత నిద్ర వోవఁ శ్రీ జెప్పక వాల్మీకి,పర్ణశాలఁ బెట్టఁ శ్రీ బనిచె రాత్రి. 346
వ. అంత సీతయు గర్భిణి గావునఁ గుశలవు లనియెడికొడుకులం గనియె వారికి
వాల్మీకి జాతకర్మంబు లొనరించె లక్ష్మణునకు నంగదుండును జంద్రకేతుండును
భరతునకుఁ దక్షుండును బుష్కలుండును శత్రుఘ్నునకు సుబాహుండును
శ్రుతసేనుండును సంభవించి రయ్యెడ. 347
క. బంధురబలుఁ డగుభరతుఁడు, గంధర్వచయంబుఁ ద్రుంచి శ్రీ కనకాదుల స
ద్బంధునకు నన్న కిచ్చెను, బంధువులును మాతృజనులుఁ శ్రీ బ్రజలుఁ మెచ్చన్.
ఆ. మధువనంబులోన శ్రీ మధునందనుం డగు, లవణుఁ జంపి భుజబ శ్రీలంబు మెఱసి
మధుపురంబు సేసె శ్రీ మధుభాషి శత్రుఘ్నుఁ, డన్నరామచంద్రుఁ శ్రీ డో ననంగ.
వ. అంతఁ గొంతకాలంబునకు రామచంద్రునికొమారు లయినకుశలవు లిద్దఱును
వాల్మీకివలన వేదాదివిద్యలయందు నేర్పరు లై పెక్కుసభల [1]సతానంబుగా
రామకథాశ్లోకంబులు వాఁడుచు నొక్కనాఁడు రాఘువేంద్రునియజ్ఞశాలకుం జని.
మత్తకోకిలము. వట్టినూఁకులు పల్లవింప నశ్రీవారి యై మధుధార -
నుట్టఁ బాడిన నారిపాటకు శ్రీ నుర్వరాధిపుఁడుఁ బ్రజల్
బిట్టు సంతస మంది రయ్యెడ శ్రీ బ్రీతిఁ గన్నులబాష్పముల్
దొట్ట నోదల లూఁచి వారలశ్రీతోడిమక్కువ పుట్టఁగాన్. 351
వ. అంత నారామచంద్రుండు కుమారుల కిట్లనియె. 352

---

1 సుతానకంబుగా,

ఆ. చిన్నియన్నలార శీతాంశుముఖులార, నళినదళవిశాలనయనులార
మధురభాషులార మహిమీఁద నెవ్వరు, దల్లి దండ్రి మీకు ధన్యులార.353

వ. అనిన వార లేము వాల్మీకి[1] పౌత్రులము రాఘవేశ్వరునియాగంబు సూడ వచ్చితి మనవుడు మెల్లన నగి యెల్లిప్రొద్దున మీతండ్రి నెఱుంగెద రుండుం డని యొక్క నివాసంబునకు సత్కరించి పనిచె మఱునాఁడు సీతం దోడ్కొని కుశలవుల ముం దట నిడుకొని వాల్మీకి వచ్చి రఘుపుంగవునిం గని (యనేకప్రకారంబుల వినుతించి) యి ట్లనియె. 354

ఆ. సీత [2]ముద్దరాలు శుచిత్వాకర్మంబు,లందు సత్యమూర్తి రామచరిత
పుణ్యసాధ్వి విడువఁబోలదు చేకోను, రవికులాబ్ధిచంద్ర రామచంద్ర. 355

వ. అని (వాల్మీకి) పలుక రామచంద్రుండు పుత్రార్థి యై విచారింపఁ గుశలవులను వాల్మీకిని నొప్పగించి రామచంద్రచరణధ్యానంబు సేయుచు నిరాశ యై సీత భూవినిర్యాణము సొచ్చె నయ్యెడ. 356

మ. ముదితా నీటికిఁ గ్రుంకి తీవు మనలో శోకంబు చింతింపవే
వదనాంభోజము సూపవే మృదువు నిర్వాక్యంబు విస్పింపవే
తుది సేయం దగ దంచు నీశ్వరుఁడు నై దుఃఖించె భూపాలుఁ డా
పద గాదే ప్రియురాలిఁ బాసినతెఱిక్ శుభావింప నెవ్వారికిన్. 357

వ. అని వగచి రామచంద్రుండు బ్రహ్మచర్యంబు ధరియించి పదుమూఁడువేలయేం డ్లేడు లెగ కుండ నగ్నిహోత్రంబులు సెల్లించి తా నీశ్వరుండు గావునఁ దనమొ దలి నెలవునకుం జనియె నివ్విధంబున. 358

ఆ. ఆదిదేవుఁ డైన రాయూరామచంద్రుని, కబ్ధి గట్టు లెంత యసురకోటిఁ
జంపు లెంత కపుల సాహాయ్య మది యెంత, సురలకొఱకుఁ గ్రీడ సూపెఁగాక. 359

చ. వశుఁడు గ మొక్కెడ లవణవార్ధివిజృంభణతానివర్తికిన్
దశదిగధీశమౌళిమణిదర్పణమండితదివ్యకీర్తికిన్
దశశతభానుమూర్తికి సుధారుచిభాషికి సాధుపోషికిన్
దశరథరాజుపట్టికిని దైత్యపతిం బొరిగొన్న పెట్టికిన్. 360

ఉ. నల్లనివాఁడు పద్మనయనంబులవాఁడు మహాశుభంబులున్
విల్లును దాల్చువాఁడుఁ గడు వి ప్పగువక్షమువాఁడు మేలు పై
జల్లెడువాఁడు నిక్కినభుజంబులవాఁడు యశంబు దిక్కులం
జల్లెడువాఁడు నై నరఘుసత్తముఁ డిచ్చుత మా కభీష్టముల్. 361

ఆ. రామచంద్రుతోడ రాకలఁ బోకలఁ, గదిసి తిరుగువారుఁ గన్నవారు
నంటికొన్నవారు [3]నాకోసలప్రజ, లరిగి రాదియోగు రరుగుగతికి. 362

---

1 శిష్యులము. 2 'ముద్దరాలు' అ. ప్ర. 3 నాకన్నప్రజలుఁ దా, రరిగి.

క. మంతనములు సద్గతులకుఁ, బొంతనములు ఘనము లైనఁ బుణ్యముల కిదా
నీంతనపూర్వమహాఘని,కృంతనములు రామనామ మృక్తిచింతనముల్. 363

వ. ఆరామచంద్రునకుఁ గుశుండును గుశునకు నతిథియు నతిథికి నిషధుండును నిష
ధునకు నభుండును నభునికిఁ బుండరీకుండును బుండరీకునకు క్షేమధన్వుండును
క్షేమధన్వునకు దేవానీకుండును దేవానీకునకు నహీనుండును నహీనునకుఁ బా
రియాత్రుండును బారియాత్రునకు బలుండును బలునకుఁ జలుండును జలునకు
నర్కసంభవుం డగువజ్రనాభుండును వజ్రనాభునకు శంఖణుండును శంఖణునకు
విధృతియు విధృతికి హిరణ్యనాభుండును జనియించి రతండు జైమినిశిష్యుం డైన
యాజ్ఞవల్క్యమునివలన నధ్యాత్మయోగంబు నేర్చి హృదయకలుషంబులం బాసి
యోగచర్యం డయ్యె నాహిరణ్యనాభునకుఁ బుష్యుండును బుష్యునకు ధ్రువసంధి
యు ధ్రువసంధికి సుదర్శనుండును సుదర్శనునకు నగ్నివర్ణుండును నగ్నివర్ణునకు
శీఘ్రుండును శీఘ్రునకు మరు వనురాజశ్రేష్ఠుండును బుట్టి రారాజయోగి సిద్ధుం
డయి కలాపగ్రామంబున నున్నవాఁడు కలియుగాంతంబున నష్టం బయ్యెడుసూర్య
వంశంబుఁ గ్రమ్మఱఁ బుట్టింపం గలవాఁ డామరువునకుఁ బ్రశుశ్రుకుండును నా ప్ర
శుశ్రుకునకు సంధియు నతనికి నమర్షణుండును నాయమర్షణునికి మహాస్వంతుం
డును నామహాస్వంతునకు విశ్వసాహ్యుండును నావిశ్వసాహ్యునకు బృహద్బ
లుండును జనియించి రాబృహద్బలుఁడు భారతియుద్ధంబున (మీతండ్రి యగు
నభిమన్యునిచేత) హతుం డయ్యె వినుము. 364

భవిష్యద్రాజవిహారము.

తే. పరఁగ నిక్ష్వాకుఁడును బృహద్బలుఁడు మొదలు
సుదయుఁ గా గలరాజులఁ గ్రోడుతోడ
నెఱుఁగఁ జెప్పితి నివారి కనిక మీఁదఁ
బుట్ట గలవారిఁ జెప్పెద భూవరేంద్ర. 365

వ. అబృహద్బలునకు బృహద్రణుండును బృహద్రణునకు నురుక్షయుండును నాత
నికి వత్సప్రీతుండును వత్సప్రీతునకుఁ బ్రతివ్యోముండును ప్రతివ్యోమునకు
భానుండును భానునకు సహదేవుండును సహదేవునకు బృహదశ్వుండును బృ
హదశ్వునకు భానుమంతుండును భానుమంతునకుఁ బ్రతీకాశ్వుండును ప్రతీకా
శ్వునకు సుప్రతీకుండును సుప్రతీకునకు మేరుదేవుండును మేరుదేవునకు సుతక్ష
త్రుండును సుతక్షత్రునకు ఋక్షకుండును ఋక్షకునకు నంతరిక్షుండును నంత
రిక్షునకు సుతపుండును సుతపునకు నమిత్రజిత్తును నతనికి బృహద్ధ్వజియు నత
నికి ధర్మియు ధర్మికి ధనంజయుండును ధనంజయునకు రణంజయుండును నతనికి
సృంజయుండును సృంజయునకు శాక్యుండును శాక్యునకు శుద్ధోదనుండును శుద్ధో
దనకు లాంగలుండును లాంగలునకుఁ బ్రసేనజిత్తును నతనికి క్షుద్రకుండును క్షుద్ర

కునకు ఋణకుండును ఋణకునకు సురథుండును సురథునకు సుమిత్రుండును బుట్టుదురు సుమిత్రునియనంతరకాలంబున సూర్యవంశంబు మఱి నాఁగదు వీరలు బృహద్బలునినుండి క్రమంబునం బుట్టం గలవార లని చెప్పి శుకుం డిట్లనియె.

సీ. ధన్యుఁ డాయిక్ష్వాకుకృతనయుఁ డౌనిమి యుఁగ, మాచరింపఁగఁ గోరికృయావసిష్ఠు
నా ర్త్విజ్యమునకుఁ దా కృనర్థింపఁ గని యాతఁ, డింద్రునిమఖము సేకృయింప నియ్య
ొనినాఁడ మఱి వత్తుఁ కృగొదవ లేదన వచ్చి, సంసార మెంతయుఁకృజంచలంబు
కాలయాపన మేల కృక్రతువు సేసెద నని, యన్యఋత్విక్కుల కృనతఁడు గూర్చి

తే. సేయ నింద్రునిమఖ మంతఁ కృ జెల్లఁ జేసి, గురుఁడు ననుఁదెంచి శిష్యుపైఁ గృగోపమె ఱ్ఱి
యోరి నావచ్చునం దాఁకృనుండవనుచు, నతని దేహంబు వడుగాతకృమని శపించె.

వ. ఇట్లు వసిష్ఠుండు శపించిన నిమియును వసిష్ఠుని దేహంబు వడుఁ గాక యని మరల శపియింప నవ్వసిష్ఠుండు మిత్రావరుణులవలనఁ గడపట నూర్వశికి జన్మించె గురుశాపంబున బ్రహ్మజ్ఞాని యైననిమి విగతదేహుం డైన నతని దేహంబు మునీశ్వరులు గంధ[1]వస్తువులం బొదివి (దాఁచి) దొరఁకొన్నసత్రయాగంబు సెల్లించి రి యాగంబుకడపట దేవగణంబులు మెచ్చి వచ్చిన వారలకు నిమిదేహంబు సూపి బ్రదుకం జేయుం డనవుడు వారలు నిమిప్రాణంబు వచ్చుం గాక యని పలికిన నిమి దనదేహంబు సార నొల్లక యిట్లనియె. 368

మ. అతిమోహాకులితంబు సాంద్రమమతాకృహంకారమూలంబు సం
తతనానాసుఖదుఃఖపీడిత మనికృత్యం బిట్టిదేహంబునం
కృతి నా కేటికి మీనజీవనముభంకృగిఁ భీతిబాహుళ్య మం
చితరుల్ పెద్దలు దీనిఁ జేకొనరు సకృర్వేశుఁ హరిం గొల్చుచున్. 369

వ. అని పలికిన నిమిమాటలు క్రమ్మఱింప నేరక శరీరులు గన్నులు దెఱచినప్పుడును మూసినప్పుడును నిమి గాన వచ్చుం గాక యని పల్కి దేవతలు చని రంత.

ఆ. పెద్ద లైనమునులు కృ పృథివీస్థలికి రాజు, లేమిఁ జూచి నిమికృశేబరంబు
దరువ నొకడు వుట్టెఁకృదనయుండు వానిని, జనకుఁ డనుచుఁ బలికెకృజగము లెల్ల.

వ. మఱియు నతండు విగతదేహుండు గావున వై దేహుం డనియు మథనజాతుండు గావున మిథిలుం డనియు ననం బరఁగె నమ్మిథిలునిచేత నిర్మితం బయినది మిథిలా నగరంబు నాఁ బరఁగె నాజనకునకు నుదావసుండును నుదావసునకు నందివర్ధనుండును నందివర్ధనునకు సుకేతుండును సుకేతునకు దేవరాతుండును దేవరాతునకు బృహద్రథుండును బుట్టి రాతనికి మహావీర్యుండును నతనికి సుధృతియు నతనికి ధృష్టకేతుండును నతనికి హర్యశ్వుండును నతనికి మరువును నతనికిఁ బ్రతింధకుండును నతనికిఁ గృతరయుండును నతనికి దేవమీఢుండును నతనికి విధృతుండును నతనికి మహాధృతియు నతనికిఁ గీర్తిరాతుండును నతనికి మహారోముండును

---

1 పుష్పంబులం,

నతనికి స్వర్ణరోముండును నతనికి హ్రస్వరోముండును నతనికి సీరధ్వజుండును బుట్టిరి. 372

ఆ. అతఁడు మఖము సేయ నవని చున్నింపంగ, లాంగలంబుకొనను లక్షణాంగి
సీత జాత యయ్యె సీరధ్వజుం డని, దానఁ జెప్పఁబడియె ధన్యుఁ డతఁడు.

వ. ఆసీరధ్వజునకుఁ గుశధ్వజుండును గుశధ్వజునకు ధర్మధ్వజుండును ధర్మధ్వజునకుఁ గృతధ్వజ మితధ్వజు లనువా రిద్దఱుఁ బుట్టి రందుఁ గృతధ్వజునకుఁ గేశిధ్వజుం డుదయించె నతండు తన్నుఁ దా నెఱిఁగెడివిద్యయందు నేర్పరి యయ్యె మిత ధ్వజునకు ఖాండిక్యుం డనువాఁడు జన్మించి తండ్రివలన నెఱుక గలవాఁ డై కర్మ తంత్రంబు నేర్చి కేశిధ్వజునివలన భీతుం డై యేఁగె ఖాండిక్యునకు భానుమం తుండును భానుమంతునకు శతద్యుమ్నుండును శతద్యుమ్నునికి శుచియు శుచికి సనద్వాజుండు సనద్వాజునకు నూర్ధ్వకేతుండును నూర్ధ్వకేతునకు నజుండును నజునకుఁ గురుజిత్తును గురుజిత్తునకు నరిష్టనేమియు నరిష్టనేమికి శ్రుతాయువును శ్రుతాయువునకుఁ బార్శ్వకుండును పార్శ్వకునకుఁ జిత్రరథుండును జిత్రరథున కు క్షేమాపియు క్షేమాపికి హేమరథుండును హేమరథునకు సత్యరథుండును సత్యరథునకు నుపగురుండును నుపగురునకు నగ్ని దేవుప్రసాదంబున నుపగుర్వం డును నుపగుర్వునకు సావనుండును సావనునకు సువర్చసుండును గల్గి రతఁడె సుభూషణుం డని విసంబడు నాసుభూషణునకు జయుండును జయునకు విజయుం డును విజయునకు ధృతుండును ధృతునకు సనఘుండును సనఘునకు వీతిహవ్యుం డును వీతిహవ్యునకు ధృతియు ధృతికి బహులాశ్వుండును బహులాశ్వునకుఁ గృతియుఁ గృతికి మహావశియును జన్మించిరి వీరలు మైథిలు లగురాజు లని చె ప్పంబడుదురు యోగీశ్వరప్రసాదంబున గృహస్థు లై యుండియు బంధనిర్ముక్తు లై యాత్మజ్ఞానంబు గలిగి నిరంతరబ్రహ్మానుసంధానంబు సేయుచు నుండుదు రని పలికి శుకయోగీంద్రుం డిట్లనియె. 374

చంద్రవంశ్య లగురాజులయితిహాసము.

ఆ. చంద్రగార మైనచంద్రవంశమునందుఁ, జంద్రకీర్తితోడ జనితు లైన
యట్టిపుణ్యమతుల నైశాదిరాజుల, నింక వినుము మానవేంద్రచంద్ర. 375

సీ. ఒకవేయితలలతో నకుండుజగన్నాథు, బొడ్డుఁదమ్మిని బ్రహ్మ పుట్టె మొదల
నతనికి గుణముల నతనిఁ బోలినదక్షుఁ, డగునత్రి సంజాతుఁ డయ్యె నత్రి
కడగంటిచూడ్కులఁ గలువలసంగడీఁ, డుదయించి విప్రుల కోషధులకు
[1]నమరఁ దారాతతి కధిపునిపున్న నాథుఁ, డై యుండి రాజసూయంబు చేసి

తే. మూఁడులోకములను గెల్చి మోహకమునఁ
జని బృహస్పతిపెండ్లామున్ జారుమూర్తిఁ

---

1. నంబుగర్భములకు నజుని,

దార నిలు సొచ్చి కొనిపోయి గ్రతన్ను గురుఁడు
వేఁడునందాఁక నయ్యింతి గ్రవిడువఁ డయ్యె. 376

వ. అంత వేల్పులతో రక్కసులకుఁ గయ్యం బయ్యె బృహస్పతితోడివై రంబునం జేసి రాక్షసులుం దానును శుక్రుండు చందు్రనిం జేపట్టి సురాచార్యునిం బోఁ దోలిన హరుండు భూతగణసమేతుం డై [1]తనగురుపుత్రుం డైనబృహస్పతిం జేపట్టె దేవేంద్రుండు సురగణంబులుం దానును బృహస్పతికి నడ్డంబు వచ్చె నయ్యవసరంబున బృహస్పతిభార్యానిమి త్తంబున రణంబున సురాసురవినాశం బయ్యె నాలోన బృహస్పతితండ్రి యగునంగిరసుండు సెప్పిన విని బ్రహ్మదేవుం డు వచ్చి చంద్రునిం దిట్టి గర్భిణి యైనతారను మరల నిప్పించినం జూచి బృహ స్పతి దాని కిట్లనియె. 377

ఉ. సిగ్గొకయింత లేక వెలగ్రచేడియ్యకై వడి ధర్మకీర్తులఁ
బొగ్గులు సేసి జారు శశిఁ గ్రబొంది కటా కడు పేల సేసికొం
చెగ్గు దలంపఁగా నలచె గ్రయిప్పుడు గర్భము దించుకొమ్మ్ నిఁ
బ్రగ్గఁగఁ జేసెదం జెనఁటి గ్రమానవతుల్ నినుఁ జూచి మెత్తురే. 378

వ. అని కోపించు చుండ నాచెలువకుఁ బసిండిచాయ[2]మేను గలకుఱ్ఱుండు పుట్టె వానిం జూచి మోహంబు సేసి బృహస్పతి దనకొడు కసియునుం జంద్రుండు దనకన్నవాఁ డనియును జగడించి రప్పుడు. 379

ఆ. వారివాదు సూచి గ్రవారింపఁగా వచ్చి, యేర్పరింప లేక గ్ర యెల్లమునులు
నమరవరుల నడుగ గ్రనావేఁడుకలక ష్ట, యెఱుఁగుఁ గాని యుతికు గ్ర లెఱుఁగ రనిరి.

వ. ఆపలుకులు విని సిగ్గుపడి యున్నతారం జూచి చిన్నికొమ కిట్లనియె. 381

క. ఇలువరున చెడఁగ బంధులు, దల వంపఁగ మగఁడు రోయఁ గ్రదల్లీ కట్టా
వెలి నేల నన్నుఁ గంటివి, కలిగించినవాఁడు శీతగ్రకరుఁడో గురుఁడో. 382

వ. అని పలుకు చున్నకొడుకునకు మఱుమాట లాడ నేరక యూరక యున్నతార నేకాంతంబునకుం జీరి (మంతనంబున) బ్రహ్మ యి ట్లనియె. 383

మ. చెలువా నీయెలసిగ్గు వాపి గురుఁడో గ్రశీతాంశుఁడో యెవ్వఁ డీ
లలితాకారుఁ గుమారుఁ గన్నయతఁ జేగ్రలా దాఁప నీపాటు నీ
తలనే పుట్టెనె వెచ్చ నూర్పకుము కాంగ్రతల్ గాముకల్ గారె మా
టల నిం దేమియుఁ బోవ దొండొరులతోగ్రడం జెప్ప విన్పింపవే. 384

వ. అని పలికిన బ్రహ్మకు నెదురు మాటాడ వెఱచి మంతనంబున నయ్యింతి చందు్రనికిం గన్నదాన ననవుడు నాబాలకునకు బుధుం డని పేరు వెట్టి చందు్రన కిచ్చి బ్రహ్మ నని యె నంత. 385

ఆ. బుద్ధిమంతుఁ డయినగ్రబుధుఁడు పుత్రుం డైన, మేను వెంచి రాజు గ్రమిన్ను ముట్టె

---

1 ఆయతని నిమిడికొనియె. 2 మేనితో నొక్కకుమారుండు,' వ్రా. ప్ర.

బుద్ధి గలసుతుండు గ్ వుట్టినచో దండ్రి, మిన్ను ముట్ట కేల గ్ మిన్నకుండు. 386

వ. ఆబుధునకుఁ దొల్లి చెప్పినయిళాకన్యకవలనఁ బురూరవుండు వుట్టె నాపురూర
వు(నకుం గల)శౌర్యసౌందర్యగాంభీర్యాదిగుణంబులు నారదునివలన నింద్రసభ
లోన నూర్వశి విని మిత్రావరుణశాపంబున మనుష్యస్త్రీరూపంబు దాల్చి
భూలోకంబునకు వచ్చి యప్పురూరవుముందట నిలువంబడి. 387

తరలము. సరసిజాక్షు మృగేంద్రమధ్యు విశాలవక్షు మహాభుజున్
సురుచిరాననచంద్రమండలశోభితున్ సుకుమారు నా
పురుషవర్యుఁ బురూరవుం గని గ్ వువ్వుటంపఱుజోదుచేఁ
దొరఁగుకొవ్వివితూపులన్ మది గ్ దొందడించినభ్రాంతితోన్. 388

వ. ఊర్వశి నిలుచున్నంత. 389

ఉ. భావజుదీమమో మొగులుఁ గ్ బాసి వెలుంగుమెఱుంగొ మోహినీ
దేవతయో 1నభోరమయొ గ్ దీనికరగ్రహణంబు లేనిచో
జీవన మేటి కంచు మరుగ్ చేఁ జిగురాకడిదమ్ముజిమ్ములం
దా వడఁకెం బురూరవుఁడు గ్ దామరపాకుజలంబుకైవడిన్. 390

వ. ఇట్లు రాచపట్టి చెఱుకువింటివానిదాడికి నోఁచువడి యెట్టకేలకు నిలుకడఁ దెచ్చి
కొని సైరణ నచ్చెలువ కిట్లనియె. 391

ఉ. ఎక్కడనుండి రాక మన గ్ కిద్దఱుకుం దగు నీకు దక్కితిఁ
మ్రుక్కడి వచ్చెనే యలరుగ్ములుక్కులవాఁ డడిదంబుఁ ద్రిప్పె నే
దిక్కునెఱుంగ నోయబల గ్ దేహము దేహముఁ గేలుఁ గేల నీ
చెక్కునఁ జెక్కు మోపి తగుగ్ చెయ్వుల నన్ను విపన్నుఁ గావవే. 392

వ. అనినం బోడిచేడియ యిట్లనియె. 393

మ. ఇవె నాకూర్చుతగళ్లు రెండు గగ నీ గ్ వెల్లప్పుడుం గాచె దే
ని వివస్త్రుండవు గాక నాయెడ సదా గ్ నీ వుండుదేనిఁ విశే
షవిలాసాధిక నీకు 2నాఘృతము భగ్ క్ష్యం బయ్యెనేనిఁ మనో
జవినోదంబుల నిన్నుఁ దేల్తు నగునే గ్ చంద్రాన్వయగ్రామణీ. 394

వ. అని పలికిన వేల్పులవెలయాలిప్రతినమాటల కియ్యకొని తనమనంబున. 395

క. మంచి దఁట రూపునఁ రతి, నించిత యఁట దేవగణిక గ్ యఁట మరుచేతఁ
నించలితచిత్తయై కా,మించిన దఁట యింతకంటె గ్ మేలుం గలదే. 396

వ. అని నిశ్చయించుకొని. 397

ఆ. రాజు రాజముఖిని గ్ రతిఁ దేల్చె బంగారు,మేడలందుఁ దరుల గ్ నీడలందు
3డోలలందు రత్న గ్ శాలలందును దమ్మి,కొలఁకులందు గిరుల గ్ కెలఁకులందు. 398

వ. అంత నయ్యిద్దఱుం దగులంబు నెలకొని. 399

---

1 నభోమణియొ. 2. నామృతము పతిం బయ్యె. 3 దోఁటలందు రత్నకూటంబులందును,గొలఁకు,

క. ఒకదిక్కు కాని చనఁబో, రొకచోటను కాని నిలిచి శ్రీయుండరు దమలో
నొకటియ కాని తలంపరు, నొకనిమిషముఁ బాయ లేరు శ్రీనువిదయు విభుఁడున్.

క. దయ్యా మెఱుంగుఁ వారల, నెయ్యంబులు మక్కువలును శ్రీ [1]నిజమరితనముల్
[2]వియ్యములును నెడసందిని, బయ్యెదకొం గడ్డ మైనఁ శ్రీబ్రాణము వెడలున్ .401

వ. ఇట్లూర్వశియుం బురూరవుండు నొండొరులవలనిమక్కువలు చెక్కులొత్తం బగళ్లు రేలు నెల్లెడల విహరింప నొక్కనాఁడు దేవలోకంబున దేవేంద్రుండు గొలు వుండి తనకొలువున నూర్వశి లేకుండుటం జూచి. 402

క. ఇన్నిదినంబులవలె నా, యున్నసభామధ్యవేది శ్రీయూర్వశి లేమిఁ
విన్నఁదనంబున నున్నది, వన్నె దఱుఁగి యున్నపసిఁడిశ్రీవడువున నునుచున్. 403

వ. ఇందుండు గంధర్వులం బనిచిన వారు నడు రేయి సని చీఁకటి నూర్వశి పెంచు చున్న యేడికలం బట్టిన నవి రెండును మొఱ వెట్టిన వానిమొఱ విని రతిశ్రాన్తుండై మేను మఱచి కూరుకు చున్నపురూరవుకోఁగిట నుండి యూర్వశి యిట్లనియె. 404

మ. అదె నాబిడ్డలఁ బట్టి దొంగలు మహోగ్రహంకారు లై కొంచు ను
న్నము లై పోయెద రడ్డపాటునకు సాగ్రమర్థ్యంబునఁ హీనుఁ డై
కదలం డీమగపంద కూరుకుగతిం శ్రీగ న్మూసి గు ర్వెట్టెడిం
బ్రిదులం జాలఁడు నాదుకోఁగిలియు సంశ్రీభీతాత్ముఁ డై చెల్ల రే. 405

క. [3]పగతురు దొంగలు నేపఁగ, మగఁటిమి వాటింప లేక శ్రీమగతన మెడలఁ
మగువలకోఁగిట నడఁగెడు, మగనాఁడగుకంటె మగఁడు శ్రీమగువ గుఁటొప్పున్.

ఆ. అధముఁ డైనవాని శ్రీకా లగుకంటె న,త్యధికునింట దాసి శ్రీయగుట మేలు
హీనుఁ బొంది యోని శ్రీహింసింపఁగా నేల, యువతిజనుల కూరి శ్రీకుంట లెస్స.

క. [4]ఏటిది నీరాచఱికం, బాఁటది మొఱవెట్టఁ బఱువు శ్రీలాతురపడ నో
యీఁట దని లేచి దొంగల, గీటవు వెడలంగ శవము శ్రీక్రియ నుండె దిదే.

క. వినియు వినవు రణభీరువు, మనుజాధము నిదురపోతు శ్రీమందుని నకటా
నినుఁ జక్రవర్తిఁ జేసిన, వనజాసనుకంటె వెట్టి శ్రీవాఁడును గలఁడే. 409

వ. అని పెక్కుభంగుల నయ్యింతి పరుసనిపలుకు లనుకఱుకువాలమ్ములు సెవులఁ బొనుప నారాజశేఖరుం డంకుశంబుపోట్ల నడరుమదగజంబునందంబునఁ జీర మఱచి దిగంబరుండై లేచి వాలు కేల నంకించి యానడు రేయి దొంగల నఱికి వైచి మేషంబుల విడిపించుకొని తిరిగి వచ్చునెడ. 410

---

1 'నిజగరితనముల్' అనియే వ్రా.ప్ర. 3దియ్యము లౌనెడ సుందరి, పయ్యెద' వ్రా.ప్ర. 3పగ తురు దొంగల రేపఁగ ..మగతనమెల్ల కోఁగిటఁ జూపెడుమగవాఁడు, 4 ఏటికి నీరాచఱికము, బోటులు మొఱవెట్టఁ బఱువు బోరిన నాఱడి-నో, యేటి దనిలేచి దొంగల-వేఁటల నిడ్చెడిదొంగల-గీటడఁపవు వెడలి శవముక్రియ నుండె దిదే.

ఆ. చీర లేనిమగనిఁ గ్రొవ్వెలువ దా నిక్కించి, కన్ను మొఱఁగి పోవఁ గ్రాన కతఁడు
వెట్టివానిభంగి గ్రవివశుఁ డై పడి లేచి, పొరలి తెరలి స్రుక్కి గ్రొక్కి పడియె.

వ. మఱియుఁ బురూరవుండు మదనాతురుండై వెదకుచు సరస్వతీనదీతీరంబునం జెలి కత్తెలతోఁ గూడియున్నయూర్వశిం గని వికసితముఖ(కమలుం)డై యిట్లనియె.

మ. తనుమధ్యా యిట యేల వచ్చి తెఱఁగు గ్రధర్మంబె శర్మంబె ముఖ్
మనలో [1]నుంకుగ నాడికొన్నపలుకుల్ గ్రమర్యాదలుం దప్పెనే
నిను నేఁ బాసినయంతనుండి తనువుఁ గ్రనేలం బడం బాఁతెడిం
దిను [2]గృధ్రాదులు దీని మున్ను గరుణాగ్రదృష్టిన్ విలోకింపవే. 413

వ. అనిన నూర్వశి యిట్లనియె. 414

క. మగువలకు నింత [3]లొంగెదు, మగవాఁడవె నీవు పశువుగ్రమాడ్కిఁ వగవం
దగవే మానుషపశువును, మృగములుఁ గని గోయుఁ గాక గ్రమే లని తినునే. 415

ఏ. అదియునుం గాక. 416

మ. తలఁపుల్ చిచ్చులు మాట లుజ్జ్వలసుధాగ్రధారల్ విభుం డైనపు
డ్వలుతుఁ మెచ్చర యన్యులఁ వలతు రేగ్రవిశ్వాసముఁ లేదు క్రూ
రలు తోడుం బతి నైనఁ జంపుదు రధగ్రర్మల్ నిర్దయల్ చంచలల్
వెలయాం డ్రెక్కడ వారివేడబము లాగ్రవేదాంతసూ క్తంబులే. 417

ఉ. ఇం కొకచేఁడు వోయిన నగ్రశేశ్వర యాతలిశేయి నీవు నా
లంకెకు వచ్చె దాత్మజుల గ్రలక్షణవంతులఁ గాంచె దేమియుం
గొంకక పొమ్ము నావుడును గ్రగొమ్మను గర్భిణిఁ గాఁ దలంచుచుఁ
శంక యొకింత లేక నృపగ్రస త్తముఁ డల్లన పోయె వీటికిన్. 418

వ. ఇట్లు మరలి చని తనపురంబున నొక్కచోఁ డుండి పిదప నూర్వశికడ కేఁగి యొక్కరేయి పురూరవుం డయ్యింతికడ నున్న నావెలందియు గంధర్వవరుల వేఁడికొనుము న న్నిచ్చెద రనవుడు నతండు గంధర్వవరులం బ్రార్థించిన వార లతండు వొగడుటకు మెచ్చి యగ్నిస్థాలి నిచ్చిన నయ్యగ్నిస్థాలి నూర్వశిం గాఁ దలంచుచు దానితో నడవిం దిరుగు చుండి యొక్కనాఁ డది యూర్వశి గాఁ దగ్ని స్థాలి యని యెఱింగి వనంబున దిగవిడిచి యింటికిఁ జనుదెంచి నిత్యంబు రాత్రి దానిన చింతించు చుండఁ [4]దేతాయుగంబు సొచ్చిన నారాజుచి త్తంబునఁ గర్మబో ధంబు లయి వేదంబులు మూఁడుమార్గంబులం దోఁచిన నాభూవరుండు స్థాలి కడకుం జని యందు శమీగర్భజాతం బైనయశ్వత్థంబుఁ (జూచి యాయశ్వత్థంబు) చేత నరణులు రెండు గావించి ముందటియరణి చానును వెనుకటియరణి యూర్వశియును రెంటినడుమ నున్నకాష్ఠంబు పుత్రుండు నని మంత్రంబు సెప్పుచుం ద్రచ్చు చుండ జాతవేదుం డనునగ్ని సంభవించి విహితారాధన

---

1 నుంకువ లాడికొన్న. 2 నుగ్రంపుమృగాళి దీనుఁ. 3 లోఁగెదు.

సంస్కారంబునంజేసి యూహావనీయాదిరూపంబుల మూట నెగడి పురూరవునిపు త్రుండని కల్పింపంబడియె నాయగ్ని పురూరవునిఁ బుణ్యలోకంబునకుఁ బనుపం గారణం బగుటంజేసి. 419

క. అయగ్నిచేఁ బురూరవుఁ, డాయజ్ఞేశ్వరు ననంతు గ్రహరి వేదమయున్
శ్రీయుతుఁ గూర్చి యజించె గుణాయుతుఁ డూర్వశిఁ గనంగ గ్రక్కొనుకొఱకై. 420

ఉ. ఒక్కఁడ వహ్ని వేల్పు పురుషోత్తముఁ డొక్కఁడ సర్వనాఁజ్ఞయం
బొక్కఁడ వేద మూర్ధ్నవ గ్రమొక్కఁడ వర్ణము గొల్లి త్రేతను
డొక్కటి మాన్చి మూఁడుగను గ్రనేర్పుఅఁ దనబుద్ధి పెంపుచేఁ
జక్కఁగ నాపురూరవుఁ డగ్రశక్తులకుఁ సులభంబు లల్లు గన్. 421

వ. ఇట్లు వేదవిభాగంబు గల్పించి యాగంబు సేసి పురూరవుం డూర్వశి యున్నగంధర్వలోకంబునకుం జనియె నతనికి నూర్వశిగర్భంబున నాయువు శ్రుతాయువు సత్యాయువు రయుఁడు జయుండు విజయుఁ డన నారుగు పుత్రులు గలిగి రందు శ్రుతాయువునకు వసుమంతుండును సత్యాయువునకు శ్రుతంజయుండును రయునకు శ్రుతుండు నేకుం డన నిరువురును జయునకు నమితుండును విజయునకు భీముఁడును జనించి రాభీమునకుఁ గాంచనుఁడు కాంచనునకు హోత్రకుండు హోత్రకునకు గంగాప్రవాహంబు పుక్కిటం బట్టినజహ్నుండు జహ్నునకుఁ బూరుండు పూరునకు బాలకుండు బాలకునకు నజకుం డజకునకుఁ గుశుండు కుశునకుఁ గుశాంబుండు ధూర్తయుండు వసువు కుశనాభుం డన నలువురును సంభవించి రందుఁ గుశాంబునకు గాధి యనునాఁడు గలిగె నాగాధి రాజ్యంబు సేయు చుండ. 422

సీ. సత్యవతిని గాధిగ్రజాతను గన్యను, విప్రుఁడు ఋచికుండు గ్ర వేఁడికొనిన
గాధియు సుత కీడు గ్ర గాఁ డని చెల్లని,నవకఁపుమేనులు గ్ర నల్లచెప్పులు
గలగుట్టములు వెయి గ్ర కన్యకు నుంకువ, యిచ్చినఁ గూఁతు నే గ్ర నిత్తు ననిన
వసుధామరుండును గ్ర వసుంధరికడ కేగి, హరులఁ దెచ్చినఁ గూఁతు గ్ర నాతఁ డిచ్చె

ఆ. నామహోత్సవతియు గ్ర న త్తియుఁ గొడుకులఁ, గోరి యమున నియ్యగ్రకొని యతండు
విప్రరాజమంత్రగ్రవితతుల వేల్పించి, చరువు సేసి క్రుంక గ్ర నరిగె నదికి. 423

వ. అయ్యెడం దల్లి యడిగిన సత్యవతి బ్రహ్మమంత్రంబులఁ దనకు వేల్పించినచరువు దల్లి కిచ్చి క్షత్రియమంత్రంబు(లం దల్లికి వేల్పించిన)చరువు దా నందికొని యుండ నాముని ననుదెంచి చరువు వీడ్వడుట యెఱిఁగి భార్య కిట్లనియె. 424

ఆ. తల్లిచరువు నీవు గ్ర దాల్చి నీచరు వేల, తల్లిపాల నిడితి గ్ర తరళనేత్ర
కొమ్మ యింక నీకుఁ గ్ర గ్రూరుఁడు వుట్టు మీ,యమ్మ బ్రహ్మవిసుని గ్ర ననఘుఁగాంచు.

వ. అనిన నయ్యింతి వెఱచి మొగ్గిక వినయంబు లాడినం బ్రసన్నుం డై నీకొడుకు సాధు వై నీమనుమండు క్రూరుం డగుం గాక యని ఋచికుం డనుగ్రహించిన

నాసత్యవతికి జమదగ్ని సంభవించె సత్యవతియుం గౌశికీనది యై లోకపావని యై
ప్రవహించె నాజమదగ్నియు రేణువుకూఁతు రయిన రేణుకను వివాహం బై
వసుమనాదికుమారులం గనియె నందు. 426

క. పురుషో త్తమునంశంబున, ధర జమదగ్నికి జనించి ధన్యుఁడు రాముం
డిరువదియొకమరి నృపతుల, శిరములఁ జక్కడిచెఁ దనదుచేగొడ్డంటన్. 427

వ. అనిన విని భూవరుండు శుకున కిట్లనియె. 428

—•• ప ర శు రా ము ని చ రి త్ర ము. ••—

ఉ. ఏటికిఁ జంపె రాముఁ డవనీశుల వేమఱు వారియందుఁ ద
ప్పేటిది విప్రుఁ డయ్యు నతఁ డేటికి రాజసతామసంబులన్
వాటముఁ బొందె భూధరము వారిత మూ టది యేవిధంబు నా
మాటకు మానిచంద్ర మఱుమాట ప్రకాశము గాఁగఁ జెప్పవే. 429

వ. అనిన శుకుం డిట్లనియె. 430

సీ. హైహయాధీశ్వరుం డర్జునుం డనువాఁడు, ధరణీశ్వరులలోనఁ దగినవాఁడు
పురుషో త్తమాంశాంశుఁ బుణ్యు దత్తాత్రేయు, నారాధనముసేసి యతనివలనఁ
బరిపంథిజయమును బాహుసహస్రంబు, ననిమాదిగుణములు యశము బలము
యోగీశ్వరత్వంబు నోజయుఁ దేజంబుఁ, జెడనియింద్రియములు సిరియుఁ బడసి

తే. గాలికైవడి సకలలోకంబులందుఁ, గనకుఁ బోరాని వారాని తలము లేక
యెట్టిచోనైనఁ దనయాజ్ఞ యేపుమిగుల, ధరణివెలుఁగొందెవినువీదిఁ దరణిమాడ్కి.

మ. ఒకనాఁ డామను జేంద్రుఁ డంగనలతో నుద్దామ డై వీట నుం
డక రేవానది కేఁగి యందుఁ దెలినీటం జల్లుపో రాడి దీ
ర్ఘకరాబ్జంబుల నానదీజలములం గక్కెర్ట వడిఁ నీరు మో
లకుఁ బెల్లుబ్బి రణాగతుం డయినయాలం కేశుపైఁ దొట్టఁగన్. 432

న. ఇట్లు దిగ్విజయార్థంబు వచ్చినరావణుం డారాజుచేకట్టం దొట్టినయేటినీటికి
సహింపక రోషంబునం బోటరియుంబోలె నమ్మేటిమగనితోడిపోటునకుం దొడ
రినఁ బాటింపకఁ దనబాహుపాటవంబున. 433

క. వీకమెయి నతఁడు రావణు, గూకటు లగలించి పట్టికొని మోఁకాలం
దాకించి కోతికైవడి, నాకం బెట్టించెఁ గింకరావళిచేతన్. 434

వ. అంత నగ్గనుండు మాహిష్మతీపురంబున కేతెంచి. 435

క. ఆరాజేంద్రుఁడు రావణు, నోరీ యిట మీఁదఁ నూరకుండుము జగతిన్
వీరుఁడ ననకుము కాచితిఁ, బోరా యని సిగ్గు పఱిచి పుచ్చెఁ మరలన్. 436

వ. అంత. 437

సీ. ధరణీశుఁ డొకనాఁడు దైవయోగంబున, వేఁటకై కాంతారవీథి కేఁగి
మిరిగివేఁటలశ్రాంతదేహుఁడై జమదగ్ని, మునియాశ్రమముఁ జేరి మ్రొక్కినిలువ

నామునీంద్రుఁడు రాజుగనర్థితోఁ [1]బూజించి, యారాజునకు రాజుగనుచులకుఁ
బనహోమధేనువుఁ గడయక రప్పించి, యిష్టాన్నములు గురిగియింపఁ బడవు
తే. గుడిచి కూర్చుండి మొదవుపైఁ గొరిక్కిఁ జేసి
[2]సంపద యదేల యీయాయువు గ చాలుఁగాక
యిట్టిగోవుల నెన్నఁడు గ నెఱుఁగ మనుచుఁ
బట్టి తెం డని తనయొద్దిగభటులఁ బనిచె. 438
వ. పంచిన వారలు దర్పంబునం జని. 439
క. క్రేపుం బాపకుఁ డంచును, హా పీడం బడితి ననుచు గసంభా యనుచుం
జూ పోపరు నృపు లంచును, నాపోవఁ మొదవుఁ గొనుచు గవచ్చిరి పురికిన్.
వ. (అంత నర్జునుండు మాహిష్మతీపురంబునకు) వచ్చునెడ రాముం డాశ్రమంబున
కేతెంచి తద్వృత్తాంతం బంతయు విని. 441
ఆ. అద్దిరయ్య యింట గ నన్నంబు గుడిచి మా, యయ్య వల దనంగ గ నాక్రమించి
క్రొవ్వి రాజు మొదవు గ కొనిపోయినాఁడఁట, యేను రాముఁ డోట గ యెఱుఁగఁ
వ. అని పలికి. [డొక్కొ.
ము. ప్రళయాగ్నిచ్ఛటభంగిఁ గుంభి విదళింగపం శాఱుసింహాకృతిం
బెలుచఁ రాముఁ డిలేశువెంట నడచెం గ బృహ్వతలం బెల్ల నా
కుల మై క్రుంగఁ గురారి యై కవచి యై గకోదండి యై కాండి యై
ఫలి యై సాహసి యై మృగాజినమనోగజ్ఞశ్రోణి యై తూణి యై. 444
వ. చని మాహిష్మతీపురద్వారంబుఁ జేరి నిలు చున్నసమయంబున. 445
మ. కనియెఁ ముందటఁ గార్తవీర్యుఁడు సమిగతాఁ కాముం బ్రకాముఁ శరా
సనతూణీరకుఠారభీము నతిరోగప్రోచ్చలద్భాయుగా
సనసేత్రాంచలసీము నైణపటనాగనామాలికోద్దాము నూ
తనసంరంభనరేంద్రదారశుభసూగత్రక్షోమునిఁ రామునిన్. 446
వ. కని కోపించి. 447
ఉ. బాలుఁడు వెట్టిబ్రాహ్మణుఁడు గ బ్రాహ్మణుకైవడి నుంట మాని భూ
పాలురతోడ భూరిబలగర్వ్యులతోడ భయంబు దక్కి క
య్యాలకు వచ్చినాఁడు మనగయం దిఁకఁ బాపము లేదు లెండు లెం
డేల సహింప భూసురుని గ నేయుఁడు వ్రేయుఁడు గూల్పుఁ డిమ్మహిన్. 448
వ. అని యదలించి దండనాయకులఁ బురికొల్పిన వారు రథకరిహరిపదాతిసమూ
హంబులతో లెక్కకుం బదివే డక్షౌహిణు లై యెదురునడచి శరచక్రగదాఖడ్గ
భిందిపాలశూలప్రముఖసాధనంబుల నొప్పించిన నవ్విప్రవరుండు గన్నులకొలు
కుల నిప్పులు గుప్పులుగొన రెట్టించినకట్టల్క మిట్టిపడి యజ్ఞోపవీతంబు సక్కనిడి

1 దీవించి. 2 సంప దేటికి నీయూవు.

కొనికరాళించి బిట్టు డట్టించి కరోరం బగుకురారంబు సారించి మూఁకలపై కుఱికి [1]డోలకరిమొగంబునం గ్రొచ్చెలికపట్టునం జెట్టులు గొట్టుకృష్ణవలుని తెఱంగునఁ బదంబులు ద్రొంచుచు ననటికిరంబులఁ దెగనడుచునారామకాగునిపగిది మధ్యంబులఁ గ్రుంచుచుఁ దాళిఫలంబులు వాల్చునృగోరోహకునిక్రియ వడి శిరంబులు ద్రుంచుచు మృగంబుల వండెం గుండించుసూపకారునిభంగి నవయవంబులం జెక్కుచు నంతటం దనివి నసక విలయకాలకీలికేలిని మంట లుమియుచు విల్లంది యెల్లెడం బిడుగులసోనలు గురియుబలుమొగిళ్లవడువున నస్త్రమూణంబు లగుబాణంబులఁ బఱపి సుభటసైన్యంబుల ధైన్యంబు నొందించుచు (నడ్డంబు లేనియూర్ధ్వటంబులు గలబాణవర్షమృతంబులతో) రాహుతులం గోపానలంబున కాహుతులు సేయుచు తురంగంబుల నిరంగంబులఁ గావించుచు రథంబుల శ్లథంబులఁగా నొనగ్గించు ద్విరదంబుల నరదంబుల్లై పఱవం దోలుచు నివ్విధంబున సేనల నంపవానల ముంచి రూపు మాపిన. 449

క. మత్తిల్లి భూతిజాలము, చిత్తంబులఁ జొక్కి వేడ్కఁ గ్రిందులు వాఱన్
జొత్తిల్లి సమిత్తలమున, నెత్తుగుమేఁగంబు పలలగ్రనికరం బయ్యెన్. 450

వ. అయ్యవసరంబున. 451

క. మేలీబ్రాహ్మణుఁ డొక్కఁడు, నేలం బడఁ గూల్చె సైన్యనిచయము నెల్లన్
బాలార్వ నేల యీతనిఁ, దూలించెదఁ గాక నాదుభుజాదోర్బలమునఁడిన్. 452

వ. అని పలికి. 453

మ. ఒకయేనూఱుకరంబులన్ ధనువు లత్యుల్లాసి యై తాల్చి వే
ఱొకయేనూఱు గుణధ్వనుల్ నిగుడి శాత్రోగ్రాస్త్రముల్ గూర్చివి
ప్రకురారంబును నిన్నుఁ గూల్తు ననుచున్ గ్రక్కునఁ జొచ్చి పుంఖానుపుం
ఖకరోరంబుగ నేసి యార్చె జయకేతుధామునిన్ రామునిన్. 454

క. వడిఁ దూపు లేయ గుడుసులు. పడి కాగ్నికపంచశతము గ్రపరఁగ విభుఁడు సొం
పడరెఁ బరివేషచయముల, నడుమ ఖరద్యుతుల వెలయుగ్రనలినాప్తుక్రియన్.

వ. ఇట్లగ్గనుండు భీణవిలాసంబు సూపిన. 456

మ. ధరణీదేవుఁడు రాముఁ డాధ్యుఁడు జగద్గ్రద్ధానుపక్వరత్నంబు దు
ష్కరచాపం బొక చెక్కు వెట్టి శరముల్ గ్రసంధించి పెల్లేసి భూ
వరుకోదండము లొక్క[2]మాటు దునిమెఁ గ్రనాఁ డంతటం బోక వే
తరువుల్ మువ్వఁ గురారధార సఱకెం గ్రదద్బాహుసందోహమున్. 457

క. కరములు దునిసిన నతనికి. శిర మొక్కటి చిక్క శైలగ్రశిఖరముభంగిం
బరశువున నదియుఁ ద్రుంచెను, బరసూదనుఁ డైనఘనుఁడు గ్రభార్గవుఁడు వడిన్.

ఆ. తండ్రి వడిన నతనిగ్రతనయులు పదివేలు, దలఁగిపోయి రతనిఁ గ్రదాఁక లేక

---

1 డోలాయిడిమొగంబునం. 2 చూడ్కి.

పరభయంకరుండు భార్గవుం డంత నా, గోవుఁ గ్రేపుతోడఁ గూడఁ దెచ్చె.
వ. ఇట్లు హోమధేనువు మరలం దెచ్చి యిచ్చి తనపరాక్రమంబు దండ్రి కెఱింగించి రోఁబోట్లువులకు సవర్ణంబుగాఁ జెప్పిన జమదగ్ని రాముని కిట్లనియె. 460
క. కలవేల్పు లెల్లఁ దమతమ, చెలువంబులు దెచ్చి రాజు భేయుదు రకటా
బలువేల్పు రాజు వానిం. జలమున ని ట్లీల పోలు భంషితి పుత్రా. 461
క. తాలిమి మనకును ధర్మము, తాలిమి 1మూలంబు మనకు భధన్యత్వమునం
దాలిమి గల దని యీశుం, డేలించును బ్రహ్మపదము భెల్లఁ మనలన్. 462
క. తుమ గలిగిన సిరి గలుగును, తుమ గలిగిన వాణి గలుగు భసారప్రభయుఁ
తుమ గలుగఁ దోన కలుగును, తుమ గలిగిన మెచ్చు శౌరి భసదయుఁడు గంస్రీ.
క. పట్టపురాజును జంపుట, గట్టలుకఁ విప్రుఁ జంపుభకంటెను నాపం
బట్టి ట్టనకుము నీ వీ, చెట్ట సెడం దీర్థసేవ భసేయుము గనయా. 464
క. అని తన్నుఁ దండ్రి పనిచిన, బని పూని ప్రసాద మనుచు భార్గవుఁడు రయం
బున నొకయేఁడు ప్రయాణము, సని తీర్థము లెల్ల నాడి భచనుదెంచె నృపా.
ఉ. ఆయెడ నొక్కనాఁడు సలిభలార్థము రేణుక గంగలోనికిం
బోయి ప్రవాహమధ్యమునఁ భబొల్పుగ నచ్చరలేమపిండుతోఁ
దోయవిహారముల్ సలుపుభదుర్లభుఁ జిత్రరథుఁ సరోజమా
లాయతుఁ జూచు చుండెఁ బతిభయాజ్ఞ దలంపక కొంతసేపుతోన్. 466
వ. ఇట్లు గంధర్వవల్లభునిం జూచుకారణంబునం గడసి. 467
ఉ. అక్కట వచ్చి పెద్దతడ భసయ్యెడి హోమము వేళ నప్పు నే
నిక్కడ నేల యుంటి ముని భనే మనునో యని భీతిచిత్తయై
గ్రక్కున దోయకుంభము శిభరస్థలమం దిడి పెచ్చి యిచ్చి వే
మొల్కికి కరంబు మోడ్చి పతిభముందట సల్లన నిల్చె నల్కచున్. 468
వ. అప్పుడు. 469
క. చిత్తమున భార్య డడసిన, వృత్తాంతిం బెఱిఁగి తపసి భవేగమ సుతులన్
మత్తం దీనిం జావఁగ, మొత్తుం డన మొత్తి రైరి భమునుకుచు వారల్. 470
క. కొడుకులు పెండ్లముఁ జంపుమి, గొడుకులఁ బెండ్లముఁ జంప భగురుఁ 2డానతియిం
నడుగులకు నెఱఁగి రాముం, డడు గిడకుండంగఁ ద్రుంచె భనన్నలఁ గల్లిన్. 471
శా. తల్లిన్ భ్రాతల నెల్లఁ జంపు మనుచోఁ భదా జంపి రా కున్నఁ బెం
పెల్లం బోవ శపించుఁ దండ్రి తనపం భపేఁ జేయుడుఁ మెచ్చి నా
తల్లిన్ భ్రాతల నిచ్చు నిక్కము తపోభధనాత్మకుం డంచు వే
తల్లిన్ భ్రాతలఁ జంపె భార్గవుఁడు లేభదా చంపఁ జే యాఁడునే. 472
వ. ఇవ్విధంబున. 473

---

1 'మూల మగు ధర్మతత్త్వంబులకుం' వ్రా. ప్ర. 2. డొసఁగినఁ దా.

క. అడ్డము సెప్పక కడపటి, బిడ్డఁడు రాముండు సుతులఁ గ్రొవ్వెండ్లము నచటన్
గొడ్డంటం దెగ నడిచిన, జడ్డసఁ దల యూఁచి మెచ్చె ఁ జమదగ్ని మదిన్.

క. మెచ్చి సతండ్రిని గనుఁగొని, చెచ్చెర నీపడినవారిఁ జీవంబులు నీ
విచ్చితి నను మని మ్రొక్కిన, నిచ్చెఁ వారలను లేచి ఁ రెప్పటిభంగిన్. 475

ఆ. పడినవారి మరల ఁ బ్రదికింప నోపును, జనకుఁ డనుచుఁ జంపె ఁ జామదగ్న్యఁ
డతఁడు సంపె ననుచు ఁ నన్నలఁ దల్లిని, జనకునాజ్ఞ యైనఁ ఁ జంపఁ దగదు.

వ. అంత. 477

సీ. పరశురాముని కోడి ఁ పరుగులు వెట్టిన, యజ్ఞనుపుత్రకు ఁ లాత్మయందుఁ
దండ్రి మ్రిగ్గుటకు సంఁతప్తు లై వ్రేగుచు, నింతిత నంతట ఁ నెడరు వేచి
తిరిగి యూడుచు నొక్కఁ దివసమం దారామ, డడవి కన్నలతోడ ఁ నరుగఁ బగప
బగఁ దీర్పఁ దటి యని ఁ పఱతెంచి హోమాల, యంబున సర్వేశు ఁ నాత్మ నునిచి

తే. నిరుపమధ్యానసుఖవృ ష్టి ఁ నిలిచియున్న, పుణ్యు జమగగ్ని నందఱుఁ ఁ బొదుమఁ బట్టి
కుదులకుండంగఁ దలఁ ద్రెంచి ఁ కొనుచుఁ జనిరి, యడ్డమే తెంచి రేణుక ఁ యడిచికొనఁగ.

వ. మఱియును. 479

మ. జనకుం జంపినవైరముం దలఁచి రం ఁ జన్యాత్మజుల్ నేఁడు మీ
జనకుం జంపిరి రామ రామ రిపులఁ ఁ శాసింతు ర మ్మంచు న
మ్మునిపై వ్రాలి లతాంగి మోఁదికొనియె ఁ ముగ్ధేందుమాఱుల్ రయం
బున రాముం డరుదెంచి యెన్నికొన నా ఁ పూర్ణాపదాకాంత యై. 480

వ. అప్పుడు గల్లి మొఱ విని జమదగ్నికుమారులు వచ్చి యిట్లని విలపించిరి. 481

క. వాకిలి వెడలవు కొడుకులు, రా కుండఁగ నట్టినీవు ఁ రాజసుతులచేఁ
జీకాకు నొంది పోవఁగ, నీకా ల్లెట్లాడెఁ దండ్రి ఁ నిర్జరపురికిన్. 482

వ. అని విలపించు చున్నయన్నలం జూచి (రాముం డిట్లనియె). 483

ఉ. ఏడువ నేల తండ్రితను ఁ వేమఱు కుండుఁడు తోడులార నే
సూ డిదె తీర్తు నంచుఁ బర ఁ శుద్యుతిభీముఁడు రాముఁ డుగ్రుఁ డై
యోడక యజ్ఞనాత్మభవు ఁ లున్నపురంబున కేఁగి వారు గో
డాడఁగఁ బట్టి చంపె నడి ఁ నగ్గనజాతుల బ్రహ్మఘాతులన్. 484

క. ఖండించి రిపులశిరములు, గొండలు గాఁ బ్రోఁగు లిడియె ఁ గురుర క్తనదుల్
నిండికొని పాఱ నుబ్బుచు, భండనమున [1]విప్రరిపులు ఁ భయ మంద నృపా.

వ. మఱియు నంతటఁ బోక. 486

ఆ. అయ్యపగకు రాముఁ ఁ డలయక రాజుల, నిరువదొక్కమాఱు ఁ నరసి. చంపె
జగతిమీఁది రాజఁ ఁశబ్దంబు లేకుండ, సూడు దీర్ప లేనిఁ సుతుఁడు సుతుఁడె.

వ. మఱియు నారామునుండు [2]శమంతపంచకంబున రాజర క్తంబులం దొమ్మిదిమడుఁ

---

1. విపులనృపులు. 2. 'రాజరక్తంబుల శమంతపంచకం బన నేడుమడుఁగులు' వ్రా. ప్ర.

గులు గావించి తండ్రిశిరంబు దెచ్చి శరీరంబుతో సంధించి సర్వదేవమయుం డగుదేవుండు దాన కావునఁ దన్ను నుద్దేశించి యాగంబు సేసి హోతకుం దూర్పును బ్రహ్మకు దక్షిణభాగంబును నధ్వర్యునకుఁ బడమటిదిక్కును నుద్గా తృనకు నుత్తరదిశయు నున్నవారల కవాంతరదిశలును నుపద్రష్ట యైనకశ్యపున కు నార్యావర్తం బనుమధ్యభూమియు సదస్యులకుం దక్కినయెడలును గలయ నిచ్చి బ్రహ్మనది యైనసరస్వతియం దవభృథస్నానంబు సేసి కల్మషంబులం బాసి మేఘువిముక్తుం డయినసూర్యుండునుంబోలె నొప్పు చుండె నంత. 488

క. ఆ పుత్రుఁ డగుపుత్రవలనను, శ్రాప్తతనుం డగుచుఁ దపము బలిమిని మింటన్
సప్తర్షిమండలంబున, సప్తముఁ డై వెలుఁగు చుండెఁ గ్రమదగ్ని నృపా. 489

క. ఆజమదగ్నితనూజుఁడు, రాజీవాక్షుండు ఘనుఁడు రాముఁ డధికుఁ డై
యోజను సప్తఋషులలో, రాజిల్లెడు మీఁదిమనువు రా నవ్వేళన్. 490

ఆ. శాంతచిత్తుఁ డగుచు సంగవిముక్తుఁ డై, భవ్యుఁ డై మహేంద్రపర్వతమున
నున్నవాఁడు రాముఁ గూఁజతో గంధర్వ, సిద్ధవరులు నుతులు సేయుచుండ.

క. భగవంతుఁడు హరి యీక్రియ, భృగుకులమునఁ బుట్టి యెల్లపృథ్వీపతులన్
జగతీభారము వాయఁగఁ, బగ గొని పలుమాఱు జంపె బనరమున నృపా.

వ. అంత గాధికి సగ్నితేజుం డగువిశ్వామిత్రుండు జన్మించి తపోబలంబున రాజ ధర్మంబు దిగనాడి బ్రహ్మర్షి యైనమీఁదట భృగుకులం గనియె నయ్యెడ భృగుకుల జాతుం డయినయజీగర్తునికొడుకు శునశ్శేపుఁడు నల్లిడంబ్రలచేతి హరిశ్చం ద్రునియాగపశుత్వంబునకు నమ్ము మువడి బ్రహ్మకుల వినుతిసేయుచు మెప్పించి దేవతలచేత బంధవిముక్తుం డయిన వానియందుఁ గృప గలిగి చేపట్టుకొని విశ్వామిత్రుండు పుత్రుల కిట్లనియె. 493

క. కన్నులఁ గంటిని వీనిని, మన్ననకోమరుఁడు నాకు గ్రమక్కువమీఱన్
నన్నన్న యనుచు నీతని, మన్నింపుం డనినఁ జూచి గ్రమసంయుతు లై. 494

క. ఇతఁ డన్నఁటి మా కఁటి కట, కృతకృత్యుల మయితి మనుచు గ్రేలియొనర్పన్
సుతులన్ మ్లేచ్ఛులు గం డని, ధృతి లేక శపించెఁ దపసి గ్రతిరుగుడువడఁగన్.

వ. అయ్యెడ నతనిశాపంబునకు వెఱచి యాసూయ్వరయందు మధ్యముం డయిన మధుచ్ఛందుం డేఁబండ్రు దమ్ములుం దానును నమస్కరించి తండ్రి నిచెప్పిన తెఱంగున శునశ్శేపుండు మా కన్న యని మన్నింపంగలవార మనవుడు సంత సించి మంత్రద్రష్ట యైనశునశ్శేపుని వారలయందుఁ బెద్ద జేసి మధుచ్ఛందున కిట్లనియె. 496

ఆ. పాడి సెడక వీఁడె గ్రనేఁడు మీకతమునఁ, గొడుకు గలిగె నాకుఁ గ్రగొడుకులార
కడుపు లార మీరు గ్రగొడుకులఁ గనుఁ డింక, బ్రీతితోడ దేవగ్రరాతుఁ గూడి.

వ. అని పలికె నట్లు శునశ్శేపుండు దేవతలచేత విడివడుటంజేసి దేవరాతుం డయ్యె

మధుచ్ఛందుండు మొద లయిననయేఁబండ్రు నాదేవరాతునకుఁ దమ్ము లైరి పెద్ద లయినయష్టకహారీతజయంతిసుమదాము లేఁబండ్రును వే ఱై చని రీక్రమంబున విశ్వామిత్రకొడుకులు రెండువిధంబు లయినం బ్రవరాంతరంబు గలిగె నని చెప్పి శుకుం డి ట్లనియె నాపురూరవుకొడు కగునాయువునకు నహుషుండును క్షత్త్రవృద్ధుండును రజియును రంభుండును ననేనసుండును ననువారు వుట్టి రందు క్షత్త్రవృద్ధునకుఁ గుమారుం డగుసుహోత్రునకుఁ గాశ్యుండుఁ గుశుఁడు గృత్స్నమసుండు సన ముగ్గురు సంభవించి రాగృత్స్నమసునకు శునకుండును శున కునకు శౌనకుండును సమ్మహాత్మునికి బహ్వృచప్రవరుండును జన్మించి రాబహ్వృ చప్రవరుండు దపోనియతుండై చనియెఁ గాశ్యునకుఁ గాశియుఁ గాశికి రాష్ట్రుం డును రాష్ట్రునకు దీర్ఘతపుండును జనియించిరి. 498

క. ఆదీర్ఘతపుని కధికుఁడు, శ్రీదయితాంశమునఁ బుట్టె ధన్వంతరి, ఖే
దజ్ఞుఁడు ధన్వంతరి, ఖేదంబులు వాయ నతనిఁ గీర్తన సేయన్. 499

వ. (నాసుదేవాంశసంభూతుం డగు) నాధన్వంతరి యజ్ఞభాగంబున కర్హుం డతనికిఁ గేతుమంతుం డనుఁ గేతుమంతునకు భీమరథుండు నతనికి దివోదాసుం డనం బరఁ గుమ్యమంతుం డను నుదయించి రాద్యుమంతునకుఁ బ్రతర్దనుండు జన్మించె నాప్ర తర్దనుండు శత్రుజితుండును బుతిధ్వజుండు నని చెప్పంబడి నాతనికిఁ గువల యాశ్వుండు సంభవించె. 500

ఆ. వసుమతీశ వినుఁ కువలయాశ్వభూభర్త, లలితపుణ్య ఘును నరిలక్ష్మీ గనియె
నాతఁ డేలె నేల నఖిలవదియాఱువే, లేండ్లు వానిభంగి నేలఁ డొకఁడు. 501

వ. అయ్యేలమ్మునకు సన్నుతియును నతనికి సునీతుండును నతనికి సుకేతనుండును నతనికి ధర్మకేతువును నతనికి సత్యకేతువును నాతనికి ధృష్టకేతువును నాధృ ష్టకేతువునకు సుకుమారుండును సుకుమారునకు వీతిహోత్రుండును వీతిహో త్రునకు భర్గుండును భర్గునకు భార్గభూమియు జనియించిరి. 502

ఆ. వాఁడు తుదయుఁ గాశ్యకవసుమతీశుం డాది, యైనవారు కాశు కలనఁగ నెగడి
రవనిమీఁద వార లాక్షత్త్రవృద్ధుని, వంశజాతు లగుచు వంశవర్య. 503

న. మఱియు క్షత్త్రవృద్ధునికి †రెండవకొ డుకగు (కుశునికిఁ బ్రీతియును వానికి సంజ యుండును సంజయునికి జయుండును జయునికిఁ గృతుండును గృతునికి హార్యధ్వ నుండును హార్యధ్వనునకు సహదేవుండును సహదేవునికి భీముండును భీమునకు జయత్సేనుండును జయత్సేనునకు సంకృతియు సంకృతికి జయుండును జయునికి క్షత్త్రధర్ముండును బుట్టిరి వీరలు క్షత్త్రవృద్ధాన్వయులు) రంభునికి రభసుండును రభసునికి గంభీరుండును గంభీరునికిఁ గృతుండును గల్గి రాకృతునికి బ్రహ్మకులం

† ఈకుండలీకరణములోనిపాఠము 498-వ వచనమున 'ముగ్గురు సంభవించిరి' అనుటకుఁ బిదప వ్రాతప్రతులం జూపఁబడి.

బు పుట్టె నయ్యనేనునకు శుద్ధుండును శుద్ధునకు శుచియు శుచికి బ్రహ్మసారథి
యైనత్రికకుత్తును జనించి రతనికి శాంతరజుండు పుట్టె నతండు విజ్ఞానవంతుఁడుఁ
గృతకృత్యుండు విరక్తుండు నయ్యె. 504

సీ. రజి యనువానికి గ్రాజేంద్ర యేనూఱు, కొడుకులు గలిగిరి గ్రఘోరబలులు
వేల్పు లెల్లను వచ్చి గ్రవేఁడిన నారజి, దైత్యులఁ బెక్కండ్ర గ్రధరణిఁ గూల్చి
నాకంబు దేవేంద్రగ్రనకు నిచ్చె నిచ్చిన, రజికాళ్లు కెఱఁగి సుగ్రరప్రభుండు
వెండియు నతనికి గ్రవిబుధగేహము నిచ్చి, సంతోషబుద్ధి నగ్రర్చన మొనర్చె

ఆ. నంత నారజి మృతుఁ గ్రడైన నతనిపుత్త్రు, లమరవిభుఁడు తమ్ము గ్రనడిగికొనిన
నీక యింద్రలోక గ్రమేలిరి యూగభా,గములు పుచ్చికొనిరి గ్రగర్వ మంది. 505

క. వేలుపులఱేఁడు గురుచే, వేలిమి వేల్పించి బలిమి గ్రనెలయఁగ నిజదం
భోళిని రజిసుతులను ని,ర్మూలము గావించి నాక గ్రముం గైకొనియెన్. 506

వ. అది యట్లుండె నహుషునకు యతియు యయాతియు సంయాతియు నాయా
తియు వియతియుఁ గృతియు నన నాగ్గురుగొడుకులు దేహికి నింద్రియంబుల
చందంబున సంభవించి రందుఁ బెద్దకొడు కగుయతికి రాజ్యం బిచ్చిన నతండు
విరక్తుం డై. 507

క. రాజ్యంబు పాపమూలము, రాజ్యముతో నొడ లెఱుంగ గ్రరాదు సుమతియుఁ
రాజ్యమునఁ బూజ్య నెఱుఁగఁడు, రాజ్యము గీజ్యమ్ము ముక్తిగ్రతునకు నేలా. 508

వ. అని పలికి నాఁడు రాజ్యంబునకుం బాసి చనియె. 509

క. ఆనహుషుఁడు మఖశతమును, మానుగ నొనరించి యింద్రగ్రమానినిఁ గవయం
బూని మునీంద్రులు మెచ్చిన, యానమ్మునపై నుండి కూలె గ్రసహిష్ణుఁ నేలన్. 510

ఉ. అన్నయుఁ దండ్రియుం జన యగ్రయాతి మహీపతి యై చతుర్దిశల్
ప్రన్ననఁ గావఁ దమ్ములకుఁ గ్ర బాలిడి శుక్రునికూఁతురుఁ సునం
పన్న గుణాభిరామ వృషగ్రపర్వునికూఁతురు నోలి నాండ్రు గా
సన్నయశాలి యై ధరణిగ్రచక్రధురంధరుఁ డయ్యెఁ బేర్మితోన్. 511

వ. అనిన విని పరీక్షిన్న రేంద్రుం డిట్లనియె. 512

—యయాతిచరిత్రము.—

ఆ. పార్థివుఁడు యయాతి గ్రబ్రహ్మర్షి భార్గవు, డల్లుఁ డగుట మామగ్రయగుట యెట్లు
రాజు రాచకూఁతు గ్రరతిసేయఁ దగుఁ గాక, విప్రకన్య నొందగ్రవిహిత మగునె. 513

వ. అనిన శుకుం డిట్లనియె. 514

సీ. దనుజేంద్రకూఁతురు గ్రతరళాక్షి శర్మిష్ఠ, పురమున నొకనాఁడు గ్రప్రాద్రు వోక
వేవుగుబోటులు గ్ర వెంట రా గురుసుత, యగుదేవయానితో గ్రనాట మరగి
పూచినయెలదోఁట గ్రపొంత జొంపము గొన్న, క్రొమ్మావినీడల గ్రకొలఁకుఁ జేరి
యందుఁదమ్ములతేనె గ్రలానిచొక్కుచుమ్రోయు, నళులఝంకృతులకు గ్రనదిరిపడుచు

ఆ. వలువ లూడ్చి కొఱకు కవడిఁ జొచ్చి తమలోనఁ, బెల్లు రేఁగి నీటఁ గ జల్లులాడ
నంది నెక్కి మూళి గనింగుగోచులు పర్వ, శూలి వచ్చెఁ గొండగచూలితోడ.

చ. మలహముఁ జూచి సిగ్గుపడి గ మూనిను లంగను సంభ్రమంబునఁ
వలువలు గట్టుచో ననుజగవల్లభుకూఁతుఁ దేవయానిను
వ్వలువ ధరించి ముంగ తొకి గ వచ్చినఁ జూచి యెఱింగి నా
వలు విది యెట్లు గట్టికొన గ వచ్చును దాసికి నంచుఁ నిట్టుచున్. 516

వ. దేవయాని యి ట్లనియె. 517

శా. ఆలోకేశముఖంబునం గలిగె బాగ్గ్రహ్మణ్యంబు బ్రహ్మంబు నా
మే లై వైదికమార్గముల్ దెలుపుచుఁ గ మి న్నంది యుండుఁ మహా
శీలుర్ భార్గవు లందు శుక్రుఁడు 1సుధీగసేవ్యుండు నే వానికిం
జూలఁ నావలు వెట్లు గట్టితివి రగ్రోజాత వై చేటికా. 518

క. మహిమవతు లై నభూసుర, మహిళలవి త్తమ్ములు పఱగమగువల కగునే
మహిఁ బసిఁడిగొలుసు లిడినఁ, విహితములే కుక్కలకు హగవిర్భగంబుల్.

క. మీతండ్రి మాకు శిష్యుఁడు, మాతండ్రి గురుండు గొంతిగమాత్రిం బైనం
బీతిం గావింపక పరిభూతం జేయుమువె తులువగపోడిమిఁ జెనఁటీ. 520

వ. అని భర్త్సించు చున్న దేవయానిపలుకులు విని కరాళించి మోఁగు చున్నభుజంగి
చందంబున నిట్టూర్పులు నిగిడించి పదవులు 2గొఱకుచు శర్మిష్ఠ యి ట్లనియె.

శా. భిక్షుం డై తమతండ్రి మాజనకునిఁ గ భిక్షించి యుండంగ సం
రక్షింపం దుది నింత యై మఱపుతో గ రాజపసూతాకృతి
న్రక్షోరాజతనూజతో సుగుణతో గ నాతో సమం బాడెడిం
గుక్షిస్ఫోటము గాఁగ దీనిఁ జెలు లీగకూపంబునం ద్రోవరే. 522

వ. అని పలికి. 523

ఆ. బోటిపెండుచేతఁ గ బొదువంగఁ బట్టించి, రాజసమున ద్రైత్యగరాజతనయ
దొడరి దేవయానిఁ గ ద్రోపించె వలు వీక, కుంకి నూతిలోనఁ గ 3గుతిలకొనఁగ.

వ. ఇట్లు సేసి శర్మిష్ఠ వోయినవెనుక యయాతిభూపాలుండు వేటమార్గంబున నడ
విం దిరుగుచు దైవయోగంబున నా దేవయాని యున్ననూయి సేరం జనుదెంచి
యందు. 525

క. బంధువుల నెల్లఁ జీరుచు, 4నంధుజలామగ్నమధ్య గ యై వగచుచు ని
ర్బంధమునఁ జిక్కి పీడా, సింధువున మునింగి యున్న గచేడియఁ గనియెన్. 526

వ. కనుంగొని. 527

—దేవయాని యయాతిని వరించుట.—

శా. సప్తాంభోనిధిమేఖలావృతమహాగసర్వంసహాకన్యకా

---

1 మహా, 2 విఱుచుచు, 3 గుతిలకొనఁగ, 4 నంధుజలామగ్ననగ్న యై.

పాణిగ్రాహ్యస్వరదక్షిణకరప్రాలంబముం జేసి పో
తిష్ఠం జేసె యయాతి గట్టుకొనఁ బైఁ జేలంబు మున్నిచ్చి ప
ర్యాప్తస్వేదజలాంగి నాళిసముదాగ్రయస్వర్గవిభ్రాజిష్ణున్. 528

వ. ఇట్లు నూయి వెడలించిన రాజునకు రాజవదన యిట్లనియె. 529

మ. ననుఁ బాణిగ్రహణం బొనర్చితి కదా నీనాథ ధర్మంబుఁ నీవ దై
వనియోగం బిది తప్ప దప్పురుషతాగ్రహవాక్యంబు సిద్ధంబు సౌ
ఖ్యనివాసుఁ ననుఁ జేరునాఁటది పరుం గాంక్షింపఁ గా నేర్చునే
వనజం బొనెడితేఁటి యన్యకుసుమాగ్రవాసం బపేక్షించునే. 530

వ. అదియునుం గాక. 531

సీ. సుగుణాఢ్య వినుఁ నేను శుక్రునికూఁతురఁ, దేవయానిని దొల్లి దేవమంత్రి
తనయుండు కచుఁడు మాగ్రతండ్రిచేత మృతసం, జీవనిఁ దా సభ్యగ్రసించువేళ
నతనిఁ గామించిన గ్రనతఁ డొల్ల ననవుడు, నతఁడు నేర్చినవిద్య గ్రయడఁగి పోవ
నే శపించిన నాతఁగ్రడెట్లఁగి నాథ ర్మ బ్రాహ్మణుఁడు గా కుండెడుఁ గ్రమని శపించె

తే. నది నిమిత్తంబు నాకు బ్రాహ్మణుఁడు గాఁడు
ప్రాణనాథుఁడ వీ వని గ్రపడఁతి వలుకఁ
దనదుహృదయంబు నెలఁతపైఁ గ్రదగులువడినఁ
దమక మొకయింతయును లేక గ్రతిలఁచి చూచి. 532

మత్తకోకిలము. దైవయోగము గాక విప్రసుగ్రతిఁ వరించునె నామసం
బేవిధంబున నీశ్వరాజ్ఞయు గ్రనిట్టి దంచు వరించె ధా
త్రీవరుండును దేవయానిని గ్రధీరబుద్ధులకుఁ మనో
భావ మొక్కటిగాఁ బ్రమాణమగ్రభావ్యభావ్యపరీక్షకున్. 533

వ. ఇట్లు వరించి యయాతి సనినవెనుక దేవయాని శుక్రునికడకుం జని శర్మిష్ఠ సేసిన
వృత్తాంతం బంతయుం జెప్పి కన్నీరు మున్నీరు గా నగచిన. 534

కి. క్రూరాత్ములమందిరములఁ, జోరోహిత్యంబుకంటె గ్రపాపం బిసఁ
సారముకంటె శిలల్ దిని, యూరక కాపోతవృత్తి గ్రనుండుట యొప్పున్. 535

వ. అని వృషపర్వుకడ నుండుట నిందించుచు శుక్రుం డాకూఁతుం దోడ్కొ-ని
పురంబు వెడలి చను నయ్యసురవల్లభుం డెట్టెంగి శుక్రునివలనం దేవతల గెలువఁ
దలంచి తెరువున కడ్డంబు వచ్చి పాదంబులపైఁ బడి ప్రార్థించి ప్రసన్నుం జేసిన
నాకోపంబు మాని శుక్రుండు శిష్యున కి ట్లనియె. 536

తరలము. చెలులు వేవురుఁ దాను నిసుత గ్రచేటిగై వడి నాసుతం
గొలువఁ బెట్టినఁ దీఱుఁ గోపము గ్రగొల్వఁ బెట్టెడవేని సి
వెలఁదిఁ దోకొని వత్తు నావుడు గ్రవేగ రమ్మని భార్గవిం

---

1 బిది పౌరుషంబునకు నావాక్యంబు.

గొలువఁ బెట్టి సురారివర్యుఁడు గూఁతు నెచ్చెలిపిండుతోన్. 537

మ. చలమిం కేలని తన్నుఁ దండ్రి వనుపఁ గ్రశర్మిష్ఠ సన్నిష్ఠతో
జలజాతాస్యలు సద్వయస్యలు సహస్రంబు న్నజస్రంబుఁ ద
న్నలమఁ దాసి సుదాసి యయ్యెఁ బగ నాఁయఁ [1]భూరికోపానలా
కలితగ్లానికి దేవయానికి మహాగరోద్యమస్థానికిన్. 538

వ. అంత. 539

ఉ. ఆతత మైనవేడ్క దనుజాధిపమంత్రి సురారినందనో
పేతఁ దనూభవం బిలిచి గ్రహించ్లియెనర్చె మహావిభూతికిం
బ్రీతి మహోగ్రజాతికి నగ్రభీతికి సాధువినీతికిఁ సితా
ఖ్యాతికి భిన్నదుష్కలుషకార్యభియోతికి నయ్యయాతికిన్. 540

వ. ఇట్లు యయాతికి దేవయాని నిచ్చి శుక్రుండు శర్మిష్ఠాసంగమంబు సేయకు మని యతని నియమించి పనిచినపిమ్మట దేవయానియు నయ్యయాతివలన యదు తుర్వసు లనుకుమారులం గనియె నొక్కనాఁ డేయి సెఱంగు మాసి దేవయాని వెలుపల నున్నయెడ శర్మిష్ఠ యెడరు వేచి యేకాంతంబున యయాతిగడకుం జని చెఱకు వింటిజోదుపువ్వుటంబులు కోహటించి తనతలంపు సెప్పిన. 541

—శుక్రాచార్యులు యయాతికి శాపం బొసంగుట.—

ఉ. ఆజవరాలిఁ జూచి మన గ్రహింపఁగఁ లేక [2]మనోభవాస్త్ర డై
యాజనభర్త మున్ను కవి గ్రయోడినమాట గలంచి యైనఁ జే
తోజసుఖంబులం దనిపెఁ గ్రోవిఁగి యిచ్చునె డైవయోగముల్
రా జఁట సద్రహస్య మఁట గ్రరాజకుమారిని మాన నేర్చునే. 542

వ. ఇట్లు యయాతివలన శర్మిష్ఠ గర్భం బై క్రమంబున ద్రుహ్యుండు ననువు బూరువు నన మువ్వురుతనయులం గాంచె నంత దేవయాని తద్వృత్తాంతం బంతయు నెఱింగి కోపించి శుక్రుకడకుం జని కోధమూర్ఛిత యై యున్నసమయంబున యయాతి వెంటం జని యిట్లనియె. 543

ఆ. మామ కేల చెప్ప గ్రమా మా సరోజాక్షి, దనుజతనుజఁ బొంది గ్రతప్పు వడితిఁ
గామినయిననన్నుఁ గ్రగరుణింపు పతిమాట, [3]తండ్రికెఱుఁగఁజెప్పఁ గ్రదగవె సతికి. 544

వ. అని పలికి పాదంబుల కెఱఁగిన నయ్యింతి యొడంబడక యుండె నంత నది యెఱిం గి శుక్రుం డిట్లనియె. 545

క. నామాటఁ దోఁచి దానవ, భామను బొందితివి ధరణిగ్రపాలక తగవే
యేమాట యేది రూపము, కామకులకు లోలురులకుఁ గ్రగలవే నిజముల్. 546

వ. అని పలికి నిన్ను వనితాజనహేయం బయినముదిమి వొందెడు మని శపియించిన

---

1 'పీతచేతస్సమాకలితగ్లానికి' వ్రా. ప్ర. 2 తనూభవార్థి యై. 3 తల్లిదండ్రి మోపఁ దగునె అని పాఠాంతరము.

యయాతి యిట్లనియె. 547

క. మామా నాపైఁ గోపము, మామా నిపుత్రియందుఁ గామానవు నాకుం
గామోపభోగవాంఛలు, ప్రేమమున రమించి ముదిమిఁ బిదపం దాల్తున్. 548

వ. అని పలికి యనుజ్ఞ గొని (దేవయానిం దోడ్కొని పురంబునకుం జని) పెద్దకొ
డు కగుయదువుం బిలిచి యయాతి యిట్లనియె. 549

శా. నీతల్లిం గనినట్టినక్రువలనఁ గ్రేఁ డీజరం బొందితిఁ
నాతండ్రి యదునామధేయ సదయా గ్రా వృద్ధతం దాల్పవే
నీతారుణ్యము నాకు నీవె తనివో గ్రనిం డరఁ గొన్నేండ్లు నేఁ
జేతోజాతసుఖంబులం దిరిగెదఁ గ్రశృంగారి నై పుత్రకా. 550

వ. అనిన విని తండ్రికి యదుం డిట్లనియె. 551

శా. కాంతాహేయము బంధునింద్యము దురాగ్రకండూతిమిశ్రంబు హృ
చ్చింతామూలము పీనసాన్వితము ప్రగ్రస్వేదవర్ణాకంపన
శ్రాంతిస్ఫోటకయుక్త మీముదిమి వాంగ్ఛం దాల్చి నానాసుఖో
పాంతం బైనవయోనిధాన మిది యగ్రయ్యా తేర యీ వచ్చునే. 552

వ. అని యదుం డూడఁగబడి కున్న యయాతి దుర్వసుగ్రహ్యులు నడిగిన నీయ
యదువు వలికినట్ల వలికినఁ గడగొట్టుకొమరుం డైనపూరువుఁ గిట్లనియె. 553

ఉ. పన్నవు గాని నీవు కడుఁగ్రబ్రెద్దవు బుద్ధులయందు రమ్ము నా
యన్న మదాజ్ఞ దాఁటవు గ్రకడన్న వినీతుఁడ వైనినీవు నీ
యన్నలు సెప్పినట్లు పరిగ్రహారము సెప్పకు మన్న నాజరఁ
మన్ననఁ దాల్చి నీతరుణిగ్రమం బొనగూర్పుము నాకుఁ బుత్రకా. 554

వ. అనిన విని గుణభక్తిగుణాధారుం డయినపూరుం డిట్లనియె. 555

శా. అయ్యా నన్నిటు వేఁడ నేల భవదీగ్రయాజ్ఞాసముల్లంఘనం
బయ్యెఁడిం బరిహారముఁ గోడువ నేగ్రనన్యాయినే నిజరఁ
నెయ్యం బొప్పఁగఁ దాల్చి నాతరుణతఁ గ్రనీ కిచ్చెదం బంపెనం
గ్రయ్యం బాతెడిపుత్రకుండు క్రిమిసంగ్రకాశుండు గా కుండునే. 556

వ. అదియునుం గాక. 557

క. మునివృత్తి డయ్య నేటికి, జనపాలక సుగతిఁ గోరుగ్రసత్పురుషులకుం
దనకన్నతండ్రి సెప్పిన, పని నేసిన సుగతి గొంగుగ్రపసిఁడియ కాదే. 558

క. పనుపక చేయుదు రధికులు, పనిచిన మధ్యములు వొందుగ్రపఱతురు తండ్రుల్
పని చెప్పి కోరి పనిచిన, ననిశము నూఱాడుపుత్రు గ్రలధములు దండీ. 559

వ. అని పలికి పూరుండు ముదిమి నేకొని తనలేబ్రాయంబు యయాతి కిచ్చె నయ్య
యాతియుం దరుణుం డై. 560

---

1. 'మంబు రయంబున నిమ్ము పుత్రకా' వ్రా. ప్ర.

శా. ఏడుఁ ద్వీపము లేడువాడలు గ సహ్యేలాతలం బెల్లఁ బె
న్వై డై [1]పోఁడి గ నేలుచుం బ్రజల నన్వేషించి రక్షించుచుం
దోడఁ భార్గవి రా మనోజసుఖసంతోషంబులం దేలుచుం
గ్రీడించెఁ నియతేంద్రియుం డగుచు [2]నాకీడాతిరేకంబులన్. 561

క. మర్మంబుల నతిసాధ్వీ,ధర్మంబుల దేవయాని కతనప్రాణేశుఁ
నర్మముల మనోవాక్తను,కర్మంబుల నొండు లేక కడు మెప్పించెన్. 562

శా. ఆకాశంబున మేఘబృందము ఘనం గై సన్న మై దీర్ఘ మై
యేకం బై బహురూప మై యడఁగున గ్లౌదేవుగర్భంబులో
లోకశ్రేణిని జనించుచుఁ మెలఁగుచుఁ గ్రాలోపించు నాదేవు సు
శ్రీకాంతుఁ హరిఁ గూర్చి యాగములు సేసెఁ నాహుషుం డిమ్ములన్. 563

వ. మఱియును. 564

మ. చెలికాండ్రఁ భటులఁ రథమ్ములఁ గరిశ్రేణిం దురంగంబులం
గలలోఁ గన్నధనాళితో సమములం గాఁ జూచుచుఁ భార్యతోఁ
బలువే లేండ్లు మనోజ్ఞలీలహరిప్రవ్యాప్తుఁ డై తేలియుఁ
బలుతృష్ణం గడఁ గాన కింద్రియమహాగ్రబంధంబులఁ సిక్కుఁచున్. 565

వ. ఒక్కదినంబున నాత్మజ్ఞానంబునఁ జేసి కాంతానిమిత్తంబున దనమోసపోవుట
యెఱింగి యయాతి (యతివిషాదంబు నొందిన) దేవయాని కిట్లనియె. 566

—ఓ యయాతి దేవయానికి బస్తోపాఖ్యాన మనెడివ్యాజంబు దెలుపుట.ఓ—

క. మనచారిత్రమువంటిది, వినుఁ మితిహాసంబు గలదు గృద్ధజనములుఁ
[3]మునులును మెత్తురు నివును, మనమున సంగీకరింపు గ మంజులవాణీ. 567

వ. అది యెట్టి దనిన. 568

సీ. అడ మొకఁ డడవిలోఁ గ సహగుము డాఁ గర్మ,ఫలమున నూతిలోఁ గపలికి జాఱి
లోఁగడఁచాఁ గా నాఁకలోకంచి కామి యై, కొమ్మున దరిఁ గొంత గ్గూలఁ దోఁచి
వెడలింప నచ్చాఁగి గ విభునిఁ గాఁగోరిన,నగుఁగాక యని తాను గ నదియుఁ దిరుగ
[4]నెన్నిఁ డనిని దన్ను గ నెంత కామించిన, నన్నిటికిని భర్త గ యై తనర్చి

తే. నాని నేపొద్దు రతులకు గ వశలఁ జేసి, సారిదిఁ గ్రీడించి క్రీడించి గ చొక్కి చొక్కి
కాముఁ డనియెడిదుస్సహాగ్రహముకతనఁ, జిత్త మేమఱి మత్తిల్లి గ చెల్లఁ జిక్కి.

క. వెడవింటివానిచిగురా, కడిదపువేఁటునకు లోఁగి ? యతిమోహితుఁ డై
విడువక సతులం దగిలెడు, జడునకు నెక్కడివి బుద్ధిగచాతుర్యంబుల్. 570

వ. అంత నచ్చాఁగంబు దనపదపం దగిలినచాగినివగాంబులోపలం జూడ నొప్పెడి
చాగియందుఁ దగిలి క్రీడింపం గని నూతిలోపలం బడి వెలువడినచాగి తనపతి

---

1 లోనుగ. 2 'సతీ-ర్తిక విజృంభించుచున్' వ్రా. ప్ర. 3 మును మన్నింతురు. 4 నజకోని యన్నిచ నంతఁ.

వలనినెయ్యంబు లే కుండుటకు విన్న నై తనమనంబున. 571

క. పలికినఁ బలుకులు వలుకఁడు, కలయుఁ నవకాంతఁ జూచి కడుసంచలుఁ డై
నిలిచినచోటఁ నిలువఁడు, నిలు వెల్లను గల్ల కామి కనిజమరి గలఁడే. 572

వ. అని పలికి విడిచి చనిన నయ్యజవల్లభుండు సురతపరతంత్రుం డై మిసిమిసి యను శబ్దంబుసేయుచుఁ దచ్చాగివెంటం జని యొడంబఱుపం జాలకుండె నంత దానికిఁ గర్త యైనశాకాహ్నాణుండు రోషంబున రతిసమర్థంబు గా కుండ నల్లాడు చుండ ఛాగివిభువృషణంబులు ద్రెంచివేసిన నచ్ఛాగంబు గ్రిందఁబడి వేఁడుకొనినఁ బ్రయోజనంబు వొడగని యోగవిదుండు గావున శాకాహ్నా కోత్తముండు గ్రమ్మ ఆ నయ్యజవృషణంబులు సంధించిన. 573

క. వృషణములు మరలఁ గలిగిన, సుషుమ్నుం డై ఛాగివిభుఁడు కసుంకరిం గోడఁ
విషయసుఖంబులఁబొందుచుఁ, దృషతుఁడుగనఁడయ్యెఁబెక్కు కదివసము లయ్యున్. 574

వ. అని యివ్విధంబున యయూతి దేవ యానికి నిజవృత్తాంతంబు గథారూపంబున నెఱింగించి యి ట్లనియె. 575

మ. అబలా నీనిబిడాతిదుర్జయసలక్ష్మీపాంగభల్లంబులం
బ్రబలం బై నమనంబు భగ్నము గ నాకప్రావీణ్యముం గోలుపో
యి బలిష్ఠుం డగుకాముబారిఁ బడి నే కె ట్లోగ్గునే బందిక
ష్టెబడిం బొపపుఁదృష్ణ [1]యిప్పు డకటా కీర్ష్యాకృతిఁ గొప్పడిన్. 576

క. అదలదు ప్రాణము లదలినఁ, గదలదు సర్వాంగకములుఁ గగలుచు నుండఁ
వదలదు బిగువులు వదలినఁ, దుది లే దీతృష్ణ దీనిఁ ద్రుంపఁగ నలయున్.

క. వెయ్యేం డ్లయ్యెను నీతోఁ, గ్రయ్యంబడి యున్నవాఁడఁ గామసుఖములం
గ్రయ్య దొకయించు కైన, న్లయ్యను కొన లిడియెఁ దృష్ణ నవపద్మముఖీ.

క. ముదిసెను దంతావళియును, ముదిసెను శేషములు దనువు ముదిసెఁ గనకుఁ
ముదియనివి రెండు సిక్కెను, బ్రతికెడితీపియును విషయపతిస్పృహయున్.

క. కడ లే దాశాలతకుం, గడఁ జూడఁగ నేరరాదు కడఁ గనిరేనిం
గడుముదమున సంసారము, కడఁ గందురు తత్త్వవిదులు కామలతాళీ. 580

క. మండనహోటకపశు వే, దండాశ్వవధూదుకూలధాన్యమ్ములు పె
క్కుండియు నాశాపాశము, ఖండింపఁగ లేవు మతియుఁ గడమయ చుమ్మీ.

క. కామోపభోగసుఖములు, వేమాఱును బురుషుఁ డనుభవించుచు నున్నం
గామంబు శాంతిఁ బొందునె, ధూమధ్వజుఁ డాజ్యవృష్టిఁ ద్రుంగుడువఱునే.

అ. అక్క తల్లి చెల్లె కాత్మజ యెక్కిన, పాను పెక్కఁ జనదు కపస్మనయన
[2]పరమయోగి నైన కబలిమిని నింద్రియ, గ్రామ మధికపీడఁ గలుగఁ జేయు. 583

---

1 'యక్కటకటా బొందెడిన్. 2 పరమయోగి నైన బతిమాలునింద్రియ, గ్రామ మధిక మడఁచి కట్టరాగు' వ్రా. ప్ర.

క. వెంగలివి త్తయి తిరుగుచుఁ, గంగా ర్థె చెడక ముక్తిఁ గాంక్షించునతం
డంగనలతోడ విడువని, సంగడములు వదల వలయు జలజాతముఖీ. 584

వ. అది గావున నేడుమొదలు తృష్ణాఖండనంబు సేసి నిర్విషయుండ నయి యహంకారంబు విడిచి మృగంబులం గలసి వనంబున సంచరించెదఁ బరబ్రహ్మం బునందుఁ జిత్తంబు సేర్చెద బ్రహ్మనిష్ఠ మనుష్యులకు నాశానివారిణి యగు టంజేసి యే నందుఁ దత్పరుండ నై యాహారనిద్రాదియోగంబులం బరిహరిం చెద నాత్మవిదుం డై సంసారనాశంబులఁ దలంచినవాఁడె విద్వాంసుం డని పలికి పూరునియౌవనం బతని కిచ్చి ముదమి దాను గైకొని విగతలోభుం డై నిజ భుజశక్తిపాలితం బగుభూమండలంబు విభాగించి స్రుహ్యునకుఁ బూర్వభాగంబును యదువునకు దక్షిణభాగంబును దుర్వసునకుఁ బ్రతీచీభాగంబును ననువునకు నుదీచీభాగంబును సంరక్షింపుం డని యిచ్చి వారలసమక్షంబున. 585

క. నాలుగుచెఱఁగులనేలయుఁ, బాలింపుం డనుచు నగ్రభవులను బంచెఁ
భూలోకమేలు మనుచును, బాలాగ్ర్యుఁడారుఁ బూరుఁ బట్టము గట్టెన్. 586

వ. ఇట్లు పూరునికి రాజ్యం బిచ్చి పెక్కువర్ణంబులందు ననుభూతంబు లయిన యింద్రియసుఖంబులు వర్జించి. 587

క. మిక్కిలి సుజ్ఞానంబునఁ, జక్కఁగ [1]దెగ నడిచి వైరిషడ్వర్గంబుఁ
జెక్కలు వచ్చినవిహగము, గ్రక్కున నీడంబు విడుచుకరణి నుదితుఁ డై. 588

క. కారుణికోత్తముఁ డగుహరి, కారుణ్యముకతన నతఁడు భక్తుఁ డై నెలిచెం
గూరము లగువిషయంబుల, నూరక నెలువంగ శక్తుఁ డొక్కఁడుఁ గలఁడే. 589

వ. మఱియు నిర్మూలితసకలసంగుం డై సత్త్వరజస్తమోగుణంబుల దిగనాడి నిర్మలం బయి పరమం బయినవాసుదేవాభిధానబ్రహ్మంబునందు యాయతిభూపాలుండు స్వతస్సిద్ధ యయినభాగవతగతిం జెందె నంత. 590

సీ. ప్రాణేశుఁ డాడినపలుకులు నగవులు, గాఁ జూడ కంతరంగమున నిలిపి
పథికు లై పోవుచుఁ బాసియశాలల, జల్లగా నుండెడిజనులయట్ల
సంసారమునఁ గర్మసంబంధు లై వచ్చి, యాలుబిడ్డలు మగం డనుచుఁ గూడి
యుండుట గాని సంయోగంబు నిత్యంబు, గా దీశమాయాప్రకల్పితంబు

తే. దీని విడుచుట దగ వని హెచ్చువ మెఱసి, నిద్ర సాలించి మేల్కొన్నచెర్వు సాలఁ
గలిగి భార్గవి సర్వసంగములవిడిచి, హరిపరాధీన యై ముక్తికరిగె నధిప.

వ. అని యిట్లు యయాతిచరితంబు సెప్పి భగవంతుండును సర్వభూతనివాసుం డును శాంతుండును వేదమయుండును నైనవాసుదేవునికి నమస్కరించెద ననిశుకుం డి ట్లనియె. 592

క. భారత నీవు జనించిన, పూరునివంశంబునందుఁ బుట్టినవారిం

---

1 దిగవిడిచి,

జారుయశోలంకారుల, ధీరుల వినిపింతు నధికక్రతేజోధనులన్. 593

వ. పూరునకు జనమేజయుండు జనమేజయునకుఁ బ్రాచిన్వాంసుండు నాప్రాచిన్వాంసునకుఁ బ్రవిరోధసమన్యువు నతనికిఁ జారువుఁ బుట్టి రాచారుపునకు సుద్యువు సుద్యువునకు బహుగతుండును బహుగతునకు శర్యాతియు శర్యాతికి సంయాతియు సంయాతికి రౌద్రాశ్వుండును రౌద్రాశ్వునకు ఘృతాచి యను నచ్చరలేమయందు ఋతేపువుఁ గక్షేపువు స్థలేపువుఁ గృతేపువు జలేపువు సన్న తేపువు ధర్మేపువు సత్యేపువు వ్రతేపువు వనేపువు ననువారు జగదాత్మభూతుండై సప్రాణునకు నింద్రియంబులచందంబునఁ బదుగురు గొడుకులు జన్మించి రందు ఋతేపువునకు సంతిసారుండును నంతిసారునకు సుమతియు ధ్రువుండు నప్రతిరథుండు నన మువ్వురు పుట్టి రందు నప్రతిరథునికిఁ గణ్వుండును గణ్వునికి మేధాతిథియు నతనికి బ్రస్కండుండు మొద లగుబ్రాహ్మణజాతులును జన్మించి రాసుమతికి రైభ్యుండు వుట్టె రైభ్యునకు దుష్యంతుండు వుట్టె. 594

క. పారావారపరీతో, దారధరాభారదక్షదక్షిణహస్త
శ్రీ రాజిల్లఁగ నొకనాఁ, డూరాజేంద్రుండు వేటయందభిరతుఁడై. 595

క. గండకకంఠీరవభే, రుండశశవ్యాళకోలగోహిషరురువే
దండవ్యాఘ్రమృగాదన, చండశరభశల్యభల్లచమరాటవులన్. 596

క. చప్పుడు సేయుచు మృగముల, గొప్పుచు నీరములయందు క్రోయుచు వలలం
ద్రిప్పుకొని పడఁగఁ జోపుచుఁ, దప్పక ప్రేయుచును వేటతమకం బొప్పన్.

క. మృగయూథంబులవెంటను, మృగలాంఛనసన్నిభుండు మృగయూతురుఁ డైై
మృగయులుగొందఱుగొలువఁగ, మృగరాజపరాక్రమంబుతోమెఱయుచు వచ్చెన్.

వ. ఇట్లు వచ్చి వచ్చి యై వయోగంబునఁ గణ్వమహామునితపోవనంబు సేరం జని.

సీ. ఊరుతరశాంతాహితయుగళంబులకుఁ బించ,ములవిసరెడికేకిముఖ్యములను
[1]గరిణులొల్లనికుంభికలభంబులకుమేఁత,లిడుచు ముద్దాడుమృగేంద్రములను
ఘనమృగాదనములు గాపుగా లేళ్లతో, రతులు సాగించుసారంగములను
ననుపుగా హోమధేనువులకరంబులు, దువ్వుచు నాడుశార్ఙ్గములను

తే. దారి కలహించు[2]నందురుగడపతులకు, మైత్రి లంకించుమార్జాలమల్లములను
మతిని జాతివైరంబులు మానియిట్లు,గలసిక్రీడించుమృగములఁగాంచెనతఁడు.

క. ఇట్లెఱుఁగునమృగజాతుల, పొత్తులు నే మెఱుఁగ మనుచు భూవల్లభుఁడుం
జిత్తములోపల నామని,సత్తమునద్వాత్తమునకు సంతసపడుచున్. 601

క. వాల్లకవిసరసహకారసీ, కల్లోలోత్ఫుల్లయూథికాగిరిమల్లీ
మల్లీమరువకకురవక, సల్లలితానిలమువలన సంతుష్టుం డై. 602

వ. దుష్యంతుండు వచ్చునవసరంబున. 603

---

1 'గరుణతో మదయుక్తకలభం' అ. ప్ర. 2 మూషిక.

క. ఇం దిందిరాతిసుందరి, యిందిందిరచికుర యున్న గ్రీదిందిందశుభం
బిం దిందువంశ యనుక్రియ, నిందీవరవీథి నెసగ నిందిందిరముల్. 604

క. మాకందగ్రసనిశరములు, మాకందము లగుటఁజేసి గ్రమాకందంబుల్
మా కందము లనుకైవడి, మాకందాగ్రములఁ బికసగ్రమాజము లులిసెన్. 605

వ. అంత. 606

క. ఇం దున్నకణ్వమునికిని, వందన మొసరించి తిరిగి గ్రవచ్చెద ననుచుం
బొందుగ [1]ననుచరులను దా, నందఱ నందంద నిలిపి గ్రయటఁ జని చ్రెలాలన్.

శా. ఆకణ్వాశ్రమమందు నీరజనివాగ్రసాంతప్రదేశంబునఁ
మాకందంబులనీడఁ గల్పలతికాగ్రమధ్యంబునఁ మందార
భూకాండాంచితశాలలోఁ గుసుమసంగ్రపన్నస్థలిం జూచె నా
భూకాంతుండు శకుంతలఁ [2]నవనవగ్రభూపర్యటత్కుంతలన్. 608

క. దట్టపుఁదుఱుమును మీఁదికి, మిట్టించినచన్నుఁగవయు గ్రమిఱుమిఱుచూడ్కుల్
నట్టఁడునడుముఁ దేనియ, లుట్టెడుమోవియును మనము గ్రనూరింపంగన్. 609

వ. అంత నారాజకుమారుం డలఁటమ్మలవిలుకానివెడవింట ఘణఘణాయమానలయి చ్రెలాయుఘంటలకుం బంటించి తనమనంబున. 610

శా. వన్యాహారములఁ జతేంద్రియతి నాగ్రవాసించునాకణ్వుఁ డీ
కన్యారత్నము నేగతిం గనియెడిం గ్రగా దీకురంగాక్షి రా
జన్యాపత్యము గాఁగ నోపు సభిలాగ్రషం బయ్యెఁ గా దేని నే
యన్యాయక్రియలందుఁ బౌరవుల కి గ్రట్లాశించునే చిత్తముల్. 611

క. అడిగిన నృపసుతఁ గా నని, నోడివెడినొ కదే మనంబు గ్రనొవ్వ నని విభుం
డడుమరాజవదన నడుగఁగఁ, [3]దడుమునఁ బడికొంతప్రొద్దు గ్రదడఁబడఁ జొచ్చెన్.

వ. మఱియు నెట్టకేలకుఁ గనచి త్తసంచారంబు సత్యంబు గాఁ దలంచి యి ట్లనియె.

క. భూపాలకకన్యక వని, నిపయిఁ బ త్తెంబు నాకు గ్రనివా రేరీ
నిపే రెవ్వను నిర్జన, భూపర్యటనంబు దగవె గ్రపూర్ణేందుముఖీ. 614

వ. అని పలుకు చున్నరాజకుమారునివదనచంద్రికారసంబు నేత్రచకోరంబులవలనం
ద్రావుచు నయ్యువిద విభ్రాంత యయి యున్నసమయంబున. 615

క. కంరేకాలునిచేతం, గుంరిత్తుఁ డగు చెట్లు మరుఁడు గ్రకుసుమా స్త్రంబుల్
లుంరించి గుణనినాదము, రంర మ్మన బాల నేసె గ్రరవరవ గదురన్. 616

వ. ఇట్లు వలరాజువాఁడిక్రొవ్విరిగోలవేఁడిమిఁ దాలిమిపోఁడిమి సెడి యావాలుఁ
గంటి యి ట్లనియె. 617

మ. అనివార్యప్రభ మున్న మేనకయు విగ్రశ్వామిత్రభూభ ర్తయుం
గని ర మేనక డించి పోయె నడవిం గ్రగణ్యుండు న న్నింతగా

---

1 'నన్నల మాన్యల' వ్రా. ప్ర. 2 'నవనటమ్భపర్యటత్కుంతలఁ' అ. ప్ర. 3 దడుమున యొక.

మనిచెఁ సర్వము నామునీంద్రుఁ డెఱుఁగుఁ గృమద్భాగధేయంబునఁ
నినుఁ గంటిం బిదపం గృతార్థ నగుదుఁ గృనేఁ జీవనాంతంబునన్. 618
క. నీవారము ప్రజ లేమును, నీవారము పూజ గొనుము గృనిలువుము నీవుఁ
నీవారును మాయింటను, నీవారాన్నంబు 1గొనుఁడు గృనేఁడు నరేంద్రా. 619
న. అని పలికిన దుష్యంతుండు మెచ్చి మచ్చెకంటియిచ్చు మెఱుంగి యిట్లనియె.
ఆ. రాజతనయ వగుదు గృరాజీవదళనేత్ర, మాట నిజము లోనిగృమాటు లేదు
తనకు సదృశుఁ డయినగృతరుణునిఁ గైకొంట, రాజసుతకుఁ దగవు గృరాజవదన. 622
వ. అని మఱియుఁ దియ్యని నెయ్యంపుఁబలుకులనలసి నయ్యువిద నియ్యకొలిపి. 622
క. బంధురయశుఁడు జగన్నుత, సంధుఁడు దుష్యంతుఁ డుచితగృసమయజ్ఞుం డై
గంధగజగమన నప్పుడు, గాంధర్వవిధిఁ వరించె గృగహనాంతమునన్. 623

—••భరతునిచరితము.••—

వ. ఇవ్విధంబున నమోఘవీర్యుం డగునారాచపట్టి గపసిరాచూలికిఁ జూలు నెక్కొలిపి మఱునాఁడు తనవీటికిం జనియె న ట్లంతియుం గొంతకాలంబునకుఁ గొడుకుం గనినఁ గణ్వమునీంద్రుం డారాచపట్టికి జాతకర్మాదిమంగళాచారంబు లొనరించి నామధేయకుండును దినదినంబునకు బాలచంద్రుండునుంబోలె నెదుగుచు. 624
క. కుంఠితుఁడు గాక నాఁ డు, త్కంఠం దనపిన్ననాఁడె గృకణ్వసనచర
త్కంఠీరనముఖ్యంబుల, 2కంఠములం బట్టి యడుచుఁ గృగట్టుఁ విడుచున్. 625
వ. అంత నాకణ్వమునీంద్రుండు బాలకుఁ జూచి శకుంతల కిట్లనియె. 626
ఉ. పట్టపురాజు నీమగఁడు గృపాపఁడు సంతకు నెక్కుఁ డన్నిటం
బట్టపుదేవి వై గఱువగృభాగున నుండిక పాఱువారితో
4గట్టువనంబులో నవయఁ గృగాఁ బని లే దిటఁ గర్ణి పోఁ గదే
పుట్టినయిండ్ల మానినులు గృపోరచి గా ననిశంబు నుందురే. 627
వ. అని పలికిన. 628
క. ఆపిన్నవాని నతుల, వ్యాపారు నుదారు వైష్ణవాంశోద్భవునిం
జూపెద నంచు శకుంతల, భూపాలునికడకు వచ్చెఁ గృబుత్రునిఁ గొనుచున్. 629
వ. వచ్చిదుష్యంతుం డున్నసభామండపంబునకుం జని నిలిచి యున్నయెడ. 630
మ. వలకేల న్నురుచక్రరేఖయుఁ బదగృద్వంద్వంబునం బద్మరే
ఖలు నో ప్పారఁగ విందు వచ్చినరమాగృకాంతుండు నాఁ గాంతి న
గ్గల మై యున్నకుమారు మారసదృశాగృకారున్ విలోకించి తాఁ
బలుకం డయ్యె విభుం డెఱింగి సతి విగృభ్రాంతాత్మ యై వందురన్. 631
వ. ఆసమయంబున. 632

1. గుడువు. 2 వెంటారించుం గలంచు విడుచుం గట్టున్. 3 భావన. 4 టట్టు వనంబులందు నభయం బని,

మ. అడె నివల్లభ వాఁడు నీసుతుఁడు భాగ్యార్యాపుత్రులం బాత్రుల్
వదలం గా దలనాఁటికిఁ గ్వనికాగ్ర్వై నాహికారంభముల్
మది నూహింపు శకుంతలావచనముల్ గ్ర మాన్యంబు లౌ భూవరేం
ద్ర దయం జేకొను మంచు మోఁకిసెను వియగ్ద్వాణీవధూగీతముల్. 633

వ. ఇట్లశరీరవాణి సర్వభూతంబులకుఁ దేటపడ భరింపు మని పలికిన నాకుమారుండు భరతుం డయ్యె నంత నారాజు రాజవదన నంగీకరించి తనూభవుం జేకొని కొంత కాలంబు రాజ్యంబు సేసి పరలోకంబునకుం జనియెఁ దదనంతరంబ. 634

క. రెండవహరిక్రియ ధరణీ, మండలభారంబు నిజసగ్మంచితబాహా
దండమున నిలిపి తనకును, భండనమున నెదురు లేక గ్ర భరతుం డొప్పెన్.635

వ. మఱియు నాదౌష్యంతి యమునాతటంబున దీర్ఘతపుండు పురోహితుండు గా డెబ్బదియెనిమిదియును గంగాతీరంబున నేబదేనుం గా నిట్లు నూటముప్పది మూఁ డశ్వమేధయాగంబులు సదక్షిణంబులు గా నొనర్చి దేవేంద్రవిభవంబున నతిశయించి పదుమూఁడువేలు నెనుబదినాలుగింటికదుపుసేరు ద్వంద్వం బనం బరఁగు నట్టివేయిద్వంద్వంబులపాఁడిమొదవులఁ గ్రేపులతోడ నలం కారసహితతలం జేసి వేవురు బ్రాహ్మణుల కిచ్చి మష్కారతీర్థకులంబుఁ విప్ర ముఖ్యులకుఁ బుణ్యదినంబునఁ గనకభూషణశోభితంబు లయి ధవళదంతిబులు గలనల్లనివేనుంగులం బదునాలుగులక్షల నొసఁగె దిగ్విజయకాలంబున శకశ బరబర్బరకషికిరాతకహూణమ్లేచ్ఛదేశంబులరాజులఁ బీఁచం బడంచి రసాతలం బున రాక్షసకారాగృహంబులం దున్న వేల్పులగరితలం బెక్కండ్ర విడిపించి తెచ్చి వారలవల్లభులం గూర్చెఁ ద్రిపురదానవుల జయించి నిర్జరుల నిజమందిరంబుల నునిచె నతనిరాజ్యంబున గగనధరణీతలంబులు ప్రజలు గోరినకోరిక లిచ్చు చుం డె నివ్విధంబున. 636

ఆ. సత్యచరితమందుఁ గ్ర జలమంగు బలమందు, భాగ్యమందు లోకగ్రపతులకంటె
నెక్కు డైనపేర్మి గ్ర నిరువదిదేఁడువే, లేండ్లు ధరణి భరతుఁ గ్ర డేలె నధిప. 637

క. అర్థపతికంటెఁ గలిమిఁ గృ, తార్థుం డైయతులశౌర్య గ్ర మలవడియు నతం
డర్థములను ప్రాణములను, వ్యర్థము లని తలఁచి శాంతుఁ గ్ర డయ్యె నరేంద్రా.

క. భరతునిభార్యలు మువ్వురు, వరుసం బుత్రకులఁ గాంచి గ్ర వల్లభులోడఁ
సరి గా రని తోఁ్రోడను, శిరములు దును మాడి రాత్మగ్రశిశువుల నధిపా. 639

వ. ఇట్లు విదర్భరాజపుత్రికలు శిశువులం జంపిన భరతుం డపుత్రకుం డై మరుత్స్తో మం బను యాగంబు పుత్రార్థి యై చేసి దేవతల మెచ్చించె నయ్యవసరంబున.

సీ. అన్నయిల్లాలిఁ జూగలాలిని మమతాఖ్యఁ, జూచి బృహస్పతి గ్రసురతమునకుఁ
దొరఁకొని పై పడ్డఁ గ్ర దొల్లి గర్భంబున, నున్న బాలుఁడు భయం గ్ర బొదవి వలదు
తగ దని మొఱసేయఁ గ్ర దమకంబుతో వాని, నంధుండ వగు మన్న గ్రనలిగి వాఁడు

యోనిలోపలివీర్య గ్ముఱలఁ దన్నిన నేలఁ, బడి బిడ్డఁ డై యున్నఁ గ్ భాయలేక
ఆ. నితనిఁ బెంపుకొడుకు గ్ లిగువురు జన్మించి, రనుచు వెలయఁజేయు గ్ మనిన మమతఁ
బెంపఁజాల నీవ గ్ పెంపు భరింపు మీ, ద్వాజు ననుచుఁ జనియె గ్ దాని విడిచి.
వ. ఇట్లు చఫ్యునిభార్య యగుమమతయు బృహస్పతియు శిశువుం గని ద్వాజుఁ డైన వీని నీవ నీవ భరింపు మని వదినెమఱఁదులు దమలో నొండొరువులం బలికినకారణంబున వాఁడు భరద్వాజుం డయ్యె గర్భస్థుం డయినవాఁడు బృహస్పతి శాపంబున దీర్ఘతముం డయ్యెనంత నాబృహస్పతియు మమతయు (నుదయించిన)వాని విడిచి నిజేచ్ఛం జనిన మరుత్తులు వానిం బోషించి పుత్రార్థి యయినభరతున కిచ్చి రతండు వానిం జేకొనియె వితథం బయినభరతవంశంబునకు నాభరద్వాజుండు వంశకర్త యగుటఁజేసి వితథుం డనం బరఁగె నావితథునికి మన్యువు మన్యువునకు బృహత్క్షత్ర జయ మహావీర్య నర గర్గ లనువా రేగురు సంభవించి రందు నరునికి సంకృతి సంకృతికి గురుండు రంతిదేవుం డన నిరువురు జన్మించి రందు. 642

రంతిదేవుని చరిత్రము.

సీ. రాజవంశోత్తమ గ్ రంతిదేవునికీర్తి, [1]నేల చెప్పఁగ వినుఁ గ్ మింకు నందు
నారాజు దనసంచిగ్తార్థంబు లన్నియు, నెడపక దీనుల గ్ కిచ్చి యిచ్చి
సకుటుంబుఁ డై ధైర్యగ్సంయుతుం డై పేద, యై కూడు నీరు లే గ్ కధమవృత్తి
నెండేని నలువది గ్ యెనిమిదినము ల్, చరియించి నొకదినగ్సంబు రేపు
ఆ. నెయ్యి పాయసంబు గ్ నీరును గలిగిన, బహుకుటుంబభార గ్భయముతోడ
నలసి నీరువట్టు గ్ నాకలియును మిక్కి, లొగవఁ జూచి కుడువ గ్ నుత్సహించె.
వ. అయ్యవసరంబున. 644
సీ. అతిథిభూసురుఁ డొక్కఁ గ్ డాహార మడిగినఁ, గడపక ప్రియముతో గ్ గారవించి
హరిసమర్పణ మంచు గ్ నన్నంబుఁ గొ సగ, మిచ్చిన భుజియించి గ్ నేఁగె నాతఁ
డంతలో నొకశూద్రుఁ గ్ డశనార్థి యై వచ్చి, పొడసూప లే గ్ నఁ గ్ బోక తనకు
నున్నయన్నములోన గ్ నొకభాగ మిచ్చిన, సంతుష్టుఁ డై వాఁడు గ్ సనిన వెనుక
ఆ. కుక్కగమియుఁ దాను గ్ నొక్కఁ డే తేర నా,యన్న శేష మిచ్చి గ్ సన్నయంబు
లాడి మ్రొక్కి పంప గ్ నోడక చండాలుఁ, డొక్కఁ డరుగుదెంచి గ్ చక్క నిలిచి.
వ. రాజున కిట్లనియె. 646
క. హీనుఁడఁ జండాలుండను, మానవకులనాథ దప్పి గ్ మానదు నవలం
బో నేర నీకుఁ జిక్కి న, పానీయము నాకుఁ బోసి గ్ బ్రతికింపఁగ దే. 647
వ. అనిన వానిదీనాలాపంబులకుఁ గరుణించి రా జిట్లనియె. 648
ఉ. అన్నము లేదు కొన్నిమధుగ్రాంబువు లున్నవి త్రావు మన్న [2]రా

1 'యెల్లమిఁ జెప్పఁగఁబడు నిందు నందు' వ్రా. ప్ర. 2. 'ర మ్మన్న' అ. ప్ర.

వన్న శరీరధారులకు గ్రనాపద వచ్చిన వారియాపదల్
గ్రన్నన మాన్చి వారికి సుగ్రఖంబులు సేయుటకన్న నొండుమే
లున్నదె నాకు దిక్కు పురుగ్రషో త్తముఁ డొక్కఁడ చుమ్మి పుల్కసా. 649

వ. అని పలికి. 650

మ. బలవంతం బగునీరువట్టున నిజగ్రప్రాణాంత మై యున్నచో
నలయం డేమియు వీనిహృజ్జ్వరము నాగ్రయాసంబు ఖేదంబు నా
జలదానంబున నేఁడు మాను ననుచుఁ గ్రసర్వేశ్వరాధీనుఁ డై
జలముం బోసెను రంతిదేవుఁడు దయం గ్రజండాలపాత్రంబునన్. 651

వ. తదనంతరంబ బ్రహ్మాదిదేవతలు సంతోషించి రంతిదేవునికి మేలు సేయం దలం
చి నిజాకారంబులతో ముంగట నిలువంబడి యూరాజ్ఞధైర్యపరీక్షార్థంబు దమ
చేసినవృషలాదిరూప యగువిష్ణుమాయ నెఱింగించిన నాసరేంద్రుం డందఱకు
నమస్కరించి. 652

క. వారల నేమియు వడుగక, నారాయణభక్తి దనమగ్రనంబున వెలుఁగఁ
ధీరుం డతఁడు మాయా, పారజ్ఞుం డగుచుఁ బరమగ్రపదమునఁ బొందెన్. 653

క. ఆరాజర్షిని గొలిచిన, వా రెల్లఁ దనీయయోగగ్రవైభవమున శ్రీ
నారాయణచింతను లై, చేరిరి యోగీశు లగుచు గ్రసిద్ధపదంబున్. 654

వ. ఇట్లు రంతిదేవుండు విజ్ఞానగర్భిణి యగుభక్తివలనఁ బరమపదంబునకుం జనియె
నంత గర్గునకు శిని జన్మించె శినికి గార్గ్యుండు గలిగె నాతనినుండి బ్రాహ్మణ
కులం బయ్యె మహావీర్యునికి సురథుయుండును సురథుయునకుఁ ద్రయ్యారుణి
యుఁ గవియుఁ బుష్కరారుణియు ననుమువ్వురు సంభవించిరి వారును బ్రా
హ్మణు లయి చనిరి బ్రహ్మక్షత్త్రునికి సుహోత్రుండు సుహోత్రునకు హస్తి
యు జనించి రాహస్తి దనపేర హస్తినాపురంబు నిర్మించె నాహస్తికి నజమీ
ఢుండును ద్విమీఢుండును బుగుమీఢుండును నన ముమ్మువ్వురు జనియించి రం దజ
మీఢునివంశంబునం బ్రియమేధాదులు గొందఱు పుట్టి బ్రాహ్మణు లయి చని
రయ్యజమీఢునికి బృహదిషువు నతనిపుత్రుండు బృహద్ధనువు నతనికి బృహ
త్కాయుండు నతనికి జయద్రథుండు నతనికి విశ్వజిత్తు విశ్వజిత్తునకు సేనజిత్తు
సేనజిత్తునకు రుచిరాశ్వుండు దృఢహనువుఁ గాశ్యుండు వత్సుండు నన నలుగు
రు జనించి రందు రుచిరాశ్వునకుఁ బ్రాజ్ఞుండు నతనికిఁ బృథుసేనుండును బృ
థుసేనునికిఁ బారుండును వానికి నీపుండును నీపునికి నూర్వురు గొడుకులును
బుట్టిరి మఱియును. 655

ఆ. శుకునికూఁతు రై నగ్రసుందరి సత్కృతిఁ, బొంది వేడ్క నీపగ్రభూవిభుండు
విమలయోగవిత్తు గ్రవిజ్ఞానదీపితో, దారచిత్తు బ్రహ్మగ్రదత్తుఁ గనియె. 656

వ. ఆబ్రహ్మదత్తుండు జైగిషవ్యోపదేశంబున యోగతంత్రంబునంజేసి[1]గోదేవి యను భార్యవలన విష్వక్సేనుం డనుకుమారునిం గనియె విష్వక్సేనునకు నుదక్సేనుం డు నుదక్సేనునకు భల్లాదుండు వీరలు భార్హాదిషవు లనురాజు లైరి ద్విమీఢు నకు యవమీనరుండు యవమీనరునికిఁ గృతిమంతుండు గృతిమంతునికి సత్యధృతి సత్యధృతికి దృఢనేమి దృఢనేమికి సుపార్శ్వకృత్తు సుపార్శ్వకృత్తునకు సుపా ర్శ్వుండు సుపార్శ్వునకు సుమతి సుమతికి సన్నతిమంతుండు సన్నతిమంతునికొ డుకు కృతి యనువాఁడు హిరణ్యనాభునివలన యోగమార్గం బెఱింగి శోకమో హంబులు విడిచి తూర్పుదేశంబున సామసంహిత పరియించె నతనికి నుగ్రాయుధుం డు నుగ్రాయుధునకు క్షేమ్యుండు క్షేమ్యునకు సువీరుండు సువీరునకుఁ బురంజ యుండు పురంజయునకు బహురథుండు జన్మించిరి హ స్తికొడుకు పురుమీఢుని కి సంతతిలే దయ్యె నయ్యజమీఢునికి నళిని యనుభార్యయందు నీలుండు నీలు నికి శాంతియు శాంతికి సుశాంతియు సుశాంతికిఁ బురుజుండుఁ బురుజునిక ను ర్కుండు నర్కునికి భర్మ్యశ్వుండు భర్మ్యశ్వునకు ముద్గల యవీనర బృహదిషు కాంపిల్య సృంజయు లనువా రేవురుం బుట్టిరి. 657

క. మించినభర్మ్యశ్వుఁడు సుతి, పంచకమును జూచి విషయపంచకమును వ ర్జించితిఁ దల మని పల్కినఁ, గాంచాలురు నాఁగ సుతులు పరిగరి ధరణిన్.

వ. అంత ముద్గలునినుండి బ్రాహ్మణకులం బై ముద్గలగోత్రంబు నానెగడె భర్మ్యశ్వపుత్రుం డైనయామ్ముద్గలునిక దివోదాసుండు సహల్య యనుకన్యకయునుం బుట్టి రహల్యయందు గౌతమునికి శతానందుండు పుట్టె శతానందునిక ధను ర్వేదవిశారదుం డయినసత్యధృతి పుట్టె నతం డొకనాఁడు వనంబున నూర్వశిం గనిన సతనికి రేతఃపాతం బై తన్వీర్యంబు శర స్తంబంబునం బడి మిథునం బయ్యె నాసమయంబున. 659

క. చపలరతి శంతనుం డను, నృపవరుఁ డడవికిని వేఁటకేఁగినమునఁ జనుచుం
గృపతోశిశుయుగముంగని, కృపయుఁగృపుండనుచుఁ దెచ్చెఁగృహమునఁబెంచెన్.

వ. ఆకృపి ద్రోణునకు భార్య యయ్యె దివోదాసునకు మిత్రాయువు మిత్రాయువు నకుఁ జ్యవనుఁడుఁ జ్యవనునకు సుదాసుండు సుదాసునకు సహదేవుండు సహదేవు నకు సోమకుండు సోమకునకు సుజన్మకృత్తు సుజన్మకృత్తునకు నూర్వరుగొడుకు లుం గలిగిరి వారిలో జంతు వనువాఁడు జ్యేష్ఠుండు కడచూలు పృషతుండు పృ షతునకు ద్రుపదుండు ద్రుపదునకు ధృష్టద్యుమ్నాదు లయినకొడుకులును గాఁపది యనుకూఁతుఁగుఁ గలిగిరి ధృష్టద్యుమ్ననకు ధృష్ట కేతువు పుట్టె నీరలు పాంచాలరాజు లని యెఱుంగుము మఱియు నయ్యజమీఢునికొడుకు ఋక్షుండు ఋక్షునకు సంవరణుం డుసంవరణుండు తపతి యనియెడిసూర్యకన్యయందుఁ

1 సరస్వతివలన.

గురువుం గనియె నాకురువుపేరం గురుక్షేత్రం బయ్యె నాకురువునకుఁ బరీక్షిత్తు సుధనువు జహ్నువు నిషధుండు ననువారు నలువురు వుట్టి రందుఁ బరీక్షిత్తు కొడుకులు లేక చనియె సుధనువునకు సుహోత్రుం డతనికిఁ జ్యవనుండు చ్యవనునకుఁ గృతి గృతికి వసువు వసువునకు బృహద్రథకుసుంభమత్స్యప్రత్యగ్ర చేదిపాదులు వుట్టి రందు బృహద్రథునకుఁ గుశాగ్రుండు గుశాగ్రునికి ఋషభుండు ఋషభునికి సత్యహితుండు సత్యహితునికిఁ బుష్పవంతుండు పుష్పవంతునకు జహ్ను వనువాఁడు మఱియును. 661

సీ. ఆబృహద్రథునకు ఁ గనన్యభార్యాగర్భ, మున రెండు తనుఖండఁములు జనించెఁ
దునుకలు గని తల్లి ఁ తొలఁగంగ వైచిన, సంధించె నొకటిగా ఁజర యనంగ
నొకడైత్యకాంత వాఁ ఁడొప్పె జరాసంధుఁ, డన గిరివ్రజపుర ఁ మాతఁ డేలె
నతనికి సహదేవుఁ ఁడతనికి సోమాపి, తనయుఁ డాతనికి శ్రుత శ్రవుండు

తే. జహ్నుపుత్రుండు సురథుండు ఁ జనవరేణ్య, యతనికొడుకు విదూరథుఁ ఁడతనిపట్టి
సార్వభౌముఁడు నానికి ఁసంభవుండు, విను జయత్సేనుఁ డనువాఁడు ఁవిమలకీ ర్తి.

వ. ఆజయత్సేనునిక రిధకుండు రిధికునకు నయుతాయువు నయుతాయువుకుఁ గ్రోధనుండుఁ గ్రోధనున దేవాతిథియు దేవాతిథికి ఋక్షుండు ఋక్షునికి భీమసేనుండు వానికిఁ బ్రతీపుండుఁ బ్రతీపునకు దేవాపి శంతను బాహ్లీకు లన మువ్వురు గొడుకులు పుట్టి రంది. 663

సీ. దేవాపి రాజ్యంబు ఁ దీర్ప నొల్లక వనం, బున కేఁగె దమ్ముండు ఁ పూర్వజన్మ
మందు మహోభిషుఁ ఁడనియెడునాఁడు శం,తనుఁ డయ్యె వాఁడె యీఁథాత్రి నెల్ల
నేలుచుఁ గరముల ఁ నేవృద్ధ ముట్టిన, నా ఁడెల్ల నిండుజఁవ్వనము నొందు
నతఁడు శాంతిస్వాప్తు ఁ డై యున్న దానఁ బం, డ్రెండేండ్లు వజ్ర వర్షింప కున్న

ఆ. వృష్టి లేనిచోట్ల ఁ విపుల్రి నడిగిన, నన్న యుండఁ దమ్ము ఁ డగ్నిహోత్ర
దారసంగ్రహంబు ఁ దాల్చినఁ బగివే త్త,యంచు గాన నీవ ఁ యతిఁడవైతి.664

వ. అది కారణంబు గా నన్న యుండఁ దమ్ముండు రాజ్యార్హుండు గాఁడు నీపు పరివేత్తవు మీయన్నకు రాజ్యం బిచ్చిన సనావృష్టిదోషంబు సెడు నని బ్రాహ్మణులు వల్కిన శంతనుండు వనంబునకుం జని దేవాపికిఁ బ్రియంబు సెప్పి రాజ్యంబు సేకో మ్మని పల్కె నంతకు మున్న [1]వానితండ్రి దేవాపిని రాజ్యంబున కర్హుం జేయం దలంచి విపుల్రిం బిలిచిన నావిపుల్రిలు పాషండమతవాక్యంబులు దేవాపికి నుపదేశించిన దేవాపి వేదంబుల నిందించిన పాషండుండును దేవదూషకుండును నయ్యెఁ గావున దేవాపికి రాజ్యంబు లే దని బ్రాహ్మణులు సెప్పిన శంతనుండు మగిడి వచ్చి రాజ్యంబుఁ జేకొనియె నంత వర్ష ంబును గురిసె నివ్విధంబున. 665

క. దేవాపి కలాపపురం, బావాసము గాఁగ యోగి ఁ డై యున్నాఁ డు

---

1 వానిమంత్రి దేవాపిని బాషండునిం జేసి.

ర్వీవర కలి నష్టం బగు, జైవాతృకకులము మీఁద నసంస్థాపించున్. 666

వ. బాహ్లీకుం డనువానికి సోమదత్తుండు పుట్టె సోమదత్తునకు భూరియు భూరిశ్ర
వసుఁడును శలుండు ననువారు మువ్వురు పుట్టిరి. 667

క. భాతిగ శంతనునకు గం, గాతటినికి వైష్ణవాగ్ర్యగణ్యుఁడు ఘోరా
రాతినయనీలోత్పల, భీతికర శ్మశ్రుఁ డైనభీష్ముఁడు పుట్టెన్. 668

ఆ. పరశురాముతోడఁ బ్రతిఘటించి జయింప, నన్యు నొకని నెఱుఁగ నమతనిఁ దక్క
వీరయూథపతి విశ్వేకధర్మజ్ఞుండు, వేల్పు చేటిపట్టి విమలయశుఁడు. 669

వ. ఆశంతనునకు దాశకన్యక (యైనసత్యవతి)యందుఁ జిత్రాంగదవిచిత్రవీర్యులు వుట్టి
రందుఁ జిత్రాంగదుండు గంధర్వులచే నిహతుం డయ్యె మఱియును. 670

ఉ. సత్యవతీవధూటి మును శంతనుపెండ్లము గానినాఁడు సాం
గత్యమునం బరాశరుఁడు గర్భము సేసిన బాదరాయణుం
డత్యుదితుండు శ్రీహరికళాంశజుఁ డై [1]ప్రభవించె నిత్యముల్
సత్యము లైనవేదముల సాంగములన్ విభజింప దక్షుఁ డై. 671

ఆ. బాదరాయణుండు భగవంతుఁ డనఘుండు, పరమగుహ్యమైనభాగవతము
నందనుండ నయినానాకుఁ జెప్పెను శిష్యజనుల మొఱఁగి యేను బదువుకొంటి.

వ. ఆవిచిత్రవీర్యునికిఁ గాశిరాజుకూఁతుల నంబికాంబాలికల భీష్ముండు బలాత్కా రం
బునఁ దెచ్చి వివాహంబు సేసిన విచిత్రవీర్యుండు వారలం దగిలి మనోజరాగ
మత్తుం డై చిరకాలంబు నానావిధక్రీడల విహరించుచు రాజయక్ష్మపీడితుం డై
మృతుం డయ్యె నంత. 673

క. అతనిసతులవలన సుతుల, సుత కను మని తల్లి వనుప నాదరిం గనియెన్
ధృతరాష్ట్రపాండువిదురుల, సుతచరితుఁడు బాదరాయణుండు నరేంద్రా. 674

వ. అందు ధృతరాష్ట్రునికి గాంధారియందు దుర్యోధనాదు లగుకొడుకులు నూర్వ
రును దుశ్శల యనుకన్యకయును జన్మించిరి మృగశాపభయంబునఁ జేసి భార్యం
బొంద వెఱచినపాండునకుఁ గుంతీదేవియందు ధర్మానిలేంద్రుల ప్రసాదంబున యు
ధిష్ఠిరభీమార్జును లనుమువ్వురును మాద్రిదేవివలన నాసత్యప్రసాదంబున నకుల
సహదేవు లనువారిద్దఱును గా నేవురు పుట్టి రయ్యేవురకును ద్రుపదరాజపుత్రియైన
ద్రౌపదియందుఁ గ్రమంబునం బ్రతివింధ్యుండును శ్రుతసేనుండును శ్రుతకీర్తియు
శతానీకుండును శ్రుతకర్ముండును నన నేవురు పుట్టిరి. మఱియు యుధిష్ఠిరునకుఁ
బౌరవతియందు దేవకుండును భీమసేనునకి హిడింబయందు ఘటోత్కచుండును
గాళియందు సర్వగతుండును సహదేవునకి విజయయందు సుహోత్రుండును
నకులునకు రేణుమతియందు నిరమిత్రుండును నర్జునునకు నులూపి యనునాగక

1 'జనియించెఁ బోరహృద్దైత్యకరావకృష్టమిళితస్థితవేదవిభాగదక్షుఁ డై' వ్రా. ప్ర.

న్యకయందు నిరావంతుండును మణలూరుపతిపుత్రి యయిన చితాంగదయందు బభ్రువాహనుండును సుభద్రయందు (శౌర్యధైర్య తేజోవిభవంబుల నఖలరాజని కరంబునం బ్రఖ్యాతుం డైన)యభిమన్యుండును జన్మించిరందు బభ్రువాహనుం డజ్జనునియోగంబున మాతామహునిగోత్రంబునకు వంశకర్త యయ్యె. 675

ఉ. అన్యసుపూజ్య నీజనకుఁ డైన యభిమన్యుఁడు భూవరేంద్రమూ
ర్ధన్యుఁడు ధన్యమార్గణకదంబవిచారితవైరివీరరా
జన్యుఁడు జన్యభీతకురుసైన్యుఁడు సైన్యసమూహనాథదృ
ఢ్సాన్యుఁడు మాన్యకీర్తిమహిమం బనరెం గురువంశకర్త యై. 676

వ. ఆయభిమన్యునకు నుత్తరయందు నీవు జన్మించితివి. 677

క. ద్రోణసుతుతూపువేఁడిమిఁ, బ్రాణంబులఁ బాసి హరికృపాదర్శనసం
త్రాణంబున బ్రదికితె కా, క్షోణీశ్వర మున్ను నీశికుత్వము వేళన్. 678

వ. నీకుమారులు జనమేజయశ్రుతసేనభీమసేనోగ్రసేను లనునల్వురు వీరలయందు.

ఆ. నీవు తక్షకాహినిహతుండ వని విని, సకలసర్పలోకసంహృతము గ
సర్పయాగ మింక జనమేజయుఁడు సేయఁ,గలఁడు పూర్వరోషకలితుఁ డగుచు.

వ. మఱియు సతఁడు సర్వధరణీమండలంబును జయించి కావమేయుండు పురోహితుండు గా నశ్వమేధంబు సేయంగలవాఁడు వానికిశతానీకుండు జనియించి యాజ్ఞవల్క్యునితోడ వేదంబులు పఠించి కృపాచార్యునివలన విలువిద్య నేర్చి శౌనకునివలన నాత్మజ్ఞానంబుఁ బడయంగలవాఁ డాశతానీకునికి సహస్రానీకుండు వానికి నశ్వమేధజుం డశ్వమేధజునికి నాసీమకృష్ణుం డాసీమకృష్ణునకు నిచకుం (డానిచకుండు గజాహ్వయంబు నదిచే హృతంబు గాఁ గౌశాంబియందు వసి యించు) నాతనికి నుష్ణుం డుష్ణునికిఁ జిత్రరథుండు చిత్రరథునకు శుచిరథుండు శుచిరథునికి వృష్టిమంతుండు వృష్టిమంతునికి సుషేణుండు సుషేణునికి సుపీతుం డు సుపీతునికి నృచక్షువు నృచక్షువునకు సుఖానిలుండు సుఖానిలునికిఁ బరిప్లవుండు బరిప్లవునకు మేధావి మేధావికి సునయుండు సునయునికి నృపంజయుండు నృపంజ యునికి దూర్వుండు దూర్వునికి నిమి నిమికి బృహద్రథుండు బృహద్రథునకు సు దాసుండు సుదాసునికి శతానీకుండు శతానీకునకు దుర్దమనుండు దుర్దమనునికి విహీనరుండు విహీనరునికి దండపాణి దండపాణికి మితుండు మితునకు క్షేమకుం డు క్షేమకునకు బ్రహ్మక్షత్త్రుండు [1]వాఁడు నిర్వంశుం డై దేవర్షిసత్కృతుం డై కలియుగంబునందుఁ జనం గలవాఁడు. 681

క. జగతి నటమీఁదఁ బుట్టెడు, మగధాధీశ్వరుల నిఖలమనుజేశ్వరులన్
నిగమాంతవిదులఁ జెప్పెద, సుగుణాలంకార ధీర సుభగవిచారా. 682

వ. జరాసంధపుత్రుం డైనసహదేవునికి మార్జాలి మార్జాలికి శ్రుతశ్రవుండు శ్రుత

1 వానివలన వంశంబు సాఁగ దయ్యె మఱియు.

శ్రవునకు నయుతాయువు నయుతాయువునకు నిరమిత్రుండు నిరమిత్రునకు సున
క్షత్రుండు సునక్షత్రునికి బృహత్సేనుండు బృహత్సేనునకిఁ గర్మజిత్తు గర్మజిత్తు
నకు శ్రుతంజయుండు శ్రుతంజయునకు విప్రుండు విప్రునకు శుచి శుచికి క్షే
ముండు క్షేమునికి సువ్రతుండు సువ్రతునకు ధర్మసేతుండు ధర్మసేతునకు
శ్రుతుండు శ్రుతునకు దృఢసేనుండు దృఢసేనునికి సుమతి సుమతికి సుబలుండు
సుబలునకు సునీతుండు సునీతునకు సత్యజిత్తు సత్యజిత్తునకు విశ్వజిత్తు విశ్వజిత్తు
నకుఁ బురంజయుండును జన్మించెఁ దని చెప్పి మఱియు ని ట్లనియె. 683

ఆ. వినుము మగధదేశ్యవిభులు జరాసంధ, [1]ప్రముఖధరణిపతులు శ్రీ ప్రబలయశులు
వీరు కలియుగమున శ్రీ వేయేండ్లలోపలఁ, బుట్టి గిట్టఁ గలరు శ్రీ భూవరేంద్ర. 684

వ. యయాతికొడు కనువునకు సభానరుండుఁ జక్షువు బరోక్షుండు ననువారు ము
గ్గురు పుట్టి రందు సభానరునికిఁ గాలనాథుండు గాలనాథునకు సృంజయుండు
సృంజయునకుఁ బురంజయుండుఁ బురంజయునకు జనమేజయుండు జనమేజయు
నకు మహాశాలుండు మహాశాలునికి మహామనసుండు మహామనసునకు నశీన
రుండు తితిక్షు వన నిరువురు జన్మించి రందు నుశీనరునకు శిబివనక్రమిదర్భు లన
నలువురు జన్మించి రందు శిబికి వృషదర్భ సువీర మద్ర కేకయులు నలువురు
పుట్టిరి తితిక్షునకు రుశద్రథుండు రుశద్రథునకు హేముండు హేమునకు సుతి
పుండు సుతపునకు బలియుఁ బుట్టి రాబలినిలను నంగవంగకళింగసుహ్మపుండ్రాం
ధ్రు లనుపేళ్లు గలవా రారువ్వురు కుమారులు పుట్టిరి వారలు దూర్పుదేశంబున
కు రాజు లయి దేశంబులకుఁ దమతమనామధేయంబు లిడి రేలిరి సువీరునకు
సత్యరథుండు సత్యరథునికి దివిరథుండు దివిరథునికి ధర్మరథుండు ధర్మరథునకుఁ
జిత్రరథుండుఁ బుట్టి రాచిత్రరథుండు రోమపాదుండు నాఁ బరఁగె. 685

క. సంతతి లేనికతంబునఁ, జింతించుచు నుండ నతనిఁ జెలికాఁ డగుధీ
మంతుఁడు దశరథుఁ డతనికి, సంతతి గానిచ్చె నాత్మఁజను శాంతాఖ్యన్. 686

వ. అంత రోమపాదుండు దనకుఁ జాతురు శాంత యని కైకొని మెలంగు చుండ నా
రాజు రాజ్యంబునఁ గొంతకాలంబు వర్షంబు లేమికిం జింతించి విభాండకసుతుం
డైనఋశ్యశృంగుండు వచ్చిన వర్షంబు గురియు నని పెద్దలవలన నెఱింగి. 687

క. ఆరాజు ఋశ్యశృంగుని, ఘోరతపోనియముఁ దెచ్చుకొఱకై పనిచెఁ
వారసతుల నేర్పుల ను, దార స్తనభారభీరుతరమధ్యగలన్. 688

వ. వారును జని. 689

ఆ. కాంతలార మెకము గన్నది మొదలుగా, నాఁడువారి నెఱుఁగఁ డడవిలోన
గోఁచి బిగియఁగట్టుకొనినయావడుగని, మత్తకాని రతికి మరపవలయు. 690

వ. అని పలుకుచు. 691

---

1 ధరణిపతులు బాహుదర్పయుతులు.

క. ఆడుచుఁ జెవులకు నింపుగఁ, బాడుచు నాలోకనిశితకృపాణౌఘములన్
వీడుచు డగ్గఱ నోడుచుఁ, జేడియ లాతబిసివడుగుఁ గ్రీడిరి కలఁపన్. 692

వ. అయ్యవసరంబున వారలం జూచి. 693

సీ. మిళితాళినీలధమ్మిల్లభారంబులు, చారుజటావిశేషంబు లనియు
భర్మాంచలోజ్జ్వలప్రభదుకూలంబులు, తతిచర్మవస్త్రభేదంబు లనియు
బహురత్నకీలితభాసురదామంబు, లధికరుద్రాక్షమాలాదు లనియు
మలయజమృగనాభిమహితలేపంబులు, బహువిధభూతిలేపంబు లనియు
తే. మధురగానంబు శ్రుతియు క్తమంత్రజాతు, లనియువీనులుదండంబులనియు సతుల
మూర్తులెన్నఁడు నెఱుఁగనిమునుదతపసి, వారిఁ దాపసులనిఁ దెవచ్చిమ్రొక్కె. 1

వ. ఇట్లు వచ్చి మ్రొక్కినఋశ్యశృంగుం జూచి నగుచు డగ్గఱి. 695

సీ. సేమమే యని సతుల్ సేతుల గ్రుచ్చి క,ర్కశకుచంబులు మోవఁ గౌగిలించి
చిరతపోనియతిడస్సితిగదా యని మోము,గందువయునునాభిగలయఁబుడికి
క్రొత్తదీవన లివి గొను మని వీనుల, పొంత నాలుకలఁ జప్పళ్లు చేసి
మావనంబులపండ్లు మంచివి తిను మని, పెక్కులడ్వంబులు ప్రీతి నొసఁగి
ఆ. నూతనాజినంబు నును పిది మే లని, గోఁచి విడిచి మృదుదుకూల మిచ్చి
మాని మరఁగఁ జేసి మాపర్ణశాలకుఁ, బోద మనుచుఁ గొంచుఁ బోయి రతని. 696

వ. ఇట్లు హరిణిసుతుండు కాంతాకటాక్షపాశబద్ధుం డై నారలవెంటం జని రోమ పాదుకడకుం బోయిన నతండు దన ప్రియునందన డైనశాంత నిచ్చి పురంబున నునిచికొనియె నమ్మునీశ్వరుండు వచ్చిన (వర్షప్రతిబంధదోషంబు సెడి) వర్షంబు గురిసె నంత. 697

ఆ. అనృపాలచంద్రుఁ డనపత్యుఁడై యుండ, నెఱిఁగి మునికులేంద్రుఁడింద్రుఁగూర్చి
యిష్టి చేసి సుతుల నిచ్చె నాతనికృపఁ, బంక్తిరథుఁడు పిదపఁ బడసె సుతుల.
వ. ఆరోమపాదునకుఁ జతురంగుండును జతురంగునకుఁ బృథులాశ్వుండును బృథు శ్వాశ్వునికి బృహద్రథుండు బృహత్కర్ముండు బృహద్భానుండు ననువారు ముప్పువురు పుట్టి రందు బృహద్రథునకు బృహన్మనసుఁడు బృహన్మనసునకు జయద్రథుండు జయద్రథునకు విజయుండు విజయునకు సంభూతి యనుభార్యయందు ధృతియు నాధృతికి ధృతవ్రతుండు ధృతివ్రతునకు సత్యకర్ముండు సత్యకర్మునకు నతిరథుండును జన్మించిరి. 699

ఆ. కుంతి పిన్ననాఁడు గ్రీగోరి సూర్యునిఁ బొంద, బిడ్డఁ డుదితుఁ డైన గ్రీ బెట్టెఁ బెట్టి
గంగనీట విడువఁ గ్రీగని యతిరథుఁ డంత, గర్ణుఁ డనుచుఁ గొడుకు గ్రీగారవించె.
వ. ఇ ట్లతిరథునకుఁ గానీనుం డైనకర్ణుఁడు కొడుకు కయ్యెఁ గర్ణునకు వృషసేనుండు పుట్టె

1 తే. చర్మవస్త్రము వదలించి చర్మకాంతి, మించిచెలఁగుపీతాంబర మిచ్చి వెసను, మనము పొక్కంగ నతనిఁ జేకొనఁగ వారి, మఱుఁగునకుఁ జేరు నతఁడు వే మరగి వారి.

నయ్యయాతికొడుకైన నద్రుహ్యునకు బభ్రుసేతువుబభ్రుసేతువునకు నారబ్ధుండు నారబ్ధునకు గాంధారుండు గాంధారునకు ఘర్ముండు ఘర్మునకు ఘృతుండు ఘృతునకు దుర్మదుండు దుర్మదునకుఁ బ్రచేతసుండు ప్రచేతసునకు నూర్గురు పుట్టి మ్లేచ్ఛపతులయి యుదగ్దిశ నాశ్రయించిరి తుర్వసునకు వహ్ని వహ్నికి భర్గుండు భర్గునకు భానుమంతుండు భానుమంతునకుఁ ద్రిసానువుఁ ద్రిసానువునకుఁ గరంధముండును గరంధమునకు మరుత్తుండు నతనికి యయాతిశాపంబున సంతతి లే దయ్యె వినుము. 701

యదువంశచరిత్రము.

చ. అనఘ యయాతి పెద్దకొడుకైన యదుక్షితిపాలువంశమున్
వినినఁ బఠించినన్ నరుఁడు వెండియుఁ బుట్టఁడు ముక్తిఁ బొందు సు
య్యనుపమమూర్తి విష్ణుఁడు నరాకృతిఁ బొంది జనించె గావునన్
వినుము నరేంద్ర నీకు నది పేరులపండువు గాఁగఁ జెప్పెదన్. 702

వ. యదువునకు సహస్రజిత్తుఁ గోష్టువు నలుండు రిపుండు ననువారు నలువురు సంభవించి రందుఁ బెద్దకొడుకైన సహస్రజిత్తునకు శతజిత్తు గలిగె నాశతజిత్తునకు మహాహయ వేణుహయ హైహయు లనువారు ముప్పురు జనించి రందు హైహయునకు ధర్ముండు ధర్మునకు నేత్రుండు నేత్రునకుఁ గుంతి గుంతికి మహిష్మంతుండు మహిష్మంతునికి భద్రసేనుండు భద్రసేనునకు దుర్మదుండు దుర్మదునికి ధనికుండు ధనికునికిఁ గృతవీర్య కృతాగ్ని కృతకర్మ కృతౌజు లను నలుగురు సంభవించి రందుఁ గృతవీర్యునికి నర్జునుండు జనియించె నతండు మహాబుద్ధిబలంబున.

సీ. హరికళాసంజాతుఁ డైనదత్తాత్రేయు, సేవించి సద్యోగసిద్ధిఁ బడసి
బహుయజ్ఞదానతపంబులు గావించి, సకలదిక్కులు గెల్చి జయముతోడ
సతతంబు హరినామసంకీర్తనము సేసి. ధనముల నమ్మ కుదారవృత్తి
నెనుబదియేను వేల లేండ్లు భూచక్రంబు, ఘనకీర్తి దనపేరు గాఁగ నేలె

ఆ. ముదిమి లేక తరుణమూర్తియై యురుకీర్తి,నమరేంగా ర్తవీర్యుఁడనఁగ విభుఁడు
నిజము వానిభంగి నేల యేలినయట్టి, రాజు నెఱుఁగ మెందు రాజముఖ్య.

వ. అయ్యర్జునునకుం గలవేవురుగొడుకులం బరశురాముని బారికిం దప్పి జయధ్వజుండు శూరసేనుండు వృషణుండు మధువు నూర్జితుండు ననువారేవురు బ్రదికిరి జయధ్వజునకుఁ దాళజంఘుండును దాళజంఘునకు నార్ష్టిషేణుని తేజంబున నూర్వురు గొడుకులును గలిగి రందుఁ బ్రథముండు వీతిహోత్రుండు మధువునకు వృష్ణుండు వృష్ణునకుఁ బుత్రశతంబు పుట్టె నావంశంబువారు మాధవులును బ్రథముండు వృష్ణి గాన వృష్ణులు యాదవులు ననం బరఁగిరి యదువురెండవపుత్రుండైన క్రోష్టువునకు వృజినవంతుండు వృజినవంతునకు శ్వాహితుఁడు శ్వాహితు

1 గలవెల్ల. 2 డర్జునుండు.

నకు భేరుశేకుండు భేగుశేకునకుఁ జిత్రరథుండు చిత్రరథునకు శశిబిందుండుఁ బుట్టిరి. 705

మ. కృశమధ్యల్ పదివేవ్వు [1]రంగనలతోఁ గ్రీడం బ్రమోదింప స
త్కుశలుం డై పదివేలలక్షులు సుపుత్రుల్ భక్తి సేయం జతు
ర్దశరత్నుండును యోగి నాఁ బరఁగి సప్తద్వీపరాజేంద్రుఁ డై
శశిబిందుం డురుకీర్తిమంతుఁ డమరేక్ సతాఁకాంతిపూర్ణేందుఁ డై. 706

వ. అతనికొడుకులమొత్తంబునకు ముఖరు లయినయూర్వ్వరలోఁ బృథుశ్రవుం డను వానికి ధర్ముండు పుట్టె ధర్మునకు నుశేనుండు పుట్టి నూ అశ్వమేధంబులు సేసె నయ్యుశేనునకు రుచికుండు పుట్టె నారుచికునకుఁ బురుజిత్తు రుక్ముండు రుక్మే షుఁడు బృథువు జ్యామఖుండు ననువా దేవురు పుట్టి రందు జ్యామఖుండు. 707

సీ. తొట్రుకొల్పెడుశైబ్యతోడిస్నేమంబున, సనపత్యుఁ డయ్యును సన్యభార్యఁ
గైకొన కొకకొంతకాలంబునకుఁ బోయి, పగవారియింటను బలిమిఁ బట్టి
యొకకన్యఁ దేరిపైఁ గొనిచి తోఁ దేరంగ, జనినాథుఁ డన్యను శైబ్య సూచి
కోపించి మానవకుహక యీపడుచును, దెచ్చి యే నుండెడితేరిమీఁదఁ

ఆ. బెట్టినాఁడ వనుచు బిఱుసులు [2]వలుకంగ, సతఁడు నలికె నంత సతివతోడ
నాకుఁ గోడ లింత సమ్మి మీలలితాంగి, సవతి గాదు నీకు సత్య మనుచు.

ఏ. అయ్యవసరంబున శైబ్య కొడుకుం గాంచు నని యెఱింగి విశ్వేదేవతలును బితృ
దేవతలును సంతసించిరి వారలప్రసాదంబున సంత. 709

క. [3]తననవతి మొఱఁగి పెనిమిటి, తనుఁ బొందిన శైబ్య మతి విగర్భునిఁ గనియెం
దనయుఁ గని జ్యామఖుండును, దనతెచ్చినకన్యఁ దెచ్చి సతయున కిచ్చెన్.

వ. ఆకన్యకయందు విదర్భునకుఁ గుశుండును క్రథుండును రోమపాదుండునుం బుట్టి రారోమపాదునకు బభ్రువు బభ్రువునకు విభువు విభువునకుఁ గృతి కృతికి నుశికుం డుశికునకుఁ జేది చేదికిఁ జైద్యాదులు పుట్టిరి క్రథునకుఁ గుంతి కుంతికి ధృష్టి ధృష్టికి నిర్వృతి నిర్వృతికి దశార్హుండు దశార్హునకు వ్యోముండు వ్యోము నకు జీమూతుండు జీమూతునకు వికృతి వికృతిక భీమరథుండు భీమరథునకు నవరథుండు నవరథునకు దశరథుండు దశరథునకు శకుని శకునికిఁ గుంతి కుంతికి దేవరాతుండు దేవరాతునకు దేవక్షత్త్రుండు దేవక్షత్త్రునకు మధువు మధువున కుఁ గురువశుండు గురువశునకు నను వనువునకుఁ బురుహోత్రుం డతనికి నం శు వతనికి సాత్వతుండు సాత్వతునకు భజమానుండును భజియును దివ్యుం డును వృష్ణియు దేవాపృథుండును నందకుండును మహాభోజుండును నన నేడ్గురు పుట్టి రందు భజమానునకుఁ బ్రథమభార్యయందు నిమోచికంకణవృష్ణులు

---

1 'రంగనలునుం గ్రీడింప మోదించుతత్కుశలుం. 2 వలుకుచు గొడ్డునీఁగఁ గాంతుఁగోడుకు నాకుఁ గోడలయ్యె నమ్మి మీలలితాంగి,సవతిగాదు వినుము సత్యమనియె. 3తనచలువలంతిపెనిమిటి.'

మువ్వురును రెండవభార్యయందు శతజిత్తు సహస్రజిత్తు నయుతజిత్తు నన మువ్వురును బుట్టి రందు దేవాపృథునికి బభ్రువు వీర లిరువుర ప్రభావంబులఁ బెద్దలు శ్లోకరూపంబునఁ బఠియింతు రట్టి శ్లోకార్థం బెట్టి దనిన. 711

తే. వినుము దూరంబునం దేమి వినుచు [1]నుందు
మదియ చూతుము డగ్గఱ నరుగుదేర
నరులలో బభ్రుకంటె ననుగన్నతుఁడు లేఁడు
యోజ దేవాపృథున కెన యొరుఁడు గలఁడె. 712

క. పదునాలుగువేవురు నఱు, వదియేవురు నరులు ముక్తి వడసిరి బభ్రుం
డుదితుఁడు దేవాపృథుఁడును, బదపడి యోగంబుఁ దెలియఁ బలికినకతనన్.

వ. మహాభోజుం డతిధార్మికుండు వానినంశంబువారు భోజు లని పలుకంబడిరి వృష్ణికి సుమిత్రుండు యుధాజిత్తును జన్మించి రందు యుధాజిత్తునకు శినియు ననమిత్రుండును జనించి రనమిత్రునికి నిమ్నుండు నిమ్నునికి సత్రాజితుండుఁ బ్రసేనుండు నన నిరువురు పుట్టిరి మఱియు ననమిత్రునికి శిని యనునాఁడు వేఱొకండు గలఁ డతనిపుత్రుండు సత్యకుండును సతనికి యుయుధానుం డనం బరఁగిన సాత్యకియు నాసాత్యకికి జయుండును జయునకుఁ గుణియు నాకుణికి యుగంధరుండునుం బుట్టిరి మఱియు ననమిత్రునకుఁ బృశ్ని యనువే ఱొకకొడుకు గలఁడు వానికి శ్వఫల్కచిత్రకులు గలిగి రందు శ్వఫల్కునకు గాందినియం దక్రూరుండును నసంగుండును సారమేయుండును మృదుకుండును మృదుపచ్చివుండును వర్మ దృక్కును ధృష్టవర్మండును తిత్తిరిపేక్షుండును నరిమర్దనుండును శత్రుఘ్నుండును గంధమాదనుండును బ్రతిబాహువును ననువారు పన్నిద్దఱు గొడుకులును సుచారు వనుకన్యకయు జనించిరి వారియం దక్రూరునికి దేవలుండు ననుపదేవుండునుం బుట్టిరి మఱియుఁ జిత్రునకుఁ బృథుండును విదూరథుండును మొదలుగాఁ గలవారు పెక్కండ్రు వృష్ణివంశజాతు లైరి భజమానుండు కుకురుఁడు శుచి కంబళబర్హిషుండు ననఁ నలువు రంధకునకుఁ బుట్టిరి కుకునికి వృష్ణి వృష్ణికి విలోమతనయుండు విలోమతయునికిఁ గపోతరోముండు గపోతరోమునికిఁ దుంబురుస ఖుం డైనయనువును ననువునకు దుందుభి దుందుభికి దవిద్యోతుండు దవిద్యోతునకుఁ బునర్వసువు సతనికి నాహుకుం డనుకుమారుండు నాహుకి యనుకన్యయుం గలిగి రాయూహుకునికి దేవకుం డుగ్రసేనుండు ననఁ నిరువురు జనించి రందు దేవకునికి దేవలుం డనుపదేవుండు సుదేవుండు దేవవర్ధనుం డన నలుగురు గలిగిరి వారలకు ధృతదేవయు శాంతిదేవయు నుపదేవయు శ్రీదేవయు దేవరక్షితయు సహదేవయు దేవకియు ననఁ బరఁగినకూఁతు లేడ్వురు గలిగిరి వినుము. 714

క. అసదృశలలితాకారల, గిసలయకరతలల దేవకీముఖ్యల నా

---

1 నుండు నదియ చూచును డగ్గఱ నరుగుదెంచి,

బిసదుహానయనల నందఱు, వసుదేవుఁడు పెండ్లియాడె శ్రీ వసుధాధీశా. 715

వ. ఉగ్రసేనునకుఁ గంసుండును న్యగ్రోధుండును సునామకుండును గహ్వ్యండును శంకుండును సుభువును రాష్ట్రపాలుండును విసృష్టుండును దుష్టిమంతుండును ననం గలవారు దొమ్మండ్రి కొడుకులును గంసయుఁ గంసవతియు సురాభువును రాష్ట్రపాలికయు ననుకూఁతులుం బుట్టిరి వారు వసుదేవానుజభార్య లైరి భజ మానునికి విదూరథుండును విదూరథునికి శినియు నతనికి భోజుండు భోజునికి హృదికుండునుం గలిగి రందు హృదికునికి దేవమీఢుండు శతధనువు కృతవర్మ యు ననుకొడుకులు గలిగి రా దేవమీఢుండు శూరుండు ననం బడు శూరునికి మారిష యనుభార్యయందు వసుదేవుండును దేవభాగుండును దేవశ్రవుండును నానకుండును సృంజయుండును శ్యామకుండును గంకుండును నసీకుండును వత్స కుండును వృకుండును ననువాగు పదుగురు గొడుకులును బృథయు శ్రుతదేవ యు శ్రుతకీర్తియు శ్రుతశ్రవసయు రాజాధిదేవియు ననుకూఁతు లేవ్వురును బుట్టి రందు. 716

వసుదేవునివంశక్రమానువర్ణనము.

ఉ. ధీనయశాలి యైనవసుదేవుఁడు పుట్టినవెంట మింటిపై
నానకదుందుభుల్ మొరసె శ్రీ నచ్యుతుఁ డీలనికిం దనూజుఁ డై
మానుగఁ బుట్టు నంచు గరిగమంబున దేవత లుబ్బ రాజపం
చానన తన్నిమి త్తమున శ్రీ నానకదుందుభి యయ్యె వాఁ డిలన్. 717

క. తనచెలికాఁ డగుకుంతికిఁ, దనయులు లేకున్నఁ జూచి శ్రీ తనతనయుఁ బృథం
దనయఁగ ని మ్మన శూరుఁడు, దనయందులమైత్రి నిచ్చె శ్రీ ధరణీనాథా. 718

వ. అయ్యింతి కుంతిభోజునింటం బెరుఁగు చుండ నొకనాఁడు దుర్వాసుం డరుగు దెంచిన నమ్మహాత్మునకుఁ గొన్నిదినంబులు [1]పరిచర్యలు సేసి వేల్పులం జేరం జీరువిద్యం బడసి యావిద్యలా వెఱుంగ నొక్కనాఁ డేకాంతంబున వెలుంగుతోని నాకర్షించిన నాదేవుండు వచ్చినం జూచి వెఱఁగుపడి యి ట్లనియె. 719

క. మంత్రపరీక్షార్థం బభి, మంత్రించితిఁ గాని దేవ శ్రీ మదనక్రీడా
తంత్రంబుఁ గోరి చీరను, మంత్రించినతప్పు సైఁచి శ్రీ మరలు దినేశా. 720

వ. అనిన నయ్యవిదకుఁ బద్మనీవల్లభుం డి ట్లనియె. 721

మ. తెఱవా [2]నీపలు కట్ల యీ నసదులే శ్రీ దేవో త్తమాహ్వానముల్
మొఱఁగం బోలునె వేల్పులం బడయుటల్ శ్రీ మోఘంబులే నీకు నీ
తఱి గర్భం బగుఁ బుత్రుఁడుం గలుగు నీశ్రీ తారుణ్యముం బూజ్య మీ
వెఱవం గార్యము లేదు సిగ్గు దగునే శ్రీ వీడావినమ్రాననా. 722

చ. అని తగ నియ్యకొల్పి లలిశ్రీ తాంగికి గర్భము సేసి మింటికిం

---

1 'భక్తింజేసి. 2 నీప్రతిమాగృహాటనములే' వ్రా. ప్ర.

జనియె దినేశ్వరుం డపుడు సక్కనిరెండవసూర్యుడో యనం
దనరెడుపుత్రుఁ గాంచి కృపఁ దప్పి జగజ్జన నాదభీతయై
తనయుని [1]నేటిలో విడిచి శాంతనరిగెం బృథ దండ్రియింటికిన్. 723

వ. అయ్యువిదను నీప్రపితామహుం డైనపాండురాజు వివాహం బయ్యె నయ్యంగన కుఁ బాండురాజువలన ధర్మజభీమార్జునులు వుట్టి రంత నమ్ముగుదచెల్లె లగుశ్రుత దేవ యనుదానిం గారూషకుం డైనవృద్ధశర్మ పెండ్లియాడె నయ్యిద్దఱకు మునిశాపంబున దంతవక్త్రుఁ డనుదానవుండు జన్మించె దానితోడంబుట్టు వగుశ్రుత కీర్తిని చేకయరా జైనధృష్టకేతుండు వరించె నాదంపతులకుఁ బ్రతర్దనాదు లేవురు వుట్టిరి దానిభగిని యైనరాజాధిదేవిని జయత్సేనుండు పరిణయం బయ్యె నామిథునంబునకు విందానువిందులు సంభవించిరి దానితోఁబుట్టు శ్రుతశ్రవస ను చేదిదేశాధిపతి యైనదమఘోషుండు పరిగ్రహించె నాయుగళంబునకు శిశు పాలుం డుదయించె వసుదేవునితమ్ముఁ డైనదేవభాగునికిఁ గంసయందుఁ జిత్రకే తు బృహద్బలు లిరువురు జనించిరి వానిభగిని యగు దేవశ్రవుం డనువానికిఁ గంసవతియందు వీరుండును నిషుమంతుండును నుప్పతిల్లిరి వానిసోదరుం డయిన కంకునికిఁ గంక యనుదానికి బకుండు సత్యజిత్తుఁ బురుజిత్తు నను వా రుద్భవిల్లిరి వానిసహజన్ముం డయినసృంజయునికి రాష్ట్రపాలియందు వృషదుర్మర్షణా దు లావిర్భవించిరి వానియనుజాతుం డయినశ్యామకునకు సురభూమియందు హ రికేశహిరణ్యాక్షులు ప్రభవించిరి వానితమ్ముం డైనవత్సుండు మిశ్రకేశి యను నప్సరసయందు వృకాదిసుతులం గనియె వానియవరజుం డైనవృకుండు దూర్వా క్షీయందుఁ దక్షపుష్కరసాళ్వాదుల నుత్పాదించె వానిజఘన్యజుం డయినయ నికుండు సుదామని యనుదానియందు సుమిత్రాసికబాణాదు లయినకొడుకులం బడసె వానియవీయుం డైనయూనకుండు గర్ణికయందు ఋతధామజయులం గాంచె వసుదేవునివలన రోహిణియందు బలుండును గదుండును సారణుండును విపులుం డును ధ్రువుండును కృతాదులును పౌరవియందు సుభద్రుండును భద్రబాహుం డును దుర్మదుండును భద్రుండును భూతాదులుం గూడఁ బన్నిద్దఱును మదిర యందు నందోపనందకృతకశ్రుతశూరాదులును గౌసల్యయందుఁ గేశియు రోచ నయందు హస్తహేమాంగాదులును నిళయందు యదుముఖ్య లయినయరువ ల్కలాదులును ధృతదేవయందుఁ ద్రిపృష్ఠుండును శాంతిదేవయందుఁ బ్రశ్రమప్ర శ్రితాదులును నుపదేవయందుఁ గల్పవృష్ట్యాదులు పదుండ్రును శ్రీదేవయందు వ సుహంససుధన్వాదు లాగ్గురును దేవరక్షితయందు గదాదులు దొమ్మండ్రును స హదేవయందుఁ బురూఢశ్రుతముఖ్యాదు లెనమండ్రును దేవకియందుఁ గీర్తిమం తుండును సుషేణుండును భద్రసేనుండును ఋజువును సమదనుండును భద్రుం

1 నీటఁ బో.

డును సంకర్షణుఁడును ననువా రేడ్వురును బుట్టిరి మఱియును. 724

క. దుష్టజననిగ్రహంబును, శిష్టప్రతిపాలనంబు సేయుకొఱకు నై
యష్టమగర్భమున గుణో,త్కృష్టుఁడు దేవకికి విష్ణుదేవుఁడు వుట్టెన్. 725

ఆ. విష్ణుఁ డుదితుఁ డైనవెనుక నాదేవకి, భద్రమూర్తి యగుసుభద్ర గనియె
నాగుణాఢ్య 1ముత్తవగు నీకు నగ్గును,ప్రియత యగుటఁజేసి ధరణినాథ. 726

క. ఎప్పుడు ధర్మక్షయ మగు, నెప్పుడు పాపంబు వొడము నీలోకములో
నప్పుడు విశ్వేశుఁడు హరి, దప్పక విభుఁ డయ్యుఁదన్నుఁ దా సృజియించున్.

క. తనమాయ లేక పరునకు, ఘనునకు నీశ్వరున కాత్మకర్తకు హరికిన్
జననములకుఁ గర్మములకు, మనుజేశ్వర కారణంబు మఱియును గలదే. 728

క. తలఁపఁగ నెవ్వనిమాయా, విలసనములు జనవృద్ధివిలయంబులకుం
గలిమి కనుగ్రహమోక్షం, బులకును జీవులకు మూలములు నా నెగడున్.

సీ. అట్టిసర్వేశుని కరయంగ జన్మాది,పరతంత్రభావ మెప్పాటఁ గలదు
రాజలాంఛనముల రాక్షసవల్లభు, లజ్ఞౌహిణీశు లై యవనిఁ బుట్టి
జనుల బాధింపంగ శాసించుకొఱకు నై, సంకర్షణునితోడ జనన మంది
యమరులమనముల కైన లెక్కింపంగ, రాకుండునట్టికర్మములఁ జేసి

తే. కలియుగంబున జన్మింపఁగలుగునరుల, దుఃఖశోకతమంబును దొలఁగ జడిసి
నేలవేల్పు గెల్ల వారించి నిఖలదిశల,వివలకీర్తులు వెదచల్లి నెలసె శౌరి. 730

సీ. జనకునిగృహమున జన్మించి మందలో, నెరిఁగి శత్రుల నెల్లఁ బీచ మడఁచి
పెక్కండ్రభార్యలఁబెండ్లియై సుతశతం,బులఁ గాంచి తను నాదిపురుషుఁగూర్చి
క్రతువులు పెక్కులు గావించి పాండవ, కౌరవులకు నంతఁ గలహ మునన
నందఱ సమయించి యజ్ఞను గెలిపించి, యుద్ధవునకుఁ దత్త్వ మెప్పుఁ జెప్పి

ఆ. మగధపాండవస్పంజయమధుదశార్హ్, భోజవృష్ణ్యంధకాదిసంపూజ్యుఁడగుచు
నుర్విభరము నివారించియుండనొల్ల, కామహామూర్తినిజమూర్తియందుఁ బొం

క. మంగళహరికీర్తిమహా, గంగామృత మించు నైనఁ గర్ణాంజలులన్ [దె.
సంగతము సేసి రేనిఁ గొ, లంగును గర్మంబు 2లావిఁలం బగుచు నృపా. 732

క. వనజాక్షునిమందస్మిత, ఘనకుండలదీప్తిగండఘటితాననముల్
వనితలుఁ బురుషులుఁ జూచుచు, ననిమిషభావంబు లేమి కలయుదు రధిపా.

చ. నగుమొగముల్ సుమధ్యమును నల్లనిదేహము లచ్చికాటప
ట్టగునురముల్ మహాభుజము లంచితకుండలకర్ణముల్ మదే
భగతియు నీలవేణియుఁ గృపారసదృష్టియుఁ గల్గువెన్నుఁ డి
మ్ముగఁ బొడసూపుఁగాతిఁ గను మూసినయప్పుడు విచ్చినప్పుడున్. 734

వ. అని చెప్పి. 735

---

1 ముత్తమగు. 2 ప్రవిమలం బగుచు.

క. జనకసుతాహృచ్చోరా, జనకవచోలబ్ధవిపినశైలవిహారా
జనకామితమందారా, జనకాదిమహీశ్వరాతిశయసంచారా. 736

మాలిని. జగదవనవిహారీ శత్రులోకప్రహారీ
సుగుణవనవిహారీ సుందరీమానహారీ
విగతకలుషపోషీ వీరవిద్యాభిలాషీ
స్వగురుహృదయతోషీ సర్వదాసత్యభాషీ. 737

గద్యము. ఇది శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజ పాండిత్య పోతనామాత్యప్రణీతం బయినశ్రీమహాభాగవతం బనుమహాపురాణం బునందు సూర్యవంశారంభంబును వైవస్వతమనువుజన్మంబును హైమచంద్ర కథనంబును సుద్యుమ్నాదిమనుసూనులచరిత్రంబును మరత్త తృణబిందు శర్యాతి కకుద్మి సగర నాభాగప్రముఖులచరిత్రంబులును నంబరీషునియందుఁ బ్రయోగింపం బడిననుర్వాసునికృత్య నిరర్థక యుగుటయు నిక్ష్వాకు వికుక్షి మాంధాతృ పురుకుత్స హరిశ్చంద్ర సగర భగీరథప్రముఖులచరిత్రంబులును భాగీరథీ ప్రవాహవర్ణనంబును గల్మాషపాద ఖట్వాంగప్రముఖులవృత్తాంతంబును శ్రీరామచంద్రకథనంబును దదీయవంశపరంపరాగణనంబును నిమికథయును జంద్రవంశారంభంబును బుధపురూరవులకథయును జమదగ్నిపరశురాములవృత్తాంతంబును విశ్వామిత్ర నహుష యయాతి పూరు దుష్యంత భరత రంతిదేవ పాండవ చాల బృహద్గ్రథ శంతను భీష్మ పాండవ కౌరవప్రముఖులవృత్తాంతంబును ఋష్యశృంగవ్రతభంగంబును ద్రుహ్యానుతుర్వసులవంశంబును యదు కార్తవీర్య శశిబిందు జామదగ్న్యులచరిత్రంబును శ్రీకృష్ణావతారకథాసూచనంబును ననుకథలు గలనవమస్కంధము. 738

ఓం తత్సద్బ్రహ్మార్పణ మస్తు.

